America Telugu Kathalu – Saamaajika Visleshana

A Dissertation submitted to the University of Hyderabad
In partial fulfillment of the requirement for the award of

Doctor of Philosophy

in

TELUGU

by
PALIVELA CHIRANJEEVI RAO
Roll No. 10HTPH01

DEPARTMENT OF TELUGU
School of Humanities
University of Hyderabad
C.R. RAO ROAD
Hyderabad – 500 046
JUNE, 2016.

America Telugu Kathalu – Saamaajika Visleshana

A Dissertation submitted to the University of Hyderabad

In partial fulfillment of the requirement for the award of

Doctor of Philosophy

in

TELUGU

by
PALIVELA CHIRANJEEVI RAO
Roll No. 10HTPH01

DEPARTMENT OF TELUGU
School of Humanities
University of Hyderabad
C.R. RAO ROAD
Hyderabad – 500 046
JUNE, 2016

అమెరికా తెలుగు కథలు – సామాజిక విశ్లేషణ

పిహెచ్.డి పట్టాకోసం

హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖకు సమర్పించిన

పరిశోధన గ్రంథం

పరిశోధన

పలివెల చిరంజీవి రావు

Roll No. 10HTPH01

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు – 500 046

జూన్, 2016

CERTIFICATE

This is to certify the dissertation entitled **"America Telugu Kathalu – Saamaajika Visleshana"** submitted by Mr. Palivela Chiranjeevi Rao bearing Registration Number 10HTPH01 in partial fulfillment of the requirements for the award of Doctor of Philosophy in Telugu is a bona fide work carried out by his under my supervision and guidance which is a plagiarism free thesis.

This dissertation has not been submitted previously in part or in fill to this or any other University or Institution for the award of any degree or diploma.

Prof. S. SARAT JYOTHSNA RANI
Research Supervisor

Head, Department of Telugu

Dean, School of Humanities

DECLARATION

I, Palivela Chiranjeevi Rao hereby declare that this dissertation entitled "America Telugu Kathalu – Saamaajika Visleshana" submitted by me under the guidance and supervision of Prof S. Sarat Jyothsna Rani is a bona fide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that my thesis can be deposited in Shodganga/ INFLIBNET.

Dated:

Signature of the Student

Registration No: 10HTPH01

(PALIVELA CHIRANJEEVI RAO)

కృతజ్ఞతలు

"అమెరికా తెలుగు కథలు – సామాజిక విశ్లేషణ" అనే అంశంపై పరిశోధన చేయడానికి అవకాశం కల్పించిన హైదరాబాదు విశ్వవిద్యాలయ అధికారులకు.....

పరిశోధన లోతులను తెలియజేసి పరిశోధన పట్ల నిబద్ధతను, ఆసక్తిని కలిగించడమే కాకుండా ఎటువంటి సందేహ నివృత్తిని కోరినా విశదంగా వివరించి, మరిన్ని సలహాలను, సూచనలను అందించి ఆసక్తిని, జిజ్ఞాసను కలిగిస్తూ మాతృసమానురాలుగా ఉంటూ, అడుగడుగునా ప్రోత్సహిస్తూ, బాధలలో కృంగిపోవద్దని ధైర్యం చెప్తూ, వెనుకంజ వేయకుండా ముందుకు సాగిపోవడమే జీవిత కర్తవ్యమని తెలుపుతూ అమ్మలా ఆదరించి, నా పరిశోధన పూర్తి కావడానికి పూర్తి సహాయ సహకారాలను అందించిన మా అమ్మ, స్నేహశీలి, సహనశీలి, సహృదయులైన, నా ఆరాధ్యురాలైన మా పర్యవేక్షకులు ఆచార్య ఎస్. శరత్ జ్యోత్స్నారాణి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.......

డాక్టరల్ కమిటీ మెంబర్లుగా ఉన్న ఆచార్యులు ఎన్.ఎస్.రాజుగారికి, ఆచార్య రేమిల్ల రామకృష్ణశాస్త్రి గార్లకూ.....

తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, తెలుగు శాఖ అధ్యాపకులు ఆచార్య జి. అరుణకుమారి గారికి, డా. పి. రాములు గారికి, డా. పి. పవన్ కుమార్ గారికి, డా. డి. వెంకటేశ్వరరావు గారికి, డా. బి. భుజంగరెడ్డి గారికి, డా. డి. విజయలక్ష్మి గారికి, డా. డి. విజయ కుమారి గార్లకూ......

నా చదువుకు పూర్తి సహకారాన్ని అందించిన అన్నలు, వదినలకు, తమ్ముళ్ళకు, మరదళ్ళకు, అక్కలకు, చెల్లెళ్ళకు, నాపై ప్రేమాభిమానాలు చూపుతూ నాకు భయభక్తులను నేర్పించి, ఎన్ని కష్టాలు ఎదురైనా, నీ వనుకున్నది సాధించమంటూనే సహృదయంతో మెలగమని, ఎవ్వరిని మాటల చేత నొప్పించవద్దని, ఎవరిపైన ఎక్కువగా ఆధారపడవద్దని చెప్పిన పెదనాన్న, చిన్నాన్నాలకు, మామాయ్యలకు, మేనత్తలకు, బంధువులందరికి.....

నా మనసులో అక్షరాల పిడుగులు కురుపించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గురువులందరికి, పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు గురువులందరికి.....

అమెరికా తెలుగు కథానిక పేరుతో వెలువడిన 11 సంకలనాలపై పరిశోధన చేస్తాననగానే ఎంతో ఆసక్తిచూపించి, ఎంతో సంతోషపడి, నాతో ఫోన్లో మాట్లాడి, కొన్ని సలహాలు ఇచ్చి, అమెరికా నుంచి పుస్తకాలు పంపించి, వంశీ రామరాజుగారి ద్వారా నాకు అందించడమే కాక, సహాయ సహకారాలను అందిస్తూ, అక్కడ రచయితలందరికి ఉన్నా అనుమానాన్ని నివృత్తిచేసి, నాకు సహకరించేలా చేసిన గురువర్యులు వంగూరి చిట్టెన్

రాజుగారికి, తమ విలువైన సమయాన్ని నా కోసం కేటాయించి, నా పరిశోధనకు సహాయం చేసిన అక్కినపల్లి సుబ్బారావుగారికి, సత్యం మందపాటిగారికి, నిడదవోలు మాలతిగారికి, ఎస్. నారాయణ స్వామిగారికి, తాటిపాముల మృత్యుంజయుడుగారికి, చంద్ర కన్నెగంటిగారికి, డా. దారా సురేంద్రగారికి, ఉమ ఇయుణ్ణిగారికి, పూడిపెద్ది శేషశర్మగారికి, చెరుకూరి రమాదేవిగారికి, శ్యామలదేవి దశికగారికి, సోమ సుదేష్ణగారికి, ఆర్. శర్మ దంతుర్తిగారికి, శ్రీనివాస ఫణి కుమార్ డొక్క గార్లకూ.....

పరిశోధనకు అవసరమైన పుస్తకాలను సేకరించుకొనడానికి సహకరించిన ఇందిరాగాంధీ మెమోరియల్ (హైదరాబాదు విశ్వవిద్యాలయం) గ్రంథాలయ సిబ్బందికి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయ సిబ్బందికి, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (అనంతపురం) గ్రంథాలయ సిబ్బందికి......

నాలో ఉత్సాహన్ని రేకెత్తించిన శర్మ, సుధాకర్, మణి, మాకినీడిగార్లకు, నిశబ్దనదిలాంటి పలివెల బ్రదర్స్‌కు, నా పరిశోధనలో చేదోడు వాదోడుగా ఉన్న నా తమ్ముడు రాజుకు, వేణులకు.......

నా పరిశోధన గ్రంథ నిర్మాణానికి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చిన సీనియర్ అన్నలు గుండిమెడ శ్రీనివాస్, శ్యామ్, రామేష్, నాగరాజులకు, నా పరిశోధనకు సహకరించిన ప్రాణ స్నేహితులు సత్యనారాయణ, లీలా కుమార్, లింగమల్లు, మెట్టా నాగేశ్వరరావు, మహేష్ రామలింగం, రామేశ్వర్‌కు, స్నేహితులు శ్రీకాంత్, కిషోర్, బాబురావు, విక్రాంత్‌లకు, నా జూనియర్ తమ్ముళ్ళు రాయమల్లు, పైడిరాజు, శ్రీనివాస్, కోటి లకు......

పరిశోధనకు కావలసిన ఆర్థిక సహకారాన్ని అందించిన యు.జి.సి. వారికి.....

తెలుగు శాఖలోని కార్యాలయ సిబ్బంది శ్రీ భవానీ శంకర్, రాంబాబు, గణేష్ గార్లకు, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నా పరిశోధనకు సహకరించిన అందరికీ.......

మా ఇంటి వారసుడు, మా పుత్ర రత్నం వినయ్ కుమార్‌కు, మా ఇంటి దీపాలు, మా బంగారు తల్లులైన శైలజ, లిఖిత, సంజన, మేఘన, రజితలకు.......

హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలతో......

పలివెల చిరంజీవి రావు

ప్రస్తావన

భాగంగావర్ణనాత్మకఎత్తుగడ, పాత్రపరిచయాత్మకఎత్తుగడ, కథనాత్మకఎత్తుగడ అమెరికా తెలుగు రచయితలు దాదాపు రెండు దశాబ్దాల నుంచి తెలుగు సాహిత్యంలో కథలను రాస్తున్నారు. వీరు 1964 నుంచి కథలురాస్తున్నారు. కాని 1964 లో అమెరికా తెలుగు రచనలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఆ తర్వాత అక్కడక్కడ అమెరికా తెలుగు కథలు వెలువడుతూ వచ్చాయి. అయినా ఆ రచనలకు అంతగా గుర్తింపురాలేదు. ఆ పరిస్థితులలో "వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా" అనే సంస్థను వంగూరి చిట్టెన్ రాజు హ్యూస్టన్‌లో స్థాపించి ఆ కథలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. 1995 ప్రాంతం నుంచి "వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా" తెలుగు సాహిత్య ప్రక్రియల్లో అమెరికా తెలుగు కథలకు గొప్ప గుర్తింపు తెచ్చింది. ఈ వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ పేరుతో అమెరికా తెలుగుకథకులకు సాహితీ పురస్కారాలు ఇవ్వడం ప్రతి ఏడాదీ కథా సంకలనాలు రావడం,వాటి ఆవిష్కరణల సందర్భంగా కథా సదస్సులు జరగడం మొదలైన పరిణామాలు 1995 ప్రాంతం నుంచే మొదలయ్యాయి. వీటి ప్రభావం వల్ల విశ్వవిద్యాలయాల్లో కథకు ఆదరణ లభించింది. అమెరికా తెలుగు కథలమీద పరిశోధన వేగం పుంజుకుంది. ఈ క్రమంలో హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యా శరత్ జ్యోత్స్నారాణిగారు అమెరికా తెలుగు కథలపై పరిశోధన చెయ్యమని సలహా ఇచ్చారు. నేను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోఎం. ఫిల్. పూర్తి చేసి హైదరాబాదు విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి లో చేరాను. నా పర్యవేక్షకులు ఆచార్య శరత్ జ్యోత్స్నారాణిగారు కథలపై పరిశోధన చెయ్యమని సూచించారు. ఆమె సలహా మేరకు పరిశోధన చేశాను.

అమెరికా తెలుగు కథల పేరుతో ఇప్పటివరకు 11 సంకలనాలు వచ్చాయి. వాటిపై పరిశోధన చేశాను. నా పరిశోధనలో అమెరికా తెలుగు కథానికలలోని వస్తువును విశ్లేషించి, శిల్ప వివేచనకు పూనుకున్నాను. ఈ కథలు సుమారు 380 కి పైగా కథలు ఉన్నాయి. ఈ కథలన్ని చదివిన తర్వాత ఈ క్రింది ప్రణాళికను రూపొందించాను. దీని ప్రకారమే నా సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించాను.

అమెరికా తెలుగు కథలన్నీ పరిశీలిస్తే మొదటితరం కథల్లో ముఖ్యంగా కల్చర్ షాక్ కథలు, తెలుగు జీవనానికి సంబంధించిన కథలు, స్త్రీ సమస్యలకు సంబంధించిన కథలు. పిల్లల పెళ్ళిళ్ల విషయంలో తల్లితండ్రులు ఎదుర్కొన్న సమస్యలకుసంబంధించిన కథలు, పరిహాసానికి సంబంధించిన కథలు,మనుషుల అంతరంగాలను విప్పి చెప్పే కథలు, మానవనైజాలను చీల్చి చూపించే కథలు, జ్ఞాపకాలతో, నిట్టూర్పులతో, అనుభవాలతో, అసంతృప్తులతో, అమెరికా తెలుగు కథలన్ని అమెరికాలోని వివిధ ప్రాంతాల నుంచి పుట్టుకొచ్చినవి. ఆరాటాల నుంచి, బెంగల నుంచి, స్పృశించిపోయే అనుభావాల నుంచి ఇవి పుట్టుకొచ్చాయి. సుమారు గత పదిహేను

సంవత్సరాలుగా అమెరికా తెలుగు కథలు పలువన్నెలు, చిన్నెలు అలవరుచుకుంటున్నాయి. ఈ కథలలో మనుషుల మనస్తత్వాలు ఎలా వున్నాయో మనకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. అంతేకాక మానసిక ఘర్షణలు, వాళ్ళ అంతర్గతంగా ఎదుర్కొనే సమస్యలు కనిపిస్తాయి. అలాగే ఆదర్శాలను, జీవన పరిణామాలను వెల్లడిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్న కథలకు భౌతికంగా, మానసికంగా భిన్నమైన వస్తువులను తీసుకొని రాసిన అమెరికా తెలుగు కథలు అనేకం ఉన్నాయి.

అమెరికా తెలుగు కథలు – భూమిక అనే మొదటి అధ్యాయంలో అమెరికా తెలుగు కథలు – పరిణామం, అమెరికా తెలుగు కథ – నేపథ్యం తెలిపి ఇందులో సామాజిక నేపథ్యం, డయాస్పోరా నేపథ్యం, నాస్టాల్జియా నేపథ్యం, ఆర్థిక నేపథ్యం, ప్రాంతీయ నేపథ్యాలను వివరించాను.

అమెరికా తెలుగు కథలు – కథకుల పరిచయం అనే రెండవ అధ్యాయంలోడాక్టర్ విశ్వనాధ అచ్యుత దేవరాయలు, వెల్చేరు నారాయణరావు, వేదుల చిన్న వేంకట చయనులు, వేలూరి వేంకటేశ్వరరావు, పట్టిసపు రాధామహాలక్ష్మి, డాక్టర్ గవరసాని సత్యనారాయణ, నిడదవోలు మాలతి, విజయలక్ష్మి రామకృష్ణన్, ఏల్చూరి విజయరాఘవరావు, లలిత జొన్నాల్, ముత్యాల సీత, శ్రీనివాస ఫణికుమార్ డొక్క, గరిమెళ్ళ నారాయణ, ఆరి సీతారామయ్య, శ్రీనివాసరావు కలశపూడి, వంగూరి చిట్టెన్ రాజు, సత్యం మందపాటి, ఎస్. నారాయణ స్వామి (శంకరగిరి), కె.వి.ఎస్. రామారావు, చంద్ర కన్నెగంటి, సుబ్బారావు అక్కినపల్లి, సాయి బ్రహ్మానందం గొర్తి, కొమరవోలు సరోజ, పూడిపెద్ది శేషశర్మ, జె.యు.బి.వి. ప్రసాద్, ఆర్.శర్మ. దందుర్తి, రమాకాంతరావు చాకలికొండ, మరువాడ రాజేశ్వరరావు,దుర్గ యర్రమిల్లి, కె.వి. గిరిధరరావు, మద్దూరి శివప్రసాద్,యార్లగడ్డ కిమీర, అక్కిరాజు భట్టిప్రోలు, సావిత్రి మాచిరాజు, సచ్చిదానందమూర్తి దామరాజు, వసుంధరదేవి కలశపూడి, వసంత లక్ష్మి పుచ్చా, చెరుకూరి రమాదేవి, సుదేష్ణ సోమ, కల్పన రెంటాల, డాక్టర్ వేద, విప్లవ్ పుట్టా, మహేష శనగల, అపర్ణ గునుపూడి మునుకుట్ల, దీప్తి (గోర) కనుపర్తి, గిరిజాశంకర్ చింతపల్లి, రామనాధ్ కందాళ, తాటిపాముల మృత్యుంజయుడు, వెంపటి హేమ, భాస్కర్ పులికల్, తమ్మినేని యదుకుల భూషణ్, శ్యామలదేవి దశిక, డాక్టర్ దారా సురేంద్ర, డాక్టర్ సుదర్శన్ రాజు, ఉమ ఇయుణ్ణి, మాలెంపాటి ఇందిరాప్రియదర్శిని, కాశీనాధుని రాధ, చల్లా సత్యవతి, డాక్టర్ వైదేహి శశిధర్, కనకదుర్గ ఎర్రమిల్లి, శారదపూర్ణ శొంఠి, మొదలైన వారి పరిచయాలు తెలిపాను. సుమారు అమెరికాలో కథలు రాస్తున్నవారి సంఖ్య 117 మంది.

అమెరికా తెలుగు కథలు – సామాజికాంశాలు అనే మూడవఅధ్యాయంలో మానవసంబంధాలలో, కుటుంబసంబంధాలను, తల్లిదండ్రుల పిల్లల సంబంధాలను, స్త్రీ – పురుషసంబంధాలను, వైవాహిక సంబంధాలను, భార్యభర్తలసంబంధాలను, వరకట్న సమస్య – గృహహింస సంబంధాలను, వివాహేతర

సంబంధాలను, వృద్ధుల సంబంధాలను, వ్యక్తుల వ్యక్తిత్వసంబంధాలను, ప్రేమ సంబంధాలను, ఉద్యోగ సంబంధాలను, స్నేహ సంబంధాలను, మానవత్వ సంబంధాలను, మనస్తత్వ కథలను, మధుర స్మృతి కథలను, మాతృదేశాభిమానానికి సంబంధించిన కథలను, కల్చర్ షాక్ కథలను, వర్ణవైషమ్యకథలను, సైన్సు ఫిక్షన్ కథలను, ఆర్థిక సంబంధాలను, డయాస్పోరా ఇతరాలను వివరించాను.

నాల్గవఅధ్యాయంలో అమెరికా తెలుగుకథలు – సాంస్కృతికాంశాలలో భాగంగా సంస్క ృతి సంప్రదాయాలను, మూఢనమ్మకాలు, వేష–భాషలను, మతాన్ని, కులాన్ని, పండుగలను, కళలను, ఆహారపు అలవాట్లను, విద్యావిధానానికి సంబంధించిన కథలను వివరించాను.

ఐదవఅధ్యాయంలో అమెరికా తెలుగు కథలు – శిల్ప వివేచనలో భాగంగా వస్తువు, శిల్పం, కథలశిల్పంలో భాగంగా ఉత్తమపురుషకథనం, ప్రథమపురుషకథనం, ఫ్లాష్‌బ్యాక్ కథనం, సంఘటన, సన్నివేశం, భాషాశైలిలో భాగంగా నుడికారం, జాతీయాలు, సామెతలు, ఆంగ్ల పదాలు, మాండలికాలను తెలిపాను. వర్ణనలో భాగంగా వస్తువర్ణన, ప్రకృతివర్ణన, రూపవర్ణన, భావవర్ణనను తెలిపాను. శీర్షికలో భాగంగా వస్తుగతమైన శీర్షిక, పాత్రాగతమైన శీర్షిక, భావగతమైన శీర్షిక, సంఘటనాపరమైన శీర్షిక, అన్యభాషాపదగతమైన శీర్షికలను వివరించాను. ఎత్తుగడలో, సంభాషణాత్మకఎత్తుగడ, సన్నివేశాత్మకఎత్తుగడ, ప్రశ్నతోకూడిన ఎత్తుగడ, ప్రభాతసమయంతో కూడిన ఎత్తుగడ, పిలుపుతో కూడిన ఎత్తుగడ తెలియజేశాను. పాత్రలు, ముగింపులో భాగంగా తరంగపద్ధతిలో ముగింపు, నిశ్చల లేదా భావస్ఫోరకముగింపులకు సంబంధించిన కథలను తెలిపి, మొత్తం ఐదు అధ్యాయాలతో నా పరిశోధన పూర్తి చేశాను.

విషయ సూచిక

కృతజ్ఞతలు .... i-ii

ప్రస్తావన .... iii-v

అధ్యాయం 1 **1-15**

అమెరికా తెలుగు కథలు – భూమిక **1**

పరిచయం **1**

అమెరికా తెలుగు కథలు – పరిణామం **2**

1. అమెరికా తెలుగు కథ – నేపథ్యం 6

1.1. సామాజిక నేపథ్యం 6

1.2. డయాస్పోరా నేపథ్యం 9

1.3. నాస్టాల్జియా నేపథ్యం 12

1.4. ఆర్థిక నేపథ్యం 15

1.5. ప్రాంతీయ నేపథ్యం 16

అధ్యాయం 2 **21-108**

అమెరికా తెలుగు కథలు –కథకుల పరిచయం **21**

2.1. డా: విశ్వనాధ అచ్యుత దేవరాయలు 21

2.2. వెల్చేరు నారాయణరావు 21

2.3. వేదుల చిన్న వేంకట చయనులు: 25

2.4. పట్టిసపు రాధామహా లక్ష్మి 26

2.5. డా. గవరసాని సత్యనారాయణ 29

2.6. నిడదవోలు మాలతి 30

2.7. వేలూరి వేంకటేశ్వరరావు 33

2.8. విజయలక్ష్మి రామకృష్ణన్ 40

2.9. ఏల్చూరి విజయరాఘవరావు 40

2.10. లలిత జొన్నాల్ 41

2.11. ముత్యాల సీత 41

2.12. కొమరవోలు సరోజ 42

2.13. శ్రీనివాస ఫణి కుమార్ డొక్క 44

2.14. గరిమెళ్ళ నారాయణ 46

2.15. యార్లగడ్డ కిమీర 47

2.16. పూడిపెద్ది శేషశర్మ 49

2.17. శ్రీనివాసరావు కలశపూడి 50

2.18. జె. యు. బి. వి. ప్రసాద్ 51

2.19. ఆర్, శర్మ దంతుర్తి 52

2.20. రమాకాంతరావు చాకలికొండ 54

2.21. మరువాడ రాజేశ్వర రావు 55

2.22. ఎస్. నారాయణ స్వామి (శంకరగిరి) 56

2.23. దుర్గ యర్రమిల్లి 58

2.24. కె.వి. ఎస్. రామారావు 58

2.25. చంద్ర కన్నెగంటి 62

2.26. కె. వి. గిరిధరరావు 64

2.27. మద్దూరి శివప్రసాద్ 65

2.28. అక్కిరాజు భట్టిప్రోలు 66

2.29. సావిత్రి మాచిరాజు 67

2.30. వంగూరి చిట్టెన్ రాజు 69

2.31. సచ్చిదానందమూర్తి దామరాజు 71

2.32. సత్యం మందపాటి 72

2.33. వసుంధరదేవి కలశపూడి 75

2.34. వసంత లక్ష్మి పుచ్చా 76

2.35. చెరుకూరి రమాదేవి 76

2.36. సుదేష్ణ సోమ 78

2.37. సుబ్బారావు అక్కినపల్లి 80

2.38. కల్పన రెంటాల 81

2.39. సాయి బ్రహ్మానందం గొర్తి 82

2.40. డా: వేద 84

2.41. విప్లవ్ పుట్టా 85

2.42. మహేష్ శనగల 86

2.43. అపర్ణ గునుపూడి మునుకుట్ల 86

2.44. దీప్తి (గోర)కనుపర్తి 87

2.45. గిరిజాశంకర్ చింతపల్లి 88

2.46. రామనాథ్ కందాళ 89

2.47. తాటిపాముల మృత్యుంజయుడు 90

2.48. వెంకట హేమ 90

2.49. భాస్కర్ పులికల్ 91

2.50. ఆరి సీతారామయ్య 92

2.51. తమ్మినేని యదుకులభూషణ్ 93

2.52. శ్యామలదేవి దశిక 96

2.53. డా. దారా సురేంద్ర 98

2.54. డా. సుదర్శన్ రాజు 100

2.55. ఉమ ఉమ ఇయుణ్ణి 100

2.56. ఇందిరాప్రియదర్శిని మాలెంపాటి 103

2.57. కాశీనాధుని రాధ 103

2.58. చల్లా సత్యవతి 104

2.59. మంగళ కందూర్ 104

2.60. విశ్వనాథ్ వడ్లమాని 105

2.61. డాక్టర్ వైదేహి శశిధర్ 105

2.62. కనకదుర్గ ఎర్రమిల్లి 107

2.63. శారదపూర్ణ శొంఠి 108

అధ్యాయం 3 109-244

అమెరికా తెలుగు కథలు - సామాజికాంశాలు 109

3.1. మానవ సంబంధాలు 111

3.1.1. కుటుంబ సంబంధాలు 112

3.1.2. తల్లిదండ్రుల - పిల్లల సంబంధాలు 121

3.1.3. స్త్రీ - పురుష సంబంధాలు 134

3.1.4. వైవాహిక సంబంధాలు 142

3.1.5. భార్యాభర్తల సంబంధాలు 148

3.1.6. వరకట్న సమస్య - గృహహింస కథలు 158

3.1.7. వివాహేతర సంబంధాలు 161

3.1.8. ఉద్యోగ సమస్యలకు సంబంధించిన కథలు 165

3.1.9. స్నేహ సంబంధాలు 168

3.1.10. ప్రేమకు సంబంధించిన కథలు 169

3.1.11. వృద్ధులకు సంబంధించిన కథలు 174

3.1.12. వ్యక్తుల వ్యక్తిత్వ సంబంధాలు 181

3.1.13. మానవత్వం కథలు 194

3.1.14. మనస్తత్వం కథలు 200

3.1.15. వర్ణ వైషమ్యం కథలు 201

3.1.16. కల్చర్ షాక్ కథలు 205

3.1.17. సైన్సు ఫిక్షన్ కథలు 207

3.1.18. మధుర స్మృతులు 213

3.1.19. మాతృదేశాభిమానానికి సంబంధించిన కథలు 217

3.1.20. ఆర్థిక సంబంధాలు 223

3.1.21. డయాస్పోరా ఇతరాలు 234

అధ్యాయం 4 245-290

అమెరికా తెలుగు కథలు – సాంస్కృతికాంశాలు 245

4.1. సంస్కృతి – సంప్రదాయాలు 248

4.2. మూఢ నమ్మకాలు 257

4.3. వేష – భాషలు 264

4.4. కులం 268

4.5. మతం 271

4.6. పండుగలు 273

4.7. కళలు 276

4.8. ఆహారపు అలవాట్లు 279

4.9. విద్యా విధానం 284

అధ్యాయం 5 291-352

అమెరికా తెలుగు కథలు – శిల్ప వివేచన

5.1. వస్తువు 292

5.2. శిల్పం 296

5.2.1. కథన శిల్పం 297

5.2.1.1. ఉత్తమ పురుష కథనం 298

5.2.1.2. ప్రథమ పురుష కథనం 299

5.2.1.3. ఫ్లాష్ బ్యాక్ కథనం 299

5.2.2. సంఘటన 300

5.2.3. సన్నివేశం 303

5.2.4. భాషా శైలి 305

5.2.4.1. నుడికారం 306

5.2.4.2. జాతీయాలు 308

5.2.4.3. సామెతలు 310

5.2.4.4. ఆంగ్ల పదాలు 313

5.2.4.5.	మాండలికాలు	320
5.2.5.	**వర్ణన ....**	322
5.2.5.1.	**వస్తు వర్ణన ....**	323
5.2.5.2.	ప్రకృతి వర్ణన	324
5.2.5.3.	రూప వర్ణన..	326
5.2.5.4.	భావ వర్ణన..	327
5. 2 .6.	**శీర్షిక ....**	328
5.2.6.1.	వస్తుగతమైన శీర్షిక..	329
5.2.6.2.	పాత్రగతమైన శీర్షికలు..	330
5.2.6.3.	భావపరమైన శీర్షికలు	330
5.2.6.4.	ముఖ్య సంఘటనా పరమైన శీర్షికలు..	330
5..2.6.5.	అన్యభాషా పదాలు శీర్షికలు..	330
5.2.7.	**ఎత్తుగడ ....**	331
5.2.7.1.	వర్ణనాత్మక ఎత్తుగడ	332
5.2.7.2.	పాత్ర పరిచయాత్మక ఎత్తుగడ	333
5.2.7.3.	కథనాత్మక ఎత్తుగడ	334
5.2.7.4.	సంభాషణాత్మక ఎత్తుగడ..	336
5.2.7.5.	సన్నివేశాత్మక ఎత్తుగడ	337
5.2.7.6.	ప్రశ్నతో కూడిన ఎత్తుగడ..	338
5.2.7.7.	ప్రభాత సమయంతో కూడిన ఎత్తుగడ	339
5.2.7.8.	పిలుపుతో కూడిన ఎత్తుగడ	339
5.2.8.	**పాత్రలు..**	340
5.2.9.	**ముగింపు ....**	342
5.2.9.1.	తరంగ పద్ధతిలో ముగింపు..	344
5.2.9.2.	నిశ్చల లేదా భావస్ఫోరక ముగింపు..	345
ముగింపు		**353**
ఆధార గ్రంథాలు		357

అధ్యాయం – 1

అమెరికా తెలుగు కథలు – భూమిక

అధ్యాయం – 2

అమెరికా తెలుగు కథలు – కథకుల పరిచయం

అధ్యాయం – 3

అమెరికా తెలుగు కథలు – సామాజికాంశాలు

అధ్యాయం – 4

అమెరికా తెలుగు కథలు – సాంస్కృతికాంశాలు

అధ్యాయం – 5

అమెరికా తెలుగు కథలు – శిల్ప వివేచన

1. అమెరికా తెలుగు కథలు - భూమిక

పరిచయం

కథాసాహిత్యం భారతదేశంలోనే కాక, అమెరికాలోనూ కూడా ఎక్కువ ప్రచారంలో ఉన్న ప్రక్రియ. 20వ శతాబ్దంలో తెలుగు కథాసాహిత్యాన్ని లోతుగా పరిశీలిస్తే అమెరికా తెలుగు కథకి కొన్ని దశబ్దాల చరిత్ర ఉన్నట్టే కనిపిస్తోంది. ఈ శతాబ్దంలో అమెరికాలో తెలుగు సాహిత్యానికి వికాసోదయం కలిగింది. తెలుగు కథాసాహిత్యంలో అమెరికా తెలుగు కథ పెద్దపీటను ఆక్రమించుకుంటుంది. 1964 నుంచి చూసినట్లయితే ఒకప్పుడు అమెరికా తెలుగు కథలు రాసేవారు బహుతక్కువ. తర్వాత తర్వాత అనేక మంది కథా రచయితలు పుట్టుకొచ్చారు. ఇప్పుడు అమెరికా తెలుగు కథా రచయితలు తెలుగులో కథలకంటే విభిన్నంగా రాస్తున్నారు. అమెరికా తెలుగు కథా సాహిత్యం అప్పుడూ, ఇప్పుడూ రెండు భిన్న సంస్కృతులతో బలంగానే సాగుతుంది. ఒకప్పుడు పత్రికలలో మనదేశంలో అమెరికా తెలుగు కథలు అతితక్కువగా ముద్రించేవారు. కాని ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు అంతర్జాలంలో పత్రికలు వచ్చాయి. అనేక పత్రికలను ఆన్‌లైన్ ద్వారా మనకందరికి అందిస్తున్నారు. ఒక్కొక్క పత్రికలో ఒక్కొక్కసారి అమెరికా తెలుగు కథలను మన తెలుగు పత్రికల్లో వేస్తున్నారు. దీనితో అమెరికాలో మన తెలుగువారు రాసిన కథాసాహిత్యం మనందరికి అందుతుంది.

ప్రవాసాంధ్రులు ఎక్కడున్నా తమ భాషాసంస్కృతులను మరచిపోరు అన్నమాట వాస్తవం. ఆంధ్రదేశపు సరిహద్దులు దాటి భారతదేశంలో అనేక రాష్ట్రాలలో స్థిరపడిన ఆంధ్రుల జీవన విధానాన్ని పరిశీలిస్తే ఈ మాట తేటతెల్లమవుతుంది. పదివేల మైళ్లు దూరం వెళ్ళి అమెరికాలో స్థిరపడిన ఆంధ్రులకు కూడా తెలుగు భాష, సంస్కృతులపై మమకారం ఏమాత్రం తగ్గిపోలేదు. ఉత్తర అమెరికాకి వలస వచ్చి స్థిరపడిన మనవాళ్ళు తమ జీవన విధానం గురించి ఫోటోలు, వీడియోలు, ఉత్తర ప్రత్యుత్తరాలు...మొదలైన వాటిద్వారా అనేక రకాలుగా రికార్డు చేసుకుంటూ ఉంటారు. సాహిత్యరూపకంగా అవి పదిలపరచినప్పుడు వాటికి శాశ్వతమైన విలువ కలుగుతుంది. అమెరికా ఆంధ్రుల జీవితాల్లో తరుచు తారసపడే పరిస్థితులనీ, సమస్యలనీ, వాటి పరిష్కారాలనీ నవలలుగా, కథలుగా, కవితలుగా రాస్తున్న రచయితలు అభినందనీయులు.

1960 లో వచ్చి స్థిరపడినవారు 1970 ల నాటికి కొంచెం తమ భాషా సంస్కృతుల పరిరక్షణకై ఆలోచనలు ప్రారంభించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వెలువడిన మొట్టమొదటి తెలుగు పత్రిక "తెలుగు భాషా పత్రిక". పెమ్మరాజు వేణుగోపాలరావు ప్రధాన సంపాదకులుగా, గవరసాని సత్యనారాయణ మేనేజింగ్ ఎడిటర్‌గా మొదటి సంచిక ఏప్రిల్ 1970 లో వెలువడింది. ఈ పత్రికలో ప్రచురించిన మొట్టమొదటి తెలుగు కథలు

శ్రీమతి చెరుకూరి రమాదేవి “పుట్టిల్లు”, కోమలా దేవి “పిరికివాడు”, కస్తూరి రామకృష్ణారావు “యవ్వన కుసుమాలు వాడిపోతే” మొదలైనవి. ఉత్తర అమెరికా రాత ప్రతిగా ప్రచురించబడిన మొట్టమొదటి తెలుగు పుస్తకం శ్రీశ్రీ గారి “సిప్రాలి” 1981 హ్యూస్టన్ లో వెలువడింది. తెలుగు కళాసమితిచే నడపబడుతున్న తెలుగుజ్యోతి పత్రికలో అమెరికా తెలుగు కథలు ఎక్కువగా ప్రచురించబడ్డాయి. కె.వి. యస్. రామారావు తొలి సంపాదకులుగా అమెరికాలో ప్రారంభించిన మొట్టమొదటి అంతర్జాల సాహిత్య పత్రిక “ఈ మాట”.

అమెరికా తెలుగు కథ – పరిణామం:

ఎందరో తెలుగువారు మనదేశాన్ని వదలి వేరే దేశాలకు వెళ్ళిపోతున్నారు, ఇకముందు కూడా వెళ్తారు. బర్మా, మలేషియా, ఫిజీ, ఇండోనేషియా, దక్షిణ అమెరికా, మారిషస్, సింగపూర్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా ఒకటేమిటి – ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్న మన తెలుగువారు తరతరాలుగా ఇతరదేశాలలో నివసిస్తూనే ఉన్నారు. అలాగే ఉత్తర అమెరికాకి తెలుగువారు 1960 లో వచ్చారు. వలస వచ్చి ఇక్కడే స్థిరపడిపోవడం 1970ల నుంచి ప్రారంభమైంది. వారంతా ప్రవాసాంధ్ర కథా రచయితలుగా పేరు పొందారు.

అమెరికా తెలుగు కథాపరిణామాన్నే అమెరికా తెలుగు సాహిత్య పరిణామంగా చెప్పవచ్చు. అమెరికా తెలుగు కథ పుట్టు పూర్వోత్తర వికాసాలను పరిశీలిస్తే 1965 ప్రాంతపు తొలిదశలో అమెరికా గడ్డపై కాలుమోపిన తెలుగువారు, ఆ సరికొత్త వ్యవస్థలో సర్దుకుపోలేక విపరీతమైన ఒత్తిళ్ళకులోనై సాహిత్యం జోలికిపోలేదు. కాని 1970 ప్రాంతంలో ఈ పరిస్థితులు మారి సాహిత్య సృజనకు అనుకూలమైన వాతావరణం ఏర్పచుకున్నారు. 1970 నుండి అమెరికాలో ప్రతీ ప్రాంతం నుంచి స్థానికంగా కొందరు రచయితలు, సాహితీవేత్తలూ తమకు తోచిన విధంగా రచనలు చేస్తున్నారు. 1990 ప్రాంతంలో అమెరికాలోని తెలుగువారిలో వర్గబేధాలు అంతకు ముందుకంటే ఎక్కువగా చోటు చేసుకున్నాయి. అప్పటికే అంతంత మాత్రంగా ఉన్న తెలుగు రచయితల పరిస్థితి అటూ ఇటూగా ఉంది. ఆ పరిస్థితులలో “వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా” అనే సంస్థను వంగూరి చిట్టెన్ రాజు హ్యూస్టన్, టెక్సాస్‌లో స్థాపించారు. దీనికి ప్రధాన సంపాదకులుగా పెమ్మరాజు వేణుగోపాలరావు, గౌరవ సంపాదకులుగా ఇంద్రగంటి శ్రీకాంత శర్మ ఉన్నారు. ఈ వంగూరి పౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ పేరుతో అనేక కథా సంకలనాలు వెలువడ్డాయి. అందులో 1995 లో “అమెరికా తెలుగు కథానిక” అనే పేరుతో మొదటి సంకలనం వెలువడింది. ఇప్పటివరకు ఈ సంస్థ నుండి 12 సంకలనాలు వచ్చాయి. ఈ సంకలనాలలోని కథా నేపథ్యాలు విభిన్న కోణాలతో రాయబడ్డాయి. దీంతో అంతకుముందు రచనా వ్యాపకం కలిగిన వారేకాక కొత్తవారు కూడా కలంపట్టి తమ సంఘర్షణలను కథలుగా మలచడం ప్రారంభించారు.

తొలిదశలో అక్కడికి వచ్చినవారు వేరు వేరు సంవత్సరాలలో రావడం చేతనో, వేరు వేరు ప్రాంతాలలో స్థిరపడటం చేతనో, మొదటిలో వారి మధ్య పరిచయాలు అంతగా లేకపోవడం చేతనో అమెరికాలో వెలువడిన తొలికథ ఏది? తొలి కథకులు ఎవరు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పడం వీలు కాదు. కాని అమెరికాలో తొలి తెలుగుకథ ఉత్తర అమెరికా తెలుగు కథారచయిత "స్వర్గీయ పులిగండ్ల మల్లికార్జునరావు" కెనడాలో "వాహిని" ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఏప్రిల్ 24, 1964 సంచికలో ముద్రించబడింది. ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చినవారు "రచన" శాయిగారు. రెండో కథ 1966 లో దోతంశెట్టి వీరభద్రరావు రాసిన కథ "గోడమీద గడియారం" ఆంధ్రసచిత్ర వార పత్రికలో ముద్రించారు. 1969 లో సీయస్సీ మురళి రాసిన కథ "మనిషి" భారతి మాసపత్రికలో ప్రచురించబడింది. 1970 లో చెరుకూరి రమాదేవి "పుట్టిల్లు" తెలుగు భాషా పత్రిక – అట్లాంటా 1970 లో వేమూరి వేంకటేశ్వరరావు "గోలిదోషం" ఆంధ్ర సచిత్రవారపత్రిక, 1971 లో వేమూరి వేంకటేశ్వరరావు "భూతద్దాలు"ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక, 1973లో కోమలాదేవి "జవాబు లేని ప్రశ్న" తెలుగుభాషా పత్రిక, అట్లాంటా, 1975 లో వంగూరి చిట్టెన్ రాజు "జులపాల కథ" మధురవాణి హ్యూస్టన్, 1975 లో భావరాజు "కొనేమనిషి" ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, 1977 లో మాచిరాజు సావిత్రి "దయ్యంపట్టింది" మొదటి తానా వార్షిక సంచిక – న్యూయార్క్, 1978 లో శిష్టావిజయ "ఊరుమారినా..." తెలుగు అమెరికా – చికాగో, 1979 లో అయ్యగారి రమామణి "కలనుండి ఇలకు" రెండవ తానా వార్షిక సంచిక – డెట్రాయిట్, 1979 లో కడప శైలజ "మళ్ళీ పెళ్ళి" రెండవ తాన వార్షిక సంచిక, 1979లో వేమూరి చంద్రావతి "పిలుపు తెచ్చిన పేచీ" తెలుగువెలుగు – న్యూయార్క్, 1980 లో అరుణ గల్లా "తలక్రిందులైన" తెలుగు అమెరికా – చికాగో, 1981 లో చెరుకూరి రమాదేవి "శ్యామ"–మూడవ తానా వార్షిక సంచిక – చికాగో, 1981 లో కృష్ణప్రియ "న్యూయార్క్ చేరిన నా అనుభవం" తెలుగు అమెరికా – చికాగో, 1983లో అరుణ గల్లా "అమెరికా సిటిజన్" తెలుగు వెలుగు – చికాగో, 1983 లో నళిని "అదితం హరిణి" తెలుగు వెలుగు – చికాగో, 1983 లో రాణీ సంయుక్త "చింతం వంచన" నాలుగో తానా వార్షిక సంచిక – వాషింగ్టన్, 1984 వేణుగోపాలరావు "కలపటపు అన్వేషణ" మధురవాణి – హ్యూస్టన్, 1984 లో వసంత లక్ష్మీ పుచ్చా "అంతరంగంలో అలలు" మధురవాణి – హ్యూస్టన్, 1985 లో వేలూరి వేంకటేశ్వరరావు "మెటమారస్ (మార్పు)" ఐదో తానా వార్షిక సంచిక – లాస్ ఏంజల్స్, 1986 లో నిర్మలాదిత్య – భాస్కర్ పులికల్ అసలుపేరు "సైబీరియన్ క్రేన్స్" ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక, 1986 లో వంగూరి చిట్టెన్ రాజు "అమెరికా వాహన యోగం కథ"– మధురవాణి – హ్యూస్టన్, 1987 లో కోలగట్ల సూర్యప్రకాశరావు "గ్రంథచౌర్యం" ఆరవ తానా వార్షిక సంచిక – సెయింట్ లూయిస్. 1987 లో మీర్ అబ్దుల్లా "ఓ మంచి రొమాంటిక్ కథ" – ఆరవ తానా

వార్షిక సంచిక – సెయింట్ లూయిస్, 1987 లో మిథున "ప్రభాలతీ – పారిజాతం" ఆరవ తానా వార్షిక సంచిక –సెయింట్ లూయిస్, 1987 లో నిడదవోలు మాలతి "నిజానికీ ఫెమినిజానికీ మధ్య" – ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక – సెయింట్ లూయిస్. 1989 లో దామరాజు లక్ష్మి "అనగనగా ఓ తెలుగు వెలుగు కథ" – మధురవాణి హ్యూస్టన్, 1989 లో పట్టిసపు రామజోగి గంగాధరం "అమెరికాలో గిరీశం" మధురవాణి – హ్యూస్టన్, 1989 లో పట్టిసపు శకుంతల "గంగాధరం" మక్షికం, "మహాలక్ష్మి", "బాబాయి మహాశయుడు" మధురవాణి – హ్యూస్టన్, 1989 లో యడవల్లి రమణమూర్తి "అనుభవం" మధురవాణి – హ్యూస్టన్, 1990 లో కొమరవోలు సరోజ "ఉష్ణం ఉష్ణేణ శీతలః" తెలుగు జ్యోతి – న్యూజెర్సీ, 1990 లో మిర్తిపాటి వివేకానందరావు "ఇది కథ సుమా!" తానా వార్షిక సంచిక న్యూ ఓర్లియన్స్, 1990 లో సులోచన భండారు "స్వయంకృతం" తానా వార్షిక సంచిక – న్యూ ఓర్లియన్స్, 1991 లో అక్కినపల్లి సుబ్బారావు "వెన్నెల కురుసిన రాత్రి" ఎనిమిదవ తానా వార్షిక సంచిక – అట్లాంటా, 1991 లో మాలెంపాటి ఇందిరా ప్రియదర్శిని ఈ తరం కథ ఎనిమిదవ తానా వార్షిక సంచిక –– అట్లాంటా, 1991 లో మరువాడ రాజేశ్వరరావు "కులంగాడు" ఎనిమిదవ తానా వార్షిక సంచిక – అట్లాంటా, 1992 లో ఏ. సుదర్శనరాజు "మమకారం – మరోజన్మ" తెలుగుజ్యోతి – న్యూజెర్సీ, 1992 లో కామేశ్వరీదేవి "తీర్పు" తెలుగు స్పందన – కెనడా, 1992 లో కొవ్వలి (కస్తూరి) జ్యోతి "గణేష్ బర్త్ డే" తెలుగు స్పందన – కెనడా, 1992 లో రామకృష్ణమూర్తి చిట్టి – "యదార్థం ఇదికాదు" నాలుగవ ఆటా వార్షిక సంచిక – న్యూయార్క్, 1992 లో యార్లగడ్డ కిమీర "సభ లొస్తున్నాయి చిట్టి" – తెలుగు స్పందన – కెనడా, 1993 లో పెమ్మరాజు వేణుగోపాలరావు "దాంపత్యంలో అనుబంధం" తెలుగు జ్యోతి – న్యూజెర్సీ 1994 లో బేతన పల్లి జోస్ సుబ్బారావు "శోభనం ముహూర్తే" తెలుగుజ్యోతి – న్యూజర్సీ, 1994 లో పార్వతి పొన్నలూరి "ఇది కథ కాదు" తెలుగుజ్యోతి – న్యూజెర్సీ, 1994 లో వడ్లమాని పద్మావతి "ఒంటరి తనం" తెలుగు జ్యోతి – న్యూజెర్సీ, 1994 లో వై. రఘునాధరావు "కాళిదాసు" రచన మాసపత్రిక, 1995 లో జయప్రభ "శ్రీనివాసన్ తీర్మానం" ఐదవ తానా వార్షిక సంచిక – 1995 లో అపర్ణ మునుకుట్ల గునుపూడి "ఘర్షణ" తెలుగు పలుకు, 1995 లో కొమరవోలు సరోజ "మాతృదేవోభవ" తెలుగుజ్యోతి – న్యూజెర్సీ, 1995 లో శ్యామలాదేవి దశిక "ఆరోజు లే వేరు" తెలుగు జ్యోతి – న్యూజెర్సీ, 1995 పెమ్మరాజు వేణుగోపాలరావు "ఇంద్రప్రస్థంలో సీమంతం" తెలుగు జ్యోతి – న్యూజెర్సీ, ఎం. ఎస్. ప్రకాశరావు "వైకుంఠ పాళి" తెలుగు జ్యోతి – న్యూజెర్సీ, 1996 లో శ్యామ్ సోమయాజుల "గణపతి బొప్పా మౌరియా" అమెరికా తెలుగు కథానిక, 1997 లో కనక ప్రసాద్ "గులాబీ బేరం" పదకొండవ తానా వార్షిక సంచిక లాస్ ఏంజల్స్, 1997 లో పాలన కలంపేరు అసలు పేరు పారనంది లక్ష్మీ నరసింహం "జానకత్త – జంబూద్వీప యాత్ర" పదకొండవ తానా

వార్షిక సంచిక, లాస్ ఎంజిల్స్, 1998 లో మంగళ కందూర్ "అల్టిమేటం" ఐదవ ఆటా వార్షిక సంచిక – డెట్రాయిట్. 1998 లో సుదేష్ణ కలంపేరు అసలు పేరు సుదేష్ణారెడ్డి సోమ "ఆలంబన" అమెరికా తెలుగు కథానిక – ఐదవ సంకలనం, 1998 లో ఊటుకూరి విజ్ఞానేశ్వర కుమార్ "పోయిరా మాయమ్మ" రచన మాసపత్రిక, 1998 లో సాయి బ్రహ్మానందం గొర్తి "వలసజీవితం" ఆంధ్రభూమి, 1999 లో ఆరిసీతారామయ్య "సాహసం – సహవాసం" పన్నెండవ తానా వార్షిక సంచిక – సిన్సినాటి, 1999 లో గిరిజా శంకర్ చింతపల్లి "సుబ్బారావు రిటైరై పోలేదు" తానా రీజనల్ –డాలాస్, 1999 లో లక్ష్మీ కె. గౌడ్ "ముత్తైదువు" పన్నెండవ తానా వార్షిక సంచిక – సిన్సినాటి, 1999లో మాచిరాజు సావిత్రి "బొచ్చుకుక్క" పన్నెండవ తానా వార్షిక సంచిక, సిన్సినాటి, 1999 లో పిప్పిళ్ళ సూర్యప్రకాశరావు "ఎయిడ్స్ పాజిటివ్" పన్నెండవ తానా వార్షిక సంచిక సిన్సినాటి, 1999 లో "రవిశర్మ" కలం పేరు పూడిపెద్ది రవీంద్రనాధ శర్మ అసలుపేరు, "దేవలుడు బాబుకథ" అమెరికా భారతి, 1999 లో శ్రీనివాస ఫణికుమార్ డొక్కా "నేనూ – నాలేఖినీ" పన్నెండవ తానా వార్షిక సంచిక – సిన్సినాటి, 1999 లో సూర్యకాంతం పప్పు "అమెరికా ప్రయాణం" పన్నెండవ తానా వార్షిక సంచిక – సిన్సినాటి, 1999 లో వేలూరి వెంకటేశ్వరరావు "ఒక వంద గుంజీల గురించి" – ఈ మాట పత్రిక, 1999 లో విశ్వనాధ అచ్యుత దేవరాయలు "కథ కాని కథ" పన్నెండవ తానా వార్షిక సంచిక – సిన్సినాటి, 1999లో రాయుడు వృద్ధుల "మగతనిద్ర" తానా రీజినల్ – డాలస్, 2000 లో అక్కినపల్లి సుబ్బారావు "రైలు వెళ్ళిపోయింది" విపుల మాసపత్రిక, 2000లో దామరాజు సచ్చిదానందమూర్తి "మహాసభలు" మా వూరి కథలు, 2000 లో కలశపూడి శ్రీనివాసరావు "పిలుపు" ఆటా వార్షిక సంచిక – అట్లాంటా, 2000 కమల చిమట "భాషకందని మనిషి" ఆటా వార్షిక సంచిక – అట్లాంటా, 2000లో పూడిపెద్ది శేషుశర్మ "ఎండమావులు" ప్రవాసాంధ్రుల ఆశాకిరణం, 2000లో పుచ్చా అన్నపూర్ణ "ఆశయం"ఆటా వార్షిక సంచిక – అట్లాంటా, 2000 లో రాధిక నోరి "అబ్బాయి పెళ్ళి" ఆటా వార్షిక సంచిక – అట్లాంటా, 2000లో సాయిలక్ష్మీ కాళ్ళకూరి "ఇ, ఆ పెళ్ళి" ఆటా వార్షిక సంచిక – అట్లాంటా, 2000లో శ్యాంసుందర రావు పప్పు "పెళ్ళిమాటలు" ఆటా వార్షిక సంచిక – అట్లాంటా, 2000 లో వంగూరి చిట్టెన్ రాజు "చేగోడి కంప్యూటర్ కథ" మధురవాణి – హ్యూస్టన్ ఇలా అనేక కథలు వెలువడ్డాయి.

డెబ్భయ్యో దశకం నాటికి అమెరికాకు వచ్చే తెలుగువారి సంఖ్య క్రమంగా పెరగడంతో అక్కడి ముఖ్య నగరాలన్నింటిలోను తెలుగు సంఘాలు ఏర్పడటం, ఆ తర్వాత ఆ సంఘాలే చిన్నవో, పెద్దవో లిఖిత పత్రికలు ప్రచురించడం ఆరంభమైంది. ఆ తర్వాత కొంతకాలానికి అచ్చు పత్రికలు కూడా వెలువడ్డాయి. తెలుగు భాషా పత్రిక, మధురవాణి, తెలుగు ఆమెరికా పత్రికల్లో ఇక్కడున్న తెలుగు కథకుల కథలు ప్రచురించబడేవి. తొంబయ్యో

దశక ప్రారంభంతో తెలుగు వెలుగు, తెలుగు పలుకు, ఇంద్ర ధనస్సు, తెలుగు వాణి, పత్రికలు వెలుగు చూసాయి. ఈ పత్రికలన్నీ అమెరికా తెలుగు కథకు అగ్రతాంబులాన్ని ఇచ్చాయి.

1. అమెరికా తెలుగు కథ - నేపథ్యం:

అమెరికా ఆంధ్రుల జీవితంలో తటస్థపడే సమస్యలపై సగం కథలొచ్చాయి. 1994లో ఏర్పడిన వంగూరి ఫౌండేషన్ ఆఫ్ ఆమెరికా తెలుగు కథకు రాజ గౌరవాన్ని తెచ్చింది. ఈ ఫౌండేషన్ కృషితోనే 1995 జులైలో హ్యూస్టన్ నుంచి అమెరికా తెలుగు కథానిక మొదటి సంకలనం వచ్చింది. అమెరికా తెలుగు కథలన్ని క్రమంగా పరిశీలిస్తే మొదటి తరం కథల్లో ముఖ్యంగా కల్చర్ షాక్ కథలు, తెలుగు జీవనానికి సంబంధించిన కథలు, స్త్రీ సమస్యలకు సంబంధించిన కథలు, పిల్లల పెళ్ళిళ్ళ విషయంలో తల్లితండ్రులు ఎదుర్కొన్న సమస్యలకు సంబంధించిన కథలు, పరిహాసానికి సంబంధించిన కథలు, మనుషుల అంతరంగాలను విప్పి చెప్పే కథలు, మానవనైజాలను చీల్చి చూపించే కథలు, జ్ఞాపకాలతో, నిట్టూర్పులతో, అనుభవాలతో, అసంతృప్తులతో, అమెరికా తెలుగు కథలన్ని అమెరికాలోని వివిధ ప్రాంతాల నుంచి పుట్టుకొచ్చినవి. ఆరాటాల నుంచి, బెంగల నుంచి, స్పృశించిపోయే అనుభవాల నుంచి ఇవి పుట్టుకొచ్చాయి. సుమారు గత పదిహేను సంవత్సరాలుగా అమెరికా తెలుగు కథలు పలువన్నెలు, చిన్నెలు అలవరుచుకుంటున్నాయి. ఈ కథలలో మనుషుల మనస్తత్వాలు ఎలా వున్నాయో మనకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. అంతేకాక మానసిక ఘర్షణలు, వాళ్ళ అంతర్గతంగా ఎదుర్కొనే సమస్యలు కనిపిస్తాయి. అలాగే ఆదర్శాలను, జీవన పరిణామాలను వెల్లడిస్తాయి. ఈ కథలన్ని ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్న కథలకు భౌతికంగా, మానసికంగా భిన్నమైన నేపథ్యాలతో రాసిన కథలు అనేకం ఉన్నాయి. ప్రతి సంవత్సరం పత్రికల్లో అచ్చయ్యే కథలను, తానా, ఆటాలో బహుమతి పొందిన కథలను, వంగూరి చిట్టేన్ రాజు నిర్వహించే “వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా” వారి రచనల పోటీలో బహుమతి పొందిన కథలను సంకలనాలుగా ముద్రిస్తున్నారు. అమెరికా తెలుగు కథలు, మన దేశంలో ఉన్నవారి కంటే విభిన్నమైన వస్తువైవిధ్యంతో కథలు వస్తున్నాయని నేను చెప్పగలను. నేను 1995 నుంచి వచ్చే అమెరికా తెలుగు కథా సాహిత్యాన్ని గురించి విశ్లేషణ చేస్తున్నాను.

1.1. సామాజిక నేపథ్యం:

ప్రతి సమాజానికి మార్పు అన్నది సహజం. అటువంటి సమాజంలో మనిషి ఒక అణువుకాబట్టి, మనిషి కాలానుగుణంగా మారడం కూడా అంతే సహజం! సంఘంలోని ప్రజలకూ –ప్రజల మీద బతికే కొన్ని శ్రేణులకూ మధ్య అంతరమెలా దినదినాభివృద్ధి చెందుతుందో సమాజంలోని మానవ సంబంధాలు అనేక విధాలుగా

ఉంటాయి. స్త్రీ పురుష సంబంధాలు, భార్యాభర్తల సంబంధాలు, వివాహ సంబంధాలు, జాతుల మధ్య సంబంధాలు, ఉన్నవారికి లేనివారికి మధ్యగల సంబంధాలు, విభిన్న సంస్కృతుల మధ్య అంతరాలు, తరాల అంతరాలు, అమెరికన్ సంస్కృతులు, స్వదేశంలో బంధుప్రేమలు, పిల్లలపెంపకంలో ఎదురయ్యే సమస్యలు ఇక్కడ మెచ్చిన కథలు. ఈ సామాజిక సంబంధాలన్నీ ఒకే వరలో నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. కొన్ని సమాజాల్లో మార్పులు త్వరితంగానూ మరికొన్ని సమాజాల్లో మార్పులు నిదానంగా వస్తాయి. ఈ సామాజిక అంతరకల్లోలం ఒక దుర్భరస్థితికి చేరుతుందని, దానికి కారణాలు అమెరికా తెలుగింట్లో ఉన్నవని భవిష్యత్తులో సాగబోయే మానవ జీవనం గురించి అక్కడ, ఇక్కడ సామాజిక నేపథ్యాలతో చూపించి హెచ్చరించిన కథలు అమెరికా తెలుగు కథలు.

అమెరికా తెలుగువారి జన జీవనాన్ని తెలిపే రచయితలు పుట్టుకొచ్చారు. ఈ కథల్లో సామాజిక వాతావరణం చోటు చేసుకున్నకాలమిది. ఇంకోవైపు పెరుగుతున్న వలసలు అధికార యంత్రాంగం అవినీతి మార్కెట్ మాయజాలంలో పడి మారిన స్థితిగతులు ప్రభావాన్ని ఈ కథకులు చిత్రించసాగారు. సమాజంలో మనుషుల మధ్య సంబంధాలు ఎంత మార్పుకు లోనౌతున్నాయో తెలుపుతూ, ఆ సామాజిక చలనాలను అమెరికా తెలుగువారు అమెరికా తెలుగు కథల్లో చూపించారు. మానవ సామాజిక జీవనంలో కనిపించే సంబంధాలు. సంఘర్షణలు, సమన్వయాలు, ప్రభావాలు, జీవితంలో ఎదురయ్యే సాధారణ అసాధారణ సంఘటనలు, సమస్యలు మానవుని జీవితాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ ప్రభావం వల్ల మానవ సంబంధాలు కూడా మార్పులు పొందుతాయి. ఆ మార్పుల వల్ల ప్రభావితం చేయబడిన సంబంధాలు అమెరికా తెలుగు కథల్లో గమనించవచ్చు.

శార్వరి "తప్పెవరిది" కథ 1995 సంవత్సరంలో రాశారు. తల్లిదండ్రులు అమెరికా సంబంధం మంచి సంబంధమని ఆశించి, వాళ్ళ అమ్మాయికి ఎటువంటి కష్టాలుండవని అనుకొని ముక్కు మొహం తెలియని ఎవరో ఒకరికి కట్టబెడతారు. అమెరికా వెళ్ళి భర్త చేతిలో ఒక కీలుబొమ్మగా, ఆట వస్తువుగా మారిన స్త్రీ గాథను భర్త పెట్టే చిత్రహింసలను తెలుపుతూ రాయబడింది ఈ కథ. సీ.యస్సీ.మురళి "జాలికథ" కథ 1995 సంవత్సరంలో రాశారు. పేదరికంతో మ్రగ్గిపోయేకంటే చనిపోవడం మంచిది. ఎంతోమంది మనదేశంలో పేదరికంతో బాధపడుతున్నారు. కనీసం ఎక్కడ చూసిన దుర్మార్గాలు, ఎక్కడ చూసిన కడుపునింపుకోవడం కోసం ఆరాటాలు. ఇలా రోజుకాలం గడపడం కంటే చచ్చిపోతేనే పై లోకంలో సుఖంగా ఉండవచ్చనే తెలుపుతుంది ఈ కథ. గవరసాని సత్యనారాయణ "ఎమిలి" కథ 1996 సంవత్సరంలో రాశారు. పద్నాలుగు సంవత్సరాలు నిండకుండానే ఇంటిలో చెప్పకుండా కారు నడుపుతూ ప్రమాదానికి గురైనప్పుడు ఆమె తల్లిపోలీసులకు చెప్పి కేసుపెట్టమని తెలుపుతూ రాయబడింది ఈ కథ. పూడిపెద్ది శేషశర్మ "అగాధం" 1996 సంవత్సరంలో

రాశారు. ఒంటరి తనంతో బాధపడుతున్న తల్లిదండ్రులు గుర్తుకువచ్చినప్పుడు వారికి ఏమీ చేయలేకపోతున్నామనే ఆలోచన మనస్సుని నమిలివేస్తుంది. తల్లిదండ్రులు ఇండియాలో వుంటే అమెరికాలో సెటిలయ్యే వారి పిల్లలు ఎదుర్కొనే మానసిక సంఘర్షణని తీసుకొని రాయబడిన కథ ఇది. కనక ప్రసాద్ "ఉయ్యాల" కథ 1996 సంవత్సరంలో రాసారు. బస్తీలో ఉన్న మగరాయుళ్ళ పేకాటకు లొంగిపోయి భార్యలను పట్టించుకోరు సరికదా పేకాటకు బానిసయితే మానడం కష్టమని తెలుపుతూ రాశారు ఈ కథ. సోమ సుదేష్ణ "సంబరంలో చినుకు" కథ 1996 సంవత్సరంలో రాశారు. భార్యాభర్తలు చిన్న చిన్న గొడవలు పెట్టుకుంటే దానిని ఆసరాగ తీసుకొనివాళ్ళకు లేనిపోనివి చెప్పి వాళ్ళను విడదీయడానికి కొంతమంది అమ్మలక్కలుంటారు. అలాగే మంచిని బోధించి మంచిగా మాట్లాడేవారుంటారని తెలుపుతూ రాశారు ఈ కథ. కొవ్వలి కాటూరి జ్యోతి "తరతరాల" కథ 1996 సంవత్సరంలో రాశారు. వివాహం చేసుకొని అమెరికా వెళ్ళిన ఆడవారు, తన భర్తల చేతిలో దెబ్బలు తిని సతమతమవుతూ, గృహహింసకు బలియైన స్త్రీలకు కొన్ని సమస్యల ద్వారా వారికి ధైర్యం చెప్పి, వారి కాపురాన్ని సరిచేసిన స్త్రీలు కూడా ఉన్నారని రాయబడింది ఈ కథ. విశ్వనాథ్ వడ్లమాని "వాలంటైన్స్ డే" కథ 1996 సంవత్సరంలో రాశారు. ప్రేమించిన ఆమెకు ఎయిడ్స్‌తో పాటు మరికొన్ని జబ్బులువుంటే, అయినా ఆమెను అర్థం చేసుకొని ఆమెతో అతను స్పందించి మృదువుగా చుంబించి వాలంటైన్స్ డే అని చెప్పాడనే నేపథ్యంతో రాయబడింది. కొమరవోలు సరోజ "జిగీషి" కథ 1996 సంవత్సరంలో రాశారు. ఎంతోమంది దేవుళ్ళను నమ్ముతాం కాని ఒక మనిషిగా ఉండి మనదేశంకోసం పోరాడిన గాంధీకోసం, గాంధీ విగ్రహాన్నిగాని, అతన్ని దేవుడిగా ఎందుకు భావించరాదు. గాంధీని గాడ్సె చంపినట్టుగానే అమెరికాలో కూడా మంచివారికి అపనిందలు తప్పవు అంతేకాక మంచివారిని ఆదర్శాలతో జీవించే స్త్రీలను కూడా ఏ నల్లవాడో బ్రతకనివ్వడని తెలుపుతూ రాశారు ఈ కథ. సత్యం మందపాటి "తెమినచా – నమీతెచా" కథ 1997 సంవత్సరంలో రాశారు. దేశంకాని దేశంవెళ్ళినా, ఇండియా నుంచి వెళ్ళినా పెద్దవాళ్ళు అక్కడకు వెళ్ళి కులపిచ్చి వాళ్ళలో రేపి తగాదాలు పెడతారు. ఎవరి జాతివారిని వారే గౌరవించుకుంటారు. దేశంకాని దేశంలో కూడా కులాలవారిగా సంఘాలు ఏర్పాడుతున్నాయనే నేపథ్యంతో రాశారు. పూడిపెద్ది శేషుశర్మ "సర్ ప్రైజ్" కథ 1997 సంవత్సరంలో రాశారు. వివాహ వ్యవస్థలో ఉన్న ఒడుదుడుకులతో విస్తుపోయిన స్త్రీ మానసిక విడుదలకోసం తీసుకున్న నిర్ణయాన్ని నేపథ్యంగా తీసుకొని రాశారు. సోమ సుదేష్ణ "మొగుడు కావాలా?" కథ 1997 సంవత్సరంలో రాశారు. పిల్లల పెళ్ళిళ్ళు చేయడానికి తల్లిదండ్రులు చాలా ఆలోచిస్తారు. పిల్లల వయసు పెరిగిపోతుందని వారికి సరియైన భర్త దొరకడేమోనని బెంగపడతారు. పిల్లలు కూడా మానసిక ఒత్తిడికి లొంగిపోతుంటారు. ఈ క్రమంలో పిల్లల ప్రేమ ఫలించి మంచిగా పెళ్లి జరిగితే వారి సంతోషానికి అవధులే ఉండవనే నేపథ్యంతో కె.వి.ఎస్. రామారావు "అదృష్టవంతుడు" కథ 1998 సంవత్సరంలో రాశారు. కట్నంకోసం, ఉద్యోగంకోసం ఆశపడి చేసుకున్న

సంబంధాలు ఎక్కువకాలం నిలబడవని తెలియజేస్తూ, ఒక స్త్రీ మగవాడి పురుషాహంకారానికి, మగవాడు పన్నే ఉచ్చులకు చిక్కకుండా తిరగబడి అతనికి బుద్ధి చెప్పిందని తెలుపుతూ రాశారు ఈ కథ. విజయ శ్రీ అసలు పేరు పెమ్మరాజు వేణుగోపాలరావు. విజయ శ్రీ "పిల్లలకోసం" కథ 2000 సంవత్సరంలో రాశారు. పిల్లలులేని దంపతులు పిల్లలకోసం చేసిన ప్రయత్నాన్ని నేపథ్యంగా తీసుకొని రాశారు. చెరుకూరి రమాదేవి "భయం" కథ 2004 సంవత్సరంలో రాశారు. యుద్ధ సమయంలో సైనికుల విధి ఆ క్రమంలోవారి కుటుంబ సభ్యులలో కలిగే ఆందోళన ఎంత తీవ్రంగా ఉంటాయో తెలిపే నేపథ్యంతో రాయబడిన కథే ఇది. రంగ పంచాంగం "టోపి" కథ 2004 సంవత్సరంలో రాశారు. గత అనుభవాలు కొన్ని కొత్తపాఠాలు నేర్పుతాయనడానికి, ఎదుటివారి మనసులో (స్త్రీ) ఏముందో తెలుసుకోకుండా అతిగా రియాక్టవడం, దానివల్ల సానుకూలమైన స్పందన రాకపోవడం వల్ల కృంగిపోవడమనేది మంచిదికాదు. ప్రేమించడం తప్పుకాదుగాని తిరస్కారాన్ని ఒప్పుకోవడమనేది గొప్ప సహృదయమని రాయబడిన కథే టోపి. కల్పన రెంటాల "టింకూ ఇన్ టెక్సాస్" కథ 2006 సంవత్సరంలో రాశారు. ఇటీవల "వన్ ఆర్ నన్" (one or nun) అనే స్లోగన్ బాగా వినబడుతుంది. ఇది అమెరికా వంటి అగ్రరాజ్యంలో బాగా అమలులో ఉంది. కుటుంబంలో పిల్లో, పిల్లడో మాత్రమే ఉండడం వలన వాళ్ళు ఊహా ప్రపంచంలో విహరిస్తూ బొమ్మలనే తమ మిత్రులగాను, అన్నలుగాను, చెల్లెలుగాను, తమ్ముళ్ళుగాను భావిస్తున్న నేపథ్యాన్ని ఆధారంగా చేసుకొని రాయబడిన కథే ఇది. శ్రీనాథ్ జొన్నవిత్తుల "కలయిదనీ నిజమిదనీ తెలియదులే" కథ 2008 సంవత్సరంలో రాశారు. ఈ కథ కొన్ని ఇబ్బందులు, మరికొన్ని మానసిక సంఘర్షణలతో సాగి చివరకి వాటిని వదిలించుకొని కృష్ణ, జానకి ఎలా ఒకటయ్యారో తెలిపే నేపథ్యంతో రాయబడింది. లత కందికొండ "మార్పు–ది–ఛేంజ్" కథ 2010 సంవత్సరంలో రాశారు. వివాహమైన సంవత్సరం గడవకముందే భార్యాభర్తలలో కలతలురావడం మామూలే. కాని సర్దుబాటు సాగిస్తూ కాపురం చేసుకొని జీవితాన్ని చక్కగా మలచుకుంటూ ఉంటే ఆ జీవితానికి హద్దులు లేవనే నేపథ్యంతో రాయబడిన కథే ఇది.

1.2. డయాస్పోరా నేపథ్యం:

"ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళి, అక్కడ నుండి రాసే సాహిత్యం కనుక, దాన్ని "వలసవాద సాహిత్యం" అనో, "ప్రాంతేతర ఆంధ్ర సాహిత్యం" అనో, "వలసాంధ్రసాహిత్యం" అని గాని పిలవడానికి అవకాశం లేదా అని ఆలోచించవచ్చు కదా అని అనిపించవచ్చు. కానీ "వలస" వచ్చిన వాళ్ళైతే, ఎప్పటికైనా తమ మాతృదేశానికి వెళ్ళిపోవలసిందే. కానీ, ఇష్టపూర్వకంగా ఆయా ప్రాంతలలోకి వెళ్ళిపోయి, మళ్ళీ కావాలనుకుంటే, తమ మాతృదేశానికి వచ్చేసే వాళ్ళనే భావన కలగడం లేదు. అయినా "డయాస్పోరా సాహిత్యం" అని దేన్ని పిలవాలనే విషయంలో నేటికీ చర్చోపచర్చలు జరుగుతూనే ఉన్నాయి"[1].

మొదట డయాస్పోరా అనే మాట జ్యూయస్ వాళ్ళ స్థితిని వర్ణించడానికి వాడిన మాట. అనాదిగా వాళ్ళుంటున్న చోటు నుండి బయటకి తరమబడి ఇతర ప్రాంతాలలో, పరాయి వాళ్ళ మధ్య నివసించడం వల్ల వాళ్ళ జీవితాలలో, వాళ్ళ సంస్కృతిలో మార్పులు రావడం చారిత్రకమైన విషయం. ఆ తరువాత ఆ మాటని పై దేశాలలో నివాసం ఏర్పరుచుకున్న అన్ని జాతుల వారికీ, మన భారతీయులకు, అందులో కూడా తెలుగు వారికి అన్వయించడం జరిగింది.

1995 సంవత్సరంలో వంగూరి ఫౌండేషన్ వారు ప్రచురించిన మొదటి కథా సంకలనానికి ముందుమాట రాస్తూ, పెమ్మరాజు వేణుగోపాలరావుగారు "మన మాతృభాషలో మనకున్న పరిచయాన్ని పోగొట్టుకోకుండా, మన ఆలోచనలను, మన సమస్యలను, మన అనుభవాలను ఆ భాషలో పదిలపరచడానికి ప్రయత్నం. ఈ రచయితలలో అందరూ తెలుగు భాషా పండితులు కాదు. కాని వీరు తమ భావాలను తాము వాడుకొనే, వాడగలిగే భాషలో రాయగలిగిన వారు. ఈ రచనల్లో గ్రాంథిక భాష ఉంది. వ్యవహారిక భాష ఉంది. తెలుగుతో పరిచయం సన్నగిల్లడం వల్ల అలవాటయిన పరభాషా సమన్వితమైన భాష ఉంది"[2] అని రాసిన మాటలు డైయాస్పోరా ఏర్పడిన క్రమాన్ని వివరిస్తాయి.

పై లక్షణాల వల్ల రెండు సాహిత్య సంస్కృతుల మధ్య అక్కడి తెలుగు రచయితల అనుభవాలనూ - పాతఅనుభవాలనూ సమన్వయం చేస్తూ, కొత్త కళ్ళతో ప్రతి విషయాన్ని పరిశీలిస్తూ రాసే సాహిత్యం డయాస్పోరా సాహిత్యం.

వంగూరి చిట్టెన్ రాజు "నిరుద్యోగపర్వం" కథ 1995 సంవత్సరంలో రాశారు. మనం తరచుగా పనిదొంగలు అనే పదం వాడుతుంటాం. అటువంటి వాళ్ళ పనితనమేమిటో మనస్తత్వం ఎలావుంటుందో తెలుపుతూ రాశారు ఈ కథ. వి. ఆర్. మూర్తి "మెటామార్ఫసిస్" కథ 1995 వ సంవత్సరంలో రాశారు. అమెరికాకు కొత్తగా వెళ్ళినవారికి, అక్కడ పరిస్థితులు ముందుగా ఏమి అర్థంకావు. తర్వాత వారే అన్ని తెలుసుకొని వారేవాడిగా, మంచి పదునుగా తయ్యారయ్యి, ఎంత ఆరితేరినప్పటికి ఆంగ్లపదాల వాడకం విషయంలో తెలుగులానే మాట్లాడటం, అవకాయ అన్నమో, గోంగూర అన్నమో తినేస్తాడనే నేపథ్యంతో రాశారు ఈ కథ. మాచిరాజు వెంకట రత్నం "అమ్మ" కథ 1998 సంవత్సరంలో రాశారు. ఏదైన దుర్ఘటన జరిగినప్పుడు చివరిచూపులు కూడా దక్కవు. తల్లి చనిపోయిన తర్వాత జ్ఞాపకాలు వెంటాడతాయి. బ్రతికి ఉన్నాన్నాళ్ళు ఎక్కడో అమెరికాలో ఉండి చూడలేని పరిస్థితులలో కొట్టిమిట్టు లాడుతున్న నేపథ్యంతో రాయబడింది అమ్మకథ. అక్కిరాజు భట్టిప్రోలు "మూడుబీర్ల తరువాత" కథ 2002 సంవత్సరంలో రాశారు. ఈ కథ మొత్తం అమెరికాలో ఓ పార్టీలో తాగిన వ్యక్తి ఏం మాట్లాడతాడో తెలుపుతూ, నిజంగానే చెప్తూ, ఇండియావాళ్ళు వలస జీవితంగురించి చెప్తూ, అమెరికాలో

బతికే అందరు నీతో నాతో సహా అందరిది బానిస బ్రతుకు. వీరికి సొంత ఆలోచనలు లేవు. సొంత బతుకులు లేవని తెలుపుతూ రాశారు. వంగూరి చిట్టేన్ రాజు "బుల్లితెర భాగోతం" కథ 2004 సంవత్సరంలో రాశారు. అమెరికాలో ఉన్న తెలుగు సమాజానికి తెలుగు టి.వీ అందుబాటులోకి రావడంతో అందులో ప్రసారమయ్యే కార్యక్రమాల వలన అమెరికా తెలుగు ప్రజలు భావోద్వేగాలకు గురియైన విధానాన్నిరచయిత ఈ కథలో తెలిపారు. కె.వి.గిరిధరరావు "వాయుగుండం" కథ 2004 సంవత్సరంలో రాశారు. భారతీయులు అమెరికాలో అడుగు పెట్టడమంటే ఇంద్రలోకంలోకి చేరుకున్నామన్నంత గొప్పగా ఫీలవుతుంటారు. కాని అక్కడ ఏ వ్యవస్థలో లోటుపాటులు జరిగినా దాని ప్రభావం భారతదేశంలో అన్నిరంగాలు ప్రభావితమవుతాయని తెలియజేసే నేపథ్యంలో రాయబడిన కథే"వాయుగుండం". శ్రీనివాస ఫణికుమార్ "అవధాని మామయ్య" కథ 2004 సంవత్సరంలో రాశారు. అమెరికాలో బిజిసెడ్యూల్, ఇండిపెండెంట్‌లైఫ్‌లు ఎక్కువగా కనబడతాయి. భారతదేశానికి చెందిన పెద్ద తరంవాళ్ళు అక్కడ ఇమడలేరని తెలిపే నేపథ్యంతో రాయబడిన కథే ఇది. డాక్టర్ వేద "స్నో స్టార్మ్" కథ 2006 సంవత్సరంలో రాశారు. మంచు ఒక్కొక్కప్పుడు ఆనందాన్ని కలిగిస్తే మరొకప్పుడు విషాదాన్ని, మరొకసారి భయాన్ని కలిగిస్తుందనే సంఘటనను ఇతివృతంగా స్వీకరించి రాయబడిన కథే స్నో స్టార్మ్. సుందరశ్రీ దువ్వూరి "మంచుకురిసిన రాత్రి" 2006 సంవత్సరంలో రాశారు. అమెరికాలో రాంగ్ రూట్‌లో డ్రైవ్ చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఎదురౌతాయో తెలియజేసే నేపథ్యంతో రాయబడిన కథే మంచుకురిసిన రాత్రి. డాక్టర్ దారా సురేంద్ర "దొరబాబు – దూరదర్శిని" కథ 2006 సంవత్సరంలో రాశారు. అమెరికా దేశంలో ప్రతి విషయానికి సంబంధించిన రకరకాల రోజులు పాటిస్తారు. కాని అందరికి తెలిసిన మదర్స్ డే, వేలంటేన్స్ డేలు, అమెరికాలోనూ, ఇండియాలోనూ వినబడే ఎర్త్ డే(Earth Day) లు, ఉమెన్స్ డేలు తప్ప మిగిలిన అనేకరోజులు ఎవరికీ పట్టవు. అలాగే మంచి అలవాట్లు పెంపొందించడం కోసం, కేవలం సరదాకోసం, ఇలా రకరకాల రోజులుంటాయి. అలాగే దూరదర్శన్ రహితవారం ఒకటి ఉంటుందని తెలపడానికి ఈ కథ రాశారు. నారాయణ స్వామి "సాయము సేయరా డింభకా" కథ 2008 సంవత్సరంలో రాశారు. భారతీయులలో ఉండే కలుపుగోలు తనం అమెరికన్‌లలో తక్కువని తెలిపే నేపథ్యంతో రాయబడిన కథే సాయము సేయరా డింభకా. ప్రియ ఆదిరాజు "వినాయక వ్రతకల్పము" కథ 2008 సంవత్సరంలో రాశారు. 21వ శతాబ్దంలో ప్రజలకు భగవంతుడిపట్ల భక్తిమీదకంటే సినిమాల మీదకే మనసు మరలుతుందన్న విషయాన్ని గుర్తుచేసే నేపథ్యంతో రాయబడిన కథే వినాయక వ్రతకల్పము. గవరసాని సత్యనారాయణ "ఆమె ఎవరు" కథ 2008 సంవత్సరంలో రాశారు. భారతదేశం నుండి అమెరికాకు వెళ్ళి ఆకస్మికంగా మరణించిన ఒక భారతీయ మహిళ మృతి వెనుక మిస్టరిని అమెరికా పోలిసులు చేదించే నేపథ్యంతో రాయబడిన కథే "ఆమెఎవరు". ఉమ ఇయ్యుణ్ణి "ఇలా

ఔతుందను కోలేదు" కథ 2010 సంవత్సరంలో రాశారు. అమెరికాలో గడిపిన జీవితకాలంలో ఎన్నో రకాల అనుభవాలు, కొత్తగా అంటే అమెరికాలో ఉండేవారి తర్వాత వచ్చిన కొన్ని జంటలకు ఈ దేశంలో నా అనేవారు లేక చెప్పుకోవడానికి పరువు తక్కువగా భావించి తమ కష్టాలను మనసు విప్పి ఎవరితోనూ చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్న కొంతమందిని చూసాక, మానసిక రుగ్మత కూడా ఒక వ్యాధిసుమా అనే నేపథ్యంతో రాయబడిన కథే ఇలా ఔతుందనుకోలేదు. రానారె "అమెరికాలో కరెంటుపోయింది" కథ 2010 సంవత్సరంలో రాశారు. ఒంటరితనం ఎంత భయంకరంగా ఉంటుందో తెలియజేసే నేపథ్యంతో రాయబడిన కథ. మాచిరాజు వెంకటరత్నం "సంధ్యావందనం" కథ 2002 సంవత్సరంలో రాశారు. సంస్కృతి, సంప్రదాయాలు పాటించే కన్న, కులమతభేదాలు పాటించేకన్న, ఇష్టపడిన వ్యక్తి గుణవంతుడైతే, మనిషి నడవడిక మంచిదైతే ఏకులమైన, ఏ మతమైన పెళ్లి చేసుకోవడం తప్పుకాదనే నేపథ్యంలో రాశారు ఈ కథ. సత్యం మందపాటి "జోయాన్" కథ 2010 సంవత్సరంలో రాశారు. అగ్రదేశమైన అమెరికాలో కూడా మానవీయ విలువలు క్షీణిస్తున్నాయని, స్త్రీ హింస కూడా జరుగుతుందని తెలియజేసే నేపథ్యంతో రాయబడిన కథే జోయాన్. సాయి బ్రహ్మానందం గొర్తి "సర్దుబాటు" 2010 సంవత్సరంలో రాశారు. అగ్రదేశమైన అమెరికాలో వివాహ వ్యవస్థ ఎంతగా విచ్ఛిన్నమైపోతుందో తెలిపే నేపథ్యంతో రాయబడిన కథే సర్దుబాటు. అపర్ణ మునుకుట్ల "లోకరీతి" కథ 2010 సంవత్సరంలో రాశారు. రెండు మూడు పెళ్లిళ్ళు, బాయ్ ఫ్రెండ్ కల్చర్, డేటింగ్స్ అనేవి అమెరికాలో సబబేకాని భారత దేశంలోకాదనే నేపథ్యంతో రాయబడిన కథే లోకరీతి.

1.3. నాస్టాల్జియా నేపథ్యం:

సహజంగా గతంలో జరిగిన ఒక ప్రదేశాన్నిగాని, వ్యక్తులనుగాని, సంఘటనలనుగాని, ఆ పరిస్థితులలో జరిగిన సంతోషం, బాధ మొదలైన సంయుక్త భావనలను పునఃశ్చరణ చేసుకోవడమే – నాస్టాల్జియా. నాస్టాల్జియా అంటే కేవలం మాతృదేశ జ్ఞాపకాలే. నాస్టాల్జియా – పాత జ్ఞాపకాలు, ఇక్కడ బతుకు బాధలూ, అక్కడ సుఖాలూ, సులువుగా పోల్చిచెప్పడం ప్రవాస రచయితలందరూ చేస్తున్న పని. ఆ పనిని, అనుభవాన్ని మనకు అమెరికా తెలుగు కథల్లో పంచిపెట్టారు. అమెరికా రచయితలు కథల్ని నాస్టాల్జియా కథలు అనడం పరిపాటిగా మారింది. నాస్టాల్జియా బలంగా పనిచేయడంలో ఆశ్చర్యంమేం లేదు. అమెరికన్ తెలుగు రచయిత నాస్టాల్జియా నుంచి బయట పడడం అంత తేలికగా జరిగిన మార్పుకాదు.

"దేశం విడిచి పెట్టాకనే దేశం బాగా అర్థం అవుతుంది. దీపంకింద ఉన్నంత కాలం నీడలో తెలియదు. Umbra, penumbra లలో, చీకటిలా! దీపానికి కాస్త దూరంగా ఉంటేనే దీపకాంతి మన మీద బాగా ప్రసరిస్తుంది.

ఇక్కడకి రాకముందు మనలో చాలా మందిమి తెలుగు మీద, తెలుగు సాహిత్యం మీద ఏమంత శ్రద్ధ చూపించిన వాళ్ళం కాదని మళ్ళీ మళ్ళీ చెప్పక్కరలేదు. దానికి తోడు, మొదటితరం వాళ్ళం చాలా మందిమి, భౌతిక రసాయన శాస్త్రాల్లోను, ఇంజనీరింగు, మెడిసిన్‌లలోను పట్టభద్రులమై ఇక్కడికి వచ్చినవాళ్ళం. అందరం కలిసి, మూకుఉమ్మడిగా పడవెక్కి రాలేదు. ఎవరికి వారేగా వలస వచ్చిన వాళ్ళం. ఇక్కడికి వచ్చాక, మన చుట్టూ ఉన్న ఇంగ్లీషు వాతావరణం, తెలుగు పాఠం ఎప్పుడూ శ్రద్ధగావినని మనని మరింత తెలుగు వాళ్ళని చేసింది. మనని, మరింత భారతీయులుగా చేసి దగ్గరకు రప్పించింది". తెలుగు దేశంలో ఉండగా ఎప్పుడూ తెలుగు రాయనివాళ్ళం, గట్టిగా తెలుగు చదవనివాళ్ళం, గట్టిగా తెలుగు పత్రికలు కూడా చూడని, చదవని వాళ్ళం – ఇక్కడకొచ్చాక మనకి ఇంగ్లీషు కన్నా తెలుగే బాగా వచ్చునని గుర్తించాం. మనం తెలుగులో రచయితలం, కవులం అయ్యాం"[3] అన్నారు వేలూరి వేంకటేశ్వరరావు.

1970 లలో వచ్చిన సాహిత్యానికి జ్ఞాపకాల తలపోతే ప్రధాన ముడిసరుకు. గతాన్ని తలుచుకొనే ప్రయత్నంలో భాగంగా రాయడం ఇక్కడ రచయితల్లో కనిపిస్తుంది. ఈ సాహిత్య సంస్కృతికి నాస్టాల్జియా ముఖ్య నేపథ్యంగా ఉండేది. నేటికీ ఈ తరం వారి మాటలకు, ఆలోచనలకు ఆ నాస్టాల్జియానే పునాదిగా కనిపిస్తుంది. వీరి భాష నుండి అలవాట్ల వరకూ ఒక గిరి గీసుకొని ఉండటం గమనించవచ్చు. ఈ తరం వారి కథలనుగాని, ఇతర రచనలనుగాని పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. అట్లే వారు తీసుకొనే ఇతివృత్తాల్లో సంస్కృతికి ఒక పరిధిగీయాలనే తాపత్రయం వీరిలో కనిపిస్తుంది. కొత్త దేశంలో తాము ఎదుర్కొంటున్న ప్రతి స్థితిని స్వదేశంలో పరిస్థితితో బేరిజు వేసుకోవడమే కాకుండా, అట్టి పరిస్థితికి ఒకే సాంస్కృతిక విలువ ఉన్నట్లు భావించేవారు. ఈ ధోరణిలో సాగిపోయే రచనల్లోని భాషను పరిశీలిస్తే ఏమాత్రం ఇంగ్లీషు, ఉర్దూ ప్రభావం కనిపించని అచ్చ తెలుగు వాడకం కనిపిస్తుంది.

వంగూరి చిట్టెన్ రాజు "అమెరికా మజిలీ – వాహన యోగం" కథ 1995 సంవత్సరంలో రాశారు. పాతనుంచి కొత్తకి రవాణా చేయబడ్డ జీవితాలను నేపథ్యం తీసుకొని రాయబడింది ఈ కథ. విజయశ్రీ "మహాస్వప్నం" కథ 1995 సంవత్సరంలో రాశారు. ఆనాటి చారిత్రక పరిస్థితులను స్వప్నంతో అల్లి, అల్లసాని పెద్దన జీవిత చరిత్రను మరొక్కసారి అందరికి తెలియజెయ్యాలని, అంతేకాక అల్లసాని కాలానికి ఇప్పటికి ఎంత మార్పువచ్చిందో, కంప్యూటర్ వినియోగంలో ఎన్ని రచనలు బయటకు వస్తున్నాయో, ఎంత సృజన బయటపడుతుందో తెలిపే నేపథ్యంతో ఈ కథ ఊహాత్మకంగా రచించారు. డాక్టర్ సుదర్శన్ రాజు "మమకారం – మరోజన్మ" కథ 1995 సంవత్సరంలో రాశారు. చిన్ననాటి జ్ఞాపకాలను తన పూర్వికుల

జ్ఞాపకాలను మన సంస్కృతి సంప్రదాయాలలో కర్మ సిద్ధాంతాన్ని కల్పనతో రాశారు. వేదుల చిన్న వెంకట చయనులు "మనసొక చోట మనుగడ మరోచోట" కథ 2000 సంవత్సరంలో రాశారు. జీవితకాలమంతా అమెరికాలో నివసించినా, మనదేశంలో ఉన్నఆహార, విహారాలను, మధురస్మృతులను మననం చేసుకుంటూ, ఏనాడో మనసులో హత్తుకున్న మాతృదేశపు దృశ్యాలనే స్మరించుకుంటూ గడుపుతున్న ఒక వృద్ధదంపతుల కథ ఇది. కొమరవోలు సరోజ "అమ్మమ్మ చెప్పిన కథలు" 2000 సంవత్సరంలో రాశారు. అమెరికాలోని చికాగోలో వున్న మనవడు అమ్మమ్మ చెప్పిన మాటలు విని ఇండియాను చూడాలనే కోరిక కలిగి ఇండియా వెళ్ళి అతనికి కలిగిన అనుభవాలు, మధుర స్మృతులు, ప్రేమ ఆప్యాయత అనురాగాలు చూసి అమ్మమ్మను తలచుకుని, జ్ఞాపకం తెచ్చుకొని, ఎలాగైన ఇండియా అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని, అమ్మమ్మ కోరిక మేరకు పెళ్లి ఇండియా అమ్మాయిని చేసుకోవాలనుకున్నాడనే నేపథ్యంతో రాయబడింది ఈ కథ. శ్రీనివాస ఫణికుమార్ డొక్క "కర్మయోగం" కథ 2002 సంవత్సరంలో రాశారు. అతని చిన్న తనంలో స్కైలాబ్ పడిపోవడంతో సుమారు అదే సమయానికి సంపూర్ణ సూర్యగ్రహణంతో ప్రపంచం అంతమయిపోతుందనే వదంతులు ఒక మూల వ్యాపించడంతో, ప్రజలు అనేక రకాలుగా ప్రవర్తించడంతో చూసి ఆ చిన్ననాటి జ్ఞాపకాలే ఈ కథకు మూలంగా తీసుకొని రాశారు. పట్టిసపు రాధామహాలక్ష్మి "స్మోకి మౌంటెన్స్" కథ 2002 సంవత్సరంలో రాశారు. అమెరికాలో స్మోకి మౌంటెన్స్ అనే మహాపర్వతాలను చూస్తూ ఆనందంతో ఉన్న మీనాక్షికి, ఇండియాలో అనుభవించిన కష్టాలను గుర్తుకు తెచ్చుకొని విచారించిన తీరు, తల్లిదండ్రులమరణం, భర్తమరణం, బాబాయి, పిన్నిపెట్టిన బాధలను నేపథ్యంగా తీసుకొని ఈ కథను చారిత్రకంగా వివాహపరంగా కూడా వివరించారు. విజయలక్ష్మీ రామకృష్ణన్ "సంగమం" కథ 2002 సంవత్సరంలో రాశారు. ఇష్టపడిన అమ్మాయిని చేసుకుంటానని చెప్పినా, తల్లి ఒప్పుకోకపోవడంతో తల్లిమాటకు ఎదురు చెప్పలేక ఇటు ప్రేమించిన అమ్మాయిని చేసుకోలేక వేరే పెళ్లి చేసుకోలేక ఒంటరిగా బ్రతుకుతున్న వ్యక్తి జీవితంలోకి వెలుగులాగా వచ్చిన మాజీ ప్రియురాలును కలుసుకున్న నేపథ్యంతో ఈ కథ రాయబడింది. సంగమం కథను గతస్మృతులను తెలుపుతూ ఈ కథ సాగింది. చల్లా సత్యవతి "పసి వయసులు – పసిడి మనసులు" కథ 2008 సంవత్సరంలో రాశారు. ఒక పక్క బాల్య జ్ఞాపకాలలోని పేదరికపు అవస్థలను కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ, మరో వైపు ఉన్నత స్థితిలో నుంచి అలాంటి పేదరికంలో ఉన్నవారికి, ఎంతోకొంత సహాయం చెయ్యొచ్చుననే నేపథ్యంతో రాయబడిన కథే పసివయసులు – పసిడిమనసులు. నిర్మలాదిత్య "స్వాన్ రివర్" కథ 2008 సంవత్సరంలో రాశారు. గతాను భవాలని స్ఫురణకు తెచ్చిన నేపథ్యంతో రాయబడిన కథే స్వాన్ రివర్. శివపార్వతి అనంతు "వేపచెట్టు" 2010 సంవత్సరంలో రాశారు. గడిచిన జ్ఞాపకాలు ఎంతో మధురమైనవి. వాటిని తిరిగి మళ్ళీ నెమరు వేసుకునే నేపథ్యంతో రాయబడిన కథే వేపచెట్టు.

1.4. ఆర్థిక నేపథ్యం:

నేడు అన్నింటికి డబ్బు ప్రధానంగా మారిపోయింది. డబ్బు మానవుని స్థితిగతులను నిర్ణయిస్తుంది. అందుకే అన్నారు "ధనం మూలమిదం జగత్" అని పెద్దలు. ఆర్థిక పరిస్థితులలో అనేక మార్పులు వస్తున్నాయి. ఈ డబ్బు కారణంగా మనుష్యుల భావాలు, వారి అభిప్రాయాలు ఏ రకంగా మారిపోతున్నాయో అమెరికా తెలుగు కథల్లో మనకు కనిపిస్తాయి. అమెరికా వెళ్ళి అక్కడ ఉద్యోగం పోగొట్టుకోవడం, ఉద్యోగంలో స్థిరత్వం లేకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారు. అంతేకాక ఆర్థిక స్థితికి రక్త సంబంధాలు, స్నేహ సంబంధాలు కూడా అతీతంగా ఉన్నాయి. అన్నదమ్ములలోను, భార్యా భర్తలలోను, చివరకు తల్లిదండ్రులకు బిడ్డలతోను కూడ వీటి మూలంగా పేచీలు, అపార్థాలు రాజుకుంటూనే ఉన్నాయి. అంతేకాక మానవ సంబంధాలను అవిచ్ఛిన్నం చేస్తున్నాయి. ఆర్థికస్థితి అనేది మనిషి జీవితాన్ని ప్రభావితం చేస్తుంది.

ఆర్థిక పరిస్థితుల వల్ల మనుషుల ప్రవర్తన ఏవిధంగా మారిపోతుందో, డబ్బు కారణంగా మన కళ్ళముందు కనిపించే మనుషుల వ్యక్తిత్వాలను గమనిస్తే వారి చాదస్తం, వారు అనుభవించే జీవితం మనకు కనిపిస్తుంది. మనకు కనిపించే మానవ సంబంధాలలో ఆర్థిక పరిస్థితుల వల్ల వ్యక్తుల మనస్తత్వాలు మానసిక ఆందోళనకు ఎలా గురౌతాయో అమెరికా తెలుగు కథల్లో రచయితలు చిత్రించారు.

కన్న ప్రేమ కూడా కమర్షియల్ అయిపోయిందనే నేపథ్యంతో రాయబడింది "ఉష్ణం ఉష్ణేణ శీతలం". ఈ కథను కొమరవోలు సరోజ 1995 సంవత్సరంలో రాసారు. కష్టం తెలియని జీవి భోగలాలసత్వం పెంచుకుంటే, మరో వ్యక్తి కష్టం విలువ తెలుసుకొని జీవిస్తూ ఉంటే, తన కొడుకు డబ్బువిలువ తెలుసుకొని, తండ్రి కష్టం విలువ తెలుసుకొని సంపాదించిన డబ్బు తండ్రికి పుట్టిన రోజు కానుకగా ఇవ్వడం జరిగింది. కూలిపని చేసుకొని బ్రతికేవారి జీవితాలు ఎలావుంటాయో తెలుపుతూ 1995 సంవత్సరంలో మరువాడ రాజేశ్వరరావుగారు "పుట్టినరోజు కానుక" కథని రాశారు. ప్రతిమగవాడి వెనుక ఒక ఆడది ఉంటుంది. భర్తను మంచిమార్గంలో నడిపించాలంటే భార్యమాత్రమే నడిపించగలదు. అంతేకాక ఈ సమాజంలో కష్టపడినవాడిని, డబ్బులేనివాడిని, డబ్బున్నవాడు ఎంతహీనంగా చూస్తాడో, కష్టపడినవాడికి కొంచెంకూలి ఇవ్వడానికి వెనుకాడినవాడు, విలాసాలకు, క్లబ్బులకు ఎంత విచ్చలవిడిగా డబ్బుఖర్చు పెడతాడో తెలుపుతూ పిప్పళ్ళ రంగనాయకమ్మ 1995 సంవత్సరంలో "నిజాయితీ నీడను ఆడది" అనే కథ రాసారు. 1995 సంవత్సరంలో "కలనుండి ఇలకు" అయ్యగారి రమామణి రాశారు. అమెరికా వెళ్ళి అక్కడ జీవితానికి అలవాటుపడి డాలరును, రూపాయిని ఒకే కోవలో చూస్తారు. అలాగే మంచి వారిని చెడ్డవారిని ఒకేలా చూస్తారని, అది మంచి పద్ధతికాదని ప్రతి మనిషిలోను మంచినే చూడాలికాని చెడును కాదని తెలుపుతూ రాశారు. అమెరికా పద్ధతులలో, ఇండియా పద్ధతులలో ఉన్న

వ్యత్యాసాలను గురించి రచయిత ముత్యాలసీత "అలవాట్లు పొరపాట్లు" కథలోతెలిపారు. మాటల గారడితో జనాన్ని తికమక పెట్టిలేనిపోనివి సృష్టించి జరగకుండానే జరిగినట్టు చెప్పడం, మెడకు వేస్తేతలకి, కాలికి వేస్తే మెడకి లింకులుపెట్టి డబ్బుగుంజుడు కార్యక్రమంలో ఉంటారు కొందరు వ్యక్తులనే నేపథ్యంతో 1997 సంవత్సరంలో "అలవాటు" కథ నోరి రాధిక రాశారు. అమెరికా వెళ్ళి స్థిరపడ్డవారినుంచి ఎప్పుడు వాళ్ళ బంధువులు డబ్బుకోసం ఫోన్లు చేయడం తప్ప అమెరికాలో ఉన్న తమకి మధ్యగల ప్రేమ, అభిమానం, గౌరవాలు లేవనే నేపథ్యంతో "హల్లో శంకరం" కథను కె.వి. గిరిధరరావు 2000 సంవత్సరంలో రాశారు. మనవాళ్లు అనుకున్నవారే పదవులకోసం, పేరుకోసం, డబ్బుకోసం, వ్యక్తుల మనస్తత్వాలకోసం, మనచుట్టుపక్కల ఉన్నసమాజంలోని మార్పులుకోసం, చెపుతూ పరిస్థితులు మారినా, అమెరికా వచ్చిన కొన్ని విలువలు మారలేదు. వారు పాతకాలం విలువలను పట్టుకొని కలిసి మెలిసి కష్టసుఖాలు పంచుకోవలసిన అవసరాన్ని అవతలికి తోసేసి కూపస్థమండూకాలుగా మారిపోతున్న మనవాళ్ళ గురించి వంగూరి చిట్టెన్ రాజు "మనవాళ్ళలో మరీమనవాడు" కథను 2000 సంవత్సరంలో రాశారు. డబ్బుఉన్నవారు విలాసాలకోసం ఆలోచిస్తారు. డబ్బు ఇంటిలో మూల్గుతున్న ఎదుటివారికి సహాయం చెయ్యరు. పేదవారి కోసం ఎవరు ఆలోచించరు. ఆలోచించిన వాడివల్ల మనకు ఏమిటి ఉపయోగమని ఆలోచిస్తారనే నేపథ్యంతో ఎ. సుబ్బారావు "అడవిపూలు" 1996 సంవత్సరంలో రాశారు. కొందరికి ఆడంబరాలు, డాంబికాలు అంటే ఇష్టం ఉండవు దానివల్ల ఎవరికి ప్రయోజనం ఉండదు. కేవలం ఖర్చుతప్పదనే అభిప్రాయాన్ని బలపరిచే నేపథ్యంతో రాయబడిన కథ. దీనిని డాక్టర్ జె.యు.బి. ప్రసాద్ "జన్మదిన రాహిత్యం" 2006 సంవత్సరంలో రాశారు. ప్రవాస భారతీయులకు డబ్బుమీద వ్యామోహం ఎక్కువ అందువల్ల ఆ డబ్బు సంపాదించాలనే నెపంతో, సాధ్యాసాధ్యాలుగాని, మంచి చెడులుగాని, వాస్తవ అవస్తావాలనుగాని ఆలోచించరన్న నేపథ్యంతో రాయబడిన కథే "పేపాల్". దీనిని కె.వి. గిరిధరరావు 2006 సంవత్సరంలో రాశారు. భారతదేశం అభివృద్ధి చెందుతూ ఉన్నది. ఇందులో పేదలు, ధనికులనే వర్గాలున్నాయి. పేదలని ఆదుకోవాలంటే ప్రభుత్వాలతోపాటు స్వచ్ఛందంగా ఆదుకునే వ్యక్తులు కూడా ఉండాలనే నేపథ్యంతో రాయబడిన కథే "ప్రతి స్పందన". దీనిని 2010 సంవత్సరంలో చైతన్య రాశారు.

1.5. ప్రాంతీయ నేపథ్యం:

ప్రాంతీయ నేపథ్యంతో కూడిన అమెరికా తెలుగు కథలు చాలానే వచ్చాయి. భారతీయ సాహిత్యాన్ని పరిశీలించినప్పుడు మరాఠీసాహిత్యంలో ఈ ప్రాంతీయతలు కనిపిస్తున్నట్టు, పరిశోధకుల రచనలను బట్టి తెలుస్తుంది. అమెరికా తెలుగు కథా సాహిత్యంలో ఈ రకమైన కథలు ఎక్కువగానే వచ్చాయి. ఈ సందర్భంలో గుర్తించవలసిన అంశమేమిటంటే, ప్రాదేశికత, దేశియత, ప్రాంతీయతలకు ప్రత్యేకమైన అర్థాలున్నప్పటికీ,

ఇవ్వన్నీ స్థూలార్థంలో ఇంచుమించు ఒకేలా వాడుతున్నారు. ఒక ప్రదేశానికి సంబంధించిన సాహిత్యాన్ని వివరించే ప్రాదేశికతలో ఒక ప్రదేశ సంస్కృతి సంప్రదాయాలు, వేషభాషలు ఆచారావ్యవహారాలు లాంటి ఆంతరంగిక కోణాలు వ్యక్తమయ్యే స్వభావంతో ఉన్న రచనా తత్వాన్ని దేశియత అంటారు.

స్థానికతకు Local, Locality వంటి ఆంగ్లపదాలకు స్థానికమైన అనే అర్థం కనిపిస్తుంది. జన్మభూమిని లేదా జన్మించిన స్థలం అనేది దేశం, రాష్ట్రం, జిల్లా, మండలం, ఊరు ఇలా విభజించుకొనే అవకాశం ఉంది. కొన్ని నియమనిబంధనలతో ఒక ప్రాంతంలో జన్మించిన వ్యక్తి ఒక నిర్ధిష్ట ప్రాంతానికి చెందినవారుగా ప్రకటించుకోవడం వల్ల స్థానికుడవుతాడు. దీన్ని స్థూల దృష్టితో చూస్తే, అసలు భూమిపై జన్మించిన మానవుడు ఈ భూమికి స్థానికుడవుతాడు. అంటే ప్రపంచంలో ఎక్కడైనా తానొక మానవుడు, తనదొక మానవజాతి అని, మానవ సౌలభ్యంకోసం ప్రపంచాన్ని ఖండాలుగా, ఖండాలను దేశాలుగా, దేశాలను రాష్ట్రాలుగా, రాష్ట్రాలను జిల్లాలుగా, జిల్లాలను మండలాలుగా మండలాలను గ్రామాలుగా విభజించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనితో స్థానికత అనేది గుర్తించవలసిన అవసరమొచ్చింది. ఈ స్థానికత నుంచే ప్రాంతీయత, దేశియత వంటి పదాలు పుట్టుకొచ్చాయి.

సాధారణంగా ప్రాంతీయవాదాన్ని ఒక ప్రత్యేక ప్రాంత ప్రజల అస్తిత్వంగా పేర్కొంటారు. ఒక ప్రాంతంలోని ప్రజలు ఏవో కొన్ని కారణాల రీత్యా తమకంటూ ఒక ప్రత్యేక అస్థిత్వాన్ని, గుర్తింపుని కోరుకుంటే అటువంటి ఆ కాంక్షను ప్రాంతీయవాదం అంటారు. ఇక్కడ ప్రజలు ఈ నాటికి కూడా తమ మతాన్ని బట్టి, తమ కులాన్ని, తమ ప్రాంతాన్ని, భాషను బట్టి గుర్తింపు పొందుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో జాతీయ భావన బలపడకపోవడం, ప్రజలు తమతమ ప్రాంతీయ అస్తిత్వాలను బట్టి మాత్రమే గుర్తింపు పొందటం భారత దేశంలో ప్రాంతీయతకు కారణమయింది.

"ప్రాంతీయవాదం ప్రధానంగా అంతర్గత వలసవాదం వలన వస్తుందని మైఖేల్ హేచ్చర్ పేర్కొన్నారు. సాధారణంగా ఒక దేశంపై పరాయి దేశం పాలనను వలస పాలన అంటారు. అలాగే ఒక ప్రాంతం ప్రజలపై మరో ప్రాంత ప్రజల ఆధిపత్యాన్ని హెచ్చర్ అంతర్గత వలసాధిపత్యంగా పేర్కొన్నారు. అంటే స్థానికులపై వేరే భాష, వేరే సంస్కృతి, వేరే మతం ఇలా పరాయి శక్తుల ఆధిపత్యం వల్ల స్థానికుల్లో అసంతృప్తి పెల్లుబికి ప్రాంతీయ తత్వానికి దారితీస్తుంది. స్థానిక సమూదాయాల మీద వలస సమూదాయాలు చేసే ఆధిపత్యం దోపిడీతో కూడుకున్నదై ఉన్నప్పుడు స్థానికుల్లో సహజంగానే ఏర్పాటు ధోరణి పెల్లుబీకుతుంది"[4].

ప్రతీ ప్రాంతానికీ ఓ ప్రత్యేకమైన భాష, సంస్కృతి, సమస్యలు ఉండటంతో పాటు, పరదేశంలో నివసిస్తున్న వారికి భారతదేశంలో ఉన్న ప్రాంతీయత విలువలను గుర్తెరిగి వాటికి ప్రాధాన్యతను చేకూర్చుతున్నారు. అమెరికా

తెలుగు కథా రచయితలు, అమెరికాలో ఉన్నవారి ప్రత్యేక సమస్యలు ప్రవాసభేదం గురించి, సౌఖ్యం గురించి అమెరికా తెలుగు కథా సంకలనాల్లో మనకు కనిపిస్తాయి.

దామరాజు "ఆరోజున రెండు సార్లు తెల్లారింది" కథ 1995 సంవత్సరంలో రాశారు. మనదేశ మధుర జ్ఞాపకాలను తలచుకుంటూ కోడికూత, రెండుసార్లు కూసినప్పుడు తెల్లరిపోయిందని ఊళ్లో వున్న పెద్ద వాళ్ళందరు లేచి ఏమిచేసారో, సరససల్లాపాలు ఎలా జరిగాయో తెలుపుతూ రాసారు ఈ కథ. దామరాజు ఆ రోజున రెండుసార్లు తెల్లారిందంటూ హాస్యస్ఫూరకంగా తెలిపారు. పుచ్చా వసంత లక్ష్మి "ఆవగింజ ఆంతర్యం" కథ 1995 సంవత్సరంలో రాశారు. ఆవగింజ ఎలాగైతే ప్రతిపోపులోను ఉపయోగపడుతుందో, అది అందరికి ఎంతమేలు చేస్తుందో తెలుపుతూ, మనుషులు కూడా కొందరిని రంగుతో ముడిపెట్టి, వారి ఆంతర్యం చూడకుండా ఎంతో అవమాన పరుస్తారు. చివరికి కన్న తల్లి కూడా చీదరించు కుంటుంది. అదే వ్యక్తి ఉపయోగపడితే, ప్రతి విషయంలో ముందంజలో ఉంటే ఎంత బాగావుంటుందో వివరించిన నేపథ్యంతో రాశారు. స్వాతి "కటిక చీకట్లో కాంతివర్షం" కథ 1995 సంవత్సరంలో రాశారు. అమెరికా చారిత్రాత్మకమైన కొలరాడో పీఠభూములను, అమెరికాలోని కొలంబియాలో చేసిన యాత్ర పర్యటనను గుర్తుకు తెచ్చుకుంటూ కొలరాడో గొప్పతనాన్ని చెప్పుతున్న నేపథ్యంతో రాశారు. రాధికశాస్త్రి "సోషల్ – సెక్యూరిటీ – సేక్రెడ్ కౌ" కథ 1995 సంవత్సరంలో రాశారు. తల్లిదండ్రులు అమెరికా పిలిపించుకొని వారితో వారిపిల్లలు ఒకరి తర్వాత ఒకరు, వారి పిల్లల పిల్లలను చూసుకోవడానికి, అలాగే వారికి గ్రీన్ కార్డు తెప్పించి సెక్యూరిటీ ఇప్పించారు. కాని వారికి మాతృభూమిపైన ఉన్న ప్రేమపోదు. మనం స్వతంత్రంగా బ్రతుకుతూ, ఉన్నదానితో సంతృప్తిగా బ్రతికితేనే ఆనందం అనే నేపథ్యంతో రాశారు. నోరి రాధిక శాస్త్రి "జీవన వాహిని" కథ 1997 సంవత్సరంలో రాశారు. సంసార జీవితంలో తనదంటూ ఏమిలేకుండా బతికి, పిల్లలు వాళ్ళ జీవితాలలో వాళ్ళు స్థిరపడ్డాక, ఇంకేం మిగిలింది ఈ జీవితానికి అనుకొని నిరుత్సాహంతో ఇండియాకు తిరిగి రావాలనే ఆకాంక్షతో అమెరికాలో ఉన్న వ్యక్తుల అభిరుచులు, పరిస్థితుల ప్రభావాన్ని బట్టి మనదేశాన్ని తిరిగి చూడాలనే కోరికతో బయలుదేరారనే నేపథ్యంతో రాశారు. పుచ్చా అన్నపూర్ణ "పెళ్లి" కథ 1997 సంవత్సరంలో రాశారు. ఎన్నో ఏళ్ళ క్రిందట పరాయి దేశాలకు వలసవెళ్ళిన తెలుగువారు ముఖ్యంగా మొదటి తరంవారు, వదిలి వచ్చిన దేశంలోని ఎన్నెన్నో ఆనందాలు కోల్పోతున్నారని అనుకుంటూంటారని ఏదో విధంగా మళ్ళీ అనుభవంలోకి రప్పించుకోవడం కోసం ఎదురుచూస్తూ పెళ్లి మళ్ళీ చూడాలనే కోరికతో వ్యసనంలాగా చేసుకున్న ఒక రకమైన ఆలోచన నేపథ్యంతో రాశారు. పోడూరి ఎస్.రావు "అమ్మవారికి ఆరాధన" కథ 2002 సంవత్సరంలో రాశారు. గుంటూరు ప్రాంతంలో ఆటలమ్మ ఎక్కువగా వస్తున్నా రోజులలో పూజలు చేసి నైవేథ్యాలుపెట్టి కోడిపిల్లలను బలిచేయడం జరిగిందనే నేపథ్యంతో రాశారు.

సోమ సుదేష్ణ "దొంగ - దొర" కథ 2002 సంవత్సరంలో రాశారు. హైదరాబాద్‌లో నాంపల్లి రైల్వేస్టేషన్‌లో సన్నివేశాన్ని తీసుకొని గోపాలం అనే వ్యక్తి దొంగతనం చేసి చేసి చివరకు అడుక్కునే వాడికి దొరికిపోయి పోలీస్ స్టేషన్ పాలవుతాడనే నేపథ్యంతో రాశారు. మాచిరాజు సావిత్రి "పాస్‌పోర్ట్" కథ 2004 సంవత్సరంలో రాశారు. దేశభక్తిని పెంపొందింపజేసే నేపథ్యంతో రాయబడిన కథే ఈ పాస్‌పోర్ట్. కొంతమంది పుట్టిన దేశంకంటే కూడా పరాయి దేశాలపట్ల వ్యామోహం ఎక్కువ అనే నేపథ్యంతో రాశారు. రాయప్రోలు సుబ్బారావు రాసిన "ఏ దేశమేగిన ఎందుకాలిడినా" అనే దేశభక్తి గేయం జ్ఞాపకం చేస్తూ పుట్టినదేశం కన్నతల్లితో సమానమని మనం ఎంత ఉన్నతిని సాధించిన ఎన్ని విదేశీయానాలు చేసిన పుట్టినగడ్డను కన్నతల్లిని మరచిపోరాదనే సందేశాన్ని "పాస్‌పోర్ట్" కథ ద్వారా అందించారు. దీనిని మానవులంతా ఎప్పటికీ అనుసరించాలి, ఆచరించాలి కూడా అని తెలుపుతూ ఈ కథ రాశారు.

పాద సూచికలు

1. దార్ల వెంకటేశ్వరరావు - తెలుగు డయాస్పోరా సాహిత్యం - ఒక పరిచయం (వ్యాసం), పుట - 99
2. వేణుగోపాలరావు పెమ్మరాజు - కథానిక తత్వవిచారణ మొదటి అమెరికా తెలుగు కథానిక, జూలై,1995, పుట- iv
3. వేలూరి వేంకటేశ్వరరావు - నా భావనలో తెలుగు డయోస్పోరా (వ్యాసం), ఈ మాట- 2002
4. రవి కుమార్, దార్ల - అరవింద కథలు - పరిశీలన, 2000, పుట-11,12

2. అమెరికా తెలుగు కథలు - కథకుల పరిచయం

2.1. డాక్టర్ విశ్వనాధ అచ్యుత దేవరాయలు:

జననం: 1921 బందరు కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్‌లో జన్మించారు.

తల్లిదండ్రులు: కవి సమ్రాట్ డాక్టర్ విశ్వనాధ సత్యనారాయణగారు, తల్లి శ్రీమతి వరలక్ష్మీ దేవిగారు.

విద్యార్హతలు: ఎమ్. ఎస్. సి ఫిజిక్స్, రేడియో ఇంజనీరింగ్.

ఉద్యోగం: ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్, రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్, దూరదర్శన్.

రచనలు:

1. సీత
2. క్రైక
3. విశ్వేశ్వర మధ్యాక్కరలు (శతకాలు) వివిధ వ్యాసాలు, కథలు,
4. వేదార విందం - 1, 2, 3, 4, 5.
5. పౌరాణిక నవలలు విమర్శనా వ్యాసాలు, ప్రస్తుతం వేదం కోసం పరిశ్రమ చేస్తున్నారు.
6. వేదం గోళమువలె, సముద్రంవలె, హిమవత్పర్వతంవలె, సృష్టారంభంలో వెలువడిందని ఈయన దృఢ విశ్వాసం.
7. ఆ అపౌరుషేయత్వాన్ని నిరూపించడానికి ఆధునిక శాస్త్రం దృష్ట్యా (scientific approach) తో కృషి చేస్తున్నారు.
8. లాస్ ఏంజిల్స్ నుంచి "cultural gazette" అనుమాస పత్రికను ఈ దృష్టితో నడుపుతున్నారు. ఆ పత్రిక ఇంటర్నెట్ మీద కూడా పంపుతున్నారు. ప్రపంచంలో అనేక మంది ఈ పత్రికను ఆసక్తితో చదువుతున్నారు.
9. సృష్ట్యారంభంలో శబ్దరూపంతో అవతరించిన వేదాన్ని ఎలా చదవాలో, తెలుసుకోవాలో, తెలియజేయడానికి "వేదార విందముల" ను వ్యాస సంపుటాలను తెలుగులో రాస్తున్నారు.

2.2. వెల్చేరు నారాయణరావు:

జననం: 01-02-1933

ఉద్యోగం: యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిస్‌లో కృష్ణదేవరాయ ప్రొఫెసర్‌గా పాతికేళ్ళకుపైగా పనిచేసారు. ప్రస్తుతం ఎమరి యూనివర్సిటీలో పనిచేస్తున్నారు.

విద్యార్హత: పి. హెచ్. డి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 1975 లో చేసారు.

రచనలు:

1. తెలుగులో కవితా విప్లవాలు స్వరూపం
2. నారాయణరావు కథలు (1965)

అనువాదాలు:

1. ఫర్ ది లార్డ్ ఆఫ్ యానిమల్స్ పోయెమ్స్ ఫ్రం ది తెలుగు – కాళహస్తీశ్వర శతకము ఆఫ్ దూర్జటి (సహరచయిత హెచ్. హెచ్. బెర్కలే–1987)
2. శివాస్ వారియర్స్ బసవపురాణా ఆఫ్ పాల్కురికి సోమనాథా (సహరచయిత జి.రొగైర్ –1990)
3. ఎన్ గాడ్ ఈజ్ ఎ కస్టమర్ తెలుగు కోర్టేజియన్ సాంగ్స్ బై – క్షేత్రయ్య అండ్ అదర్స్ (సహరచయితలు ఎ.కె. రామానుజన్, డేవిడ్ షుల్మన్– 1994)
4. ఎ పోయెం ఎట్ ద రైట్ మూమెంట్ రిమెంబర్డ్ వెర్సెస్ ఫ్రం –ప్రీ మోడరన్ సౌత్ ఇండియా (సహరచయితలు డేవిడ్ షుల్మన్, బెర్కలే – 1998)
5. క్లాసికల్ తెలుగు పోయెట్రీ యాన్ ఆంథాలజీ (సహరచయిత డేవిడ్ షుల్మన్ – 2001)
6. 20 త్ సెంచరీ తెలుగు పోయెట్రీ, 2001
7. లవర్స్ గైడ్ టు వరంగల్ వల్లభరాయాస్ క్రీడాభిరామము (సహరచయిత డేవిడ్ షుల్మన్ – 2002)
8. టెక్చుర్స్ ఆఫ్ టైం రైటింగ్ హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియా (సహరచయితలు డేవిడ్ షుల్మన్, సంజయ్ సుబ్రహ్మణ్యం – 2002)
9. హై బిస్కస్ ఆన్ లేట్ ట్వంటీత్ సెంచరీ తెలుగు పోయెట్రీ ఫ్రం ఇండియా – 2003
10. సౌండ్ ఆఫ్ కిస్ ఆర్ స్టోరీ దట్ మస్ట్ నెవర్ బి టోల్డ్ (పింగళి కళాపూర్ణోదయం – అనువాదం) సహరచయిత డేవిడ్ షుల్మన్ – 2003)
11. గాడ్ ఆఫ్ హిల్ టెంపుల్ సాంగ్స్ ఫ్రం తిరుపతి (అన్నమయ్య పదకవితల ఆంగ్లానువాదం) (సహరచయిత డేవిడ్ షుల్మన్ – 2005)
12. డెమోన్స్ డాటర్ ఎ లవ్ స్టోరీ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ పింగళి సూరన నావెల్ (సహరచయిత డేవిడ్ షుల్మన్ – 2006)
13. గర్ల్స్ ఫర్ సేల్ కన్యాశుల్కం ఎప్లే ఫ్రం కొలోనియల్ ఇండియా (2005)
14. హౌ ఊర్వశి వజ్ వొన్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ కాళిదాస్ విక్రమోరూయం (సహరచయిత డేవిడ్ షుల్మన్ – 2009)

15. విశ్వనాథ సత్యనారాయణ నవల హాహా హూహూను అదే పేరుతో ఆంగ్లానువాదం

16. విశ్వనాథ సత్యనారాయణ నవల వీరవల్లడును వల్లడు ద హీరో పేరిట ఆంగ్లానువాదం

17. నగ్నముని కొయ్యగుర్రం కవిత్వాన్ని వుడెన్ హార్స్ పేరుతో ఆంగ్లానువాదం

18. స్త్రీల పాటైన ఊర్మిళాదేవి నిద్రను ఊర్మిళ స్లీప్స్ పేరుతో ఆంగ్లానువాదం

19. జానపద గీతాలైన సీతగడియను సీత లాక్ట్ అవుట్ గాను, లక్ష్మణ దేవర నవ్వును లక్ష్మణాలాఫ్స్ గాను ఆంగ్లానువాదం

20. ఎ సెలెక్షన్ ఆఫ్ మోడ్రన్ తెలుగు పోయెట్రీగా తెలుగులో ఎంచిన కొన్ని కవితలు ఆంగ్లానువాదం

21. తెలుగు రామాయణాల రాజకీయాలు బ్రిటిషు పాలన, ముద్రణ సంస్కృతి, సాహితీ ఉద్యమాలు ఈ మాట, సెప్టెంబరు 2003

22. ఆముక్త మాల్యద – కృష్ణదేవరాయలు నవ్య రాజనీతి – ఈ మాట, జూలై 2010

23. ఇతిహాసాలు, ఆదర్శాలు, ఆరు జానపద వీరగాథలు

ఆంగ్ల వ్యాసాలు:

1. ఎ హార్స్ హెడెడ్ గాడ్స్ అండ్ వైట్ స్కిన్డ్ మెన్ ఎ సెకండ్ లుక్ ఎట్ విశ్వనాథ సత్యనారాయణాస్ హాహా హూహూ (విశ్వనాథ నవల గురించి)

2. ఆఫ్టర్ వర్డ్ ఎ స్ట్రక్చరల్ వ్యూ ఎట్ వీరవల్లుడు (విశ్వనాథ వీరవల్లుడు నవలా శిల్పాన్ని గురించి)

3. ది స్కిన్ లెస్ మేన్

4. హిస్టరీ, బయోగ్రఫీ అండ్ పోయెట్రీ ఎట్ తంజావూరు నాయక కోర్ట్ (నాయక రాజుల కాలంలో వివిధ సాహితీ ప్రక్రియల గురించిన వ్యాసం)

తెలుగు వ్యాసాలు:

1. ఈ శతాబ్దపు రచనా శతం – ఈ మాట, జూలై 1999

2. అజంతా పద్యాలు – ఈ మాట, సెప్టెంబర్ 1999

3. మాలిఖ – ఈ మాట, జనవరి 2000

4. చాసో కథ – ఈ మాట, మార్చి 2000

5. ఇప్పటి సంగతి – ఈ మాట, మే 2002

6. ముందు చూపు – ఈ నేలా...ఆ గాలీ...

7. ఒకే ఒక్క ఇస్మాయిల్ – ఈ మాట, జనవరి 2004

8. అనువాదాలు – అపవాదాలు – ఈ మాట, జనవరి 2006

9. మా లిఖ – ఈ మాట, జనవరి 2000

10. భావ కవిత్వం మీద దండయాత్ర ఫిడేల్ రాగాల డజన్

11. భావ కవిత్వంలో జానపదం, జానపదంలో భావ కవిత్వం – 1, ఈ మాట,సెప్టెంబరు 2006

12. స్నేహితుడు, విమర్శకుడు – ఈ మాట,

13. ఆలోచింప చేసిన మనిషి – భాషాశాస్త్రానికి మరోపేరు భద్రిరాజు – ఈ మాట, జూన్ 2008

14. స్మైల్ పద్యం మళ్ళీ చదివిన తరవాత – ఈ మాట, జనవరి 2009

15. విశ్వగుణాదర్శ కావ్యపరిచయం – ఈ మాట, మార్చి 2009

16. కవిత్వంలో ప్రభావం అంటే ఏమిటి – ఈ మాట, జూలై 2009

17. రెండు శ్రీల కవి – ఈ మాట, జనవరి 2010

18. మంచి కవి, మంచి స్నేహితుడు – ఈ మాట, సెప్టెంబర్ 2010

19. ఊర్మిళాదేవి నిద్ర ఒక ఆలోచన – ఈ మాట, జనవరి 2012

20. సీత గడియ – ఈ మాట, మార్చి 2012

21. లక్ష్మణ దేవర నవ్వు – ఈ మాట, మే 2012

22. తెలుగులో మొదటి నీతి పుస్తకం సుమతి శతకం – ఈ మాట, మార్చి 2013

23. మన సాహిత్యంలో కవులు, పుస్తకాలు –1,2, ఈ మాట, మే 2013

24. తెలుగు ప్రపంచ భాష ఎప్పుడవుతుంది – ఈ మాట, సెప్టెంబరు 2013

25. మనకు తెలియని బ్రౌన్ దొర ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ – ఈ మాట, మే 2014

కవితలు:

1. ప్రతి ఘటన – ఈ మాట, జూలై 2004

2. మిడిల్ డ్రాప్ – ఈ మాట, నవంబరు 2005

సంపాదకీయం:

1. మనం అనుసరించలేకపోయిన భద్రిరాజు కృష్ణమూర్తి – ఈ మాట, సెప్టెంబరు 2012

2.3. వేదుల చిన్న వేంకట చయనులు:

జన్మస్థలం: విజయనగరం జిల్లా, బొబ్బిలో 1933లో పుట్టారు.

స్వస్థలం: అనకాపల్లిలో హైస్కూల్లోనూ, విశాపట్నంలో జూనియర్ కాలేజిలోనూ, కాకినాడలో ఇంజనీరింగ్ చదివారు.

ఉద్యోగం: 1954లో డిసెంబరులో ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో చేరారు. ఉద్యోగంలో అసిస్టెంట్ ఇంజనీరునుంచి అత్యున్నత పదవి మెంబర్ రైల్వే బోర్డు వరకూ వెళ్లారు. ఈ రైల్వే సర్వీస్‌లో ముఖ్యంగా చెప్పుకోదగ్గ పదవులు, ఈస్టర్న్ రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆర్. డి. ఎస్. ఓ లక్నో, మెంబర్ ఎలక్ట్రికల్‌లో కూడా పనిచేసారు.

కొలంబోప్లనులో ఒక ఏడాది ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోపై చదువు చదివి డి.ఐ.సి. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పొందారు. రైల్ విద్యుత్తీకరణ శాఖలోని కృషిని అభినందించగా అత్యున్నత ప్రతిభా గుర్తింపు ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ అకాడమీ ఫెలో 1990 లో అయ్యారు.

రిటైరయ్యాక 1991 నుంచి తెలుగు రచనా కృషి ఆరంభించారు. రచన. ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ప్రియదత్త, చతుర పత్రికలలో అనేక కథలు ప్రచురించబడ్డాయి. మేగజైన్లలో కథలే కాకుండా ఇప్పటికి తొమ్మిది పుస్తకాలు, ఆరు తెలుగులోను, మూడు ఆంగ్లంలోనూ ప్రచురించబడ్డాయి.

తెలుగు పుస్తకాలు:

1. తిక్కశంకరయ్య (నవలిక – ఐదు కథల సంపుటి)
2. వినుర సోదర ఇది విమల మతిని (శతకం)
3. హనుమంతరావు కథలు (ఒక ఇంజనీరు దృక్పథంలో కథలు)
4. భాగవత కథలు (పిల్లలకి భాగవతంలోని కథలు)
5. గీతాంజలి (రవీంద్రుని గీతాంజలి తెలుగు అనువాదం)
6. మనలో మాట (ఆంధ్రప్రభ సారస్వాతునబంధ శీర్షికలో ప్రచురించబడిన ధారావాహిక లఘువ్యాసాలు)
7. పేరులోనే ఉంది (కథ)– ఆంధ్రభూమి,అక్టోబర్ 1999

8. విశాలాక్షి (కథ) – ఆంధ్రప్రభ, నవంబర్ 1999

9. మనసొక చోట మనుగడ మరొక చోట – అమెరికా తెలుగు కథానిక– (6వ సంకలనం)

ఆంగ్ల పుస్తకాలు:

Between you and me (English Translation of my manaloo mata)

Down Memory Lane (An exposition of the events and ethos of my generation through thumbnail sketches of events and personalities)

Stories from Bhagavata (English Translation of my Telugu book)

2.4. పట్టిసపు రాధామహా లక్ష్మి:

జన్మస్థలం: 24–02–1936 విశాఖపట్నంలో జన్మించారు.

తల్లిదండ్రులు: శ్రీమతి కొండవంటి కామేశ్వరీదేవి, శ్రీ కొండవంటి బ్రహ్మాజీరావుగారు. దేవి మంగళ హారతులు, స్త్రీ ల పాటలు రాసిన కవియిత్రి తల్లి, తండ్రి కవి అద్వకేటు, కాంగ్రెస్ కార్యకర్త.

భర్తపేరు: కీ, శే, శ్రీ పట్టిసపు భాస్కర కృష్ణమూర్తి సచివాలయంలో ప్లానింగ్ ఆఫ్ ఫైనాన్స్ డిపార్ట్ మెంటులోను, బారో ఆఫ్ ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్‌లోని డైరెక్టరుగా పనిచేసి రిటైరయి, కామన్‌వెల్తు కార్పొరేటు, UNDP, ప్రపంచ బ్యాంకు ఆర్గనైజేషన్‌లో స్టాటస్టిక్స్ ఎక్స్ పర్ట్‌గా పనిచేసారు.

సంతానం: ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె.

విద్యార్హత: ఎం. ఏ, ఆంధ్ర విశ్వవిద్యాలయం డిప్లమా ఇన్ అప్లయిడ్ లింగ్విస్టిక్స్ ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఉద్యోగం: తెలుగు లెక్చరర్ – గవర్నమెంట్ జూనియర్ కళాశాల పశ్చిమ మారేడిమిల్లిలో పనిచేసారు.

సామాజిక సేవ మొదటి స్త్రీ ప్రెసిడెంటుగా ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ లో జమైకలో చేసారు.

1988లో వెంకటరమణ మహిళా మండలిని స్థాపించి 10 సంవత్సరాలు సెక్రటరీగా పనిచేసారు. ఈ నాటికి దివ్యంగా సాగుతుంది. ఓల్డేజ్ వెల్ ఫేర్ సెంటర్ (మియాపూర్) వైస్ ప్రెసిడెంట్ గా పనిచేసి యు. ఎస్. ఏ నుంచి డొనేషన్స్ తెచ్చి ఒక హాలును నిర్మించడమైంది. ఇంకా ఇతర కార్యక్రమాలకు కూడా అనేకచోట్ల నుంచి డొనేషన్స్ తెచ్చివ్వడం జరిగింది. విశాఖపట్నం రైల్వేకాలేజికి శ్రీమతి ఇవటూరి సావిత్రి టీచరుగారు. కర్రస్పాండెంట్ శ్రీ ఇవటూరి వెంకటరమణగారి ఆధ్వర్యంలో డొనేషన్స్ ఇచ్చి ఒక సైన్స్ హాలును కట్టించటం జరిగింది. విశాఖపట్టణంలోని రెండు ప్రాంతాల్లోని దేవాలయాల నిర్మాణం (గర్భగుడికి తప్ప), వినాయకుడు, షిర్డిసాయి, గోమాత తదితర దేవతల ఉత్సవ విగ్రహాలు, ధ్వజస్తంభ నిర్మాణం చేయటం జరిగింది.

రచనలు:

1. ప్రయాణం (డిసెంబరు 1977 ఆంధ్రభూమి)
2. కమలమ్మ కోరిక (ఫిబ్రవరి 1986 ఆంధ్రభూమి)
3. రేణు (జూన్ 1988 ఆంధ్రభూమి)
4. తాగుబోతు (డిసెంబర్ 1988 ఆంధ్రభూమి)
5. నా భార్య కనిపించుట లేదు (ఏప్రిల్ 1989 ఆంధ్రభూమి)
6. ప్రాప్తం (జూలై 1990 ఆంధ్రభూమి)
7. నయాగరా (1988 ఆంధ్రభూమి – జమైకనుల కథలు)
8. ఆగంతకుడు
9. మానవత్వం ఇంకా మిగిలివుంది
10. ఈగ (స్వేచ్ఛానుకరణ)
11. న్యాయం కోసం (తీర్పు)
12. కొడుకు కోసం
13. లీసా (జమైకనుల కథలు)
14. ప్రేమే నేరమౌనా (ఆంధ్రప్రభ)
15. ఇది కథ కాదు
16. నమ్మకం
17. ఋణవిముక్తి (ఆంధ్రప్రభ)
18. ఎయిడ్స్ (ఆంధ్రప్రభ – ఈ కథపై ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ గారు విమర్శనాత్మక వ్యాసం రాసారు)
19. జెల్లీ మృత్యువు (ఆంధ్రప్రభ)
20. ఋణానుబంధం (ఆంధ్రభూమి)
21. కొలంబస్ కనుగొన్న ఇండియా – జమైకా (ఆంధ్రభూమి ఆదివారం సంచికల్లో 16 వ్యాసాలు వెలువడ్డాయి)
22. మంత్రగత్తె

23. ఝనియోకా – ఆఫ్రికనులు కథ (ఆంధ్రభూమి సెంటర్ పేజిలో)

24. అత్తగారూ, మామగారు అమెరికా రండి (తానా సావనీర్ ప్రచురణ)

25. చూపులు కలసిన శుభవేళ(తానా పత్రిక, మే 2002)

26. స్మోకీ మౌంటెన్స్ – అమెరికా కథల సంపుటి 7వ కథా సంకలనం

27. కలలో ఆ...కలి (అంజలి పత్రిక)

28. విశాలాక్షి రిటైరయిందిట (తానా పత్రిక తెలుగు పిలుపు జూలై 2003)

29. మగపిల్లవాడు (మంజు శ్రీ ప్రచురణ,1970)

30. మెసెంజర్ లో బాతాఖానీ

31. విమలా – ఉప్పుపేకెట్టూ (ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో చదవబడింది)

32. ఆకాశం ఎత్తులో అమ్మమ్మ (తెలుగు వెలుగు వార్తా పత్రిక)

33. పాతాళ భువనేశ్వర్ (ఆంధ్రప్రభ, ఫిబ్రవరి 15, 2004, శివరాత్రి రోజు ప్రచురణ, సెంటర్ స్ప్రెడ్)

34. ఏ దేశమేగినా... (ఆంధ్రభూమి దినపత్రిక)

35. జమైకా గురించి (ఆంధ్రజ్యోతి)

36. నాకు స్వర్గమే కావాలి (ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రచారం)

37. నాకు స్వర్గమే కావాలి (రాళ్ళబండి నరసింహారావు, ఆర్. సుధారాణి గార్లు అనువదించిన దీని ఇంగ్లీషు తర్జుమా జమైకా దేశంలో ప్రదర్శించబడింది)

38. శ్రీ నాధుడి కాశీఖండము మీద వ్యాసం (భారతి, సాహిత్య మాసపత్రిక)

39. స్త్రీలు అబలలా – వ్యాసం (ఆంధ్రప్రభ, 1951)

నవలలు:

40. విధిబలీయం, గబ్బిలాల లోయ, రుక్మిణి ... (ఆంధ్రభూమి ప్రచురణలు)

41. కెరటాల – (చతుర మాస పత్రిక ప్రచురణ)

విధిబలీయం, గబ్బిలాల లోయలకు, సాధన సాహితీ సమితి గౌరవ పురస్కారం లభించింది.

పాతాళ భువనేశ్వర్ ఆంధ్రప్రభ దినపత్రిక ప్రచురణ, పుస్తకరూపం శిరలహపబ్లికేషన్స్ దోషవిశ్లేషణం – దాని ఆవశ్యకత (Error Analysis and its necessity) శిరలహ పబ్లికేషన్స్ ప్రచురణ.

ఇంకా కొన్ని వ్యాసాలు, రేడియో నాటికలు – స్త్రీ ల కార్యక్రమాలు, సంక్రాంతి పండగ విశిష్టత – దూరదర్శన్ (ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రిగారు నుంచి అమెరికాలో ప్రశంసాపత్రం అందుకున్నారు).

వాసవి నవల శిరలహ పబ్లికేషన్స్ ప్రచురణ వంగూరి ఫౌండేషన్స్ ఆఫ్ అమెరికావారు నిర్వహించిన 9వ ఉగాది ఉత్తమ రచనల పోటీలో రచన “వాసవి” కి ప్రశంసాపత్రం.

2.5. డాక్టర్ గవరసాని సత్యనారాయణ:

జననం: తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో సెప్టెంబరు 4 – 1936 లో జన్మించారు.

విద్యాభ్యాసం: పిఠాపురం రాజారావు భావయ్యమ్మారావు హైస్కూలులో, కాకినాడ పిఠాపురం రాజావారి కళాశాలలో, విశాఖపట్నం ఆంధ్రమెడికల్ కాలేజిలోనూ చదివారు.

ఉద్యోగం: ఫుల్ బ్రాయిట్ స్కాలర్ షిప్పులో అమెరికాలో శస్త్రచికిత్స (వైద్యం) లో నిపుణులు.

భార్యపేరు: సుభద్ర

నివాసం: పిల్లలతో బోస్టన్ సమీపంలో నారవుడ్ అనేచోట నివసిస్తున్నారు.

చేసినపనులు గొల్లప్రోలులో డాక్టర్ మల్లిరెడ్డి వెంకటరాజు మెమోరియల్ మండల ప్రాధమిక పాఠశాలను తమ భార్య సుభద్రతో కలిసి స్థాపించారు. తమ లయన్స్ క్లబ్ మిత్రుల సహకారంతో విశాఖపట్నంలో సీతమ్మధార వద్ద పేదల నిమిత్తం ఒక కేన్సర్ ఆస్పత్రి ప్రారంభించారు.

చేయదలచుకున్న పనులు తెలుగు సాహిత్యం పట్ల ఆసక్తి. అమెరికాలో తెలుగుపీఠం ఏర్పాటు చేయాలనే పథకానికి ప్రారంభకులు. ప్రసిద్ధ రచయిత, విమర్శకులు. తెలుగు మాట్లాడే కంప్యూటర్లు ఉపయోగించి, తెలుగు భాషా ప్రచారంలో కృషిచేస్తున్నారు.

అభిరుచులు: తెలుగు సాహిత్యంలో, తెలుగువారి ప్రాచీన చరిత్రలో అభిరుచి, స్వర్ణభారతం ఋణభారతం ఎందుకయిందో తెలుసుకునే పరిశోధన చేస్తున్నారు.

రచనలు:

దూరపు కొండలు – మొట్టమొదటి అమెరికా తెలుగు సాహితీ సదస్సు – 1998.

ఎమిలీ (కథ) – అమెరికా తెలుగు కథానిక –3, 1996

అంటుమొక్క (కథ) – అమెరికా తెలుగు కథానిక – 6,2000

ఆమె ఎవరు? – అమెరికా తెలుగు కథానిక – 9, 2008

అమెరికాలో అద్దెకొంప – తెలుగుజ్యోతి

2.6. నిడదవోలు మాలతి:

జననం: మాలతిగారు 1937లో జన్మించారు.

సొంత ఊరు: విశాఖపట్నం

చదువు: ఎం. ఎ ఇంగ్లీషు, ఎం. ఎల్. ఎస్ (Library and Information sciences) చదివారు. ఈమె రచనా వ్యాసంగం 1951 లో స్కూలు మేగజైనుకి మూడు కథలతో ప్రారంభమైంది. అనేక ప్రముఖ పత్రికలు ఈమె కథలు ప్రచురించాయి. అమెరికాకి వెళ్ళారు. 2001లో తూలిక. నెట్ వెబ్ సైటు ప్రారంభించారు. డిసెంబరు 2007 నుంచి తెలుగు రచనలు మాత్రమే ప్రచురించారు.

ఉద్యోగం: తిరుపతి లైబ్రేరియన్ గా 9 ఏళ్ళు తరువాత అమెరికాలో విస్కాన్సిన్ యూనివర్సిటీలో 15 ఏళ్ళపాటు తెలుగు బోధించారు. మధ్యకాలంలో చిన్నచిన్న ఉద్యోగాలు చాలానే చేసారు. మనసా కర్మణా రచనే ప్రధాన వృత్తి. నవంబరు 1973 లో అమెరికా వచ్చారు. ఆ తరువాత ఆమె తెలుగు సాహిత్య వ్యాసంగం మొదలు పెట్టారు.

రచనలు:

1. బ్రోకర్ శేఖర్ (7–9–1954)
2. రాద్ధాంతం – తెలుగు స్వతంత్ర, (9–9–1954)
3. రాద్ధాంతంపై సిద్ధాంతం – తెలుగు స్వతంత్ర, (9–24–1954)
4. వకుళాదేవి డైరి – తెలుగు స్వతంత్ర, (6–24–1954)
5. నేటి విద్యార్థులు – తెలుగు స్వతంత్ర, (7–8–1955)
6. ఓటుకోసం – తెలుగు స్వతంత్ర, (8–12–1955)
7. ఋణానుబంధం రూపేణ – తెలుగు స్వతంత్ర, (8–26–1955)
8. ఆర్చేవారూ తీర్చేవారూ – తెలుగు వార పత్రిక (6–3–1959) వ్యంగ్య రచన

9. మా తోటలో – తెలుగు స్వతంత్ర, (6–13–1959)

10. ముగ్ధ – విశ్వవీణ (11–15–1959)

11. ఋణానుబంధం – ఆంధ్రజ్యోతి సార్వనుబంధం (12–18–1970)

పుస్తక సమీక్షలు:

1. గాడిదబతుకులు – కామధేను (12–1–1973)

2. ప్రతిధ్వనులు – ఆంధ్రజ్యోతి (3–24–1973)

3. ఆరు నవలలు – (సి. నరసింహారావు) – ఆంధ్రజ్యోతి

అమెరికా వచ్చాక రాసిన కథలు (1973 తర్వాత)

1. కొనే మనిషి – ఆంధ్రప్రభ 3–31–1976

2. జమాఖర్చులు పట్టిక – ఆంధ్రజ్యోతి3 –26 –1982

3. అమ్మతపన – ఆంధ్రజ్యోతి 11–12–1982

4. నిజానికీ ఫెమినిజానికీ మధ్య – ఆంధ్రప్రభ 9–23–1987 అనేక సంకలనాలలో వెలువడింది ఈ కథ.

5. దేవిపూజ – స్వాతి, నవంబరు 1987

ఈ మాటలో ముద్రితమైనవి:

1. కోపం – జూలై 2006

2. రంగుతోలు – జనవరి 2007

3. గ్రహ బలాబలాలు – జూలై 2007

4. అక్షరం పరమం పదం – మే 2008

5. పెంపకం – జనవరి 2008

2001 లో తూలిక. నెట్ మొదలు పెట్టిన తరువాత రాసిన కథలు వ్యాసాలు, వ్యాఖ్యానాలు.

1. పై చదువులు – ఈ మాట

2. మూఢ నమ్మకాలు – ఈ మాట

3. చివురుకొమ్మ చేవ – ఈ మాట

4. దృక్కోణాలు

5. గాజుగోళాలు

6. నిజానికీ ఫెమినిజానికి మధ్య సంకలనం 2005

7. ఉభయ భాషా ప్రవీణ

8. కాఫీ రంగూ రుచీ

9. కొత్త సీసా, పాత సారా

10. తల్లీ నిన్ను దలంచి 2-1-2008

11. పలుకు వజ్రపు తునక

12. విధీ, హతవిధీ – ఎపివీక్లీ.కామ్, 2-19-2008 తెలుగు తూలిక

13. అత్యంత సన్నిహితులు – 2009 సిలికానాంధ్ర వార్షిక పత్రిక

14. గుడ్డిగవ్వ – తెలుగు వెలుగు, షికాగో 2003, 2-15-2008 తెలుగు తూలిక

15. డాలరుకో గుప్పెడు రూకలు

16. ఆనందో బ్రహ్మ

17. అడవి దారంట

18. చాతక పక్షులు (నవలిక)

మాలతిగారి పుస్తకాలు:

1. కథామాలతి – 1,2,3,4,5.

2. ఎన్నెమ్మ కథలు – 1,2 భాగాలు

3. చాతక పక్షులు – (నవల)

4. కవితా మాలతి

వ్యాస సంకలనాలు:

1. వ్యాస మాలతి మొదటి భాగం

2. వ్యాస మాలతి రెండవభాగం

3. మార్పు - 1 నుంచి 21

4. మార్పు - 22 నుంచి 45

ఆంగ్లరచనలు:

1. Telugu women writers, 1950-1975 An. Analytical. Study
2. Eminent.scholars and other Essays
3. (All I wanted was to readshort stories)
4. My little friend (short stories)

2.7. వేలూరి వేంకటేశ్వరరావు:

జననం: పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు స్వస్థలం. చింతలపూడిలో 1938 అక్టోబరులో జన్మించారు.

విద్యాభ్యాసం: ఏలూరులో మున్సిపాల్ హైస్కూలు, సి. అర్.రెడ్డి కళాశాలలోనూ, విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, అట్లాంటాలోని భౌతికశాస్త్రంలో పి. హెచ్. డి ఎమొరీ విశ్వవిద్యాలయంలో చదివారు. మరో ఆరేళ్ళు అట్లాంటాలో విద్యాబోధనతో పాటు భౌతికశాస్త్రంలో పరిశోధన తర్వాత పాతికేళ్ళ పాటు ఆర్గాన్ నేషనల్ లేబొరేటరీలో చికాగో విశ్వవిద్యాలయంలో రిసెర్చ్ సైంటిస్టుగా పనిచేస్తున్నారు.

ఉద్యోగం: కొన్నాళ్ళు విద్యాబోధన, ఫిజిసిస్ట్.

నివాసం: చికాగో సమీపంలోని డారియన్‌లో భార్య శాంతి, ఇద్దరు పిల్లలు, కుటుంబ సభ్యులతో నివసిస్తున్నారు.

అభిరుచులు: విస్తృతంగా కథలు, వ్యాసాలు రాసారు. తరచుగా వెబ్ మ్యాగజైన్లకీ, ఇంటర్నెట్ న్యూస్ గ్రూపులకీ రచనలు చేస్తున్నారు. 1989 నుంచి భారతదేశంలో నిరక్షరాస్యతా నిర్మూలన కోసం అంకితమైన ఇండియా లిటరసీ ప్రాజెక్టు వ్యవస్థాపకులలో ఒకరు. 2003 నుంచి విశ్రాంతి.

రచనలు:

హైస్కూలు, కాలేజీ, విశ్వవిద్యాలయం పత్రికల్లో చిన్న కథలు, వ్యాసాలూ రాసారు.

చందమామ పాటలు నాలుగు -1956

రాధ నవ్వింది (రాధ అనే మారుపేరుతో) - 1957

అమ్మ ఉత్తరం (టర్జినేవ్ కథకి పేలవంగా అనువాదం - 1958

రేపు ఆఫ్ ది క్లోడ్స్ కవిత - 1959

పుస్తక సమీక్షలు:

గీతాంజలి అనువాదం – బొమ్మకంటి సింగరాచార్య – 1960

కావ్యదహనోత్సవం – 1960 ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వేదిక మీద తెలుగు కవిత్వంపై వ్యంగ్య ఉపన్యాస ప్రదర్శన.

1. సమీక్ష – 1961
2. ఒక వ్యతిరేకం ధృక్పధం (వ్యాసం) ఏప్రిల్, 1970
3. మనవాళ్ళ పేర్లు (వ్యాసం) – అక్టోబరు, 1971
4. స్పైలేట్ – (శాస్త్రీయ వ్యాసం) – ఏప్రిల్, 1972
5. ఉత్తేజిత స్థితిలో పరమాణువులు (శాస్త్రీయ వ్యాసం) – అక్టోబరు, 1972
6. విషయమూ ఉచ్చారణా – (వ్యాసం) ఏప్రిల్, 1973
7. భౌతికశాస్త్ర సిద్ధాంతాలు సిద్ధాంతలేనా (శాస్త్రీయ వ్యాసం) – ఏప్రిల్, 1970
8. గ్రంథచౌర్యం (వ్యాసం) – ఏప్రిల్, 1970
9. మాంత్రికుడు జితో – మీరాస్లావ్ హెూలూబ్ కవితకు అనువాదం, 1975
10. కన్యాశుల్కం వ్యాసానికి అనుబంధం – ఈ మాట
11. కన్యాశుల్కం మళ్ళీ ఎందుకు చదవాలంటే... ఈ మాట, సెప్టెంబరు, 2007
12. A review of Telugu Women Writers 1950 – 1975 by Malathi nidadavolu – ఈ మాట, నవంబరు, 2008
13. 20వ శతాబ్దంలో అమెరికా తెలుగు కథానిక – ఈ మాట, మార్చి, 2010
14. ఊరి చివర – అఫ్సర్ కవితలు సంకలనం – ఈ మాట, జూలై, 2010
15. నిశ్శబ్దం నీడల్లో – ముకుందరామారావు కవిత్వం – ఈ మాట, జూలై, 2010
16. రవి గాంచిన కవి విన్నకోట రవిశంకర్ కవితా సంకలనాల పరామర్శ – ఈ మాట, నవంబరు, 2010

కథల సంపుటి:

మెటామార్ఫసిస్ – కథా సంపుటి – వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు 1998 లో ప్రచురించారు.

కథలు:

17. మా తెలుగు మాష్టారు – వాక్ చిత్రం, 1998

18. క్లబ్బుల్లో చెట్టుకథ – ఈ మాట, 2001, వార్త

19. అంటు అత్తగారు – ఈ మాట, జనవరి, 2002,

20. స్వర్గంలో స్ట్రీవ్ టీజ్ – ఈ మాట, సెప్టెంబరు, 2002

21. చెరగని స్మృతులు – పన్నెండు పంపుల కథ – ఈ మాట, నవంబరు, 2003

22. గుర్రాలు గుగ్గిళ్ళు – ఈ మాట, మే 2006, ఈ మాట, మే, 2008

23. రి సైకిల్ – ఈ మాట, సెప్టెంబరు, 2006

24. ఆ నేల, ఆ నీరు, ఆ గాలి – ఈ మాట, నవంబరు, 2006

25. తరం మారినా – ఈ మాట, జనవరి, 2007

26. మహరాజవ్వాలంటే... ఈ మాట, మార్చి, 2007

27. అనాథ ప్రేత సంస్కారాత్... ఈ మాట, మే, 2007

28. తీన్ కన్యా – ఈ మాట, నవంబరు, 2002

29. తెలుగు కావ్య పురుషుడి కథ – ఈ మాట, మే, 2008

30. దేశమును ప్రేమించుమన్నా – ఈ మాట, సెప్టెంబరు, 2008

31. పడమట సంధ్యారాగం – ఈ మాట, జూలై, 2009

32. రెండు బంట్లు పోయాయి – కథ నచ్చిన కారణం – ఈ మాట, నవంబరు, 2010

33. పడిపోయిన సిపాయి – కథ నచ్చిన కారణం – ఈ మాట, మార్చి, 2011

34. ఏడు గోరిల కథ – ఈ మాట, మార్చి, 2011

35. స్మరణ కథ నచ్చిన కారణం – ఈ మాట, జూలై, 2011

36. గోమెజ్ ఎప్పుడొస్తాడో – ఈ మాట, జనవరి, 2012

37. అద్దంలో జిన్నా – కథ నచ్చిన కారణం – ఈ మాట, మే, 2012

38. బ్రహ్మ సృష్టి – కథ నచ్చిన కారణం – ఈ మాట, మే, 2012

39. హెూమగుండం – కథ నచ్చిన కారణం – ఈ మాట, జూలై, 2012

40. విలువలు – కథ నచ్చిన కారణం – ఈ మాట, సెప్టెంబరు, 2012

41. ఎగిరే గుర్రాలు – కథ నచ్చిన కారణం – ఈ మాట, నవంబరు,2012

42. పడవ ప్రయాణం – కథ నచ్చిన కారణం – ఈ మాట, నవంబరు, 2012

43. Cathedral – కథ నచ్చిన కారణం – ఈ మాట, మార్చి, 2013

44. నన్ను గురించి కథ రాయవూ – కథ నచ్చిన కారణం – ఈ మాట, జూలై, 2013

45. రాతి పడవ – కథ నచ్చిన కారణం – ఈ మాట, సెప్టెంబర్, 2013

వ్యాసాలు:

1. శ్రీ శ్రీ – ఈ మాట, 1983
2. పిడుక్కీ – బియ్యానికి, 1985
3. చలం – 1987
4. తారాబలం – చంద్రబలం, 1990
5. ఇదీ మనగొడవే – 1998
6. హఠాత్తుగా అక్షరాలు మాయమైతే – 1999
7. అయ్యబాబోయ్ లక్షరూపాయలే – 1999
8. కేలండర్లోయ్ కేలండర్లు – 2000
9. A Peom at the Right moment: An Introduction – ఈ మాట, మే 2000
10. నా రామాయణం – జూలై, 2000
11. తెలుగు భాషకి భవిష్యత్తులేదా – ఈ మాట, మే, 2002
12. నా భావనలో తెలుగు డయాస్పోరా – ఈ మాట, నవంబరు, 2002
13. భావప్రకటనా స్వాతంత్ర్యం – ఈ మాట, నవంబరు, 2003
14. ఇస్మాయిల్ కవితా సంస్మరణ – ఈ మాట, జనవరి, 2004
15. నాకు బాగా నచ్చిన ఒక మంచి పద్యం – ఈ మాట, జూలై, 2004
16. ఒకరికి నచ్చిన పద్యం – ఈ మాట, సెప్టెంబరు, 2004
17. మా తెలుగు మేష్టారు, నెహ్రూగారూ – ఈ మాట, నవంబరు, 2004

18. తిక్కనగారి భారతంలో ఒక పద్యం – ఈ మాట, మే, 2005

19. అర్థంకాని మాటలు – అర్థమవని కవితలు – ఈ మాట, జూలై, 2005

20. మూడు ప్రార్థన పద్యాలు – ఈ మాట, సెప్టెంబర్, 2005

21. తెలుగుదనం – ఈ మాట, నవంబరు, 2005

22. స్త్రీ పర్వంలో గాంధారి – ఈ మాట, మార్చి, 2006

23. నాతి నోట నువ్వు గింజ – ఈ మాట, జూలై, 2006

24. గత శతాబ్దంలో ప్రజాకవులు – ఈ మాట, సెప్టెంబర్, 2006

25. తెలుగు సాహిత్యంలో విమర్శ – ఈ మాట, నవంబరు, 2006

26. అమర శతకం గురించి మూడుమాటలు – ఈ మాట

27. నారాయణరావుగారి గురించి నాలుగు మాటలు – ఈ మాట, జూలై, 2007

28. నేనొక సాధారణ పాఠకుణ్ణి – ఈ మాట, నవంబరు, 2008

29. స్మైల్ ఒఖడే...ఇహ లేడు – ఈ మాట, నవంబరు, 2008

30. కవి స్మైల్ గురించి మరొక్కసారి...– ఈ మాట, జనవరి, 2009

31. ప్రచురణకి వచ్చే రచనల గురించి – ఈ మాట, మే, 2009

32. కోవెల సంపత్కుమార, కన్యాశుల్కం – మరో కోణం విమర్శలు – పరామర్శ ఈ మాట, జనవరి, 2011

33. జపనీస్ పైస్ చెట్టు – ఈ మాట, సెప్టెంబర్ 2011

34. ఎమితిని సెపితివె – ఈ మాట, మార్చి 2012

35. నైరూప్యచిత్ర కళాయాత్రికుడు – ఈ మాట, జూలై 2012

36. తెలుగు సాహిత్యావగాహన – నారాయణరావు వేరు బాట – ఈ మాట, జనవరి 2013

37. ఆధునిక చిత్రకళలో స్త్రీ మూర్తి – ఈ మాట, మార్చి 2013

కవితలు:

1. అనామిక – 1 –1985

2. అనామిక – 2 –1992

3. తానా తానా తందానా – 1995

4. తానా గురించి ...– 1995

సంపాదకీయం:

1. కొత్త సంపాదకుని తొలి మాట – ఈ మాట, జూలై 2004

2. నా మాట – ఈ మాట, మార్చి, 2005

3. నా మాట – ఈ మాట, జూలై, 2005

4. నా మాట – ఈ మాట, నవంబరు, 2005

5. నా మాట – ఈ మాట, జనవరి, 2006

6. నా మాట – ఈ మాట, మార్చి, 2006

7. నా మాట చాటువు – పేరడీ – ఈ మాట, మే, 2006

8. నా మాట – ఈ మాట, సెప్టెంబర్, 2005

9. తెలుగదేమిటని...కాదు...తెలుగదెందుకనగ... నా మాట – ఈ మాట, జూలై, 2006

10. సాహిత్య చర్చలు – పర్యవసానాలు – ఈ మాట, సెప్టెంబరు, 2006

11. నా మాట సాహితీ సదస్సులు – సంబరాలు – ఈ మాట, నవంబరు,2006

12. నా మాట నూతన సంవత్సర శుభాకాంక్షలు – ఈ మాట, జనవరి, 2007

13. నా మాట – ఈ మాట, మార్చి 2007

14. మళ్ళీ మరోసారి మా తెలుగు మేష్టారి గురించి... – ఈ మాట, మే, 2007

15. నా మాట తెలుగు అంతర్జాతీయ భాషగా .....నిజంగానే– ఈ మాట, జూలై, 2007

16. పాంటసీ – రియాలిటీ – ఈ మాట, నవంబరు, 2007

17. బ్లాగుల గురించి – నా మాట – ఈ మాట, మార్చి, 2008

18. నా మాట – ఈ మాట, జనవరి, 2008

19. గ్రంథచౌర్యం గురించి.... – ఈ మాట, మే, 2008

20. ప్రజాస్వామ్యం – పత్రికాస్వాతంత్ర్యం– ఈ మాట, జూలై, 2008

21. పుస్తక సమీక్షలు గురించి... – ఈ మాట, సెప్టెంబరు, 2008

22. ఈ మాట – నా మాట, నవంబరు, 2008

23. రచయితలు – ఎడిటర్లు – ఈ మాట,, జనవరి, 2009

24. ప్రపంచ సాహిత్యం – ప్రజాస్వామ్యీకరణం – ఈ మాట, మార్చి, 2009

25. ఒక తెలుగు పుస్తకం కావాలి – ఈ మాట, మే, 2009

26. అచ్చులో పత్రికలు అంతరిస్తాయా? – ఈ మాట, జూలై, 2009

29. తెలుగు నిఘంటువుల గురించి..., – ఈ మాట, సెప్టెంబరు, 2009

30. బాలగోపాల్ కొక నూలుపోగు – ఈ మాట, నవంబరు, 2009

31. శ్రీ శ్రీ గురించి మూడు మాటలు... – ఈ మాట,, జనవరి,2010

32. ఇతిహాసాలూ, ప్రబంధాలూ – ఈ మాట, మార్చి, 2010

33. పాడింది పాట అను ఒక పునశ్చరణ – ఈ మాట, మే, 2010

34. ఎడిటర్లూ, రచయితలూ, ఎడిటింగూ – ఈ మాట, జూలై, 2010

35. మారుపేర్ల మాయువు – ఈ మాట, సెప్టెంబరు, 2010

36. ప్రపంచ సాహిత్యం – ప్రజాస్వామ్యీకరణం –2వ సారి, ఈ మాట, మే, 2011

37. మన సంస్థలు – మన సంస్కృతి – ఈ మాట, సెప్టెంబరు, 2011

38. చరిత్రాత్మక నవల అంటే? – ఈ మాట, జూలై, 2012

39. అంబఖండి నుంచి అట్లాంటా దాకా... – ఈ మాట, జనవరి, 2013

40. Good Bye - ఈ మాట, మే, 2013

అనుబంధాలు:

1. ద్రౌపది నవలపై మరోకోణం నుంచి... ఈ మాట, మార్చి, 2010

2. ఏవం ఏవం – ఈ మాట, జనవరి, 2013

3. Syllables of Sky An Introduction – ఈ మాట, జనవరి, 2013

2.8. విజయలక్ష్మి రామకృష్ణన్:

జననం: 1939 లో భిలాస్ పూర్, మచిలీపట్నం కృష్ణాజిల్లాలో జన్మించారు.

తల్లిదండ్రులు: ఇందిరాదేవి, ఉన్నవరామయ్య.

భర్తపేరు: డా. వి. రామకృష్ణ

విద్యార్హతలు: బి. యస్. సి హిందూ కాలేజి మచిలీపట్నం, యమ్. యస్. సి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం.

ఉద్యోగం: కోయంబత్తూరులోని చెరకు పెంపకం సంస్థలో అసిస్టెంట్ వృక్షశాస్త్రజ్ఞురాలుగా 12 సంవత్సరాలు ఉద్యోగం చేసారు. మైక్రోబయాలజీ లెక్చరర్‌గా రెండు సంవత్సరాలుగా సౌత్ డకోటా నర్సింగ్ స్కూలులో పనిచేసారు. సైన్స్ టీచరుగా (కెమిస్ట్రి) 20 సంవత్సరాలుగా జిల్లా పరిషత్ హైస్కూలులో రాపిడ్ సిటీలో పనిచేసారు.

ప్రచురణలు: చెరకు పెంపకంపై సహరచనతో మూడు పుస్తకాలు ప్రచురించారు. చెరకు పెంపకంపై పరిశోధన పత్రాలు సమర్పించారు.

బహుమతులు:

1. టీచింగ్ నైపుణ్యంలో ప్రెసిడెన్సియల్ అవార్డు పొందారు.
2. సౌత్ డకోటా గవర్నర్ వారిచే విజయలక్ష్మీ రామకృష్ణ రోజుగా ప్రకటించారు.
3. వాషింగ్‌టన్ డిసిలో ఉన్న కెమికల్ మెన్ ప్రక్చరర్స్ నుంచి ఉత్ప్రేరక అవార్డు పొందారు.
4. రేడియో కుటీరం వారిచే టాండీ టెక్నాలజీ అవార్డు పొందారు.
5. డి. ఒ. యి వారిచే క్రిష్టామెకాలిస్ అవార్డు పొందారు.

రచయితగా 1956 నుంచి 30 కి పైగా తెలుగు కథలు రాసారు.

డాక్టర్ రామలక్ష్మి, కె. ఆరుద్ర, డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి చేతుల మీదుగా విజయలక్ష్మిగారికి నవల అంకితం చేసారు.

2.9. ఏల్చూరి విజయరాఘవరావు:

1947 ఆగష్టు 15, భారత స్వతంత్ర దినోత్సవం రోజున జాతీయ గీతానికి సంగీతం నిర్వహించిన వద్దనుంచి ఏల్చూరి విజయరాఘవరావు సంగీత దిగ్విజయయాత్ర ఆరు దశాబ్దాలపైగా నిత్యనూతనంగా సాగింది. సాగుతుంది. వెదురుకర్రతో చేసిన వేణువు ఆయన సంగీత సృష్టికి ప్రేరణ భారత శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం కలిగించడమే కాకుండా, ప్రతిష్టాత్మకమైన, చలన చిత్రాలకు దర్శకత్వం బాధ్యతలు

వహించారు కూడా. సంగీత శిరోమణి, గాన కళాప్రపూర్ణ, పద్మ శ్రీ, ఆంధ్రాయూనివర్సటీ వారి గౌరవ డాక్టరేట్...ఇంకెన్నో ప్రశంసలూ, సన్మానాలు పొందారు. భారతదేశంలో త్రివేణి, సంగీత భారతి సంస్థల స్థాపకుడు పండిట్ విజయరాఘవరావుగారు. ఈయన మంచి కవి కథకుడు కూడా తెలుగులో కవితలూ కథలేకాక ఆంగ్లంలో కూడా కవితలు ప్రచురించారు. అమెరికా నుంచీ వెలువడే పలు వెబ్ మాగజైన్లలో వీరి రచనలు ప్రచురించబడ్డాయి.

2.10. లలిత జొన్నాల్:

జననం: భారతదేశం, ఆంధ్రప్రదేశ్, నెల్లూరి జిల్లాలో 1948లో జన్మించారు.

ప్రస్తుత నివాసం: అమెరికాలో వర్జీనియా అనే రాష్ట్రంలో భర్తతో, పిల్లలతో, మనవడితో నివసిస్తున్నారు.

అభిరుచులు: ఆమెకు కథలు రాయడం, చదవడం, వంటచేయడం బాగా ఇష్టం. ఫజిల్స్ ఆడటం చాలా ఇష్టం. అనేక పోటీల్లో పాల్గొని బహుమతులు పొందారు. 12 సంవత్సరాల నుంచి స్థానిక రచయితల సంఘంలో సభ్యురాలుగా ఉన్నారు. ఈ భూమిమీద పనులు నిర్వహించడానికి వాటిని మనం మాత్రమే చేయడానికి పుట్టామని లలితగారి ప్రగాఢ నమ్మకం.

12 సంవత్సరాల వయసులో మొదటి కథ రాసారు. తిరిగి 1996 లో కథలు రాయటం ప్రారంభించారు. ఆమె తెలుగులో ఇంగ్లీషులోను అనేక కథలు రాసారు. 2008 లో ఇంగ్లీషులో అమె మొదటి నవల రాసారు. రెండవ నవల రాస్తున్నారు.

లలితగారి రచనలు:

అభ్యాగతుడు – స్వాతి, ఉగాది సంచిక

పి. పి. అమ్మ – వంగూరి ఫౌండేషన్ వారి కథల పోటిలలో గుర్తింపు అవార్డు పొందారు.

అమెరికాలో తొలి రోజులు – కౌముది వెబ్ మాగజైన్.

2.11. ముత్యాల సీత :

జననం: 1950లో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు.

భర్త పేరు: భాస్కరరావు

పిల్లలు: ఒక కొడుకు, ఒక కూతురు, ఒక మనవడు, ఇద్దరు మనవరాల్లు.

ప్రస్తుత నివాసం: అమెరికాలో టెక్సాస్ నగరం, షుగర్ ల్యాండ్‌లో 1967 సంవత్సరాల నుంచి నివసిస్తున్నారు.

విద్యా అర్హతలు: బి.యస్.సి కంప్యూటర్స్, సి.పి.ఎ, ఎమ్. బి. ఎ. చదివారు. ఐ.టి ప్రొఫెషర్‌గా 33 సంవత్సరాలు ఉద్యోగం చేసారు. ఎక్కువగా ఆధ్యాత్మిక విషయాలమీద దృష్టిపెట్టారు.

అభిరుచులు: రంగులు వేయడం, రాయటం, ప్రయాణించడం, పాటలు పాడటం, వీణ వాయించడం, నటించడం, కుట్టడం, కుటుంబ సభ్యులతోను, స్నేహితులతోను సంతోషంగా ఉండటం.

ముత్యాల సీతగారు వేమన స్ఫూర్తి పొంది చిన్న పిల్లల కథలపై పనిచేస్తున్నారు. వేమన ఏమి చెప్పారో దానిగురించి పాశ్చాత్య పిల్లలకు సాధారణ శైలిలో సార్వత్రిక విలువలు నేర్పుతున్నారు.

1976 – 1977లో తెలుగు పలుకులనే పుస్తకానికి అనేకమైన బయటా, లోపలా బొమ్మలకు ఎంతో సహాయం చేసారు. 1981 నుంచి హ్యూస్టన్ మధురవాణిలో అనేక కవితలు, వ్యాసాలు, కథలు ప్రచురించారు. ఆరు సంవత్సరాల పాటు హ్యూస్టన్ లోనూ, ఇతర నగరాలలోనూ, నాటికలలో పాల్గొన్నారు. వీణావాయిద్యంలో మంచి ప్రావీణ్యం ఉంది. తన కుమార్తెతో కలసి అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. బాలల నాటికలకు దర్శకత్వం వహించారు. హ్యూస్టన్‌లో జరిగిన 7 తానా సమావేశాలలో కొంతమంది సభ్యులతో చర్చలలో పాల్గొన్నారు. హ్యూస్టన్‌లో జరిగిన వేలంపాటలో మీనాక్షి దేవాలయం తాంజూరు పెయింటింగ్స్‌ను వేయించారు.

అమెరికా తెలుగు అసోషియేషన్ (ATA) అక్కినేని నాగేశ్వరరావు ఇంటర్వ్యూకి రావాడానికి సహకరించింది ఈమె. కొన్ని ఆధ్యాత్మికమైన వ్యాసాలు భారతదేశంలో ఉన్న యదార్ధ భారతి పత్రికలో ఆమె రాసారు.

హ్యూస్టన్‌లో ఉన్న వృద్ధుల సేవ కార్యక్రమంలో సేవ చేస్తున్నారు. భారతీయుల వృద్ధుల సంస్థకు, మీనాక్షి దేవాలయ గోల్డెన్ గ్రూపుకు ఆమె సభ్యురాలు.

2.12. కొమరవోలు సరోజ :

కొమరవోలు సరోజ గుంటూరు జిల్లా కడవకుదురులో 1951లో జన్మించారు. ప్రకాశం జిల్లాలో కొంతకాలం నివసించారు. ప్రస్తుతం సరోజ కెనడాలోని టొరంటోలో ఆమెభర్తతో నివసిస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు కిషోర్, పద్మజ, శిరిష.

చదువు :

బి.ఎ. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎం.ఏ తెలుగు సాహిత్యం, ఎం.ఎ హిస్టరీ ఆంధ్రాయూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్. 1983 సెప్టెంబరు 3వ తేదిన కెనడాలోని టొరంటో వెళ్ళారు. 1984 నుండి 1994 వరకు వనితా జ్యోతిలో కెనడా కరస్పాండెంట్ ప్రతినిధిగా ఉన్నారు. ఈమె హాబీ ఫ్రెష్ ఫ్లవర్ ఆరేంజ్మెంట్.

1986 నుండి 1991 వరకు తెలుగు తల్లి పత్రికను నడిపారు. ఇప్పటి వరకు సుమారు 200 కథలు, 50 వ్యాసాలు 2 నవలలు రాసారు.

కథల సంపుటాలు :

1. మబ్బుల్లో నక్షత్రాలు
2. మంచుపూలు
3. కానుక
4. యుగం మారింది

నవలలు :

1. ప్రియంవద
2. స్వర్గంలో మొగ్గలు

కథలు, కవితలు, వ్యాసాలు :

1. పెళ్లి చూపులు (వనితా జ్యోతి, 1985)
2. పూజారి కోడలు (వనితా జ్యోతి,1985)
3. వక్రభ్రమణం (ఆంధ్రజ్యోతి, 1985)
4. కాలక్షేపం (తెలుగు జ్యోతి, 1987)
5. భార్యభాష (ఆంధ్రజ్యోతి, 1987)
6. కానుక (ఆంధ్రజ్యోతి, 1988)
7. మౌనిక (ఆంధ్రప్రభ, అమెరికా భారతి,1989)
8. నృత్య వసంతం (ఎస్. వి. బి ప్రత్యేక సంచిక, 1989)
9. నూర్జహాన్ పెళ్లి (ఆంధ్రప్రభ,అమెరికా భారతి, 1990)
10. తీర్పు తెలుగు స్పందన (కెనడా సావనీర్, 1992)
11. యమనగరం (వనితా జ్యోతి, అమెరికా భారతి, 1992)
12. ఊహాలోకం (వనితా జ్యోతి,1993)

13. తోడు (వనితా జ్యోతి,1993)

14. కోడలొచ్చింది (వనితా జ్యోతి,1993)

15. పినాకినీ (ఎక్స్ ప్రెస్ ఆటా సావనీర్, 1994)

అవార్డులు :

1. 1993 లో మాదిరెడ్డి సులోచన (వంశీ ఆర్ట్ థియేటర్స్) "తానా" అవార్డును అందుకున్నారు.

2. 1993 లో "తానా" పురస్కారం వరించింది.

2.13. శ్రీనివాస ఫణి కుమార్ డొక్క:

పూర్తిపేరు: శ్రీనివాస ఫణి కుమార్ డొక్క

ఇతర పేర్లు: ఫణి, శ్రీను

సొంత ఊరు: తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో 1972లో జన్మించారు, హైదరాబాదులో కూడా నివసించారు.

ప్రస్తుత నివాసం: అట్లాంటా జార్జియాలో.

ఉద్యోగం: కంప్యూటర్ సైన్స్ ఫీల్డ్‌లో పనిచేస్తున్నారు

ఇష్టమైన రచయితలు: విశ్వనాథ సత్యనారాయణ, కొడవటిగంటి కుటుంబరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, మల్లాది రామకృష్ణశాస్త్రి, శంకరం మంచి సత్యం, గొల్లపూడి మారుతిరావు, తనికెళ్ళ భరణి, రావి కొండలరావు, రావి శాస్త్రి, సోమరాజు సుశీల, పెద్దిభొట్ల సుబ్బరామయ్య మొదలగువారు

హాబీలు: కథలు రాయడం, పాటలు ప్రోగ్రాంలివ్వడం, చెస్ ఆడడం, టెన్నిస్ ఆడడం, సినిమా దర్శకత్వం వహించేస్తున్నట్టు రోజూ కలలు కనడం, ఈయన కథలు, కవితలు రాస్తున్నారు.

రచనలు:

1. గడియారం – (కథ) మన ఊరిమాట

2. నేనెరిగిన రైలు ప్రయాణం – మన ఊరిమాట

3. తెలుగునాడి జీవ పరిణామము – మన ఊరిమాట

4. కర్మయోగం – మన ఊరిమాట

5. లెక్కల పరీక్ష – ఈ మాట, జనవరి, 2001

6. వేసవి సెలవులు – మన ఊరిమాట

7. కాశీకెళ్ళి అమ్మా – మన ఊరిమాట

8. అనగనగా – మన ఊరిమాట, అమెరికా తెలుగు కథ

9. నేను నాయకిన్ – ఆటా సావనీర్

10. వినాయక చవితి కథ – ఈ మాట, జూలై, 2001

11. ఉష్మాగ్రతం – మన ఊరిమాట

12. దీపావళి కథ – ఈ మాట, నవంబర్, 2003

13. అవధాని మావయ్య – ఈ మాట, జూలై, 2003

14. పల్లకీ – ఈ మాట, జనవరి, 2004

15. సంసారి – ఈ మాట, సెప్టెంబరు, 2004

16. రాం రాం శిబిరాం – ఈ మాట, జూలై, 2005

17. ఇద్దరు దుర్మార్గులు – ఈ మాట, మార్చి, 2007

18. అదిగోపులి – ఈ మాట, నవంబరు, 2007

19. కోవెలలో పకపకలు – ఈ మాట, జనవరి, 2008

20. లిటిల్ సైంటిస్టు – ఈ మాట, మార్చి, 2008

కవితలు:

1. త్రిశంకు స్వర్గం – ఈ మాట, మే, 2003

2. కారుకోసం – ఈ మాట, జనవరి, 2006

3. నీటి అద్దాలు – ఈ మాట, మే, 2008

వ్యాసం:

లెఖ్ఖల పరీక్ష – ఈ మాట, జనవరి, 2001

అవార్డులు:

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించిన తెలుగు కథల పోటీలో యత్నం కథకు మొదటి బహుమతి లభించింది.

ఆంధ్రజ్యోతి వారు నిర్వహించిన తెలుగు కథల పోటిలలో అమ్మ కోరిక కథకు మొదటి బహుమతి లభించింది.

2.14. గరిమెళ్ళ నారాయణ:

జననం: 1974 పెదగోగాడలో విశాఖపట్నం జిల్లాలో జన్మించారు.

తల్లిదండ్రులు: శ్రీ బుచ్చిబాబు, సుజాత

విద్యార్హతలు: అమెరికా నుంచి మెటీరియల్ సైన్స్‌లో ఇంజనీరింగ్‌లో పి. హెచ్. డి పొందారు.

ఉద్యోగం: అమెరికాలో ఓక్ రిడ్జ్ జాతీయ ప్రయోగశాలలో పనిచేస్తున్నారు.

అభిరుచులు: వేడుకలో ప్రముఖపాత్ర వహించారు. సాంకేతిక వ్యాఖ్యాతగా నాటకకర్తగా, గాయకుడుగా ప్రజ్ఞ పాఠవాలు ప్రదర్శించారు. పాటలు పాడటం, రాయటం, కొత్త ప్రదేశాలు దర్శించడం,

రచనలు:

1. బూజు – ఆంధ్రజ్యోతి వార పత్రిక 1994(Won consolation prize in new jersey -- Telugu kala samiti competions)
2. తప్పు – ఆంధ్రజ్యోతి, 1995 (దీపావళి ప్రత్యేక సంచిక)
3. వ్యత్యాసం – అమృత కిరణ్, 1995
4. బాధ్యత – కోకిల, 1996
5. వెలితి – అమృత కిరణ్, 1997
6. మేలిమి బంగారం – రచన మాస పత్రిక, 2002
7. ఒకే కుటుంబం – రచన మాస పత్రిక, 2002
8. హీరోగారు – అమెరికా తెలుగు కథానిక, 2008

కవితలు:

1. అంధకారం - ఈ మాట, మార్చి, 2010
2. బందీ - ఈ మాట, సెప్టెంబరు, 2010
3. మొలక - ఈ మాట, నవంబరు, 2010
4. గురువు - ఈ మాట,జనవరి, 2011
5. తర్ఫీదు - తానా, 2011
6. ఒక (అ)నాగరికత ఆనందం - ఈ మాట, జనవరి, 2011
7. ఒక సరళ నిర్వచనం - ఈ మాట, సెప్టెంబరు, 2012
8. జన్మజన్మల స్పృహ - ఈ మాట, జనవరి, 2013
9. మనిషంటే...మింగేస్తూ మింగేయబడుతున్న జ్ఞాపకం - ఈ మాట, జూలై, 2013
10. రెక్కలు కట్టేవాడు - ఈ మాట, జనవరి, 2014

బహుమతులు:

1994 మొట్టమొదటి కథకు బహుమతి లభించింది.

అనేక కథలు, పద్యాలు, టెక్నికల్ పేపర్స్ ప్రచురించారు. అందులో కొన్ని విశాఖపట్నంలోని ఆకాశవాణి రేడియోలో యువరాణి కార్యక్రమంలో ఆయన పద్యాలు కొన్ని ప్రసారం చేసారు.

2.15. యార్లగడ్డ కిమీర:

జన్మస్థలం: కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్ లో బొమ్ములూరులో 1975 జన్మించారు. ఉత్తర అమెరికాలో తొలి కథకుల్లో ఒకరు.

ప్రస్తుత నివాసం: మేరిలాండ్ సిల్వర్ స్ప్రింగ్‌లో తమ కుటుంబంతో నివాసం.

ఉద్యోగం: అమెరికా వాసింగ్ టన్ డి. సి లో డైటిషియన్ పథ్యాహార నిపుణురాలుగా స్థిరపడ్డారు.

భర్త పేరు: ప్రసాదరావు, ఈయనను 1976 లో వివాహం చేసుకున్నారు.

పిల్లల పేర్లు: జాస్మిన్, నీల్ అనే ఇద్దరు కూతుర్లు.

అభిరుచులు: రాయడం, చదవడం, తోటపని చేయడం ఇష్టం.

రచనలు:

1. పాణీగ్రహణం – తెలుగు అమెరికా మాసపత్రిక, జనవరి, 1981
2. వీడిన నీడలు – తానా సావనీర్, జూలై, 1983
3. హ్యాపీ న్యూ ఇయర్ – ఆంధ్రప్రభ వారపత్రిక, జనవరి, 1985
4. వెల్కం బ్యాక్ – స్వాతి వారపత్రిక, మే, 1985
5. గ్రీన్ కార్డు – ఆంధ్రప్రభ వారపత్రిక, జూలై, 1985
6. చిన్న ప్రపంచం – ఆంధ్రప్రభ వారపత్రిక, నవంబరు, 1985
7. కాంతి పథం – ఆంధ్రజ్యోతి వారపత్రిక, మార్చి, 1985
8. వానప్రస్తం – ఆటా సావనీర్, 1990
9. సభలొస్తున్నాయి – కన్నడ తెలుగు కాన్ఫరెన్స్ సావనీర్, అక్టోబరు, 1992
10. మీదేవూరు – 14వ తానా సావనీర్, జూలై, 2003
11. అంబాసిడర్ గారమ్మాయి– 16 వ తానా సావనీర్, జూలై, 2007

వ్యాసాలు:

1. అమెరికా వివాహాలు– ఆంధ్రజ్యోతి వారపత్రిక, ఫిబ్రవరి, 1985
2. నాస్టాల్జియా – జి. డబ్ల్యూ. టి. ఎ, వాషింగ్ టన్ డి. సి. న్యూస్ లెటర్, 1990

నాటకం:

1. బ్యూటి సెలూన్ – తానా సావనీర్, జూలై, 1990

నవలలు:

ముఖపత్ర సుందరి – ఆంధ్రజ్యోతి సీరియల్, 1982

మల్లిక – ఆంధ్రపత్రిక సీరియల్, 1985

చూడు చూడు అమెరికా – ఆంధ్రజ్యోతి సీరియల్, 1986

శుభాంజలి – ఆంధ్రపత్రిక సీరియల్, 1987

బహుమతులు:

1. ముఖపత్ర సుందరి– తెలుగు అమెరికా మాసపత్రికవారి తెలుగు నవల పోటీలో మొదటి బహుమతి 1981లో పొందింది.
2. 1991 జనవరిలో తెలుగు అమెరికా మాసపత్రికవారి తెలుగు నవల పోటీలో మొదటి బహుమతి పొందారు.
3. పాణిగ్రహణం 1983 లో వాసింగ్ టన్ డి. సి లో నాల్గవ తానా సమావేశాల్లో వెలుగు నీడల సంపాదకీయానికి బహుమతి పొందారు.
4. వంశీ ఆర్ట్ దియేటర్ నుంచి మాదిరెడ్డి సులోచన ఆవార్డు 1985లో పొందారు.
5. 1987 న్యూయార్క్ తెలుగు సాహిత్య సాంస్కృతిక సంఘం నుండి సాహిత్యం అవార్డు పొందారు.
6. 43వ గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్) సందర్భంగా గ్రేటర్ వాషింగ్ టన్ ఆసియన్ ఇండియన్ అసోషియేషన్ కౌన్సిల్ నుంచి ఠాగూర్ సాహిత్య అవార్డు పొందారు.
7. 2007 లో వాషింగ్టన్ డి.సి లో జరిగిన 16వ తానా సభల సాహిత్య కమిటిలో సభ్యులుగా ఉన్నారు.

2.16. పూడిపెద్ది శేషుశర్మ:

పూడిపెద్ది శేషుశర్మగారు పుట్టిన ఊరు విజయనగరం. గత ముప్పై సంవత్సరాలుగా అట్లాంటా, జార్జియాలో ఉంటున్నారు. ఆమె తండ్రి వడ్లమాని అన్నపూర్ణేశ్వరరావు, తల్లి పద్మావతి, ఆమె భర్త రవిశర్మగారు. ఆయన మంచిపేరున్న కేన్సర్ స్పెషలిష్టు, రచయిత, వక్త, సంఘ సేవకుడు, అట్లాంటాలోని హిందూ దేవాలయానికి ప్రెసిడెంటు. వారి సంతానం ఇందిరా, గోపాలు, శ్రీరాము. శేషుశర్మ వృతిరీత్యా వైద్యులు అట్లాంటాలోని మోర్హౌస్ మెడికల్ స్కూలులో గైనకాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మంచి టీచరుగా అవార్డులు సంపాదించారు. ఎమొరీ రీజనల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా, దేశం నలుములలా స్త్రీల వ్యాధులపై చాలా ఉపన్యాసాలు ఇస్తారు. 1996లో అట్లాంటాలో తెలుగు సంఘం వారి ప్రోత్సాహంతో మనబడి అనే ఒక పాఠశాలను నెలకొల్పి ఎనిమిది సంవత్సరాలు నడిపారు. చాలా కథలు తెలుగు జ్యోతి, అమెరికా భారతి, రచన, తానా మొదలగు పత్రికల్లో ప్రచురించారు.

కళలు: సంగీతం, నాట్యం, సాహిత్యం, అంటే ఈమెకు చాలా అభిమానం, చిన్నతనంలోనే భరతనాట్యంలోను, వీణావాద్యంలోను డిప్లొమా సంపాదించారు. తరచూ అట్లాంటాలోని హిందూ దేవాలయ నిధుల కోసం ఈమె దర్శకత్వంలో సమకూర్చిన సప్తపది, "శివోహం – శివోహం" అనే నృత్య నాటికలు చాలా ప్రశంసలు పొందాయి.

రచనలు :

ప్రవాసాంధ్రుల ఆశాకిరణం(కథా సంపుటి), దృక్పథం, కుక్కతోక, రంగుల రాట్నం, పెళ్లి చేసుకుంటే చూడు, తూర్పుపడమర, అన్వేషణ, లోభి, కొత్తగా రెక్కలోచ్చేనా, వాన ప్రస్థాశ్రమం, ఆశాకిరణం, వ్యక్తిత్వం, ఉగాది పచ్చడి, చీకటి వెలుగు, పదహారేళ్ళ వయస్సు, అభాసులు– అభాతలు, సంఘర్షణ, నిర్ణయం, అగాధం, సర్ ప్రైజ్, ఎండ మావులు, ముసురు చీకట్లో మెరుపు కిరణం, చిరుదీపం (1999సెప్టెంబరు–ఈ మాట), అనుబంధం, తృప్తి, అమర ప్రేమ, వేప పువ్వు, మట్టి కండలు (తానా –2011) మెదలైనవి ఉన్నాయి.

వ్యాసాలు :

1. మా మంచి మాష్టారు
2. అమెరికాలో తెలుగు నేర్పించడం ఎలా?
3. వేమన తత్వం
4. తెలుగు సినిమా (నవంబరు 2005– ఈ మాట),

అవార్డులు:

1. అగాధం, ముసురు చీకట్లో మెరుపు కిరణం అనే కథలకు మొదటి బహుమతి వచ్చింది.
2. ఎండమావులు, చిరుదీపం అనే కథలకు రెండవ బహుమతి వచ్చింది.

2.17. శ్రీనివాసరావు కలశపూడి:

జన్మస్థలం: ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా బొబ్బిలిలో జన్మించారు.

విద్యా అర్హత: బొబ్బిలో ఎ.వి. ఎన్ కాలేజిలో, విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదివారు. ఫ్రాన్స్‌లో ఉన్న పారిష్ విశ్వ విద్యాలయం నుంచి జన్యుశాస్త్రంలో పరమాణువులపై (మాలిక్యులర్ జెనిటిక్స్) పరిశోధన చేసారు.

ప్రస్తుత నివాసం: న్యూయార్క్‌లో భార్య వసుంధర దేవితో నివసిస్తున్నారు. ఆమె వైద్యురాలు.

రచనలు:

1. శారద –తెలుగుజ్యోతి, 1996
2. తూర్పుబడి – పడమట గుడి – ఆంధ్రప్రభ, 1997

3. మీ ఆవిడను కొట్టారా – ఆంధ్రజ్యోతి,1999

4. చెత్తకు కరువొచ్చింది – ఆంధ్రజ్యోతి, 2000

5. ఆటో మీటర్ ఆటోమెటిక్ – వార్త, ఆదివారం, 2000

6. సంకల్పం – ఆంధ్రభూమి 2000

7. పిలుపు – ఆటాసావనీర్ 2000

8. డెత్ సర్టిఫికెట్ – ఆంధ్రజ్యోతి, 2000

9. ప్రైవేటీకరణ మూడోలేక్కే శరణ – ఆంధ్రజ్యోతి, 2000

10. తైలవర్ణ చిత్రం – ఈ మాట, మే, 2000

11. బొబ్బిలి 1879 – ఆంధ్రభూమి, 2001

12. తలపుల రసీదు – జూలై, 2010

కవితలు:

1. జవాబు ఫలితం – ఈ మాట, జూలై, 1999

2. మనిషి మృగం – ఈ మాట, మే, 2000

3. అమెరికా ఆంధ్రులు ఆహ్వానం – ఈ మాట, మే, 2000

వ్యాసం:

1. గతమెంతో ఘనకీర్తి కలవాడా – జూలై, 2010

2.18. జె. యు. బి. వి. ప్రసాద్:

ప్రస్తుత నివాసం : సిలికాన్ వ్యాలి కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. ప్రసాద్ గారు భార్య, ఇద్దరు పిల్లలతో సిలికాన్ వ్యాలిలో నివసిస్తున్నారు.

అభిరుచులు: చదవడం, రాయడం, చిన్న పిల్లలకు బోధించడం, భరతనాట్యం చూడడం, రెడ్ క్రాస్ సంస్థకు రక్తం ఇవ్వడం ఈయనకు ఇష్టం.

రచనలు:

సొద, కక్కుర్తి, ఆక్రోశం– స్రవంతి, 1985

నిర్ణయాలు –ఆంధ్రభూమి, 1986

ఐక్యమత్యం అభిమానం, కరోనా, సీటు, అరవైలో ఇరవై, దండం, దశగుణం, భవతీ, ఆశావాదం, ఎంతగొప్ప రచయితో, అమాయకులైన స్త్రీ వాదులు ఉన్నారండోయ్, సైన్సు సంస్కృతి, నంది కేసుని నోములు– కౌముది, (2002 – 2004),

తెలంగాణా భాషకూడా తెలుగు భాషే, కొత్త క్లాసు పాత రంగు నీళ్ళు – దట్ తెలుగు. కామ్ (2003 – 2004), ఫ్యామిలి కోర్టు, పోలీసు, నీ సంస్కృతి నా సంస్కృతి, పావల, మరణానంతరే, నాస్తికోపన్యాసం, ఆంధ్రజ్యోతి (2004 – 2006), నాస్తిక భర్త, జీవన స్రవంతి,– వార్త, (2003 – 2008), పుత్రోత్సాహం, అమెరికాలో రుబ్బురోలు – కందిపచ్చడి, అంజనం, మైల – నవ్య, (2003 –2006), పెళ్ళాల పులి, క్రాష్ మనిషి, అమెరికా వాళ్ళింట్లో ఓ రోజు, తప్పేవరిది (కథ) – విపుల, (2004 – 2006) తానా సావనీర్, 2006.

భయం, వంశ వృక్షం, – తానా పత్రిక, (2007, 2008).

మంచి ప్రొఫెషనల్ – తెలుగు జ్యోతి, 2008

భయం, ఏడుగురు కొడుకులు, అస్త్రం మొదలైన 11 వ్యాసాలు – కౌముది, (2007)

కథలు :

రావణాసురుడు – 2004 నవంబర్, కష్టార్జితం – 2004 మార్చి, చెప్పులు – 2004 జనవరి, జన్మదిన రాహిత్యం – 2005 జూలై, తండ్రి తనం – 2006మార్చి, ఎవరీ సీతా శూర్పణఖలు – 2006, చాదస్తం – 2007, అమ్మ పలాయనం – 2008, మదర్స్ డే –2008 మే, ఉత్తరం – 2009,

2.19. ఆర్, శర్మ దంతుర్తి:

జననం: భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సామర్లకోటలో జన్మించారు.

భార్య పేరు: పద్మావతి

పిల్లల పేర్లు: అమర, రఘురామ్

విద్యాభ్యాసం: యూనివర్సిటీ అఫ్ మెంఫిస్ నుంచి బయో ఇంజనీరింగ్‌లో పి. హెచ్. డి పూర్తి చేసారు. భారతదేశంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇండోర్ యూనివర్సిటీ నుంచి ఎమ్. ఇ పూర్తి చేసారు.

ప్రస్తుత నివాసం: అమెరికాలో ఎలిజిబెత్ టౌనులో నివసిస్తున్నారు. 1992 లో అమెరికాకి వెళ్లారు.

అభిరుచులు: మహాభారతం, భాగవతం, రామాయణాలను చదవడం బాగా ఇష్టం. గోదావరి, గంగ నదులలో స్నానం చేయడం ఇష్టం. బమ్మెర పోతన ఆయన ఇష్టకవి. శివాలయంలో రుద్రాభిషేకం చేయటం. నమచ, చమక, మంత్రపుష్పం చేయడం ఎంతో ఇష్టం.

రచనలు:

కవితలు:

ఓ చందమామ (కవిత) – ఈ మాట, మార్చి 2008.

చివరకు మిగిలేది (కవిత) – ఈ మాట, మే 2008.

వాన (కవిత) – ఈ మాట, నవంబర్ 2010

కథలు :

బ్రహ్మజ్ఞానం (కథ) – ఈ మాట, మే, 2008

ఆరాధ్యదేవత (కథ) – కౌముది, జూన్, 2008

తెల్లకాయితం(కథ) – ఈ మాట, జూలై, 2008

ఓరుతలై రాగం (కథ) – కౌముది, ఆగష్టు, 2008

అ, న్యాయం(కథ) – ఈ మాట, జూలై,2010

తోడు (కథ) – ఈ మాట, సెప్టెంబర్, 2010

అపరాధ (కథ) – ఈ మాట, సెప్టెంబర్, 2011

ప్రజాపతి (కథ) – ఈ మాట, నవంబర్, 2010

కతికితే అతకదు(కథ) – ఈ మాట, మే, 2013

ఇంకా ఈ మాట, కౌముది మొదలైన అంతర్జాల పత్రికల్లో ముద్రితమవుతున్నాయి.

వ్యాసం:

దశావతారం – కౌముది, జనవరి, 2009

బహుమతులు:

"ఆరాధ్యా దేవత" కథకు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి 2008 ఉగాది ఉత్తమ రచనల పోటీలలో మొదటి బహుమతి పొందారు.

"గ్రక్కున విడువంగవలయు" కథకు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించిన అంతర్జాతీయ కథల పోటీలలో బహుమతి పొందారు.

2.20. రమాకాంతరావు చాకలికొండ:

జననం: ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలంలో జన్మించారు.

విద్యాభ్యాసం: పాఠశాల విద్య, డిగ్రీలు కావలిలో చదివారు.

విద్యార్హతలు: ఎమ్. ఎస్. సి, ఎమ్. ఏ, ఎమ్. కామ్, ఎమ్. టెక్, ఎమ్. బి. ఏ, ఏమ్. ఫిల్, పి. జి. డిప్లమో, అయ్యార్, పి. ఎమ్

ఉద్యోగం: హైదారాబాదులోని ఇ.సి. యల్ లో 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. డి.సి. యమ్, ఐ. డి. యల్, మెడ్విన్ ఆసుపత్రిలో, పి. జి. కాలేజిలో కూడా ఉద్యోగం చేసారు. ఎ. పి. ఒయు, ఒయు, ఐ.జి. యన్. ఒయు,ఎ.ఐ. యమ్. ఏ ఇన్సుట్యూట్ ఆఫ్ ఇంజనీర్సులో కంప్యూటర్ మేనెజ్ మెంట్ కోర్సులలో బోధించారు.

అభిరుచులు : హిందీ, ఇంగ్లీషు, సంస్కృతం, తెలుగు సాహిత్యాలంటే ఇష్టం. అందరితో కలసి పనిచేయడం ఈయనకు బాగా ఇష్టం. ఈయన జీవిత గురువు అన్నమయ్య, వేంకటేశ్వర స్వామిపై 3000 పాటలు సేకరించారు. ఈయన జీవిత లక్ష్యం వేంకటేశ్వర స్వామిపై 10,000 పాటలు సేకరించడం.

భార్య పేరు: అలివేలు

పిల్లలు పేర్లు: షర్మిళ, కళ్యాణ్ సుమాన్, అల్లుడు పేరు ప్రసాద్.

ప్రస్తుత నివాసం: అమెరికాలో డి.సి

రచనలు:

1. వేంకటేశ్వర స్వామి మీద 3000 ల కంటే ఎక్కువ పాటలు సేకరించారు.
2. రెండు సంకలనాల పాటలు ప్రచురించారు.
3. తెలుగులో భజగోవింద అనే పద్యాలు పుస్తకం రాసారు.
4. ఏడు సంకలనాల వేంకటేశ్వర స్వామి సి. డి లు విడుదలైయ్యాయి
5. గత కొన్ని సంవత్సరాలుగా ఎ. టి. ఎ లో, తానాలో అయన పాటలు ప్రచురించబడ్డాయి.
6. ప్రేమ దాని తత్వం తెలుగు జ్యోతివారు పెట్టిన పోటీలో మొదటి బహుమతివచ్చింది
7. సాహితీ వేదికలో పాటలను ప్రచురితమైనాయి. హైదరాబాదు విశ్వవిద్యాలయంలో ఆంధ్రమాత కన్న బిడ్డలం (2007) బాసర సరస్వతి (2007 ఫిబ్రవరి)

8. తెలుగు తల్లిమీద అనేక పాటలు రాసారు.

9. భరతమాత మీద అనేక దేశభక్తి గేయాలు రాసారు.

10. సత్యసాయిబాబా మీద, షిరిడిసాయిబాబా మీద పాటలు రాసారు. 300 భజన పాటలు రాసారు. దేవతలపై పాటలు రాసారు.

11. గురువాష్టకం ఆదిశంకర్స్ అనే తెలుగు పుస్తకాన్ని రాస్తున్నారు.

కథలు:

1. నరకంలో నాలుగు పావు గంటలు – తానా, 2007

2. రాధమ్మ రవ్వంత మతిమరపు– తెలుగు వెలుగు, జనవరి, 2007

3. రాధమ్మ రైల్వే టిక్కెట్ – టి. వి నవంబర్, 2008

4. పప్పుకు ప్రథమ బహుమతి – టి. వి, నవంబర్, 2008

బహుమతులు:

1. "ప్రేమ దాని తత్వం" తెలుగు జ్యోతివారు పెట్టిన పోటీలో మొదటి బహుమతివచ్చింది.

2. "పప్పు"కు ప్రథమ బహుమతి – టి. వి. నవంబర్, 2008.

2.21. మరువాడ రాజేశ్వర రావు:

జననం: భీముని పట్నంలో జన్మించారు. విశాఖ పట్నంలో మంచి మనుషులు మధ్య పెరిగారు.

తల్లిదండ్రులు: అమ్మ మీనాక్షి, నాన్న రామకృష్ణయ్య,

అన్నదమ్ములు: ముగ్గురన్నలు, ఒక తమ్ముడు

అక్కలు: ముగ్గురు

భార్య పేరు: వింధ్య వాసిని

కొడుకు: ఒక్క కొడుకు

ఉద్యోగం: 1972 లో ఛార్టర్డ్ అకౌంటెంట్ అయ్యారు. ఢిల్లీలో ఉద్యోగం చేసారు. జూలై 12, 1981లో అమెరికా వెళ్ళారు. అప్పట్నుంచి అమెరికాలోనే ఉంటున్నారు. అమెరికాలో ఉండగా కొన్ని కథలూ, నాటికలూ రాసారు. రెండు మూడు నాటికల్లో వేషాలు కూడా వేసారు.

కథలు:

1. పుట్టిన రోజు కానుక – యువ దీపావళి ప్రత్యేకం –1968
2. గోడ (బెంగాలి, మలయాళం, హిందీ భాషల్లోకి అనువాదం – 1970)
3. ఏమవుతావు – రచన – మార్చి, 1970,
4. మత్తు – విజయభాను, 1970
5. సంధ్యారాగం – జ్యోతి, 1970
6. తిరస్కృతుడు – జయ శ్రీ, 1971
7. జెండా – ఆంధ్రజ్యోతి, 1972
8. గీత – ఆంధ్ర పత్రిక, 1972 (బహుమతి పొందింది)

2.22. ఎస్. నారాయణ స్వామి (శంకరగిరి):

జన్మస్థలం: విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో జన్మించారు.

కలంపేరు: నాసీ, కొత్తపాళీ

ప్రస్తుత నివాసం: కుటుంబ సభ్యులతో ఆన్ ఆర్బర్ లో ఉంటున్నారు.

ఉద్యోగం: మెకానికల్ ఇంజనీర్ ఆటో పెయింటింగ్ టెక్నాలజిస్టుగా పనిచేస్తున్నారు.

భార్య పేరు: ప్రియ

అభిరుచులు: శాస్త్రీయ నృత్యం, సంగీతం, జాజ్, సైన్స్ ఫిక్షన్, సినిమా, పెయింటింగ్ అంటే వీరికి ఇష్టం. కథలు, విశ్లేషణాత్మక సాహిత్యవ్యాసాలు రాస్తుంటారు. అనువాదకుడిగా, కథకుడిగా, సమీక్షకుడిగా, అమెరికాలోనూ, ఇండియాలోనూ, పేరు గడించినవారు. అమెరికా ఆంధ్రుల జీవన తలాల్లో కొత్తకోణాలను ఆవిష్కరిస్తున్నారు.

రచనలు:

పుస్తకాలు: రంగుటద్దాల కిటికీ – కథా సంపుటి, 2009.

కథలు:

1. ఓరి భగవంతుడా ఇప్పుడేందారి? – అమెరికా తెలుగు కథానికా,(1997)
2. అమెరిగల్పిక ఆదా – ఈ మాట జూలై, 1999

3. తుపాకి – ఈ మాట సెప్టెంబర్, 1999

4. అమెరిగల్పిక – ఈ మాట మార్చి, 2000

5. అమెరిగల్పిక – ఎసిషియెన్నీ, ఫ్లీజ్ మే, 2000

6. ఒక తల్లి గొడవ – సెప్టెంబర్, 2000

7. పూర్వజన్మ వాసన – నవంబర్, 2000

8. ఇండియన్స్ వేల్యూస్ – జనవరి, 2001

9. ఒక జనవరి శుక్రవారం – నవంబర్, 2001

10. లోకాస్ట్ వాక్ కార్నర్లో – నవంబర్, 2001

11. వీరిగాడి వలస – సెప్టెంబర్, 2002

12. సాయము శాయరా డింభకా – సెప్టెంబర్, 2007

13. అత్తగారితో కొత్త కాపురం – 12 వ తానా, సావనీర్, 1999

14 వ్రతం పూర్తయింది – తెలుగు సాహితీ, జనవరి, 1993

15. అమెరికా కుల వైషమ్యాలు – తెలుగు సాహితీ, జనవరి, 1993

16. అంతా ఒక తల్లి గొడవ – తానా, సావనీర్, 2000

కవితలు:

1. నేనొక పాత్రని – జనవరి, 2001

అనువాదాలు:

1. సాక్షి – జూలై, 2000

సమీక్షలు:

1. అమెరికా తెలుగు కథానికా – 6 సంకలనం జూలై, 2001

2. అంటరాని వసంతం నవల – జూలై, 2001

3. మనీ ప్లాంట్ అనువాద కథలు – జనవరి, 2008

2.23. దుర్గ యర్రమిల్లి:

జన్మస్థలం: ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు.

భర్తపేరు: జయరామ్

పిల్లలు: కూతురు రాధ

విద్యార్హత: యమ్. యస్. కంప్యూటర్ సైన్స్ అమెరికాలో చదివారు. ఆంత్రాపాలజీలో పి. హెచ్. డి చేసారు.

ఉద్యోగం: కంప్యూటర్ ప్రోగ్రామర్‌గా పనిచేసారు.

ప్రస్తుత నివాసం: అట్లాంటా సమీపంలో డ్యుల్యుడ్ లో కుటుంబ సభ్యులతో నివాసిస్తున్నారు.

అభిరుచురులు: రంగస్థల కళాకారిణిగా ప్రముఖులు

రచనలు:

1. కుక్కకాటుకు చెప్పుదెబ్బ – ఇంద్ర ధనుస్సు తానా జనవరి 1997
2. మంచికాలం ముందు ముందు – అమెరికా తెలుగు కథానిక – 1997
3. జీవిత చక్రం – అమెరికా తెలుగు కథానిక – 2000

2.24. కె.వి. ఎస్. రామారావు:

జన్మస్థలం: ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా వలపర్లలో జన్మించారు.

ప్రస్తుత నివాసం: టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో కుటుంబం సమేతంగా నివాసం

ఉద్యోగం: కంప్యూటర్ ఇంజనీరు

అభిరుచులు: అమెరికాలో కథలు, కవిత్వం రాస్తుంటారు. విమర్శకులుగా ప్రసిద్ధులు. ప్రజాదరణ పొందిన వెబ్ మ్యాగజైన్ ఈ మాటకి సంపాదకులు.

రచనలు:

1. ఈ మాట మాటేమిటంటే... ఈ నేలా.. ఆ గాలీ ...
2. ఈ మాట సంకలనం, ... ఈ నేలా.. ఆ గాలీ ...
3. ప్రేక్షకుడు – 6 వ ఆటా సావనీర్, అట్లాంటా, 2000
4. అటా, ఇటా? – అమెరికా తెలుగు కథానిక, 2000

కథలు:

1. త్రిల్ – ఈ మాట, అక్టోబర్, 1998
2. శాంతి – ఈ మాట, నవంబరు, 1999
3. పందెం ఎలకలు – ఈ మాట, మార్చి, 2000
4. కృష్ణదేవరాయల ఆముక్తమాల్యద – ఈ మాట, మే, 2000
5. కుడితిలో ఎలకలు – ఈ మాట, జూలై, 2000
6. కూనిరాగం – ఈ మాట, మార్చి, 2002
7. లక్ – ఈ మాట, మే, 2002
8. పింగళి సూరన కట్టిన కళాపూర్ణోదయం – 7 ఈ మాట, జూలై, 2002
9. భేదోపాయం – ఈ మాట, జూలై, 2002
10. చాటుపద్య రూపకం – ఈ మాట, సెప్టెంబర్, 2002
11. పింగళి సూరన కట్టిన కళాపూర్ణోదయం – చివరి భాగం, ఈ మాట, సెప్టెంబర్ 2002
12. జాతకం – ఈ మాట, జనవరి, 2003
13. మహాదాడి – ఈ మాట, మే, 2003
14. నేరం నాది కాదు – ఈ మాట, నవంబరు, 2003
15. దొంగాట – ఈ మాట, జనవరి, 2004
16. రిహార్సల్స్ – ఈ మాట, నవంబరు, 2004
17. చిన్న అల – ఈ మాట, జూలై, 2005
18. కుట్ర – ఈ మాట, జూలై, 2005
19. దొంగ దొంగ – ఈ మాట, ఎ.టి.ఎ, 2006
20. తిక్కన సోమయాజి భారత యుద్ధకథ – 1, 2, 3, 4, 5, 6, చివరిభాగం.

వ్యాసాలు:

ఆర్నెలల్లో అవధాని కావడం ఎలా – ఈ మాట, నవంబరు, 1999, 1, 2, 3 భాగాలు

చిత్ర కవిత్వం ఒక చిరుపరిచయం – ఈ మాట, నవంబరు, 2000

సినిమా పాటల్లో హాస్యం – ఈ మాట, జనవరి, 2001

తెలుగు సినిమా పాటకి సుతీ మతీ లేవా?

తానా 2001 సభలు కొన్ని సాహిత్య కార్యక్రమాలు వివరాలు – ఈ మాట, జనవరి, 2002

సభాకవిత్వం – ఈ మాట, మే, 2003

నాకు నచ్చిన ఒక పద్యం – ఈ మాట, నవంబరు, 2004

చాటు పద్యాల్లో శ్రీనాథుడు – సెప్టంబరు, 2005

కృష్ణరాయల కవిపోషణ – ఈ మాట, మే, 2006

కవులు వాగ్వాదాల్లోంచి కవిత్వం – గీరతం ఈ మాట, జూలై, 2006

పదేళ్ళ ఈ మాట, నవంబరు, 2008

వేటూరి పాట – ఈ మాట, జూలై, 2011

నారాయణరావు భావవిప్లవం – ఈ మాట, జనవరి, 2013

సంపాదకీయం:

ఇతోధికంగా ప్రోత్సాహాన్నిస్తున్న ఈ మాట పాఠకులకు స్వాగతం, ఈ మాట, సెప్టెంబరు, 1999

తొలిజన్మదిన ప్రత్యేక సంచిక – ఈ మాట, నవంబరు, 1999

కొత్త సహస్రాబ్ది ఈ మాట స్వాగత గీతికలు – ఈ మాట, జనవరి, 2000

ఈ మాట పాఠక శ్రోతలకు స్వాగతం, మార్చి 1, 2000 మే 2000,జూలై 2000, సెప్టెంబరు, 2000.

కొత్త సహస్రాబ్ది సుస్వాగతాలు – ఈ మాట, జనవరి, 2001

మూడున్నర వేల పైచిలుకు అంతర్జాతీయ పాఠకులకు స్వాగతం – ఈ మాట, మే, 2001

తానా కథాసాహితీ 2001 కథల పోటీలు విజేతలు ఈ మాట, జూలై, 2001

ఇది ఈ మాట మూడవ జన్మదిన సంచిక – ఈ మాట, నవంబరు, 2001

ఈ మాట కొత్త చిరునామా – ఈ మాట, జనవరి, 2002

ఈ మాట పాఠకలోకానికి స్వాగతం – మార్చి, 2002

ఈ మాట, మే 2002 సంచిక – ఈ మాట, జూలై, 2002

ఈ మాట, జూలై 2002 సంచిక – ఈ మాట, జూలై, 2002

ఈ మాట, కు నాలుగేళ్ళు నిండుతాయి... ఈ మాట, నవంబరు, 2002

ఈ మాట, పాఠకలోకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు జనవరి 1, 2003

సంపాదకీయం – మార్చి 2003, మే 2003, సెప్టెంబరు, 2003,

ఈ మాట, ఐదో జన్మదిన సంచిక, నవంబరు, 2003

కవి ఇస్మాయిల్ జ్ఞాపిక –ఈ మాట, జనవరి, 2004

ఈ మాట రచయితలు, రచయిత్రులకు ఆహ్వానం – మార్చి, 2004,

కొత్త సంపాదకుని తొలిమాట – ఈ మాట, జూలై, 2004

నూతన సంవత్సర శుభాకాంక్షలు – ఈ మాట, జనవరి, 2005

సమీక్షలు:

నిశ్శబ్దంలో నీ నవ్వులు – ఈ మాట, మే, 2001

God on the Hill by Velcheru Narayana Rao and David Shulman - ఈ మాట, జనవరి 2006

తానా బహుమతి కథలు మరో విశ్లేషణ – ఈ మాట, నవంబరు, 2001

కన్యాశుల్కానికి వెల్చేరు అనువాదం, వ్యాఖ్యానం – ఈ మాట, సెప్టెంబరు, 2007

విన్నకోట రవిశంకర్ రెండోపాత్ర ఒక పరిచయం – ఈ మాట, నవంబరు, 2010

పద్య సాహిత్యం:

ప్రభావతి ప్రద్యుమ్నం – ఈ మాట, 1,2,3

కళాపూర్ణోదయం విషయ సూచిక – ఈ మాట,

కృష్ణదేవరాయల ఆముక్తమాల్యద – ఈ మాట, మార్చి, 2003

కళాపూర్ణోదయం – 1 సిద్ధుడి ప్రవేశం, 2 మణికంధరుడి తపోభంగం, 3. రంభా గర్వభంగం,4. సుగాత్రీశాలీనులు, 5 అలఘువ్రతుడు, 6 బ్రహ్మలోకం, 7. శల్యాసురుడు,8. మణిహారం.

కవితలు:

శ్మశానవాటి (పేరడి) – ఈ మాట, మే, 2000

కొన్నిపేరడీలు – ఈ మాట, సెప్టెంబరు, 2002

ధ్యానం – ఈ మాట, జనవరి, 2004

అనువాదాలు:

తెలుగు రామాయణాల రాజకీయాలు బ్రిటిష్ పాలన, ముద్రణ సంస్కృతి, సాహితీ ఉద్యమాలు – ఈ మాట, సెప్టెంబరు, 2003

2.25. చంద్ర కన్నెగంటి:

పూర్తిపేరు: శ్రీ చంద్ర శేఖర్

జన్మస్థలం: ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా సౌపాడులో జన్మించారు.

కలం పేరు: చందూ

భార్య పేరు: మంజులత

కుమారుని పేరు: విరించి

ప్రస్తుత నివాసం: గ్రేప్ వైన్, టెక్సాస్ డల్లాస్ ప్రాంతంలో నివాసిస్తున్నారు.

ఉద్యోగం: సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్నారు.

పదమూడేళ్ళుగా అమెరికాలో ఉంటున్నారు. కథలు, కవితలు వివిధ పత్రికల్లో అచ్చయ్యాయి. కథనంలో శిల్పంలో వీరు చూపించే విభిన్నత అపూర్వం. కొంతకాలం తానా పత్రికకు సంపాదకులుగా ఉన్నారు. వానవెలిసిన తానా, ఆటా సమావేశాలకు, సావనీర్ లకు సంపాదకత్వం వహించారు. సాయంత్రం కవితా సంపుటి ప్రచురించారు.

రచనలు:

కథలు:

1. మధ్య వ్యవధిలో నీడలు – అక్టోబర్, 1998.
2. బహుశా ఇంకోనిజం – మార్చి, 2000
3. ఒక్కడినై.... నవంబర్, 2000
4. మా అమ్మ గదే – మే, 2001
5. కలకీ కలకీ మధ్య – నవంబర్, 2001
6. ఏం లేదు – మార్చి, 2002
7. పాప – జూలై, 2002

8. మాయం – మార్చి, 2002

9. సత్యం – నవంబర్, 2003

10. మూడో ముద్రణ – సెప్టెంబరు, 2004

11. ఒక వేసవి – సెప్టెంబరు, 2004

12. మచ్చ – ఈ మాట, మార్చి, 2008

13. కథ కథ – మార్చి, 2011

14. చిట్ట చివరిది – ఈ మాట, తానా, 2011

15. ఒక నేను, కొన్ని నువ్వులు – జనవరి, 2012

16. సెలవురోజు మొదటి ఆట – మే, 2014

కవితలు:

1. అబ్బ...పోనిద్దూ – జనవరి, 1999

2. మృత్యువుతో తొలి పరిచయం – సెప్టెంబరు, 1999

3. మనం మాట్లాడు కుందాం – జనవరి, 2001

4. ఊరుకోలేక – మే, 2001

5. ద్వంద్వం – జనవరి, 2002

6. దివ్వెలు – మే, 2002

7. నెత్తుటి కల – జూలై, 2002

8. బొంగుల గొంతుపాట – నవంబర్, 2003

9. పొద్దు పోయింది – మే, 2005

10. మురికి – మే, 2007

11. మళ్ళీ ఇన్నాళ్ళకి – మే, 2010

2.26. కె. వి. గిరిధరరావు:

జన్మస్థలం: ప్రకాశం జిల్లా వలపర్లలో జన్మించారు.

ప్రస్తుత నివాసం: కాలిఫోర్నియాలోని ప్లిసంటన్‌లో నివసిస్తున్నారు.

ఉద్యోగం: ట్రైనెట్ కార్పోరేషన్ లో పనిచేస్తున్నారు.

పద్యాలు, చిన్నకథలు, ఈ మాట, తెలుగు నాడి, రచన, ఆంధ్రజ్యోతి ఇతర వెబ్ పత్రికల్లో ప్రచురింపబడినాయి.

రచనలు:

1. నల్లపిల్ల – ఈ మాట, ఆంధ్రజ్యోతి, నవంబరు, 2002
2. ది సమ్మోహం – దట్స్ తెలుగు. కామ్
3. హీరో – పెన్ – సుజనరంజని, జనవరి, 2004
4. కవితా ఓ కవితా – సుజనరంజని సావనీర్, 2002
5. కానుక – 2003 తానా సావనీర్, రచన
6. మౌనరాగం – తెలుగునాడి, 2005 తానా సావనీర్
7. హెల్లో....శంకరం, మే, 2000,
8. నిజంగా – మార్చి, 2000
9. వంచన – నవంబర్, 2000
10. డ్రైవింగ్ లెసన్, జనవరి, 2001
11. ది ట్రాప్ – జూలై, 2001
12. మల్లేపూలు – మార్చి, 2001
13. వాయుగుండం – ఈ మాట, నవంబరు, 2001
14. బర్త్ డే – ఈ మాట, జనవరి, 2002
15. హత్య కేసి వేగంగా – ఈ మాట, జనవరి, 2003
16. కత్తి పడవలు – ఈ మాట, మార్చి, 2003
17. ఆటా ఇటా – ఈ మాట, జూలై, 2003

18. నౌకరీ – ఈ మాట, నవంబరు 2003

19. మా బోసన్న ప్రేమ కత – ఈ మాట, జనవరి, 2004

20. గెలుపు – ఈ మాట, జూలై, 2004

21. అంతరం – ఈ మాట, మార్చి, 2007

22. నిన్నటి కల – ఈ మాట, ఆంధ్రజ్యోతి, జనవరి, 2008

23. రామా కనవేమిరా – ఈ మాట, నవంబరు, 2008

సమీక్షలు:

1. నిద్రిత నగరం వైదేహి ప్రపంచం

2. రెండు కవితలు – ఇద్దరు కవులు

వ్యాసం:

1. తానా కథల పోటీలు, బహుమతి పొందిన కథలు ఒక చిన్న పరిశీలన జూలై, 2003 వ్యాసాలు

2.27. మద్దూరి శివప్రసాద్:

పుట్టింది: భారతదేశంలోనే, పెరిగింది కూడా.

విద్యార్హత: భారతదేశంలో మెడికల్ చదివారు

ప్రస్తుత నివాసం: అమెరికాలో ఫాపులర్ బ్లఫ్లో నివసిస్తున్నారు

భార్య పేరు: అనురాధదేవి, ఈమె గైనకాలజిస్టుగా శివప్రసాద్ తో పాటు మల్టీ స్పెషాలిటీ క్లినిక్ లో పనిచేసారు. ఈమె 2002 లో కేన్సర్తో మరణించారు.

పిల్లలు: కూతురు పేరు నిరూపమ అసిస్టెంటు ప్రొఫెసర్గా బాయిలర్ కాలేజి మెడిసిన్లో పీడియాటిక్స్ డిపార్ట్ మెంట్లో పనిచేస్తున్నారు. కుమారుడు పేరు స్వరూప్. ఇతను ఇండస్ట్రీ సైకాలజీలో సెయింట్ లూయిస్ మిస్సోరిలో పనిచేస్తున్నారు.

అభిరుచులు: పిజిస్సియన్గా(వైద్యుడు) ఉండటం. కథలు రాయడమంటే ఇష్టం. ఫోటోగ్రఫీ, క్రీడలు చూడటం ఇష్టం.

వ్యాసాలు స్థానిక, జాతీయ రాష్ట్రీయ దిన పత్రికలలోను హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించబడ్డాయి. ప్రస్తుతం సైన్స్, సోషల్, సామాన్య శాస్త్రంలో సామాజికంగా పత్రికలలో వ్యాసాలు రాస్తున్నారు. అమెరికా అసోషియేషన్ ఆఫ్ ఫిజీషియన్‌గా (From India) A.A.P.I పత్రికకు (ఎడిటర్) సంపాదకులుగా పనిచేస్తున్నారు. తెలుగు వ్యాసాలు, పద్యాలు రాయటంలో ఆనందిస్తున్నారు.

రచనలు:

మేలు ముసుగు – జూలై, 2008, అమెరికా తెలుగు కథానిక – 10 సంకలనం వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా.

2.28. అక్కిరాజు భట్టిప్రోలు:

అక్కిరాజు అమ్మా నాన్నలు కృష్ణాజిల్లా నుంచి జిల్లా పరిషత్ హైస్కూళ్ళలో పనిచేయడంతో ఖమ్మం జిల్లాలోని అనేక ఊళ్ళలో అతని బాల్యమంతా గడిచింది. భద్రాచలం ఏజెన్సీలో అతని హైస్కూలు గడిచింది. ఆదివాసులు ఎక్కువగా ఉన్న మారు మూల పల్లెటూర్ల నుంచి ప్రారంభించి అమెరికా దాకా వెళ్ళారు. వీరినాన్నగారు స్వాతంత్ర్యానికి ముందునుంచి రాజకీయ చైతన్యాన్ని కలిగున్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలో ప్రత్యేకంగా పనిచేసారు. జీవితాంతం వామపక్ష సానుభూతి పరుడుగానే ఆయన గడిపారు. ఆ చైతన్యం ఈయన మీద చాలా ఎక్కువ. విజయవాడ లాయోలా కాలేజిలో బి.యస్.సి. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటిలో ఎం. సి. ఎ చదివారు. దాదాపు 15 సంవత్సరాలుగా వివిధ స్థాయిల్లో సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్నారు. 8 సంవత్సరాలు కాలిఫోర్నియాలో అమెరికాలో పనిచేసారు. ప్రస్తుతం హైదరాబాదులోని ఎ. డి. పి అనే సంస్థలో పనిచేస్తున్నారు.

సాహిత్యరంగానికి కొత్త వాడిగానే లెక్క అమెరికాలో ఉండగా సిలికానాంధ్రవారి మొదటి సుజనరంజని ప్రత్యేక సంచికకు సంపాదకత్వం వహించారు. ఇంటర్నెట్‌లోని రచ్చబండ అనే సాహితీ చర్చావేదికలో మోడరేటర్గా వ్యవహరించారు. “నందిని” అనే కథకు తానావారి పోటీలో ప్రథమ బహుమతి సాధించడం, వివిధ సంకలనాల్లో చోటు చేసుకున్న మూడు నాలుగు కథలు సాహిత్యరంగంలో ఆయన చెప్పుకోదగ్గ విశేషాలు.

రచనలు:

1. మూడు బీర్ల తర్వాత – విపులలో ఆగష్టు, 2001
2. డాట్కామ్మాయోపశమన వ్రతం – ఈ మాట, ఆంధ్రజ్యోతి, జూలై, 2002
3. నాకొంచెం నమ్మకమివ్వు – ఈ మాట, జూలై, 2002

4. నందిని – తానా, ఈ మాట, ఆంధ్రజ్యోతి, రచన, జూలై, 2003 (తానా మొదటి బహుమతి పొందిన కథ)

5. అంటుకొమ్మ – ఆంధ్రజ్యోతి, అక్టోబరు, 2004

6. గేటెడ్ కమ్యూనిటీ – ఈ మాట, ఆంధ్రజ్యోతి, జూలై, 2006

7. మూడు బీర్ల తర్వాత బ్లాగ్ – మే, 2006

8. రమాదేవి ఎందుకు రమ్మంది – ఆంధ్రజ్యోతి, నవంబరు, 2007

9. కుక్కపిల్లలు – తానా, 2011

వ్యాసాలు:

1. కొత్త కథలకు కష్టాలు – ఈ మాట, మే, 2006

2. మేధావులూ స్టీరియో టైపులూ – ఆంధ్రజ్యోతి, జూలై, 2008

2.29. సావిత్రి మాచిరాజు:

జననం: పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు స్వస్థలం. తిరుపతిలో పెరిగారు.

నివాసం: తొమ్మిదవ ఏటనే అమెరికా వలస వెళ్ళారు. అమెరికాలోని కెనడాలో ఉన్నారు. ప్రస్తుత నివాసం 1972 నుంచి కాలిఫోర్నియాలోని క్యుపర్టినోలో సకుటుంబంగా నివాసం.

విద్యార్హత: కెనడాలోని ఆల్బెర్టా యూనివర్సిటీలోనూ, లాస్ ఏంజల్స్‌లోని కాలిఫోర్నియా యూనివర్సిటీలోనూ జరిగింది.

ఉద్యోగం: వాతావరణ కాలుష్యంలో పనిచేస్తున్నారు.

అభిరుచులు: కథలు, కవితలు, నాటకాలు, నవలలు రాయడం, వ్యక్తి దృక్పథం నుంచి సామాజిక సమస్యలను విశ్లేషించడం ఇష్టం.

రచనలు:

1. మోసం – ఆంధ్రప్రభ, ఆగష్టు, 1969

2. పునరపి మరణం – పునరపి జననం – ఆంధ్రప్రభ, 1973

3. ప్రేయసి – ఆంధ్రజ్యోతి, 1979, అమెరికా తెలుగు కథానిక – 2, 1995

4. దయ్యంపట్టింది – తెలుగు జ్యోతి, 1973, అమెరికా తెలుగు కథానిక, 1995

5. సక్సస్ స్టోరి – 8వ తానా సావనీర్, జూలై, 1991

6. బొచ్చుకుక్క –12వ తానా సావనీర్, జూలై, 1999

7. నేత్రదానం – 6వ తానా సావనీర్, జూలై, 2000

8. నిమ్మకాయలు – ఈ మాట, సెప్టెంబరు, 2000

9. తరవాణి కేంద్రం – ఈ మాట, నవంబరు, 2000

10. కోహినూర్ – 7వ తానా సావనీర్, ఈ మాట, జూలై, 2002

11. పాస్ పోర్ట్ – ఈ మాట, మే 2003, అమెరికా తెలుగు కథానిక

12. నన్నుకాదు – ఈ మాట, నవంబరు, 2004

13. అనుబంధం – ఈ మాట, తెలుగు నాడి, 2007

14. గణపతి బప్పామోరియా – ఈ మాట, నవంబరు, 2006

15. ద్వితీయం – ఆంధ్రప్రభ, సెప్టెంబర్, 1971

16. అంతర్జాతీయం – జూలై, 1984

17. సందేశం – తెలుగు వాణి, 1985

18. ఉగాది పచ్చడి – 1992/1993 Bay Area Telugu Association magazine

19. ఎక్కడ నుంచి ఎక్కడికి – 9వ తానా సావనీర్, జూలై, 1993

20. ఇమిగ్రెంటు దేవుడు – 9వ తానా సావనీర్, జూలై, 1995

21. తరగని దూరం (కవిత)– ఈ మాట, అక్టోబరు, 1998

22. సంస్కృతి శిధిలాలు – 12వ తానా సావనీర్, జూలై, 1999

23. ఎంగిలాకులు (కవిత) – ఈ మాట, జనవరి, 2000

24. ఎందుకు – 7వ ఆటా సావనీర్, జూలై, 2002

25. తెలుగు సాహిత్యంలో పాశ్చత్య పాత్రల చిత్రీకరణ – అమెరికా తెలుగు సాహితీ సదస్సు

26. తెలుగు డైస్పోరా సాహిత్యం (వ్యాసం) – ఈ మాట, నవంబరు, 2002

27. ఎన్నారై సాహిత్యానికి డైస్పోరా సాహిత్యానికి తేడా – 3వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు

28. నిజాలు నిజాలౌతాయా – 3వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు

29. సాహిత్యంలో ప్రతీకల వాడుక – ఈ మాట

30. పెట్టె బయట – ఈ మాట

బహుమతులు:

1. పాస్‌పోర్ట్ – అమెరికా తెలుగు కథానికా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి కథల పోటీలలో బహుమతి పొందింది.
2. అంతర్జాతీయం – జూలై 1984 released at the 4th TANA conference (about half of the poems in the book are on diasporic themes. And the rest are on general themes. Some of the poems were published individually in Andhra prabha, Andhra Jyoti, Telugu vaani, and possibly Bharati)

2.30. వంగూరి చిట్టెన్ రాజు:

జన్మస్థలం: వంగూరి చిట్టెన్ రాజు తూర్పుగోదావరి జిల్లా, కాకినాడలో జన్మించారు.

నివాసం: గత 38 సంవత్సరాలుగా అమెరికాలోని హ్యూస్టన్, టెక్సస్‌లో నివసిస్తున్నారు.

విద్యార్హతలు: కాకినాడలోను, ముంబాయిలోనూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోనూ మెకానికల్ ఇంజనీరింగులో డాక్టరేట్ చేసారు.

ఉద్యోగం: మెకానికల్ ఇంజనీరు, సిస్టమ్స్ కంపెనీ ఆధినేత.

భార్య పేరు: గిరిజ

పిల్లలు: ముగ్గురు

అభిరుచులు: తెలుగు సారస్వతమంటే వల్లమాలిన అభిమానం. ఉత్తర అమెరికా తెలుగు రచయితల పట్ల అమిత గౌరవం. పాతిక వరకూ నాటికలు, అనేక కథలూ రాశారు. రచనలో, ప్రవృత్తిలో హాస్య ప్రియులు. అనేక సాహిత్య బహుమతులు పొందారు. 1994 నుంచి వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు. గతంలో తానా, ఆటా వారి అమెరికాభారతికీ ప్రధాన సంపాదకులుగా వ్యవహరించిన ఏకైక ప్రవాసాంధ్ర రచయిత. వెగ్నేశా ఫౌండేషన్ వారి వికలాంగుల సేవాసంస్థకు అమెరికాలో సంధానకర్త.

బిరుదు:అమెరికాలో హాస్య బ్రహ్మగా అందరికీ పరిచితులే.

రచనలు:

కథలు:

1. జులపాల
2. ఆకాశవాణీ – హ్యూస్టన్
3. భాషాదోషం
4. చైనా వాడి
5. నిరుద్యోగ పర్వం
6. అమెరికా వాహన యోగం
7. మార్జాలోపాఖ్యానం
8. సొంత వ్యాపారం
9. అత్తగారు – హార్టిటాకూ
10. కంచం మంచం
11. చందాల రాజు
12. మనవాళ్ళుట్టి వెధవాయలోయ్
13. దంతవేదాంతం
14. చేగోడి కంప్యూటర్ కంపెనీ
15. రెండో చేగోడి కంప్యూటర్ ప్రోగ్రామర్
16. మామగారూ – మామిడి చెట్టూ
17. చీకట్లో సన్మానం
18. స్వామి డి. ఆనంద్ మహరాజ్
19. స్వదేశాంధ్ర ప్రవాసాంధ్ర, విదేశాంధ్రుల పెళ్లి
20. అతిథి భాగోతం
21. స్టాకులూ, జోకులూ
22. రెండో జులాపాల
23. బృందావనం

ప్రచురించిన పుస్తకాలు:

1. అమెరికామెడీ కథలు – కథాసంపుటి 2004
2. అమెరికాలక్షేపం – హాస్య వ్యాస సంపుటి 2006
3. అమెరికామెడీ నాటికలు – హాస్య నాటికల సంపుటి 2008
4. అమెరికామెడీ కబుర్లు – హాస్య వ్యాస సంపుటి 2009

వ్యాసాలు:

ప్రచురించిన వ్యాసాలు, సంపాదకీయాలు 200 కు పైగా ఉన్నాయి.

అమెరికాలో తెలుగు సాహిత్య వ్యాప్తికి, రచయితలను ప్రోత్సహించడానికి 1994 లో అమెరికాలోనూ దానికి అనుబంధ సంస్థగా 2006 లో ఇండియాలోనూ వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా స్థాపించారు.

ఇప్పటికి 14 ఉగాది రచనల పోటీలు, 6 అమెరికా తెలుగు సాహితీ సదస్సులు, 2 ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులు, ప్రపంచ మహిళ రచయిత్రుల సమ్మేళనం, శతాధిక ఇతర సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. 39 తెలుగు పుస్తకాలు ప్రచురించారు. కౌముదిలో నెలవారి కాలమ్ నిర్వహిస్తారు. రచన మాస పత్రికలో నెలనెల కథలు వస్తాయి.

2.31. సచ్చిదానందమూర్తి దామరాజు:

జన్మస్థలం: పచ్చిమ గోదావరి జిల్లా చల్లచింతలపూడి స్వగ్రామం.

విద్యాభ్యాసం: ఏలూరు, భీమవరం, వరంగల్ పట్టణాలలో చదివారు.

ఉద్యోగం: సివిల్ ఇంజనీరు. ఇండియాలో పి. డబ్ల్యు.డి లో అసిస్టెంట్ ఇంజనీరుగా పనిచేసారు. చికాగోలో ఆర్మి కోర్ ఆఫ్ ఇంజనీర్స్‌లో పనిచేస్తున్నారు.

ప్రస్తుత నివాసం: స్కమమ్ బర్గలో వీరు, భార్య లక్షిగారితో నివసిస్తున్నారు.

అభిరుచులు: దుర్యోధన పాత్ర వంటి ఏకపాత్రభినయం చేస్తుంటారు. కవిత్వం, కథలు రాస్తుంటారు.

రచనలు:

1. అదృష్టవంతుడు – అన్వేషణ – 3వ తానా సావనీర్, 1981
2. పశ్చ్యతి పంచతంత్ర – 7వ తానా సావనీర్, 1989
3. పశ్చ్యతి పంచతంత్ర – 4వ ఆటా,ప్రపంచ సభలు, 1992

4. ఔను ఎందుకిలా అయ్యింది – 11వ తానా సావనీర్, 1997

5. ఆరోజున రెండుసార్లు తెల్లారింది – అమెరికా తెలుగు కథానిక– సంకలనం– 1

6. ప్రచురించిన కథాసంపుటి మా ఊరి కథలు, 2002

2.32. సత్యం మందపాటి:

జన్మస్థలం: తూర్పుగోదావరి జిల్లా, ఆత్రేయపురంలో జన్మించారు. పెరిగింది గుంటూరులో.

విద్యాభ్యాసం: గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, బి.యస్.సి(పిజిక్స్), బి.ఇ మెకానికల్,యమ్.ఎస్.యమ్.ఇ, ఇంజనీరింగ్‌లో మాష్టర్స్ డిగ్రీలు చేసారు.

ఉద్యోగం: ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎం. ఇ. పి. డబ్ల్యు. డి లో రెండేళ్ళు పనిచేసి, తుంబా రాకెట్ కేంద్రంలో పదేళ్ళపాటు పనిచేసి. హై – టెక్ రంగంలో కూడా పనిచేసారు. పోయిన సంవత్సరమే, ఒక సెమీకండక్టర్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు.

నివాసం: టెక్సాస్, ఆస్టిన్ సమీపంలో ఫ్లెగర్విల్‌లో నివసిస్తున్నారు.

కుటుంబం: భార్యపేరు విమల, ఇద్దరు పిల్లలు

అభిరుచులు: కథలు, నవలలు, నాటకాలు, పాటలు రాయడం ఇష్టం. అమెరికాలో, ఇండియాలో అనేక సాహిత్య బహుమతులు పొందారు.

ప్రచురించిన పుస్తకాలు:

1. అమెరికా బేతాళుడి కథలు

2. చెట్టు క్రింద చినుకులు

3. తెలుగువాడు పైకొస్తున్నాడు తొక్కేయండి

4. మేడ్ ఇన్ అమెరికా

5. గవర్నమెంటాలిటీ కథలు

6. ఎన్నారై కథలు

7. చీకటిలో చందమామ (నవల)– చతుర, డిసెంబరు

8. ఎన్నారై కబుర్లు ఒకటి

9. ఎన్నారై కబుర్లు మరొకటి

10. అమెరికా వంటింటి పద్యాలు.

మొత్తం పది పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. ఇంకో మూడు పుస్తకాలు బహుశా ఇంకో ఆరు నెలల్లో వస్తాయి.

కవితలు:

1. అవినీతి కథలు – ఆంధ్రభూమి, జూలై
2. అద్దంలో బొమ్మ – ఆటా సావనీర్, జూలై
3. ఇది విన్నారా పిన్నిగారు – రచన, డిసెంబరు
4. మామ – తానా సావనీర్, జూలై 2003

శీర్షికలు:

1. అభినందన మందారమాల – కౌముది. వెబ్ మాసపత్రిక 2007 నుంచి వస్తున్నది.
2. పజిలింగ్ పజిల్ – రచన మాస పత్రిక – 2005 నుంచి 2008 దాకా 41 సంచికల్లో వచ్చాయి.
3. ఎన్నారై కబుర్లు – ఆంధ్రభూమి వారపత్రిక 2001 నుంచి 2006 వరకు వారం వారం 4సంవత్సరాలు ముద్రంచబడ్డాయి.
5. మీకు తెలుసని నాకు తెలుసు – సుజనరంజని వెబ్ మాసపత్రిక 2004 నుంచి 2005 వరకు 21 సంచికల్లో ముద్రంచబడ్డాయి.
6. పద్యవిన్యాసం – తానా పత్రిక 2002 ఒక సంవత్సరం పాటు వచ్చాయి.

వ్యాసాలు:

1. హాస్యం రచయిత శ్రీ శ్రీ – రచన మాసపత్రిక, మార్చి 2002
2. బాపు రమణ – రచన మాసపత్రిక 2007
3. అమెరికా తెలుగు సాహిత్యం – కౌముది, అక్టోబరు 2008

సంగీత రూపకం:

1. వేయి వసంతాలు – 2000.

2001

1. వందేమాతరం – స్వాతి, ఫిబ్రవరి 2001
2. దేవుడితో బేరం – రచన, ఏప్రియల్
3. స్వయంవరం – రచన, మే
4. పాడుకుందాం...రా... ఆంధ్రభూమి, జూలై
5. అరిచ్చేందరి మాత్తర్లు – తానా సావనీర్, జూలై
6. కరణేషు మంత్రి – ఆంధ్రభూమి, జూలై
7. మానవతకి మరో వసంతం – ప్రియదత్త, అక్టోబర్
8. అరిచ్చేందరి మాత్తర్లు – రచన, నవంబర్

2002

1. గజగామిని – ఆంధ్రభూమి, మార్చి
2. కార్యేషు దాసి – ఆంధ్రభూమి, ఏప్రియల్
3. మానవతకి మరో వసంతం – ఆటా సావనీర్, మార్చి
4. ఒడిలో విడిచిన పసితనం – స్వాతి, ఆగష్టు
5. చిలకపచ్చ సిలుకు చీర – ఆంధ్రభూమి, సెప్టెంబర్
6. చిరంజీవి చిరంజీవి – రచన, అక్టోబర్

2004

1. అంతులేని కథ – ఆటా సావనీర్, జూలై
2. కుంతి కుమారి – రచన మాసపత్రిక, జూలై

2005

1. అవరోహణం ఆరోహణం – అమెరికా తెలుగు కథానిక – 9
2. మరణ ముహూర్తం – వంగూరి ఫౌండేషన్, విపుల
3. నమ్మకమా నిన్ను నమ్మవచ్చా – రచన మాసపత్రిక, డిసెంబరు

2006

1. మరణ ముహూర్తం – అమెరికా తెలుగు కథానిక – 9
2. రావణుడు – సుజనరంజని, అక్టోబర్

2007

1. జ్ఞాపకాలె మైమరుపు – జె. ఎన్. టి. యు. సావనీర్, జూలై
2. వీడియో పెళ్లి – సుజనరంజని, అక్టోబర్
3. మనసా సాధించవే – విపుల – నవంబర్

2008

1. నిన్నుగా ప్రేమించు – స్వాతి, సావనీర్, ఆగష్టు

2013

1. భోజ్యేష్ఠ మాత

2.33. వసుంధరదేవి కలశపూడి:

జన్మస్థలం: విజయనగరం జిల్లా సాలూరు, బంగారమ్మ పేటలో జన్మించారు.

విద్యార్హత: ఆంధ్రమెడికల్ కాలేజి నుంచి మనస్తత్వశాంస్త్రంలో ఎం. డి చేశారు.

ఉద్యోగం: న్యూయార్కులో మనస్తత్వ నిపుణురాలుగా పనిచేస్తున్నారు.

అభిరుచులు: చదవడం, సాహిత్య చర్చలలో పాల్గొనడం ఇష్టం. పిల్లలకు తెలుగు నేర్పడం, తూర్పు – పశ్చిమ దేశాలలో జీవితం గురించి విశ్లేషించడం.

భర్త పేరు: కలశపూడి శ్రీనివాసరావు.

ప్రస్తుత నివాసం: కుటుంబ సభ్యులతో న్యూయార్కు సిటీ సమీపంలోని న్యూహైడ్ పార్కు దగ్గరలో నివసిస్తున్నారు.

రచనలు:

1. లక్ష డాలర్లు– అమెరికా తెలుగు కథానిక, (1 సంకలనం)
2. వైట్ హైస్‌లో గిరీశం – తెలుగు జ్యోతి, 1993

3. పిల్ల పికాసో – తెలుగు జ్యోతి 1996

4. జెనెటిక్ చక్రాలు – ప్లే, 1998

5. ప్రిచరాభిమాన్యులు – తెలుగు జ్యోతి, 1999

2.34. వసంతలక్ష్మి పుచ్చా:

జన్మస్థలం: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ స్వస్థలం.

విద్యాభ్యాసం: కాకినాడ, భిలాయ్‌లోనూ, బెంగళూరులో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లోనూ, టెక్సాస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్లోనూ చదివారు.

ఉద్యోగం: హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌లో ఫార్మకో థెరపిక్ డివిజన్ అధినేత్రి.

అభిరుచులు: తెలుగులో కవిత్వం, కథలు రాస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు.

నివాసం: గత కొన్ని ఏళ్ళుగా టెక్సాస్‌లో భర్త మల్లిక్, పిల్లలతో నివసిస్తున్నారు.

రచనలు:

అసంకల్ప ప్రతికార చర్య – 7వ తానాసావనీర్, 1989

ఆవగింజ ఆంతర్యం – 3వ తానా సావనీరు, 1981

ప్రవాసాంధ్ర వ్యూహం – మధురవాణి

మధ్యాప్యం – మధురవాణి

2.35. చెరుకూరి రమాదేవి:

జన్మస్థలం: విజయవాడలో జన్మించారు.

ఉద్యోగం: సి . పి. ఏ.

ప్రస్తుత నివాసం: ఈమె 1962లో అమెరికా వెళ్ళారు. డెట్రాయిట్ సమీపంలోని బ్లూమ్ ఫిల్డ్ హిల్స్‌లో భర్త రామారావు, ముగ్గురు పిల్లలతో నివాసిస్తున్నారు.

తల్లిదండ్రులు: డా: జంద్యాల దక్షిణామూర్తి, కనక దుర్గాంబ

అభిరుచులు: కథలు, పద్యాలు, పాటలు పాడటం ఇష్టం.

రచనలు:

కథలు:

1. వందన – తెలుగు భాషాపత్రిక
2. వాన – ఆంధ్రప్రభ
3. గతించిన గతం – యువ
4. ప్రొఫెసర్ శ్యామసుందరం –ఆంధ్రజ్యోతి
5. యాదృఛికం – ఆంధ్రజ్యోతి
6. గోవింద గోవింద గోంగూర – వార్తా వాహిని (డి.ఎ.టి)
7. న్యాయం – ఆంధ్రజ్యోతి
8. భయం – అమెరికా తెలుగు కథానిక
9. డాక్టర్ సుంతిత చెప్పిన కథ సావనీర్లు
10. పువ్వులు – వంగూరి ఫౌండేషన్

గేయం:

గేయ రామాయణం – వాల్మికి రామాయణాన్ని గేయం రూపంలో 2002

కవితలు– గేయాలు

నవలలు:

1. బాంధ్య బంధితులు ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన ఉగాది పోటీలలో మొదటి అవార్డు పొందిన నవల– 1967.
2. అనురాగం
3. మెరుపులో మరుపులు
4. పయనించే పడవ
5. లత

ఇంకా అనేక రచనలు రాస్తున్నారు.

2.36. సుదేష్ణ సోమ:

పుట్టింది: హైదరబాదులో. పెరిగింది, చదివింది, వివాహం కూడా జరిగింది.

విద్యాభ్యాసం: ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తత్త్వశాస్త్రలో ఎం. ఏ, హిందీ, తెలుగు భాషల్లో విశారద చేశారు. నాట్యం, సంగీతం అభ్యసించారు. ఫిలాసఫీలో, సైకాలజీలో పట్టభద్రురాలు,

భర్త పేరు: నరసింహారెడ్డి,

పిల్లలు: దీరజ్, మనోజ్.

ఉద్యోగం: షాక్ టి. వి ఛానల్‌లో పనిచేసారు. ప్రస్తుతం కేంబ్రిడ్జి పెడియాట్రిక్ సెంటర్ మేనజర్‌గా చేస్తున్నారు.

నివాసం: వాషింగ్టన్ డి. సి సమీపంలో లాప్లాటాలో నివసిస్తున్నారు.

ఇండియా ఉత్తర అమెరికాలో విస్తృతంగా రచనలు చేసి, – ఒక నవల, అనేక కథలు, కవిత్వం, వ్యాసాలు ప్రచురించారు. అనేక బహుమతులు పొందారు. అనేక సాంఘిక సేవా దృక్పథం గల సంస్థలతో అనుబంధం, యోగాధ్యయన అభ్యాసాలు చేస్తున్నారు.

రచనలు:

1. కథా కమామీషు రాయాలని ఉందా – తానా సావనీర్, 1983
2. చేతలు కోరిన రాతలు – ఆనంద భైరవి టూర్ సావనీర్, 1985
3. రోస్ట్ అయిన ఓటు – ఏడవ తానా సావనీర్, 1989
4. మౌన తెర – తానా సావనీర్, 1990
5. ఎదిగిన మనసులకు పొదిగే మణులు – తానా పత్రిక, 1990
6. నాంది – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్..1990
7. అదేదో సామెత చెప్పినట్లు – రచన, 1990
8. రామదాసుకి రవంత కోపం – తానా పత్రిక, 1991
9. పాసింగ్ ఫేస్ – 4వ ఆటా 1992
10. దత్తపది – వార్తవాహిని, జి.డబ్ల్యూ.టి.సి.ఎస్..1992
11. నయన – తానా పత్రిక, 1993

12. ముక్తికోసం కోటి రెసిపీలు – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్.. 1993

13. పి. జె – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్.. 1994

14. అందీ అందని ఫన్ డే – ఆటా సావనీర్, 1994

15. ఎక్తరొస్తున్నాదిరోయ్ – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్.. 1994

16. మహిళా లోకం – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్.. 1995

17. ఉగాది – తానా సావనీర్, 1995

18. అడాస్ (అమెరికా దేశంలో ఆదర్శుల సంఘం) – తానా పత్రిక, 1996

19. సంబరంలో చినుకు – అమెరికా తెలుగు కథానిక – 3 వి.ఎఫ్. ఎ. 1996

20. పెలవతరం (1996), కైవల్యం – తెలుగు జ్యోతి, 1996

21. వలయం – 11వ తానా సావనీర్, 1997

22. మొగుడు కావాలి – అమెరికా తెలుగు కథానిక – 4 వి.ఎఫ్. ఎ. 1997

23. పండుగొచ్చింది – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్,1997

24. ఈ జీవిత చక్రం – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్,1997

25. తీరని మమతలు – 5వ ఆటా సావనీర్, 1998

26. వేసవి సెలవులు వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్,1998

27. డైటితో డైటింగ్ – అమెరికా భారతి, 1998

28. ఆలంబన – వంగూరి ఫౌండేషన్, 1998

29. దైవ సంకల్పం – తెలుగు జ్యోతి, 1990

30. చెకప్ – 12వ తానా పత్రిక, 1999

31. చైతన్యం – అమెరికా తెలుగు కథానిక – 6, వి.ఎఫ్.ఎ, 2000

32. కరతాళ మలకం – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్.

కవితలు– గేయాలు:

సిలకనా ఎంకన్నడు – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్,1987

తెలుగు తల్లి – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్,1990

దేశీయులు వచ్చారు – రచన, 1990

ఎదిగిన మనసుకు పొదిగిన మణులు – తానా సావనీర్, 1990

విరహిత మిథ ఇథమే – రచన, 1990

ఏకత్వంలో ఔన్నత్యం – ది జనరల్ ఆఫ్ ఆటా, 1991

దీపావళి – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్, 1991

ఇహంలో బ్రహ్మం – రచన, 1992

తెలుగుదనం పరువు ఘనం – 9వ తానా సావనీర్, 1993

నీకు తెలుసు – తానా పత్రిక, 1993

యువత – వార్తవాహిని జి.డబ్ల్యూ.టి.సి.ఎస్,1994

లోకం – తెలుగు జ్యోతి, 1997

ప్రకృతి – అమెరికా తెలుగు కథానిక –6, వి. ఎఫ్. ఎ, 1998

భారతీయ చిత్రకళ – తానా సావనీర్, 1989

నర్తకి – వి.ఎఫ్. ఎ, 1998

Serialized in Rachana, 1998/99

ఆలంబన – ఉగాది కథల పోటీలలో 2వ బహుమతి పొందింది.వి.ఎఫ్.ఎ, 1998

చైతన్యం – ఉగాది కథల పోటీలలో 2వ బహుమతి పొందింది.వి.ఎఫ్.ఎ, 2000

నవల

నర్తకి – VFA award for novel

Telugu jyothi Award for Literary contribution

2.37. సుబ్బారావు అక్కినపల్లి:

కాకినాడలోని కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో బి.టెక్ చేశారు. కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ నుండి ఎమ్. యస్ ను డిల్లీలో ఐ.ఐ. టి నుండి ఇంజనీరింగ్‌లో పి. హెచ్. డి పట్టాపొందారు. 1961 – 1964 కాలానికిగాను గుండిలోని కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ 1964 – 70 కి గాను ఆర్.ఇ.య.సి వరంగల్‌లోను. 1970 – 80 కాలానికి గాను ఢిల్లీ కాలేజి అఫ్ ఇంజనీరింగ్‌లో 15 సంవత్సరాల పాటు

ప్రొఫెసర్‌గా పనిచేసారు. 1980 లో అమెరకాకు వలస వచ్చారు. పదవీ విరమణ తర్వాత కెనోషా, విస్కాన్సిన్ యూనివర్సిటీలో సేవలందించారు. రచయితగా మూడు పుస్తకాలను ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ నుంచి, చతుర ముద్రణలో 5 నవలలు, తెలుగులో సుమారుగా 55 కథానికలు రచించారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు వీరి ఇద్దరికి వివాహం జరిగింది. లాస్ ఎంజెల్స్ లోనూ, సాన్ ఫ్రాన్సిస్ కోలోను ఉంటున్నారు.

రచనలు:

1. పురిలేని దారం – ఆంధ్రభూమి, ఆగష్టు, 1991
2. వెన్నెల కురిసిన రాత్రి – 8వ తానా సావనీర్, 1991
3. గీత – ఆంధ్రభూమి, అక్టోబర్, 1991
4. నీటిలో కాగితం పడవ – రచన, సెప్టెంబరు, 1992
5. నిప్పుతో చలగాటం – తెలుగు స్రవంతి, జనవరి, 1993 ఉగాది కథా పోటిలలో పొందింది.
6. ఇది ప్రేమకథ కాదు ప్రేమ – అమెరికా తెలుగు కథానిక, 1995
7. వృతం – రచన, జనవరి, 1996
8. అడవిపూలు – అమెరికా తెలుగు కథానిక, 1996
9. వికృతి – రచన, నవంబరు, 1996
10. లోయ – విమల, జూన్, 1996
11. బీటలు – ఆంధ్రభూమి, ఆగష్టు, 1996
12. భావన – రచన, ఆగష్టు, 1998
13. తెల్లని కాకులు – రచన, సెప్టెంబరు, 1999
14. యాక్సిడెంట్ – రచన, ఫిబ్రవరి, 1999

2.38. కల్పన రెంటాల:

కృష్ణాజిల్లా విజయవాడలో జన్మించారు. పత్రికా రచయితగా పదిహేను సంవత్సరాల పాటు పనిచేసారు. దిన పత్రికలతో పాటు, ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాలలో చాలాకాలం పనిచేసారు.

1980లో ఆంధ్రజ్యోతి వార పత్రికలలో టెలివిజన్, కళా సాంస్కృతిక రంగాల సమీక్షలలో, స్వాతి వార పత్రికలో వారం వారం వివిధ ఆసక్తి కర అంశాలపై వ్యాసాలతో, విజయవాడ ఆకాశవాణి కేంద్రంలో న్యూస్

రీడర్‌గా, కల్పన రెంటాల సాహిత్య ప్రయాణం మొదలైంది. అయితే సాహిత్య అభిలాష ఆమెకి వారసత్వంగా వచ్చింది. తెలుగులో రెండు వందలకి పైగా రచనలు చేసారు. రెంటాల గోపాలకృష్ణ ఆమెనాన్నగారు.

కల్పనగారి కవితలు 2001 లో “నేను కనిపించే పదం” సంపుటంగా అచ్చయ్యింది. తెలుగు స్త్రీ వాద కవిత్వంలో తనదైన సొంత గొంతుకని ఆమె వినిపించారు. ఆ కవితా సంపుటికి ప్రతిష్టాత్మకమైన అజంతా అవార్డు లభించింది. ఆ తర్వాత ఆమె ఎన్నో కవితలు ఆంగ్లంలోకి అనువాదమయ్యాయి. “ఆమె పాట” శీర్షికన “ఆంధ్రభూమి” దిన పత్రికలో రెండేళ్ళపాటు వివిధ భాషల్లో స్త్రీలు రాసిన కవితల్ని పరిచయం చేసారు.

2003లో అమెరికా వచ్చిన తర్వాత కథా సాహిత్యం, విమర్శ రంగాలపై దృష్టి సారించారు. అమ్మకో ఉత్తరం, ఎండమావులు, టింకు ఇన్ టెక్సస్, లాంటి కథలు రాసారు. వంగూరి ఫౌండేషన్ కథల పోటీలో “టింకు ఇన్ టెక్సస్” బహుమతి వచ్చింది. ముఖ్యంగా ప్రవాసాంధ్ర స్త్రీ జీవితం –సాహిత్యం ఆమె రంగమయింది.

2.39. సాయి బ్రహ్మానందం గొర్తి:

జన్మస్థలం: సొంత ఊరు అమలాపురం.

చదువు: విశాఖపట్నంలో చదివారు.

భార్యపేరు: లలిత

కుమారులు: హర్ష, సుజయ్.

ఇష్టాలు: కర్ణాటక సంగీతం, తెలుగు సాహిత్యం, సినిమాలు, క్రీడలు,

నాటకాలు : బాలనాగమ్మ, బేతాల కథ, అల్లూరి సీతారామరాజు, నర్తనశాల, తెనాలి రామకృష్ణ.

పద్యనాటకాలు :

“పంచమ ధర్మం” 2006లో నంది అవార్డుకి ఎంపికైన ప్రవాసాంధ్ర పద్యనాటకం. సప్తగిరి దూరదర్శిని ద్వారా ప్రసారం హైదరాబాదు, విజయవాడ, తిరుపతి, నిజామాబాదులో ప్రదర్శన చేసారు. 2007లో తెలుగు యూనివర్సిటీ నాటక విద్యార్థులకు ప్రాక్టికల్ పాఠ్యాంశం చేసారు.

నాటికలు :

1. చినుకు (ఎ. వి. కె. ఎఫ్ కథానాటికలో పోటీకి ఎన్నికైంది)
2. ఆపార్ట్ మెంట్ (పరుచూరి పరిషత్ నాటక పోటీలకు ఎన్నికైంది)

3. టిక్కెట్లు అమ్మబడును, బుజ్జిగాడి మళ్ళీపెళ్లి, ఉగాది పిజ్జా, అడవి, బామ్మగారి అమెరికా ప్రయాణం, హెల్ పోన్.

రేడియో నాటికలు :

1. ఉగాది శుభాకాంక్షలు (బ్రిస్సేన్ రేడియో – ఆస్ట్రేలియా)
2. టిక్కట్లు అమ్మబడును (బ్రిస్సేన్ రేడియో – ఆస్ట్రేలియా)
3. భావకవిత్వపు జాబిలి – దేవులపల్లి (మాగంటి రేడియో)

కథలు :

1. యధార్థ చక్రం – ఈ మాట
2. అహం – ఆంధ్రభూమి
3. స్వేఛ్ఛ– ఆంధ్రభూమి
4. సైన్యం – విపుల
5. జీవనది – నవ్య ఇలా అనేక కథలు రాసారు. అవి చాల పత్రికల్లో వచ్చాయి.

వ్యాసాలు :

1. మనకు తెలియని మన త్యాగరాజు – ఈ మాట
2. తెరమరుగవుతున్న తెలుగు నాటకం – ఈ మాట
3. సినిమా విశ్లేషణలు – నవతరంగం, ఆంధ్రభూమి
4. రాజకీయ వ్యాసాలు – ఆంధ్రభూమి

25 కి పైగా ఈయన సాహిత్య వ్యాసాలు రాసారు.

శీర్షికలు :

ప్రవాసం కా(ల)మ్ – ఈ భూమి, 2007లో రాసారు.

మిర్చి మాసాలా – సుజన రంజని

పథం దృక్పథం(అన్నమయ్య కీర్తనలపై) – కౌముది, 2007

ఆనందో బ్రహ్మ – కౌముది, 2007

సంపాదకత్వం :

జాతర – తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ డెలావేర్ వేలి సావనీర్.

వెన్నెల్లో హరివిల్లు – కథా సంపుటి (కాలిఫోర్నియా కథకుల కథలు)

2.40. డాక్టర్ వేద:

పూర్తిపేరు: వేణు దశిగి

స్వస్థలం: విజయ నగరం. పుట్టింది, పెరిగింది ఒరిస్సాలో. ప్రస్తుతం ఉంటున్నది అట్లాంటాలో.

ఉద్యోగం: అట్లాంటాలోని సదర్న్ పాలిటెక్నిక్ స్టేట్ యూనివపర్సిటిలో కంప్యూటర్ సైన్సు సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యక్షాచార్యులుగా పనిచేస్తున్నారు. తీరిక దొరికినప్పుడు సాహిత్యవలోకనం చెయ్యడం.

అభిరుచులు: ఛందోస్ఫూర్తితో పాటలు, పద్యాలుగాని, తెలుగూ, ఆంగ్లమూ, ఇతర భాషలమధ్య చదవడంగాని, కథలు, వ్యాసాలు, ఇంకా ఏమైనగాని రాయడమూ, తీరికలేనప్పుడు రాయాలనిపించే వస్తువులను తలచుకొని వాపోయో ప్రవృతి. 2000 సం. లో అమెరికా తెలుగు సంఘం (ఆటా) సహస్రాబ్ది సమావేశపు సావనీరుకు ముఖ్య సంపాదకునిగానూ, 2001 లో అట్లాంటా ప్రాంత తెలుగు సంఘానికి సాహిత్య సంధానకర్తగానూ, పనిచేసారు. అట్లంటా ప్రాంతంలో కాబ్ కౌంట్ గ్రంథాలయంలో తెలుగు శాఖకోసం పరిశ్రమిస్తున్నారు. ఈయన శ్రీమతి విజయలక్ష్మి, అమ్మాయి సృజనతార, అబ్బాయి జయ్ విరాజ్‌లతో అట్లాంటాలో నివసిస్తున్నారు.

రచనలు:

రెండు ఆకాశాలు – ఈ మాట –జూలై, 1999

సాహితీలహరి – సంపాదకీయం, అమెరికా తెలుగు సంఘం(ఆటా) సహస్రాబ్ది సమావేశపు సావనీరు, 2000

అమెరికా కీలుబొమ్మ పదాలు (116) పద్యసంకలనం రచన మాసపత్రిక, 2004– 2005

స్నో స్టార్మ్ 2005లో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి ఉగాది కథలపోటీలో తృతీయ బహుమతి పొందిన కథ. అమెరికా తెలుగు కథానికా తొమ్మిదవ సంకలనం– 2006

అంతటా ఆమనిపాట, భువన విజయం, సాహిత్య కదంబం –1/2005

నేను మంచివాణ్ణి (కవిత) – ఈ మాట, మే, 2006

డొక్కా సీతమ్మ(పద్యకథ) అట్లాంటా ప్రాంత తెలుగు సంఘం తానా పత్రిక – 2008

రెండు ఆకాశాలు – ఈ మాట –జూలై, 1999

2.41. విప్లవ్ పుట్టా:

పూర్తిపేరు: పుట్టా విప్లవకుమార్

నివాసం: ఒక్లహూములో గత 15 ఏళ్ళుగా ఉంటున్నారు.

ఉద్యోగం: పట్టణ, ప్రాంతీయ వ్యవహారాలను అధ్యయనం చేయడం.

రచనలు:

కథలు:

1. మార్పు - జనవరి, 2003
2. ప్రయాణం - మార్చి, 2003
3. కబడ్డీ - మే, 2003
4. ఫోటో - జూలై, 2003
5. ప్రస్థానం - సెప్టెంబరు, 2003
6. ఆవిడ - నవంబరు, 2003
7. చెలగాటం - జనవరి, 2004
8. ఎడ్యుకేటెడ్ - మార్చి, 2004
9. వెన్నెలనవ్వింది - జూలై, 2004
10. ఎరువుదిగని సంజెలు - జూలై, 2004
11. నేరముశిక్ష - మే, 2005
12. కేసు - నవంబరు, 2005
13. ఫిష్ దట్ గాట్ అవే - మార్చి, 2006
14. ఎంగేజ్మేంట్ - మే, 2006
15. పేకాట - మే, 2007

కవితలు:

1. ప్రయాణం - మార్చి, 2003
2. బావిలో గిరక - మే, 2003

వ్యాసాలు:

తెలుగు సినిమా కొన్ని పోకడలు – నవంబరు, 2004

2.42. మహేష్ శనగల:

జననం: కృష్ణాజిల్లా విజయవాడలో జన్మించారు.

విద్యాభ్యాసం: జె.ఎన్.టి.యు, కాన్సాస్, టెక్సస్, హార్వర్డ్ విశ్వవిద్యాలయాల్లో చదివారు.

ఉద్యోగం: ఇండియానా రాష్ట్రంలోని బాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయంలో అర్కిటెక్చర్ విభాగానికి అధిపతిగా, ఇర్వింగ్ డిస్టింగ్విష్ట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. గత 18 సంవత్సరాలుగా అమెరికాలో వివిధ విశ్వవిద్యాలయాలు అలాగే ఆర్కిటెక్చర్ సంస్థలలో విధులు నిర్వర్తించారు. అసోసియేషన్ ఫర్ కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్ ఇన్ ఆర్కిటెక్చర్ అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులుగా రెండుసార్లు ఎన్ను కోబడ్డారు. వారు రూపొందించిన భవనాలు అంతర్జాతీయ పురస్కారాలు పొందాయి. కాశీనగరం దాని విశిష్టత, పురాణాలకు నగర రూపకల్పనకున్న సంబంధాల గురించి వారు చేసిన పరిశోధన అనేక పుస్తకాలలో ప్రచురితమయింది.

జాన్ హెల్మ్ అవార్డు పొందిన ఆ పరిశోధనా వ్యాసాన్ని వారు శివనారదుల మధ్య జరిగిన సంభాషణగా, కథారూపంగా రచించారు. ఎక్సిస్టెన్షియలిజం మాజిక్ రియలిజం దక్షిణామెరికా సాహిత్యంపై వారికి ప్రత్యేకమైన ఆసక్తి ఉంది.

రచనలు:

1. గుగ్గిళ్ళమ్మ గుడి – 2006 లో మొదట ప్రచురితమైనది ఈ కథకు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి ఉగాది పోటీలలో ప్రత్యేక బహుమతి వచ్చింది.
2. దేవతలు డైరెక్టుగా సేల్సు అన్న కథ సిలికానాంధ్రవారి సుజనరంజనిలో 2006 ప్రత్యేక సంచిక హాస్య మంజరిలో ప్రచురించారు.

2.43. అపర్ణ గునుపూడి మునుకుట్ల:

8999 పాతిక సంవత్సరాలుగా అమెరికాలోని ప్రస్తుతం పాలోఆల్టో కేలిఫోర్నియాలో నివసిస్తున్నారు. అపర్ణమునుకుట్ల గునుపూడి వృత్తికి రెవెన్యు మేనేజరుగా పని చేసినా, నాట్యం, సంగీతం,సాహిత్యం అంటే చాలా ఇష్టం. తన రచనల్లో ఎక్కువ సరదా కలిగించినవి నృత్య రూపకాలంటారు. పాటలు,కవితలతో పాటుగా ఈవిడ సుజన రంజనిలో అర్థ–అంతరార్థం అనే శీర్షికతో ఎన్నో కథలు రాసారు.

తల్లిదండ్రులు: మునుకుట్ల లక్ష్మీదేవి, వెంకటరామోజీరావు తనకి పరమ గురువు. భర్త పేరు సుబ్బారావు పిల్లలు అనుపమ,రంజనిలతో ఉంటారు.

ఉద్యోగం: పి.లి.ఎసైట్ కౌన్సిల్ కి అధికార వర్గ సభ్యులుగా పని చేసారు. భారతదేశంలో ఉత్తమ విద్యార్ధులకు ఆర్ధిక సహాయం అందించే నార్త్ సౌత్ ఫౌండేషన్ కి సహాయ సైనికులుగా చేస్తుంటారు. ఆగష్టు 2008లో గ్రాండ్ కేన్యన్ వెళ్ళి, క్రింద కోలరాడో నది వరకు దిగి పైకి వచ్చారు. బహుసాహసపరురాలుగాను, అత్యఆధ్యాత్మికంగాను ఉంటు అమితానందాన్ని, వినమ్రతను కలిగించిన మరువలేని ఆ అనుభవం అతి సుందరం, మహాత్మ్యం అంటారు.

రచనల సూచిక:

కథలు:

ఘర్షణ (జూలై, 1995, తానా సావనీర్)

ఇంటి కంటే కారు పదిలం (1996)

సుజన రంజనిలో కథలు:

పారాయణ ఆచరణ (1995), పెద్దవాళ్ళ మాటా, ఏకాశి దేవుడా కోటి దండాలు, ఎప్పటికెయ్యది, ప్రస్తుతం, కాల భైరవ కథనం, పరిచయ హస్తం, రావణ బ్రహ్మ, హృదయ కమలం, పంచేంద్రియముల పరమ శత్రువు, కొండలలో నెలకొన్న, ఉల్క వేదాంతం, గంగా, గౌరా, తులసి జగజ్జనని, చల్లా చెయ్యవే గొల్లభామా, ఏడుపాయల తల్లి, లక్ష్మణ రేఖ, భక్తి జ్ఞప్తి, బొమ్మల కొలువు పరధర్మ పరిగ్రహం, కళల నేర్రినా, ఏమని పొగడదు.

2.44. దీప్తి (గోర)కనుపర్తి:

జన్మస్థలం: తూర్పుగోదావరి జిల్లా మండపేటలో జన్మించారు.

చదువు: ఎమ్. యస్. సి లో బయోటెక్నాలజీ ఎ.యు. ఆంధ్రాయూనివర్సిటీ విశాఖపట్నంలో. బి. యస్. సి బయోకెమిస్ట్రీ కాకినాడలో చదివారు

వృత్తి: ఆసోసియేట్ సైన్టిస్ట్(associate scientist) Biogen Idec, Cembridge, MA, USA. **ప్రవృత్తి:** చిన్ననాటి నుంచి పుస్తకపఠనం నటనపట్ల ఆసక్తి, మక్కువ ఎక్కువ పలు అంతర కళాశాల పోటీలలో వకృత్వం, వ్యాసరచన అలాగే నటనలో పలు బహుమతులు గెలుపొందారు. కవితలు రాయడం, కథలు, నాటకాలకు కథనం రాయడం ఇష్టం ప్రస్తుత తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ అనుబంధ వివిధ కార్యక్రమాలలో ఇతర స్వచ్ఛంద సంస్థలలో భాగం పంచుకుంటున్నారు.

కుటుంబం: దీప్తిగారి అమ్మ డాక్టర్ విజయ్ బక్ష్ రచనా వ్యాసగం నాన్న సిద్ధార్థా బక్ష్ మానవతా విలువలు వీరిని చిన్ననాటి నుంచి బాగా ప్రభావితం చేసాయి. భర్త ఫిరోజ్ గోరా చిన్నారులు స్మేర, అమేయలతో వాల్ పోల్‌లో నివాసం.

కోరికలు రక్తపాత రహిత సమాజం – చిన్నారులు స్వేచ్ఛగా, నిర్భయంగా, ఉల్లాసంగా పెరగడానికి ఆరోగ్యకరమైన సమాజం ఉండాలని కోరుకుంటారు. బ్రతుకు – బ్రతకనివ్వు అని సామరస్యత చూపే సమాజాన్ని కోరుకుంటున్నారు.

స్ఫూర్తి తెలుగు భాష తీయదనాన్ని తరచి తరచి ఆస్వాదించడం దీప్తిగారికి చాలా ఇష్టం. అమెరికా వస్తూ పెట్టెనిండా వచ్చానని తెలుగునాడి పత్రికను తెలుగునాది అని వ్యవహరిస్తూ ఉండేదాన్ని అని చెప్పుకున్నారు.

తర్వాత కౌముది వెబ్ మాస పత్రిక చూసి పులకించిపోయి. అమెరికామెడీ కథలు వ్రాసే చిట్టెన్ రాజుగారి శైలి ఈమెను బాగా ఆ కట్టుకోవడం వల్ల ఆ ఉత్సాహంతో రాసిన కథే ఏ తీరుగనను చిన్న విషయాల నుంచి జీవిత గంభీర సమస్యల వరకు స్పృశిస్తూ వెలువడు కథనాలన్ని ఆమెకు ప్రేరణే. ఆమె విద్యార్థినిగా ఈ పయనం సాగిస్తున్నారు.

2.45. గిరిజాశంకర్ చింతపల్లి:

జననం: గుంటూరు జిల్లా, భీమిని పట్టంలో జన్మించారు. ఆంధ్ర దేశంలో పెరిగారు.

చదువు: గుంటూరు మెడికల్ కాలేజిలో చదివారు. బుచ్చిబాబుగారి కుమారుడిలాగా తనను గురించి చెప్పడానికేముంది.

కుమారుడు: ఒకబ్బాయి.

ప్రస్తుతం నివాసం: అమెరికాలో టెక్సాస్‌లో ఒక చిన్న పట్టణంలో Psychiatrist వాన ప్రస్థాశ్రమం.

రచనల సూచిక:

1. సుబ్బారావు రిటైరైపోలేదు(కథ) – ఆటా సావనీర్, 2000
2. భ్రమర గీతాలు (పద్యాలు) – తెలుగు భారతి, ఫిబ్రవరి, 2003
3. అద్వైత మకరందం కథ – తెలుగు జ్యోతి, జూలై, 2003
4. దయ్యాను భూతి కథ – తెలుగు జ్యోతి, ఫిబ్రవరి, 2008
5. తరం తరం కథ – ఆస్టిన్ తెలుగు పత్రిక, అక్టోబర్, 2002
6. టెక్సస్ తెలుగు సాహితీసదస్సులలో పలు ప్రసంగాలు ఇచ్చారు.

2.46. రామనాధ్ కందాళ:

విజయనగరం జిల్లాలో జన్మించారు. పుట్టి పెరిగింది విజయనగరంలోనే. ఇంటర్ వరకూ మారాజా కాలేజి తర్వాత బందరు, మద్రాసు, టెక్సాస్‌లో మిగిలిన చదువు కొనసాగింపు. ప్రస్తుతం షికాగోలో యునైటెడ్ ఎయిర్ లైన్స్‌లో తలకు మించిన పని. సంగీత సాహిత్యాల పట్ల ప్రధానంగా అనురక్తి, కొద్దిగా ప్రవేశం. తెలుగులో కొడవటి గంటి కుటుంబరావుని మించిన కథకుడు లేడని భేరికాడాండ డడాండ డాండ నినదమ్ముల జాండము నిండ మత్తు వేదండమునెక్కి చాటాలనేంత దురభిమానం. అమ్మ చిత్ర నీలపెట్టిన దద్ధ్యోదనం, వీరి నాన్న వేంకటాచార్యులుగారు ఇచ్చిన విద్యాధనం, భార్య కల్యాణి ఓర్పు, మిత్రుడు శ్యామగోపాల కృష్ణ ప్రోత్సాహం ప్రయోజకుణ్ణి చేసేయ్. పాప ప్రమితి అల్లరి జీవితంలో రంగు నింపుతోంది. సమతుల్యం గల జీవనం ఆశయం.

సాహిత్య పరిశ్రమ:

వంగూరి ఫౌండేషన్ వారు ఏటా నిర్వహించే కవితల పోటీల్లో మొదటి బహుమతికి ఎంపికైన కవితలు నాణెం – గోళం, విశ్వజనని విచారం.

కిరణ్ ప్రభగారి సంపాదకత్వంలో వచ్చిన సుజన రంజని, శ్రీ కౌముది వెబ్ పత్రికల్లో వారి ప్రోత్సాహంతో ప్రచురించబడిన శీర్శికలు నారిగాడి సోది, గుళికలు

జంపాల చౌదరిగారి సంపాదకత్వంలో వస్తున్న తెలుగునాడి పత్రికలో ప్రచురించబడ్డ కవిత “శిశిర గీతం” ఇంకా బోలెడు, కవితలు, పాటలు

2.47. తాటిపాముల మృత్యుంజయుడు:

జన్మస్థలం: వరంగల్లు జిల్లాలోని ఇనుగుర్తి గ్రామంలో జన్మించారు.

విద్యాభ్యాసం: హైస్కూలు ఇనుగుర్తి గ్రామంలో, ఉస్మానియాలో బి. ఇ సివిల్ ఇంజనీరు, యమ్. ఎస్ కంప్యూటర్స్. అమెరికాలో రెండు మాస్టర్ డిగ్రీలు చదివి గత పదేళ్ళుగా ఫైనాన్షియల్ సాఫ్ట్ వేర్ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ఇతని భార్య ఎలిమెంటరీ స్కూల్లో టీచరుగా పనిచేస్తుంది.

నివాసం: మిల్పిటస్, కాలిఫోర్నియా రాష్ట్రంలో నివాసం.

ఉద్యోగం: 6సం ఆంధ్రప్రదేశ్ రోడ్డు భవనాల శాఖ ఉన్నత ఉద్యోగం చేసారు. సాఫ్ట్ వేర్ రంగంలో ప్రాజెక్ట్ మేనేజరుగా సిలికాన్ వేలీలో పనిచేస్తున్నారు.

కుమారుడు: శ్రీదత్త

తాటిపాముల మృత్యుంజయుడు చక్కటి రచయిత సరళమైన శైలిలో సున్నితమైన విషయాలను మనసుకి హత్తుకునేలా చెప్పడంలో ప్రావీణ్యత సంపాదించారు. సిలికానాంధ్ర సంస్థలో క్రీయాశీలమైన పాత్ర వహించే మృత్యుంజయుడు ఇటీవల ప్రదర్శింపబడిన శ్రీ కృష్ణరాయబారం నాటకంలో భీముడి పాత్రపోషించి ప్రేక్షకుల ప్రశంసలందుకున్నారు.

రచనలు:

2006 సంవత్సరంలో సిలికానాంధ్ర – రచన సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కథల పోటీలో "అందమైన పువ్వు" కథకు ప్రత్యేక బహుమతి లభించింది. ఈ కథ జూలై 2007 రచన మాస పత్రికలో ప్రచురించబడింది.

2007 సంవత్సరంలో సుజన రంజని వెబ్ మాసపత్రికలో "నవ్వుల నదిలో" శీర్షికలో నెలనెలా ఒక హాస్య నాటకాన్ని రాశారు. ఈ నాటకాలను అమెరికాలో పలు తెలుగు సంస్థలు రంగస్థలం మీద ప్రదర్శించాయి.

2008 సంవత్సరంలో సుజన రంజని వెబ్ మాసపత్రికలో పరదేశి కథలు శీర్షికలో ప్రవాసాంధ్ర జీవన ఇతివృత్తాలతో నెలనెలా ఒక గల్పిక రాశారు.

సంవత్సరంలో సుజన రంజని ప్రత్యేక వార్షిక సంచికలు కుటుంబ కాదంబరి నూరేళ్ళ తెలుగు కథలకు సంపాదకునిగా పనిచేసారు. ప్రస్తుతం సుజన రంజని. వెబ్ మాసపత్రికకి సంపాదకునిగా పనిచేస్తున్నారు.

ఈ మాట, తెలుగు జ్యోతి మొదలగు వెబ్ మాసపత్రికల్లో కాలిఫోర్నియా సాహితీ సదస్సు ప్రత్యేక సంచికల్లో కొన్ని కథలు, కవితలు ప్రచురించబడ్డాయి.

వీడని బంధం – ఈ మాట నవంబరు, 2004 కవిత

ప్లీజ్ అర్థం చేసుకోండి – తానా, 2011

ఆర్ యూ రెడీ సెప్టెంబర్, 2010 – కథ

2.48. వెంకట హేమ:

పూర్తి పేరు: వెంకట హేమ

కలం పేరు: కలికి వి. హేమ

సొంత ఊరు: పొన్నమండ(కోనసీమ)

ఇష్టమైన రచయితలు: శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహం(సాక్షి) శ్రీ మధురాంతకం రాజారాం, శ్రీ శంకరమంచి సత్యం మొదలైనవారు.

హాబీలు: పుస్తక పఠనం, లలిత సంగీతం,లలిత కళలు

రచయిత గురించి:

డిగ్రీ తీసుకొన్నది ఫిజిక్సులో ఐనా, మొదటి నుండి ఉన్న మాతృభాషాభిమానంతో, 1970వ దశకంలో, కలికి అన్న కలం పేరుతో కథలు రాయడం మొదలయ్యింది. ఆ కథలు అప్పటి పత్రికలైన ఆంధ్రప్రభ, యువ మొదలైన వాటిలో ప్రచురించబడ్డాయి. ఆ తరువాత కారణాంతరాల వల్ల రచనా వ్యాసంగం ఆగిపోయినా మళ్ళీ 2006 లో ఆంధ్రభూమిలో ప్రచురించబడిన నవల "అన్నాచెల్లెలి గట్టు"తో మళ్ళీ రచనా ప్రస్థానం మొదలయిన సాగుతోంది.

రచనలు:

1. గడ్డిపువ్వు జనవరి, 2009–కవిత, 2. గోవిందా గోవిందా జూలై, 2009– కథ, 3. హంస గీతం సెప్టెంబర్, 2009 కవిత, 4. ఎవరి బిడ్డ ఇది నవంబరు, 2009 – కథ, 5. అటో యిటో మే, 2008– కథ, 6. అసమర్థులు నవంబరు, 2008 కథ.

2.49. భాస్కర్ పులికల్:

ఈయన 1986 లో రాయడం మొదలుపెట్టారు. ఈయన చిన్నచిన్న కథలు వారపత్రిక, మాసపత్రికలలో నిర్మలాదిత్య కలంపేరు మీద ప్రచురించారు. ఈయన 1998 అమెరికా వెళ్ళారు. అప్పటినుంచి భారతదేశ సంప్రదాయానుసారం కథలు రాస్తున్నారు. వంగూరి ఫౌండెషన్ వారు నిర్వహించిన కథల పోటీల్లో ఈయన రాసిన రెండు చిన్న కథలకు బహుమతులు పొందారు. అవి వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

చదువు:

ఈయన డిగ్రీపట్టా ఐ.ఐ.టి చెన్నైయ్ నుంచి సిన్సినాటి యూనివర్సిటీ ఆఫ్ లోవ, ఇండియాలో ఆర్.బి.ఐ లో పనిచేసారు. ప్రస్తుతం అమెరికాలోని పేరిజోన్ బిజినెస్ సంస్థలో పనిచేశారు.

భార్య: నిర్మల,

పిల్లలు: కుమారుడు ఆదిత్య. ఆదిత్య చదువు మెడిసిన్, లా చదువుతున్నారు లోవ యూనివర్సిటీలో.

రచనలు:

1. అడుగులోని అడుగువేసి – స్వాతి, మార్చి, 1986
2. సైబీరియల్ క్రేన్స్ – ఆంధ్రప్రభ, మే, 1986
3. ట్రాజెడి ఆఫ్ ఎర్రర్స్ – ఆంధ్రజ్యోతి, నవంబర్, 1986
4. పంచింగ్ బ్యాగ్ – ఆంధ్రప్రభ, ఫిబ్రవరి, 1990
5. నేను నావారు – ఆంధ్రప్రభ, ఫిబ్రవరి, 1990
6. గురువేనమః – ఆంధ్రప్రభ, ఫిబ్రవరి, 1991
7. కొవ్వొత్తి దీపం – ఆంధ్రప్రభ, జూన్, 1991
8. Indian Book of World Records (ఇంగ్లీషు –హింది) –విపుల ఆగష్టు, 1991
9. డాన్సింగ్ బీస్ – ఆంధ్రజ్యోతి, జనవరి, 1992
10. లోగుట్టు – విపుల, డిసెంబరు, 1992
11. అమన్లేరు బంద్యాచి – ఆంధ్రప్రభ, సెప్టెంబర్, 1993
12. ఎక్కడ నుంచి – అమెరికా తెలుగు కథానికా – 8 జూలై, 2004(ఆటా కథల పోటీల్లో బహుమతి)
13. సర్ ప్రైజ్ పార్టీ – అమెరికా తెలుగు కథానికా – 9 అక్టోబర్, 2006
14. రెస్టేరియా కథలు – స్వాన్ రివర్ – కౌముది, జూన్, 2007(వంగూరి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి)

2.50. ఆరి సీతారామయ్య:

జన్మస్థలం: ప్రకాశం జిల్లా తిమ్మనపాలెం.

చదువు: బయోకెమిస్ట్రీలో పి.హెచ్.డి చేశారు. ఓక్‌లాండ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్. ఇండియాటుడే వంటి పత్రికలలోను, అమెరికాలోని పత్రికలలోనూ తమ రచనలు ప్రచురిస్తుంటారు. కథలు, పరిశోధన వ్యాసాలను చారిత్రక దృక్పథంతో వ్రాస్తుంటారు. డెట్రాయిట్ సమీపంలో బ్లూమ్స్ ఫీల్డ్ లో భార్య ఉష, కుటుంబ సభ్యులతో నివాసం.

రచనలు:

1. రెండువారాల సెలవు(1997)
2. థాంక్స్ మామ్ (1998)
3. సావాసం సహవాసం–విపుల, (1999)
4. గట్టు తెగిన చెరువు – ఇండియాటుడే, (2000)
5. భూషణ్ సముద్రం – ఈ మాట, మార్చి, 2004 సమీక్షలు
6. మీకు మీరే – మార్చి, 2004 (కథ)
7. హైకూలు – మే, 2007 కవిత
8. కథ దేని గురించి – మార్చి, 2009 – వ్యాసాలు

2.51. తమ్మినేని యదుకులభూషణ్:

జన్మస్థలం: రాయలసీమలోని చారిత్రాత్మకస్థలం తాడిపత్రిలో జన్మించారు. కొన్నాళ్ళు సింగపూర్లో పనిచేశారు.

నివాసం: సోమర్ సెట్, న్యూజెర్సీలోని తమ ఎనిమిదవ యేడు నుండే కవిత్వం రాస్తున్నారు. నిశ్శబ్దంలోని నీ నవ్వులు అనే కవితా సంకలనం రాశారు. మరో రెండు కవితా సంకలనాలు, ఒక అనువాద సంకలనం, ఒక కథ సంకలనం, ఒక సాహిత్య విమర్శాసంకలనం ప్రచురించారు. అనేక అంతర్జాల, అచ్చు పత్రికలలో తమ రచనలు విరివిగా ప్రచురించారు.

ప్రవాసాంధ్ర రచయితగా, విమర్శకులుగా, కవిగా ప్రసిద్ధిపొందారు.

రచనలు:

కవితలు:

1. పీక –జూలై, 2001 కవితలు,2. శిశిరంలో చెట్టు –జూలై, 2001, 3. హైకూలు –జూలై, 2001, 4. హైకూలు – నవంబర్, 2001, 5. కోత – నవంబర్, 2001, 6. కంచిలో తామరలు – నవంబర్, 2001, 7. పొగలో – మార్చి, 2002, 8. హైకూలు – మే, 2002, 9. విశ్వ కవిత బ్రాడ్ స్కీ – జూలై, 2002, 10. నేను లేను –సెప్టెంబర్, 2002,11. రుబాయిలు – జనవరి, 2003,12. కలిశాం, నిశ్శబ్దంలో నీ నవ్వులు, 13. నే ఉంటున్నది ఈ ఇంట్లో నేనా – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 14. గాడిద అంతరాత్మ – నిశ్శబ్దంలో

నీ నవ్వులు,15. ఉపదేశం – నిశ్శబ్దంలో నీ నవ్వులు,16. సింగపూర్– నిశ్శబ్దంలో నీ నవ్వులు,17. అవశ్యం – నిశ్శబ్దంలో నీ నవ్వులు,19. సముద్రం నౌక – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 20. సంజీవదేవ్ – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 21. అగాధం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 22. అవ్యయం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 23. శీతాకాలం– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 24. చెట్టు బాలుడు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 25. రోజూ – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 26. నా చిన్నీ – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 27. ముందు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 28. ఒంటరి – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 29. ఆట – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 30. పూరకం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 31. ఉనికి– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 32. గుర్తుపట్ట గలవు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 33. అపార దర్శకం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 34. ప్రతీక్ష – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 35. దూరం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 36. భిక్షువు– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 37. మార్పు లేదు – దీపాన్ని చూస్తున్నా – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 38. అప్రాప్తం– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 39. వాణా – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 40. సాలీడు – నిశ్శబ్దంలో నీ నవ్వులు,

41. ఖాళీతనం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 42. పోగొట్టు కొన్నదేదీ తిరిగిరాదు, 43. నేనే – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 44. వృక్ష మానవం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 45. ముందూ వెనుక – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 46. ఎవరు చూస్తారు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 47. అనిత్యం– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 48. రెండు హైకూలు– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 49. తిరువనంతపురం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 50. నిఖార్సైన పద్యం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 51. పిదప – నిశ్శబ్దంలో నీ నవ్వులు 52. వెనుదిరిగి చూడకు – నిశ్శబ్దంలో నీ నవ్వులు,

53. నీషే– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 54. అభావం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 55. పాటగానికి – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 56. నిదురపో చిన్నీ – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 57. వేట – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 58. విలపించే ఖైదీ – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 59. సర్పనీతి – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 60. గడియారం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 61. మలబారు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 62.నీ ఆలోచనలు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 63. వాన్గో– నిశ్శబ్దంలో నీ నవ్వులు, 64. ఎవడు మనిషీ – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 65. చీకటిలో కారుకన్ను – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 66. తనలో తాను – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 67. తప్పటడుగు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 68. కాలశిల్పం – నిశ్శబ్దంలో నీ నవ్వులు విడిపించు, 69. ముసురు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 70. స్మృతి శకలం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 71.ముంబాయి – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 72. తప్పక వస్తాను – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 73. గమ్యం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 74. నిశ్శబ్దంలో నీ నవ్వులు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 75. విచిత్రాశ్వికుడు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 76. ఆలోచనకుడి మొదలు – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 77. చేవ్రాలు చేయలేను – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 78. గమనం – నిశ్శబ్దంలో నీ నవ్వులు, 79. తడిచేతులు చేయలేను–

నిశ్శబ్దంలో నీ నవ్వులు, 80. ప్రేమ - నిశ్శబ్దంలో నీ నవ్వులు, 81. నల్లటి జ్ఞాపకాన్ని.... - నిశ్శబ్దంలో నీ నవ్వులు, 82. ఎండ - నిశబ్దంలో నీ నవ్వులు, 83. పదార్థం- నిశ్శబ్దంలో నీ నవ్వులు, 84. శిశిరగీతం - మే, 2003, 85. నెమ్మదిగా నాట్యం - నవంబరు, 2003, 86. రామానుజం (1887 - 1920) - జనవరి, 2004, 87. పులికన్ను రక్తం - నవంబరు, 2004, 88. గతం - సెప్టెంబరు, 2005, 89. అరణ్య - మే, 2006, 90. మొలతాడు - సెప్టెంబరు, 2006, 91. సువర్ణ భూమిలో - నవంబర్, 2008, 92. సైగల్.. - మార్చి, 2014

కథలు:

1. ఒంటరి - నవంబరు, 2001
2. మార్పు - జనవరి, 2002
3. యాత్ర - మే, 2002
4. సముద్రం - మార్చి, 2002
5. ప్రయాణం - జూలై, 2002
6. పొలి - సెప్టెంబర్, 2002
7. స్పర్శ - మే, 2003

వ్యాసాలు:

1. కవిత్వ మీ మాంస - జనవరి, 2002
2. పుస్తకం ఎలా చదవాలి - జూలై, 2002
3. జయప్రభశబ్ద కవిత్వం - నవంబరు, 2002
4. ఆకురాలుకాలం మహెజబీన్ కవిత్వం ఒక విమర్శ - మే, 2002
5. అనువాదంలో మెలకువలు - మార్చి, 2003
6. విమర్శాదర్శము - జనవరి, 2004

5\. కొత్తకవులు కొన్ని సంగతులు - జనవరి, 2004

అనువాదాలు:

1. విశ్వకవిత – విస్లా జింబోస్కా – జూలై, 2001

2. విశ్వకవిత – ట్రంబుల్ స్టిక్నీ – నవంబర్, 2001

3. తోడు ...యుజీనియెమొంటాలే – మార్చి, 2002

5. విశ్వకవిత – రిల్కే – మే, 2002

6. విశ్వకవిత పాల్ సెలాన్ – జనవరి, 2003

7. విశ్వకవిత కవాఫి – మే, 2003

సమీక్షలు:

1. దీవి సుబ్బారావు – మాటన్నది జ్యోతిర్లింగం – మార్చి, 2002

2. వాడ్రేవు వీరలక్ష్మీదేవి ఆకులో ఆకునై – మార్చి, 2002

3. అఫ్సర్ వలస కల్పనా రెంటాల పినిపించే పదం – మే, 2002

ప్రకటనలు:

1. ఇంద్రాణికి ఇస్మాయిల్ అవార్డ్ – సెప్టెంబరు, 2005

2. Tree, My Guru " కు CP బ్రౌన్ పండిత పురస్కారం – జనవరి, 2008

3. 2008 బ్రౌన్ పురస్కారం, ఇస్మాయిల్ అవార్డు – నవంబర్, 2008

4. 2009 బ్రౌన్ పురస్కారం, ఇస్మాయిల్ అవార్డు – నవంబర్, 2009

2.52. శ్యామలదేవి దశిక:

జననం: తూర్పుగోదావరి జిల్లాలోని రామచంద్రపురంలో జన్మించారు. పెరిగింది బాపట్ల దగ్గర ఉన్న చెరుకూరు అనే చిన్న పల్లెటూరు. ఉభయభాషా ప్రవీణులైన ఆమె నాన్నగారు వేటపాలెంలో లైబ్రేరియన్‌గా, తెలుగు పండిట్‌గా తర్వాత సంస్కృతంలో ఉపాధ్యాయునిగా పనిచేసే రోజుల్లో తనకు ఎంతో ఇష్టమైన శ్యామలా దండకాన్ని పిల్లలకు నేర్పేవారుట అందుకే ఆమెకు శ్యామలాదేవి అని పేరు పెట్టారని ఇప్పటికి చెప్తూవుంటారట.

చదువు: చదువు సంస్కారం అబ్బాయంటే దానికి కారణం వీరి అమ్మే, 1971లో హైస్కూలు తర్వాత హైదరాబాదులో రెడ్డి ఉమెన్స్ కాలేజిలో ఇంటరు. బి. ఏ. చేశారు.

వివాహం: రామకృష్ణగారితో 1975లో వివాహం జరిగింది. 76 నుంచి న్యూజెర్సీలో నివాసం. ఆమె భర్త ఇక్కడి హాస్పటల్‌లో న్యూక్లియర్ మెడికల్ డిపార్టమెంటుకు చీఫ్ టెక్నాలజీస్టు రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్‌గా పనిచేశారు.

పిల్లలు: శ్యామలగారి అమ్మాయి పేరు జ్యోతి. పబ్లిక్ హెల్త్‌లో మాస్టర్స్ చేసింది. పెళ్లి తర్వాత లాంగ్ ఐలాండ్‌లో స్థిరపడింది.

1977 నుంచి 2007 వరకు ఈమె హెల్త్ రికార్డ్ ఎనలిస్టుగా తర్వాత క్లినికల్ సర్విస్ రిప్రెజెంటిటివ్ న్యూజెర్సీ మెడికల్ స్కూలులో పనిచేసారు. 30 ఏళ్ళుగా చేసిన ఉద్యోగం ఆమెకు ఆత్మ విశ్వాసంతో పాటు ఎంతో తృప్తిని, ఆనందాన్ని ఇచ్చింది. 2004 నుంచి భావరాజుమూర్తిగారి ఆధ్వర్యంలో నడుస్తున్న తెలుగు జ్యోతికి అసోసియేట్ ఎడిటర్‌గా ఉంటున్నారు. ఈమెకు ప్రవాసాంధ్రుల జీవితాల్ని ప్రతిబింబించే కథలంటే ఇష్టం. పురాణం వారి శైలన్నా, వారి హాస్యమన్నా ఆమెకు చాలా ఇష్టం. ఈమె అభిమాన రచయిత్రి మాలతీచందూర్. భానుమతి అత్తగారి కథలంటే చాలా ఇష్టం.

ఉద్యోగం:

ఈమె జీవితంలో మరువలేని సంఘటనంటే 1993లో ఉద్యోగం చేస్తున్న చోటుకే ప్రెసిడెంట్ బిల్ క్లింటన్ రావడం. వీరి ఉపన్యాసాన్ని దగ్గరగా ఉండి వినడమే కాకుండా చివరకు ఆయన దగ్గరకు వెళ్ళి హలో చెప్పినప్పుడు ఆయన నవ్వుతూ ఈమెకు షేక్ హెండ్ ఇవ్వటం.

రచనలు:

1. నిరాశ – ఏప్రిల్, 1992
2. అమెరికా అనుభవాలు –ఆగష్టు,1994
3. ఆరోజులే వేరు – జూలై, 1995
4. మార్పు – తెలుగుజ్యోతి – డిసెంబర్, 2000
5. సిరి – చుక్క – అమెరికా తెలుగు కథానికా – 3, 1995

పుస్తకాలు:

అమెరికా ఇల్లాలు ముచ్చట్లు – కథా సంపుటి, అక్టోబర్, 2010

2.53. డాక్టర్ దారా సురేంద్ర:

జననం: తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో జన్మించారు.

చదువు: ఇంటర్ తర్వాత బాపట్లలో వ్యవసాయ బి.యస్. సి, పి. జి యమ్.ఎస్. సి చదివారు. అమెరికాకి Entomologyలో పి. హెచ్. డి కోసం వెళ్లారు. దీని తర్వాత ఆఫ్రికాలోని ఒక అంతర్జాతీయ పరిశోధనా సంస్థలో పనిచేసి కెనడాకి వెళ్ళారు. అక్కడ Post - Graduate diploma in Applied information Technology చేశారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో పరిశోధకులుగా పనిచేస్తున్నారు. కళాశాల రోజుల నుంచీ కవితలూ, పాటలూ, కథలు రాయటం మొదలు పెట్టారు. రెండు, మూడు నాటికలు కూడా రాసారు. ఈయనకు తెలుగంటే చాలా మక్కువ. స్థానికంగా పిల్లలకు చిన్మయ మిషన్‌లో తెలుగు పాఠాలు చెప్తారు. ఒక తెలుగు సంస్థను ప్రారంభించి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి తెలుగనే ప్రాతిపదికన పండుగలు జరుపుకోవాలని ప్రయత్నిస్తున్నారు. స్థానిక ఆంగ్ల దిన పత్రికలో freelance Journalid list గా కొన్ని వ్యాసాలు రాశారు.

కుటుంబం: భార్య పేరు సుధ, పిల్లలు ఇద్దరు కుమారుడు సుమంత్, కూతురు సుచిత్ర

నివాసం: బేకర్స్ ఫీల్డ్‌లో నివసిస్తున్నారు.

ఉద్యోగం: యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా వారి వ్యవసాయంలో, సహజ వనరుల విభాగంలో కీటక శాస్త్ర నిపుణుడిగా ఉద్యోగం. తాను స్థాపించిన లాఫ్ టులివ్ అనే సంస్థ ద్వారా సంతోషంగా జీవించడం గురించి బోధిస్తారు. ఆంధ్రాంగ్ల భాషల్లో స్టాండ్ ఆఫ్ కామెడీ ప్రదర్శనలిస్తారు. తెలుగు పిల్లలకు మాతృభాషను నేర్పించడం, చిత్రలేఖనం, పాత్రికేయుడిగా వార్తా వ్యాసాలకు రాయడం మొదలైనవి ఇతర వ్యాపకాలు.

రచనలు:

1. పాట తెలుగు సోదరా – అమెరికాలో ఈ మాట – 2008, ఆటా సావనీర్ (ఆటా పాటల పోటిలో మొదటి బహుమతి)
2. పడవపాట – రచన, నవంబర్, 2004, సుజనరంజని, ఏప్రిల్, 2005 (ప్రత్యేక సంచిక)

కథలు:

1. పరివర్తన – ఆంధ్రజ్యోతి ఆదివారం, డిసెంబరు, 2007. వెన్నెల్లో హరివిల్లు – మార్చి, 2008
2. అతని నవ్వు – సిలికానాంధ్ర ఎ. సి. ఎఫ్. సావనీర్, కుటుంబ కదంబం, అక్టోబర్, 2007

3. ద్వంధ ప్రవృత్తి – అమెరికా భారతి, 2007 (ఆటా కథల పోటీలలో రెండవ బహుమతి)

4. బేతాళ కథ – అమెరికా భారతి, 2007

5. సంభవామి యుగే యుగే – ఆంధ్రజ్యోతి, ఆదివారం, జూలై, 2007 – వెన్నెల్లో హరివిల్లు, మార్చి, 2008

6. రాయంచ – రచన, మార్చి, ఏప్రిల్, 2007

7. వేలు కోసిన కత్తి – కౌముది, ఫిబ్రవరి, 2007

8. తర్జుమాలో తికమకలు – హాస్యమంజరి ప్రత్యేక సంచిక 2008, సిలికానాంధ్ర ఎ. సి. ఎఫ్.

9. ఈ పాపం ఎవరిది, 2006

10. మొక్కు – రచన, నవంబర్, 2005

11. రాయంచ – కథాభారతి ప్రత్యేక సంచిక, 2005, సిలికానాంధ్ర ఎ.సి. ఎఫ్(ప్రత్యేక బహుమతి)

12. దొరబాబు దూరదర్శని – సుజనరంజనిలో అమెరికా తెలుగు కథానిక, ఆగస్టు 2005

13. ద స్టోరీ ఆఫ్ ఇంగ్లీష్ క్రికెట్ – రచన, మార్చి 2005(కథాపీఠం), కథావాహిని, 2006

14. ఈ పాపం ఎవరిది – ఈ మాట 2006

కవితలు:

1. పర్యావశానం – సుజనరంజని, జూన్, 2007

2. అనర్గళం – అమెరికా భారతి, 2007

3. దూరం – సుజనరంజని, జూలై, 2007

4. నా తోనే ఉంటుంది, 2006

5. ప్రవాస భారతం – సుజనరంజని, మే, 2005

వ్యాసాలు:

1. మా ఊరంటే నాకిష్టం – సుజనరంజని, మే 2007

2. అలుసవుతోన్న అమ్మ భాష, 2006

3. తెలుగు సినిమాని పీడిస్తున్న మహమ్మారి – గ్రేట్ ఆంధ్ర, ఆగస్టు 2006

4. నిజమైన హెర్(జాకిచాన్) – గ్రేట్ ఆంధ్ర, అగస్టు, 2006

5. ప్రకృతి పురుషుడు – ఆంధ్రప్రభ, అక్టోబర్, 2005

6. అమెరికాలో వస్త్రధారణ – ఆంధ్రప్రభ, అక్టోబర్, 2005

2.54. డాక్టర్ సుదర్శన్ రాజు:

జననం: సుదర్శన్ రాజు తూర్పుగోదావరి దుర్గాడలో జన్మించారు.

చదువు: కాకినాడలో బి. ఎస్సీ, ఆగ్రాలో ఎమ్మెస్సీ,

ఉద్యోగం: హైదరాబాదులో జెనిటిసిస్ట్‌గా పనిచేసి, ప్రస్తుత కెనడాలోని టొరంటో యార్క్ యూనివర్సిటీ నుండి సీనియర్ సైంటిస్ట్‌గా రిటైరైనారు.

నివాసం: కెనడాలోని టొరంటో సమీపంలో నార్త్ యార్క్‌లో భార్య యశోదారాజ్‌తో కలిసి నివసిస్తున్నారు.

అభిరుచులు: వందకు పైగా పరిశోధన వ్యాసాలు రాసారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అనే గ్రంథం పబ్లిష్ చేసారు. ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, రచన, తానా పత్రిక, తెలుగుజ్యోతిలలో అనేక కథలు, గేయాలు, వ్యాసాలు ప్రచురించారు. తన రచనా వ్యాసాంగానికి సూర్తి శ్రీ నార్లవేంకటేశ్వరరావుగారని అంటారు.

2.55. ఉమ ఇయుణ్ణి:

అసలు పేరు: ఉమ రామానుజం. పెళ్ళికాక ముందు ఉమ సగరం.

జననం: తూర్పు గోదావరి జిల్లా, కాకినాడలో ఆగస్టు 10 వ తేదిన జన్మించారు.

తల్లిదండ్రులు: సగరం కాశీపతిరావు, వెంకట రమణమ్మగార్లు.

విద్యాభ్యాసం: 1నుంచి 6 వరకు మధిరలో ఖమ్మంమెట్టు, 7 నుంచి ఇంటర్ వరకు మాడపాటి హనుమంతరావు గారి స్కూలులో, ఎమ్.బి.బి. స్. అక్కడే ఈ.ఎన్.టి, ఎమ్. ఎస్. డి. ఎల్. ఒ లో ఉస్మానియా మెడికల్ కాలేజిలో చదివి పట్టా పొందారు. అమెరికా 1976లో వెళ్ళారు. అమెరికాలో ఐదు సంవత్సరాలు ఇ. ఎన్. టిలో ట్రైనింగ్ చెయ్యవలసి వచ్చింది.

వివాహం: 1974లో డా: రామానుజం గారితో వివాహం జరిగింది. రామానుజం 1975లో అమెరికా వెళ్ళారు.

ప్రస్తుత నివాసం: ఫ్లోరిడాలో.

రచనలు:

1. కళావాణి కన్నీటితో కొలవకు – వెండిపూలు, 1972–73
2. ఇలా అవుతుందనుకోలేదు – మొదటి కథ (కౌముది. వెబ్)
3. ఆత్మ నివేదన (మొదటి కవిత) – మానవత అనే వక్తృత్వ సాహిత్య కళాసమితి ద్వారా కవితాసంకలనంలో ప్రచురించారు.
4. వెండిపూలు (రెండవ కవిత)
5. అమెరికాలో అస్తిత్వం(కథ)
6. గతపుగాధలు – ఆంధ్రభూమి, అక్టోబరు, 2008
7. పాద పూజ – ప్రియదత్తా(చెన్నై)
8. మాతృదేవోభవ – కౌముది, మార్చి, 2008
9. అమ్మలూ ఎందుకాపరుగు – తెలుగు వాణి, ఏప్రిల్, 2007
10. ఆత్మార్పణ – కవిత పేరు మానవత
11. శ్రీకారముల స్వాతి ముత్యాలు – 2005
12. తలిరాకులు – 2005
13. గాలి పల్లకి – 2005
14. తుహిన కణాలు – 2005
15. స్మృతిపథంలో కాకినాడ –2000

పాటలు:

1. పౌలస్త్య ప్రభావం డాన్స్ బాలెట్ హైదరాబాదులో
2. రసమయం రసమయం – కూచిపూడి డాన్స్ బాలెట్ – డిల్లీ 2005, 2006
3. సీత చరితం భరతనాట్యం, – వాసింగ్ టన్ డిసి, 2006
4. గణేష్యం నమహ – భరతనాట్యం 2006
5. నిహారికా కూచిపూడి డాన్స్ బాలెట్ – హైదరాబాదు, జనవరి, 2009
6. చిన్నారి బాలకృష్ణ – డి.వి.డి తెలుగులో టోని ఆర్క్

హిందీ పాటలు:

Fram Prince to……story of Buddha

Dance ballet by Shakti Dance Company, Calif 2004

Rati vilaap Dance ballet in Tallahassee, Clearwater, Jacksonville, Fl 2005

సంస్కృతం:

1. సమార్పయామి – నవవిధ భక్తి డాన్స్ – 2004
2. సప్తస్వరఝరి – భరతనాట్యం, 2006

ఇంగ్లీషు నవలలు:

1. I want my son back - A mother"s cry -nov 2005
2. My child poem in the international Library of poetry

A feeling Unknown poem

3. Where do we beling? A mother"s cry continues 2012 లో అమెరికాలో ప్రచురించబడింది.

ఆడియో సి. డి. స్:

1. హరివిల్లు – శ్రీమతి ఎస్. జానకీ, జి. శ్రీనివాస్
2. వేణు రవాలు – శ్రీమతి వేదవతి ప్రభాకర్ రావు
3. రతీ విలాపం – జి. వి. ప్రభాకర్ &బృందం
4. యద సొదలు – ఎం.ఆర్.కె ప్రభాకర్
5. శివపాద కింకిణులు – ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం, జి. బాలకృష్ణ ప్రసాద్, రామాచారి & సురేఖామూర్తి
6. సమార్పయామి (సంస్కృత) – డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ
7. శ్రీకరం– శుభకరం – శ్రీమతి వెంపటి శ్రీవల్లీ శర్మ, జనవరి 2009

పుస్తకాలు:

1. తుహిన కణాలు – కవితా సంపుటి, (ఉమగారి అమ్మ 80వ పుట్టిన రోజుకి బహుమతిగా 2001 లో మొదటి ప్రచురణ

2. గాలి పల్లకి – కవితా సంపుటి 2003

3. తలిరాకులు – కవితలు, శ్రీ కరములు స్వాతి ముత్యాలు (రెండు సంవత్సరాల కొకసారి నృత్యనాటికలు ఆవిష్కరించబడ్డాయి)

4. నీహారిక – హిందీ నృత్యనాటిక ఫ్లోరిడాలో ప్రదర్శించారు

5. రతివిలాస్ హిందీ నృత్య నాటిక

6. నీహారిక – కూచిపూడి నృత్యనాటిక (రవీంద్ర భారతిలో ప్రదర్శించారు)

7. పౌలస్త్య పరాభవం – కూచిపూడి నృత్యనాటిక (త్యాగరాజగాన సభలో ప్రదర్శించారు)

బహుమతులు:

వంగూరి ఫౌండేషన్ వారి ఉగాది కవితల పోటీల్లో రెండుసార్లు బహుమతి పొందడం జరిగింది.

2010 లో Motherscry అని ఒక స్వచ్ఛంద సంస్థ స్థాపించి, మానసిక వ్యాధులున్న కుటుంబాలకు స్నేహాన్ని, సానుభూతిని, వ్యాధి గురించి గుర్తింపు కోసం విద్యా వైజ్ఞానిక రంగాల్లో నిష్ణాతులతో ఉపన్యాసాలు ఇప్పించడమే కాక ఆర్థిక వనరులకోసమే ఆంగ్ల నాటికలు రాసి ప్రదర్శించడం కూడా చేస్తున్నారు. దీనికి ఎంతోమంది సహృదయుల సహకారం లభించడం ముదావహం.

2.56. ఇందిరాప్రియదర్శిని మాలెంపాటి:

గుంటూరు మెడికల్ కాలేజి నుంచి పట్టభద్రులై, గైనకాలజీ ఆబ్ స్టెట్రిక్స్‌లో ఎం.డి చేసిన ఇందిర భర్త డా: శ్రీహరిగారితో కలిసి 1969 లో అమెరికా వచ్చారు. 32 ఏళ్ళు ప్రాక్టీసు తర్వాత ప్రస్తుతం అట్లాంటాలో నివాసం. తెలుగు హిందిలో అనేక ఆలిండియా రేడియా డ్రామాలలో పాల్గొన్న వీరికి చదవడం, కథలు రాయటం, ప్రయాణాలు చేయటం, తమ మనుషులతో ఆనందంగా గడపడం చాలా ఇష్టం

రచనలు:

1. మాఘ మాసం వచ్చింది(కథ) – ఈ మాట, 2006

2.57. కాశీనాధుని రాధ:

పూర్వం ఎప్పుడో ఇండియాలో ఉండగా కాలేజీలో తెలుగు పాఠలు చెప్పడం. గతపదేళ్ళుగా చేస్తున్న పనులు వాలంటీరు చేయడం. చిన్న పిల్లలకి తెలుగు పాఠాలు చెప్పడం, అప్పుడప్పుడు తెలుగుజ్యోతికి

కథలలాంటివి రాయడం. రచనలనే పేరుతో చేసే ప్రయోగాలని ఓపిగ్గా విని భరించే శ్రీవారు సాంబశివరావు. అమ్మాయి మాధవిలతోను, అబ్బాయి శరత్ తోను డోవర్ న్యూజెర్సీలో నివాసం.

2.58. చల్లా సత్యవతి:

జన్మస్థలం: సత్యవతి గారు దొడ్డవరం, తూర్పుగోదావరి జిల్లాలో జన్మించారు.

చదువు: తుని రాజావారి హైస్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తి చేశారు.

తండ్రి పేరు: తుని ఎస్టేటు దివాను

భర్త పేరు: చల్లా సీతారామచంద్రంగారు. కాకినాడ వాస్తవ్యులు.

కుమారులు: ఇద్దరు

కుమార్తెలు: నలుగురు

1983 లో ఉద్యోగ విరమణానంతరం అమెరికాలో ఉంటున్నారు. శాస్త్రీయ కర్ణాటక సంగీతమన్నా, సాహిత్యమన్నా, ఎనలేని మక్కువ, తన అనుభవాలను, ఆశయాలను కథలుగా, వ్యాసాలుగా రాస్తూ సాహిత్యరంగంలో యధాశక్తి కృషి చేస్తున్నారు.

2.59. మంగళ కందూర్:

జన్మస్థలం: కర్ణాటకలోని బళ్లారిలో పుట్టి పెరిగారు.

పిల్లలు: ఇద్దరు

వివాహానంతరం ఆంధ్రకు తరలివచ్చారు. ఇండియాలోనూ, బయట విస్తృతంగా సంచారం చేసారు. ఆ అనుభవాలు ఈమె రచనల్లో కనిపిస్తాయి. విస్తృతంగా ఇండియాలో, అమెరికాలో రచనలు చేసారు. సుప్రసిద్ధ రచయిత్రి మాలతీ చందూర్‌కు ఆప్తమిత్రురాలే కాక, ఆమెతో కలసి అనేక సాహిత్య కార్యక్రమాలలో (వ్యాసంగాలలో) పాలుపంచుకున్నారు. అనేక కథాసంకలనాలు, వ్యాసాలు, కళావృత్తుల గురించి, సమకాలీన అంశాల గురించి ప్రచురించారు. కుమార్తె సుజాత, కుటుంబంతో విస్కాన్సిస్ లోని ఫాండ్ – డ్యు–లాక్ అనేచోట నివాసం.

రచనలు:

1. అల్టిమేటమ్ – 5వ ఆటా సావనీర్, 1998
2. ఎవరికోసం బతకాలి – 13వ తానా సావనీర్, ఫిలడెల్ఫియా 2001

2.60. విశ్వనాథ్ వడ్లమాని:

వృత్తిరీత్యా కంప్యూటర్ నిపుణులు. మా ఊరిమాట (ఇంద్రధనుష్) సంపాదకులు. కథలు, వ్యాసాలు రాస్తుంటారు. భార్య ఉష, కుటుంబ సభ్యులతో జార్జియా, అట్లాంటాలో నివాసం.

2.61. డాక్టర్ వైదేహి శశిధర్:

జన్మస్థలం: గుంటూరు జిల్లా నరసరావుపేటలో జన్మించారు.

విద్యాభ్యాసం: విశాఖపట్నం, ఆంధ్రామెడికల్ కాలేజిలో మెడికల్ చదివారు.

కుటుంబం: భర్తపేరు సత్యశశిధర్, మోర్గన్ స్టాన్లీ, న్యూయార్క్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు.

పిల్లలు: యామిని, జాహ్నవిలు

నివాసం: న్యూజెర్సీలో

ఉద్యోగం: ఫ్యామిలీ ఫిజిషియన్, ఫ్రీహోల్డ్, న్యూజెర్సీ.

అభిరుచులు: సంగీతం, సాహిత్యం, ముఖ్యంగా కవిత్వమంటే ఇష్టం. అభిమాన కవి తిలక్.

రచనలు:

కవితలు:

1. నేను (1988) – ఆలిండియా రేడియో విశాఖపట్నంలో ప్రసారం –1991
2. సంధ్య (1989) – ఆలిండియా రేడియో విశాఖపట్నంలో ప్రసారం –1991
3. ఓ సాయంత్రం (1989) – ఆంధ్రప్రభ వీక్లీ, ఏప్రిల్, 1991
4. నిరీక్షణ (1990) – సుజనరంజని వెబ్ మాగజైన్, సెప్టెంబర్, 2006
5. నా పాటలు (1990) – కౌముది వెబ్ మాగజైన్, మే, 2007.
6. నిద్ర (1991) – ఈ మాట వెబ్ మాగజైన్, మే, 2007.
7. నేరేడు చెట్టు (1991) – ఆంధ్రజ్యోతి వీక్లీ, ఈ వారం కవిత శీర్షిక, ఏప్రిల్, 1991
8. వేసవిలో ఓ రోజు (1991) – తెలుగు జ్యోతి సాహితీ పత్రిక, జూలై – ఆగష్టు, 2006
9. స్వప్న పేటిక (1991)– తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, సెప్టెంబర్– ఆక్టోబర్, 2005
10. నిద్రితనగరం (1991)– ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక, 1992
11. రంగుల ప్రవాహం (1992) – ఈ మాట వెబ్ మాగజైన్, మే, 2002

12. వర్గంలో విశాఖ (1993) – సుజనరంజని వెబ్ మాగజైన్, డిసెంబర్, 2006

13. గుల్మొహర్ (1993)–) – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై, 2002

14. అంధగీతం (1993) – ప్రజాకళ వెబ్ మాగజైన్, డిసెంబర్, 2006

15. నీవు లేనప్పుడుల్లా (1994) – సాహితీ శంప కవితా సంకలనం, 1999– 2000

16. నిశాగమనం (1994)– తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, మే–జూన్ 2005

17. ప్రతి ఉగాదికీ (1995)– ఆలిండియా రేడియా ఉగాది కవిసమ్మేళనం(1995)లో, తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, 2006

18. జ్ఞాపకాలు (1996) – సాహితీ శంప కవితాసంకలనంలో

19. రైలు ప్రయాణంలో (1998) – ఈ మాట వెబ్ మాగజైన్, సెప్టెంబర్, 2006

20. ప్రవాసంలోవాన (1999) వంగూరి ఫౌండేషన్ వారి ఉగాది –2006 పోటీలలో ద్వితీయ బహుమతి పొందిన కవిత, సుజనరంజని వెబ్ మాగజైన్, జూలై, 2006

21. అమెరికాలో వసంతం (2000) – ఉత్తర అమెరికా నాలుగవ తెలుగు సాహిత్య సదస్సు – 2004లో చదివిన కవిత, తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, సెప్టెంబర్ – అక్టోబర్, 2004

22. మంచులో తడిసిన ఉదయం – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై, (2001)

23. రంగుల నిద్ర ప్రవాహం – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై, (2001)

24. ఆగమనం – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై, (2002)

25. వచన కవిత్వంలో తిలక్ – ఉత్తర అమెరికా నాలుగవ తెలుగు సాహిత్య సదస్సు – 2004లో చేసిన ప్రసంగం, తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, సెప్టెంబర్ – అక్టోబర్, 2004

26. నీవు ఊరెళ్ళినపుడు – తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, నవంబర్ – డిసంబర్, 2005

27. ఆలోచనలు – తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, (2005)

28. వర్షాగమనం – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై, (2006)

29. వేసవిరోజులు – తెలుగునాడి, (2007)

30. నా జ్ఞాపకాలలో ఉగాది – తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, మార్చి – ఏప్రిల్, (2007)

31. పునశ్చరణం – ఈ మాట వెబ్ మాగజైన్, మార్చి, (2007)

32. నిశ్శబ్దం నీకూ నాకు మధ్య – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై(2006)మార్చి, 2008

33. ఏటివడ్డున (2007) – ఈ మాట వెబ్ మాగజైన్, సెప్టెంబర్, (2008)

34. కవిత్వీకరణ (2007) – తెలుగుజ్యోతి సాహితీ పత్రిక, జూలై – ఆగస్టు, 2008

35. వర్షానంతరం – ఈ మాట వెబ్ మాగజైన్, జనవరి, (2007)

36. కవితావిర్భావం – ఈ మాట వెబ్ మాగజైన్, మే, (2010)

37. పరిశోషణం – ఈ మాట వెబ్ మాగజైన్, నవంబర్, (2010)

38. రీ యూనియన్ – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై, (2011) – తానా 2011

39. మల్లె అంటు – ఈ మాట వెబ్ మాగజైన్, నవంబర్, (2011)

40. ఉరి కథ నచ్చిన కారణం – ఈ మాట వెబ్ మాగజైన్, జనవరి, (2012)

41. తేనీటి సమయం – ఈ మాట వెబ్ మాగజైన్, మే, (2012)

42. స్మృతి – ఈ మాట వెబ్ మాగజైన్, జూలై, (2012)

43. తుఫాను ముగిసింది – ఈ మాట వెబ్ మాగజైన్, జనవరి, (2013)

44. మాటలు – ఈ మాట వెబ్ మాగజైన్, మార్చి, (2014)

2.62. కనకదుర్గ ఎర్రమిల్లి:

జననం: రాజమండ్రిలో జన్మించారు.

చదువు: ఎమ్.యస్.కంప్యూటర్స్ సైన్స్ అమెరికాలోనూ, పి.హెచ్.డి ఆంథ్రోపాలజీనూ చేశారు.

నివాసం: అట్లాంటా సమీపంలో డ్యుల్యుడ్లో నివసిస్తున్నారు.

భర్తపేరు: జయరామ్

పిల్లలు: రాధ

ఉద్యోగం: కంప్యూటర్ ప్రోగ్రామర్గా పనిచేస్తున్నారు.

అభిరుచులు: రంగస్థల కళాకారిణిగా, విశ్లేషకురాలుగా పేరు పొందిన రచయిత్రి.

రచనలు:

1. కుక్క కాటుకు చెప్పుదెబ్బ – ఇంద్ర ధనుస్సు,తానా, జనవరి 1997.

2. మంచి కాలం ముందు ముందు – అమెరికా తెలుగు కథానిక – 4వ సంకలనం, వంగూరి ఫౌండేషన్ (1997)

3. జీవిత చక్రం – అమెరికా తెలుగు కథానిక –6వ సంకలనం, వంగూరి ఫౌండేషన్(2000)

2.63. శారదపూర్ణ శొంఠి:

సంస్కృతాంధ్రాలలో పండితులు, రచయిత్రి, కవయిత్రి, గాయని, "బ్రహ్మి" సాంస్కృతిక పత్రికకు సంపాదకులు అయిన డాక్టర్ శారదపూర్ణ శొంఠి గారు తెలుగు సంస్కృతి, భారతీయ కళ, తత్వశాస్త్రం పట్ల గాఢమైన అనురక్తి కలవారు. భారతదేశంలో అమెరికాలో సంగీత, సాహిత్య, విద్యా రంగాలలో అనేక పురస్కారాలు పొందిన ఈ "సంగీత కళాప్రపూర్ణ" స్వీయ కవితా సంకలనాలు ప్రచురించారు. వివిధ విషయాలపై థీసిస్‌లు, అనువాదాలు, ఇతర రచనలు ప్రచురించారు. భర్త డాక్టర్ శొంఠి శ్రీరాంతో కలిసి చికాగోలో నివాసం.

రచనలు:

1. నీతి సాహసి
2. వాగ్గేయకార వైభవం,
3. మేఘదూతం
4. తాళ్ళపాక అన్నమాచార్యుని సంగీతం
5. నృత్య కళాభిజ్ఞత
6. శరజ్ఝరి
7. ఉన్మనివేష్టతో మనివేష్టి
8. వాగాంభృణి
9. తెలుగు బోధిని
10. ప్రతీచి లేఖలు తత్వమసి అనువాదం,
11. శరన్నీకవనం

ఇలా అనేక రచనలు, కథలు, కవితలు, వ్యాసాలు రాశారు.

3. అమెరికా తెలుగు కథలు- సామాజికాంశాలు

నిత్యం వ్యవహారంలో "సమాజం" అనే పదానికి కొందరు వ్యక్తులు సమూహం అనే అర్థాన్నిచ్చారు. కాని సామాజిక మానవశాస్త్రం దృష్టిలో కేవలం వ్యక్తుల సమూహాన్ని సమాజంగా చెప్పలేం. వ్యక్తుల మధ్య సామాజిక సంబంధాలున్న పరస్పర చర్యల సమూహాన్ని సమాజమని చెప్పవచ్చు. సమాజాన్ని తెలుసుకోవాలంటే రెండు ప్రధాన అంశాలను దృష్టిలో పెట్టుకోవల్సి వస్తుంది. అవి 1. నిర్మితి (Structure) 2. ప్రకార్యాలు(Functions). నిర్మితి దృష్ట్యా చూసినట్లయితే సమాజానికి కొన్ని సమూహాలు, సముదాయాలు, సంస్థలు, సమితులు ఉంటాయి. వీటన్నింటికి వేర్వేరు ప్రకార్యాలు ఉంటాయి. ఈ రెండింటి కలయిక మాత్రమే సమాజం అని చెప్పవచ్చు. ఈరెండింటికీ అతీతమైన సామాజిక దృగ్విషయాలు(Phenominous) సామాజిక ప్రక్రియను పరిపుష్టం చేస్తాయి. మైకెవర్ (Maciver) అనే శాస్త్రవేత్త సమాజాన్ని "సామాజిక సంబంధాల సాలెగూడు" (web of social relationships) గా వివరించారు. అందువల్లే అరిస్టాటిల్ "మానవుడు సంఘజీవి" అని పేర్కొన్నారు.

మానవుడు ముందుగా బతికి బట్టకట్టాలంటే సమాజం అవసరం. సహజీవనం, సమాజ సహకారం లేనిదే ఏ మనిషీ మనుగడ సాగించలేడు. సమాజం వ్యక్తి పరస్పరాశ్రయాలు. వ్యక్తులు లేనిదే సమాజం ఉండదు. సమాజం లేకపోతే వ్యక్తికి సామాజిక మనుగడ మాయమవుతుంది.

సమాజం విశ్వవ్యాప్తం(Universal). సమాజంలోని మానవ జీవనం దుర్భరమైంది. మానవుడు ఆటవిక యుగంలో మృగప్రాయమైన జీవనాన్ని గడిపేవాడు. కాలం మారుతున్న కొద్ది కొన్ని అవసరాల కోసం సామాజిక జీవనాన్ని ప్రారంభించాడు.

మనిషి జీవించడానికి, రక్షింపబడటానికి, పురోభివృద్ధి సాధించడానికి ఇతరులపై ఆధారపడి బతుకుతాడు. ప్రకృతిలో సహజ సిద్ధమైన ఆకలి, దప్పిక, శారీరక కోర్కెలు తీర్చుకోవడానికి మానవుడు తన చుట్టూ ఉన్న సహజ పరిసరాలను వినియోగించుకుంటాడు అలా చెయ్యడంలో మానవుడు తనకు తానే ఒంటరిగా ఏ పని చెయ్యలేడు. తన ఆహారం, వస్తువులపై అన్యులెవరూ దాడి చేయకుండా ఉండేందుకు భద్రతను కాంక్షించాడు. వీటితో పాటు తోటి మానవుల మధ్య తనకు ప్రత్యేకమైన సామాజిక గుర్తింపు(Social recognition) కోసం తపించాడు. ఈ సాంఘిక సంబంధాలు ఎలా ఏర్పడినా ఒక్కసారి ఏర్పడిన తర్వాత అవి తరతరాలుగా నిలిచిపోతాయి. ఈ అవసరాల కోసం మానవుడు సామాజిక జీవనాన్ని ఆకాంక్షించడమే సమాజ అంకురార్పణకు దారి తీసిందని చెప్పవచ్చు.

అందుకే సమాజం అనే పదానికి సమాజ శాస్త్రవేత్తలు రకరకాలుగా నిర్వచించారు.

"మానవ ప్రవర్తనను, స్వేచ్ఛ ను అదుపులో పెడుతూ అనేక సమూహాలు విభిన్నమైన వాడుకలు, పద్ధతులు, ప్రమాణాలు, పరస్పర సహాయ సహకారాలు కలిగి ఉన్న వ్యవస్థ నిత్యమూ పరివర్తన చెందే సంక్షిప్త వ్యవస్థాపనను సమాజమని పేర్కొన్నారు మైకెవర్ అనే ప్రఖ్యాత సమాజశాస్త్రవేత్త."[1]

"సమాజం అంటే కేవలం కొంతమంది వ్యక్తుల సమూహంకాదు. వారి మధ్య నిరంతరం నెలకొని ఉండే పరస్పర చర్యల సంక్షిప్తరూపం అని లాపేర్ నిర్వచించారు.(The term Society refers not group of people but the complex pattern of norms of interaction, that arise among between them lapiere)"[2].

"సముదాయకమైన ప్రయోజనం కోసం, అభిప్రాయం సామరస్యం వున్న వ్యక్తులు ఒకరి నొకరు గురించి కలిసిమెలిసి పనిచేయడాన్ని సమాజమని ఎఫ్. హెచ్. గిడ్డింగ్స్ నిర్వచించారు."[3]

"సమాజం అంటే కేవలం వ్యక్తుల మధ్య నెలకొని ఉండే రాజకీయ సంబంధాలు కాదు. ఆ సమాజంలోని వ్యక్తుల మధ్య ఏర్పడ్డ సంబంధాలన్నింటినీ కలిపి సమాజంగా చెప్పవచ్చు(society in cludes not only the political relations by which men are bound to gather But the whole range of human relations)"[4]

సమాజమనేది వ్యక్తుల సముదాయం. ఆ వ్యక్తుల మధ్య సామాజిక సంబంధాలుంటాయి. కాబట్టి సామాజిక సంబంధాల కలయికే సమాజం అనవచ్చు. సామాజిక సంబంధాలు నిత్యం మార్పుచెందుతూ ఉంటాయి. అందువల్లనే సమాజాన్ని ఒక నిత్యనూతన చైతన్య స్రవంతి వంటిదని పేర్కొనవచ్చు. అంతేకాక మానవులు ఒకరికొకరు మానసిక పరిజ్ఞానంతో కలిసిమెలిసి ఎక్కడైతే ప్రవర్తిస్తారో అక్కడ సమాజమనేది ఉంటుంది. సమాజం సంక్లిష్టమైంది కూడా, దానిలో ఉండే సాంఘిక సంబంధాలు వివిధ రకాలుగా క్లిష్టమైనవిగా ఉంటాయి. కొన్ని సంబంధాలు స్నేహపూరితంగానూ, మరికొన్ని సంఘర్షణతో కూడుకున్నవిగానూ ఉంటాయి. కాబట్టి సంబంధాలు ఎలా ఉన్నప్పటికి వాటన్నింటినీ కలిపి సామాజిక సంబంధాలుగా చెప్పుకోవడం జరుగుతుంది. సమాజ నిర్మాణానికి ఈ సామాజిక సంబంధాలే ఆయువుపట్టు.

సమాజ నిర్మాణం ప్రాతిపదికలను బట్టి కొందరు శాస్త్రవేత్తలు, సమాజం పనితీరు, ప్రకర్యాలను బట్టి మరికొందరు సమాజ శాస్త్రవేత్తలు నిర్వచించినట్లు స్పష్టమవుతుంది. సమాజం అంటే సమూహాల కలయిక

అని, సామాజిక సంబంధాల ఫలితమని, వ్యక్తి తన జీవన కార్యకలాపాలను సాగించుకొనేందుకు వీలైన వేదికని అనేక రకరకాల ప్రకార్యాలను దృష్టిలో ఉంచుకొని నిర్వచించారు.

ఎంతమంది ఎన్ని నిర్వచనాలిచ్చినా దాన్ని సమాజమనే అంటున్నాం. ఒక్కమాటలో చెప్పాలంటే సమాజం అంటే ఒక విస్తృతమైన భౌగోళిక సమూహాల మానవ నిర్మాణమని తేలికగా చెప్పుకోవచ్చు. అయితే వ్యక్తుల కోసం సమాజం తప్ప, సమాజం కోసం వ్యక్తులు కాదని గుర్తిస్తే ఏ సమాజం మనిషి వ్యక్తిత్వాన్ని శాసించలేదు. ఈ సృష్టిలో ప్రతి మనిషికీ తనదంటూ ఓ ప్రత్యేకత ఉంది.

3.1. మానవ సంబంధాలు:

ఇవాళ ప్రపంచాన్ని ఆవేదనకు గురిచేస్తున్న మరొక అంశం, మానవ జీవితంలో నానాటికీ పెరిగిపోతున్న యాంత్రికత. లౌకికమైన కోరికలు రోజు రోజుకు పెరిగి, వినియోగ స్వభావం పెచ్చు పెరిగి పోతున్నందున, మనుషులు ప్రతిదాన్ని లాభనష్టాల పద్ధతిలో సరిచూచుకునే మరబొమ్మల్లా మారిపోతున్నారు. మానవ సంబంధాలు రోజు రోజుకు క్షీణించి పోతున్నాయి. మనిషికి మనిషికి ఉండే సంబంధాలు మానవ సంబంధాలు. మనిషంటే శరీరం, మనసు, బుద్ధి వాని సంక్లిష్ట సమ్మేళనంతో ప్రకాశించే ఆత్మ అని భారతీయ సిద్ధాంతం చెప్తుంది.

ప్రకృతి మానవుని స్వభావంపై మిక్కిలి ప్రభావం చూపుతుంది. "మనిషి తాను జన్మించడంతోనే తనకు తెలియకుండానే ప్రకృతిలో తాను నివసించబోయే సమాజంతో సంబంధాన్ని కలిగి ఉంటున్నాడు. మనిషి ప్రకృతితో, తోటి వ్యక్తితో, తన వ్యక్తిత్వంతో తన సంస్కృతితో క్రమంగా సంబంధంలోకి వస్తున్నాడు"[5] అంటే మానవుని స్వభావంలో మార్పు రావడానికి, సమగ్ర వ్యక్తిత్వం గల మనిషిగా గుర్తింపు తెచ్చుకోడానికి మన చుట్టూవున్న పరిసరాలు, సమాజం, సంస్కృతి అన్ని దోహదం చేస్తాయి.

మానవుడు సంఘజీవి కనుక తనకు ఊహ తెలిసాక తన, మన, పర అనే భేదాలు ఉన్నాయని తెలుసుకొని, తరతరాలుగా వచ్చే సాంప్రదాయాలతో, సంస్కృతులతో, కట్టుబాట్లతో జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.

ఈ క్రమంలో మనిషి సమాజంలో బ్రతుకుతూ తనతోటి మనుషులతో పరస్పర సంబంధాలు ఏర్పరచుకుంటున్నాడు. మనిషికి పుట్టుకతో ఈ సంబంధాలు ప్రారంభమయ్యాయి. ఏ వ్యక్తి కూడా ఈ సమాజంలో ఒంటరిగా బతకడమనేది ఉండదు. ఈ సంఘం ముఖ్య లక్షణం మనిషికి మనిషికి పరస్పర సహకార భావం ఉండాలి. సుఖాలను, కష్టాలను పంచుకోవడానికి మానవుడు తన చుట్టూవున్న వ్యక్తులతో సంబంధాన్ని ఏర్పరచుకొని జీవిస్తాడు. అప్పుడే రక్తసంబంధాలు, ప్రేమ సంబంధాలు, స్నేహ సంబంధాలు మొదలైనవి

ఏర్పడతాయి. మానవున్ని సమాజం ప్రభావితం చేస్తుంది. అందువల్ల వివిధ రకాలుగా మారడానికి అవకాశం ఉంది. అందుకే మానవునిలో ఉన్న సంబంధాలలో అనేక మార్పులు సహజంగా సంభవిస్తాయి.

3.1.1. కుటుంబ సంబంధాలు:

కుటుంబం మానవ జీవితంలో అతి ముఖ్యమైనది. మానవుడు కుటుంబ వ్యవస్థ నుండే సంఘంలోకి అడుగుపెడతాడు. ఆటవికదశ నుండి, ఆహారవేట నుండి, సంచార జీవితం నుండి, స్థిరనివాసం ఏర్పరచుకున్న విధానంలో కుటుంబ వ్యవస్థ ప్రారంభమైంది. కుటుంబంతోనే మానవునికి పుట్టిన తర్వాత మొట్టమొదటి అనుబంధం ఏర్పడింది. తల్లిదండ్రుల సంబంధాలు, అక్కచెల్లెలా సంబంధాలు, అన్నదమ్ముల సంబంధాలు, వివాహ సంబంధాలు మొదలైనవన్నీ కుటుంబంతోనే ప్రారంభమైయ్యాయి. అందువల్ల కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో సంబంధం ఏర్పర్చుకొని వ్యక్తి జీవితం సమిష్టిగా మారి, సువిశాలమైపోతుంది.

పరస్పర ప్రేమానుబంధాలకు కుటుంబ సంబంధాలు మూలం. ఈ సంబంధాలు ప్రయోజనాల దృష్ట్యా ఏర్పడ్డవి కావు. వ్యక్తుల ఇష్టాఇష్టాలతో కాకుండా అమ్మ, నాన్న, కొడుకు, కూతురు రూపేణ అనేక సంబంధాలు ఏర్పడ్డాయి. అంతేకాక సామాజిక సంబంధాలు, కుటుంబ సంబంధాలను ప్రభావితం చేస్తాయి.

కుటుంబ సంబంధాల పరిధిలో వ్యక్తుల రాగద్వేషాలు, ఆనందాలు, ఆవేదనలు, శాంతి, అశాంతి మొదలైనవి చాలా వరకు ఉంటాయి. వ్యక్తుల సంస్కారాన్ని నిర్దేశించడంలో కుటుంబానికి ఉండే పాత్ర ప్రధానమైంది. తల్లిదండ్రులు, తోబుట్టువులు మొదలైన వారి మధ్య ఉండే ప్రేమ, అనురాగాలు, ఆప్యాయతలు, అనుబంధాలు కొనసాగటానికి మూలకారణం వారి మధ్య ఉండే కుటుంబ సంబంధాలే. కాని ఈ సంబంధాలు కొన్నిసార్లు అవగాహన లోపం వల్లగాని, ఆర్థికలోపం వల్లగాని, అహంకారం వల్లగాని కొంత అలజడులకు గురౌతాయి. బాధ్యతాయుతమైన రచయితలు కుటుంబంలోని వ్యక్తుల మధ్య ఉండే ప్రేమలు, సంఘర్షణలు చిత్రిస్తారు. అమెరికా తెలుగు కథలు కుటుంబ వ్యవస్థను కాపాడే క్రమంలో ఎంతటి త్యాగానికైనా సిద్ధపడాలని పురిగొల్పుతూ రాశారు.

3.1.1.1 ఉష్ణం ఉష్ణేణ శీతలం:

"ఉష్ణం ఉష్ణేణ శీతలం" కథలో వస్తువు అత్తమామల నుంచి కనీసం గుర్తింపు, గౌరవంలేని ఓ కోడల్ని గురించి తెలుపుతుంది. ఆమె మేనరికపు పెళ్ళి చేసుకుంటుంది. ఆమె, ఆమె భర్త ఇద్దరూ అమెరికాలో ఉద్యోగాలు చేసి సంపాదిస్తారు. కానీ ఆ సంపాదించిన ధనమంతా, ఆమె భర్త తల్లిదండ్రులకు పంపుతూ ఉంటాడు. అత్త ఆమెను రాచి రంపాలు పెట్టినా జోక్యం చేసుకోవడానికి భర్త ఒప్పుకోడు. చివరికి చాకచక్యంతో ఆమె ఉత్తరం రాసి దాని ద్వారా అత్తమామల బారినుంచి తనను, తన కుటుంబాన్ని రక్షించుకుంటుంది.

ఇందులో అత్తాకోడళ్ళ వైరుధ్యాలు అనాదిగా వస్తున్న వైనాన్ని, అమెరికా వచ్చిన తర్వాత కూడా యథావిధిగా కొనసాగుతున్న ఆ వైరుధ్యాలను విభాజిత కుటుంబపు తర్కంతో పరిష్కరించారు. తెలుగుదేశంలో మనం దాదాపు యాభై ఏళ్ళుగా చూస్తున్న మార్పే ఇది. విదేశాల్లో ఉంటున్న తమ కుటుంబాన్ని కల్పవృక్షంగా భావించి పీల్చుకుతింటున్న అత్తింటివారికి సరియైన రీతిలో సమాధానమిచ్చిన కోడలి కథ "ఉష్ణం ఉష్ణేణ శీతలం".

3.1.1.2. పుట్టినరోజు కానుక:

కష్టపడకుండా సంపాదించిన డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టవచ్చు. కాని కష్టార్జితానికి విలువ ఎక్కువగానే ఉంటుంది. దానివల్ల వచ్చే డబ్బును ఏదైనా మహత్తర కార్యానికి ఉపయోగించమని తెలుపుతూ రాసిన కథ ఇది.

పోతురాజు సబ్బుపెట్టి ముఖం కడుక్కొవాలనే కోరికతో ఉంటాడు. కాని డబ్బులేదు. అమ్మనడుగుతాడు, కసురుతుంది. తండ్రి కూడా మందలిస్తాడు. ఎలాగైన సబ్బు కొనుక్కోవాలని పనికిపోతాడు. నీడలో నుంచుని బూతులుతిట్టే పెద్దమనుషుల రాక్షసత్వాన్ని నిశబ్దంగా భరిస్తాడు. ఆ కష్టానికి ఏడణాలు సంపాదిస్తాడు. ఆ రోజు తను పడ్డ శ్రమకు ఫలితంగా ఒక సబ్బు మాత్రమే వస్తుందనుకొని, ఆ రోజు రాత్రి పుట్టినరోజు కానుకగా ఏడణాలు తండ్రికి ఇస్తాడు. సబ్బుకోసం ఎంత కష్టపడ్డాడో పాపం అని తండ్రి జాలిపడతాడు. సబ్బుకొనియ్యనా అని వాళ్ళ నాన్న అడిగితే "వాట్ని నువ్వుదాచుకో నాన్నామరే! అవిపెట్టి నువ్వేదైనా కొనుక్కో నువ్వు రోజూ చాలా కష్టపడతావు, నువ్వెంతో మంచోడివి" అంటూ ప్రేమగా తండ్రిని హత్తుకుంటాడు పోతురాజు, తండ్రి మనసంతా వాత్సల్యంతో నిండడంతో కథ ముగుస్తుంది.

పోతురాజు తెచ్చిఇచ్చిన డబ్బుతో తండ్రి ఆనందపడతాడు. అంతేకాక తండ్రికి పోతురాజు పుట్టినరోజు కానుకగా ఏడణాలు ఇస్తాడు. పోతురాజు తనతండ్రి కష్టం విలువ తెలుసుకొని బాధపడి, తండ్రిని మనస్ఫూర్తిగా అర్థం చేసుకొని హత్తుకుండాడు. ఈ కథలో కష్టపడే తండ్రివిలువ తెలుసుకుంటే కొడుకులు కూడా ప్రయోజకులవుతారని, పైగా తల్లితండ్రులు మెచ్చుకుంటారు, ప్రేమగా చూస్తారని తెలుపుతుంది. ఈనాటి సమాజంలో తల్లిదండ్రులను, వారి పిల్లలు చాలా చులకన భావంతో, ఎందుకు పనికిరాని వారిగా చూస్తున్నారు. మానవత్వపు విలువలను మరచి క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. అలాంటి వారికి ఈ కథ గుణపాఠం లాంటిది.

3.1.1.3. బ్రతికేందుకు సాకు:

శ్యాము చిన్నప్పటి నుంచి ఏదో సాధించాలనుకుంటాడు. నాటకాల మోజులో పడి రాధ చేతిలో మోసగించబడతాడు. తర్వాత స్నేహితుడు లక్ష్మణరావు చేతిలో మోసగించబడతాడు. చివరకు దిక్కుతోచక ఇంటికి తిరిగి వచ్చిన శ్యామును తన మామయ్య ఏమి అనకుండా నీవు లేకపోయేసరికి నీ తల్లిదండ్రులు

బెంగతో చనిపోయారని చెబుతాడు. అతని కుటుంబాన్ని మట్టిపాలు చేసుకున్నాడు. ఆస్తంతా పోగొట్టు కొన్నాడు. అయినా తన మామయ్య అతనికి మొత్తం జరిగిన విషయాలు చెప్తాడు. శ్యాము మరదలు సరోజ గుర్తుకు వచ్చి మామయ్యనడిగి తెలుసుకుంటాడు. సరోజపెళ్ళి చేసుకోకుండా శ్యాము కోసం ఎదురుచూస్తూ బాల వితంతువులా ఉండిపోతుంది. శ్యాముకి మామయ్య ఆమెను ఇచ్చిపెళ్ళి చేస్తాడు. అతనికి మేనమామ డబ్బు అంతా ధారపోస్తాడు. ఎలక్ట్రిసిటి ఆఫీసులో ఉద్యోగం వేయిస్తాడు. శ్యామలరావుకి అన్నివిధాల సహకారం చేస్తాడు. మామయ్య దగ్గర ఐదు సంవత్సరాల వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవితం సాగిపోతుంది. ఆ తర్వాత మామయ్య గుండెజబ్బుతో మరణిస్తాడు. మరో సంవత్సరానికి అత్తయ్య కూడా మరణిస్తుంది. వీరిద్దరు మరణించడంతో ఉన్న ఆధారం కాస్తపోయి శ్యాము జీవితం మళ్ళీ యధావిధిగా వస్తుంది. చేతిలో డబ్బులేక చనిపోవాలని రైలుకింద పడడానికి వెళతాడు. మెయిల్ రైలు రావడం ఆలస్యమవుతుంది. మనసులో ఆలోచన మొదలై అయ్యబాబాయ్ అంటూ అరుస్తూ రెండు సెకన్లదూరంలో తప్పిపోతాడు. శ్యాము అక్కడనుంచి ఇంటికి వచ్చిచూసేసరికి తమ పిల్లలు రాముడు, సుధ చాపమీద పడుకొని ఉంటారు. బుట్టలోవారి ఆట వస్తువులు చూసి “విలువలేనివయినా ఆ వస్తువులు తన పిల్లల్నిద్దర్నీ ఎంతో సుఖంగా బ్రతకనిస్తున్నాయ్ హాయిగా నిర్మలంగా నిద్రపోనిస్తున్నాయ్ నాలుగు డజన్ల బంగారు ఉంగరాలు ఇచ్చినా వీళ్ళకి ఇంత సుఖసంతోషం కలుగుతుందనితనలో గొంతెమ్మ కోరికలన్ని తీరితే మాత్రం సుఖంగా వుంటాడా చిన్నప్పటి నుంచీ బయట సంతృప్తి కోసం వెతికాడేకాని అది మనసులోనే పుట్టాలని తెలుసుకోలేక పోతాడు”[6]. పిల్లల్ని ఇద్దర్ని చూసి వీరిద్దరు నా ఆస్తి సరోజ నాకు దరిద్రంలేదు, నిరాశలేదు. నా కిప్పుడు చావాలని లేదు ఆశకీ, నిరాశకీ, దుఃఖానికీ మధ్య వున్న పల్చనిపొరని శ్యాము చీల్చిబయట పడ్డ సంగతి సరోజకి తెలీదు. చచ్చిపోవాలనుకొనే ప్రతి మనిషి బ్రతికేందుకు కారణాలకోసం నీట్లోనించి బయటపడ్డ చేపలా కొట్టుకుంటాడనే సంగతి శ్యామలరావుకు తెలీదు. కొందరికి దొరికేవి గడ్డిపరకల్లాంటి కారణాలు మరికొందరికి దొరికేవి నిజమైన కారణాలు వీటిలో ఏదౌతుందో శ్యాముకు దొరికిన కారణమంటూ పాఠకులను ప్రశ్నిస్తాడు రచయిత సియస్సీ మురళీ ఈ కథలో.

3.1.1.4. పాసింగ్ ఫేజ్:

ఇల్లు వదలి పొరుగూరికెళ్ళి వేసవి సెలవుల్లో ఉద్యోగం చేస్తానంటుంది సంగీత. తల్లిదండ్రులు చాలా ఆందోళనకు గురౌతారు. కాని ఆమె వెళ్ళి ఉద్యోగం చేసి మంచి అభివృద్ధి సాధించి తిరిగివచ్చాక తల్లిదండ్రులు చాలా ఆనందపడిపోతారు. వారి పిల్లలు వేరేచోటకు వెళ్ళి గుర్తింపును పొందినప్పుడు ఏ తల్లిదండ్రులైనా సంతోషిస్తారని ఈ కథ చెప్తుంది. అమెరికాలో స్థిరపడ్డ కుటుంబంలోని తల్లిదండ్రులు పద్దెనిమిదేళ్ళు వచ్చినా

తమ కుమార్తె వేసవిలో ఇల్లు, ఊరువదిలి వెళ్ళి ఉద్యోగం చేస్తానంటే ఆందోళన చెందుతారు. ఇంట్లో ఎన్ని భారతీయ పద్ధతులతో పెంచినా ఇంటి బయట ఉండే సమాజపు ప్రభావం తల్లిదండ్రుల పిల్లల తరాలమధ్య అంతరానికి దారితీసింది. కూతురు కోరుకుంటున్న స్వతంత్రాన్ని, స్వేచ్ఛను ఇవ్వడానికి మనస్ఫూర్తిగా ఇష్టపడకపోయినా కట్టడి చెయ్యడం మంచి పద్ధతికాదని తల్లిదండ్రులు సమాధానపడతారు. అడిగిన స్వేచ్ఛ ఇవ్వడంలో ప్రమాదం లేదనికాదు స్వేచ్ఛను సరిగా వినియోగించుకుంటే ఆ అవకాశంలో పిల్లల లోకానుభవం పెరుగుతుందని తల్లిదండ్రులు ఆశపడతారు.

3.1.1.5. ఆట:

వ్యక్తులు ఒకరికొకరు దూరంగా ఉన్నప్పుడు వారి మధ్య ప్రేమానుబంధాలు ఎక్కువగా ఉంటాయని, ఆ వ్యక్తులే దగ్గరయ్యేకొద్దీ ప్రేమానురాగాలు పలచబడిపోతాయనే సత్యాన్ని వెల్లడించిన కథే ఆట. అమెరికాలో ఉంటూ, అప్పుడప్పుడు భారతదేశానికి వచ్చినప్పుడు కుటుంబసభ్యులు చూపే తాత్కాలిక ప్రేమానుబంధాలను నిజమేననుకొని భారతదేశంలో స్థిరపడిపోవాలని పట్టుబట్టిన భార్యకు, ఒకే చోటు కొచ్చేటప్పటికి ఆ బంధాలు ఎలా మాయమౌతాయో భార్యకు తెలియచెప్పడానికి భర్త చేసిన ప్రయత్నం ఈ కథలో కనిపిస్తుంది. అమెరికాలో ఉండే సారథి, లీల దంపతులు అప్పుడప్పుడు ఇండియాకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులు చూపే ప్రేమానుబంధాలు, ఆపాయ్యతలు లీలను కట్టిపడేసేవి. కొంతకాలం అమెరికాలో గడిపిన తర్వాత భారతదేశానికి వెళ్ళి, తమ సొంత మనుష్యుల మధ్య నివసిస్తూ, వారి ఆప్యాయతానురాగాలను ఆస్వాదిస్తూ, శాశ్వతంగా అక్కడే ఉండిపోదామని లీల పట్టుబడుతుంది. దూరంగా ఉన్నప్పుడు ఉండే ప్రేమానురాగాలు దగ్గరైతేఉండవని తాను ఎన్ని రకాలుగా చెప్పినా లీల వినిపించుకోకపోవడంతో వాస్తవాలను ఆమెకు చూపాలనుకుంటాడు సారథి.

భారతదేశానికి తిరిగొచ్చిన తరువాత సారథి తను ఇండియాలోనే ఉండిపోవాలని నిశ్చయించుకున్నట్లు తన కుటుంబ సభ్యులకు తెలియజేస్తాడు. సారథి తీసుకున్న ఆ నిర్ణయం ఆ కుటుంబంలోని వారెవ్వరికీ నచ్చదు. ఆ మరుసటి రోజు నుండి ఆ కుటుంబసభ్యుల వైఖరిలో మార్పు వస్తుంది. ప్రేమను వర్ణించే వారి మాటల స్థానంలో వ్యంగ్యం, సూటిపోటితనం చోటు చేసుకున్నాయి. సారథి అన్న వదినలైన మురళి–జానకిలు,సారథి అక్క తమ్ముళ్లైన వైదేహి–వేణుల ప్రవర్తనలో కనిపిస్తున్న స్పష్టమైన మార్పును కనుగొనడానికి లీలకు ఎంతో కాలం పట్టలేదు. అనుబంధం, ఆప్యాయతలు శూన్యమైన ఇలాంటి కుటుంబంలో ఉండేకంటే దూరమైన అమెరికాలో ఉండటమే మేలని భావించిన లీల అమెరికాలోనే ఉందామని భర్తను కోరడంతో ఈ కథ

ముగుస్తుంది. అలాగే ఇండియాలోనే ఉండిపోదామనే తన నిర్ణయంలో వాస్తవం లేదని సారథి తన కుటుంబసభ్యుల మధ్య వెల్లడించడంతో వారంతా తమ ప్రవర్తనకు సిగ్గుతో తల వంచుకుంటారు.

మన సొంతదేశం, మనసొంత కుటుంబంలోనే మనం పరాయి వాళ్ళలాగా అయిపోతాం ప్రేమలు, గౌరవాలు ఒకేచోట దగ్గరగా వుంటే వుండవని మాటలకు, ఊహలకీ, చేతలకీ చాలా తేడాలుంటాయని, స్వార్థపూరితంగా కుటుంబసభ్యులు వ్యవహారిస్తారని రచయిత ఈ కథ ద్వారా తెలిపారు. అంతేకాక ఇన్నేళ్ళు ఇక్కడ ఈ పద్ధతులకి అలవాటు పడిన తర్వాత ఎంత మనం పుట్టిపెరిగిన దేశమైన అక్కడి విధానాలకి అలవాటు అవడం ఎంత కష్టమో పైగా మన మాతృదేశంలోనే మనం out of place లాగా ఎలా ఫీల్ అవుతామో కూడా రచయిత తెలిపారు.

అమెరికాలోని భారతీయ కుటుంబాల వారు పిల్లలకు తమ సంస్కృతి – సంప్రదాయాల విశిష్టతను తెలియజెప్పి తదనుగుణంగా వారిని తీర్చిదిద్దుకోవాలే తప్ప. అక్కడి పరిస్థితులకు భయపడి, భారతదేశానికి వచ్చినంత మాత్రాన వచ్చే సమస్యలు రాక మానవని కూడా ఈ కథ తెలుపుతుంది.

3.1.1.6. బొచ్చుకుక్క:

అమెరికాకు వెళ్ళిన తెలుగువారు, ఇక్కడి తెలుగువారిని తక్కువగా చూసే మనస్తత్వం గలవారుగా భావించి మాచిరాజు సావిత్రి రాసిన కథ ఇది. వీరిగాడు వాళ్ళ అమ్మ ఊరులో పేడ తీసుకుంటుంటే, ఆ పేడతో చేసిన పిడకలు అమ్ముకుంటుంటే, వాళ్ళ అమ్మకు వీరిగాడు సహాయం చేసేవాడు. ప్రకాశం, అమ్మ అది చూపించి బాగా చదువుకుంటే నీకు ఆ పరిస్థితి రాదని చెప్పేది. ప్రకాశం వీరిగాడిని, పేడను చూసి అసహ్యించుకునేవాడు. ప్రకాశం అమెరికాలో ఒక రోజు కుక్కని పార్కుకు తీసుకెళతాడు. ఆ కుక్క ఆనందంతో గంతులేసి పార్కాంత కలియ తిరిగి దాని మలాన్ని చెట్టుపక్కన వేస్తుంది. ఆ పార్కులో ఉన్న ఒకవ్యక్తి వచ్చి ప్రకాశంతో ఆ బొచ్చుకుక్క మలాన్ని తీయిస్తాడు. ఇండియాలో ఉన్న వీరిగాడు పేడ తీస్తున్నాడని అసహ్యించుకొన్న ప్రకాశం అతనిని చూసి చిరాకు పడతాడు. బాగా చదివి అమెరికా వెళ్ళిన ప్రకాశం ఒకరోజు బొచ్చుకుక్క మలాన్ని తీయవలసి వస్తుంది.

అహంకారికి అవమానం తప్పదు అనే నీతిని బోధించే కథ బొచ్చుకుక్క. ఈ కథలో ప్రకాశం అమెరికాకి వెళ్ళి అంచెలంచెలుగా ఎదుగుతాడు. ఇలా అంతస్థు పెరిగిన ప్రతిసారి ప్రకాశం తన స్థాయిని స్వదేశంలోని తన మిత్రుడు వీరయ్యతో పోల్చుకొని మురిసిపోతుంటాడు. అలాంటి అహంకారి ప్రకాశానికి అమెరికాలో తన కుక్క చేసినపని వల్ల ఎంతటి ఘోర అవమానం జరిగిందో ఈ కథ తెలియజేస్తుంది. అమెరికాలో పార్కులు ఎంత చక్కగా, శుభ్రంగా ఉంటాయో ఈ కథ తెలుపుతుంది. చిన్నతనంలో పెద్దలు చెప్పే మాటలు పిల్లల మనస్సులపై ఎంతటి ప్రభావాన్ని చూపుతాయో ఈ కథ వల్ల తెలుస్తుంది.

3.1.1.7. సంగమం:

ప్రసాద్ ప్రేమించిన అనురాధను చేసుకుంటానని తల్లితో చెప్తాడు. కాని తన అన్నకూతురు సరళను ఆమె చెయ్యాలనుకుంటుంది. దానితో ప్రసాద్ తల్లి, అనురాధ ఇంటికి వెళ్ళి ఆ మాట చెప్తుంది. దీనికి అనురాధ తండ్రి అమెరికా సంబంధం చూసి కూతురు పెళ్ళి చేస్తాడు. భర్త తాగుబోతు. ఆ భర్త పెడదారి పట్టడం విడాకులు తీసుకోవడం జరుగుతుంది. అనుకోకుండా ఫార్మసీలో ఉద్యోగం చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తూ అమెరికన్ సహకారంతో డిల్లీకి వస్తుంది. తర్వాత తన తండ్రి దగ్గరకు వచ్చి ప్రసాద్‌ను కలుస్తుంది. ఇద్దరి కష్టసుఖాలు చెప్పుకుంటారు. దానితో "నువ్వేదో అమెరికాలో సుఖంగా ఉన్నావనుకున్నాను ఇంతదుఃఖమా నీ జీవితంలో అనురాధా" అంటాడు. ప్రసాద్ మాత్రం వాళ్ళ అమ్మ మీద కోపంతో పెళ్ళి చేసుకోకుండా ఉండిపోతాడు. నాగమ్మ పనిమనిషి తల్లిలా చూసుకుంటుంది. నువ్వు, నాగమ్మ ధన్యజీవులు అనురాధా అంటాడు. అనురాధ దానితో నా కుమారుడు భరత్ చికాగోలో స్కూల్లో ఆర్కెస్ట్రాలో వయోలిన్"[7] వాయిస్తాడు. అందుకే పురుషోత్తం దగ్గర వయోలిన్ నేర్చుకుంటున్నాడు. ఏటేటా వస్తాడు. వచ్చే సంవత్సరం వస్తాడు. నీవు కొంచెం చూస్తుండు. మాట మర్యాద నేర్పించు. అనగానే ప్రసాద్ ఆనందావేశంతో అవాక్కవుతాడు. అనురాధ డిల్లీకి వెళ్ళిపోతుంది. భరత్ తాతగారి వెనకాల ప్రసాద్ చెయ్యిపట్టుకుని నడుస్తాడు. చింతలన్ని తీరిన తర్వాత నిన్న నేడు చేయి కలిపాయంటూ కథ ముగుస్తుంది.

3.1.1.8. భేదోపాయం:

కోదండరామయ్యగారి అబ్బాయి సురేష్, కోడలు పద్మ వెంకట్రావుగారి అబ్బాయి శేఖర్, కోడలు శిరీష. శేఖర్ బాగా డబ్బు సంపాదించాడు. అమెరికా వెళ్ళిన సురేష్‌కు ఉద్యోగం పోతుంది. అమెరికాలో దీనిని ఆసరాగా తీసుకొని వెంకట్రావు కొదండరామయ్యను అందరి ముందు అవమానించినట్లుగా మీ కోడలుకు అబ్బాయికి ఉద్యోగం పోయిందట కదా! అని వ్యంగ్య ధోరణిలో మాట్లాడుతాడు. దానితో కోపం వచ్చిన కోదండరామయ్య ఉపాయంతో వెంకట్రావు వియ్యంకుడి గురించి మాట్లాడి అతని స్వభావాన్ని బయట పెట్టించి అమెరికాలో ఉన్న వెంకట్రావు కోడలు శిరీషకు తల్లి, సుందరమ్మ ద్వారా తెలిసేటట్టు చేస్తాడు. అమెరికా వెళ్ళడానికి శేఖర్ ఆ పదవిలో ఉండడానికి మామగారి సహకారం చాలానే ఉంది. అది అర్థం చేసుకోకుండా శేఖర్ నాన్న ప్రవర్తించిన తీరుకు అతనికి నెలకు ఐదు వందల డాలర్లు కాస్తా వందకు దిగజారిపోతాయి. దానితో వెంకట్రావు అప్పటినుంచి బుద్ధి తెచ్చుకొని తన హద్దుల్లో అతను ఉంటాడని ఈ కథ తెలుపుతుంది.

నోటి దురుసు ఎంతటి ప్రమాదకరమో తెలియజేస్తుంది. కె.వి.ఎస్ రామారావుగారి భేదోపాయం అనే కథ. అమెరికాలో ఉద్యోగాలు చేసే పిల్లల తల్లిదండ్రులకు పల్లెటూళ్ళో ఎంతటి గౌరవం, హోదా ఉంటుందో

ఈ కథను చదివితే అర్ధమవుతుంది. ఒక వ్యక్తి అన్న మాటలు మరొకవ్యక్తి వద్దకు చేరే సమయానికి ఆ మాటలకు ఎన్ని చిలవలు పలువలు వచ్చి చేరతాయో ఈ కథలో రచయిత చక్కగా వివరించారు.

3.1.1.9. పెళ్ళి చేసుకుంటే చూడు:

సుకన్య, సురేష్ రెడ్డి వాళ్ళింట్లో మొత్తం ఎనిమిది మంది జంటలు చేరుతారు మదర్స్‌డే పార్టీకి. అందరికి వేరు వేరు వయస్సులో ఉన్న పిల్లలున్నారు. జోసఫీన్‌ను సుకన్య పరిచయం చేస్తూ "మాడర్న్ మేరేజి ఇన్ డిఫరెంట్ కల్చర్స్ మీద రిసెర్చి పేపరు రాస్తోంది. మన వివాహ వ్యవస్థ గురించి మనని ఇంటర్వ్యూ చేస్తానంటుంది. కనుక మీరందరు సమాధానాలు చెప్పండని ప్రోత్సహిస్తుంది. ఒక్కప్పుడు మేమైతే, నాన్నలు కుదిర్చిన సంబంధాలు ఎదురు చెప్పకుండా చేసుకున్నాం, మా సంస్కృతి, సంప్రదాయాలు, మతం, వేషభాషలన్ని వేరు కాబట్టి బాగుండదని మా ఉద్దేశ్యమంటుంది శారద. అలాగే వాళ్ళంతట వాళ్ళు అబ్బాయిని ఎంచుకున్న ఫరవాలేదు, కానీ సంస్కృతి, సంప్రదాయాలు కలిస్తే బాగుంటుందని శారద తాపత్రయం. డేటింగ్ అంటూ నిజానికి డేటింగ్ మంచిదే. కాని డేటింగ్ పేరుతో శారీరక సంబంధం పెట్టుకుంటే, అది మా పద్దతికాదు.[8] అని కుండబద్ధలు కొట్టినట్టు చెప్తుంది.

"శారద అక్క అరుణ ఫోన్లో మాట్లాడుతూ శారదా, మా శైలుకి పెళ్ళి, నువ్వు పిల్లలు రావాలి ఆ మధ్య తెలుగు అబ్బాయినే కలుసుకుంది షికాగోలో. అనగానే పెద్దబరువు గుండెలలోంచి తీసేసినట్టు ఫీలయింది" శారద అనడంతో కథ ముగిస్తుంది.

సంగీత తల్లి శారద మన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా పెళ్ళి చెయ్యాలని సతమతమవుతుంది. గోపాల్రావు మాత్రం ఇక్కడ కల్చర్‌కు అలవాటు పడకుండా ఎవరైన ప్రేమించి పెళ్ళి చేసుకుంటానంటే అది సంతోషమని చెప్తాడు. ఈ రోజుల్లో అమ్మాయి డేటింగ్‌లు చేసి కావలసిన వారిని అమెరికాలో పెళ్ళిచేసుకుంటున్నారని ఈ కథలో తెలుపుతూ రాశారు. కాని శారద కూతురు మాత్రం పెళ్ళి చేసుకుంటే చూడు అన్నట్లుగా ప్రవర్తిస్తుంది. అయితే అక్క అరుణ కూతురు శైలూకు తెలుగు అబ్బాయితో వివాహం కుదిరిందని చెప్పగానే శారద సంతోష పడుతుంది. ఈమె కూతురు సంగీత కూడా తెలుగు అబ్బాయిని వివాహం చేసుకుంటే బాగుండునని తల్లి ఆవేదన కనిపిస్తుంది ఈ కథలో.

3.1.1.10. ఎక్కడనుంచి....?:

చిన్ననాటి స్నేహితుడైన విస్సుని చాలా ఏళ్ళ తర్వాత చికాగోలోని ఆరోరాలో నిర్మించిన బాలాజి గుడిలో తన మిత్రుడ్ని కలుసుకున్నాడు. తన టీనేజి కొడుకు చంటి నాస్తికవాదం గురించి చెప్పుకుని బాధపడ్డ విస్సుకి తమ టీనేజి గురించి గుర్తుచేస్తాడు. కానీ విస్సుకది రుచించలేదు. తర్వాత ఆయన తన కొలిగ్ లిండాకు

మిత్రుడైన సిండిని కలుసుకొని – వైద్యానికి లొంగని జబ్బుతో చివరిదశలో ఉన్న రోగులకు మానవతా దృక్పథంతో మనోల్లాసం కలిగించే సేవా సంస్థ హాస్పిస్ గురించి తెలుసుకున్నాడు. ఆ సంస్థ వాలంటీర్లలో "ఆడి" అనే టీనేజర్ పేషెంట్లపట్ల చూపుతున్న అంకితభావం గురించి విని చూడబోతే –అతడు విస్సు కొడుకు చంటి, ఇప్పుడు తాను చూస్తున్న ఆదిత్య ఒక్కరేనని తెలుసుకున్న రచయిత ఆశ్చర్యపోవడంతో కథ ముగుస్తుంది. ఈ కథలో మానవ సేవయే మాధవసేవన్న ప్రబోధాన్ని అంతర్లీనం చేసిన విధానం అభినందనీయం. దేనికి పనికిరాడనుకున్న వ్యక్తి అభివృద్ధి చెందడంతో ఆశ్చర్యపోయిన తన స్నేహితుని కుమారుని కథ ఇది.

అంతేకాక అమెరికాలోని హిందు దేవాలయాల వాతావరణాన్ని గూర్చి ఈ కథ సందర్భానుసారంగా వివరించింది. భారతదేశంలోని తల్లిదండ్రులు తమ వృద్ధాప్యంలో అమెరికాలో నున్న పిల్లలు ఇండియాకు రావాలని, వారితో గడపాలని కోరుకోవడం ఎంతవరకు సమంజసం అనే దాని మీద ఈ కథలో చక్కని చర్చ జరిగింది.

3.1.1.11. పి. పి అమ్మ:

పెళ్ళీడుకొచ్చిన యువతీ యువకుల మనస్సులను గ్రహించి వారు కోరుకున్న వారితో వివాహాలు కుదుర్చుతూ వారి తల్లిదండ్రులకు ఆనందాన్ని కలిగించే సహృదయురాలైన స్త్రీ కథే పి. పి. అమ్మ.

పి. పి. అమ్మ అనే ఆమె, తన మ్యారేజ్ బ్యూరో ద్వారా అమెరికాలోని తెలుగు యువతీ యువకులను వివాహాల ద్వారా కలుపుతూ ఉంటుంది. పి.పి. అమ్మ అంటే అందరూ ఈమెపేరు పెళ్ళిళ్ళ పేరమ్మ అని అనుకుంటూ ఉంటారు. కానీ నిజానికి ఆమె అసలు పేరు ప్రేమ ప్రభ. అమెరికాలోని భారతీయ తల్లిదండ్రులు తమ పిల్లల వివాహాలపై పడుతున్న పాట్లను గమనించిన ఈమె అక్కడి యువతీ యువకుల కోసం ఒక సంప్రదాయమైన క్లబ్‌ను నడుపుతూ ఉంటుంది. ఆ క్లబ్ కొచ్చే యువతీ యువకులలో ఎవరెవరు ఎవరెవరినిఇష్టపడుతున్నారో గ్రహిస్తూ వారికి తెలియకుండానే వారివారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని వివాహ బంధం ద్వారా ఒకటి చేస్తూ ఉంటుంది. ఈ కథలో నళిని, మదన్‌లు కూడా తమ కూతురు వినుత వివాహ విషయమై ఆందోళన చెందుతూ ఉంటారు. ఒకనాడు నళిని తన స్నేహితురాలైన జానకి సలహామేరకు పి.పి. అమ్మను కలుసుకొని తమ కూతురి వివరాలు ఇచ్చి మంచి వరుడిని చూడమని కోరుతుంది. అందుకుగాను పి. పి. అమ్మ నళిని వద్ద నుండి 3000 డాలర్లు వసూలు చేస్తుంది. అవసరాన్ని బట్టి డబ్బు దండుకునే వ్యక్తిగా పి. పి. అమ్మను నళిని అర్థం చేసుకుంటుంది. రెండు రోజుల్లోనే మంచి సంబంధం చూసిపెడతానని పి. పి. అమ్మ, నళినికి అభయమిస్తుంది. పి.పి. అమ్మ నిర్వహించే క్లబ్‌కు ప్రతిరోజూ వచ్చే వినుత, సుందర్‌లను

గమనించిన పి.పి అమ్మ, వినుత, సుందర్‌ను ఇష్టపడుతుందని అర్థం చేసుకుంటుంది. ఆ తర్వాత సుందర్ – మదన్‌ను కలవడం, తన ఇంట్లో సుందర్‌ను చూసి ఆశ్చర్యపోవడం పి. పి. అమ్మ చెప్పిన శ్యాం అనే వ్యక్తికి ఫోన్ చేసిన నళినికి శ్యాం–సుందర్ ఒకటేనని"... ఇలా రెండు వైపుల ఇష్టపడేలా చేసి పి.పి అమ్మ కథను నడిపిస్తుంది.

ఆ తర్వాత నళినికి ఇచ్చిన ఉత్తరంలో పి. పి. అమ్మ తాను ఈ వివాహ సంబంధాలు కలపడం ద్వారా వచ్చిన డబ్బులో కొంత భాగాన్ని అనాథ ఆశ్రమ నిర్వహణకై వినియోగిస్తున్నట్టు తెలుపుతూ నళిని ఇచ్చిన మూడు వేలలో రెండువేలు తీసుకొని, మిగిలిన వేయి రూపాయల చెక్కును నళినికి తిరిగి ఇచ్చేస్తుంది. పి.పి. అమ్మ సహృదయాన్ని తప్పుగా అర్థం చేసుకున్నందుకు నళిని బాధపడుతుంది. అంతేకాక వినుత పెళ్లికి పి.పి.అమ్మకు పట్టుచీర, ముత్యాల నెక్లెస్ కొనివ్వాలని నిర్ణయించుకుంటుంది. ఆమె భర్త మదన్ కూడా వినుత వివాహానంతరం పెద్ద మొత్తంలో డబ్బును పి.పి. అమ్మ నిర్వహించే అనాథ శరణాలయానికి ఇవ్వాలని నిశ్చయించుకుంటారు.

జీవితాంతం కలిసివుండే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండాల్సింది స్నేహం మాత్రమేనని, దీనితో పోల్చితే కులం, గోత్రం...లాంటివి పై పై మెరుగులేనని తల్లిదండ్రులు గ్రహించాల్సిన అవసరాన్ని ఈ కథ తెలియజేస్తుంది.

3.1.1.12. లోకరీతి:

మితిమీరిన స్వేచ్ఛఅమ్మాయిలకు ఇస్తేదాని వల్ల చెడిపోవడం తప్ప వేరే ఏమి ఉండదు. భయభక్తులతో పెరిగినవారికి, ఇష్టారాజ్యంగా పెరిగినవారికి తేడా ఉంటుందని, అందువల్ల విలువల పతనం జరుగుతుందని వివరిస్తూ అపర్ణ మునుకుట్ల రాసిన కథ ఇది.

మాలిని అమెరికాలో చదువుకోసం వెళ్ళి అక్కడే దగ్గరలో ఉన్న మామయ్యగారి ఇంటికి క్రిస్‌మస్ సెలవులకు వెలుతుంది. తన మామయ్యకి తన ఈడు కొడుకు మిత్ర తనకంటే చిన్నదైన స్నేహ ఉన్నారు. మాలిని ఆ ఇంటిలో పరిస్థితులకు అనుగుణంగా మసలుకోవాలనుకుంటుంది. స్నేహ మాత్రం కొంచెం చులకనగా మాలినిని చూస్తుంది. మాలినిని, స్నేహ పట్టించుకోకుండా, తన స్నేహితుడితో మాటలు సాగిస్తుంది, అది కాస్త ముద్దుల వరకు రావడం గమనించి అత్తకు చెప్పాలనుకుంటుంది. అది తెలిసిన అత్త మాలినితో వాళ్ళిద్దరు స్నేహితులు తను Boy Friend జెక్ అని చెబుతుంది. ఇలా కొంత కాలానికి అతన్ని వదిలేసి మరోకరితో స్నేహం చేస్తుంది. మాలిని యం.ఎస్ చేసి ఉద్యోగం చేయడంతో, మాలిని అత్త ఈర్ష్యపడి సూటిపోటి మాటలు మాట్లాడుతుంది.

అత్తను స్నేహ గురించి అడిగితే ఇప్పుడు స్టీవ్ అనే కుర్రాడితో స్నేహం చేస్తుందని చెప్తుంది. పైగా అత్త ఇక్కడ తీరు అంతే అంటూ సమాధానం చెప్తుంది. ఆ తర్వాత మాలినికి మధ్యలో తన తండ్రి స్నేహితుడు

కలుస్తాడు. వాళ్ళ ఇంటికి తీసుకువెళ్ళి తన భార్య సుందరిని పరిచయం చేస్తాడు. వాళ్ళఅందరిలోనే మాలినిపెళ్లి ప్రస్తావన కూడా అక్కడ వస్తుంది. కాని ఆమె ఏమి పట్టించుకోకుండా వచ్చేస్తుంది. మాలిని, అత్తకూతురు స్నేహకి Engagement అని చెబుతుంది. మాలిని స్టీవ్ తోనేనా అని అడుగుతుంది. కాదు మార్టిన్ యం. ఎస్ చేసి ఉద్యోగం చేస్తున్నాడు. తనను ఇష్టపడ్డాడట ఎగిరిగంతేసి వొప్పేసుకొంది స్నేహ కాదనలేకపోయాను అంటుంది. అది విన్న మాలినికి విస్తుపోతుంది.

మాలిని జీవితం సుభాష్‌తో ముడిపడి నాన్న స్నేహితుడు చూసిన సంబంధం చేసుకొని సుఖంగా జీవిస్తుంది. స్నేహ మాత్రం, మార్టిన్‌తో విడిపోయి తను విడిగా బతుకుతుంది. కూతురుచేసిన పనికి సిగ్గుపడి మాలిని అత్త, మాలినికి ఫోన్ చేసి తన బాధను చెప్పుకొని విచారించడంతో కథ ముగుస్తుంది.

అమెరికా నాగరికతకు, భారతీయ నాగరికతకు మధ్య వ్యత్యాసం ఈ కథలో బాగా తెలియజేసారు రచయిత.

3.1.2. తల్లిదండ్రుల - పిల్లల సంబంధాలు:

ఈ సృష్టిలో పిల్లల జన్మకు కారణం తల్లిదండ్రులు. సమాజంలో ఉండే అన్ని సంబంధాల కన్నా మాతృపితృ సంబంధాలకు ఒక విశిష్టమైన స్థానం ఉంది. ఈ సంబంధాలు మానవ సంబంధాలలో అన్నిటికంటే ప్రముఖ స్థానంలో ఉన్నాయి. ఎందుకంటే తల్లి, తండ్రి అనేవారు లేకపోతే మనిషి జన్మకు సార్ధక్యం లేదు. అందువల్ల మనిషి సమాజంలో ఇతర సంబంధాలను ఏర్పాటు చేసుకోవడానికి ఈ మాతృ సంబంధమే ఆ అవకాశాన్ని కల్పించేటట్టు చేసింది. కాబట్టి అన్ని మానవ సంబంధాలకు మూలం తల్లిదండ్రులు. పిల్లలకోసం తల్లిదండ్రులు ఎలాంటి త్యాగానికైనా వెనకాడరు. వారిది నిస్వార్థమైన ప్రేమ కాని కొంతమంది పిల్లలు స్వలాభం కోసం తల్లిదండ్రులను వేధిస్తున్నారు. వారిని వృద్ధాశ్రమాలకు పంపి వారు హాయిగా బ్రతుకుతున్నారు. వాళ్ళ తల్లిదండ్రులను అమెరికా తీసుకువెళ్ళి అక్కడ వారితో పనిచేయించుకుంటున్నారు. వారికి ఒక క్షణం కూడా తీరికలేకుండా చేస్తున్నారు. ఆ తల్లిదండ్రులు ఇష్టంలేక పోయినా వారిపిల్లలకోసం, వాళ్ళకు పుట్టిన పిల్లలకోసం ఎంతో శ్రమకోర్చి జీవిస్తున్నారు. తల్లి మనకు జన్మనిచ్చి సమాజంలోకి తీసుకొస్తే, తండ్రి తన పేర గుర్తింపును, హోదాను కలిగిస్తే, వీరు మాత్రం తల్లిదండ్రుల పట్ల అశ్రద్ధగా ప్రవర్తిస్తున్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ అంటూ తల్లిదండ్రులకు ప్రథమస్థానం ఉంది. కాబట్టి అన్ని మానవ సంబంధాలలో మాతృ, పితృ సంబంధాలు ముఖ్యమైనవి. ఇలాంటి కారణాలు మనకు అమెరికా తెలుగు కథల్లో కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. ఇలాంటి తీరు మారాలని కొందరు ఈ అమెరికా తెలుగు కథలు రాశారు.

3.1.2.1. సజ్జనులు:

మధు ఒక్కగానొక్క కొడుకు. మధు తల్లిదండ్రులు అతన్ని చెడుమార్గంలోను, చెడు అలవాట్లకు లోనుకాకుండా డబ్బు చేతికి ఇవ్వకుండా, మధు ఏమి కావాలంటే అది కొనిస్తారు. స్వామి, మధు స్నేహితులు. ఒకరోజు స్వామితో కలసి మధు రంగులరాట్నం ఎక్కాలనుకున్నాడు. కాని వారి దగ్గర డబ్బులు ఉండవు. దీనితో నిరుత్సాహంగా నది ఒడ్డున కూర్చుంటారు. ఇంతలో స్వామికి జాతరలో పర్సు కనిపిస్తుంది. ఇద్దరూ వెళ్ళి దానిని తీస్తారు. దానిలో 1500 రూపాయలుంటాయి. కాని ఒక రూపాయి చిల్లర మాత్రమే ఉంటుంది. స్వామి, మధు ఎలాగైన రంగులరాట్నం పీచుమిఠాయి తినాలనుకుంటారు. ఒక వందరూపాయాలు పైకి తీసి పెట్టుకుంటారు. రంగులరాట్నం దగ్గర టిక్కెట్లు తీయడానికి వెళతారు. స్వామిని చిల్లర తెచ్చుకోమని పంపించేస్తారు. మరల సేటు దగ్గరకు చిల్లరకోసం వెళతారు. సేటు ఇంత డబ్బు ఎక్కడిది నీ దగ్గరని లాక్కుని జేబులో పెట్టుకోబోతాడు. దానితో గోడప్రక్కనున్న మధు లాక్కుని స్వామి వైపు పరిగెట్టి ఇద్దరు గోడచివర మలుపువరకు వెళ్ళి తప్పించుకుంటారు. జాతరవైపు వెళితే సేటు పట్టుకుంటాడని వేరేమార్గం గుండా వెళతారు. ఆ దారిలో బ్రాందిషాపు ఉందిరా! అంటాడు స్వామి. వెంటనే మధు ఆశ్చర్యపోతాడు. "నీకెలా తెలుసు" అని అడుగుతాడు. మిత్రుడు తాగుడు మొదలెట్టాడేమోనన్న భయంతో అప్పుడప్పుడు మా నాన్న తాగితే ఇక్కడనుంచి ఇంటికి తీసుకెళతాను. తాగుడికి మా నాన్నబాగా అలవాటు పడ్డాడు. దీనిలో ఏముందో ఒకసారి తాగి చూడాలని ఉందన్నాడు స్వామి. వద్దు దీన్ని ఒకసారి తాగితే దానికి అలవాటు పడిపోతారు. మళ్ళీ మళ్ళీ తాగాలనిపిస్తుంది వద్దని హెచ్చరిస్తాడు. దీనితో గిర్రున వెనక్కి తిరుగుతాడు స్వామి. మధు వాళ్ళ అమ్మ చెప్పిన నీతి మాటలకోసం చెప్పి, స్వామిని తాగకుండా ఆపుతాడు. స్వామికి మధువాళ్ళ అమ్మంటే చాలా గౌరవం అందరికీ అలాంటి అమ్ముంటే చాలు అనుకుంటాడు. వెంటనే పర్సు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చేద్దాం పదా, అని వెళ్ళి పోలీసులకు ఇచ్చేస్తారు. మూలబల్లపై చిన్నపిల్ల కూర్చుని ఉంటుంది. పోలీస్‌స్టేషన్‌లో యస్. ఐ. కానిస్టేబుల్ పిలిచి, ఇందాక పర్సు పోయిందని వచ్చాడే వీళ్ళ నాన్న ఆయనని వెతికిపిలూ, పర్సు దొరికిందని చెప్పు అంటాడు. కానిస్టేబుల్ పిలుస్తాడు. ఆయన పక్కూరులో పెద్ద ఆసామి. వారిద్దరి దగ్గరకు వచ్చి, చాలా థాంక్స్ అనిచెప్తాడు. అంతేకాక బాబూ చిన్నపిల్లలకు డబ్బులు అలవాటు చెయ్యడం నాకు ఇష్టముండదంటాడు. స్వామి ఈ మాటతో నిరుత్సాహపడతాడు. మళ్ళీ ఆయన మీరెప్పుడయినా రంగులరాట్నం ఎక్కారా? అని అడుగుతాడు. ఇద్దరి మొహాలు ఒక్కసారి వెలిగిపోవడంతో కథ ముగుస్తుంది.

తల్లిదండ్రులు పిల్లల మనసులను నీతి, నిజాయితీల వైపు నడిపిస్తే, వారు చెడుమార్గంలో నడవకుండా మంచి మార్గంలో నడుస్తారని, దాని ద్వారా తీరని కోరికలు కూడా ఫలిస్తాయని చెప్తూ, తల్లిదండ్రులు చెప్పిన మాటలను పిల్లలు ఆచరించాలని తెలిపిన కథ ఇది.

3.1.2.2. మూతికాలిన పిల్లి:

చిన్నతనంలో ఏదైనా కావాలనుకుంటే పిల్లలు దొంగతనానికి కూడా సిద్ధపడతారు. స్కూల్లో టీచర్స్ పిల్లవాడు ఒక్కసారి చేసిన తప్పుకు ప్రతీసారి దొంగతనం అంటగడతారు. అదివిన్న తల్లిదండ్రులు పిల్లలను బాగా దండిస్తారు. ఇలా చేయని తప్పుకి ప్రతిసారి దండిస్తే పిల్లలు మరీపెంకుగా తయారవుతారు. పిల్లల పట్ల మనలో చాలా మంది చేసే పొరపాటు అదే. ప్రతి తండ్రి శ్రమించి ఇంటికి అలసిపోయి వస్తాడు. కొంచెం కూడా పిల్లలకోసం పట్టించుకోరు. పిల్లలు ఏమైనా అడిగితే ప్రతీది వేస్ట్ అనుకుంటారు. అలాకాకుండా పిల్లలను మరీ ఎక్కువగా గారాబంగాకాని, మరీ ఎక్కువగా స్ట్రిక్ట్‌గా గాని ఉంచరాదని ఈ కథ తెలుపుతుంది. ఈ కథ హెచ్చరికగా, అర్థవంతంగా ఉంది. తల్లిదండ్రులు పిల్లలను సరిగ్గా పెంచాలి. చెడు అలవాట్లుకు లోనుకాకుండా చూడాలి. వారికి రోజులో కొంత సమయం కేటాయించాలి.

తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రేమనురాగాలను చూపించాలి. అంతేకాక పిల్లలను మరీ అంతా గారభంగా కాని, మరీ అంతా కఠినంగా కాని వ్యవహరించ రాదని తెలుపుతుంది ఈ కథ.

3.1.2.3. అమ్మ:

తల్లి మరణించిన వార్త విన్న కుమారుడు తల్లిని చూడడానికి అమెరికా నుంచి ఇండియా రాలేని పరిస్థితులను అతని మధుర స్మృతులను, తల్లితో పంచుకున్న మధుర అనుభూతులను కథగా మలిచారు.రచయిత. అమ్మ ప్రేమను అమ్మజ్ఞాపకాలను మరువలేని కుమారుడి గాథను తెలుపుతూ రాశారు.

రచయిత ఇంటికి ఒకరోజు ఫోన్ వస్తుంది. ఆ ఫోన్‌లో రచయిత తల్లి మరణించిందని తమ్ముడు వేణు చెప్పగానే రచయిత దిగ్భ్రాంతికి గురౌతాడు. అమెరికాలో ఉన్న అందరికీ ఎప్పుడో ఒకప్పుడు ఇలాంటి వార్త వినవలసి వస్తుందన్న ఆలోచన రచయితకు ఉన్నప్పటికీ, దాని పర్యవసానం ఎంత భయంకరంగా ఉంటుందో రచయిత స్వయంగా అనుభవిస్తాడు. దూరంగా ఉండటమనేది ఒక సమస్యే కాదని ఎప్పుడూ సమర్థించుకునే రచయిత ఆ క్షణంలో మాత్రం మనస్సుకు సర్ది చెప్పుకోలేకపోతాడు. ఎల్లవేళలా తన భార్య బిడ్డలను గూర్చే ఆలోచించే తాను తల్లిదండ్రులను గూర్చి ఎందుకు ఆలోచించలేక పోయానా? అని బాధపడతాడు. రచయిత తాను డాక్టర్ అయ్యి ఉండి కూడా తల్లి గుండె పోటును ఆపలేక పోయినందుకు తన అసమర్థతను తానే నిందించుకుంటాడు. 25 ఏళ్ళకే తల్లిని కోల్పోయిన తన చిన్న చెల్లిని ఆ ఇంటి పెద్ద కొడుకుగా ఎలా ఓదార్చాలో రచయితకు అర్థం కాదు. ఆ క్షణం నుండి తల్లితనతో మాట్లాడదు, నవ్వదు అనే భావం మనస్సులోకి రావడమే అతను భరించలేకపోతాడు. చివరి చూపుకు నోచుకోలేకపోతాడు. తన తల్లి అంత్యక్రియలు జరుగుతున్నాయని

తెలిసి ఏమి చెయ్యలేని నిస్సహాయస్థితిలో ఉండిపోవడం రచయిత వంతవుతుంది. మనిషి విలువ మనిషికి ఉన్నప్పటికంటే లేనప్పుడే బాగా తెలుస్తుందనే విషయాన్ని ఈ కథ మరోసారి పాఠకులకు గుర్తుకు తెస్తుంది. సదా తమ పిల్లలను గూర్చే ఆలోచించే తల్లిదండ్రులు తాము ఒక తల్లికి బిడ్డలమేనని మాత్రం గ్రహించలేరని ఈ కథ తెలుపుతుంది.

అమ్మ కథలో దూరానున్న కొడుకు అమ్మ అంత్యక్రియలకి అందుకోలేక అక్కడ అశ్రుతర్పణం కావించడం జాలేస్తుంది ఈ కథ చదివితే. కొన్ని సంవత్సరాల క్రితం ఎవరైతే ఇండియాను వదిలివెళ్ళి తల్లిదండ్రులతో జీవించలేక పోతున్నారో, వారి బాగోగులు చూసుకోలేకపోతున్నారో అటువంటి వారికోసం అమ్మ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు రాసింది ఈ కథ. ఏదైన విజయం సాధించాలంటే కొంత మూల్యం చెల్లించాలి. ఆ మూల్య చెల్లింపే తల్లిదండ్రులను వదలిపెట్టి విదేశాలలో జీవించడమని మాచిరాజు ఈ కథలో తెలిపారు.

3.1.2.4. అభాసులు- అభాతలు:

రెండు తరాల మధ్య సంఘర్షణకు సంబంధించిన కథ ఇది. అమెరికాలో పుట్టి, పెరిగిన పిల్లల స్వేచ్ఛ మనోభావాల నేపథ్యంతో సాగుతుంది ఈ కథ. దీనిని పూడిపెద్ది శేషుశర్మగారు రాశారు. అమెరికా తెలుగు మహాసభల్లో ఫ్యామిలీ ఇష్యూస్‌లో అమెరికాలో పుట్టి పెరిగిన యువతీ, యువకుల ఆలోచనలు, ఆరోపణలు తెలుసుకుందామని ఒక చైల్డ్ సైకియాట్రిస్టు ఆ సెమినార్‌ని ఎరేంజ్ చేస్తుంది. ఆ సమావేశానికి వచ్చిన రమాదేవి పిల్లల్ని అన్ని కళల్లోను, ఆటల్లోను ముందుకు తీసుకు పోవాలనుకుంటున్నాం. కాని తల్లిదండ్రులకు పిల్లలు నరకం చూపిస్తున్నారంటుంది. భారతీయులు వాళ్ళ పిల్లల పెంపకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రమణారావు, రమాదేవితో సెమినార్‌కు అమెరికాలో నివసిస్తున్నా ప్రవాసాంధ్రులు పిల్లలను సరియైన క్రమశిక్షణలో పెంచుతున్నారా? లేదా. లేక రెండు నాగరితల మధ్యవారి పరిస్థితి ఎలా వుంది. ప్రవాసాంధ్రులు పిల్లలను పెంచడానికి ఎలా కిందా మీదా పడుతున్నారు. తల్లిదండ్రులు తమపిల్లల్ని ఎలా పెంచుతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఏం చేస్తున్నారో వివరిస్తూ వ్యాసంగాని, కథగాని రాయమని చెప్పిన సందర్భంలో రాయబడింది ఈ కథ.

అమెరికాలో స్థిరపడ్డ భారతీయుల పిల్లల్ని ABCD (America Born Confused Desis) అని అంటారు. ఎందుకంటే, ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలకి అటు భారతీయ సంప్రదాయం పూర్తిగా అవగాహన కాదు. ఇటు అమెరికా సంస్కృతి కూడా క్షుణ్ణంగా వంటపట్టదు అని అందరి అభిప్రాయం. అందుకే వాళ్ళని ABCD లని అంటారు.

ABCD లని తెలుగులోకి అనువాదం చేస్తే అమెరికా భారతీయుల సుతులు (అ భా సు లు) అయ్యారు. అమెరికా భారతీయ తల్లిదండ్రులు (అ భా త లు) అయ్యారు.

ఈ అమెరికాలో అభాసులకి, అభాతలకి మధ్యన ఘర్షణ చాలా కనిపిస్తుంది. అభాసులకి వ్యక్తిగతమైన స్వాతంత్ర్యం కావాలని కోరుకుంటారు. మాధ్యమిక పాఠశాలల్లో ఉన్నప్పుడు పిల్లలకి అటువంటి ఫ్రీడం ఇస్తే పిల్లలు ఎక్కడ పాడయిపోతారోనన్న భయం అభాతలకి ఉంది. అందువల్ల అభాసులు నలిగిపోతున్నారు. ఆభాతలు విపరీతమైన మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.2.5. సత్యం:

బాబుకి సైన్సులో మార్కులు తక్కువస్తాయి. అందుకని ఆ బాబు ప్రోగ్రెస్ రిపోర్ట్ దాచేసి ఇవ్వలేదని అబద్ధమాడతాడు. తండ్రి మంచి మాటలతో బుజ్జగించి అడిగిన నిజం చెప్పడు. వాడి తల్లి నాలుగు తగిలించే సరికి నిజం చెప్తాడు. తండ్రి వాణ్ణి బుజ్జగించి అబద్ధమెందుకాడావూ అంటే అబద్ధాలు మీరూ ఆడారంటూ ఉదాహణలు కూడా ఇస్తాడు. బాబు పుట్టినరోజుకి స్పైడర్‌మాన్ గేమ్‌కొని పెడతామని కొనలేదంటాడు. బాబుకి స్కూల్లో చెస్‌లో థర్డ్ ప్రైజ్ వస్తే వాళ్ళఅమ్మ అందరికీ ఫస్ట్ వచ్చాడని చెప్తుంది. ఓ అంకుల్ ఫోన్ చేస్తే తండ్రి ఇంట్లో ఉన్నాలేదని చెప్పమంటుంది. ఇవ్వన్ని అబద్ధాలు కావా! అని తన కొడుకు తండ్రిని ప్రశ్నిస్తాడు. అది విన్నతండ్రి, తన కుమారుడు అబద్ధాలాడాడన్న దాని కంటే తమతో అబద్ధం చెప్పాడన్న సంగతి తనను ఎక్కువ బాధిస్తోందని గ్రహించడంతో కథ ముగుస్తుంది. మనం చేసే తప్పులు గ్రహించకుండా అవే తప్పులు పిల్లలు చేయకూడదనుకునే తల్లిదండ్రుల మూర్ఖత్వాన్ని ఎత్తిచూపిన కథ ఇది.

సత్యం కథలో ఎదుటి వ్యక్తికి నీతిని చెప్పేటప్పుడు, ముందు మనం నీతిని పాటించాలనే సందేశాన్నిస్తుంది. పెద్దలు పలికే అబద్ధాలను పిల్లలు ఏ విధంగా అనుసరిస్తారో ఈ కథ తెలుపుతుంది. అంతేకాక సమాజంలో నిత్యజీవిత సత్యంలా, అన్ని వర్గాలకూ వర్తిస్తుంది ఈ కథ.

3.1.2.6. భయం:

శేఖర్, సావిత్రి భార్యాభర్తలు. వారిద్దరు కుమారుడు గోపాల్. అతడు తల్లిదండ్రులకు చెప్పకుండా సైన్యంలో చేరిపోతాడు. గోపాల్, రాజారావులు ఇద్దరు కాలేజిలో చదువుకున్నారు. కాలేజి టూర్ కని వెళ్ళి మిలటరీలో చేరిపోతారు. అక్కడ కార్గిల్ యుద్ధంలో రాజారావు వీరమరణం పొందుతాడు. ఆ వార్తను పేఫర్‌లో చూసిన శేఖర్ తన కొడుకు గోపాల్‌ను ఊహించుకొని బాధపడతాడు. యుద్ధం జరుగుతూనే ఉంది. గోపాల్ మిలటరీలో

ఉంటాడు. అందుకే శేఖర్, సావిత్రి దిగులుగా ఉన్నారు. అతని తోటి స్నేహితుడైనా రాజారావు చనిపోయినట్లు వార్తల్లో వచ్చింది. వాళ్ళ మనసుల నిండా భయం గోడమీద బల్లి కూడా శత్రుకూటంలో పొంచిఉన్న సిపాయిలా కనబడి కలవరపెడుతుంది. "కొన్ని వేల మంది దేశరక్షణ కోసం సిద్ధపడితే కొన్ని కోట్లమందికి సురక్షితమైన దేశం లభిస్తుంది"[9] అనుకుంటాడు. వెంటనే ఫోను మ్రోగింది. కాని ఫోన్ తీయడానికి శేఖరం భయపడతాడు. భయమన్నది మరిచిపోయిన గోపాల్ భవిష్యత్తువారిని కలవరపెడుతుంది. అలాంటప్పుడు తను క్షేమంగా ఉన్నట్లు గోపాల్ ఫోన్ చేయగానే వారి మనస్సుల్లో ప్రశాంతతనెలకొంటుంది. గుడికి బయలుదేరిన సావిత్రితో ఐదు నిమిషాలు ఆగు నేను గుడికి వస్తాను అంటూ శేఖర్ బయలుదేరతాడు. దానితో సావిత్రి భర్తవంక ఆశ్చర్యంగా నిలబడి చూస్తూ ఉండిపోతుంది కథ ముగుస్తుంది.

మనిషి భయాన్ని స్వార్థంతో ముడిపెట్టి విశ్లేషించే చాలా లోతైన కథ ఇది. ప్రతి ఒక్కరూ అందరి నమ్మకాలను గౌరవించి – అందరి ప్రాణాలు తమ బిడ్డల ప్రాణాలతో సమానమనుకుంటే ఈ ప్రపంచంలో అల్లర్లు, కొట్లాటలు, తీవ్రవాదాలు, యుద్ధాలు ఉంటాయా? అని ప్రశ్నించిన కథ ఇది.

3. 1.2.7. స్వేచ్ఛ

మాతృప్రేమకు మమకారాన్ని నిరూపించిన కథ ఇది. స్వేచ్ఛకథలో ఉత్తరం ద్వారా సాకేత్ అనే పిల్లాడి పెంపకం కంటే డ్రీమ్ యూనివర్సిటీలో ఎం.బి.యే చదవాలనుకోవడం ముఖ్యం కాదని ఓ తల్లి కూతురికి ఉత్తరం రాస్తుంది. కూతురికోసం ఆమె తన సంగీతాన్ని వదులుకున్నానని చెప్తూ "జీవితంలో గెలుపు సాధిద్దామని ఇక సంగీతం వైపు మళ్ళీ వెళ్ళలేదని, నా ఇష్టాన్ని, నా ఆశయాన్ని నాలోనే సమాధి చేసుకున్నానని, జీవితంలో కొత్త ఆశలు చిగురింప చేసుకొని, నా ఆశయ లక్ష్యంగా ఒక్కటే నా పిల్లల్ని తీర్చిదిద్దాలని ఆ లక్ష్య సాధన ఫలితమే నిన్ను ఎం.ఎస్. చదివేలా చేసింది. మీ తమ్ముడ్ని ఎం.బి.యే చేయించి అతిచిన్న వయసులోనే ఒక కంపెనీకి వైస్ ప్రెసిడెంట్ అయ్యేలా తీర్చిదిద్దాను కళాకారిణిగా నేను ఏమీ సాధించలేక పోయినా, ఆడదానిగా, ఒక తల్లిగా ఎంతో సాధించానన్న తృప్తి నాకుంది. ఇప్పుడు చెప్పు, నే కళకారిణిగా ఓడిపోయాననంటావా? తల్లిగా ఒక గృహిణిగా గెలిపొందాననంటావా?"[10] అంటూ తల్లి ఆమెకు హితబోధ చేస్తూంది. ఒక్కోసారి మనం నిదానంగా ఆలోచిస్తే భూతాల్లాంటి సమస్యలు కూడా మనముందు చీమల్లాగా అనిపిస్తాయి. నీ ముందున్న చీమని చూసి భూతంలా ఊహించుకుని నీ జీవితమే కాదు, నీ చుట్టూ అల్లుకున్న జీవితాలను కూడా నరకప్రాయం చేయకు ఒక తల్లిగా, ఆడదానిగా ఇదే నా ప్రార్థన అని కూతురికి గీతోపదేశం చేస్తుంది. తన కూతురు ఎప్పుడైతే విడాకులు తీసుకోవడానికి, విడిపోవడానికి సిద్ధపడిందో అమ్మా నాన్న ప్రేమల మధ్య సాకేత్ జీవితం వికసించేలా చేసుకోమని తల్లిచెప్తుంది కథ ముగుస్తుంది.

డ్రీం యూనివర్సిటిలో ఎం.బి.యే చదవాలని అనుకుని సాకేత్ అనే తన పిల్లాడిని వదలి, భర్త సమీర్ నుండి వేరు పడిపోయినందుకు తల్లి తను ఏ కారణంగా తన కుటుంబం కోసం తన జీవితాన్ని దారబోసింది. సంగీతమంటే ప్రాణమైన వదులుకొని సంగీత జీవితానికి చరమగీతం పాడి, పిల్లల్నిద్దరిని ఉన్నత స్థితిలోకి తెచ్చి, తల్లిగా, గృహిణిగా మంచిస్థానం సంపాదించుకుంటుంది. అందువల్లనే అమ్మానాన్న ప్రేమల మధ్య వాడిజీవితంలో ఎవరో ఒకరు ఏదో ఒకటి వదులుకొని సర్దుబాటు చేసుకొని జీవిస్తే వేరే రకంగా స్వేచ్ఛపొందవచ్చని ఈ కథ తెలుపుతుంది.

3.1.2.8. అవధాని మామయ్య:

అమెరికాకు వచ్చిన తెలుగు దంపతులు శ్రీరాం, మైథిలి. ఒకరోజు శ్రీరాం వాళ్ళ అవధాని మామయ్య శ్రీరాంకు ఫోన్‌చేసి తాము తమ కూతురు పురుడుకై అమెరికాకు వచ్చి నాలుగు నెలల అయిందని చెబుతాడు. ఆ మాటల్లోని మైథిలి కూడా తనకు దూరపు బంధువు అవుతుందని చెప్తాడు. శ్రీరాం దంపతులు అవధాని మామయ్య దంపతులకు అట్లాంటాకు రావాల్సిందిగా ఆహ్వానిస్తారు. అవధాని మామయ్య దంపతులు, శ్రీరాం దంపతుల ఆహ్వానాన్ని మన్నించి రెండు రోజులు వుందామని అట్లాంటాకు వస్తారు. అమెరికాకు రాకముందు అవధాని మామయ్య తన కూతురుని శ్రీరాంకు ఇవ్వాలనుకుంటాడు. జాతకాలు కుదరక ఆ ప్రయత్నాన్ని విరమించుకుంటాడు. అట్లాంటా వచ్చిన అవధాని మామయ్యకు మైథిలి పద్ధతులు, కట్టుబొట్టు ఎంతగానోనచ్చాయి. అమెరికాకు వచ్చి మూడేళ్ళైన మైథిలి కట్టు, బొట్టులో ఏ మార్పు రాలేదని అభినందిస్తాడు. అంతేకాక అమెరికాకు తన కూతురు వచ్చాక బొట్టు పెట్టడం మానేసిందని, వెంట్రుకలు కత్తిరించడం మానేసిందని, వెంట్రుకలు కత్తిరించేసిందని, చప్పుడు చేస్తున్నాయని మంగళ సూత్రాలు తీసి షోకేజ్‌లో పెట్టిన సంగతి ఖండిస్తూ మార్పు అనేది సహజమే కాని పూర్తిగా మారిపోవాల్సిన అవసరం లేదంటాడు అవధాని మామయ్య. అమెరికా వచ్చిన గుజరాతీ, తమిళులు తమ సంస్కృతిని నిలుపుకోవడంతో చూపుతున్న శ్రద్ధ తెలుగు వారిలో మచ్చుకైనా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తాడు. కూతురు పురుడుకై అమెరికాకు వచ్చిన వారు ఈ బంగారపు పంజరపు జీవితంలో ఇమడలేక పోతున్నామని అంటారు. పొద్దున్నే ఉద్యోగాలకు పోయే కూతురు, అల్లుడు ఎప్పుడెప్పుడు వస్తారని ఎదురు చూడటంలో తమ బ్రతుకు పక్కింటి తెల్లవాడి కుక్క బ్రతుకులాగా ఉందని బాధపడతాడు. స్థిమితం లేకుండా పరుగులు పెడుతూ ఉంటే ఈ అమెరికా జీవితం తనకు నచ్చలేదని, ఎప్పుడు సొంత ఊరికి వెళ్దామా అని ఎదురుచూస్తున్నామని మనసులోని ఆవేదన వ్యక్త పరుస్తాడు.

వృద్ధాప్య వయస్సులో తమని జాగ్రత్తగా చూసుకోవాల్సిన తమ పిల్లలు, వారి పిల్లల బాధ్యతలు కూడా తమనే తీసుకోమనడం ఎంతవరకు సమంజసమని అంటాడు. అంతగా పిల్లల్ని కని పెంచలేదని వారు పిల్లల్ని

కనకుండా ఉండటమే ఉత్తమమని తన మనస్సులోని భావాలు శ్రీరాం వద్ద వ్యక్తీకరిస్తాడు అవధాని మామయ్య. మైథిలి వద్ద అవధాని మామయ్య భార్య కూడా ఇలాంటి భావాలనే వ్యక్తీకరిస్తుంది. ఆ రెండు రోజులు శ్రీరాం దంపతులు అవధాని మామయ్య దంపతులకు తగిన విధంగా గౌరవించి పంపిస్తారు.

అవధాని మామయ్య దంపతుల అభిప్రాయాలు విన్న శ్రీరాం దంపతులు నాలుగైదేళ్ళల్లో ఇండియాకు వెళ్ళిపోవాలని నిశ్చయించుకుంటారు. అది అంత తేలికగా జరిగే పనికాదని వారి మనస్సులకు తెలుసు. వృద్ధాప్య దశలోనున్న తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన పిల్లలు, తమ పిల్లల బాధ్యతలను తల్లిదండ్రులపై మోపడంలో న్యాయంలేదని ఈ కథ తెలియజేస్తుంది.

దేశాన్ని బట్టి వ్యక్తులు తమ పద్ధతులు మార్చుకోవడంలో ఏ మాత్రం తప్పులేదని, కాని అంత మాత్రం చేత పూర్తిగా మారిపోవలసిన అవసరం లేదని చెప్పే కథ అవధాని మామయ్య. అమెరికాలోని మిగిలిన భాషల వారు తమ సంస్కృతి పట్ల అధికమైన ఆసక్తిని చూపుతూ దానిని నిలబెట్టుకుంటుంటే, అక్కడికి వెళ్ళిన తెలుగువారు మాత్రం దీన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన ఈ కథలో కనిపిస్తుంది. స్వదేశాన్ని వదిలి అమెరికాకు వచ్చిన తెలుగువారు తెలుగుదనాన్ని తెలుగుభాషను వదిలేస్తున్నారనే ఆవేదనను ఈ కథ వ్యక్తం చేస్తుంది.

3.1.2.9. టింకూ ఇన్ టెక్సాస్:

పిల్లల పెంపకం విషయంలో అమెరికన్ పేరెంట్స్‌ను కొన్ని విషయాల్లో మెచ్చుకోవాలి. చైల్డ్ సైకాలజీ మీద వచ్చిన ఒక మంచి కథ ఇది.

టింకూ వాళ్ళదీ అమెరికాలో స్థిరపడ్డ కుటుంబం. ఇండియా రావలసిన టింకూ రానని మారాం చేస్తాడు. ఎందుకంటే హేరీకి విమాన ప్రయాణమంటే వల్లమాలిన భయం. ఇంతకీ హేరీ అంటే టింకూకి ప్రాణ ప్రదమైన బొమ్మ. టింకూ సున్నిత మనస్తత్వాన్ని అర్థం చేసుకోకుండా, తల్లిదండ్రులు టింకూ ఇండియా వచ్చి తీరాలని ఒత్తిడి చేస్తారు. ఫలితంగా టింకూకి జ్వరం వస్తుంది. ఆ తర్వాత డాక్టరు సలహాతో టింకూ మనసెరిగి ప్రవర్తిస్తారు. అక్కడ పుట్టి పెరిగిన పిల్లలు అచ్చం అమెరికన్లలా ప్రవర్తిస్తుంటే మన సంస్కృతీ సంప్రదాయం అనుకుని గింజుకుంటే లాభం ఏమిటి? వాళ్ళతో మొండిగా వాదించడం కంటే మంచీ చెడూ అర్థమయ్యేలా చెబితే మంచిదని ఈ కథ నిరూపిస్తుంది.

బొమ్మను ప్రాణమున్న వ్యక్తిగా భావిస్తూ, దానితో ఇమాజినరీ ఫ్రెండ్ షిప్ చేసే తమ బిడ్డను ఎలా అర్థం చేసుకోవాలో తెలియక తికమక పడిన తల్లిదండ్రుల ఆందోళనను చిత్రించిన కథ ఇది. అమెరికాలో పెరిగే

పిల్లల మానసిక స్థితిగతులను ఈ కథ తెలుపుతుంది. తల్లిదండ్రులు పిల్లల మానసిక సమస్యలను అర్థం చేసుకొని, ఆ పిల్లల మానసిక స్థితిలోకే వెళ్ళి వారి సమస్యలను పరిష్కరించాలని ఈ కథ తెలుపుతుంది.

3.1.2.10. క్రిస్మస్ పార్టీ:

మనుషుల మనస్తత్వాలు, మానసిక ఘర్షణల్నీ, సాంస్కృతికంగా వాళ్ళ అంతర్గతంగా ఎదుర్కొనే పరయీకరణాన్ని ఈ కథ చిత్రిస్తుంది.

అమ్మమ్మలు, నానమ్మలు, క్రిస్మస్ పార్టీకి నిద్రపోకుండా చాలా సంతోషంగా గడుపుతారు. పసితనంలోవారు కనీవినీ ఎరుగని విధంగా ఆ క్రిస్మస్ పార్టీలో బొమ్మలతో చాలా ఎంజాయ్ చేస్తారు. అంతేకాక వీటితోపాటు పిల్లలు అల్లరే కాకుండా ఇష్టమైన తిను బండారాలు, సరదా ఆటలు ఎన్నో ఆడుకున్నారని రచయిత్రి ఈ కథలో తెలిపారు.

క్రిస్మస్ పండుగ రోజున డాక్టర్ మిత్రా, డాక్టర్ పరీనా దంపతులు పిల్లలందరికోసం క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేస్తారు. దానికి తమకు తెలిసిన వారందరిని ఆహ్వానిస్తారు. వచ్చిన వారందరు తమ పిల్లలందరిని ఒక బేస్మెంటులో ఉంచుతారు. పెద్దలందరూ ఎవరికి నచ్చిన టేబుల్ దగ్గర వారు కూర్చొని నచ్చిన డ్రింక్స్ తాగుతూ, అల్పాహారాలను ఆరగిస్తూ కబుర్లు చెప్పుకుంటారు.

ఆ నలభై మంది పిల్లల పర్యవేక్షణ కొరకు ఇండియా నుండి వచ్చిన డాక్టర్ పంచాగ్నుల చతుర్వేది అమ్మగార్ని ఉంచుతారు. ఇండియాలోని పిల్లలు అందరూ ఒకచోట చేరితేవారి ఆటపాటలు కాస్త ఎక్కువగానే ఉంటాయి. అందులోనూ ఆంధ్రప్రదేశ్‌లోని పిల్లల ఆటలకు హద్దు పొద్దు ఉండదు. దాగుడు మూతలు, గోళికాయలు, కర్రాబిళ్ళ, చెడుగుడు, అమ్మానాన్న ఆటలు, దొంగపోలీస్ మొదలైన ఆటలు లెక్కకు మిక్కిలి ఇది ఆంధ్రరాష్ట్రంలోని పిల్లల ఆటలు మన సమాజంలో ఉన్నాయి. అమెరికాలోని పిల్లలకు ఆంధ్రరాష్ట్రంలో జానపద పిల్లల క్రీడలు తెలియవు కదా. వారికి తెలిసినది వాళ్ళ తల్లిదండ్రులు డాక్టర్లు వాళ్ళు కూడా మెడలో స్టెతస్కోపు వేసుకొని డాక్టర్లుగా అనుకరించటం. మరొకడు పోలీస్ ఆఫీసర్ గాను, ఇంకొకడు మైకేల్ జాక్సన్ గాను అనుసరించటం. జెన్నీఫర్ అనే నాలుగేళ్ళపాప తనూ డాక్టర్‌నే అనగానే అదే వయసున్న శ్రీనివాస్ ఆడపిల్లలు నర్సులే కావాలి కానీ డాక్టర్లు కాకూడదు అంటాడు.

పిల్లలందరికి పెద్దపెద్ద మసాలా దోసెలు (భారతీయ వంటకం) వేసిపెడతారు. రాత్రి 11 గంటలకు డిన్నర్ ఏర్పాటు చేసి నాన్, వులై కోఫ్తా, స్పానిస్ రైస్, ఇడ్లీ, లజానియా రైస్ నూడిల్స్, వైట్ బ్రెడ్‌లో చేసిన చట్నీ,

సాండ్ విచ్, మాంగో మిల్క్ షేక్ మొదలైనవి. డిన్నర్ పూర్తియైన తర్వాత భారతీయులు కిళ్ళీలు వేసుకుంటారు. కాని అమెరికన్ అయిన డాక్టర్ రాబర్ట్ కిళ్ళీని పాన్ పరాక్, గుట్కాలు లాగా భావించవద్దన్నాడు. వచ్చిన అతిథిలందరూ వారి పిల్లల్ని తీసుకొని వెళ్ళేవారికి పరీనా, మిత్రాలు వైన్ బాటిల్స్ ఇచ్చిసాగనంపుతారు. ఈ ఇంట్లో పిల్లల ప్లే రూమ్స్‌లో ఉన్న రకరకాల బొమ్మలను చూస్తూ అమ్మమ్మ, నానమ్మలు ముఖ్యంగా డాక్టర్ చతుర్వేదిగారు. తమ జీవితంలో చూడని ఎరుగని బొమ్మలతో ఎంజాయ్ చేస్తారు. క్రిస్మస్‌పార్టీ కథలో నాకు మూడు ప్రధాన అంశాలు కన్పిస్తున్నాయి. పిల్లల ఆటలు, డిన్నర్ భోజనంలోని ఆహార పదార్థాలు, ఆతిథ్యంపుచ్చుకొని వెళ్తున్న వారికి వైన్ బాటిల్స్ ఇచ్చిసాగనంపుతారు.

3.1.2.11. వేపపువ్వు:

కొన్ని విషయాలలో పట్టు విడుపులుండాలి. లేకుంటే అంతరాలు మరీ పెరుగుతాయని చెబుతూనే నచ్చని వ్యక్తులలో కూడా ఏదో ఒక మంచిని వెదకాలని చెబుతూ పూడిపెద్ది శేషశర్మ వేపపువ్వు కథ రాశారు.

మాతృప్రేమ గొప్పతనాన్ని తెలుపుతూ రాశారు ఈ కథ. సత్య– దేవి భార్యాభర్తలు. సత్య ముక్కోపి. వారమ్మాయి “మీర” అమెరికన్‌ని పెళ్లి చేసుకుందని దూరంగా పెడతారు. సత్య అమెరికన్లపై పీకల్లోతు ద్వేషభావాన్ని పెంచుకుంటాడు. వారబ్బాయి కళ్యాణ్ మిత్రుడు యాంద్రును ఇంటికి తీసుకొస్తాడు. దేవి అమెరికన్‌ని తాకడానికి కూడా సంకోచిస్తుంది. కానీ యాండ్రు కుష్టురోగితో ఉన్న మథర్ థెరిస్సా చిత్ర పటాన్ని గిఫ్ట్‌గా ఇవ్వడంతో ఆమె అమ్మతనంతో యాండ్రు చేతిని నిమురుతుంది.

అమెరికాలో స్థిరపడ్డ తెలుగు కుటుంబాలలో ఎన్నో మార్పులు చూస్తున్నాం. ముఖ్యంగా పిల్లల పెళ్లి విషయానికి వస్తే, తెల్ల, నల్ల, చైనా. కొరియా, ముస్లిం, మెక్సికో పిల్లల్ని పెళ్లి చేసుకున్న పిల్లలు మన కుటుంబాలలో ఎంతమందో కనిపిస్తున్నారు. గత దశాబ్దంలో gay, lesbian పెళ్ళిళ్ళు అమెరికాలో బాగానే కనిపిస్తున్నాయి. ప్రవాసాంధ్రుల పిల్లలు కూడా అలా చేస్తే, అటువంటి జఠిల పరిస్థితులని ఎలా ఎదుర్కొంటాం అన్న ఆలోచనతో రాశారు. అటువంటి పరిస్థితులు అక్కడక్కడ మన తెలుగు వాళ్ళల్లో కూడా కన్పిస్తున్నాయి.

ఒక్కగానొక్క కొడుకు, తల్లిదండ్రుల కర్మకాలి గే (GAY)(స్వలింగ సంపర్కి) అని తెలిసి తల్లడిల్లిపోయిన తల్లి కథ ఇది. ఒక భార్యగా, అమ్మగా ప్రతి స్త్రీ పడే తపన ఇందులో కనిపిస్తుంది. భర్త మాటకు ఎదురు చెప్పలేకుండా, కొడుకుల ఇష్టాలను కాదనకుండా తనలో తాను అంతర్ముఖంగా బాధపడే ఒక మాతృమూర్తి కథ ఇది.

3.1.2.12. వీడిన మబ్బులు:

తల్లిదండ్రుల పట్ల కొడుకుల ప్రవర్తనారీతిని తెలిపే కథ ఇది. కొడుకులు విదేశాలలో ఉండటంతో, స్వదేశంలో తల్లిదండ్రులు ఆర్థికంగా బాగానే ఉన్నా మానసిక క్షోభను అనుభవిస్తున్నారని తెలియజేస్తూ రవి పాలంకి రాసిన కథ ఇది. ఒక గ్రామీణ రైతు వ్యవసాయం చేసుకుంటూ తన కొడుకుని చక్కగా చదివిస్తాడు. అతను కూడా తపాలా ఆఫీసులో సిటీలో ఉద్యోగం సాధిస్తాడు. ఆ గ్రామీణ రైతు కొడుకును పల్లెటూరికి రమ్మని ఆజ్ఞాపిస్తాడు. తపాలా ఉద్యోగి తల్లిదండ్రులనే పట్నానికి రమ్మంటాడు. అదే తపాలా ఉద్యోగి తన కొడుకుని అమెరికా పంపించి చదివిస్తాడు. అతను అమెరికాలోనే ఉద్యోగం చేస్తాడు. అతనిని తల్లిదండ్రులు ఆ ఉద్యోగం ఏదో ఇండియాలో చేసుకోవచ్చు వచ్చేయమని చెప్తారు. ఆ తపాలా ఉద్యోగి కొడుకు ఇండియాలో నా చదువుకు తగ్గ ఉద్యోగం లేదని, కావాల్సిన అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలియజెప్పి తన తల్లిదండ్రులను అమెరికాకు రప్పించడానికి ఒప్పిస్తాడు. అందుకు వీసాలను కూడా ఏర్పాటు చేయడంతో కథ ముగుస్తుంది.

తమ బిడ్డలు తమ వద్దే ఉండాలని తల్లిదండ్రులు. కాదు తల్లిదండ్రులే తమవద్ద ఉండాలని కోరుకునే బిడ్డల గురించి తెలియపరుస్తుంది ఈ కథ. అంతేకాక ఒకనాటి తన తండ్రి అవస్థ మరొకనాడు అతనికి రావటం సహజమే కదా! నేటి కొడుకులు – రేపటి తండ్రులు కదా! అని తెలుపుతుంది ఇది.

3.1.2.13. అసమర్థులు:

పిల్లలు ఆలోచనా పరిధుల్ని, స్వేచ్ఛాహద్దుల్ని పెద్దలు నిర్ణయించకూడదని, స్వతంత్ర్య విధానాన్ని వారు పాటించేలా చూడాలని, లేకుంటేవారు మానసిక వ్యాధిగ్రస్తులయ్యే అవకాశం ఉందని తెలియజేస్తూ రమ్యగీతిక ఈ కథ రాశారు.

డాక్టర్ దగ్గరికి ఒకామె నిద్రలేమి సమస్య వల్ల వస్తుంది. డాక్టర్ ఆమె లక్షణాలు తెలుసుకుని నిద్రలేమి వల్ల వచ్చే సైకో సోమాటిక్ ఇష్యూష్‌గా గుర్తిస్తాడు. ఆమె నోరువిప్పి తన సమస్య చెబుతుంది. చిన్నప్పటి నుండి తన తండ్రి పరీక్షల్లో అరమార్కు తగ్గినా బెత్తంతో బాదేవాడని, చదవకుంటే వీపుమీద వాతలు తేలేవని, అందుకని సొంత తెలివి చూపకుండా చెప్పింది చెయ్యమనే వాడని, సొంతంగా ఆలోచించే ఇచ్ఛ లేకుండానే జీవితమంత యాంత్రికమైపోయిందంటుంది. అంతేకాక తన తండ్రి ఇంట్లో నవ్వకూడదనే ఆంక్షలు పెట్టాడని అలా నవ్వుకి దూరమయ్యానని, నాన్న వెయ్యిబద్ద కొలతల సూత్రాలతో బతికానని, తన హృదయం జీవిత స్పందనలను కోల్పోయానని అంటుంది. డాక్టర్ ఆమెకు పుట్టిన బిడ్డతో ఉపశమనం పొందమని సంతోషాన్ని మించిన నిద్రమాత్ర ఇంకొకటి లేదని చెప్పి ఆమె బయటకి వెళ్ళాక ఆమెకి రాసిన ప్రిస్కిప్షన్‌లోని టాబ్లెట్లే తను వేసుకుని

ఆ రూమ్‌లోని గోడవైపు ఫోటోకేసి చూస్తుంది. తన తండ్రి కూడా తన ఆశలకు వ్యతిరేకంగా తనని డాక్టర్‌ని చేశాడు. ఆమె కొడుకుని ఆమెలాగే డాక్టర్‌ని చేశానని, హాస్పిటల్ అధిపతిని చేశానని గర్వంగా చెప్పడంతో కథ ముగుస్తుంది.

పిల్లల పెంపంకం వారి భవిష్యత్తుకి వెలుగు దారుల్ని పంచేలా తల్లిదండ్రులు నిర్ణయించాలి. క్రమశిక్షణ పేరుతో వారి ఆశల్ని, ఆశయాల్ని, స్వేచ్ఛను చంపేసి తమకు నచ్చిన విధంగా పెంచాలని తల్లిదండ్రులు పడే ఆరాటం ఒక్కోసారి పిల్లల జీవితాల్లో చీకటిని నింపేస్తుంది. పిల్లలు ఆత్మ న్యూనతా భావానికి గురై మానసిక సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. తమ పంతమే నెగ్గాలనుకునే పెద్దలు, పిల్లల కోరికల్ని ఆలోచనల్ని ఎదగనివ్వకుండా అదిమి పడుతున్నారు. సొంతంగా ఆలోచించే పరిజ్ఞానం అప్పటి పిల్లలకు కరువయ్యింది. వారి మానసిక సమస్యలు అంతరాల్లోనించి బయటపడి మానసిక వ్యాధిగ్రస్తులుగా పెరుగుతున్నారు. అందుకే అటువంటి సమస్యలనుండి పిల్లలను విడిపించాలని తల్లిదండ్రులను హెచ్చరిస్తుంది ఈ కథ. పిల్లల పెంపకంలోని లోపాలను ఎత్తి చూపుతూ రాసిన కథ ఇది.

ఒక చట్రంలో బిగించిన స్త్రీ మనసులోని భావాలను ఎంతో బాగా ఆవిష్కరించారు. కిందటి తరంలో ఎందరో స్త్రీల మనోచిత్రణ ఈ కథ. ఈ కథ చదివాక కొంచెం ఆత్మావలోకనం చేసుకోకుండా ఎవరు ఉండరేమో. అలాగే చాలా విషయాల్లో అసమర్థులమని గ్రహించిన తర్వాత కొంచెం బాధపడకుండా ఉండలేం. నిజ జీవితంలో సర్దుకుపోయి అసమర్థులుగా ఉండేది ఎంత మంది అని ప్రశ్నించే కథ ఇది. క్రమశిక్షణ పేరుతో ఎంతోమంది పిల్లలు ఎలా బాల్యంలో నలిగిపోతున్నారో, ఎలాంటి బాధను అనుభవిస్తున్నారో తెలిపిన కథ ఇది.

3.1.2.14. తీరం చెమ్మగిల్లింది:

మనిషి మరణిస్తే కుటుంబ సభ్యులు అతని చివరి కోరికను విస్మరించినా, మిత్రులు అతని చివరి కోరికైనటువంటి అస్తికల నిమజ్జనాన్ని నిర్వహించవలసి వచ్చిన విధానాన్ని తెలుపుతూ ఈ కథను రాశారు. భారతీయ ఆచారాల్లో అస్థిక నిమజ్జనం ఒకటి. వ్యక్తులు చనిపోయినా వారికిచ్చిన మాటల్ని మరువకూడదని వారి ఆశల్ని తీర్చాల్సిన బాధ్యత బతికున్న వారిపై ఉందని తెలియజేస్తూ కలశపూడి శ్రీనివాసరావు రాసిన కథ ఇది.

అమెరికాలోని న్యూయార్క్‌లో కుమార్‌గారు మరణిస్తారు. అక్కడే ఉన్న రామయ్య ఇండియాకు వెలుతున్న సూర్యానికి అక్కడున్న కుమార్ కొడుకుకు ఆ భస్మాన్ని అందించమని అది గోదావరిలో కలపమని చెప్పి చితాభస్మాన్ని ఇస్తాడు. ఇండియాలోని కుమార్‌గారి కొడుకులు చితాభస్మాన్ని వచ్చి పట్టుకెళ్తారని చూసి చూసి విసిగి రామయ్యగారి

సలహాతో సూర్యంగారు గోదావరిలో కలపడానికి వెళతాడు. వెంకటశాస్త్రి మరణంతో ఆమె భార్య వెంగమాంబ ఆయన భస్మాన్ని గోదావరిలో కలపడానికి డబ్బులు లేకపోయినా పక్కింటోళ్ళ ఆదరణతో గోదావరి తీరానికొస్తుంది. కుమార్‌గారి చితాభస్మానికి షోడష కర్మలు పూర్తయ్యాక పడవకు వందరూపాయలు ఇచ్చే స్థితిలో వెంగమాంబ లేదని పురోహితుడు సూర్యంగారితో చెప్పి ఆమెను కూడా తమతో పడవెక్కిస్తాడు. గోదావరి మధ్యకు వెళ్ళి చితాభస్మాన్ని అందులో కలిపాక వెంగమాంబ సూర్యంగారి ఒడిలో వాలిపోతుంది. అది చూసి పురోహితుడు కళ్ళు చెమ్మగిల్లాయి. పడవ నడిపేవాడి కళ్ళు చెమ్మగిల్లాయి. పడవతెడ్డు చెమ్మగిల్లింది. పడవ చెమ్మగిల్లింది. చెమ్మగిల్లిన పడవతీరం చేరి చెమ్మగిల్లిందని కథ ముగించారు రచయిత.

భారతీయ ఆత్మవారి సంస్కార సహిత ఆచారాల్లోనే ఉంది. తండ్రి చనిపోయినా ఆయన కిచ్చిన మాటకోసం అడవుల పాలైన శ్రీరాముడే దానికి పెద్ద ఉదాహరణ. మనిషి చనిపోయినా వారి అస్థికలను ప్రవహించే పుణ్యనదుల్లో కలిపితే వారి కర్మలుపోయి. పుణ్యలోకాలకి పయనిస్తారని గరుడ పురాణవచనం ప్రకారం ఆచరిస్తారు. ఈ కథలో వెంకటశాస్త్రి కుమార్‌లు తమ అస్థికలను పుణ్యనదుల్లో కలపాలని కోరుకుంటారు. కానీ కుమార్ కొడుకులు అస్థికలను ముట్టుకోరు. వెంకటశాస్త్రి అస్థికలను భార్య వెంగమాంబ కష్టనష్టాలకోర్చి సూర్యం సాయంతో గోదావరిలో కలుపుతుంది. వారి పిల్లలు ఆస్తులు పంచుకుంటారేగానీ అస్థికలను ముట్టుకోరు. వారి చివరి కోరికలను తీర్చాల్సిన బాధ్యత బతికున్న వారిపై ఉందనే భారతీయ తాత్త్విక చింతనా దృక్పథంతో రాసిన కథ ఇది.

3.1.2.15. అనుకూల ప్రతికూలాలు:

పాజిటివ్ థింకింగ్ అలవర్చుకుంటే జీవితాలు ఉన్నతంగా తీర్చిదిద్దు కోవచ్చునని ఈ కథలో మంగళా కందూర్ తెలిపారు. పిల్లల జీవితాలకు పునాదిని నిర్మించాల్సిన తల్లిదండ్రులు, బాధ్యతా రాహిత్యంగా ఉంటే వారి పిల్లల్లో ఏర్పడే అసాధారణ అలవాట్లు, విశృంఖల ప్రవర్తనను తెలుపుతూ రాసిన కథ ఇది.

గౌతమ్, శకుంతలలు పెళ్ళి చూపులప్పుడే ఒక ఒప్పందం చేసుకుంటారు. అదేంటంటే పెళ్ళయ్యి పిల్లలు పుట్టాక శకుంతల ఉద్యోగం మానేసి పిల్లల పెంపకంపై దృష్టిపెట్టి వారిని సంస్కారవంతుడిగా తీర్చిదిద్దాలి. వారికి పెళ్ళయ్యాక సంస్కృతి సంస్కారమనే పిల్లలు పుడుతారు. గౌతం కొలిగ్ రోహిత్‌కు రమ్యకు వివాహమై వారికి కూడా శ్రీ, అభి అనే పిల్లలు పుడతారు. రమ్య గర్విష్టి ఎప్పుడూ పిల్లల పెంపకంపై దృష్టిపెట్టకుండా డబ్బు, నగలు, చీరలు డ్రగ్స్‌కు అలవాటుపడి సస్పెండయ్యి బయటకొస్తాడు. అలాగే వారమ్మాయి పెళ్ళి చేసుకొని రెండేళ్ళు తిరక్కుండా అత్తారింట్లో ఇమడలేక, భర్తతో గొడవపడి విడాకులు తీసుకొని పుట్టింటికొచ్చి తాగుడుకి

అలవాటు పడుతుంది. కానీ శకుంతల మాత్రం సంస్కృతి, సంస్కార్ లను చిన్నప్పటినుంచి వారికి అధిక సమయం కేటాయించి వారి ఆలనా, పాలనా తనే చూసుకుంటుంది. పిల్లలకు వినోదం కలిగించే, విజ్ఞానాన్ని పంచే పుస్తకాలు చదివించేది. క్రమశిక్షణతో వారి పనులువారే చేసుకునేలా పెంచింది. డిబేట్‌లకు కాంపిటేషన్స్కు తయారుచేసింది. వారిద్దరు M.D, M.Tech లు చదువుకుంటారు. కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైన రమ్యను శకుంతల ఓదార్చి ధైర్యం చెప్పి కుటుంబాన్ని మార్చుకోమని సలహా ఇవ్వడంతో కథ ముగుస్తుంది.

పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపై ఆధారపడి ఉంటుంది. బాల్య, కౌమార, యౌవన దశల్లో పిల్లలు మట్టి ముద్దల్లాంటివారు. గురువుల, మిత్రుల ప్రభావం కంటే ఇంటి వద్దనుండే తల్లిదండ్రుల మార్గదర్శకత్వం పిల్లల భవిష్యత్తుకు కీలకంగా మారుతుంది. తల్లిదండ్రులు పిల్లలకి స్వేచ్ఛనివ్వాలి. కానీ అది పిల్లలకు మంచి చెడులను తెలిపే విచక్షణాజ్ఞానం ఉన్నప్పుడు ఇవ్వాలి. అలా కాకుండా మితిమీరిన స్వేచ్ఛపిల్లలను చెడు అలవాట్లకు దారితీయించి వారిని చీకట్లోకి నెడుతుంది. అందుకు పిల్లల తల్లిదండ్రులు, మార్గదర్శకులుగా నిలిచి వారినిఅనుక్షణం మంచి లక్ష్యాలవైపు గమ్యాలను ఏర్పరచుకునేలా చేస్తే వారు ఉత్తమ ప్రవర్తనతో, సమాజంలో మంచి పేరుతో, నైతిక విలువలతో కూడిన జీవనాన్ని గడుపుతారని రచయిత ఈ కథ ద్వారా తెలిపారు.

ఇందులో పిల్లల పెంపకంపై తల్లిదండ్రుల దృష్టిపెట్టి వారిని ఎటువంటి తప్పుచేయకుండా ఉండేటట్టు వారి బాధ్యతలను గుర్తెరిగి నివసించాలని తెలుపుతుంది ఈ కథ. అంతేకాక పిల్లలు తప్పు చేశారని కృంగిపోయే కంటే మీలో మార్పు తెచ్చుకుని ధైర్యంగా వ్యవహరించి పిల్లలను కాపాడుకుంటే ఇటువంటి తప్పులు జరగకుండా ఉంటాయని శకుంతల, రమ్యకు ధైర్యం చెప్పడం వల్ల ఆమెలోని అహంకారం అంతా తగ్గి బుద్ధి తెచ్చుకుంటుంది.

సమాజంలో అందరూ చెడ్డవారుకాదు. విదేశాలలో కౌన్సిలింగ్ అనే పదం ఎక్కువగా వాడతారు. మనకు మనమే కౌన్సిలింగ్ చేసుకోవాలి. ఇకపోతే ఎదుటి మనిషి ఏమనుకుంటాడో అనే భావాన్ని మీ మనసులో నుంచి తరిమివేయాలని రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.3. స్త్రీ - పురుష సంబంధాలు:

స్త్రీ – పురుష సంబంధాలు సమాజంలో అనేకరకాలుగా ఉన్నాయి. భార్య భర్తల సంబంధాలు, అన్నా చెళ్ళెళ్ల అనుబంధాలు, బావ మరదళ్ళ సంబంధాలు, ప్రేయసి ప్రియుల సంబంధాలు, స్నేహితుల సంబంధాలు, ఇంకా ఇలాంటివి అనేక సంబంధాలున్నాయి. ఈ విధంగా సమాజ అవసరాలకు బహిర్గతంగా కనిపించే సంబంధాలు కొన్నయితే, అంతర్గతంగా వారివారి నైతిక ప్రవర్తనను బట్టి పెరిగిన వాతావరణాన్ని బట్టి ఏర్పడేవి కొన్ని, ప్రకృతి సిద్ధంగా స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణ ఉంటుంది. ఈ ఆకర్షణ బాధ్యతాయుత సమాజావసరాలకు

భంగం వాటిల్లకుండా ఉండాలి. కాని ఈ సంబంధాలు కొన్నిసార్లు అదుపు తప్పి అరాచకాలకు గురికావచ్చు. దీనికి అక్కడ పరిస్థితులు, ఆయాసంబంధాలు, పెరిగిన వాతావరణం అనేవి కారణంగా ఉండవచ్చు. స్త్రీ పురుష సంబంధాలు అమెరికా తెలుగు కథా సాహిత్యంలో ఏ విధంగా ప్రతిబింబించాయో పరిశీలిద్దాం. 20 వ శతాబ్దం ప్రారంభం నుంచి అమెరికా తెలుగు కథలు ఒక రకమైన స్త్రీ, పురుష సంబంధాలను విభిన్న కోణాలతో ప్రతిబింబిస్తూ వచ్చారు అమెరికా రచయితలు.

3.1.3.1.ఇల్లు అంటుకుంది:

సమాజంలోని ప్రతి వ్యక్తికి వ్యక్తిగత బాధ్యత ఉంటుందని, ఈ బాధ్యతలను తప్పనిసరిగా నిర్వర్తించాలని ఈ కథ తెలుపుతుంది.

సాటి మనిషికి సహాయం చెయ్యాలని తెలిపే కథ ఇది. సమాజంలో ప్రభుత్వం మనకు ఏమి చేసిందని ప్రశ్నించే ఉపన్యాసకులు చాలా మంది ఉంటారు. అలాంటి ఉపన్యాసాలు ఇచ్చేకంటే మనం సమాజానికి ఏమి చేస్తున్నాం. మంచికానీ చెడుకానీ ఏదన్నా ప్రారంభం కావాలంటే ఒక మనిషి వల్లనే అదిసాధ్యం. మనకెందుకులే అని ప్రతిమనిషి అనుకోవడం వల్లనే మనం ఏపని చేయలేక పోతున్నాం. ఈ సమయంలో ప్రతిపౌరుడు తన బాధ్యత నెరవేర్చాలి, మన వీధులు, ఊరు, దేశం బాగుండాలి. మన బాగోగులు మనమే చూసుకోవాలి. అందుకు మనమందరం ముందుకు రావాలి అప్పుడే సమాజం బాగుంటుందని అరవింద, జ్ఞానోదయం చేస్తుంది శ్రీనివాస్‌కు.

3.1.3.2. అటా ఇటా:

చందన, సుధాకర్ ఇద్దరు స్నేహితులయ్యారు. ఆ స్నేహం ప్రేమగా మారి వికసించింది. సుధాకర్‌తో స్నేహం చేసి ఆమె శారీరకంగా ఒకటౌతుంది. సుధాకర్ ఇంటిదగ్గర ఇచ్చినమాట నిలబెట్టుకోవడం కోసం చందనతో ఇండియాకు వెలుతున్నానంటాడు. రెండు నెలల్లో తిరిగి వస్తానంటాడు. మా నాయనమ్మ అఖరిదశలో ఉందంటాడు. ఆమె తన పెళ్ళి చూడాలని ఆశపడుతుందని. మా వాళ్ళు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని చెప్తాడు. పెళ్ళి విషయం మాట్లాడగానే చందన కోపగించుకుంటుంది. ఇంతగా భారతీయ సంస్కృతిని వంట బట్టించుకున్న వాళ్ళు ఇలా చేయడం కొంత ఆలోచించదగ్గ విషయం అనుకుంటాడు. పైగా అమెరికా కల్చర్‌కు అనుగుణంగా ఇలా మారి చందన దగ్గరైందా లేక ఇండియా కల్చర్‌ను బట్టి దగ్గరై ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకుందో తెలియదు. అది విడమరచి చెప్పేలోపు కోపగించుకుని వెళ్ళిపోయింది. ఈ అమ్మాయిలు ఇంతే అటా ఇటా తేల్చుకోవడం కష్టం. అసలు ఓ ఇండియన్ అమ్మాయితో చనువు పెంచుకోవడం నాదే పొరపాటు ఎప్పటికైనా గొడవలు తప్పవు అనడంతో కథ ముగుస్తుంది.

అమెరికా ఆచారాలకు, స్వదేశీ సంప్రదాయాలకు మధ్య నలిగిపోతున్న జీవితాలకు ఏవి విలువైన మార్గాలని తికమక పడుతున్న యువతీ యువకులకు పరిష్కారం చూపిన కథ ఇది. అంతేకాక అమెరికా వెళ్ళి అక్కడ ఎంత మన ఆచారాలు, సంప్రదాయాలలో మన పిల్లలను పెంచినప్పటికి వారిలో ఎంతో కొంత మార్పు రావడమనేది సహజం. మన స్త్రీలైనా, పురుషులైనా కొంత వరకు మార్పుకు లోనవుతున్నారని రచయిత చెప్పినది వాస్తవం.

3.1.3.3. హెన్ పెక్ట్:

రోజు పార్టీలకు తీసుకువెళుతున్న భర్తపై భార్య రమ్యకు చిరాకు వస్తుంది. అక్కడ జరిగే వెటకారాలు, వెక్కిరింతలు, గొడవలు ప్రతీరోజు జరుగుతాయి. చివరికి ఎలాగైనా రాజేంద్ర, ప్రేరణ దంపతులతో చెప్పి భర్త శేఖర్‌ను మార్చాలని రమ్య చూస్తుంది. కానీ శేఖర్ మారడు, దానితో రమ్య ఒకరోజు శేఖర్‌తో గొడవపెట్టుకొని ఇంటినుంచి బయటకు వస్తుంది. రాజేంద్ర, ప్రేరణ దంపతులున్న ఇంటిముందు రమ్య గది అద్దెకు తీసుకొని ఉంటుంది. శేఖర్ మాత్రం ఏమీ పాలుపోకుండా ఇంటిలో ఒక్కడే ఉంటూ విచారంగా గడుపుతూ, ఏ పార్టీకి వెళ్ళినా రమ్య గురించి మాట్లాడుతున్న వారిని ఏమీ అనలేక పార్టీలకు మానేస్తాడు. ఇంటిపని, వంటపని పెళ్ళికాక ముందులాగే అన్నీ అతనే చేసుకుంటాడు. చివరికి తన తప్పు తెలుసుకొని రాజేంద్ర, ప్రేరణల సహాయంతో వాళ్ళ ఇంటికి వచ్చేస్తాడు. రాజేంద్ర, ప్రేరణ ఎంతో అన్యోన్యంగా ఉండటం చూస్తాడు. భార్యభర్తలిద్దరు వంటపని, ఇంటిపని ఎలా కలిసి చేసుకుంటున్నారో చూస్తాడు. తను తప్పు చేసానని బాధపడతాడు. అతనిలో పూర్తిగా మార్పువచ్చి రమ్యతో మాట్లాడాలను కుంటాడు. రమ్యని ఇంటికి పిలుస్తాడు. పాతజ్ఞాపకాలు గుర్తుకువచ్చి రమ్య నవ్వుకుంటుంది కథ ముగుస్తుంది.

స్త్రీ పురుషులిద్దరు కలిసి మెలిసి జీవించి, ఒకరికి ఒకరు సహాయం చేసుకొంటు, ఇద్దరు సమానంగా ఒకరికి ఒకరు తీసుపోకుండా, కుటుంబ కలతలు లేకుండా, ఉద్యోగం చేస్తున్నంత మాత్రాన భర్త కాబట్టి నా మాట వినాలనే వాదనలు పక్కనపెట్టితే ఆ సంసారం సుఖంగా, తాపీగా సాగిపోతుందని ఈ కథలో కనకదుర్గ తెలిపారు.

3.1.3.4.నందిని:

ప్రధాన పాత్ర నందిని తన స్నేహితురాలు మాధవితో జరిపే మొదటి సంభాషణలో అప్పటి వరకు పెళ్ళిగురించి ఆలోచించలేదంటూనే, పెళ్ళి తంతు అన్యాయంగా తోస్తోందని, పెళ్ళికోసం మరీ ఇంత రాజీపడాలా అని పెళ్ళి చేసుకోకుండా బ్రతకడమే నయం లాగుందని అంటుంది. తర్వాత అమెరికా వెళ్ళిపోయి ఎక్కువ

డబ్బు సంపాదించి, తన సహఉద్యోగి మార్క్ అనే అతనితో అమెరికాలో ఒకే ఇంట్లో ఉంటూ కాపురం చేస్తూ తన ఇష్టపూర్తిగా అతనితో కలుసుకుంటూ గర్భవతి అవుతుంది. పెళ్ళి చేసుకోకుండా తల్లికూడా అవుతుంది. ఆమె తల్లిదండ్రులు వచ్చి చెప్పినా మార్క్‌ను పెళ్ళి చేసుకునెందుకు ఇష్టపడదు. కొడుకు పుట్టాక వాడితో ఒంటరి జీవితం గడపాలనుకుంటుంది. మార్క్ ఆమెతో "నిన్ను నిన్నుగానే పెళ్ళిచేసుకుంటాను ఆ పైన నీ ఇష్టం" అని చెప్పి ఓ డైమండ్ రింగ్‌ని ఆమె వద్ద వదలి వెళ్ళిపోతాడు అప్పుడు ఆమెకు అతడిపై నమ్మకం కుదిరి ప్రక్కన నిద్రపోతున్న కొడుకుని ముద్దు పెట్టుకొని, ఎన్ని చెలియలికట్టలు దాటేక దొరికిందో తెలుసా ఈ వజ్రం నాకు అంటుంది.

మగాడు తన అందం, డబ్బు, హోదాలకు ఆకర్షితుడైనా దురవస్థకు జాలిపడినా గాని వ్యక్తిత్వమున్న ఆడది అతణ్ణి భర్తగా ఆమోదించ లేదు. స్త్రీ వ్యక్తిత్వాన్ని ప్రేమించే స్థాయికి ఎదగమని పురుషుల్ని ప్రబోధించే ఈ కథలో మనకు మరో చలం గోచరిస్తాడు "మా అన్న మగాడు అంటే తెలుసుగా ఇంజనీరింగుచేసి, పెసరట్టుప్మా చేసే ఐశ్వర్యారాయి కావాలి" అన్న వ్యాఖ్యకు నేటి యువకుల్లో ఎందరు అతీతులు? అప్పుడైనా ఇప్పుడైనా ఆడపిల్లను పెంచడమంటే పెళ్ళి కూతుర్ని తయారు చేయడమే? అన్న మాటను వ్యతిరేకించగల తల్లిదండ్రులెందరు? తోడుకోసం నిన్ను నువ్వే మర్చిపోతూ బతుకంతా ఈడ్వాలంటే ఒక్క మా దేశపు ఆడజాతికి తప్పా ఎవరివల్లా అవదు అంటే అందుకు భిన్నంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించిన మహిళలెందరు? ఈ కథ చదవడం ఒక అనుభవం ఆ అనుభవాన్ని స్వానుభవంగా మార్చుకోగల వారికోసం నవసమాజం ఎదురు చూస్తుంది.

3.1.3.5. ఎంగేజ్మెంట్:

పురుష ఆధిపత్యాన్ని ఎదుర్కొన్న స్త్రీ కథ ఇది. విదేశి వివాహ వ్యవస్థను తెలుపుతూ విప్లవ్ రాసిన కథ ఇది. చికాగోలో పనిచేస్తున్న అబ్బాయికి, న్యూయార్క్‌లోని అమ్మాయికి పరిచయం ఏర్పడుతుంది. న్యూయార్క్ అమ్మాయి ఇదివరకే ఒక అతనితో బ్రేక్‌అప్ అయి ఉంటుంది. వీరిద్దరూ పెళ్లికి ముందు ఎంగేజ్మెంట్ చేసుకుంటారు. కానీ ఇద్దరికి నచ్చకపోతే విడిపోవచ్చు. ఇదొక వింత ఒప్పందం. చివరికి వారిద్దరూ విడిపోతారు.

ఈ కథ స్త్రీ వాదానికి సంబంధించినది. మగవాడి ఆధిపత్యాన్ని గురించి చక్కగా తెలియజేస్తుంది. తను ప్రేమించిన స్త్రీ తనకు నచ్చిన డ్రస్ వేసుకొని రావడం ఆలస్యం అయ్యిందని అనుమానిస్తాడు. ఆమెకు స్వేచ్ఛ లేదు. డబ్బుకోసం అతడు ఆమెను ప్రేమించాడు. నిన్ను నేను పెళ్లి చేసుకుంటే తనకు పైసా డబ్బు ఇవ్వరని ఆమె చెప్పినప్పుడు, అతడు ఆమెను చెడాపెడా తిట్టి ఆమెనుండి దూరంగా వెళ్ళిపోతాడు. ఆమెకు ఇష్టమైన ప్రాంతం న్యూయార్క్ అతడికి నచ్చినచోటు చికాగో ఆమె అతడిని కాదంటుంది.

ఒక స్త్రీ జీవితంలోకి ఇద్దరు పురుషులు వచ్చినప్పుడు వారిద్దరు కూడా పురుష ఆధిపత్యాన్ని ఆమె మీద ప్రదర్శించారు. తనకి కావల్సిన స్వేచ్ఛలేదని ఇష్టాలు లేవని తెలుసుకొని వారివురిని దూరం చేస్తుంది. స్త్రీ మానసిక సంబంధమైన కథ. స్త్రీ స్వేచ్ఛావాద కథ ఇది.

3.1.3.6. అనుబంధం:

అమెరికా, ఇండియా దేశాలలో చట్టాల గురించి తెలుపుతూ మాచిరాజు సావిత్రి రాసిన కథ ఇది. ఈ కథలో అత్తకు బుద్ధిచెప్పి కోడలు తెడ్డు నాకిందట అనే సామెతకు సరిపోతుంది. ఏ దేశంలో నైనాసరే తాగుబోతు తండ్రులు, పొగాకు సంబంధ ఉత్పత్తులు త్రాగే, తినే ప్రబుద్ధులు ఎక్కడైనా ఒకటే. మన దేశంలో ఎక్కడైనా తరచుగా కొన్ని దృశ్యాలు కన్పిస్తుంటాయి. తమ బిడ్డలచేత, చిన్న పిల్లల చేత పొగాకును, బీడిలు, చుట్టలు, సిగరెట్టులు కొన్నిరకాల మాదకద్రవ్యాలను (పాన్,గుట్కాకైనీ) లను చిల్లర దుకాణాలనుండి తెప్పించుకుంటారు. ఇంకొందరు ఇంకొక అడుగు ముందుకువేసి వైన్‌షాపుల నుండి విస్కీలను తెప్పించుకుంటారు. వైన్‌షాపులలో 21సంవత్సరాలు నిండిన వారికి అమ్మకూడదనే బోర్డురాసి ఉన్నా, షాపు యజమానులు దానిని పెద్దగా పట్టించుకోవటం లేదు. ప్రభుత్వ పర్యవేక్షణ సక్రమంగా లేదు, చట్టం అమలు కఠినంగా లేదు. అదే విదేశాలలో 18 సంవత్సరాల లోపు పిల్లలకు బ్రాందీ విస్కిలను అమ్మితే ఆ షాపు లైసెన్స్‌ను రద్దుచేస్తారు. అదే మనకైతే చట్టాలు కఠినంగా వ్యవహరించవు.

ఈ కథలో ఇండియాలో పిల్లలని కొట్టెహక్కు వారి తల్లిదండ్రులకు కలదు. అదే విదేశాలలో వారిని తిట్టడం కొట్టడం చేసినా ఆ తల్లిదండ్రులకు శిక్షను విధిస్తారు.ఈ కథ అమెరికా, ఇండియా దేశాలలో చట్టాల గురించి చక్కగా వివరిస్తుంది.

లోకంలో ఎక్కడైనా రక్తసంబంధాల ఆత్మీయ అనుబంధాలు ఒకేలా ఉంటాయని తెలియజేస్తూ, తాగుబోతు తండ్రుల వల్ల బాధలను అనుభవిస్తున్న పిల్లల జీవన చిత్రణ ఈ కథలో ముఖ్యాంశం. కష్టాల్లో ఉన్న సాటి మనిషికి చేయూతనిచ్చి ఆదుకునే మానవత్వం మూర్తిభవించిన మనుష్యులు ఇంకా ఈ లోకంలో ఉన్నారనే నమ్మకాన్ని కలిగిస్తుంది ఈ కథ. మనకు నచ్చనివన్నీ పనికిరాని రూల్స్‌గా కొట్టి పారేసే వాళ్ళగురించి చాలా బాగా సహజమైన సంభాషణల ద్వారా చెప్పారు. ఇది మాచిరాజు సావిత్రి కలంనుండి ఉద్భవించి, పాఠకులను ఆలోచింపజేసిన కథ. ఇలాంటి కథలెన్నో సావిత్రి గారి కథా జాబితాలో ఉన్నాయి.

3.1.3.7. అయిదో గోడ:

అరవై సంవత్సరాల వయసులో ఉన్న ఒక "స్త్రీ" పునర్వివాహం చేసుకుంటే ఆమెను కూతురుగాని, వేరే స్త్రీలుగాని ఎంతవేరుగా చూస్తారో తెలియజేస్తూ ఈ కథను కల్పన రెంటాల రాశారు.

శారద భర్తను పోగొట్టుకున్న తర్వాత తన వాస్తవ జీవితంలోకి అడుగు పెడుతుంది. ఒక క్షణం కూడా వృధా చేయకుండా తనకు నచ్చిన జీవితాన్ని మొదలుపెట్టడం కోసం "తోడుకావాలి" అని ప్రకటనిస్తుంది. అది పెళ్లిలాంటి ఫార్మాలిటిస్ లేకుండా కలిసి జీవితం పంచుకోవడానికి, సామాజిక కార్యకలాపాలు, సంగీతం, సాహిత్యం అభిరుచి ఉన్నవారికి ప్రాధాన్యత అని పేపర్లో ప్రకటన ఇస్తుంది. ఇది జీర్ణించుకోలేని కూతురు ఆర్తి తన అమ్మను ప్రశ్నిస్తుంది, బాధపడుతుంది. అమ్మా! కోరికలతో రగిలిపోతున్నవా అని నిందిస్తుంది. తల్లి దానికి సమాధానంగా భార్య చనిపోతే పునర్వివాహానికి సిద్ధపడే పురుషుడిని సమర్థించే ఈ సమాజం, భర్త చనిపోతే పునర్వివాహానికి సిద్ధపడ్డ మహిళను మాత్రం సమర్థించలేకపోతుంది ఎందుకని కూతురిని ప్రశ్నిస్తుంది. పురుషునికైనా, స్త్రీకైనా జీవిత చరమాంకంలో ఒక తోడు తప్పనిసరని అంటుంది. భర్తతో వివాహమైన నాటినుండి తన అభిరుచులను ఎన్నింటినో తాను కోల్పోయానని, ఇకనైనా తన అభిరుచులతో ఏకీభవించే వ్యక్తితో తాను జీవితాన్ని పంచుకోవాలని ఆశిస్తున్నానని కూతురికి చెబుతుంది. చివరకు వాస్తవం తెలుసుకొని అమ్మ జీవితంలోకి తొంగిచూస్తుంది ఆర్తి.

స్త్రీ అణచివేతకు గురౌతూ తనకు నచ్చిన జీవితం గడపలేక పోతుందని రచయిత్రి ఈ కథలో తెలిపారు. పాత్రతో అంతర్మధనం జోడించి కథకు మరింత లోతును తీసుకొచ్చారు. ఒక స్టీరియో టైపును వ్యతిరేకిస్తూ మరో స్టీరియో టైపుని సృష్టించే పోకడమీద సునిశితమైన వ్యంగ్యం ఈ కథ. ఈ కథలో మోరల్ డైలమా గురించి, మనలో జీర్ణించుకుపోయిన విలువల హిపోక్రసీ గురించి ఎంత చెప్పిన తక్కువే.

3.1.3.8. జోయాన్:

ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా ఓర్పు- సహనం-క్షమ-ప్రేమ తదితర లక్షణాలు స్త్రీలకు సహజ గుణాలుగా ఉంటాయని ఈ కథ తెలియజేస్తుంది. ఈ కథలో అమెరికన్ అయిన జోయాన్ తల్లిదండ్రులు ఆమె చిన్నప్పుడే విడిపోతారు. జోయాన్ తండ్రి దగ్గర ఉంటుంది. జోయాన్ తండ్రి మరొక స్త్రీని వివాహమాడతాడు. కానీ వారిద్దరీ మధ్య ఎప్పుడు తగాదాలు జరుగుతూ ఉంటాయి. జోయాన్ కొంచెం పెద్దయ్యాక తండ్రి ఆమెను కూతురిగా గాక, మరొక రకంగా చూడటం మొదలు పెడతాడు. ఇది తట్టుకోలేని జోయాన్ ఇల్లు వదిలి వచ్చి సొంతంగా జీవించడం మొదలుపెడుతుంది. జోయాన్ కెవిన్ అనే వ్యక్తిని ప్రేమించి మోసపోతుంది.

ఈ కథలో రచయిత, జోయాన్ ఒకే కంపెనీలో పనిచేస్తూ ఉండటం వల్ల వారిద్దరి మధ్య మంచి స్నేహం ఉంటుంది. జోయాన్ తన కష్టసుఖాలన్నిటినీ రచయితకు చెప్పుకుంటూ ఉంటుంది. అనుకోకుండా ఒకరోజు జోయాన్ ఉద్యోగం పోతుంది. ఆ బాధలో వున్న జోయాన్‌ను రచయిత ఓదార్చి, ఆమెకు మనోధైర్యాన్ని అందిస్తాడు.

ఆ తర్వాత పని ఒత్తిడిలో ఉన్న రచయితకు జోయాన్ విషయాలు ఏమీ తెలియవు. తను జోయాన్‌ను కలిసి చాలా రోజులు అవుతుండటంతో తను ఆమెకు ఫోన్ చేస్తాడు, ఫోన్ కలవదు. జోయాన్ అపార్ట్‌మెంటు కూడా తాళంవేసి ఉంటుంది. ఒకవేళ జోయాన్ ఆత్మహత్య చేసుకుందేమోననే అనుమానం రచయితకు కలుగుతుంది.

ఒకరోజు అర్ధరాత్రి అనుకోకుండా రచయితకు జోయాన్ ఫోన్ చేస్తుంది. జోయాన్ తన వివరాలు చెబుతూ – పాత ప్రేమికుడు కెవిన్ మళ్ళీ తనను కలిసాడనీ, మంచివాడిగా మారినట్లు నటించి మరొకమారు తనను మోసం చేసాడనీ, తనను హింసించే ప్రయత్నంలో అతని కారు ప్రమాదానికి గురైందని, కొద్దిపాటి గాయాలతో తాను ఆ ప్రమాదం నుండి బయటపడ్డాననీ, కెవిన్‌ని అరెస్ట్ చేయించానని చెబుతుంది. జోయాన్ క్షేమంగా ఉందని తెలిసిన రచయిత ఎంతో సంతోషిస్తాడు. ఆమెను మరో ఉద్యోగ ప్రయత్నం చేయమని ప్రోత్సహిస్తాడు.

ఈ కథలో బలైపోయిన జోయాన్ జీవితం మనకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. కెవిన్ అనే మగవాడి ఉచ్చులో మోసపోయిన జోయాన్ చివరికి వాడిని పోలీసులకు అప్పగిస్తుంది.

3.1.3.9. అబద్ధంలో అతడూ ఆమె:

ఒక్కొక్కసారి ఒంటరిగా దూరప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు కాలక్షేపం కోసం ప్రయాణంలో ఎవరైనా తోడు దొరికితే బాగుండునని చాలా మంది అనుకుంటారు. అందులోను ముఖ్యంగా యువతి, యువకులైతే మరీ దగ్గరవుతారని తెలుపుతూ రాశారు. ఇందులో రైలు ప్రయాణంలో ఆకస్మికంగా పుట్టుకొచ్చిన యువతి, యువకుల ప్రేమను "అబద్ధంలో అతడూ ఆమె" కథలో శ్రీనివాస ఫణికుమార్ డొక్కా చిత్రించారు.

మొత్తం సింబాలిక్ గానే కథ నడుస్తుంది. కథలో పైకి చెబుతున్న విషయం ఒకటి. వెనుక అంతర్లీనంగా చెబుతోన్నది మరొకటి. భారతీయ తాత్విక దృష్టికీ, ఆధ్యాత్మికతకీ అద్దంపట్టే కథ ఇది. అతని పేరు మానవ్ (అంటే పురుషుడుకి ప్రతి రూపం). ఆమె మాయ (అంటే ప్రకృతి). అతను మొదట ఆమె అందాన్ని చూసి ఆకర్షితుడౌతాడు. (ప్రకృతి సహజ గుణం ఆకర్షణ) కాలాన్ని మించిన అబద్ధం లేదు. మనిషి పుట్టుక, జీవితం, మరణం ఇవన్నీ అబద్ధాలు. ఇవి జీవికి సంబంధించినవి. కానీ ఆత్మ ఎప్పుడూ వుంది. దానికి ఏవిధమైన వికారాలు లేవు. అందుకే వారు ఆడే ఆట కూడా విచిత్రంగా ఉంటుంది. నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా నమ్మి మాయలో పడిపోతారు మనుషులు. అదే ఆట ఆ రెండు పాత్రల చేత ఆడించారు రచయిత. చివరిగా కాలం ఆగిపోతుంది. ప్రయాణం అర్ధాంతరంగా ముగుస్తుంది. కానీ ఆత్మ ఈ శరీరాన్ని వదిలి వెళ్ళే ఆ సంధి సమయంలో జీవుడు నిజాన్ని ఒప్పుకోడు, పోరాడతాడు. ఈ దేహాన్ని పట్టుకు వేలాడాలని శత విధాల

ప్రయత్నిస్తాడు. అందుకే వారిద్దరూ చివర్లో వాళ్ళ ఇంటికి ఫోను చెయ్యడం వగైరాలున్నాయి. ఈ భావ కుసుమాలన్నింటికీ, దండలో దారం లాగ నిలుస్తుంది. చివరిలో వచ్చే అన్నమయ్య పాట దేహి నిత్యుడు, దేహములు అనిత్యాలు, ఈహల నా మనసా, ఇది మరువకుమీ..అంటూ కథ ముగుస్తుంది. ఈ కథను కొద్దిపాటి తాత్విక చింతనతో రాశారు.

3.1.3.10. సన్నిహిత సంబంధాలు:

స్త్రీ పురుషుల మధ్య ఉండాల్సిన స్నేహ పరిధులను గూర్చి అద్భుతంగా ఆవిష్కరిస్తూ విజయశ్రీ రాసిన కథ ఇది.

కుమార్, రాధ భార్యభర్తలు. వీరు అమెరికాలో స్థిరపడిన కొత్తలో అక్కడ పరిస్థితులను గురించి, అమెరికా వ్యక్తుల గురించి, వారి మనస్తత్వాల గురించి వీకెండ్‌లో గంటలకొలదీ మాట్లాడుకుంటూ చర్చించుకుంటూ ఉండేవారు. ఆ తర్వాత వీరికి పిల్లలు పుట్టడంవల్ల వారి చదువులకోసం ఆలోచించడం, పనుల ఒత్తిడితో మునిగిపోతూ ఉండడంవల్ల ఎవరి సంసారం వారిదిగా మారి, స్నేహితులతో కలుసుకోవడానికి కూడా ఖాళీ లేకుండా అయిపోతుంది. కుమార్‌కు అమెరికా వెళ్ళిన ఆరునెల్లకు కలెక్టర్ సమావేశంలో "రామం" అనే వ్యక్తి పరిచయమవుతాడు. వారిద్దరు స్నేహితులవుతారు. వీరిద్దరి స్నేహం బాగా బలపడుతుంది. వీరిద్దరి స్నేహంతో అభిమానం, నమ్మకం, అభిప్రాయాల మధ్య ఏకీభావం పెరుగుతుంది. ఇలా ఏర్పడిన స్నేహంలోకి రాధ మొదట జోక్యం చేసుకోకుండా ఉండేది. ఆ తర్వాత రాధకు, రామానికి స్నేహం బాగా కుదురుతుంది. రామం ఫోను చేయకపోయినా ఆ రోజంతా రాధ దిగులుతో ఉండేది. రామం మాత్రం రాధతో ఏ అనుభూతినైనా పంచుకోవాలనుకునేవాడు. రామం పెళ్ళయిన ఆరు నెలలకే ఇండియాలో జాబ్ రిజైన్ చేసి, అమెరికాకు వస్తాడు. రామం భార్య కమల ఏ ఉత్తరం రాసిన, అందులో కొన్ని విషయాలు రాధకు ఫోనులో చదివి వినిపించేవాడు. ఇలా ఏర్పడ్డ స్నేహంతో వారి మధ్య అనురాగం, అభిమానం, ఒకరిపై ఒకరికి గౌరవం పెరుగుతాయి. రామం భార్య అమెరికాకు వస్తుందని రాధకు ఫోనుచేసి చెప్తాడు. పైగా ఎయిర్‌పోర్టుకు రాధభర్తను, పిల్లలను పంపించమని ఆత్రుతతో అడుగుతాడు. రాధ సంతోషంతో ఒకే అంటూ ఫోనుపెట్టేస్తుంది. ఈ విషయం కుమార్‌కు చెబుదామని ఫోను చేసి చెప్పబోతుండగా పిల్లలు సురేఖ, కిషోర్ అల్లరి చేయడంతో ఫోను పెట్టేయడంతో కథ ముగుస్తుంది.

స్త్రీ పురుషుల మధ్య ఉన్న స్నేహసంబంధాలను తప్పుగా భావించరాదని, స్నేహం చేసినంత మాత్రాన తప్పుడుగా ఎవరు ప్రవర్తించరని తెలిపిన కథ ఇది. ఈ సమాజంలో స్త్రీ, పురుషులు మాట్లాడు కుంటే లేనిపోని

అపనిందలు వేసేవారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారు వారి అభిప్రాయాలు మార్చుకోవాలని రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.4. వైవాహిక సంబంధాలు:

స్త్రీ జీవితంలో అతిముఖ్యమైనది వివాహం. వివాహం అన్ని విషయాలలో ప్రధానంగా గుర్తించబడుతుంది. కాని ఇప్పుడు వివాహమనేది సమస్యగా మారుతుంది. వివాహ పద్ధతులు, వివాహంలో తీసుకున్న కట్నం మొదలైనవి నాడు కన్యాశుల్కం నేడు వరకట్నం పేరుతో తీవ్రరూపం దాల్చాయి. వివాహం వల్ల సరియైన జీవిత భాగస్వామి లభించడం, లభించక పోవడం వైవాహిక జీవితంలో సాధారణమే. జీవితంలో పొందే తృప్తి ఇవన్ని తదనంతర సమస్యలు. ముందు వివాహం గురించి చదువుకుంటే అమ్మాయిలకుండే అభిప్రాయాలు, పెళ్ళి చేసుకోవడానికి సిద్ధంగా ఉండి పెళ్ళికుదరక విసిగిపోయిన అమ్మాయిలు ఎందరో ఉన్నారు. ఇవేకాక అమెరికా దేశంలో నివసిస్తున్న మన తెలుగువారి పిల్లలకు ఇండియా వరుడిని వెతకాల లేక అమెరికా వరుడిని వెతకాలా అని తల్లిదండ్రులు సతమతమవుతున్నారు. కొంతమంది అమ్మాయిలైతే సంవత్సారాలు నిండిపోతున్న ఉద్యోగం వచ్చేవరకు పెళ్ళి చేసుకోకుండా ఉండడం వల్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

వివాహమైన మరుక్షణం నుంచీ భార్యకు భర్త, భర్తకు భార్య వశమైపోయే అపూర్వ బంధం వివాహబంధం. మన వివాహ వ్యవస్థను నమ్మిన వారికి స్వానుభవంతో, మన వివాహ బంధంలోని ప్రత్యేకతను ప్రదర్శించే కథలున్నాయి. అలాంటి మన వివాహ వ్యవస్థ నామరూపాలు లేకుండా మారిపోతుందని, పూర్వంలా పెళ్లిచూపులు, అంతకు ముందు జరిగే వాకబులూ, చాలా మట్టుకు కనుమరుగైపోతున్నాయి. పెద్ద పట్టణాల్లో అమెరికా పిచ్చి చాలామట్టుకు ముదిరింది. పిల్లల్ని అక్కడకు పంపడంలోను చదువు సంధ్యలకు, ఉద్యోగాలకు అలాగే ఆడ పిల్లల్ని అమెరికాలో ఉన్న భారతీయ పెళ్లి కొడుకులకు ఇచ్చి, అక్కడకు పంపేయాలన్న కోరిక ఎక్కువయింది. అంతేకాక వివిధ కోణాల్నుండి మన వివాహ వ్యవస్థను కూలంకషంగా అమెరికా తెలుగు కథలలో వివరించారు.

3.1.4.1. చీకటి వెలుగులు:

అమెరికా ప్రవాసాంధ్రుల కుటుంబాలలో రకరకాల సమస్యలు, కష్టాలు ఉన్నాయి. డిప్రెషన్‌తో సతమతమవుతున్న స్త్రీలు ఉన్నారు. భార్యలను అన్నిరకాలుగా హింసించిన మొగుళ్ళు ఉన్నారని చూచాయగా తెలియజేస్తుంది ఈ కథ. ఆ రెండు సమస్యలను కలిపి కథగా రాశారు పూడిపెద్ది శేషుశర్మ చీకటి వెలుగుల కథ.

మాధవి గృహహింస బాధితురాలు. పెళ్ళై అమెరికాకు వచ్చాక కాలేజిలో చేరి చదువుకుంటూ

ఉంటుంది. ఆ అమ్మాయి వంటిమీద దెబ్బలు గమనించిన అదే కాలేజిలో పనిచేసే కిషోర్ ఆ అమ్మాయి మీద సానుభూతితో ఆమెతో స్నేహం చేసి, భర్త ఇబ్బందులకు గురి చేస్తే ఇంట్లోంచి ఎలా బైట పడవచ్చో ముందు జాగ్రత్తగా సలహాలిస్తాడు. భర్తకు ఎయిడ్స్ వ్యాధి ఉందనే సంగతి తెలియగానే మాధవి ఇంట్లోంచి బయటపడి, షెల్టర్‌కు చేరుకొని కిషోర్ సహాయంతో ఇండియా వెళ్ళిపోతుంది. ఇక్కడ కిషోర్‌ది మరో రకమైన సమస్య. ఇండియా నుండి పెళ్ళి చేసుకొని తీసుకొచ్చిన భార్య నాలుగు గోడల మధ్య ఉండటంతో డిప్రెషన్‌కు గురైందన్న నిజాన్ని తెలుసుకోలేకపోవడంతో ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటుంది. తన తప్పు తెలుసుకున్న కిషోర్ దాన్ని సరిదిద్దుకోవాలనుకుంటాడు. శాడిస్టు భర్త నుండి బైటపడ్డ మాధవి, కిషోర్‌ను పెళ్ళి చేసుకోవడంతో కథ సుఖాంతమవుతుంది. తమ తమ జీవితాలలో ఎదురైన చేదు అనుభవాలే కిషోర్ మాధవిలను ఐక్యం చేసాయని తెలుస్తుంది.

వైవాహిక జీవితానికి సంబంధించిన అనివార్య సంఘటనల వల్ల తమ జీవితాలలో చీకటి సంభవించిన ఇద్దరు వ్యక్తులు పరస్పరం ఒకరినొకరు అర్థం చేసుకొని, అభిప్రాయాలను అందిపుచ్చుకుని తమ జీవితాలలో వెలుగును ఎలా నింపుతున్నారో తెలియజేసే కథ ఇది.

3.1.4.2. సర్ ప్రైజ్:

దాంపత్య జీవితంలో కలిగే ఇబ్బందులను పాతికేళ్ళుగా భర్త, భర్తగాకాక శాసకుడిగా నిలిచి పిల్లలు తనతో సంబంధం లేకుండా, ఆమెతో సంబంధం లేకుండా ఎవరి దారినవారు పోతే ఏం చేయాలో తెలియక మానసికంగా, శారీరకంగా కృంగిపోతు విడుదలకోసం ఒక ఇల్లాలు తీసుకొన్న నిర్ణయాన్ని తెలిపిన కథ సర్ ప్రైజ్. లత, సురేష్‌లు పాతికేళ్ళుగా కలసి కాపురం చేశారు. ట్వంటీఫిఫ్తు వెడ్డింగ్ యానివర్సిరీ రోజున వారికి మిత్రులు సర్‌ప్రైజ్ పార్టీ ఇస్తారు. భర్త కొడుకు, కూతురు తన అభిరుచులకెప్పుడూ ప్రాధాన్యత నివ్వలేదనీ– వారికి తోచినట్లు వారు జీవిస్తుంటే వారికి అనుకూలంగా తను ఇన్నేళ్ళూ జీవించాననీ – ఇప్పుడిక తను కొంతకాలం స్వతంత్రంగా తన కోసం జీవించడం కోసం ఇండియా వెళ్ళిపోతున్నాననీ చెప్పి అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తుంది లత. ఇది ఎందరో భార్యాభర్తలకు హెచ్చరిక.

3.1.4.3. అకాల వసంతం:

శంకరం వృద్ధాప్యంలో భార్య చనిపోయి ఒంటరిగా ఉంటూ ఏమి చేయాలో తోచక సతమతమవుతుంటాడు. తన పిల్లలు పెళ్ళిళ్ళు చేసుకొని ఎవరి కుటుంబాలను వారు చక్కదిద్దుకుంటూ 55 ఏళ్ళ వృద్ధుడిని పట్టించుకోకుండా

వదిలేస్తారు. ఆ జీవితం తనకు కష్టమనిపించడం వల్ల కూతురుకి, కొడుకు ఉదయ్‌కి తండ్రి రెండవ పెళ్ళి చేసుకుంటానని చెప్తాడు, నా ఉద్యోగం నేను చేసుకుంటానని చెప్తాడు. అదీ మీరు ఇద్దరు అంగీకరిస్తే మాత్రమే చేసుకుంటాను అంటాడు.

"అకాల వసంతం" కథలో శంకరం భార్య రెండున్నర సంవత్సరాల క్రితం పోతుంది. అప్పటికి పిల్లలిద్దరూ జీవితంలో స్థిరపడతారు. తండ్రి ఒంటరితనం భరించలేక ఆయన మళ్ళీ పెళ్ళి చేసుకుంటుంటే అంగీకరించడానికి వాళ్ళు ఒప్పుకోరు. వారికి ముందుచూపుతో మనసుపెట్టి ఆలోచించకుండా మెదడుతో ఆలోచిస్తారు. ఈ వాక్యం చదివేదాకా రెండింటికీ తేడా ఉన్నదని మనకు స్ఫూరించదు. ఏ వయసులోనైనా భర్తకు భార్య మాత్రమే తోడు కాగలదన్న నిజాన్ని ఈ కథలో ఎంతో తార్కికంగా తెలిపారు రచయిత.

3.1.4.4. మొగుడు కావాలా:

కుతురుకి పెళ్ళి చేయడం కోసం తల్లి జానకి ఎంతో ఆలోచిస్తుంది. కూతురి వయస్సు ఇరవై తొమ్మిది సంవత్సరాలు వచ్చేసాయి. కాని జానకికి ఎన్నో సంబంధాలు చూసాం ఏ సంబంధం నచ్చలేదు కుదరలేదని దిగులు పడుతుంది. పైగా జానకికి నలుగురు ఆడపిల్లలు. అనుకోకుండా ఒకరోజు తనకూతురికి వర్షం కారణంగా ఒక అతను ఎదురుపడతాడు. అతని గొడుగులో ఇద్దరు ఇంటికి తడవకుండా వెళ్తారు. ఆ పరిచయం ప్రేమగా మారి పెళ్ళిదాకా వస్తుంది. ఇరువర్గాల వారు ఒప్పుకుంటారు. వాళ్ళిద్దరికి పెళ్ళి జరిగిపోతుంది.

"ఇండియన్ పేరెంట్సు వాళ్ళ కలలు పిల్లల జీవితాలలో పండించాలనుకుంటారు" అనడం రచయిత్రి పరిశీలనా శక్తికీ కులం, గోత్రం సివంగుల్లా తలలూపినా మల్లెపూలైరాలాయి అనడం రచయిత భావుకత్వానికీ నిదర్శనాలుగా చెప్పవచ్చు.

3.1.4.5. మంచికాలం ముందు ముందు:

వివాహం తమ జీవితానికి ఎటువంటి అనుకోని మార్గాలకు మళ్ళిస్తుందో తెలుసుకొని బాధ్యతతో ప్రవర్తిస్తున్న రెండు స్త్రీ పాత్రల జీవితాలలో చట్టాలు ప్రాతిపదికగా చేసుకుని రాసిన కథ ఇది.

ఎంతో తెలివిగా మాట్లాడిన చెల్లెలు జయ గురించి, "ఒక్క రాత్రిలోనే ఎదిగిపోయిన జయని చూసి ఫ్ఫ్ ఆడపిల్లలు– అనుకున్నాడు శ్రీధర్" అనడంలో రచయిత్రి అవగాహన తెలుస్తుంది. "ఓపెన్ డైలాగులో రెండు పక్షాలు కలిసి సమస్య చర్చిస్తేనే పైకి రాగలుగుతాం" అన్న గొప్ప సందేశాన్నిచ్చిన ఈ కథ కథగా మాత్రం సాధారణం.

3.1.4.6. అదృష్టవంతుడు:

జీవిత వ్యాపారంలో లాభనష్టాలు బేరిజు వేసుకోవడంతోనే సరిపోతుంది. ఆఖరికి జీవిత భాగస్వామిని ఎన్నుకోవడంలో కూడా అటువంటి వాళ్ళని గ్రీడిలని, స్వార్థపరులని అందామా? వాళ్ళు చుట్టూవున్నా అందర్లోనూ తమ ప్రతిబింబాన్నే చూసుకుంటారు. ఉత్తరం రూపంలో కథ చకచకా సాగిపోయింది.

అమెరికా వెళ్ళి ఉద్యోగం చేస్తున్నానన్న గర్వంతో మంచి మంచి పెళ్ళి సంబంధాలను చూసి డబ్బు, హోదా, గ్రీన్ కార్డు ఉండి అమెరికాలో స్థిరపడిన నీలిమ అనే అమ్మాయిని పెళ్ళి చేసుకొంటాడు. ఆమె అమెరికా కల్చర్‌కు అలవాటుపడి భర్తను లెక్కచేయక మూవీస్‌కి, డేన్స్‌క్లబ్స్‌కి ఫ్రెండ్స్‌తో వెళ్ళిపోయేది. తినడానికి కూడా ఏమీ సమకూర్చేదికాదు. అలసిపోయి ఇంటికి వచ్చిన భర్తకు కనీసం ఏమీ వండివుంచేది కాదు. ఒకరోజు కోపంతో గద్దించిన భర్తవైపు ఆదోళాచూసి వెళ్ళిపోయి విడాకుల కాగితాలను పంపిస్తుంది. దానితో ఇతను సంపాదించిన డాలర్లన్ని లాయరుకు సమర్పిస్తాడు, ఇద్దరికి విడాకులైపోతాయి.

ఆ తర్వాత ముందు చూసుకున్న పెళ్ళి సంబంధం తాలూఖు అమ్మాయి సంధ్య అనుకోకుండా కన్పిస్తుంది. అమెరికాలో ఆమెతో సరదాగా అన్ని విషయాలు మాట్లాడి విషయం చెప్పి ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటాడు. దానితో ఆమె కోపంతో ఎగసిపడి అతనిని నిందించి చీకొట్టి ఆమె వెళ్ళిపోతుంది. అప్పుడు ఆమెను చేసుకొని ఉంటే పెళ్లైన తర్వాత ఎన్ని ఇబ్బందులు పడేవాడినో బ్రతికిపోయాను అదృష్టవంతుడిని అనుకుంటాడు.

ఈ కథలో ప్రధానంగా రెండు వస్తువులు కనిపిస్తాయి. పెళ్ళివిషయంలో తప్పటడుగు వేయడం, పెళ్ళిచేసుకున్నా నీలిమతో విడాకులు తీసుకోవడం, మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనుకున్న సంధ్య తిరగబడి అతనికి బుద్ధిచెప్పి వెళ్ళిపోతుంది. ఈ కథలో పురుషాహంకారం కన్పిస్తుంది. కట్నంకోసం ఉద్యోగం కోసం ఆశపడి చేసుకున్న సంబంధాలు ఎక్కువగా నిలవవు అని తెలుపుతుంది. ఒక స్త్రీ ఒక మగవాడి ఉచ్చులకు చిక్కకుండా తిరగబడి అతనికి బుద్ధిచెప్పడం ఈ కథలో మెచ్చుకోవలసిన విషయం. రెండో పెళ్ళి సంబంధానికి మనవాళ్ళ ఆంధ్రవాళ్ళు ఎక్కువగా ఆచరించరు కావున ఆమె తిరగబడటంలో అర్థం ఉంది.

3.1.4.7. ఆలంబన:

విఠల్ అనేవాడు లక్ష్మి మొదటిభర్త. కాని అతను స్కూలులో ఒక ఆమెను ప్రేమించి ఆమెతో ఎక్కడికో వెళ్ళిపోతాడు. లక్ష్మితో విడాకుల కాగితాలపై సంతకం చేయించుకొని నీ ఇంటికి వెళ్ళిపో ఇకరాకని చెప్తాడు. దానితో ఆమె ఇంటిలో ఒంటరితనాన్ని భరిస్తూ తన తండ్రి ఆరోగ్యం బాగోలేక చూసుకుంటూ కాలం వెళ్ళబోస్తుంది. లక్ష్మి చిన్నాన్న జగపతి, నాన్న పరశురామయ్య. జగపతి, పరశురామయ్య దగ్గర పొలం అమ్మించి లక్ష్మికి మంచి

అమెరికా సంబంధం తెచ్చి, గుడిలో పెళ్ళిచేస్తాడు. అమెరికాకు వెళ్ళిపోతున్న లక్ష్మి తన తండ్రిని ఎవరు చూసుకుంటారని దిగులుపడుతుంది. లక్ష్మి రెండో భర్త రఘురామ్ ఎడల్ట్‌కేర్ సెంటర్లో ఉంచు అనిచెప్పి, తనని వృద్ధుల ఆశ్రమంలో చేరుస్తాడు. నర్సులందరూ బాగా చూసుకుంటామని చెప్పి, అతనికి కావలసిన పరిచర్యలు మేము చేస్తామని హామీ ఇస్తారు. లక్ష్మి చేయిపై ప్రేమగా నిమురుతూ నవ్వుతాడు రఘురామ్. లక్ష్మి సిగ్గుతో ముడుచుకు పోతుంది కథ ముగుస్తుంది.

రెండోపెళ్ళైనా మంచి భర్త దొరుకుతాడు. లక్ష్మి చిన్నాన్న జగపతి లక్ష్మికి మంచి సంబంధం చూసి వివాహం చేసినందుకు చాలా సంతోషిస్తాడు. అలా జగపతి ఆ కుటుంబానికి సహాయం చేస్తూ వస్తాడు. ఆ కుటుంబంలో ఉన్న సమస్యలన్ని సర్దుకుంటాయి.

3.1.4.8. అపోహ:

పెళ్ళి చేసుకోకుండా ఉన్న కూతురికి తల్లిదండ్రులు దాంపత్య జీవితంలో ఎంతసుఖంగా, సంతోషంగా ఉన్నామో చెప్పి, పెళ్ళి పట్ల ఆమెలో ఉన్న అపోహలు తొలగించుకోమని తల్లి చెప్తుంది. అంతేకాక మంచి అబ్బాయిని చూసుకొని పెళ్ళి చేసుకోమని సలహా ఇస్తూ, నా అవగాహనలో లోపమేమైనా ఉందా అంటూ "పెళ్ళంటే ఆ మాట కొస్తే అసలు జీవితమంటే అన్నీ మనమను కొన్నట్లుగా కుదిరి ఖచ్చితంగా అతికినట్లు సరిపోయె ఆశల హరివిల్లుకాదు ఒక్కోసారి కొన్ని విషయాలలో రాజీపడటం తప్పదు. కొన్ని విలువైన వాటిని పొందటంకోసం మరికొన్నింటిని వదలుకోక తప్పదు. అసలు ప్రేమగా ప్రేమించిన వారికోసం చిన్నచిన్నత్యాగాలు చేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ అన్యోన్యంగా జీవించడంలో ఎంతో ఆనందం ఉంది. అదే ప్రక్రియకు నాంది. మా పాతకాలం వాళ్ళు లాజిక్‌కి ఇదే అందింది. అందుకే ఇప్పటికైనా మరోసారి మా మాటల గురించి ఆలోచించి, మేంతెచ్చిన సంబంధం కాకపోయినా, నీ మనసుకు నచ్చినదీ, నీవు మెచ్చినదీ అయిన సంబంధం చేసుకొని పెళ్ళి చేసుకొంటానంటే మాకే విధమైన అభ్యంతరం లేదు. పెరుగుతున్న మా వయసూ, ఆర్థిక పరిస్థితులూ, దూరభారాల దృష్ట్యా ఒకవేళ ప్రత్యేకంగా వచ్చి అక్షింతలు వేయలేకపోయినా, మనఃస్ఫూర్తిగా ఆశీర్వదిస్తాం. నువ్వు నీ పద్ధతులు మార్చుకొని నీ వైవాహిక జీవితాన్ని సంగమం చేసుకుంటే మనసారా అభినందిస్తాం"[11] అని తల్లి చెప్తూ నేనుచెప్పిన విషయాలు నీకునచ్చితే కనీసం వారానికొక్కసారైనా మాట్లాడుతూ గడిపే ఆనందాన్ని ప్రసాదించమని కోరుతూ, ఫోనుకోసం నమ్మకంతో బ్రతుకుతా నీ ఫోనుకోసం ఎదురు చూస్తూ ఉంటానంటూ కథ ముగిస్తుంది.

ఈ సమాజంలో స్త్రీలు వివాహ సంబంధాల విషయంలో వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారు. వారి తల్లిదండ్రులను ఆవేదనకు గురిచేస్తున్నారు. అబ్బాయిల ప్రవర్తన చూసి ఇప్పటి కాలం అమ్మాయిలకు పెళ్లిపైన ఆసక్తి తగ్గిపోతుంది. కనుక నచ్చిన వాడిని మీరే వెతికి చేసుకోని వివాహబంధాన్ని కొనసాగించమని, నీలో

ఉన్న అపోహలను తొలగించుకోవాలని తల్లి హితబోధ చేస్తుంది. అంతేకాక అందరబ్బాయిలు ఒకేలా ఉండరని కూడా బోధిస్తుంది ఈ కథ.

3.1.4.9. పెళ్ళి:

పెళ్ళి చూడాలనే ఆలోచనల్లోంచీ వచ్చినదే దీనిలోని స్త్రీ పాత్రకి ఉన్న వ్యసనం లాంటి కోరిక. తిరిగి స్వంతదేశం వెళ్ళి అక్కడ ఉండగలిగే విధానం లేక, వెళ్ళలేని ఆశక్తతతో, ఏ పని చేస్తే ఆ కోరిక కొంత తీరుతుందో అనేది ఎవరికయినా వారివారి ఆలోచన అభిప్రాయాల మీద ఆధారపడి ఉంటుంది. శ్రీదేవి పాత్రకి పూర్తి సాంప్రదాయక పద్ధతిలో తెలుగుదేశంలో పెళ్ళి చూడాలన్న కోరికతో పరాయి దేశంలో ఉండే కొన్ని పాత పద్ధతులను అలవాట్లను మార్చుకోలేక వాటికోసం వెంపర్లాడే పరిస్థితి నుండీ బయట పడలేకపోతున్న వారి గురించి, పరాయి దేశంలో ఒక స్త్రీ తన ఆత్మాభిమానాన్ని ఏ విధంగా నిలుపుకోగలదోనన్న సంగతి ఇక్కడ ముఖ్యం. ఆ విధానంలో శ్రీదేవి భర్త మామకూతురు భర్త కేన్సర్ వ్యాధితో చనిపోతే అరవై ఏళ్ళునిండినా రెండోపెళ్ళి చేసుకోవడానికి నిశ్చయించుకున్నాడు. శ్రీదేవి కోపంతో ఎదిరించింది కాని ఆమె కోరిక పెళ్ళిచూడడం భారతదేశం సంస్కృతి సంప్రదాయాలతో మళ్ళీ వివాహం చేసుకోవడానికి అంగీకరించింది. కాని మనచట్టం ప్రకారం రెండో పెళ్ళినేరమని కూడా రచయిత ఆలోచించలేదు.

పెళ్ళి కథలో శ్రీదేవి తన పెళ్ళి తనే సరిగ్గా పట్టించుకోదు. ఇతర పెళ్ళిళ్ళు చూసే అవకాశం రాదు. ఆ తర్వాత పెళ్లి చేసుకొని అమెరికా వెళ్ళిపోతుంది. అమెరికాలో మన పెళ్ళిళ్ళు చూసే అవకాశం ఆమెకు రాలేదు. దీనితో భారతీయ సంప్రదాయంలో జరిగే పెళ్లిచూడనే కోరితో రాయబడింది ఈ కథ. శ్రీదేవి చాలా ఏళ్ళ తర్వాత భర్త మరో పెళ్ళికి సిద్ధపడతాడు. శ్రీదేవి కోపంతో ఎదిరించినా కాని మన ఊళ్ళో పెళ్ళి చేసుకోండి కనీసం ఒక్క పెళ్ళి చూసే అదృష్టం కలుగుతుంది నాకు అంటుంది. ఈ కథలో అల్పాక్షరాలతో అనల్పార్థాలు పలికించారు. ఈ కథలోని సందేశాలను పోగు చేసుకోవడం పాఠకుని సమర్థతను బట్టి ఉంటుందని రచయిత తెలిజేశారు.

3.1.4.10. తోడు:

ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య స్నేహం బలపడి అభిప్రాయాలు కలిసి వివాహానికి ఎలా దారితీసాయోనన్న విషయాన్ని తెలిపుతూ రాధికనోరి రాసిన కథ ఇది.

అమెరికాలోని విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న మైత్రేయి, స్నేహలు చక్కని స్నేహితులు. ఇరువురి ఆలోచనలు అభిప్రాయాలు ఒక్కటే, పెళ్లి చేసుకుంటే తమ ఇష్టా ఇష్టాలకు, స్వేచ్ఛకు భంగమని నమ్మేవారు. కాని ఇద్దరికి ఒకరిమీద మరొకరికి ఏదో తెలియని ఆత్మీయానుబంధం. ఒకరికి కష్టంవస్తే మరొకరు ఓదార్చుతారు. ఒకరికి ఆనందం కలిగితే ఇద్దరూ కలిసి ఆనందంగా ఉంటారు. ఇలా కష్టాన్ని సుఖాన్ని పంచుకోవడానికి ఒక తోడు ఎప్పుడూ మనతోనే ఉంటే బాగుండుననే ఆలోచన కొన్ని సంఘటనలవల్ల ఇద్దరికి అన్పిస్తుంది. చివరికి ఇద్దరూ పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి రావడంతో కథ పూర్తవుతుంది.

ఈ కథలో పెళ్లికోసం, ప్రేమికుల మధ్య జరిగే సంభాషణల కోసం ఉంది. పెళ్లి తర్వాత ఒకరిపై మరొకరికి ఆకర్షణలు తగ్గి, వారి అంతరాన్నిపెంచి, జీవితంలో అశాంతిని తెచ్చిపెట్టుకుంటారనే విషయాన్ని తెలుపుతుంది. ఇది ప్రేమకు ముందు ఆడ, మగల మధ్య పెళ్లిని, తర్వాత భార్యభర్తల మధ్య ఉండే మానసిక స్థితిని తెలియజేస్తుంది.

3.1.5. భార్యాభర్తల సంబంధాలు:

సంసారం ఒక సాగరం లాంటిది అన్నారు మనపెద్దలు. సాగరాన్ని ఈదడం ఎంత కష్టమో అలాగే సంసారాన్ని ఈదడం అంతే కష్టం. అలాగే భార్యాభర్తలిద్దరు ఒకరికొకరు సహకరించుకొని సర్దుబాటు చేసుకుంటూ బ్రతికితే ఆ సంసారం సుఖంగా ఉంటుంది. గొడవలు లేని భార్య భర్తలుండరేమో కాని భార్యాభర్తలిద్దరు ప్రేమానురాగాలతో ఎలా ఉండాలో అమెరికా తెలుగు కథల్లో కనిపిస్తాయి. అమెరికా లాంటి విదేశాలకు వెళ్ళినప్పుడు భార్యభర్తల అనుబంధాలు మరింత బాగుండాలి. ఒకరికి ఒకరు గౌరవించుకోవలసిన ఆవశ్యకత ఏంతైనా ఉంది. ఉరుకుల పరుగుల జీవితంలో భార్యభర్తలు మరింత సన్నిహితంగా ఇంటి పనులలో సమానంగా పాలుపంచుకోవాలి. ఇతర దేశాలలో భార్యాభర్తల మధ్య ఉండాల్సిన ప్రేమానురాగాలను, సర్దుకుపోవలసిన ఆవశ్యకతను అమెరికా తెలుగు కథలు నొక్కి చెబుతున్నాయి.

3.1.5.1. కలనుండి ఇలకు:

పద్మినికి ఆర్థిక స్వాతంత్ర్యంలేదని అనుకొని భర్త డ్రస్సులు నీకు అవసరమా అన్నచిన్న కారణంచేత అలిగి అమెరికా నుంచి భారతదేశం వచ్చేస్తుంది. ఆమె ఇంగ్లీషు టీచరుగా స్కూలులో పనిచేస్తుంది. ఆర్థికంగా స్థిరపడినాగాని ఎప్పుడూ భర్త ధ్యాసే చివరికి వెకేషన్‌కు ఇండియా వస్తున్నానన్నా భర్త ఉత్తరం చూసి సంతోషిస్తుంది. భార్య పద్మిని తెల్లవారుజామున ఎయిర్‌పోర్టుకు వెళుతుంది. భర్త రవిని కలుసుకుంటుంది. వచ్చావా "పద్మిని అంటాడు రవి పద్మిని ముఖంలోకి సూటిగా చూశాడు. అతని కళ్ళల్లో నీళ్ళు నిండాయి. నువ్వు నా మీద కోపంతో ఇండియా వచ్చేసినప్పుడు మాత్రం హృదయం బద్దలయ్యేలా దుఃఖించాను. ఆ క్షణంలో నేను మగాణ్ణి అన్న సంగతి మర్చిపోయాను"[12] అని అంటాడు. దానితో ఇలా చూడండి "నేను మిమ్మల్ని విడిచి ఎలా

ఉండగలననుకున్నారు ఇన్నాళ్ళు నేను బ్రతికి ఉన్న శవాన్నయ్యాను మిమ్మల్ని విడిచి వచ్చినందుకు దుఃఖంతో నరకాన్ని అనుభవించాను అని వాపోతుంది”[13]. రవి తన తప్పు తెలుసుకొని అలా వెళ్ళిపోకు పద్మా ఏదో కేసు చికాకుల్లో ఫ్యూలిష్‌గా బిహేవ్ చేసాను. ఎంతో రిగ్రేట్ అవుతున్నానో తెలుసా హూ మీరెందుకు బాధపడటం, సంపాదించేవారు మీరు మీ ఇష్టం వచ్చిన మాటలు అనవచ్చని బాధగా అంటుంది. పద్మిని అలా బాధపడకంటూ నువ్వలా కళ్ళనీళ్ళు పెడితే నాకు సుఖం ఉండదు. మనశ్శాంతి ఉండదు. రవి గొంతులో ఓటమి, నిరాశ, బాధ ధ్వనిస్తాయి. రవి తలను హృదయానికి అదుముకోవడంతో కథ ముగిస్తుంది.

“కలనుండి ఇలకు” అనే కథ ఒక భార్యగా మాత్రమే అమెరికాకి వచ్చిన స్త్రీ ఆవేదన గుర్తించదగింది. చాలామంది ఆడవాళ్ళు ఉద్యోగాలు చేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించి తమకంటూ ఒక గుర్తింపును సాధించిన అమెరికా సామాజిక నేపథ్యంలో గృహిణిగా మాత్రమే ఉన్న స్త్రీ పడగలిగే బాధలు తక్కువేం కాదు. కథానాయిక కూతురితో పాటు ఇండియాకి తిరిగివచ్చి ఉద్యోగంలో చేరుతుంది. ఉద్యోగం చెయ్యడం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్నీ, మునుపులేని ఆత్మ స్థైర్యాన్నీ సంపాదిస్తుంది గానీ, భర్తకు దూరంగా ఉంటున్న లోటును పూరించుకోలేదు. తన తప్పును తెలుసుకున్న భర్తదాన్ని సరిదిద్దుకోవడానికి సిద్ధమవడంతో కథ సుఖాంతమవుతుంది.

3.1.5.2. తప్పెవరిది:

సునీతను అమెరికా వెళ్ళిన ఇండియన్ చేసుకొని అమెరికా తీసుకెళతాడు. అక్కడ ఆమెభర్త ప్రసాద్ ఆమెను చూసి వ్యంగ్యంగా మాట్లాడమే కాకుండా, ఆమె మనసు అర్థం చేసుకోకుండా అతని పనులను అతను మాత్రం చూసుకుంటూ అందరిని భోజనానికి పిలుస్తుంటాడు, అందరిముందు అవమానాలపాలు చేస్తుంటాడు. పైగా సూటిపోటి మాటలతో వేధిస్తూ వంటింటి కుందేలుగా మారుస్తాడు. ఇలా చేస్తున్న భర్తను చూసి తప్పెవరిది? అని ప్రశ్నించుకున్న ఒక స్త్రీ కథ ఇది.

కొత్తదేశం కొత్త పద్ధతులు, ఎవరూ తెలియని కొత్త ప్రపంచంలోనికి అదిరే గుండెల్తో కాలుపెట్టిన స్త్రీ తన సమస్యలను ఎదుర్కొన్న విధానం మనకు కనిపిస్తుంది. ఆమె పార్టీలకు చీరకట్టుకుని వెళ్ళినప్పుడు ఎదుటివారి హేళనలు ఈ కథలో ఉన్నాయి.

3.1.5.3. పాపంపెళ్ళి కొడుకు:

వేణు అమ్మ నాన్నలకూ ఇచ్చిన మాటకు తలవంచుకుంటాడు. వివాహం చేసుకుంటాడు. భార్య అతనిలో ఏకాగ్రత పట్టుదలనుపెంచుతుంది. మంచి ఉద్యోగంలో చేర్పించడం కోసం కఠినంగా వ్యవహరిస్తుంది. ఆమె

భర్తకు బుద్ధి వచ్చేలా చేస్తుంది. డబ్బు సంపాదించే పురుషుడు స్త్రీని ఎలా శాసించగలడో అలాగే సంపాదనలేని పురుషుణ్ణి స్త్రీ శాసించగలదు. కానీ మీనాక్షి అలా కాకుండా ఉన్నతమైన భావాలతో అతనిని మార్చి ఇంజనీరింగు డిగ్రీలో సీటుకోసం డొనేషన్ కడుతుంది. అంతేకాక మిష్టర్ వేణు కష్టపడి పనిచేసి తెలివి తేటల్ని అభివృద్ధి చేసుకోమని హెచ్చరిస్తుంది. మిమ్మల్ని ప్రతిసారి నేను పరిశీలనగా చూస్తూనే ఉన్నా, మీ కోరికలు కొండంత, కృషి సూదిమొనంత, వాస్తవాన్ని తెలుసుకోండి అని ఆమె భర్తను పూర్తిగా మార్చుకొంటుంది.

ఏ ఉద్యోగం లేకుండా తిరుగుతున్న వేణును, వేరే అమ్మాయి పెళ్ళి చేసుకొని ఇంజనీరింగులో సీటు వచ్చేలా చేసి ఫీజులు కట్టిచదివిస్తుంది. అంతేకాక తన మాటల ద్వారా భర్తను మార్చుకొని ఉద్యోగంలో స్థిరపడేలా చేయడం ఈ కథలో మనకు కనిపిస్తుంది.

3.1.5.4. అగాధం:

శేఖర్ తన సొంతదేశంలో ఉన్న తల్లిదండ్రులను అమెరికాకు తీసుకొచ్చి పెంచుకోవాలను కుంటాడు. చిన్నతనం నుంచి ప్రేమనురాగాలతో పెంచిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవాలను కుంటాడు. కానీ తన ఆలోచనలకు భార్య సుశీల అడ్డుకట్టవేస్తుంది, దాంతో శేఖర్ చాలా బాధపడతాడు. శేఖర్ తల్లి కెన్సర్‌తో బాధపడుతున్నప్పుడు ఆమెను అమెరికాకు తీసుకొచ్చి వైద్యం అందించాలనుకుంటాడు. అంత డబ్బుపెట్టి వైద్యం చేయించలేమని భార్య అనడంతో ఆగిపోతాడు. 25 సంవత్సరాలు తమ వైవాహిక జీవితంలో తాను కోరిన ఈ కోరికను అంగీకరించని భార్యపై విపరీతమైన కోపం తెచ్చుకుంటాడు. ఆ తర్వాత శేఖర్ తల్లి మరణించిందనే వార్త వస్తుంది. వెంటనే భారతదేశానికి బయలుదేరుతూ తన మనసులో ముద్రించబడి ఉన్న ఆగ్రహాన్ని ఒక లేఖలో నింపి స్వదేశానికి వెళ్తాడు. ఆ లేఖలో శేఖర్ ఇండియా నుంచి వచ్చేటప్పుడు తన తండ్రిని కూడా తీసుకొస్తానని రాస్తాడు. ఆ ఉత్తరం చదివిన భార్య సుశీల, శేఖర్ తనను అర్థం చేసుకోలేదని బాధపడుతుంది. అధిక ఖర్చుతో ముడిపడిన అమెరికా జీవితంలో ఆమె కుటుంబ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవహరించిన తీరును అపార్థం చేసుకున్నాడని సుశీల బాధపడుతుంది. ఈ విషయం ఆమె స్నేహితురాలైన ఉమకు చెప్పుకుంటుంది. ఉమ నీవు చేసింది మంచిపనేనని సమర్థిస్తుంది. అంతేకాక అతను ప్రవర్తించిన తీరును కూడా దుయ్యబడుతుంది. పైగా శేఖర్ అమెరికాలో జీవించడం ఎంత వ్యయ భారాలతో కూడినపనో తెలిసి కూడా అలా ప్రవర్తించడం తప్పు అంటుంది. ఇంతలో ఆమె మామగారిని శేఖర్ అమెరికాకు తీసుకొస్తాడా? లేదా? అని ఆలోచిస్తున్న సమయంలో భర్తొక్కడే తిరిగివస్తాడు. తన తండ్రి అమెరికాకు రావడానికి ఇష్టపడలేదని భార్యతో చెప్తాడు. వారి మధ్యఉన్న అభిప్రాయభేదాలు తొలగిపోవాలంటే వీరిద్దరు మనసువిప్పి మాట్లాడుకోవలసిందేనని సుశీల అనుకోవడంతో కథ ముగుస్తుంది.

ఈ కథలో మధ్య వయసులో ఉన్న మగవారి బాధలను గురించి తెలిపారు. ఒంటరి తనంతో బాధపడుతున్న తల్లిదండ్రులు వారి పిల్లలకు గుర్తుకువచ్చినప్పుడు వారికి ఏమీ చేయలేకపోతున్నామనే ఆలోచన వారి మనసులను నమిలి వేస్తుంది. కొడుకుల నిస్సహాయస్థితిని, వారు ఎదుర్కొన్న మానసిక సంఘర్షణని తెలుపుతుంది ఇది. అంతేకాక భర్తకు భార్యసహకారం ఏ మాత్రం లభించక పోయినా, తల్లిదండ్రుల విషయంలో వారి కొడుకు ప్రేమను పంచలేక నలిగిపోతున్నారు మన తెలుగు కుటుంబాలవారు. అటువంటి మధ్య వయస్కుడి ఒంటరితనాన్ని తెలుపుతూ రాయబడింది ఈ కథ.

3.1.5.5. సంబరంలో చినుకు:

సాంఘిక స్పృహతో సంఘానికి మంచి చేసేవారున్నారు. అలాగే సంఘానికి చెడుచేసే వారున్నారని తెలుపుతుంది ఈ కథ. అందులోని మంచివారితో స్నేహం చెయ్యాలిగాని చెడ్డవారితోకాదు. ఏదో ఇంటిలో జరిగిన చిన్న గొడవలనూ తీసుకొని అమ్మలక్కలు వారి మధ్య తగాదాలుపెట్టి వారిని విడిపోయేలా చేస్తారు. భార్యాభర్తలు అర్థం చేసుకొని మసలుకోవాలిగాని విడిపోరాదు. అదే మంచివారైతే ప్రేమగా మాట్లాడి అమెరికా వెళ్ళిన కొత్త దంపతులకు భరోసా ఇచ్చి సవ్యంగా బ్రతకడానికి ధైర్యం చెప్పుతారని ఈ కథలో తెలిపారు.

భార్యాభర్తల మధ్య ఇలాంటివి సహజం. కాని భార్యభర్తలను కొందరు అమ్మలక్కలు లేనిపోనివి చెప్పి విడదీయడానికి చూస్తారు. వివాహమైన దంపతులు కడు జాగ్రత్త ఉండాలని హెచ్చరిస్తూ రాసిన కథ ఇది.

3.1.5.6. జిగీష:

స్వతంత్ర పోరాటంలో మనకోసం, మనదేశంకోసం ప్రాణాలర్పించిన గాంధీగారిలా జిగీష స్వచ్ఛందమైన పనులు చేస్తుంటే విమర్శిస్తారు. చాలామంది మనం చూడని రాముణ్ణి, కృష్ణుణ్ణీ దైవాలుగా ఆరాధిస్తుంటారు. దేశంకోసం ప్రాణాలు లెక్కచేయని నిస్వార్థజీవిని పూజించకపోవడం ఎందుకని, మంచి మనస్సుతో నిస్వార్థంగా మంచి పనులుచేసే వాళ్ళందరూ నా దృష్టిలో దేవుళ్ళే. మనుషుల్ని ప్రేమించలేనివాడు దేశాన్ని ప్రేమించలేడు. స్వంతలాభంమాని సాటివాళ్ళకు సహాయపడటం, గౌరవించడం మనుషుల్లోని మంచితనం అర్థంచేసుకోవడం మంచిదని చెప్పిన జిగీష, రైల్వేస్టేషన్‌కు వెళ్ళిన సమయంలో ఆమెను వెనుకనుంచి నల్లవాడు హఠాత్తుగా కత్తితో పొడుస్తాడు ఆమె వెంటనే మరణిస్తుంది. మహాత్మాగాంధీని గాడ్సే చంపాడు అదే ఆదర్శాలున్న జిగీషను నల్లవాడు హత్యచేసాడు. భార్య డైరీ చదివి అందులో ఉన్న ఆదర్శాలను అమలు చెయ్యాలని భర్త జయచంద్ర అనుకోవడంతో కథ ముగుస్తుంది.

మనం ఎంతో మంది దేవుళ్ళను నమ్ముతాం. కాని మనిషిగా ఉండి మనదేశం కోసం పోరాడిన గాంధీ మహాత్మున్ని గాని, ఆయన విగ్రహాన్ని గాని ఎందుకు పూజించరాదని ప్రశ్నించారు. అంతేకాక మంచివారిని ఆదర్శాలతో జీవించే వారిని కూడా బతకనివ్వరని తెలుపుతూ ఈ కథ రాశారు.

3.1.5.7. తుదిమజిలి:

గోపికోసం ఎదురుచూస్తున్న కోడలికి గోపితల్లి లోపలికి వెళ్ళమ్మ బైటవారు చూసే చూపులు బాగా లేదని చెప్పుతుంది. ఆమె కోపంతో మీరు మామగారితో ఎందుకు తెగతెంపులు చేసుకున్నారు? అని ప్రశ్నిస్తుంది. దీనితో భర్త చెంపదెబ్బ కొడతాడు. తల్లి కొడుకుని మందలిస్తుంది. కోడలిని డాబాపైకి తీసుకువెళ్ళి జరిగినదంతా అత్తగారు మొత్తం వివరించి చెప్తుంది. తల్లిమంచి తనం గురించి భర్త ఆమెకు వివరించి చెప్తాడు. అత్తగారి గురించి తెలుసుకొని కోడలు క్షమించమని అడుగుతుంది. వారందరు ఊపిరి పీల్చుకొని హాయిగా భోజనం చేస్తారు. ఆ తర్వాత అత్తగారు, మామగారి దగ్గరకు ప్రయాణం కట్టడంతో కథ ముగుస్తుంది.

ఈ కథ బాగా ఆలోచింపజేస్తుంది. స్త్రీ తల్లిగా, భార్యగా చేయగలిగిన సేక్రిఫైస్ చిత్రించబడిన కథ.

3.1.5.8. మేడిన్ అమెరికా:

అమెరికాలో నివసించే తల్లిదండ్రులు పెళ్ళిళ్ళ విషయంలో పిల్లల మనస్తత్వాలు తెలుసుకోవడానికి ఎప్పుడు సతమతమవుతుంటారని తెలుపుతూ రాసారు ఈ కథ.

అమెరికాలో పుట్టి పెరిగిన వసు, హైదరాబాదుకు చెందిన కుమార్‌లు పరస్పరం ఇష్టపడి పెద్దల అంగీకారంతో వివాహం చేసుకుంటారు. కానీ వారిద్దరి మధ్య సరియైన అవగాహన లేకపోవడంతో వివాహమైన రెండేళ్ళకే వీరి కాపురం విడాకులకు దారితీస్తుంది. సాంస్కృతిక పరంగా ఇండియా, అమెరికాకు ఎంత తేడా ఉందో అంతే తేడా వసు, కుమార్‌ల మధ్య కూడా ఉంది. వసు మగవాళ్ళతో అరమరికలు లేకుండా మాట్లాడటం, తన అభిప్రాయాలను సూటిగా చెప్పడం, చీర సరిగా కట్టుకోలేక పోవడం మొదలైనవి కుమార్‌కి నచ్చేవికావు. అలాగే అన్నం తిన్న ప్లేట్లు, కాఫీ తాగిన గ్లాసులు అక్కడే వదిలేయడం, ఇంటిపనిలో ఏ మాత్రం సహాయపడకపోవడం, టి.వీ కే అంకితం కావడం, మధ్యాహ్నం నిద్రపోవడం మొదలైనవి కుమార్ లోని గుణాలు. వసుకి ఇవి నచ్చేవి కావు. వీరిద్దరి మధ్యనున్న ఈ అభిప్రాయభేదాలు తారస్థాయికి చేరి వీరి కాపురం విడాకులకు దారితీస్తుంది.

వసు, కుమార్‌ల మధ్యనున్న అభిప్రాయభేదాలు పరస్పర అవగాహనతో సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోదగినవే. ఈ ఇద్దరి వ్యక్తులలో కొరవడిన అవగాహన రాహిత్యం వల్లే వీరి దాంపత్యబంధం

మూడనాళ్ళ ముచ్చటగానే ముగిసింది. భిన్న సంస్కృతులకు చెందిన ఇద్దరు వ్యక్తులు వివాహబంధంతో ఒకటి కావాలనుకున్నప్పుడు, వారిద్దరి మధ్య పరస్పర అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఈ కథ తెలుపుతుంది.

3.1.5.9. అభ్యాగతుడు:

రఘురాం భార్యలలిత 30 సంవత్సరాల క్రితం పెళ్ళి చూపులలో ఆమె అందానికి ముగ్ధుడై ఇష్టపడినాగాని ఆమెకు తగనని తెలుసుకొని విజయకుమార్ వేరే పెళ్ళి చేసుకుంటాడు. తర్వాత అమెరికాలో బంధువుల ద్వారా ఆమె ఎక్కడ వుందో తెలుసుకొని ఇంటికి వెళ్ళి ఆమెతో పూజలో పాల్గొని పసుపు కలర్ సంచి ఆ పూజగదిలో వదిలి వెళ్ళిపోతాడు. లీల అందులోని ఉత్తరం చదివి అతని గురించి మొత్తం తెలుసుకుంటుంది. దానిని తనభర్త రఘురాం కూడా చదువుతాడు. ఆమెను అర్థం చేసుకొని "ఎప్పటికీ నువ్వు నా దానివే అంటూ భర్త ఒక మంచి స్నేహితుడనిపిస్తాడు. విజయ్ కుమార్ ఎక్కడికి వెళ్తాడో ఏమిచేస్తాడో నీ నుండి దూరంగా వెళ్ళిపోయినందుకు మాత్రం అతనికి నా ధన్యవాదాలు" అంటాడు ఆమె భర్త. లీల మౌనంగా వింటూ నవ్వుకొంటుంది. ఆమెకు భర్త అనేకాదు ఒక మంచి మనిషిగా, ఒక స్నేహితుడిగా అనిపిస్తాడు. రఘురాం ఆమెను కొంచెం ఆటపట్టించి, చివరికి మనిద్దరమెప్పటికీ ఒక్కటే అంటాడు ప్రేమగా కథ ముగుస్తుంది.

భార్యాభర్తల అనుబంధానికి కొంత ఆటంకాలు ఎదురైనా కూడా సర్దుబాటు చేసుకొని, భార్యను అర్థం చేసుకొన్న భర్త, భర్తను అర్థం చేసుకున్న భార్యవుంటే ఆ సంసారం సుఖంగా సాఫీగా సాగిపోతుందని తెలుపుతూ రాసిన కథ అభ్యాగతుడు.

3.1.5.10. పిల్లలు వెళ్ళొస్తాం:

వివాహమై మనవలను ఎత్తుకునే వయసు వరకూ అమెరికాలోనే గడిపిన శాంతమ్మకు తన వాళ్ళందర్నీ వదలి ఇండియా వెళ్ళడం ఇష్టంలేదు. భర్త రాజశేఖరం మొండిపట్టు పడితే తప్పనిసరై వెంట వెళ్ళింది.

ఇండియాలో తన వ్యాపారానికి పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా అక్కడే కొనసాగాలనుకున్న భర్తతో నిత్యం వాదనకు దిగేదామె. ఐతే తనకొడుకు, మనవడు – యాక్సిడెంటుకు గురయ్యారని తెలియగానే, భర్తతోడు కూడా లేకుండా అమెరికాకు ఒంటరి ప్రయాణానికి సిద్ధపడిందామె. ఆమె ప్రాధాన్యం తెలుసుకున్న రాజశేఖరం తనూ అమెరికాకు మారిపోవాలని నిర్ణయించుకుంటాడు. ఆమెను ఒంటరిగా పంపడం ఇష్టంలేక ఐదువేల డాలర్లు వెచ్చించి తనకు ఓ టికెట్టు సంపాదిస్తాడు. భర్త తనకిచ్చిన ప్రాధాన్యం గ్రహించిన శాంతమ్మ అతడితో ఇండియాకు తిరిగి వెళ్ళడానికి కూడా సిద్ధపడింది. స్త్రీకి డబ్బు కంటే మమతానుబంధాలు ముఖ్యం. పురుషుడికి స్త్రీ సహచర్యం ముఖ్యమని చెప్పే ఈ కథలోని సంఘటనలు, పాత్రచిత్రణ రచయిత ప్రతిభకు అద్దం

పడతాయి. సొంత దేశంలో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు ప్రారంభించాలనుకునే ప్రవాసాంధ్రులకు ఇక్కడి పరిస్థితులు ఎంతటి అవరోధాలను కలిగిస్తాయో ఈ కథ చెప్పకనే చెబుతుంది.

3.1.5.11. ఎ నైట్ ఆన్ ద సిక్స్ స్ట్రీట్:

మైక్, శ్రీను స్నేహితులు. మైక్ అప్పుడప్పుడు అమ్మాయిలతో డేటింగ్ చేస్తూ ఉంటాడు. శ్రీనుకు కూడా అలాంటి కోరికలు లేవు కాని భార్య నీలిమ మీద ఉన్న కోపంతో చెడుతిరుగుళ్ళు తిరగాలను కుంటాడు. అమెరికాలో నైట్ ఆన్ ద సిక్స్ స్ట్రీట్‌లో వేశ్యలు, ముద్దుగుమ్మలు ఉన్న ప్రదేశానికి వెళ్తారు. వారిద్దరు పార్కింగ్ దగ్గర అమ్మాయి ఫోన్ నెంబర్ తీసుకుంటారు. బీరుతాగి తర్వాత డ్యాన్స్ చేయడానికి ఓ అమ్మాయి దగ్గరకు పిలుస్తుంది. ఆ అమ్మాయి దగ్గరకు శ్రీను వెళతాడు. ఆమె పై తను చేయి వెయ్యాలని ప్రయత్నించే సరికి నాకుబాయ్‌ఫ్రెండ్ ఉన్నాడు నాతో అలిగి వేరే ఆమెతో డ్యాన్స్ చేస్తున్నాడు. కనుక నీతో సరదాగా డ్యాన్స్ చేస్తానని చెప్పేసరికి శ్రీనుకు జ్ఞానోదయం కలిగి మైక్ దగ్గరకు వచ్చి వెళ్ళిపోదామని చెప్తాడు. తన భార్య నీలిమను గుర్తుకు తెచ్చుకుంటాడు. తనతో నృత్యం చేసిన అమెరికా వనిత చేసిన పనే అతని భార్య కూడా చేస్తే తన పరిస్థితి ఏమిటనే ఆలోచనలో పడి శ్రీనులో మార్పు కలుగుతుంది. ఈ కథలో భారతీయ వివాహ వ్యవస్థలో ఉన్న ఔన్నత్యాన్ని గూర్చి ఈ కథలో పాత్ర ద్వారా చెప్పించారు. అమెరికాలో భారతీయులు ఆర్థికంగా ఉన్నతస్థితిలో ఉండటానికి కారణం వారి బలమైన వివాహ వ్యవస్థేనని మైకేల్ అభిప్రాయం. ఎందుకంటే భారతీయ వివాహాలనేవి విడాకులను కోరుకోవు, వాటికి మనదేశంలో చాలా తక్కువ ప్రాధాన్యం ఉంది. అదే అమెరికాలో వివాహ వ్యవస్థలో విడాకులు సర్వసాధారణమైన అంశం. విడాకులు తీసుకున్న ప్రతిసారి లాయర్ ఖర్చులు, కోర్టు ఖర్చులు, డబ్బు పంచుకోవడాలు, ఇల్లు అమ్మడాలు, పిల్లలుంటే ఛైల్డు సపోర్టులు, కొత్త గరల్‌ఫ్రెండ్స్ కొరకు మరికొన్ని ఖర్చులు ఇవేమి లేకుండా భారతీయులు డబ్బులు పొదుపు చేసుకోవడం వల్లే అమెరికాలో భారతీయులు ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నారని మైకేల్ భావం. బహిరంగ ప్రదేశాలలో మూత్ర విసర్జన అమెరికాలో ఎంత తప్పో ఒకానొక సందర్భంలో మైకేల్ పడిన పాట్ల వల్ల మనకు అవగతమవుతుంది.

3.1.5.12. మార్పు - ది ఛేంజ్:

ఇండియా వంటి సాత్విక దేశంలో ఉంటూ స్వర్గమంటే అమెరికా అనుకుని అక్కడ ఉద్యోగం చేసే అబ్బాయినే పెళ్ళిచేసుకోవాలనుకున్న అమల అమెరికా వంటి అత్యాధునిక దేశంలో ఉంటూ పురుషాహంకారాన్ని జయించలేక, అణిగిమణిగి ఉండే భారత మహిళని పెళ్ళి చేసుకోవాలనుకున్న మాధవ్ పెళ్ళయ్యాక ఇద్దరికీ నిరాశా, నిస్పృహా, అసంతృప్తీ చిలికి చిలికి గాలివానైతే పరిష్కారంగా అమల, మాధవ్‌కి రాసిన ఉత్తరంతో

దంపతుల మధ్య సయోధ్య ఈ కథలో ఉంది. ఇవన్నీ కథలో హైలెట్స్, మాధవ్‌ని తప్పు పట్టినంతగా అమలను తప్పుపట్టకపోవడం స్త్రీవాదమని సరిపెట్టుకోవచ్చు. పాత్రచిత్రణ, విశ్లేషణ, అవగాహన చాలా బాగుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పై సందేశం విలువైనది.

అనకాపల్లిలో పుట్టి చిన్ననాడే తల్లిదండ్రులను కోల్పోయిన అమల అన్నావదినల పెంపకంలో గారాబంగా పెరుగుతుంది. అమలకు అమెరికా వెళ్లడం తన జీవితలక్ష్యంగా పెట్టుకుంటుంది. తను మ్యారేజ్ బ్యూరోలో అడ్రస్ ఇవ్వడంవల్ల అది నచ్చిన ఒక అమెరికా అబ్బాయి పెళ్ళికి సిద్ధంకావడం జరుగుతుంది. అన్న ప్రభాకర్, వదిన అపర్ణ మూర్తిగారి సంబంధానికి ఇష్టపడుతూ అబ్బాయి మాధవ్‌కి అపర్ణను ఇవ్వడానికి నిశ్చయించుకున్నారు. అమల, మాధవ్‌లు అమెరికాలో స్థిరపడడం, కొత్తగా కాపురం పెట్టడం జరిగిపోతుంది. ఒకరినొకరు అర్థం చేసుకోవడంలో ఎంతో వ్యత్యాసం ఉండటం. ఇండియాలో సినియాక్టర్స్ మాధవ్‌కు తెలియకపోవడం, అమెరికా యాక్టర్స్ అమలకు తెలియకపోవడం, ఒకరినొకరు వ్యంగ్యంగా చూసుకోవడం చేస్తారు. మొదట ప్రేమగా ఉండే మాధవ్ ఉద్యోగంలోపడి అమలను పట్టించుకొనే తీరికలేకపోవడంతో అమల బాధపడుతుంది.

అమెరికా వచ్చి కోల్పోయింది ఏమిటో చివరకు మాధవ్ తెలుసుకోవడం జరుగుతుంది. అమలలు ఇద్దరు సర్దుబాటు చేసుకొని ఒకరినొకరు అర్థం చేసుకొని జీవితాన్ని సాఫీగా సాగిస్తారు.

3.1.5.13. ఊర్మిళ రేఖ:

బంధాలకి విలువనిచ్చినవారు ఒక్కోసారి తెరమరుగవుతారని తెలుపుతూ సాయి బ్రహ్మానందం రాసిన కథ ఇది. నిర్మల భర్త దుబాయి ఉద్యోగానికి వెళుతూ నిర్మలను అత్తమామల సేవకోసం వినియోగిస్తాడు. భర్తతమ్ముడు, మరదలు తల్లిదండ్రులను చూడరని నిర్మలకు తెలుసు. భారమంతా తనపై వేసుకుని అత్తమామలకు సేవచేస్తుంది. అయితే ఒకసారి హార్ట్‌అటాక్ నుండి రక్షించిందని నిర్మల తోటికోడలు విజయని అందరూ మెచ్చుకుంటారు. నిర్మల పాత్రను రామాయణంలోని ఊర్మిళ పాత్రతో సమన్వయం చేయడంతో కథ ముగుస్తుంది.

ఉద్యోగ నిమిత్తం భర్త పరదేశంలో ఉంటే, తను మాత్రం స్వదేశంలోనే ఉంటూ అత్తమామల సేవలో పునీతమవుతున్న ఊర్మిళమ్మలు కూడా ఈ తెలుగు నేలపై ఉన్నారని “ఊర్మిళ రేఖ” అనే కథ తెలియజేస్తుంది. వాల్మీకి రామాయణంలో తక్కువగా ప్రస్తావించబడిన ఊర్మిళ పాత్ర మనస్తత్వాన్ని ఈ కథలో రచయిత చక్కగా ఆవిష్కరించే ప్రయత్నం చేసి సఫలీకృతమయ్యారు. ఈ కథలో నిర్మల తన భర్త ఆదేశాన్ని అనుసరించి అతను ఉద్యోగం చేసే పరాయి దేశానికి వెళ్ళకుండా, స్వదేశంలోనే అత్తమామల బాగోగులు చూసుకుంటూ భర్తకు దూరంగా జీవించడం ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం. ఈ కథలో సందర్భానుసారంగా నిర్మల మామగారి చేత

రచయిత ఊర్మిళ కథను చెప్పించి, నిర్మల–ఊర్మిళలకు చక్కని పోలికను ప్రతిపాదించారు. వాల్మీకి రామాయణంలోని ఊర్మిళ, లక్ష్మణుల సంభాషణను ఈ కథలో రచయిత రమ్యంగా ఊహించి చిత్రించిన తీరు బాగుంది. ఆ సంభాషణను ద్వారా త్యాగంలోను, పతిభక్తిలోను ఊర్మిళ, సీతాదేవికి ఏ మాత్రం తీసిపోదని రచయిత నిరూపించారు.

3.1.5.14. సర్దుబాటు:

తల్లిదండ్రులు గొడవలు పడకుండా సర్దుబాటు చేసుకోవాలని చెప్పుతూ సాయి బ్రహ్మానందం గొర్తి ఈ కథను రాశారు. మూర్తి, మల్లిక, సరూ తల్లిదండ్రులు. సరూ – జేమ్స్ ఒకరినొకరు ప్రేమించుకొని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. సరూ భారతదేశంలో పుట్టి అమెరికాలో పెరిగిన అమ్మాయి జేమ్స్ నల్లజాతి అమెరికా యువకుడు. వీరిద్దరూ తమ తల్లిదండ్రుల అంగీకారంతో, ఆశీర్వచనాలతో ఒకటవ్వాలని భావిస్తారు. జేమ్స్ తల్లిదండ్రులు విడాకులు తీసుకొని విడిపోయి, ఇరువురూ వేరొకరిని వివాహం చేసుకొని జీవిస్తూ ఉంటారు. సరూ–జేమ్స్ వివాహానికి వచ్చి ఆశీర్వదించడానికి వారు అంగీకరిస్తారు. అలాగే సరూ తల్లిదండ్రులు కూడా విడాకులతో విడిపోయి, స్వతంత్ర జీవితాన్ని గడుపుతుంటారు. వీరి వివాహానికి సరూ తండ్రి అంగీకరిస్తాడు, కానీ తల్లి అంగీకరించదు. ఇంతలో సరూ తండ్రికి హార్ట్ ఎటాక్ వచ్చి మరణిస్తాడు. తండ్రిని చూడటానికి వెళ్ళిన సరూకి గతంలో జరిగిన అనేక విషయాలు జ్ఞాపకానికి వస్తాయి. సరూ తల్లి మల్లిక భర్తను అనేక రకాలుగా మానసికంగా హింసించేది. మల్లిక ప్రతి విషయంలోనూ భర్తను తప్పుపట్టేది. సరూ తండ్రి సాధ్యమైనంత మేరకు సర్దుబాటు చేసుకొని, భార్యతో కలిసి బ్రతకడానికి ప్రయత్నిస్తాడు. తన తల్లిదండ్రులు విడిపోవడంలో ప్రధానపాత్ర తన తల్లిదేనని సరూ అభిప్రాయం. జీవిత చరమాంకంలో తన తండ్రి అనుభవించిన ఒంటరితనానికి తన తల్లే కారణమని సరూకు తెలుసు. భర్త శవాన్ని చూడటానికి వచ్చిన మల్లికను చూసేసరికి సరూలో ఆవేశం కట్టలు తెంచుకుంటుంది. తల్లిని ఇష్టం వచ్చినట్లు తిట్టి అక్కడ నుండి వెళ్ళిపొమ్మంటుంది. తల్లిదండ్రులు విడిపోవడం వల్ల తాను పడిన బాధలు తన పిల్లలు పడకూడదని సరూ భావించడంతో కథ ముగుస్తుంది.

భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకొని సర్దుబాటుతో ముందుకు సాగితేనే ఆ కుటుంబం చక్కగా ఉంటుందనే సందేశాన్ని ఇచ్చిన కథ ఇది. భార్యాభర్తల మధ్య సర్దుబాటు లేక వారిద్దరూ విడిపోతే, వారి పిల్లలు ఎలాంటి కష్టాలను అనుభవిస్తారో ఈ కథలో రచయిత చక్కగా వివరించారు.

స్త్రీ స్వాతంత్ర్యం, ఆర్థిక స్వేచ్ఛఅనే అతి భావజాలంతో సంసారాలు నాశనం చేసుకునే మహిళలు కూడా ఈ సమాజంలో ఉన్నారని ఈ కథ తెలియజేస్తుంది. ఈ కథలో అమెరికా తీరు తెన్నులు, పెళ్ళి

సంబంధాలు,బాంధవ్యాలు, కులంకంపూ, జాతిభేదం కనిపిస్తున్నాయి. సర్దుబాటు చేసుకోని కొన్ని జీవితాలు పంతాలకు పోయి పిల్లలను పట్టించుకోని తీరు కూడా కన్పిస్తుంది.

3.1.5.15. చివరకు మిగిలేది:

వివాహబంధం ఎంత విచిత్రమైందో తెలుపుతూ, ఇద్దరు మనుషులు ఒకటై భార్యాభర్తలుగా, స్నేహితుల్లాగా, శ్రేయోభిలాషుల్లాగా ఒకే జీవితాన్ని గడుపుతూ ఒకరికొకరు సమయాన్ని, శక్తిని వెచ్చిస్తూ బతుకుతారు. ఇంతకంటే బలమైన బంధం ఇంకొకటి లేదని రచయిత తాటిపాముల మృత్యుంజయుడు తెలిపారు.

ఫణీంద్ర సుదర్శన్‌కు ఫోన్ చేసి మిమ్మల్ని మా నాన్న చూడాలని చెప్తున్నారు వెంటనే రండని పిలుస్తాడు. రామం హైస్కూల్లో ఇంగ్లీషు టీచర్‌గా పనిచేస్తాడు. టీచర్‌గా చేసి రిటైర్మెంట్ తీసుకొని శేషజీవితాన్ని సొంత ఊరిలో గడుపుతాడు. హైదరాబాదులో సుదర్శన్ నివాసం ఉంటున్నాడు. రామం, సుదర్శన్ ప్రాణ స్నేహితులు. అయితే సుదర్శన్ రామంతో కలిసి మాట్లాడతాడు. రామం ఇంటికి వెళ్ళాక తోటలోకి తీసుకెళ్ళి "ఆర్నెళ్ళు కంటే ఎక్కువ బ్రతకనని"[14] చెప్పి ఈ విషయం చెప్పడానికి నిన్ను రమ్మన్నాను, గత కొన్ని నెలలుగా నీరసంగా ఉంటుంది రోజు రోజు బలహీనత ఎక్కువౌతుంటే డాక్టరును కలిసాను. "రక్త పరీక్షలు జరిపి నాకు లుకేమియా కేన్సర్ ఉందని తేల్చేసారు"[15] అని చెప్తాడు. రామం మాటలు విన్న సుదర్శన్ ఆశ్చర్యానికిలోనవుతాడు. సుదర్శన్ అతను చెప్పిన మాటలు పూర్తిగా వింటాడు "నాకు వచ్చింది అక్యూట్ లుకేమియా. ఈ వ్యాధి త్వరత్వరగా రక్తం ద్వారా శరీరమంతా వ్యాపిస్తుంది. మందుల వల్లదీన్ని నిర్మూలించడం వీలుకాదు. ఈ మహమ్మారి శరీరాన్ని క్రమంగా లోబరుచుకుంటుంది. మరణమే దీనికున్న ఒకే ఒక్క సమాధానమని"[16] తనలో ఎటువంటి భయం లేకుండా చెప్తాడు.

రామం పాలేరు రంగయ్యను పిలిచి తోటలో కూరగాయలు కొయ్యమని పంపించి, చిరునవ్వు నవ్వుతూ సుదర్శన్ భుజంపై చెయ్యివేస్తాడు. నీకు చావంటే భయం వెయ్యటం లేదా– అంటే ఎందుకు భయం అని వేదాంతిలా మాట్లాడి చివరకు కళ్ళల్లో కన్నీరు తెచ్చుకొని ఏడుస్తాడు. కన్నీళ్ళు తుడుచుకొని నా బాధంతా నా లక్ష్మీ గురించే, ఆమె "ఎప్పుడూ నన్ను వదలి ఆవిడ భోజనం చెయ్యడం నేనెరగను ఎప్పుడూ నా హితాన్ని కోరుకునేది, కష్టసుఖాల్లో నా జీవితం ఇప్పటి వరకు ప్రశాంతంగా గడిచిందంటే దాని వెనకాల లక్ష్మీ పడ్డ శ్రమ ఎంతో ఉంది"[17]అని చెప్తాడు. దానితో సుదర్శన్ "అవును నిజమే జీవితంలో ఎన్నో మార్పులొస్తాయి కాని మనిషికి ఆఖరి నిమిషం వరకు మెరుగు తగ్గకుండా నిలిచేది తనతో సాంగత్యం చేసిన మనిషి జ్ఞాపకాలే"[18] అంటూ భార్యాభర్తల అనుబంధం, స్నేహం కంటే ఇతర సంబంధాల కంటే గొప్పదని తెలిపే కథ ఇది.

రామంకు లుకేమియా కేన్సరు వల్ల మరణిస్తే తన భార్య తట్టుకోలేదు. పైగా నాతో కలిసి ముప్పై సంవత్సరాల జీవితాన్ని పంచుకున్న లక్ష్మిని ఒంటరిని చేసి వెళ్ళుతున్నానన్న భావన నన్ను కలచి వేస్తున్నదని సుదర్శన్‌తో చెప్పుకొని ఏడుస్తాడు.

3.1.6. వరకట్న సమస్య - గృహహింస కథలు:

వరునికిచ్చు కట్నం వరకట్నం. దాని వల్ల సమాజంలో ఏర్పడే సమస్యని వరకట్న సమస్య అంటారు. వరకట్నం కేవలం ఆడపిల్ల తల్లిదండ్రులే కాదు. కుటుంబం మొత్తానికి కూడా అదొక దుర్భర సమస్యగా తయారైంది. అసలు కట్నం అంటే కానుక, పెళ్ళి సందర్భంగా ఇచ్చే కానుక, క్రమక్రమంగా కట్నమైంది. పూర్వకాలంలో కన్యాశుల్కం ఉండేది, డబ్బు ఇచ్చి కన్యల్ని కొనుక్కునే వాళ్ళు ఆధునిక కాలంలో దానిస్థానంలో వరకట్నం వచ్చింది. ఇప్పుడు పెళ్ళి సమయంలో పెళ్ళికూతురు తల్లిదండ్రులు, పెళ్ళికొడుక్కి ఇచ్చే ధనం లేదా సంపదని వరకట్నం అంటున్నారు. కొందరు డబ్బు కట్నంగా ఇస్తే, మరికొందరు భూములు కట్నంగా ఇస్తారు. వరకట్నం తీసుకోవడంగాని, ఇవ్వడంగాని నేరమని చట్టం ఉంది. కాని ఆ చట్టాన్ని పాటిస్తున్నదెవరు? చట్టాన్ని కాపాడవలసిన అధికారులే వరకట్నం ఇస్తున్నారు, తీసుకుంటున్నారు. వరకట్నం ఇవ్వనని ఎవరైనా శపథం చేస్తే అమ్మాయికి పెళ్ళి కాని పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఆశ్చర్యం ఏమిటంటే అమ్మాయికి కట్నం ఇవ్వలేక నానా బాధలు పడ్డవారు ఉన్నారు. అబ్బాయి పెళ్ళి దగ్గరికి వచ్చేటప్పటికి కట్నం ఇవ్వాలని పట్టుబడుతున్నవారు ఉన్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నవారి తల్లిదండ్రులు కూడా కట్నాన్ని ఆశిస్తున్నారు. పెద్ద మొత్తంలో కట్నం వసూలు చేస్తున్నారు.

వరకట్న సమస్య అనేది మన సమాజంలో ప్రబలంగా ఉంది. వరకట్నమనేది సాంఘిక దురాచారానికి సంబంధించింది. కట్నకానుకలు చాలక భర్త, అత్తమామలు, ఆడపడుచులు ఏవేవో కానుకలు తెమ్మంటూ, కట్నం డబ్బు తెమ్మంటూ పెళ్ళై సంవత్సరాలు గడిచిపోతున్న వారిలో మార్పు రాకుండా ఇంకా రాక్షసత్వంగా వేధిస్తూనే ఉన్నారు. అత్తమామలు పెట్టే చిత్రహింసలు భరిస్తూ, భర్తకొట్టే దెబ్బలకు ఓర్చుకొంటూ ఆ స్త్రీ తన బాధలు అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇతరులకు చెప్పుకోలేక, పుట్టింటికి పోలేక, అటు అత్తింటిలో ఉండలేక గృహహింసకు బలైపోతున్న స్త్రీలు ఎందరో ఉన్నారు. ఈ పరిస్థితి ఇక్కడేకాక అమెరికాలో నివసిస్తున్నవారు ఏదో మాయమాటలు చెప్పి, డబ్బు ఆశచూపించి, అమ్మాయి వారిదగ్గర కట్నం ఎక్కువ వసూలు చేసిందేకాక, ఇంకా కట్నం పట్టుకురమ్మని అమెరికాలో వేధించేవారున్నారు. ఈ సమస్యలు కూడా కొన్ని అమెరికా తెలుగు కథల్లో కనిపిస్తున్నాయి.

3.1.6.1. తరతరాల కథ:

భర్త వేధింపులను భరిస్తూ కాపురం చేస్తున్న స్త్రీ యమునను గమనించి సరస్వతి ఆమెకు ధైర్యం చెప్పి గంగ అనే ఆమెకు పరిచయం చేస్తుంది. భర్తను ఎదిరించినప్పుడే అతను నీ దారిలోకి వస్తాడు అప్పుడే నీ మాట వింటాడని చెప్పి పంపిన గంగతో, యమున, సరస్వతి ముగ్గురు సంగమ్ అనే సంస్థకు చేరుకుంటారు.

3.1.6.2. మరణ ముహూర్తం:

వరకట్న సమస్య ఎంత తీవ్రంగా ఉందో మరణ ముహూర్తం కథలో సునేత్ర పాత్రను పరిశీలిస్తే అర్థమవుతుంది. సునేత్ర అంతగా చదువుకోలేదు, ఉద్యోగం చేసి సంపాదించే అవసరం లేకపోవడంతో భర్తమీద ఆధారపడి జీవనాన్ని గడపవలసి వచ్చింది. ఈ సందర్భంలో కట్నం తెమ్మని హింసించే భర్తనుండి తనను తాను రక్షించుకోవాలనుకున్న స్త్రీ కథ మరణ ముహూర్తం.

అమెరికాలో సైకాలజిస్టియైన గిరిజ వద్దకు ఒకరోజు ఒక కేసు వస్తుంది. ఆ కేసు వివరాల్లోకి పోతే సునేత్ర అనే అమ్మాయి టెక్సాస్‌లోని మెక్కాలెన్లో ... భర్తతో ఉండేది. ఇద్దరు ఒరిస్సా వాళ్ళే అక్కడనుండి వచ్చి అమెరికాలో స్థిరపడతారు. ఆమెను భర్త రోజు తెచ్చిన కట్నం చాలదని వేధించేవాడు. అతడు పెట్టెబాధలు భరించలేక ఇండియాకు వెళ్ళిపోతానంటే వెళ్ళనిచ్చేవాడు కాదు. కనీసం ఆమె అక్కడనుంచి పారిపోయి ఏదైనా ఉద్యోగం చేద్దామంటే ఆమెకు అంతగా చదువులేదు, ధైర్యమూ లేదు. అప్పుడప్పుడు మెడపట్టుకుని చంపుతానని భయపెట్టేవాడు. ఇలా ఏడు సంవత్సరాలు గడుస్తాయి, ఇద్దరు పిల్లలు పుడతారు. భర్త ఆమెను ఇండియాకు వెళ్ళనివ్వడు, పోలీసులకు కంప్లెయింట్ చేయాలన్న ఆమెకు చేసే ధైర్యం ఉండదు, ఆత్మహత్య చేసుకోవాలనుకుంటుంది. అలా చేస్తే తన బాధలు ఖచ్చితంగా పోతాయి కాని అతను మళ్ళీకట్నం తీసుకొని ఇంకో అమ్మాయిని పెళ్ళి చేసుకొని ఆ అమ్మాయిని కూడా హింసించడని గ్యారంటీ ఏమిటి? అంతేకాక తన ఇద్దరి పిల్లల పరిస్థితి ఏమిటి? అని ఆలోచించి అతన్ని చంపి, ఇద్దరు పిల్లలను చంపి సునేత్ర కూడా చావాలనుకుంటుంది. అనుకున్నదే తడువుగా ఒకరోజు నిద్రపోతున్న భర్తని పొద్దున్నే కత్తితో పొడిచి చంపేస్తుంది. పిల్లలు ఇద్దరికి పాలలో విషం కలిపిస్తుంది. ఆమె ఎంతో ప్రేమించిన పిల్లల మృతదేహాలు చూసి, తట్టుకోలేక పెద్దగా అరిచి స్పృహతప్పి పడిపోతుంది. కొంత సేపటికి తేరుకొని చూసే సరికి పక్కింటి ఆవిడ, పోలీసులు ఎదురుగా ఉంటారు. అలా పోలీసులకు దొరికిపోతుంది, ఆమెకు మరణశిక్ష విధిస్తారు. గతాన్ని తలచుకొని భవిష్యత్తును ఊహించి ఎంతగానో కృంగిపోయి తలగోడకు కొట్టుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేస్తుంది, ముందుగా గమనించారు కాబట్టి బతుకుతుంది. తలచిట్లి ఎంతోరక్తం కారుతుంది. అప్పటికి ఆ గండం గడిచినా ఆ

ఒత్తిడికి తట్టుకోలేక పదేపదే జరిగిన దాని గురించి ఆలోచిస్తుంది. పోలీస్ ఆఫీసర్ రివాల్వర్‌ను తన చేతిలోకి తీసుకొని అతన్ని హత్య చేస్తుందో, తనే ఆత్మహత్య చేసుకుంటుందో అర్థంకాని పరిస్థితి మిగతా పోలీసులంతా నిర్ఘాంతపోయి ఏం చెయ్యాలో తెలియక చూస్తూండిపోతారు. ఆమె రివాల్వర్ తీసుకొని చెయ్యి పైకెత్తే లోపలే దూరంనుంచి ఇంకో పోలీస్ ఆఫీసర్ ఆమెను కాల్చిచంపేస్తాడు.

ఆ కేసు వివరాల్లోకి పోతే సునేత్ర అనే ఒరిస్సా అమ్మాయి భర్త పెట్టే శారీరక, మానసిక బాధలను తట్టుకోలేక అతడిని చంపేస్తుంది. తన ఇద్దరిపిల్లలను చంపేస్తుంది. ఆమె కూడా ఆత్మహత్యకు పాల్పడుతుంది. కానీ ఆమె ప్రయత్నం విఫలం కాగా ఆమెను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుస్తారు. టెక్సాస్ కోర్టు ఆమెకు మరణశిక్షను విధిస్తుంది. ఈ కేసు వివరాలన్నింటిని గిరిజ ప్రతిరోజు భర్తకు చెబుతూ వుంటుంది. ఆత్మహత్య చేసుకోవాలనే సునేత్ర కోరికలను ఆమెనుండి దూరం చేయాలనే ఉద్దేశ్యంతో ఆమెను గిరిజ వద్దకు తీసుకొని వస్తారు. గిరిజ భారతీయురాలు కావడంతో సునేత్ర కేసు ఆమెకు అప్పగిస్తారు.

సునేత్ర ఏమైపోతుందోనని గిరిజ దంపతులు ఆందోళన చెందుతూ ఉంటారు. ఒకనాడు గిరిజ అకస్మాత్తుగా తన భర్తకు ఫోన్ చేసి సునేత్ర చనిపోయిందని చెప్పి మిగిలిన విషయాలు తర్వాత చెబుతానని చెప్పి ఫోన్ పెట్టేస్తుంది. సునేత్ర ఎలా చనిపోయిందన్న ఆలోచనలు గిరిజభర్తను స్థిమితంగా ఉండనీయవు. గిరిజకు మరణశిక్ష వేసిన కోర్టు ఆమె ఆత్మహత్య చేసుకోనివ్వకుండా కాపాడడం ఎందుకు? ప్రతిరాత్రీ రాబోయేచావు గురించే ఆలోచించే వ్యవధి ఇస్తూ ఆమెను ధైర్యంగా ఉండమని సైకాలజిస్టు వద్దకు పంపడంలో అర్థమేమిటి? మరణం కన్నా ఈ మథనం ఎంతో పెద్దశిక్ష కదా? అని గిరిజభర్త తన మనస్సును ప్రశ్నించుకున్న ప్రశ్నలకు మానవత్వమే సమాధానం చెప్పవలసి ఉంటుంది. ఈ కథలో సునేత్ర మరణం ఆమెతో ఎలాంటి సంబంధం లేని గిరిజ దంపతులకు ఎలాంటి బాధ కలిగించిందో, అలాంటి బాధే చదివే పాఠకులకు కూడా కలిగించడంలో రచయిత సఫలీకృతులయ్యారు.

3.1.6.3. ఆమె ఎవరు:

వరకట్నం ఆడపిల్లల పాలిటి శాపంలా ఎలా మారుతుందీ అనే అంశాన్ని నేపథ్యంగా తీసుకుని గవరసాని సత్యనారాయణగారు రాసిన కథ ఇది. అమెరికాలోని మేసచూసెట్స్ రాష్ట్రంలో ఒక తెలుగు మహిళ లలిత తన ఇంట్లోనే శవంగా మారుతుంది. అది హత్యా ఆత్మహత్యా? అని తెలుసుకోవడానికి డిటెక్టివ్ రూబిన్ రంగంలోకి దిగుతాడు. చనిపోయిన మహిళ ఇండియాలో కట్నం ఇచ్చుకోలేక అమెరికాలో ఉండిపోయిందని తెలుసుకుని మాసివ్ హార్ట్ అటాక్ వల్ల ఆమె చనిపోయిందని తెలుసుకుని తన రిపోర్టులో కట్నం పిశాచి నుండి తప్పించుకోవడానికే భారత్ నుండి పారిపోయింది, లలిత అని రాస్తాడు.

అనాథగా పెరిగి తన అనురాగంలో కరుణా హృదయంతో, ధన సహాయంతో ఎంతో మంది అనాథ బాలికల ప్రగతికి తోడ్పడింది. లలిత తన చిన్నతనంలో తల్లిదండ్రులు చనిపోవడం, అనాథాశ్రమంలో చేరి తను చదువుకొని విజయవాడ నగరంలో జిల్లా గ్రంథాలయంలో ఉద్యోగిగా జీవితం ప్రారంభించింది. లైబ్రరీ సైన్సులో చదవడానికి స్కాలర్‌షిప్ ప్రకటనను ఇంగ్లీషు దినపత్రికలో చూసి అప్లయి చేయడం, అది రావడంతో అక్కడే మాస్టర్స్ డిగ్రీ సంపాదించింది. పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకొని ప్రయత్నాలు ప్రారంభిస్తే అమెరికాలో నివసించే తెలుగువారు కూడా కట్నం ఆశించడంతో ఆ పెళ్లి ప్రయత్నాలు ఆపివేసింది. చివరకు తనను పెంచి పెద్ద చేసిన అనాథ శరణాలయానికి అండగా ఉండాలని నిర్ణయించుకుంది. అక్కడ ఉద్యోగం చేసి తన జీవితాన్ని ఆ ఆశ్రమంలో గడుపుతూ ఒంటరిగానే బ్రతుకుతుంది. మాసివ్ హార్టు ఎటాక్ వల్ల లలిత చనిపోయింది. ఎంతోమందికి సహాయం చేసిన లలిత చివరికి అనాథగానే మరణిస్తుంది.

3.1.7. వివాహేతర సంబంధాలు:

ఈ సమాజంలో వివాహేతర సంబంధాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ వివాహేతర సంబంధాలతో వచ్చే అనర్థాలు, అపోహలు చాలానే ఉన్నాయి. ఈ సంబంధాలు ఒక్కొక్కసారి జీవితాన్ని సర్వనాశనం చేస్తున్నాయి. కొందరు సంసారాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. పిల్లల భవిష్యత్తు కూడా అగమ్యగోచరంగా తయారవుతుంది. సుఖంగా జీవించలేక ప్రతిక్షణం దుఃఖంతో హింసాత్మకంగా, నరకప్రాయంగా మార్చుకుంటున్నారు. భార్యాభర్తలు ఇద్దరు అనుమానాలతో ఒడిదుడుకులకు లోనై సంసారాన్ని పాడుచేసుకుంటున్నారు. వివాహబంధంతో ఎంతో సుఖంగా జీవించవలసిన వారి కుటుంబంలో పరాయివాడు ప్రవేశించి వారి సంసారంలో నిప్పులుజల్లి చిదిపివేస్తున్న వాళ్ళను మనం చూస్తున్నాం. ఇలాంటి సంబంధాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయని చెప్పకతప్పదు. అమెరికా తెలుగు కథల్లో ఇలాంటి సంబంధాలు కూడా కనిపిస్తున్నాయి.

3.1.7.1. దాంపత్యానికి అనుబంధం:

స్త్రీ, పురుషసంబంధాల మధ్య ఉండాల్సిన స్నేహ పరిధులను గూర్చి అద్భుతంగా ఆవిష్కరించింది. సుదర్శనరావు భార్య సావిత్రితో, తనకు సుహాసినికి ఉన్న సన్నిహిత సంబంధాన్ని సావిత్రికి తెలపాలని ఒక ఉత్తరం రాసి దానిని పోస్టుచెయ్యాలా లేదా అని మనసులో ఆందోళనపడి చివరకి పోస్టుచేస్తాడు. తాను రాసిన జిరాక్స్ కాపీ తీసి చదువుకుంటాడు. సుదర్శనరావుకు సుహాసినికి తనభర్త శేఖర్‌తో సుఖసంతోషాలతో మెలగలేకపోతున్నానని, నీ స్నేహసంబంధం నాకు బాగా నచ్చిందంటుంది. నిజమే కాదనలేను మీతో మాట్లాడడం ప్రారంభించిన తర్వాత నాకు ఎంతో స్వేచ్ఛవచ్చినట్లయిందంటుంది. పంజరంలోంచి విడిచిపెట్టిన పక్షిలా

ఫీలవుతున్నాను. పైకి చెప్పుకోలేని ఊహలు, ఆలోచనలు, భావాలుఎన్నో ఎదుటివారు ఏమనుకుంటారో అనుకోకుండా, నిర్భయంగాపైకి చెప్పగలుగుతున్నాను. కాని మనిద్దరి స్నేహం మన దాంపత్యానికి ఏ విధమైన అపకారం కలిగించకూడదు శేఖర్‌గాని సావిత్రిగాని దీన్ని అపార్థం చేసుకుంటే కలిగే పర్యవసానాలు ఊహించి చూడండి దీనంతటికి పరిష్కారం నేను సుహాసిని ఎంత సన్నిహితులమయ్యామో, నువ్వు సుహాసిని కూడా అంత సన్నిహితులు కావాలని నా కోరిక అని చెప్తూ అమెరికా వదిలి కొన్నాళ్ళపాటు వెళ్ళి వుంటే అటువంటి అవకాశం కలుగుతుందని నా ఆశ అంటూ కథ ముగించారు రచయిత.

ఇందులో స్త్రీ పురుషసంబంధాలకు సంబంధించిన కొన్ని సంక్లిష్ట విషయాలు ప్రస్తావించబడ్డాయి. పెళ్ళైయిన ఒక మగాడికీ, పెళ్ళయిన ఒక ఆడదానికీ మధ్య ఏర్పడే ఆకర్షణ గురించీ ఈ కథ. వావివరసలమాట పక్కన బెట్టిరాసిన కథలా అనిపించింది. వావివరసల ప్రాముఖ్యత ఎక్కువగా ఉన్న తెలుగు సాంప్రదాయక సమాజంలో స్నేహానికిచ్చే స్థానమే చాలా తక్కువ. అందులో స్త్రీ పురుషుల మధ్య స్నేహం మరీ తక్కువ, అవివాహితులైన యువతీయువకుల మధ్య స్నేహానికీ ప్రేమకీ ఎనభై తొంభై సంవత్సరాల కన్నా ఎక్కువ చరిత్ర లేదు. అయితే సమాజంలోనూ, స్త్రీ పురుషుల సన్నిహిత సంబంధాలలోనూ వచ్చిన, వస్తున్న మార్పులు ఈ కథ ద్వారా అవాస్తవం కాదన్న విషయాన్ని తట్టి చెబుతారు విజయ శ్రీ. స్త్రీ పురుషుల మధ్య ఉండాల్సిన స్నేహ పరిధులను గూర్చి అద్భుతంగా ఆవిష్కరించారు.

3.1.7.2. న్యాయం:

కృష్ణమూర్తి పై చదువులకు అమెరికా వెళ్తాడు. జయలక్ష్మిని, కృష్ణమూర్తి తల్లి కోరికపై వివాహం చేసుకుంటాడు. జయలక్ష్మిని ఇండియాలో వదిలేసి, అమెరికా వెళ్ళి పోయి నిసా అనే ఆమెతో సుఖంగా గడుపుతాడు. తన కోసం జయలక్ష్మి ఇండియాలో ఎదురుచూస్తూ ఉంటుంది. ఆమె బ్రతుకు అగమ్యగోచరంగా ఉంటుంది. తర్వాత ఆమెకు సుమేధ పుడుతుంది. అమెరికా పిల్లవాడిని ఇండియా పద్ధతుల్లో పెంచడానికి పని మనిషి కావాలని ప్రవాసాంధ్రులు పత్రికలో ఇచ్చిన వార్త చూసి వారిని కలిసి అమెరికాకు వెళ్ళిపోతుంది. వారి సహాయంతో ఆమె చదువు పూర్తిచేసి పెద్ద కంపెనీలో ఛీఫ్ అకౌంటెంట్ ఉద్యోగం సాధిస్తుంది. ఆమె కూతురు సుమేధను బాగా చదివిస్తుంది. కృష్ణమూర్తికి కాలు, చేయి పడిపోతాయి. నిసా అతన్ని విడిచిపెట్టడమే కాక భారీగా డబ్బు వసూలు చేసి బయటకు వెళ్ళిపోతుంది. తనకు కష్టం వచ్చినంత వరకు తన భార్యకాని తన బిడ్డ సుమేధ కాని గుర్తుకు రాలేదు. తనకు కాళ్ళు పడిపోయినప్పుడు నిసా వదిలివెళ్ళిపోయిన తర్వాత తన కుటుంబం గుర్తుకు వస్తుంది. ఎలాగోలా అమెరికాలో ఉన్న భార్యబిడ్డలను కలుసుకుంటాడు. వారిని తనతో ఉండమని అడుగుతాడు.

సుమేధ అందుకు ఒప్పుకోదు. కృష్ణమూర్తి చేసిన తప్పులకు జీవితాంతం పశ్చాత్తాపంతో కుమిలిపోవాలని తన కూతురు సుమేధ చెప్పినట్లు తనకా దేవుడిచ్చిన తీర్పు అనడంతో కథ ముగుస్తుంది.

న్యాయం అంటే కుక్కకాటుకు చెప్పుదెబ్బ అని చెప్పించారు రచయిత్రి. తండ్రి తల్లిని మోసం చేశాడన్న కక్షతో తండ్రిని నిరాకరించడమే కాకుండా కూతురు సుమేధ మరెప్పుడూ మమ్మల్ని అశాంతిపాలు చేయకండని ఆంక్ష విధిస్తుంది. ఇది మూడో మనిషిగా కూతురికి తోచిన న్యాయం తల్లి అయితే? కథ ఇంకోలా ఉండేదేమో.

3.1.7.3. రంగుల రాట్నం:

అమెరికా సొసైటిలో పూర్తిగా కలిసిపోలేని ఇమిగ్రంటులైన మిశ్రమ వివాహాలకి, బంధుత్వానికి అవకాశాలు ఏర్పడడం అరుదు కాదన్న విషయం మనందరికి తెలిసిందే. అయితే అన్ని కలయికలూ హాయిగా కలిగించే అనుభవాలుకావు. పరిస్థితులు అసంతృప్తి కరమైనప్పుడు వ్యక్తుల ప్రవర్తన వారివారి నైతిక విలువల మీద ఆధారపడి ఉంటాయి. విభిన్న సంస్కృతుల ప్రభావం, వివిధ మనస్తత్వాల సంఘర్షణ రంగులరాట్నం కథలో ఉన్నాయి.

అమెరికాలో పుట్టినవారి పిల్లలు కాలేజికి వెళ్ళి అక్కడ ఏదో అమ్మాయితో స్నేహంచేసి శారీరకంగా కలిసి ఎవరికివారు విడిపోవడం సహజం. అలాంటి సమస్యను తీసుకుని దానికి పరిష్కార మార్గాన్ని కూడా రచయిత సూచించారు. తమ కొడుకు రామ్, ఉష భార్యాభర్తలు, కానీ పెళ్ళికాక ముందే జెన్నిబర్న్ అనే నల్లమ్మాయితో సంబంధం పెట్టుకొని ఒక పిల్లవాడికి రామ్ జన్మనిస్తాడు. తర్వాత ఉషను వివాహం చేసుకుంటాడు. ఒకరోజు బ్రయన్ జెన్నింగ్స్ అనే పిల్లవాడు కృష్ణారావుకు ఉత్తరం రాస్తాడు. ఆ ఉత్తరాన్ని బ్రయిన్ నాన్నమ్మ సీత చదివి ఆందోళన పడుతుంది. ఆ విషయం కృష్ణారావుకు చెప్పుతుంది. వారిద్దరు ఆ పిల్లవాడిని కలిసి ఇంటికి తీసుకొస్తారు. ఉష కూడా తన కుమారుడని అంగీకరిస్తూ రామ్ వాళ్ళు దత్తత తీసుకుందామని అనుకుంటున్న సమయానికి జెన్నిబర్న్ ఫోన్చేసి నా బిడ్డను తీసుకుపోతానంటుంది. ఉషమాత్రం పంపించడానికి ఒప్పుకోదు. కృష్ణారావు లాయరుతో మాట్లాడతాడు. శ్రీరామ్ భార్య ఉష ఆ పిల్లవాడిని స్వీకరించడంతో ఊపిరిపీల్చుకుంటాడు.. గాలికి పుట్టినవాడు రంగులరాట్నంగా తిరగవలసిందే. కాని ఈ కథలోని సీత, ఉష సహృదయత, విశాల దృక్పథాన్ని మెచ్చుకోవలసిందే.

3.1.7.4. ఏకపత్నివ్రతుడు:

తమను తాము మోసం చేసుకొనే ప్రజలు, లోపల భావాలను దాచిపెట్టుకొని పైకి గంభీరంగా కనిపిస్తారు. ఈ కథ చివరిమాటకు అర్థం చెప్పినట్టయితే ప్రజలు మనం చనిపోయిన తర్వాత ఏవిధంగా మనల్ని

గుర్తుపెట్టుకుంటారో, మనం చేసిన తప్పు బయటపడితే ఆ వ్యక్తి విలువ ఏమౌతుందోననే దానిని తెలుపుతుంది ఈ కథ.

గంగాధరం, మహాలక్ష్మి న్యూయార్క్‌లో స్థిరపడ్డారు. వీరికి ఇద్దరబ్బాయిలు, ఒక అమ్మాయి. ఆమె పేరు కావేరి. గంగాధరం లాంటివారు ఇండియాలోగాని, అమెరికాలోగాని ఉండరు. అంతటి ఆదర్శ దంపతులు వీరిద్దరు. ఈయనకు వృత్తిరీత్యా కలిసిరావడం వల్ల బాగా డబ్బు సంపాదిస్తాడు. ఆ సంపాదనే కాక అతని నమ్రత, మంచితనం, మంచిమనస్సు, వీటివల్ల చాలా మంది ఆయన మరణానంతరం చూడడానికి వస్తుంటారు. ఆ సందర్భంలో అంతమంది రావడం నిజంగా గంగాధర్ భార్య లక్ష్మీకి గర్వంగా అనిపిస్తుంది. ఆ తర్వాత కొంతసేపటికి ఒక అమెరికన్ స్త్రీ గ్రచ్ఛన్ వచ్చి నేను ఆయన ఇరవై సంవత్సరాల క్రితం కలసి పనిచేసాం అంటుంది. గంగాధర్‌ను తన కూతురు చూడడానికి అవకాశం కల్పించండని అడుగుతుంది. ఆమె కూతురు గంగ వచ్చి చూడడంతో అందరు నాలుక్కరుచుకుంటారు. ఆమె అచ్చంగా గంగాధరరావు పోలికలతో, తన రెండో కూతురు కావేరి లాగే ఉంటుంది. దానితో అందరికి గంగాధర్‌కు పుట్టిన అమ్మాయని అర్థమవుతుంది. గంగాధర్ కామ ప్రేరేపణ సంఘటనకు గంగ నిదర్శనంగా నిలుస్తుంది.

"ఏకపత్నివ్రతుడు"లో గంగాధరం గుండెపోటు వచ్చి మరణించేటంత వరకు కూడా "ఆయన నడవడి, మంచితనం, చుట్టూ ఉన్న ప్రజలందరికీ తెలుసు" ఇలాంటి గొప్పమనిషి ఎక్కడా ఉండరంటూ మాటలలో, నెమ్మది చేష్టలలో నిండుతనం ఆయనలో మనకు కనిపిస్తాయని ఊరంతా అనుకుంటారు. ఆయనకున్న నమ్రత, సౌమ్యం స్వతహాగా రావల్సిందే కానీ, కల్పించుకుంటేరావని అనుకుంటారు. అలాంటి వ్యక్తి గ్రచ్ఛన్ అనే ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకొని చివరిదాకా ఎవరికి తెలియకుండా గంగ అనే కూతురికి తండ్రియై, ఆమె ముఖం గంగాధరంలా ఉండటం వల్ల అందరికి ఆశ్చార్యాన్ని కలిగిస్తుంది. సమాజంలో మంచి మనుషులుగా కనిపించే వారందరు మంచి మనుషులుకారు, ఎవరికో ఒకరికి దాసోహం అవుతారని కథా రచయిత సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమ సంబంధాలను గురించి తెలిపారు.

3.1.7.5. యత్రనార్యస్తు పూజ్యంతే:

అక్రమ సంబంధాలు (ఇల్లీగల్ కాంటాక్ట్స్) ఎన్నోవిధాలుగా వినాశనానికి దారితీస్తాయని ఈ కథను రాశారు. స్త్రీని ఆదిశక్తిగా భావించే భారతదేశంలోనేకాక, ఎక్కడ ఆడది పూజింపబడుతుందో, గౌరవించబడుతుందో అక్కడ దేశ ప్రదేశాల్లోను సుఖశాంతులు వర్థిల్లుతాయని తెలియజేస్తూ సుధానిట్టల రాసిన కథ ఇది. శశి భారతీయుడు, అమెరికాలో చదువుకుంటూ క్రిస్టి అనే అమ్మాయితో ప్రేమలో పడి పిల్లవాడ్ని కంటాడు. అతనిది

లగ్జరీ లైఫ్ బారులో రోజు మందుకొడుతూ క్యాంపస్‌లో బ్యాడ్‌బాయ్‌గా ముద్రపడ్డవాడు. క్రిస్టికి చెప్పకుండా ఇండియా వచ్చి ఎక్కువ కట్నానికి ఆశపడి ఓ పల్లెటూరి పిల్లని వివాహం చేసుకుని అమెరికా వస్తాడు. క్రిస్టి తన పిల్లవాణ్ని తీసుకొచ్చి శశి భార్యకి చూపించి శశి బిడ్డగా చెబుతుంది. దాంతో శశి దంపతుల్లో గొడవలు మొదలై ఇండియాలో శశిపై కోర్టులో కేసు మామగారు వేస్తారు. అలాగే అమెరికాలో తనబిడ్డకు తండ్రిగా శశిని నిరూపించడానికి క్రిస్టి అమెరికన్ కోర్టులో కేసువేస్తుంది. కోర్టువారు శశి DNA ను సేకరిస్తారు. శశి జీవితం పెనం మీదనుండి పొయ్యిమీద పడ్డట్టవుతుంది.

ఎక్కడ స్త్రీ పూజించబడుతుందో అక్కడ సుఖకాంతులు వెల్లివిరుస్తాయని ఆర్యోక్తి, అయితే నేడు మన భారతదేశంలో రోజు రోజుకీ స్త్రీలపై అత్యాచారాలు, వరకట్న వేధింపులు జరుగుతునే ఉన్నాయి. ఇవ్వన్నీ మహిళల మరణాల్లో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆడవారిని ఆటబొమ్మగా భావించే పురుషలోకం ఉంది. వీరంతా ఎప్పటికప్పుడు తగిన మూల్యాన్ని చెల్లించుకోక ఏప్పటికైన తప్పదు. స్త్రీని గౌరవిస్తే ప్రపంచంలో, ప్రతిదేశంలోను, ప్రతి ప్రాంతంలోను ప్రజలు సుఖంగా ఉంటారనే సందేశంతో రాసిన కథ ఇది.

3.1.8. ఉద్యోగ సమస్యలకు సంబంధించిన కథలు:

ఉద్యోగంలో ఎదుర్కొనే ఇబ్బందులు అన్నీ ఇన్నికావు, ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా బాధపడవలసి వస్తుంది. అమెరికాకు కొత్తగా పెళ్ళి కాపురానికి వెళ్ళాక భర్త ఆదరణ కోసం అలమటిస్తున్న ఆడవారున్నారు. అలాగే ఉదయం పోయి సాయంత్రం ఇంటికి వచ్చి అలసటకులోనై భర్త, భార్యను పట్టించుకోలేకపోతున్నాడు. ఉద్యోగంలో యాంత్రికమైన జీవితం గడుపుతున్నారు. ఉద్యోగంలో స్థిరత్వం లేక మానసిక ఆందోళనకు గురౌతున్నారు. అమెరికాలో ఉద్యోగం పోయిన తర్వాత ఇటూ ఇండియా తిరిగిరాలేక, అటూ అమెరికాలో జీవించలేక ఆత్మహత్యలకు సైతం సిద్ధపడుతున్నారు. అమెరికాలో గడుపుతున్న భారతీయుల దుర్భర జీవితాన్ని పాఠకుల ముందుంచారు అమెరికా తెలుగు కథా రచయితలు.

3.1.8.1. నిరుద్యోగ పర్వం:

అమెరికాలో ఉద్యోగంకోసం అష్టకష్టాలు పడి ప్రయత్నిస్తున్న రచయితకు స్నేహితుడు శివరాం ఆపద్భాంధవునిలా కనిపిస్తాడు. శివరాం గుర్తుపట్టలేనంతగా మారిపోతాడు. రచయిత అడిగిన ప్రశ్నలకు శివరాం ఇంగ్లీషులో సమాధానం చెప్తాడు. అంతేకాక తనకు కంపెనీ ఉందని, అందులో ఉద్యోగం ఇవ్వడానికి శివరాం అక్కడకు వచ్చానని చెప్తాడు. తర్వాత నన్ను కలవమని చెప్పి వెళ్ళిపోతాడు. శివరాం మన తెలుగువారికి

మరో తెలుగువాడు తారసపడి ఈ దేశంలో పనిచెయ్యడం కాదు నాయనా చేస్తున్నట్టు భ్రమించాలని చెప్తాడు. కానీ పూర్తిగా పని చేసెయ్య కూడదు. అంతకన్న ముఖ్యం మన పక్కతైవానువాడు ఏం చేస్తున్నాడో గమనించాలని హితోపదేశం కూడా చేస్తాడు. కొన్ని రోజుల తర్వాత రచయిత శివరాంకు ఫోన్ చేస్తాడు. ఆ ఫోన్ అమెరికన్ స్త్రీ ఎత్తుతుంది. శివరాం ఇండియా వెళ్ళిపోయాడని, అతను ఏప్పుడు వస్తాడో తెలియదని, అతనికి ఎలాంటి కంపెనీలు లేవని, ఆమె కంపెనీ బాధ్యతలను తను చూసేవాడని చెప్తుంది. అసలు విషయం రచయిత తెలుసుకొని ఖంగుతింటాడు. కాని హాయిగా బ్రతికినన్నాళ్ళు బ్రతికి ఇండియా వెళ్ళిపోయాడని తెలుసుకోవడంతో కథ ముగుస్తుంది. "నిరుద్యోగపర్వం" కథలో పరదేశానికొచ్చినా ఒక్కోసారి వెంబడించే నిరుద్యోగాన్ని గురించి, మాటలతో లోకాన్ని మభ్యపెట్టే డాబురాయుళ్ళ గురించి తెలిపారు ఈ కథలో. అంతేకాక నిలకడలేని ఉద్యోగాల గురించి, ఉద్యోగ విధులు నిర్వర్తించవలసిన విషయాలను గురించి ఉపదేశించారు.

3.1.8.2. వాయుగుండం:

ఆంజనేయులు పంటలు పండక అప్పుల్లో కూరుకుపోయినా ధైర్యంగా తమ పిల్లలకు చదువు చెప్పిస్తాడు. ఆంజనేయులు పెద్ద కుమారుడు వాసుకు అమెరికాలో ఉద్యోగం రావడంతో ఆంజనేయులు దశ తిరిగిపోతుంది. నిన్న మొన్నటి వరకు కష్టాల్లో మునిగి నేడు సుఖాన్ని అనుభవిస్తున్న ఆంజనేయులును చూస్తే ఆ ఊరిలో వారందరికి ఈర్ష్యే. అదే ఊరిలోని సుబ్బరామయ్యగారి కుమారుడు సారథి కూడా అమెరికాలో ఉద్యోగం చేస్తూ ఏదో ఆఫీసు పని మీద ఇండియా వచ్చి సొంత ఊరికొస్తాడు. ఆంజనేయులు తన కుమారుడైన వాసు యోగ క్షేమాలను గూర్చి సారథిని అడుగుతాడు. సారథి తనకు అమెరికాలో వాసుని కలవడం వీలు కాలేదని ఇండియాకు వచ్చేముందే ఫోన్ చేసి వచ్చానని చెబుతాడు. అమెరికాలోని ఉద్యోగాల స్థితుగతులను గూర్చి ఆ ఊరిలోని వారంతా సారథితో మాట్లాడతారు. అమెరికాలో ఉద్యోగాల పరిస్థితి బాగోలేదని ఒకరంటే, ఉద్యోగం పోయినా మాట వాస్తవమేగాని ఈ పరిస్థితి త్వరలోనే సర్దుకోవచ్చునని ఒకరు, విషయ పరిజ్ఞానంతో వెళ్ళిన వారికి ఉద్యోగాలలో ఏ ఢోకా లేదని మరొకరు అలా ఎవరికివారు అమెరికా ఉద్యోగాల పట్ల తమకున్న అవగాహనను సారథి ముందు వ్యక్తపరుస్తారు. నిజానికి ఈ కథలో సారథి ఆఫీసు పనిమీద ఇండియా రాడు. అమెరికాలో ఉద్యోగం కోల్పోయి, బాధలు పడుతూ అక్కడ ఉండలేక స్వదేశానికి తిరిగివస్తాడు. అయితే ఈ విషయాన్ని ఎవరికి తెలియనివ్వడు. సారథి స్నేహితుడైన శివరావు తాను కూడా అమెరికాకు వచ్చి వ్యాపారం చేసి జీవితంలో స్థిరపడాలనుకుంటున్నట్లు సారథితో చెప్తాడు. అక్కడ ఉన్న ఉద్యోగాలే కోల్పోయి ఒకే అపార్ట్ మెంట్లో పదిమందికి పైగా సర్దుకుపోతున్న జీవనం అతని కళ్ళముందు నిలుస్తుంది.

దూరపు కొండలు నునుపు అని శివరావు గుర్తించలేకపోతున్నాడని మనస్సులో అనుకుంటాడు. అంతలో ఆంజనేయులు కుమారుడు వాసు అమెరికాలో ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని తెలిసి ఊరంతా ఆంజనేయులు ఇంటికి చేరుతుంది. ఈ విషయం తెలిసిన సారథి షాక్‌కు లోనవుతాడు. వాసు చేసిన ఆత్మహత్యా ప్రయత్నానికి కారణం నిరుద్యోగమేనని సారథితో తెలిసినా వారికి చెప్పలేక తలపట్టుకుంటాడు.

అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన "వాయుగుండం" ఇక్కడి భారతీయ కుటుంబాలలో ఎలాంటి తుఫాన్ రేపిందో ఈ కథ తెలుపుతుంది. అమెరికన్ ఆర్థికవ్యవస్థలో ఏర్పడిన అలజడుల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన భారతీయుల పరిస్థితిని కళ్ళకు కట్టినట్లుగా ఈ కథ చిత్రించింది. ఉన్న ఉద్యోగాలు కోల్పోయి, వేరే ఉద్యోగ ప్రయత్నాలు చేస్తే అవి విఫలమై నిరుత్సాహపడుతూ, స్వదేశానికి తిరిగిరాలేక అవమానంతో ఒక్కోసారి ఆత్మహత్యలకు సైతం సిద్ధపడుతున్న అక్కడి భారతీయుల దుర్భర జీవితాన్ని పాఠకుల ముందుంచింది ఈ కథ. ఈ కథంతా భారతీయ నేపథ్యంలోనే సాగినా ప్రధానాంశం మాత్రం అమెరికాకు చెందింది.

అమెరికా ఉద్యోగాల అనిశ్చిత స్థితికి ఈ కథ అద్దం పడుతుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో అసంఘటిత మార్పులు కలిగినప్పుడు ఇలాంటి పరిస్థితులనే అక్కడ విదేశీ ఉద్యోగులు ఎదుర్కొన్నమాట వాస్తవం. అమెరికన్ జీవనంలో ఒక ప్రత్యేక కోణాన్ని ఆ కథ చక్కగా ఆవిష్కరించింది.

3.1.8.3. ఆదినారాయణ:

గడువు తీరిన వీసాలతో అమెరికాలో స్థిరపడిన భారతీయుల జీవిత వ్యథలను, యజమానుల వేధింపులను తెలుపుతూ మరువాడ రాజేశ్వరరావు రాసిన కథ ఇది.

అమెరికాలో ఆడీగా(ఆదినారాయణ) పిలవబడే తెలుగువాడు గ్యాస్‌స్టేషన్‌లో పనిచేస్తుంటాడు. రచయిత అతన్నీ గురించి పూర్తి వివరాలు అడుగుతాడు. ఆదినారాయణ గుంటూరు జిల్లా వాసి, భార్య, కొడుకు, కూతురు ఉంటారు. పిల్లలు స్కూల్లో చదువుకుంటుంటారు. భార్య ఫ్యాక్టరీలో క్లర్కుగా పనిచేస్తుంటుంది. ఆదినారాయణ టీచరుగా పనిచేసేవాడు. క్లాసులో పాఠాలు చెప్పడమే కాకుండా పిల్లలకి వినోదం, విజ్ఞానం, మిఠాయి పొట్లాలు అందించేవాడు. ఆడి నువ్వు ఇండియాలో ఉంటే పిల్లలిద్దరు పేదరికంలో మగ్గవలసిందేనని అమెరికా వెళ్ళమని ఒక పెద్దమనిషి సలహా ఇస్తాడు. ఆ పెద్దమనిషే పదివేల రూపాయలు కూడా సర్దుతాడు. గ్యాస్‌స్టేషన్ యజమాని కమీషన్ ఇచ్చి టూరిస్టు వీసాతో ఉండిపోయాడన్న కారణం సాకుగా చూపి జీతం ఇవ్వడం మానేస్తాడు. అమెరికా డాలరును రూపాయలుగా మార్చి కోటీశ్వరుడు అవ్వాలనుకున్న ఆశయంతో అమెరికాలో గ్యాస్ స్టేషన్‌లో చేరానని రచయితతో చెబుతాడు. అయితే గ్యాస్‌స్టేషన్ యజమాని ఆదినారాయణ

చట్ట విరుద్ధంగా టూరిస్టు వీసాతో ఉండిపోయాడన్న కారణాన్ని సాకుగా చూపి జీతం ఇవ్వకపోయినా గట్టిగా అడగడానికి తను ఇల్లీగల్ అని భయపడతాడు. ఓ రోజు పేపర్ చూస్తున్న రచయిత ఉలిక్కిపడతాడు. రాత్రితెల్లవారు జామున నాలుగు గంటల సమయానికి డ్రగ్స్‌కి అలవాటుపడ్డ కొందరు డబ్బుకోసం గ్యాస్‌స్టేషన్ అటెండెంట్‌ని చంపారని తెలుసుకుని బాధపడతాడు. వారం తర్వాత రచయిత గ్యాస్‌స్టేషన్‌కి వెళ్ళినప్పుడు మరో ఇండియా నుంచి వచ్చిన ఇల్లీగల్ అక్కడ పనిచేయడం చూసి ఆశ్చర్యపోతాడు.

మధ్య తరగతి ప్రజలు పేదరికం నుండి ధనికస్థితికి చేరడానికి ఆస్తులు తనఖాపెట్టో, అమ్ముకునో, కువైట్, దుబాయ్ లాంటి దేశాలకు ఆర్థికావసరాల నిమిత్తం ఉద్యోగాలకు వెలుతున్నారు. అయితే కొందరు వీసాల గడువు తీరాక అక్రమంగా అక్కడ ప్రభుత్వ చట్టాలు, కఠిన నిబంధనలు ఒకవైపు, యజమానుల వేధింపులు మరోవైపు వాళ్ళని జీవన స్మృతులుగా మారుస్తున్నాయి. ఆదినారాయణ అలాంటి మనుషులలో ఒకడు ఆశల పల్లకిని మోస్తూ కుటుంబానికి ఒక్క రూపాయి కూడా పంపకుండానే మరణిస్తాడు. అమెరికాలో వీసా గడువు తీరినవారిని పనిలో పెట్టుకుని కొందరు యజమానులు ఫ్రీగా పనిచేయించుకుంటారు. గట్టిగా అడిగితే ఇల్లీగల్ అని పోలీసులకు పట్టిస్తారనే భయంతో భారతీయులు గోప్యంగా ఉంటున్నారు. అలాంటి వారి కష్టాల గురించి ఈ కథలో వివరించారు.

3.1.9. స్నేహ సంబంధాలు:

ప్రతి మనిషి కష్టసుఖాలను పంచుకునేది స్నేహితులతో మాత్రమే. స్నేహితుడు మంచి పుస్తకంతో సమానమంటారు. మన బాధలను, సమస్యలను పంచుకొని పరిష్కరించడానికి స్నేహహస్తాలు సిద్ధంగా ఉంటాయి. అలాంటి స్నేహితుల సంబంధాలు ఎలా ఉండాలో వివరించి చెప్పిన కథలు అమెరికా తెలుగు కథల్లో మనకు కనిపిస్తున్నాయి. మానసిక రోగంతో బాధపడుతున్న వ్యక్తిని మార్చిన స్నేహితుని గురించి, స్నేహితురాల గురించి, తెలుపుతూ కొన్ని కథలు వచ్చాయి. ఆ కథలను కింద వివరించాను.

3.1.9.1. సాయం సేయరా డింభకా:

ఈ కథ పరస్పరం సాయం చేసుకోడానికి మనవాళ్ళే కానక్కరలేదని చెప్తుంది. మన అవసరానికి, మనఆపదకి మనల్ని ఆదుకున్నవాడే మనకు నిజమైన (స్నేహితుడు) ఆప్తుడు. వాడి అవసరానికి మనల్ని వాడుకొని వదలిపెట్టేవాడు మన ఆత్మీయుడు ఎన్నటికి కాలేడు. మనం కష్టాల్లో ఉన్నప్పుడు మనకు సాయం చేసిన వ్యక్తిని మరచిపోరాదు. అతని అవసరానికి కూడా మనం ఆదుకున్నప్పుడే నిజమైన భాంధవ్యం ఏర్పడుతుంది. ఇది ఏ ఇద్దరి వ్యక్తులకైనా, స్నేహితులకైనా వర్తిస్తుంది, ఇదే ఈ కథలో చెప్పిన నీతి.

నవీన్ శ్రీదేవి భార్యాభర్తలు. వీళ్ళ స్నేహితుడు సతీష్, అతని భార్య శర్మి, శ్రీదేవి స్నేహితురాలు ఆంద్రియా. ఆంద్రియా భర్త హార్లీ. ఈ కథనం వీళ్ళ చుట్టూ తిరుగుతూ అమెరికా పరిస్థితులను తెలియజేస్తుంది. సతీష్ వాళ్ళింట్లో పాప పుట్టిన రోజుకు నవీన్‌ను రావాలని పిలుస్తారు. శ్రీదేవి మాత్రం తన పిల్లల పుట్టినరోజుకు ఎందుకు వెళ్ళడమని విసుక్కుటుంది. కాని చివరికి జీన్స్ వేసుకొని బయలుదేరి వెలుతుంది. ఆ తర్వాత ఆంద్రియా నుండి శ్రీదేవికి శనివారం రాత్రి ఫోన్ రావడం జరుగుతుంది. శ్రీదేవిని తను సహాయం కావాలని కోరుతుంది. తనకు కాబోయే భర్తతో కలసి వాళ్ళ తల్లిదండ్రుల వద్దకు వెలుతుంది. తిరిగి వచ్చేటప్పుడు కారు "కీ" మరచిపోయిన తరుణంలో శ్రీదేవికి ఫోన్ చేస్తుంది. శ్రీదేవి వెళ్ళి ఇంటికి తీసుకొస్తుంది. భార్యపిల్లలను ఇంటిదగ్గరే వదిలి, సతీష్ ప్రాజెక్టు విషయంలో వారం రోజులపాటు టెక్సాస్‌లో వెళతాడు. ఒక రాత్రి పది దాటక శతీష్ భార్య శర్మి నవీన్ దంపతులకు ఫోన్ చేస్తుంది. రశ్మి పాపకు జ్వరమని, వాంతులని తనకు భయమేస్తుందని చెప్తుంది. నవీన్, శ్రీదేవి వెళ్ళి శర్మి పాపను ఎమర్జెన్సీ రూమ్‌కి తీసుకెళ్ళి చూపిస్తారు. సతీష్ కృతజ్ఞతతో "మనవాళ్ళంటూ మీరున్నారు కనుక సరిపోయింది అంటాడు. కొంతకాలనికి నవీన్, శ్రీదేవి అపార్ధుమెంటు మారాల్సి వస్తుంది. సతీష్‌కు ఫోన్ చేసి రమ్మంటే కుదరదని చెప్పేస్తాడు. "మా అపార్టుమెంటు తలుపు తీస్తుంటే లోపల్నించి ఏవో ఆడా మొగా గొంతులు కలగాపులగంగా వినిపిస్తున్నై. తలుపు తీస్తే ఆంద్రియా, హార్లీ కాక ఇంకో తెల్లజంట..అసలు తలకెత్తుకోగలనా అని నేను భయుద్ద పని రెండు గంటల్లో సునాయాసంగా పూర్తయిపోయింది. రేపు సర్దుకోవచ్చులే, ఈ పూటకి ఏం తింటారు అని బలవంత పెట్టి వాళ్ళింటికి తీసుకుపోతారు. "నన్ను శణుజోచ్చినవాడేనావాడని మనకు అక్కరకు వచ్చినవాడే మనవాడు అని మా పెద్దన్న తిర్మాణాన్ని కాస్త ఎమెండ్ చేశాను ఏ మంటారు"[19] అనడంతో కథ ముగుస్తుంది.

ఈ కథ చదివిన వారు తప్పకుండా ఒకసారి జీవితంలోకి తొంగి చూసుకుంటారు. "అరులను మిత్రులం దెలియ నారయు టెంతయు సూక్ష్మ కృతము..." అన్న తిక్కన గారి పద్యాన్ని ఈ కథ గుర్తుకు తెస్తుంది. ఇలాంటి అనుభవాలు అమెరికాలోని తెలుగు వారికే కాదు. ఎవరికైనా సరే ఎదురయ్యే ఉంటాయి. మనం చేసిన సాయం మరిచిపోయే వారు చాలామందే ఉంటారు. అదే విధంగా మనం ఎదురు చూడని వారే అనుహ్యంగా మనకి సాయం చేసే సంఘటనలు కూడా జరుగుతాయి.

3.1.10. ప్రేమకు సంబంధించిన కథలు:

సమాజంలో అనేక విషయాలతో పాటు రచయితలు ప్రేమ వ్యవహారాలను కూడా కథల్లో ప్రతిబింబించారు. ప్రేమ అనేక రకాలుగా ఉన్నా ముఖ్యంగా స్త్రీ –పురుషుల మధ్య ఉన్న ఆకర్షణ అవగాహన త్యాగాన్నే ప్రేమగా చెప్పుకోవచ్చు. ఒక వ్యక్తి ఇంకో వ్యక్తిని ప్రేమించడానికి అనేక కారణాలుండవచ్చు, ఆ కారణం వెనుక అమితమైన

ప్రేమానురాగాలుండవచ్చు. అతి పవిత్రమైన అనుబంధానికి గుర్తు ప్రేమనేది. ఇది సహజంగా మనుషులలో పుట్టాలి, కాని బలవంతంగా ఎవ్వరిపైనైనా బత్తిడి తెచ్చిన వారికి ప్రేమనేది కలగదు, పైగా వారిపై ఈర్ష్య, అసూయ పెరుగుతుంది. ఈ రోజుల్లో ఆకర్షణకు లోనై లొంగిపోతున్న యువతి, యువకులు అనేకమంది ఈ సమాజంలో ఉన్నారు. అదే ప్రేమ అనుకొని వారి అంచనాలు తారుమారై విచ్చలవిడితనం పెరిగి చాటింగ్, డేటింగులని చెడిపోతున్నారు. తల్లిదండ్రులను పట్టించుకోకుండా ప్రేమపేరుతో ఇష్టం వచ్చినట్టు తిరిగే వారున్నారు. ఇలాంటి వాటికి లోనుకాకుండా ఉండాలని పిల్లలను సక్రమమైన మార్గంలో నడిపించాలని కొంతమంది రచయితలు అమెరికా తెలుగు కథలు రాశారు. అంతేకాక వీరికి మన సంస్కృతి తెలియక, చెప్పిన అర్థంకాక అక్కడ పుట్టిన పిల్లలు చెడిపోతుంటే తల్లిదండ్రులు ఆవేదనకు గురౌతూ కథలు రాసిన వారున్నారు. రెండు విభిన్న సంస్కృతులలో కలవలేక ఎటువంటి పెళ్లి సంబంధాలను తేవాలో తెలియక బాధపడుతున్నవారు ఉన్నారు. అందుకే తల్లిదండ్రులు కూడా ప్రేమ వివాహాలను ప్రోత్సహిస్తున్నారు. వారికి పెళ్ళి సంబంధాలు తేవడం వారికి కొంత సమస్యగా మారింది.

సాహిత్యంలో ప్రేమకున్న ప్రాముఖ్యం మరే అంశానికి ఉందనలేం. ఆత్మీయ అనురాగాలతో పాటు భక్తి, గౌరవం, త్యాగం, ప్రణయం వగైరాలు జతపరచబడ్డ ప్రేమకథలు విశ్వసాహిత్యంలో కోకొల్లలు. భిన్నమైన ప్రేమకథలు కూడా చెప్పుకోతగ్గ సంఖ్యలో వస్తున్నాయి. వాటిని ప్రేమకథలుగా గుర్తించకపోవడం వల్ల, వాటికి లభించిన ప్రాచుర్యం తక్కువ కావడంవల్ల పాఠకులనాకర్షించే అంశాలూ ప్రేమలో కనిపించక పోవడం వల్ల కావచ్చుననడానికి కొన్ని కథలు మచ్చుతునకగా మనకు కనిపిస్తున్నాయి.

3.1.10.1. స్వయంకృతం:

ప్రధానంగా ఈ కథ ప్రేమ విఫలమైన స్త్రీకి సంబంధించినది. ఆమె తనకు తాను వంచనకు గురియై జీవితాన్ని వృథా చేసుకుంటుంది, వివాహం చేసుకోకుండా ఉండిపోతుంది. పైగా వివాహమనేది పెద్ద విషయంకాదు, దానికోసం అంత వెంపర్లాడ వలసిన పనిలేదని భర్త మాధవరావుకు, రాధ ఈ కథలో తెలుపుతుంది.

పక్క ఇంటిలోనుంచి రాధా కాఫీ తెచ్చి ఇవ్వవోయ్ అని ఒకవ్యక్తి అరుస్తాడు. ఆ పిలుపు ప్రభుత్వ రెవెన్యూ ఆఫీసరుగ పనిచేస్తున్న మాధవరావుకి వినిపిస్తుంది. అంతేకాక అవతలి వ్యక్తి రాధ అని పిలవగానే వెంటనే అతని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొంటూ చిన్నప్పుడు జరిగిన సంగతులు మాధవరావు గుర్తుచేసుకుంటాడు. ప్రేమించిన రాధను జ్ఞాపకం చేసుకొని తను ఊహలలో విహరిస్తుంటాడు. మాధవరావు తను ప్రేమించిన రాధకు, ప్రేమించిన సంగతి చెప్పకుండా ఉండిపోతాడు. తర్వాత తల్లిదండ్రులకు భయపడి వాళ్ళమాటకు ఎదురు చెప్పలేక వేరే వివాహం చేసుకుంటాడు. కాని రాధ మాత్రం తనకోసం వివాహం చేసుకోకుండా

ఉండిపోతుంది. ఈమె కూడా తనని ప్రేమించిన విషయం చెప్పదు. చివరికి ఇద్దరు అసమర్థుల్లా నిలుస్తారు. ధైర్యంగా ఉన్నా కూడా ఈ కథలో ఆమె చెప్పదు. కాని ఒక రోజు ఇద్దరు అనుకోకుండా కలుసుకుంటారు. రాధ ఎందుకు పెళ్ళి చేసుకోలేదని అడుగుతాడు. దానితో రాధ ఉత్తరం తీసి చేతికి ఇచ్చి చదవమని పెరట్లోకి వెళ్ళిపోతుంది. అది చదివి ఆమె మాధవరావును ఎంత ప్రేమించిందో చెప్పుతూ రాసిన ఉత్తరం. అది చదివిన మాధవరావు, వివాహం చేసుకోమని సలహా ఇస్తాడు. ఆమె కొంచెంసేపు అతని ముఖంలోకి తదేకంగా చూసి నవ్వుతుంది. మధుపెళ్ళనేది ఎందుకు? దానికి అర్థం ఏమిటి? అని ఎన్నోసార్లో ఆలోచించాను. నాకు సమాధానం దొరకలేదు, దొరకదు కూడా ఇలా నాలా అందరు ఆలోచిస్తే, అసలు ఎవరూ పెళ్ళి చేసుకోరనుకుంటాను.

నాదృష్టివేరు సంఘదృష్టివేరని చెప్పుతూ నాకు తోడుకోసం పెళ్ళిచేసుకోమంటారు అందరు మనోవాక్కాయకర్మలలో మనస్సు ప్రధానమని అంటారు. "మనసా వాచా కర్మణా" నేను ఒకరికి అంకితం చేసుకున్నాను. అది సహజం కాకపోవచ్చు కాని అది నా నిర్ణయం దాన్ని సంతోషంగా నిర్వర్తించడమే నా కర్తవ్యం తోడుకోసం ఇష్టం లేని పెళ్ళి చేసుకొని నన్ను నేను మోసగించుకుంటూ ఇంకొకరిని వంచించలేను. నన్ను ఈ ప్రపంచంలోనికి తీసుకువచ్చిన తల్లి, తండ్రి పుట్టినప్పటినుంచి తోడుగా వుండి పెంచి, పెద్దచేసి నాకు ఒక వ్యక్తిత్వాన్ని ప్రసాదించారు. వాళ్ళ శక్తినంతా అందుకే ధారపోశారు. వాళ్ళ ప్రోత్సాహమే, సహాయమే, సలహాలే నన్ను అప్పటి బాధ్యతగల వ్యక్తిగా నిలబెట్టుతున్నాయి. నాలో వున్న తెలివితేటలకు, ఉత్సాహానికి ఒక రూపకల్పన వాళ్ళ ద్వారానే కల్పించబడ్డాయి. ఒక ఉన్నత స్థాయికి చేర్చబడ్డాను. ఒక మహోన్నతమైన యజ్ఞం ఈ జీవితం. అందులో ఓడిపోకుండా నా శక్తివంచన లేకుండా అమ్మనాన్నగారి పెద్దతనంలో సహాయంగా వాళ్ళను చూసుకుంటూ, నా డాక్టరు వృత్తి ధర్మానికి ఆటంకం లేకుండా ఏకాగ్రతతో నిర్వహించటమే నాకు సంతోషం. నాకు కావలసినది ఏమి లేదిక నాకు హాయిగా సంతృప్తిగా వుంది. నాకు లేని బాధ నీకెందుకు ఏదో ఏమి తెలియని వయస్సులో ఏవేవో ఊహలు, ఆలోచనలు వచ్చిన మాట వాస్తవమే. అవే జీవితమనుకుని అవివేకంగా బాధ కొంతవరకు పడినది వాస్తవమే. కాని నేను నా మనస్సు మార్చుకోలేకపోయాను నా జీవితం ఇలాగే సాగి పోతుందనిచెప్పి నీవు బాధపడకు అమ్మ, నాన్న ఉన్నంతకాలం ఇక్కడ ఉంటాను. తర్వాత ఎక్కడో ఉంటాను. నీ భార్య లక్ష్మి పిల్లలు ఎదురు చూస్తారు ఇంటికి వెళ్ళు మధు అంటూ వెళ్తూంది రాధ, కథ ముగిస్తుంది.

3.1.10.2. ప్రేయసి:

ప్రాణంలేని బొమ్మపై ప్రేమను పెంచుకోవడం వల్ల జరిగే వైపరిత్యాలను వివరించిన కథ ఇది.

ప్రాణంలేని మొగల్ రాణి బొమ్మను ప్రేమించిన వెంకటేశును మ్యూజియంవారు తన్ని ఉద్యోగంనుంచి తీసివేస్తారు. అతను దొంగవాడని భావిస్తారు. ఒక స్త్రీ అందంగా ఉంటే ప్రతిఒక్కరు సూటిపోటి మాటలు

ఆడతారు అసభ్యంగా మాట్లాడతారు. అందువల్ల ఆమెకు చెప్పలేనంత బాధ కలుగుతుంది. కాని ఆమె శిలలాగ ఉండిపోవలసి వస్తుందని చెప్పడం రచయిత్రి అంతరంగిక భావం కావచ్చు.

3.1.10.3. వాలంటైన్స్ డే:

ప్రేమించిన హంసికి యాక్సిడెంటుకు గురైనప్పుడు రక్తం ఎక్కించవలసి వస్తుంది. దానితో కౌస్తుభ రోజు హాస్పిటల్‌కి వెళ్ళి చూసి వస్తుంటాడు. హంసికి నెలరోజుల తర్వాత హాస్పిటల్ నుంచి ఇంటికి తిరిగి వస్తుంది. హాస్పిటల్ వారి ఉత్తరంలో కంటేమినేటెడ్ – బ్లడ్...ట్రాన్స్‌ఫ్యూజన్...ఎయిడ్స్ అని అక్షరాలు కన్పిస్తాయి. ఆ ఉత్తరం చూసి హంసికి ఏడుస్తుంది. కౌస్తుభ హంసిని దగ్గరకు తీసుకొని కళ్ల నీళ్ళు తుడిచి మృదువుగా చుంబిస్తాడు. విల్ యూ బీ మై వాలంటైన్ అంటూ కథ ముగుస్తుంది.

ప్రేమించిన ఆమెకు ఎయిడ్స్ అని తెలిసి సహృదయంతో దగ్గరకు తీసుకోవడమనేది గొప్ప విషయం. అలాగే ఆమెకు ప్రేమికుల రోజు శుభాకాంక్షలు కూడా చెప్తాడు. ఆమెకు ధైర్యంగా నిలబడతాడు. ఇలా ఎయిడ్స్ వచ్చిన వారిని అధైర్య పడకుండా కాపాడుకుంటే కొంతకాలం వారు సంతోషంగా జీవిస్తారని ఈ కథ ద్వారా తెలిపారు రచయిత.

3.1.10.4. ప్రయాణం:

హేమను ప్రేమించిన విషయాన్ని వేణు తెలపకుండా ఉండిపోతాడు. ఆమెతో గడిపిన ప్రతి క్షణం ఆమెను ఊహప్రేయసిగా ఊహించుకుంటూ తేలిపోతాడు. వీరిద్దరు నాలుగేళ్ళు చనువుగా ఉన్నాకూడా నీవు అందరిలాగే జస్ట్‌ఫ్రెండ్‌వి అంతే అనడంతో వేణు ఆశ్చార్యానికి గురైతాడు. అతని కంటే బిచ్చగాడు నయం అనుకుంటుంది. చివరికి వేణుకు రైలు ప్రయాణంలో ఇంటికి వెలుతున్నప్పుడు హేమ తన పాకేజ్ ఇస్తుంది. దాన్ని ఆత్రంగా చూస్తాడు. “Alice in the wonderland”తన కిష్టమని చెప్పినట్టు గుర్తని అందులోఉంటుంది. ఆసక్తిగా దాన్ని చూస్తే, అందులో బొమ్మలు ఉంటాయి. మధ్యలో నుంచి ఒక కాగితం కింద పడుతుంది. అందులో హేమ చేతిరాత, దానిని త్వరత్వరగా చదువుతాడు. “వేణూ! ఆశ్చర్యంగా ఉందా? నీకిలా రాయవలసివస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. భరోసాలేని ప్రయాణం నేను చేయలేను”[20] అని రాసి కొంచెం నా వైపు ఆలోచిండంటూ “నీవు నా ప్రాణం నీవు నాకు కావాలి” అని రాస్తుంది. పైగా నవంబర్లో నా పెళ్ళి అంటుంది. వెంటనే వేణుకు కొంత అలజడి మొదలౌతుంది. రైలు ప్రయాణంలో మరాఠి జంటను చూసి హేమను ఊహించుకుంటాడు. రెండు నెలలు గడిచిపోతాయి. తర్వాత వాళ్ళనాన్న చనిపోయినట్టు టెలిగ్రామ్ వస్తుంది. హేమను దగ్గరగా తీసుకొని ఓదార్చుతాడు. ఆస్ట్రేలియాలో చదువుతున్న హేమ అన్న మధుకోసం

బంధువర్గమంతా ఎదురు చూస్తుంటారు. ఆ తర్వాత హేమకు గాలిమార్పు అవసరమని హేమకు విషయం చెప్పి ఇద్దరు వేరేచోటకు వెళతారు. నాగార్జునసాగర్ మిగతావన్ని చూస్తున్నట్టు కలకంటారు. నా “Alice in the wonderland” చూసావా అంటే, చూడలేదు అది విసిరేసానంటాడు. హేమ తనపై విసురుగా కొడుతుంది. అప్పుడు నీ ఉత్తరం చదివానని చెప్తాడు. దానితో ఆమె అతని వడిలో వాలిపోతుంది. రైలు రాత్రిలో కలిసిపోతుంది. ఆమె ముఖం వెలిగిపోతుంది. వారిద్దరు మృదువుగా చుంబించుకుంటారు. హేమ తనను బలంగా లాక్కుంటుంది రైలులో కథ ముగుస్తుంది.

ప్రేమించుకున్న వ్యక్తులు ఇద్దరూ కూడా ఒకరికి ఒకరు ప్రేమించుకొని వ్యక్తీకరించుకోరు. దానితో నాలుగు సంవత్సరాల కాలంలో వారు ఎంతకలిసివున్న కాని ప్రేమించుకోలేని వారిలా ఉంటారు. వేణు మాత్రం ఆమె కోసం చాలా బాధపడతాడు. ఆమె నవంబరులో పెళ్ళి కూతురవుతుందని తెలియడంతో ఆవేదనకు గురౌతాడు. ఉత్తరం చదివిన తర్వాత ఆమెకు తనంటే ప్రాణమని తెలుస్తుంది. ఆమె తండ్రి మరణంతో ఇద్దరు చివరికి కలుసుకుంటారు.

ప్రేమను వ్యక్తం చేసుకోవాలి, పెళ్ళి చేసుకోవాలి అంతేకాని ప్రేమించుకున్నవారు విడిపోవడం మంచిదికాదు. సమకాలీన సమాజంలో అధిక జనం ఇలానే ఉన్నారు. కాని కొందరు ప్రేమించిన వ్యక్తి ధైర్యం చాలక ప్రేమను త్యాగం చేసి విడిపోతున్నారు. అలా చేయడం సమంజసం కాదని రచయిత ఉద్దేశం కావచ్చు. అందుకే ఈ కథలో విడిపోయిన జంటను దగ్గరకు చేర్చుతాడు. వారి కలయిక పెళ్ళికిదారి తీసిందని రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.10.5. చాదస్తం:

రాఘవ, హారిణి ప్రేమికులు. రాఘవ తెలుగువాడు. హారిణి గుజరాత్ అమ్మాయి. వీరి ప్రేమను తల్లిదండ్రులు ఒప్పుకోరు. కారణం రాఘవవాళ్ళ నాన్న తెలుగు సంస్థలో తెలుగు సంస్కృతిని కాపాడటం కోసం పనిచేసే సైనికుడులాంటి భాషాభిమాని. అలానే మరొకరు అతని భార్య వయసు రాఘవ వయసు కన్నా రచయిత ముప్పై ఏళ్ళు పెద్ద, వారిద్దరు చక్కని స్నేహితులు, చదరంగం ఆట వారిద్దరిని స్నేహితులని చేస్తుంది. ఒకరోజు ఇరువురు చదరంగం ఆట ఆడుకుంటూ బొమ్మరిల్లు సినిమా గురించి చర్చించుకుంటారు. దానిక్కారణం తన ప్రేమను తన తల్లి ఒప్పు కోవటం లేదని! తినడానికి తిండిలేదు కాని మీసాలకి సంపెంగనూనె కావాలట అనే సామెత ప్రకారం తమ తాహతుకి మించి ఖర్చు చేయకూడదని రాఘవ, తన స్నేహితురాలు సలహా ఇస్తుంది. అదేమిపట్టని రాఘవ వేలకు వేలు ఖర్చుచేసి పెళ్లి చేసుకున్నానని కథాంతంలో చెప్తాడు.

3.1.10.6. ఆరాధ్యదేవత:

రఘురాం అనే లెక్చరర్ యస్. పి. కాలేజిలో కొత్తగా ఉద్యోగంలో చేరిన తర్వాత తన విద్యార్థి జోత్స్నను చూసి మనసు పారేసుకుంటాడు. తర్వాత అతను అమెరికాకు వెళ్ళి అక్కడ ప్రొఫెసర్‌గా ఉంటాడు. జోత్స్న స్నేహితురాలు మాధవి ద్వారా జోత్స్న కూడా అమెరికాలో ఉందని వివరాలు తెలుసుకుంటాడు. ఆమెను కలిసి అమెరికాలోనే పెళ్ళి చేసుకొని గ్రీన్‌కార్డుకు అప్లయిచేసి ఇద్దరూ కలిసి ఇండియా వచ్చి పెద్దలను ఒప్పించి మరల పెళ్ళి చేసుకుంటారు. ఆరాధ్యదేవతలో ఇ-మెయిల్ మాధ్యమం ద్వారా పాత్రల మధ్య చిలిపి వలపుల సంభాషణలు నడిపిన రచయిత శైలి అద్భుతంగా ఉంది.

సిగ్గుపడకుండా ప్రేమని వ్యక్తం చేయడమే మంచిది. అప్పుడు ఏదో ఒకటి తేలిపోతుందని తెలిపిన కథ ఇది.

3.1.11. వృద్ధులకు సంబంధించిన కథలు:

పిల్లలు స్వార్థంతో ప్రవర్తించి వృద్ధులైన తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకొనక పోవడం, వారి పట్ల కనీస మర్యాదను కూడా చూపకపోవడం, ఇదంతా చిరకాలంగా జరుగుతున్నదే. ఈ సమస్యకు మరొక పార్శ్వం కూడా ఉంది. వృద్ధులకు ఉండేది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు. ఆర్థిక పరమైన ఇబ్బందిలేని సందర్భంలో కూడా విడిగా వేరొకచోట వుండలేక పిల్లల ఇళ్ళల్లో ఇమడలేక తమ ఉనికిని పట్టించుకునేవారు లేరనే అభద్రతా భావాన్ని వదులుకోలేక (పిల్లలు మంచి వాళ్ళయిన సందర్భాలలో కూడా) ఒంటరితనంతో శారీరకంగా, మానసికంగా సతమతమయ్యే వృద్ధుల వెతలు ఎన్నో నేటి అమెరికా తెలుగు కథకులు సమర్థవంతంగా ఆవిష్కరిస్తున్నారు.

3.1.11.1. చిరుదీపం:

భార్య చనిపోతే రామారావు ఆరోగ్యం చెడిపోయి నర్సింగ్ హోంలో వుండి కష్టాలు పడుతున్న ఓ వృద్ధుడు జీవితంలోకి చిరుదీపంలా వచ్చిన మనవడి కథ ఇది.

రామారావు అక్కడి తొలితరం అమెరికాంధ్రుల భావనలకు ప్రతిరూపం లాంటివాడు. రామారావు దంపతులు 25 సంవత్సరాల వయస్సులో అమెరికాకు వెళ్ళి అక్కడ ఎంతో సంతోషకరమైన జీవితాన్ని గడుపుతారు. రామారావు దంపతుల ఇష్టానుసారమే పిల్లలు ఆనంద్, అరుణలు కూడా తెలుగువారినే వివాహమాడతారు. ఆ తర్వాత కొంతకాలానికి భార్య వసంత క్యాన్సర్‌తో చనిపోతుంది. రామారావు జీవితంలో విషాదం

అలుముకుంటుంది. భార్య పోయిన బాధతో మంచం పట్టిన రామారావు కొడుకు, కోడలు దగ్గర ఉండలేక నర్సింగ్ హోంలో చేరతాడు.

మొదట్లో అప్పుడప్పుడు తనను చూడడానికి వచ్చే కొడుకు, కోడలు ఆ తరువాత అక్కడకు రావడం క్రమంగా తగ్గించేస్తారు. నా అనేవారు ఎవ్వరూ లేక ఒంటరితనంతో నర్సింగ్ హోంలో గడపలేక రామారావుకి జీవితమంటే విరక్తి కలుగుతుంది. ఒంటరి దీనావస్థతో బ్రతుకీడ్చుతున్న రామారావుని కలవడానికి ఒకరోజు తన కూతురు కొడుకు కిరణ్ వస్తాడు. రామారావు ఉండే నగరంలోకి చదువుకోవడానికి వచ్చిన కిరణ్ తన మాటలతో, చేతలతో రామారావుపై ఎనలేని ప్రేమ చూపిస్తాడు. అంధకార బంధురమైన తన ఒంటరి జీవితంలోకి కిరణ్ చిరుదీపంలా ప్రవేశించాడని రామారావు తృప్తి చెందడంతో కథ ముగుస్తుంది.

భార్యాభర్తలు ఎంతో అన్యోన్యంగా బ్రతికి పిల్లలను పెద్దచేసి వారి జీవితాలను స్థిరపరచిన తర్వాత వాళ్ళు ఉద్యోగరీత్యా దూరమైపోయి, భార్య కేన్సర్‌తో చనిపోతే ఆ ఇంటి యజమానిని నర్సింగ్ హోంలో ఉంచితే అతని పరిస్థితి ఎలాఉంటుందో తెలిపే కథ ఇది. అంతేకాక రిటైరై వృద్ధాప్యంలో ప్రవేశించిన ప్రవాసాంధ్రుడికి మనవడు ఎదురై మాతృభాషపై ప్రేమను, తాతపై వాత్సాల్యాన్ని చూపించే ఆశాకిరణంలా వస్తాడు.

3.1.11.2. ఆయనమాటే శిలా శాసనం:

కొడుకుని, భర్తను పోగొట్టుకున్న ఓ తల్లి కథ ఇది. తల్లిదండ్రులను కొడుకు అమెరికా తీసుకువెళ్ళతాడు. ఒకరోజు సుబ్బమ్మగారి కొడుకు, కోడలు, పిల్లలు క్రిస్మస్ పార్టీకి వెళ్ళతారు. వస్తున్న దారిలో వీరందరిని ట్రక్కు ఎదురుగా వచ్చి గుద్దేస్తుంది. అప్పటినుంచి సుబ్బమ్మ, ఎరయ్య ఒంటరివారౌతారు. వారి బాధ ఎవరితో చెప్పుకోవాలో తెలీక ఒకరోజు ఆసుపత్రికి వెళ్ళి డాక్టర్ రవికుమార్ అనే తెలుగువ్యక్తి తారసపడితే జరిగినదంతా చెప్పుకొని బాధిస్తుంది. డాక్టర్ రవికుమార్ వెస్టురాక్సు బరీలో నివసిస్తున్న వారిని చూసి వస్తాడు. ఎర్రయ్య బాత్‌రూమ్ టబ్‌లో పడిపోయి ఉంటాడు. సుబ్బమ్మతో నాలుగురోజుల్లో కోలుకుంటానని చెబుతాడు. ఎక్కడకు తీసుకువెళ్ళద్దని చెబుతాడు. ఆమె భర్తమాట నమ్మి ఇంకా లెగుస్తాడని ఎదురుచూస్తూ ఉంటుంది. ఎర్రయ్యగారి మాటను ఆమె ఎప్పుడు ఎదిరించదు. పైగా ఆమె పతియే దైవంలా భావిస్తుంది, ఆయన మాట ఆమెకు శిలా శాసనం. అందుకే బాత్‌రూమ్‌టబ్‌లో పడి ఉన్న ఎర్రయ్యగారు చనిపోయారు అన్నా అవగాహన కూడా ఆమెకు లేదు. ఇదంతా చూసిన డాక్టర్ రవికుమార్ ఆశ్చర్యానికిలోనై సైకియాట్రిస్టుకు ఫోనుచేసి సుబ్బమ్మగారిని పరీక్ష చేయమని కోరడంతో కథ ముగుస్తుంది.

వేపకాయల సుబ్బమ్మగారికి ఆఖరికి ఆయనపోతే కూడా, అర్థం చేసుకోలేనంత, నమ్మలేనంత మూఢభక్తి, డి నైయల్ ఫైజ్‌లో సైకియాట్రిస్టుని పిలవవలసి వస్తుంది. అంతేకాక భారతీయ వివాహ వ్యవస్థకు స్త్రీ ఎలా

కట్టుబడి ఉంటుందో తెలుపుతూనే, భర్తమాట జవదాటని స్త్రీమూర్తి సుబ్బమ్మని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా భర్త మాటను దైవంగా భావించి తు.చా తప్పకుండా పాటించిన ఓ వృద్ధురాలి కథ ఇది.

3.1.11.3. అవచారం:

ఏ దేశంలోనైనా తల్లులు వారి పిల్లలపై చూపే అనుబంధం, ఆప్యాయతలు ఒకే రకంగా ఉంటాయని రచయిత ఈ కథ ద్వారా తెలిపారు. ఏ దేశంలోనైనా పవిత్రమైన తల్లీబిడ్డల సంబంధాల వెనుక వినపడని, కనపడని, బాధలను వినిపించిన కథ ఈ అవచారం.

కమల మానసిక వైద్యురాలు. ఆమె వద్దకు "ఎమిలీ" అనే అమెరికాకు చెందిన మానసిక రోగి పరీక్ష చేయించుకోవడానికి వెలుతుంది. కమల, ఆమె కేసును పరిశీలిస్తుంది. ఆ పరిశీలనలో ఆమెకు సరైన విశ్రాంతి లేకపోవడమే అనారోగ్యానికి ప్రధాన కారణమని తెలుసుకుంటుంది. ఎమీలి కుమార్తెలు సెలవు రోజులలో తమ పిల్లలను "ఎమిలీ" వద్ద ఉంచి వారి పనులు వారు చూసుకుంటూ ఉండేవారు. ఆమె కుమార్తెలపై ఉన్న ప్రేమతో ఈ బాధ్యత తనకు భారమైనప్పటికి ఎమిలీ నిర్వర్తిస్తూ వచ్చేది. ఇలా వారిని చూసుకుంటూ, తన పనులు నిర్వర్తించుకుంటూ విశ్రాంతి లేక మానసిక రోగిగా తయారవుతుంది. అంతేకాక కమల దంపతులు, వెంకట్రామిరెడ్డి, సులక్షణల గృహ ప్రవేశానికి హాజరవుతారు. అక్కడ ఇండియా నుండి సులక్షణ బిడ్డను చూసుకోవడానికి వచ్చిన సులక్షణ తల్లితో మాట్లాడిన కమలకు, ఆమె అమెరికాలో ఉన్నప్పటికీ ఆలోచనలు మాత్రం స్వదేశంలోని భర్త పైనే ఉన్నాయని తెలుసుకుంటుంది. కార్యక్రమం ముగిసిన తర్వాత ఇంటికి వెళ్తూ కమల, ఆమె భర్త నారాయణ తల్లుల చేత సేవలు చేయించుకుంటున్న బిడ్డలను గూర్చి వాదించుకుంటారు. నారాయణరావు, తల్లి తన బిడ్డలకు సేవ చేయడాన్ని కూడా శ్రామిక దోపిడిగా భావించవలసిన అవసరం లేదని అంటాడు. అతని వాదనను కమల ఖండిస్తుంది. తల్లి, కూతురుకు సహాయం చేయడమనేది తరతరాలుగా వస్తున్న ఆచారం కాదని అవచారమని కమల అంటుంది. ఇవన్నీ అవసరాలు తీర్చుకోవడానికి చేసిన ఏర్పాట్లు మాత్రమే. తల్లుల చేత పని చేయించుకోవడానికే మన భారతీయులు కనిపెట్టిన పవిత్రబంధమని కమల ద్వారా ఈ కథలో తెలిపారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న కూతుర్లు కావచ్చు, కొడుకులు కావచ్చు, వాళ్ళ తల్లిదండ్రులను అమెరికాకు తీసుకువెళ్ళి ఇంటిచాకిరి చేయించుకుంటున్నారు. వారి పిల్లలకు బేబిసిటర్‌గా ఉపయోగించుకుంటున్నారు. అంతేకాక కూతుర్లు తల్లుల మీద ఆధారపడుతూనే ఉన్నారు. వీరికి దేశం వదిలి వెళ్ళినా ఇంటి అలవాట్లు పూర్తిగా వంటబట్టకపోయినా, ఇక్కడ అలవాట్లకు, అమెరికా అలవాట్లకు మధ్య నలిగిపోతూ మానసిక వ్యాధికి గురౌతున్నారని తెలుపుతుంది. మన కథ రచయిత మాటల్లో చూసినట్టైతే తల్లి

అమెరికా రావడం ప్రేమ కావచ్చు, కాని తల్లిని అమెరికా తీసుకురావడానికి కారణం మాత్రం ప్రేమ కాదు అంటాడు. అమెరికా వెళ్ళిన తల్లిదండ్రుల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.11.5. వీరిగాడి వలస:

మనుషులతో స్నేహం చేసే కంటే, నోరులేని జంతువులతో స్నేహం మిన్న అని తెలిపిన కథ ఇది. వృద్ధుడైన రాఘవరావు తన వారనుకున్న వారు ధనానికే తప్ప మనసుకు విలువనివ్వరని తెలుసుకున్న తర్వాత బాతుతో స్నేహం చేస్తాడు, ఆ బాతు వలసపోతుంది. ఆ వృద్ధుడు బాతుకోసం వలసపోవడానికి సిద్ధపడతాడని తెలుపుతూ నారాయణస్వామి ఈ కథ రాశారు.

రాఘవరావు ప్రేమ, ఆప్యాయత, మంచి పలకరింపు దొరకక బాధపడతాడు. కాని రిటైర్ అయిన రాఘవరావు తమ ఆలోచనలను పంచుకొని అతనితో స్నేహం చేసేవారులేక తహతహలాడతాడు. కొడుకు, కోడలు కనీసం అతనిని పట్టించుకోకుండా విందులు, విలాసాలంటూ బయటకు పోతుంటారు. వారిద్దరి సంసారం వారు సంతోషంగా సాగిస్తుంటారు. రాఘవరావు మనసులోని భావాలను పంచుకునే తోడులేక బాధపడుతుంటాడు. ఆ మధ్యవయసు తండ్రి సరస్సు దగ్గర పరిచయమైన వీరిగాడు అనే బాతుతో స్నేహం చేస్తాడు. ఆ తర్వాత రాఘవరావుకు కార్లాతో బాతు ద్వారా స్నేహం ఏర్పడుతుంది. అమెరికా వెళ్ళిన రాఘవరావు వృద్ధాప్యంలో కార్లా అనే ఆమెతో మాట్లాడుతుంటాడు, ఆమెతో స్నేహంగా ఉంటాడు. ఇది చూసిన కొడుకు, కోడలు అపార్థం చేసుకుంటారు, పైగా లేనిపోని అనుమానాలు పడిపోతారు. చివరికి ఆ బాతు వలసపోతుంది. రాఘవరావుకు ఉత్తరం వస్తుంది దానిని కొడుకు నవీన్ తెరచిచూస్తాడు. అందులో క్రెడిట్ కార్డు ఉంటుంది. క్రెడిట్ కార్డు ఎందుకని నవీన్ తండ్రిని అడుగుతాడు. నా స్నేహితుడు ఇక్కడ నుంచి వలస వెళ్ళాడు. ఎక్కడికి వెళ్ళాడో తెలియదు. మెక్సికో, సదర్న్ కాలిఫోర్నియా వెళ్ళాడని తెలిసింది, వాడి దగ్గరకు వెళ్తాను. అన్నట్టు మీకో విషయం చెప్పాలంటాడు. అదే పార్కులో విరగబడి నవ్వింది, ఆవిడ దగ్గర స్పానిష్ నేర్చుకుంటున్నాను, బాగానే నేర్చుకున్నాను. కార్లని రమ్మన్నాను, ఆమె నాతో వస్తుందని చెప్తాడు. క్రెడిట్ కార్డు వచ్చింది ఇంక విమానం టికెట్ కొనడమే, కార్లాకు చెప్పి వస్తానని బయటకు వెళ్ళడంతో కథ ముగుస్తుంది.

తనని అనుమానించిన కోడలికి, ఆమెకు వంతపాడిన కొడుక్కి ఘాటుగా సమాధానం చెప్పిన రాఘవరావు లాంటి వాళ్ళు ఈ సమాజంలో ఇంకా చాలామంది తయారు కావాల్సి ఉందనిపిస్తుంది. వృద్ధాప్యంలో ఒంటరిగా ఉంటున్న వ్యక్తి జీవితం ఎంత భయంకరంగా ఉంటుందో తెలుపుతుంది ఈ కథ. స్నేహం చేసినంత మాత్రనా చెడుపోతున్నారని భావించడం తప్పని తెలుపుతుంది. అంతేకాక సంకుచితత్వాన్ని వీడని కొడుకులు, కోడళ్ళు

ఉన్నారని తెలుపుతుంది ఈ కథ. ఆడవారితో స్నేహం చేసినంత మాత్రాన అపార్థం చేసుకోవలసిన పనిలేదని కూడా హెచ్చరిస్తుంది.

3.1.11.6. అమెరికాలో అద్దెకొంప:

మూఢనమ్మకాలు ఉండకూడదని, దాని వల్ల ఎదుగుదల శూన్యమని వాదిస్తుంటే దానినే ప్రధానమైనదిగాతీసుకొని గవరసాని సత్యనారాయణ రాసిన కథ ఇది.అమెరికాలో అద్దె తక్కువ ఇల్లు కోసం వెదికి, చివరకు సమాధుల సమీపంలో ఇల్లు తీసుకున్న భారతీయ యువ డాక్టర్‌కు ఎదురైన వింత అనుభవాన్ని గూర్చితెల్పే కథే ఇది.

ఈ కథ అమెరికాకు ఉద్యోగ నిమిత్తమై వచ్చిన యువ డాక్టర్ ఇంటిని అద్దెకు తీసుకొని, స్వదేశంలో ఉన్నభార్యను కూడా అమెరికాకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో అద్దెఇల్లు వేటలో పడతాడు. చివరకు ఆయన ఉంటున్న నగరంలోనే సిమెటరీ సమీపంలో నున్న ఇల్లు తక్కువ అద్దెతో దొరకడంతో ఆ ఇంటికి తన మకాం మార్చుతాడు. ఒకరోజు హాస్పిటల్ నుండి వచ్చి అలిసిపోయి నిదురపోతున్న సమయంలో ఎవరో కాలింగ్ బెల్ కొట్టడంతో తలుపు తీస్తాడు. 70 ఏళ్ళ వృద్ధుడు ఒకాయన కేక్‌తో ప్రత్యక్షమై "వెల్ కం టు ది నైబర్ హుడ్" అని పలుకరిస్తూ కేక్‌ను డాక్టర్ కిచ్చి అతనితో కాసేపు మాట్లాడతాడు. ఆ వృద్ధుడు తాను ఒక ఇంజనీర్‌నని, తాగుడుకు బానిస కావడం వల్ల సిక్రోసిమ్ వ్యాధి వచ్చిందని, బ్రహ్మచారి జీవితంలో విసుగుచెంది ఆర్మీలో చేరి చివరకు ఆ పట్టణంలోనే స్థిరపడ్డానని చెప్పి వెళ్ళిపోతాడు. కొన్ని రోజులకు అదే సమయానికి కాలింగ్ బెల్ మోగడం, వృద్ధుడు చాక్లెట్ బాక్స్‌తో రావడం జరుగుతుంది. వృద్ధుడు తన ఒంటరితనం పోగొట్టుకోవడానికే తన వద్దకు వస్తున్నాడని భావించిన డాక్టర్ ఆయనతో కాసేపు మాట్లాడతాడు. వీరిద్దరూ అలా కొంతసేపు చారిత్రక పుస్తకాలను గూర్చి మాట్లాడుకున్న తర్వాత, ఈసారి తాను వచ్చేటప్పుడు మంచి పుస్తకాన్ని డాక్టర్ కొరకై తెస్తానని చెప్పి ఆ ముసలివాడు వెళ్ళిపోతాడు. మళ్ళీ తిరిగి నెలరోజులకు కాలింగ్ బెల్ మోగడం – వృద్ధుడు రావడం – డాక్టర్ కు "ఎ మిస్టరీ ఆఫ్ ఫస్ట్ వరల్ట్" అనే పుస్తకాన్ని బహుమతి ఇవ్వడమే కాకుండా ఆ రోజు తన పుట్టినరోజని వృద్ధుడు తెచ్చిన షాంపేన్‌సీసాను ఇద్దరూ సేవిస్తారు.

ఆ తర్వాత రోజు పేపర్‌లో వచ్చిన వార్తను గురించి తోటి డాక్టర్లు మాట్లాడుకుంటుంటే ఏమిటో తెలుసుకుందామని వారి వద్దకు వెళ్ళిన డాక్టర్‌కు భయంకరమైన విషయం ఒకటి తెలుస్తుంది. గత పది సంవత్సరాలుగా ఆ నగర గ్రంథాలయంలోని పుస్తకం ఆ పుస్తక రచయిత జన్మదినం రోజునే మాయమవుతుందని, చనిపోయిన ఆ రచయిత ప్రతి సంవత్సరం తన పుట్టిన రోజున ఆ పుస్తకాన్ని నగరానికి కొత్తగా వచ్చినవారికి

బహుకరిస్తుంటాడని తెలుస్తుంది. ఆ పుస్తకం పేరు చూసిన డాక్టర్‌కు కాలి కింద కంపించినట్లుగా అనిపిస్తుంది. ఆ పుస్తకం పేరు రాత్రి ఆ వృద్ధుడు తన కిచ్చిన పుస్తకం పేరు ఒకటే కావడంతో షాక్ తింటాడు. ఇంతకి ఆ అద్దెకొంపలో తిరిగేది, పుస్తకం చేతికిచ్చింది దెయ్యమని తెలిసి భయపడతాడు.

ఈ కథ వాస్తవానికి దూరంగా ఉన్నప్పటికీ ఈ కథలో రచయిత అమెరికాలోని వృద్ధుల జీవన శైలిని గురించి, అమెరికాలో అద్దె కొంపలకై పడాల్సిన అవస్థలను గురించి ఈ కథ తెలుపుతుంది. అలాగే దెయ్యాలున్నాయనే నమ్మకం భారతదేశంలోనే కాక వైజ్ఞానిక పరంగా ఎంతో పురోభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో కూడా ఉన్నాయని తెలిపారు.

3.1.11.7. స్టిల్ ఏన్ ఇండియన్:

సరోజ పెళ్ళై అమెరికాలో స్థిరపడింది. కొడుకు శ్యాం, కూతురు శాంతి పెరిగి పెద్ద వాళ్ళై ప్రేమ వివాహాలు చేసుకుని అమెరికాలో వేర్వేరు ఊళ్ళలో స్థిరపడ్డారు. యాభై ఏళ్ళవయసులో సరోజకు భర్తపోతే కొన్నాళ్ళు కొడుకు దగ్గరా, కొన్నాళ్ళు కూతురు దగ్గరా గడుపుతుంది. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలకు వెళ్తే రోజంతా పిల్లలకు సేవచేస్తూ ఇంటికి కట్టుపడి ఉండేది. అమెరికాలో ఉండడం కష్టమనిపించి ఇండియాలో తన అన్నయ్య ఇంటి పక్కన కొనుక్కున్న ఫ్లాట్‌కి వెళ్ళింది. ఆయనేమో రిటైరై కొడుకు దగ్గరకు వెళ్ళిపోతాడు. అయినవాళ్ళు పక్కన లేనప్పుడు అనకాపల్లి ఐనా అమెరికా ఐనా ఒకటేనని అమెరికాకు తిరిగొచ్చి చిన్న ఉద్యోగంలో చేరుతుంది. ఓ టౌన్ హౌస్ కొనుక్కుని అందులో రావుగారు మగతోడుగా జీవిస్తూ తన పిల్లల్ని ఆదరించాలని నిర్ణయించుకుంటుంది. కొడుకు, కూతురు అది తగదన్నా పట్టించుకోదు. రావుగారికి స్త్రీ విముఖత ఉన్నదనీ, ఆయన స్త్రీ ని ఆ దృష్టితో చూడలేకనే అంతవరకూ పెళ్లి చేసుకోలేదనీ ఆమె తన పిల్లలకు చెప్పదు. భర్తను మనసులోంచి చెరిపివేయలేక మగతోడు అవసరాన్ని నిర్లక్ష్యం చేయలేక ఉభయతారకంగా ఉండేలా రావుగారి ఎన్నుకున్న ఆమె తను స్టిల్ ఏన్ ఇండియన్ అనుకుంటుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో వృద్ధులు ఒకరి కొకరు తోడుగా ఉండడం వల్ల వారికి బాధ్యతలు అలసట అనిపించేవి కావు. నేటి వ్యవస్థలో వృద్ధులకు ఒంటరితనం శాపమై దాన్నించి తప్పించుకుందుకు సేవలందుకునే వయసులో బాధ్యతల్ని స్వీకరించాల్సి వస్తుంది. పసిపిల్లల్ని కూడా కాలక్షేపానికే తప్ప బాధ్యతగా స్వీకరించలేని వృద్ధులు ఒంటరితనాన్ని ఆశ్రయిస్తే వారికి ఎలాంటి తోడు కావాలన్న విషయాన్ని రచయిత ఈ కథలో సమర్థవంతంగానూ, తార్కికంగానూ విశ్లేషించారు. సరోజ తన నిర్ణయంలో భారతీయతను ఇమిడ్చే ప్రయత్నం చేసింది. సమస్యను భిన్నకోణం నుంచి పరిష్కరించింది. మానసిక పరిణతిని మరో విధంగా చెప్తూ హెచ్చరికగాను, వాస్తవికంగాను వివరించారు. అందువల్ల ఈ కథ సందేశపరంగా ఉంది.

మధ్యవయస్సులో భర్తను కోల్పోయి ఒంటరైన ఓ స్త్రీ, ఆ తదనంతరపు జీవితపు తోడుకోసం మరో వ్యక్తితో కలిసి జీవించడానికి తనకు తాను ఎలా మానసికంగా సిద్ధమయిందో ఈ కథ తెలుపుతుంది. సరోజ, రావుగారితో కోరుకుంది కేవలం మానసికమైన తోడు మాత్రమే. భర్త ఫోటో గోడకు తగిలించక పోయినా గుండెల్లో ఉంటుందని సరోజ పలకడం ద్వారా ఆమెకు భర్తపై ఉన్న స్థిరమైన ప్రేమ తెలుస్తుంది. వివాహం చేసుకోగలిగే స్వేచ్ఛసరోజ. రావులకు ఉన్నప్పటికీ వారు చేసుకోకపోవడానికి కారణం వారిద్దరి మధ్యనున్న పవిత్రస్నేహమే అనడంలో ఎట్టి సందేహం లేదు. కాబట్టి సరోజ స్టిల్ ఏన్ ఇండియన్.

3.1.11.8. ముసురు చీకటిలో మెరుపుకిరణం:

జీవితపు చివరిదశలో వృద్ధులు కాలం గడపడానికి నర్సింగ్‌హోమ్‌లు వారి జీవితాలలో ఏలాంటి వెలుగును నింపుతున్నాయో తెలుపుతూ పూడిపెద్ది శేషశర్మ రాసిన కథ ఇది. అమెరికాకు దశాబ్దాల క్రితం వలస వచ్చి, అక్కడే రిటైర్ అయ్యి భార్య ఆరోగ్యం చెడిపోతే అష్టకష్టాలు పడ్డ వృద్ధుడి కథ ఇది.

అవిశ్రాంతమయమైన అమెరికన్ జీవనంలో భార్యాభర్తలలో ఎవరైనా అనారోగ్యం పాలైతే వారు పడే వర్ణనాతీతమైన బాధకు ఈ కథ నిదర్శనం. వయస్సు మళ్ళిన సమయంలో ఈ సమస్య మరింత జటిలమవుతుంది. కన్నబిడ్డలు అందుబాటులో లేక, వారు సేవలు చేయలేక, స్వదేశానికి తిరిగి పోలేక అనేక కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలాంటి వారికి అక్కడ నర్సింగ్‌హోమ్‌లే వాన ప్రస్థాశ్రమాలై ఊరటను కలిగిస్తున్నాయి. ఈ కథలో మాధవరావు, ఆల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న తన భార్య సులోచనతో కొడుకు దగ్గర ఉండలేక, కూతురు వద్దకు పోలేక, స్వదేశంలో ఉండలేక తీవ్ర మనస్తాపానికి లోనవుతాడు. అట్టి తరుణంలో తన కుమారుడు ఇచ్చిన సలహా మేరకు సర్సింగ్‌హోమ్‌లోకి చేరడానికి సిద్ధమవుతాడు. తమలాంటి వారికి అక్కడ నర్సింగ్‌హోమ్ లే మెరుపు కిరణాల్లా సంతోషాన్ని కలిగిస్తున్నాయని మాధవరావు సంతోషించడంతో కథ ముగుస్తుంది.

జీవితపు మలిదశలో ఒంటరి ఏకాంతపు చీకట్లో జీవితం వెళ్ళదీస్తున్న అక్కడి తొలితరానికి నర్సింగ్‌హోమ్‌లే మెరుపు కిరణాలు. వారి జీవితాలలో వెలుగులను నింపుతున్నాయని తెలియజేసే కథ ఇది. అమెరికాలో ఏళ్ళ కొలది స్థిరపడి ముసలితనంలో ఎవ్వరూ దగ్గరుండి చూసే వాళ్ళు లేక, భార్యగాని భర్తగాని అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే, అటువంటి వాళ్ళకి చేయూతగా నిలిచేదెవరు? వాళ్ళ పిల్లలు వారివారి సంసార సంబంధమైన విషయాలతో వాళ్ళు సతమతమవుతూ వుంటే, ఈ ముసలి తల్లిదండ్రులకి సహాయం చేసేదెవరు? అని ఆలోచిస్తూ రాసిన కథ ఇది.

3.1.11.9. స్వేచ్ఛ:

శంకర్ రావు – పార్వతి దంపతుల సంతానం గోపాల్, సుజాతలు. వీరు అమెరికాలో ఉద్యోగాలలో స్థిరపడతారు. పిల్లల ఆహ్వానం మేరకు పార్వతి ఒకసారి అమెరికాకు వెళ్తుంది. అక్కడ పార్వతి పిల్లలు తమ ఉరుకుల పరుగుల జీవితాలతో ఆమెను పెద్దగా పట్టించుకోరు. ఒక తల్లిగా పార్వతి వారి పరిస్థితులను అర్థం చేసుకుంటుంది. ఈ సమయంలో పార్వతి తన భర్తకు దూరంగా ఉన్నందుకు ఎంతగానో బాధపడుతుంది. వాస్తవానికి అక్కడ పార్వతి పిల్లలు ఇంట్లో వంట మనిషిగానో, వాళ్ళ పిల్లల్ని సాకే ఆయాగానో ఉంటుంది. కొన్నాళ్ళకు పార్వతి తిరిగి స్వదేశానికి వస్తుంది. కొన్నాళ్ళకు శంకర్‌రావు పదవీవిరమణ పొందుతారు. ఆ సమయంలోనే కూతురు సుజాత మళ్ళీ పార్వతిని అమెరికాకు ఆహ్వానిస్తుంది. జీవితాంతం తమ బిడ్డల ఎదుగుదలకై పరిశ్రమించి అలసిన భర్తను, ఆ వయస్సులో ఒంటరిగా వదిలి వెళ్ళడానికి పార్వతి ఇష్టపడదు. జీవిత సంధ్యా సమయంలోనైనా తమ కొరకు స్వేచ్ఛగా బ్రతకాలని నిర్ణయించుకున్న పార్వతి కూతురి ఆహ్వానాన్ని తిరస్కరించడంతో కథ ముగుస్తుంది.

జీవితపు చివరిదశలో తమ జీవితాన్ని బిడ్డల సుఖం కొరకు బలి చేయలేమనీ, తమ కోసం తామే ప్రశాంతంగా జీవించాలనీ నిర్ణయించుకున్న ఒక వృద్ధ జంట ప్రేమకు ప్రతిరూపం ఈ కథ.

3.1.12. వ్యక్తుల వ్యక్తిత్వ సంబంధాలు:

ప్రతివ్యక్తికి తమదైన వ్యక్తిత్వం ఉంటుంది. ప్రతి సమాజంలోను వ్యక్తి వ్యక్తిత్వ నిర్మాణంలో తమ చుట్టూ ఉన్న పరిసరాలు ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. చిన్నతనం నుండి వ్యక్తి పుట్టి పెరిగిన పరిస్థితులు మానవ సంబంధాలలో భాగంగా ఉన్న కుటుంబ సంబంధాలు, నివసిస్తున్న సమాజం తదితర విషయాలు వ్యక్తి వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తుంటాయి. అలాగే సమాజంలోని చాలామంది వ్యక్తులు కొన్ని సందర్భాలలో ఒకే రకమైన వ్యక్తిత్వాలను కలిగి ఉండరు. ఈర్ష్య, అసూయ, స్వార్థం, ద్వేషంలాంటి గుణాలు చాలామందిలో సాధారణంగా కనిపిస్తుంటాయి. వాళ్ళల్లో చిన్ననాటినుంచి అలవడిన ఈ గుణాలు చివరి వరకు అలాగే ఉంటాయి, వాళ్ళలో మార్పురాదు. ఇలాంటి వ్యక్తిత్వంతో వ్యక్తులు తమ మానసిక ప్రశాంతతకు దూరమవడమే కాకుండా ఎదుటివారి ప్రశాంతతను పోగొట్టి మానసిక ఆందోళనకు గురిచేసి, వారి స్వేచ్ఛకు భంగం కలిగిస్తుంటారు. భారతదేశం నుంచి అమెరికా వలసవెళ్ళిన మన ప్రవాసాంధ్రులు అమెరికా లాంటి అత్యాధునిక సమాజంలో జీవిస్తున్నప్పటికీ, అక్కడికి వెళ్ళిన వ్యక్తులు తమకు స్వతహాగా అలవడిన గుణాలను మాత్రం దూరం చేసుకోకుండా అలాగే వాటిని పట్టుకొని వేలాడుతున్నారు.

వారి జీవితాలను ఎదుటివారి జీవితాలతో పోల్చుకొని నిరాశ, నిస్పృహలకు లోనవుతూ, ఒకరినొకరు నిందించుకుంటూ కుపస్థ మండుకాలుగా మారిపోతున్నారు. ప్రతి సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుకు వెళ్ళి పాల్గొన్నవారిని చూసి అసూయపడుతూ వారి ప్రవర్తనతో ఇతరులను కావాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొందరు ఎదుటి వ్యక్తుల ఎదుగుదలకు అడ్డం పడుతున్నారు. అమెరికా తెలుగు కథలు ఇలాంటి అంశాలు ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాలను బయట పెడుతున్నాయి. ఈ కథల్లో భిన్న వ్యక్తుల వ్యక్తిత్వాలను వ్యక్తీకరించిన కథలు కొన్ని మనకు కనిపిస్తాయి.

3.1.12.1. నిజాయితీ నీడను ఆడది:

పేదరికంలో ఉన్న రంగన్న రిక్షా తోలుకుంటూ బతుకుతాడు. అతను తప్పతాగి పడిపోయిన మత్తుమూర్తిని ఇంటికి తీసుకొచ్చి వదులుతాడు. అతనికి మత్తుమూర్తి అర్థరూపాయి కూలి ఇవ్వబోతాడు. రూపాయి కాసులో అర్థరూపాయి చిల్లరలేక తర్వాత వచ్చి తీసుకోమని అంటాడు. ఆ రోజు ఇంటికి తిరిగివచ్చిన తర్వాత ఆ పేద రిక్షావాడికి పూటగడవడం కష్టంగా వున్న సమయంలో పర్సు దొరుకుతుంది. రిక్షాలో ఆ పర్సు దొరికినా గాని అతని భార్యలక్ష్మి మాటతో ఆ పర్సు పోలీసులకు అప్పగిస్తాడు. రంగన్న కష్టాన్ని గమనించిన ఇన్స్‌పెక్టర్ కిషోర్ ఐదురూపాయలు ఇవ్వబోతాడు. కాని ఆ మత్తుమూర్తి మాత్రం అర్థరూపాయి ముష్టివాడికి ఇచ్చినట్లు గిరటేసి వెళ్ళిపోతాడు. ఇన్స్‌పెక్టర్ కిషోర్ "ఎంతిచ్చాడో నీకాయన? పాపం కష్టపడి పర్సు తెచ్చావుగా"[21] అంటాడు. ఇన్స్ పెక్టర్ కిషోర్ "టీ ఇచ్చి రంగన్నా అందరూ! నీ లాంటి మంచి వాళ్ళయితే మాలాంటి వాళ్ళ కసలు పనుండదనుకో. బాబూ ఇతరుల్లో మంచి చూడాలంటే మనలో కూడా కాస్తో, కూస్తో మంచనేది ఉండాలి. ఏ మంటావు బాబూ అంటాడు రంగడు. ఇన్స్‌పెక్టర్‌కు ఇది సరికొత్త అనుభవంలా తోస్తుంది"[22]. ప్రతి మాహాత్ముని వెనకే కాకుండా "ప్రతి నిజాయితీపరుని వెనక కూడా ఆడది ఉందన్నమాట"[23] అని ఇన్స్‌పెక్టర్ కిషోర్ అనుకోవడంతో కథ ముగుస్తుంది.

3.1.12.2. అలవాట్లు పొరపాట్లు:

అమెరికాలో పుట్టిపెరిగి, కొంతకాలం ఇక్కడ ఉండేటప్పటికే మన అలవాట్లలో మార్పు వస్తుంది. అలాగే మన సంస్కృతిలో వచ్చిన మార్పులు మనవాళ్ళు అవి ఇవి తెమ్మని ఉత్తరాలు రాస్తారు. "వాళ్ళు తెచ్చింది ఇంత బావుంది, అంతబావుందనో, లేక నువ్వు వాళ్ళకిచ్చిందే కావాలి నాకు అనో. ఏమి తేలేదనో అందరు తలో విధంగా అంటారు. మన కలవాటయిపోయి మన జాగ్రత్తలో మనం ఉండాల్సి వస్తోంది. ఈ చిరాకులో ఒక్కొక్కసారి నిజమైన అభిమానాన్ని కూడా ఆ రంగులోనే చూస్తాం"[24] . 11 సంవత్సరాల కిందట కథా రచయితకు జరిగిన అతిచిన్న సంఘటన ఆమెను ఆలోచింప జేస్తుంది. పుస్తకం తెమ్మని చెప్పిన టీచరుకు ఆ పుస్తకం

తేలేకపోతుంది. ఈమె ఇండియా వచ్చేటప్పుడు తెలుసుకొని ఇంటికి వస్తుంది. టీచరుతో మీరు తెమ్మన్న పుస్తకం తేలేకపోయానంటుంది. "నిన్ను చూడాలని ఇంట్రస్టుతో వచ్చానమ్మా, పుస్తకం కోసం రాలేదు అంటుంది. ఆమెకు వెంటనే తట్టింది నిజమే కదా! ఈమె పుస్తకం కోసమే వచ్చినట్టుగా మాట్లాడుతున్నాను. అంతా స్వార్థపరులే అన్నట్టుగా అదే దృష్టిలోనే ఉన్నానా! స్వచ్ఛమైన అభిమానం కూడా ఉంటుందనే విషయం మర్చిపోయానని" బాధపడుతుంది. ఎప్పుడూ మనషుల్లో మంచినే చూడాలి చెడును కాదు అని అనుకోవడంతో కథ ముగిస్తుంది.

3.1.12.3. నిన్ను నీవు మరువకుము:

అప్పారావుకు ఓ పిశాచి పరిచయమవుతుంది. అప్పారావుకు కామచింతన తప్ప రామచింతన ఏ కోశానా ఉండదు. దానితో అతనికి కోరిక కలిగి పిశాచితో యౌవనున్ని చేయమని అడుగుతాడు. అతనికి రోజులో రెండు గంటలు మాత్రమే యౌవనం ఉంటుంది. ఆ రెండు గంటలు కామం తట్టుకోలేక ఉంటాడు. మెల్లగా పిశాచి దరిచేరి వనితను జత చేయమని అడుగుతాడు తెలివితో ఆ పిశాచి జవ్వనిని తయారుచేసి ముసలి అవ్వకు అమ్మాయి రూపం రెండుగంటలు ప్రసాదిస్తుంది. ఆమెతో నీవు రాత్రి తొమ్మిది గంటల సమయంలో కలుసుకోమని చెప్తుంది. అలా కొంతకాలం గడిచిన తర్వాత విషయం అప్పారావుకి తెలుస్తుంది. వెంటనే పిశాచి దగ్గరకు వెళ్ళి ముసలి దానిని జత చేస్తావా? ఇంత మోసమా అని అడుగుతాడు. అతని "బాధను చూసిన పిశాచి, మిత్రమా కోపగించుకోకు నేను నిన్ను మోసం చేశానా లేక నిన్నునీవు మోసగించుకున్నావా? ఆలోచించు నీవు కూడా యవ్వన మడిగిన ముసలివాడివే గదా! నీ కంటే ముందే ఆ అవ్వ నిన్ను చూసివుంటే నీవలె ఆమె గూడా అసహ్యించుకోదా ఆలోచించు ఇప్పటికైన వెనుకకు తిరిగి నీ చరిత్ర యేమిటో తెలుసుకో యిహ నుండి చెడుపనులు మాని కొంత పాపాన్ని తగ్గించుకో నిన్ను నీవు ఎప్పుడూ మరువకుము నేను మరవలేదు. అందుకే నీవు జవ్వనిని జత చేయమన్నపుడు నీరూపం వంటి దానిని గూర్చి పాపఫలము"[25] నుండి తప్పించుకున్నానని పిశాచి అంతర్ధానమైందంటూ కథ ముగించారు రచయిత రావిపూడి యోగేశ్వరరావు.

3.1.12.4. ధర్మ సంస్థాపనార్థం:

నేరం చేసినవాడు శిక్ష అనుభవించకుండా తప్పించుకుంటాడు. కోర్టు తీర్పు తర్వాత ఎలాగైనా శిక్షపడాలని భారతి భావిస్తుంది. ధర్మరాజు "శరణం గచ్ఛామని సత్యంవద" అని రెండు కంపెనీలను నడిపి రమణపైన అభియోగం వచ్చేలా చేసి, అతనిని చంపించే ప్రయత్నం చేస్తాడు. రమణ అలాగే చంపబడతాడు, దీంతో ఇద్దరికోపం చల్లబడుతుంది. భారతికి ప్రమాదం పొంచి ఉన్నదని భావించి ధర్మరాజును పెళ్ళి చేసుకోమంటుంది. ధర్మరాజు పెళ్ళాం ఖూనీ కోరునా! చేసుకోవడమూ అంటుంది. భారతి దిగ్భ్రాంతిలో అలా పాలిపోయిన ముఖంతో ఉండిపోతుంది.

ఒక తప్పు జరిగిన తర్వాత వారిని ఖూనీ కోరే అంటారు. కాని మంచివారని అనరు పైగా చేసినదంతా ధర్మరాజు చేస్తాడు రమణపై నిందవేస్తారు. ఇది ఇప్పటి సమాజంలో జరుగుతున్న ధర్మం.

3.1.12.5. పరలోకమందుండెడు మా యొక్క తండ్రీ:

సూరిబాబు అనే పిల్లవాడు క్రిస్టియన్ స్కూలులో చదువుతాడు. ఆ స్కూల్లో ఫాదర్ గారి వాచీ పోతుంది. సూరిబాబును పిలిచి అడుగుతాడు. కాని ఆ కుర్రాడు భయపడుతూ వాచీమాత్రం నేను తియ్యలేదు ప్రమాణ పూర్తండి – నాన్తియ్యలేదండి స్వామి" అని మొర పెట్టుకుంటాడు. ఆ స్కూలులో ఎవరు ఉండకపోవడంవల్ల ఫాదర్ సూరిబాబును అనుమానిస్తాడు. సూరిబాబు పరలోకమందుండెడు మా యొక్క తండ్రీ! మీ నామము పూజింపబడునుగాక మీ రాజ్యము వచ్చునుగాక మీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూలోకమందునూ నెరవేరును గాక! నానాటికి కావలసిన మా అన్నము మాకు నేటికిప్పించండి మా యొద్ద అప్పుబడినవారిని మేము మన్నించునట్లు మా అప్పులను మీరు మన్నించండి ఇలా ప్రార్థన చేసుకుంటాడు. సూరి దొంగతనం చేయకపోయినా ఫాదర్ అతని మీద నిందవేయాలని చూస్తాడు. సూరిబాబు నేరం ఒప్పుకోడు. ఎలాగైనా నిజం తెలుసుకోవాలని ఫాదర్ ప్రయత్నిస్తాడు. కాని ఆ పిల్లవాడు చేయని నేరాన్ని నా కంటగలుపుతున్నారంటాడు. నేను ఈ నేరం చేయలేదు కనుక ఈ నేరాన్ని ఒప్పుకోనని కరకంటిగా చెప్పడంతో కథ ముగుస్తుంది.

ఈ సమాజంలో చెయ్యని నేరాన్ని అంటగలిపే వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారికి బుద్ధిచెప్పిన కథ ఇది. నిజ నిజాలు తెలుసుకోకుండా పిల్లలను శిక్షించడం మంచిది కాదని ఈ కథ తెలుపుతుంది

3.1.12.6. లక్షడాలర్లు:

అమెరికాలో ప్రవాసాంధ్రుల జీవితాల్లో సామాన్యమైన కోరికను గ్రహించి ఇద్దరు స్నేహితుల బాంధవ్యానికి రూపకల్పన ఈ కథ.

రావు అమెరికా వెళ్ళి లక్షడాలర్లు 10 సంవత్సారాలలో సంపాదించాలనుకుంటాడు. కాని సంపాదించలేక పోతాడు. తీర్థయాత్రలకు వెళ్ళిన తల్లిదండ్రులు ప్రమాదంలో చనిపోతారు. అందువల్ల అన్ని బాధ్యతలు తననెత్తిమీద పడతాయి. రావు చెల్లిల్లా పెళ్ళిళ్ళకు, తమ్ముల చదువులకు సహాయం చేసి ఒకరిని ఇంజనీరు, ఒకరిని డాక్టర్ చేసి అమెరికాలో స్థిరపడేలా చేస్తాడు. చివరికి తను లక్షడాలర్లు సంపాదించకుండానే ఇండియా తిరిగి వస్తాడు. లక్షడాలర్ల విలువ చేసే నా కల నిజం చేసుకోవడానికి వచ్చానని చెప్తాడు. వారి ఇద్దరి స్నేహం మళ్ళీ కొనసాగుతున్నందుకు నేను అనే పాత్ర ఆనందపడడంతో కథ ముగుస్తుంది.

ఎన్ని కష్టాలు ఎదురైన మనుషులు విడిపోయి కొన్ని సంవత్సరాల తర్వాతైనా స్నేహితులు కలిసినప్పుడు ఆనందంగా ఉంటుంది. అమెరికాలో స్థిరపడిపోయినా స్నేహితుడు చివరి దశలో ఇండియాకు వచ్చి ప్రశాంతమైన జీవితం గడపడుపుతాడు. స్వదేశం వదలి విదేశాలకు వెళ్ళి అక్కడే ఉండిపోతారని చాలా మందిలో అపోహలున్నాయి. అలాంటి అపోహలు తొలగించడానికి, స్వదేశి ప్రేమను తెలియజేయడానికి ఈ కథ రాశారు. విదేశంలో ఉన్నప్పటికి పుట్టిన జన్మభూమిపైన మమకారం తగ్గదని రావు పాత్ర ద్వారా ఈ కథలో తెలిపారు.

3.1.12.7. అడవిపూలు:

విశ్వనాథం తండ్రి చనిపోతాడు, నారాయణరావు వికలాంగుడు పైగా అతని చేతిలో ఏమీ డబ్బు ఉండదు. అతను మాసిపోయిన బట్టలు, పిన్నులు పెట్టిన హవాయి చెప్పులతో ఉన్నాకూడా సహాయం చేస్తాడు. మిగతా వారు వాళ్ళ స్వప్రయోజనాల కోసం ఎదుటివారి నుంచి ఏదో ఆశించి ఉద్యోగం ఇవ్వడం చేస్తారు. ఈ సమాజంలో మనుషులు వేశ్యకైనా పెట్టడానికి ఒప్పుకుంటారుగాని లేనివాడికి పెట్టరు. వీరు ఒక్క క్షణంలో డబ్బుఇవ్వాలను కున్న మరల మనసు పరిపరి విధాలుగా వెనక్కి లాగుతుంది. అందుకే మనిషి సహాయం చేయడానికి ముందుకు రాడు. కాని నారాయణరావు అతని దగ్గర డబ్బు ఏమిలేకపోయినా, తలకు మించిన పనైనా, చేయక తప్పదని ఐదు సంవత్సరాల క్రితం నన్ను ఓ దయామయుడు ఆదుకోకపోతే నేను ఏమై ఉండేవాడినో! అని ఆలోచించి అందుకే మనింటిలో అతనిని ఉండమన్నాను, ఇంకొక్క మంచిపని చేయగలిగితే నా జీవితం పరవాలేదు అంటాడు నారాయణరావు. ఇరవై ఏళ్ళ క్రితం ఇలాంటి పనే ఒకటిమీరు చేసారు. ఇది రెండవదంటూ కృతజ్ఞతాపూర్వకంగా నారాయణరావును అత్తుకుంటుంది భార్య రాధ, కథ ముగుస్తుంది.

అడవిపూలు అనే కథలో పిల్లలను కనడం మినహా జీవితంలో నువ్వు సాధించినదేమిటి? నిన్ను తృప్తిపరచిన సంఘటనలూ, విశేషాలూ ఒక కాగితం మీద రాసుకుని చూడు, నీ జీవితంలో ఎంత విలువైనదో నీకు అవగాహనకు వస్తుందని అవతలి వారికి చురుక్కు మనేట్టు ఒక మహిళా సంఘం నాయకురాలితో రచయిత అనిపిస్తాడు. ఈ కథ ద్వారా సమాజానికి ఏదో చెయ్యాలనే తపన ఈ రచయితలో ఉంది. అంతేకాక సాటి మనిషికి సహాయం చేస్తే దాని వల్ల మనకు ఎంతో సంతోషం కలుగుతుందని ఈ కథలో తెలిపారు.

3.1.12.8. టోపి:

అతడు తనకని టోపీ కొంటే అది ఆడవాళ్ళదని తెలుస్తుంది. ప్రేమించిన సురేఖ కివ్వాలని మనసుపడతాడు. కానీ ఆమె రఘుని ప్రేమించడంతో అతడు హతాశుడై ఆ టోపిని మూలకు పారేస్తాడు. తర్వాత అతడు సుకన్యను ప్రేమించి టోపిని అమెకివ్వాలనుకుంటే ఆమె అతడికి దగ్గరైనట్లే అనిపించి తన బావను పెళ్ళి

చేసుకుంటుంది. అది తెలిసిన అతడు టోపిని దాచేసి మరెన్నడూ బయటకు తీయకోడదు అనుకుంటాడు. పెళ్ళంటే విరక్తి పుట్టిన అతడు ఆ కోరిక తీరని సమయంలో వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తాడు. అక్కడి వృద్ధులకు ఆత్మీయతనందించి తృప్తి చెందుతుంటాడు. అక్కడో 80 ఏళ్ళ అవ్వతో అతడికి ప్రత్యేకానుబంధం ఏర్పడుతుంది. ఖాళీగా కూర్చోవడానికి ఇష్టపడని ఆమె ప్రతిరోజు ఎండలో పనిచేయడం గమనిస్తాడు. అతడామెకు తన టోపి నివ్వాలనుకుంటాడు. అప్పుడు తన మనసులో సంతోషం తప్ప ఉద్విగ్నత ఉండదు. "మనం ఒకళ్ళనుంచి ప్రతిఫలం ఆశించి చేసే సాయంకంటే మనస్ఫూర్తిగా చేసేపని ఎంతో సంతోషాన్నిస్తుందని"[26] ఆమె ద్వారా తెలుసుకుంటాడు. తేలికైన మనసుతో టోపి తేవడానికి ఇంటి వైపు నడుస్తాడు కథ ముగుస్తుంది.

ఎదుటివారి నుంచి ఏ సహాయం ఆశించకుండా చేసే సహాయం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఈ కథలో తెలిపారు.

3.1.12.9. జ్ఞానోదయం:

ధనుంజయం దగ్గర రాములయ్య తన పెద్ద కూతురు పెళ్ళికి ఆరేళ్ళక్రితం తీసుకున్న డబ్బు ఇవ్వకుండా ఎప్పటికప్పటికి వెయ్యి రూపాయలు చెల్లిస్తుంటాడు. ఒక ఏడాది డబ్బులేక ధనుంజయునికి వడ్డీ కట్టలేకపోతాడు. దానితో ధనుంజయుడు కోపంతో రాములయ్య ఊరికి వెళ్తాడు. రాములయ్య ఆయనను చూసి అయ్యగారని పిలిచి నాకోసం అంతదూరం నుంచి వచ్చారా! అని అడుగుతాడు. రాములయ్య ఇంటికి తీసుకువెళ్ళి మర్యాదలు చేసి అయ్యగారు ఇది "మా యాడది పోతూ పోతూ దీని పెళ్ళికి పెట్టమని ఈ పసుపుతాడు నా చేతిలో పెట్టి వెళ్ళిపోయింది. ఈ పుస్తెలు తప్ప నా కాడ వీసమెత్తు బంగారం కూడా లేదు. పోనీ దీన్ని కూడా మీ కాడనే తాకట్టు ఉంచండి. మరో ఏడాది గడువిస్తే ఏదోరకంగా కాయకష్టం చేసుకొని మీ బాకీ చెల్లు చేసుకుంటాను[27] అని బ్రతిమాలుకుంటాడు.

ధనుంజయుడు వీడు ఎలాగు నా డబ్బు ఇవ్వలేడని ఆ తాడు జేబులో వేసుకుంటాడు. రాములయ్య వానా ఎక్కువగా ఉండడం వల్ల ఆ రాత్రికి అక్కడే ఉండమంటాడు. కాని ధనుంజయుడు ఎంత బతిమాలిన ఉండకుండా వానాలేదు ఎండాలేదు నేను వెళ్ళాల్సిందే అని నీ దగ్గర నుంచి డబ్బు లాగే ఈ రోజు ఇది కురిసేవాన కాదుగాని నీ పడవ నీళ్ళలోకి లాగు నేను తడిసినా పరవాలేదు ముందు రాత్రికి పట్నం చేరుకోవాల్సిందేరా అంటాడు. అంతకంతకు ఉరుములూ, మెరుపులూ అధికమవుతాయి. దానితోపాటు పెనుగాలులూ వీస్తున్నాయి. పడవకొంచెం కొంచెంగా మునిగిపోతుంది. రాములు నీకు ఎంతడబ్బు కావాలన్నా ఇస్తాను. నన్ను కాపాడని బ్రతిమాలాడుకుంటాడు. "అయ్యగారు ధైర్యంగా ఉండండి మీ ప్రాణాలకు నా ప్రాణాలడ్డు"[28] అని చకచక

లంగరుకున్న తాడును కత్తితో కోస్తాడు. రాములయ్య నడుంకు ఆ తాడు కట్టుకొని ధనుంజయుని నడుంపైకి ఎక్కించుకొని, ఒక చేత్తో ఈదుతూ, ఒక కాలుతో తెడ్డువేస్తూ ఉండగా పడవ పగిలిపోతుంది. రాములయ్య జ్వరంతో వారం రోజులు బాధపడిన కారణంగా ఓపిక సరిపోక గంభీరమైన శరీరం గల ధనుంజయుని ఒడ్డుకు తీసుకొస్తాడు. రాములయ్యకు ఆ తాడు ఉరితాడై ధనుంజయుని ఒడిలో వాలిపోతాడు. ధనుంజయునికి జ్ఞానోదయమై రాములయ్య నాకోసం ప్రాణాలు అర్పించాడని బాధపడతాడు. దేవుడు ఉన్నాడు నా భార్య పూజలు ప్రతిఫలించాయనుకుంటాడు. డబ్బే లోకమన్న భ్రమలో బ్రతికాను. కాని రాములయ్య రూపంలో దేవుడు కనువిప్పు కలిగించాడని అనుకుంటాడు. ఆ శ్రీ రామచంద్రుడిని తలచుకొని తన భార్యనిత్యం పఠించే భగవద్గీతలో ఎంత పరమార్థం ఉందో ఆలోచిస్తే మెల్లగా అతనికి బోధపడుతుంది.

ధనుంజయుడు మరోప్రాణి ప్రాణం రక్షించటంలో తనువు చాలించటం ఎంతో ఉత్తమ లక్షణం అనుకుంటాడు. ఆ తర్వాత ధనుంజయుడికి పిల్లలు లేకపోవడంతో రాములయ్య కుమారుణ్ణి, రాములయ్య రెండో కూతురుని పెంచుకొని ఘనంగా పెళ్ళి జరిపిస్తాడు. జ్ఞానోదయమైన ధనుంజయుడు తన ధనాన్ని, సంపదనూ, అనాధలకు, పేదలకు అన్ని విధాలా సహాయపడెలా వినియోగిస్తూ శేషజీవితాన్ని భగవత్ సాన్నిధ్యానికే అంకితం చేస్తాడు.

3.1.12.10. చెక్కావారి పెండ్లి పిలుపు:

వృత్తి స్వాభిమానంతో రాయబడిన కథ ఇది. అనపోతు సన్నిబాబు ఆదివారం ఉదయాన్నే స్నానం చేసి అరుగుపై వెళ్ళిపోయేవారిని చూస్తూ ఎండకు కూర్చుంటాడు. ఇంతలో ఓ కుర్రాడు సన్యాసి దగ్గరకు వచ్చి సన్నిబాబు కారుఖానా ఇదేనా అని అడుగుతాడు. ఇదే అనే సరికి మా ఇంటికి మా నాన్న రమ్మన్నారని సైకిల్ మీద వెళ్ళి పోతూ ఉంటాడు. సన్నిబాబు ఆ వెనకాలే సామాన్ల సంచి తీసుకొని వెళతాడు. ఆ కుర్రాడు సన్నిబాబును మామిడి తోరణాలతో ఉన్నపందిరి దగ్గరకు తీసుకువెళ్ళతాడు. అక్కడ చెక్కావారి పెండ్లి పిలుపు అని రాసి ఉంటుంది. ఇంతలో ఒక అతను వచ్చి గడియపోయింది వెయ్యాలంటాడు. దానిదేముంది వేస్తానని చెప్పి పనిలో కూర్చుంటాడు. కర్రవాడిని సామాన్లకు పంపుతాడు. దానికి కావలసిన సామగ్రి తెస్తాడు. సరిగ్గా గంటన్నర పనిచేస్తాడు. ఆ ఆసామి ఆ పనికి పదిరూపాయలిస్తాడు. సన్నిబాబు సింహద్వారం పని చేసాను మరీఇంత తక్కువ, పని చూసి ఇవ్వండని అడుగుతాడు. ఇంకో 5 రూపాయలు కలిపి ఇస్తాడు, తీసుకోడు మళ్ళీ ఇంకో ఐదు రుపాయలు కలిపి ఇరవై రూపాయలు ఇవ్వబోతాడు తీసోకోకుండా అవి అక్కడే డబ్బాలో పారేసి ఇంటిముఖం పడతాడు. గంటన్నర కష్టానికి కనీసం 50 రూపాయలు ఇవ్వాలి, అలాంటిది 20 రూపాయలు ఇస్తాడా

అనుకొని వారిని తిట్టుకుంటాడు. ఆ తర్వాత కోడలు అన్నానికి పిలిస్తే వెళ్ళి అన్నం ముందు కూర్చోని కలుపుకోబోతుంటే మొగుడు పెళ్ళాం స్కూటర్‌పై వస్తారు. "వెనక సీటు మీద నుంచి దిగి ఏభయ్ రూపాయల కాగితం చేతిలో పట్టుకుని గొంతుక తోటి గడప మీదకొచ్చి "ఏవిండీ పెళ్ళింటి కొచ్చి ఉసురుమని వెళ్ళిపోవచ్చిస్తారా? కాదు పెళ్ళింటికొచ్చి ఉసురుకొట్టిసెళిపోతారా!" తన తోటి అనవల్సిన మాటలు కోడలితో అని దబాయిస్తుంది. వోనరు బయట స్కూటర్ దగ్గరే ఇబ్బందిగా నిలబడున్నాడు, పక్కన సైకిల్ మీద కుర్రాణ్ణి పెట్టుకుని కోడలు పసుపు రాసిన మొహంనిండా ఆశ్చర్యంగా ఏం టండీ? మా మొగోల్లేరు..డెలివరీల కెల్లేరు! మూడు గెంటలకి రండి!"[29] మీ ఆయనగారు కాదమ్మ మీ మామగారు మీ కష్టం మాకెందుకని వెనక్కి తిరిగి చూరు కిందకి వంగి చెయ్యి చాచి తన కంచం ముందు నీళ్ళగుల్ళీ ఎత్తి దానికింద 50 నోటు ఎగిరిపోకుండా పెట్టి వెళ్ళిపోతుంది. ఆ ఏభయ్ నోటు గాలికి దానికింద ఊగుతుంది. వేలితో దాన్ని నొక్కి పెట్టడంతో కథ ముగుస్తుంది.

కష్టపడిన వ్యక్తికి ఫలితం దక్కకపోతే ఎంత కోపం వస్తుందో తెలుపుతూ, పనిచేయించుకొని గీసి గీసి డబ్బులు ఇచ్చే వారికి గుణపాఠం ఈ కథ. పైగా కూలివానితో పని చేయించుకొని వారు తమ గర్వాన్ని ప్రకటిస్తారు. అలాంటి వారికి బుద్ధిచెప్పిన కథ ఇది. తర్వాత ఏభయ్ రూపాయలు తెచ్చి ఇస్తారు. ఈ రోజుల్లో కష్టపడ్డవారికి తగ్గ ఫలితం దక్కటం లేదు. బాగా కష్టపడి పని చేసిన వారికి విలువ ఇవ్వడం లేదని ఈ కథ ద్వారా రచయిత తెలిపారు.

3.1.12.11. ఇద్దరు దుర్మార్గులు:

యుక్త వయసులో ఉన్న ఆడవాళ్ళు సినిమాల పట్ల వ్యామోహంతో జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారు. జీవితమంటే కేవలం ఆన్ స్క్రిన్ మీద కనిపించేది కాదు. ఆఫ్ స్క్రిన్‌లో (తెరవెనుక) ఎన్నో ఇబ్బందులు, అవరోధాలు ఎదురవుతాయని తెలియజేసే కథే ఇద్దరు దుర్మార్గులు. దీనిని శ్రీనివాస ఫణికుమార్ డొక్కా రాశారు.

మోహన్ భార్యపేరు దీప. ఈమె డాక్టర్, వారికి ఒక పిల్లవాడు. కాని మోహన్ తన భార్యమీద మోజులేక ఇష్టం, ప్రేమ తగ్గిపోతాయి. తన కోరిక కోసం గోపిక అనే వేశ్య దగ్గరికి వెళ్తుంటాడు. మోహన్ మంచితనం ఆమెకు బాగా తెలుసు. అతని భార్యదీప సద్గుణాల గురించి ఆమెకు తెలుసు. ఇతడిని సన్మార్గంలో పెట్టాలనుకుంటుంది. గోపిక ఇంజనీరింగు చదివిన అమ్మాయి, సినిమాలో హీరోయిన్‌ను చేస్తానని చెప్పగా నమ్మివచ్చి ఈ రొంపిలోకి దిగుతుంది. ఆమెను యమ్.ఎల్.ఎ కొడుకు వివాహం చేసుకుంటాడు. శత్రువులు అతన్ని, అతని కుటుంబాన్ని శత్రుశేషం లేకుండా చేస్తారు. గోపిక ఒంటరిగా ఉన్నప్పుడు వేశ్యావృత్తి ఊబిలోకి

దించబడుతుంది. కాని మోహన్ అంటే అమితమైన ఇష్టం కూడా పెంచుకుంటుంది. మోహన్ గోపికలు ఒకరోజు ఊరి చివర ఉన్న ఫాంహౌస్ లోనికి దిగుతారు. ఆ తర్వాత ఇద్దరూ అలా వెన్నెలలోకి నడుచుకుంటూ వెళ్ళి ఒకచోట కూర్చుంటారు. నీ గమ్యం ఆనందానుభవం అది నా కన్నా నీ భార్య దగ్గరే ఎక్కువ. పెళ్ళైన ఇన్నేళ్ళలో మీరిద్దరూ ఒకరినొకరు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. ఏదో అలా జీవితాన్ని పేరుకి భార్యాభర్తల్లాగా జీవిస్తున్నారు. నేను ఇచ్చే ఆనందం చీకటిలోని మిణుగురు పురుగు కాంతి లాంటిది, మీ మనసు బంగారమని గోపిక చెప్తుంది. ఆ మాటలలోని నిజాన్ని, ఆంతర్యాన్ని తెలుసుకున్న మోహన్ ఆ మరుసటి రాత్రి తన భార్యతో పూర్తిగా మనసు విప్పి మాట్లాడతాడు. అలా వారిద్దరి మనసులు కలుస్తాయి. అతను వెతుకుతున్న ఆనందం అతనికి దొరుకుతుంది. ఇప్పుడు మోహన్, దీపలు ఇరువురూ గోపిక దగ్గరకి అప్పుడప్పుడూ ఒక మంచి నేస్తాన్ని కలవడానికి వెలుతుంటారనడంతో కథ ముగుస్తుంది.

జీవితంలో ఏదీ తెలుపు, నలుపు ఖచ్చితంగా వుండదు. అలాగే వీళ్ళు మంచివాళ్ళు, వీళ్ళు దుర్మార్గులు అని ఎక్కడా రాసి వుండదు. మంచి చేసినప్పుడు మనమే మంచివాళ్ళం. చెడు చేసినప్పుడు మనమే చెడ్డవాళ్ళం. కానీ ఈ సమాజానికి ముద్రలు కావాలి. అది మోహన్‌ని గోపికని దుర్మార్గులుగానే చూస్తుంది. వారిద్దరూ బలహీనులు మాత్రమే. ఇద్దరిలోను విచక్షణ వుంది, తప్పు చేస్తున్నామనే స్పృహ ఉంది, బాగుపడాలనే తపన కూడా ఉంది. అందుకే కథ ఆశావహంగా రచయిత ముగించారు. ఇందులోని పాత్రలు తమ ప్రయత్నంతో బలహీనతలను అధిగమించి, తమ జీవితాన్ని సక్రమ మార్గంలో నడుపుకుంటాయి. ఏ పాత్రా తన పరిధిని దాటి ప్రవర్తించదు.

ఈ కథలో ఇంటిలో పంచభక్ష పర్వాన్నాన్ని విడిచిపెట్టి పక్కింటిలోని పచ్చడి మెతుకుల కోసం ఆరాటపడినట్టుగా పెరటిలోని తులసికన్నా గ్రామ చివార్నా గంజాయివనం ముఖ్యంగా కనిపిస్తుంది. అలాంటి స్త్రీ లోలుడైన ఒక వ్యక్తికి భార్య గొప్పతనాన్ని తెలియజేసి, అతని మనస్సు మార్చిన వేశ్యతో ఈ కథను ముందుకు నడిపించిన తీరు రచయిత ప్రతిభకు నిదర్శనమని చెప్పవచ్చు.

3.1.12.12. మీరెవరి తాలుకు! :

ఈ కథలో మనవాళ్ళకి "స్వవిషయం" అంటూ వేరుగా లేదన్నది ప్రధానాంశం. మన సంస్కృతిలో ప్రతివాళ్ళూ ప్రతివాళ్ళతోనూ స్వవిషయాలూ, ఇతరుల విషయాలూ కూడా స్వేచ్ఛగా, అరమరికల్లేకుండా మాటాడేసుకుంటారు. ఎదుటివారికి నొప్పి కలుగుతుందన్న స్పృహ ఉన్నప్పుడు కూడా. "ఇలా అడక్కూడదు కానీ," "ఇలా అడుగుతున్నానని ఏం అనుకోకండేం" అంటూనే, సకల వ్యక్తిగత విషయాలు ఊసులాడేస్తారు. అంటే వీరి మనస్తత్వం మనకు అర్థం కాలేదని కాదు.

వివాహనికి వెళ్ళి భోజనాల గురించి, ఎవరెవరు ఏమేమి బంగారు ఆభరణాలు, పట్టుచీరలు ధరించిరో వాటి విలువను, దాని గొప్పతనాన్ని చెప్పుకునే "స్త్రీ"లు ప్రతి వివాహమహోత్సవంలో జరిగే తంతు తమ బంధువుల అబ్బాయితో తమ కులంవాడనో తమ ఊరివాడనో ఇలా ఒక గౌరవ ప్రదమైన స్థానంలోఉన్నప్పుడు తమకు లేని కొత్తబంధాలను కొందరు సృష్టించుకుంటారు. అలా ఈ కథలో కూడా ఒక అమెరికాలోని తెలుగువారు ఒక దేవాలయంలో సంక్రాంతి సంబరాలను ఏర్పాటు చేసుకున్న కొన్ని నాట్యప్రదర్శనలు, సభావేదిక మీద ఏర్పాటు చేస్తారు. ఆ సభను వీక్షించడానికి వచ్చిన స్త్రీలు, వారు మా తాలుకా వీరు వారి తాలుకని కాలక్షేపం కబుర్లు చెప్పుకుంటారు.అలా పెళ్లికో పేరంటానికో, పార్టీకో ఒంటరిగా వచ్చిన "స్త్రీ" ని అక్కడ కూడా ఎవరి తాలుకా అని ఆరాలు తీయడం అమెరికాలో డ్రైవింగ్ రాకపోతే వుండే కష్టాలు అక్కడుండే వాళ్ళకే కాదు. చుట్టంచూపుగా వెళ్ళొచ్చే వాళ్ళకి లిఫ్ట్ ఇవ్వడం సాయం చెయ్యడం మామూలే కానీ అది కూడా ఓర్వలేని వాళ్ళు చేసే వ్యాఖ్యానాలు ఇద్దరు స్నేహితుర్యాను బాధ పెడతాయి.

ఏ సమాజంలోనైనా నాగరికత అనబడే పదార్థం ఆయా పరిసరాల నుండీ, జనాభా నుండీ పుట్టుకొస్తుంది. అమెరికా వారికి గల సౌభాగ్యం (మంది తక్కువా, స్థలం ఎక్కువా) మనకి లేదు. అమెరికాలో కుటుంబం అంటే భార్యా, భర్త, చిన్న పిల్లలూ అనే వివరణ. (అమెరికన్ ఇండియన్లకి అలా కాదు) అందుకు భిన్నంగా మనకి కుటుంబం అంటే మూడు తరాలు – అటు వృద్ధులయిన తల్లిదండ్రులూ, ఇటు పిల్లలూ కూడా ఒకే కుటుంబంలో భాగం. ఒక గదిలో పదిమందిమి ఉంటాం, ఒక మంచంమీద నలుగురం పడుకుంటాం. అలా ఇరవైనాలుగు గంటలు ఎదురెదురుగా పదిమందిమీ ఉంటాం. కనుక ఎవరికీ ఇది స్వవిషయం, ఇది పరవిషయం అన్న ఆలోచన రాదు. అందరికీ అందరి సంగతులూ కావాలి. అవతలి వారూ అంతే, నిస్సంకోచంగా ఎవరు ఎదురుగా ఉంటే వారితో ఎప్పుడు కలిగిన నొప్పి అప్పుడు అరమరికలు లేకుండా చెప్పేసుకుటం మనకు పరిపాటి అయిపోయింది. కానీ ఈనాటి సమాజంలో ఇది "అనాగరికత" కిందే లెక్క. చదువుకున్నవారు కూడా అమెరికా లాంటి నాగరికదేశాల్లో ఉండి కూడా మనవారు ఈ నాగరికతలు, అనాగరికతలు తమకి అనుకూలమైనప్పుడు మాత్రమే పాటించడం చూస్తున్నాం. ఇదీ మన ప్రస్తుతసమాజంలో కనిపిస్తున్న వైరుధ్యం. అది ఎత్తి చూపడానికే ఈ కథ రాశారు.

ఈ కథలో పంకజంగారిది మరొక కోణం. ఒక మనిషి మరొకనితో అన్నా, తమ్ముడూ, మిత్రమా, చెల్లీ, అక్క, బాబాయ్ వంటి మొదలైన మాటలవల్ల బంధుత్వాలు ఏర్పడతాయి. నోరు మంచిదైతే ఊరునిండా బంధువులే స్నేహితులే కదా అని ఈ కథ తెలుపుతుంది.

3.1.12.13. నిన్ను నిన్నుగా ప్రేమించు:

ఒక్కగానొక్క కొడుకు జెండర్ ఐడెంటిటీ డిసార్డర్‌కు లోనై "స్త్రీ" లక్షణాలకు ఆకర్షితుడయ్యాడని తెలిసి తల్లడిల్లిపోయినా మాతృమూర్తి కథ ఇది. దీనిని సత్యం మందపాటి రాశారు.

మగాడిగా పుట్టి, పెరిగి పెద్దవాడైన తర్వాత అతను స్త్రీ రూపాన్ని పొందుతాడు. ఈ కథలో కొడుకు ఆ విషయాన్ని తన తల్లితో చెప్పుకుంటాడు. తల్లి వెంటనే నిన్నటివరకు ఒక కూతురు అనుకున్నాను. నేటి నుండి నాకు ఇద్దరు ఆడపిల్లలు అనుకుంటానంటుంది. ఇంకా నిన్ను ఎవరైనా ప్రేమించే ముందు నిన్ను నువ్వు ప్రేమించుకోవడం అవసరమటుంది. నీ శరీరానికి నీ మనసుకు ఏది మంచిదైతే అదే చెయ్యి అని తల్లి సలహా ఇవ్వడంతో కథ ముగుస్తుంది.

ఎంత కష్టకాలంలో ఉన్నా బిడ్డల మీద తల్లులకు ఏ మాత్రం ప్రేమ తగ్గదని తెలుపుతూ, చక్కని మానవత్వపు విలువలు చూపిన కథ ఇది.

3.1.12.14. నత్వం శోచితుమర్హసి:

చావు పుట్టుకలు జీవరాశికి సహజమని ఈ సంగతి పైవాడే నిర్ణయిస్తాడని తెలుపుతూనే, కడపజిల్లా మాండలికంతో వ్యవసాయ నేపథ్యంతో రాయబడ్డ కథ ఇది. వ్యవసాయ వృత్తిలో ఉన్నవారు పశువులతో ఎంతగా మమేకమైపోతారో తెలియజేస్తూ రానారె రాసిన కథ ఇది.

రాముడు చిన్నతనం నుండి కోడెదూడతో తిరుగుతూ పంటపొలంలోను, మామిడి తోటల్లోను గడుపుతుంటాడు. సంక్రాంతి సెలవులను ఎంతో సంబరంగా గడిపేవాడు. మూడు నెలల వేసవి సెలవుల్లో రాముడు ఎద్దుతోనే గడిపేవాడు. ఇలా బడికంటే ఆ ఎద్దుపైనే మక్కువ చూపించేవాడు.

రాముడికి ఒక చక్కని చదువుకున్న పిల్లతో సంబంధం కుదిరి పెళ్ళవుతుంది. ఆమెకు కూడా ఎద్దుపై మక్కువ జాలి. రాముడు ఎద్దును మామిడిచెట్టు కింద చిన్నతాడుతో కట్టేవాడు. సీతక ఆ ఎద్దును చూసి జాలిపడి పొడవైన పెద్దతాడుతో కడుతుంది. అలా కట్టగానే ఆ ఎద్దు చాలా సంతోషిస్తుంది. కాని ఆ తాడు దాని ప్రాణాలకు ముప్పు తెస్తుందని అనుకోలేదు. అది దాని మెడ, కాళ్ళచుట్టు బిగిసి ప్రాణాలు తీస్తుంది. ఎద్దు మరణించిన తర్వాత రాముడు ఎన్ని కష్టాలు అనుభవించాడో, అతని జీవితం ఎలా గడిచిందో తెలుస్తుంది. అంతేకాక రాముడు తన 5 ఎకరాల సామ్రాజ్యంలో మరొక ఎద్దుకు తావులేకుండా ఆ ఎద్దు ఎలా మసులుకుందో గుర్తుకు తెచ్చుకుంటాడు. రాముడు ఎద్దు శరీరాన్ని అమ్ముకున్నప్పుడు ఆ ఎద్దు ఎలాంటి చెడు అభిప్రాయం

లేకుండా ఆ డబ్బు రాముడు ఖర్చుకు ఉపయోగపడుతుందని ఆనందిస్తుంది. రాముడు, సీత ఎద్దు చనిపోయినందుకు చాలా బాధపడతారు. రాముడు నా వల్లే నా ఎద్దు ప్రాణం పోయిందని గల్లుమని ఏడుస్తాడు కథ ముగుస్తుంది.

పశువులకు మనుషులకు మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని, అనుబంధాన్ని ఈ కథలో రచయిత వివరించారు. నోరులేని జీవికి ఉన్న జాలిగుణంకాని, ప్రేమగుణంకాని మన మనుషుల దగ్గర కరువైపోతుంది. అందుకే మనుషుల కంటే పశువులే నయం, అవి మనకు ఎప్పుడూ సహాయం చేస్తాయి. రాముడుకి ఎద్దు ఎంతో సహాయపడింది. రాముడు తన ఎద్దును పోగొట్టు కున్న తర్వాత తనకు ఉన్న పొలమంతా పోగొట్టుకున్నాడని ఈ కథ తెలుపుతుంది.

3.1.12.15. అతని నవ్వు:

ఆనందం ఎక్కడోలేదు మనసులోనే ఉంది. ఆ ఆనందాన్ని వెలికితీయడం ద్వారనే, దాన్ని గుర్తించడం ద్వారనే తృప్తికరమైన జీవితాన్ని సాగించవచ్చునని తెలుపుతూ డాక్టర్ సురేంద్ర ఈ కథను రాశారు.

సూర్య కష్టపడి చదివి అమెరికాలో అంచలంచలుగా ఎదుగుతాడు. సూర్య తన జీవితాన్ని సుఖవంతం చేసుకోవాలని తను నిత్యం ఏదో తెలియని దిగులు, హడావిడితో బ్రతుకుతాడు. ఇతను ఒక ప్రాజెక్టును తయారుచేసి పైఅధికారులకు చూపించగా వారు ఆహ్వానించి మెచ్చుకున్న తీరు ఆనందం కలుగజేసినా మళ్ళీ మొదటి పద్ధతికి వస్తుంటాడు. సూర్యకు జమాల్ అనే ఆఫ్రికన్ వ్యక్తి పరిచయమవుతాడు. ఆఫ్రికా నుంచి వచ్చిన జమాల్ తను అనుకున్నట్టుగానే మానసికంగా ఆనందాన్ని, చిరునవ్వును వెదజల్లుతాడు. కాని సూర్య దానికి భిన్నంగా ఉంటాడు.

అతని నవ్వు కథ వెనుక ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇవ్వాలన్నది రచయిత ఉద్దేశ్యం. సంతోషంగా జీవితాన్ని గడపడం ఎలా అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తాడు. జమాల్ ఆనందం ఎక్కడోలేదు మనసులోనే ఉందని, దాన్ని గుర్తించడం, వెలికితీయడం ద్వారా ఉన్నదానితోనే సంతృప్తికరమైన, సంతోషకరమైన జీవితాన్ని సాగించవచ్చని ప్రభోదిస్తాడు. ఎటువంటి సంపద లేని "జమాల్" చిన్న ఉద్యోగంలో ఉండికూడా ముఖమంతా అందమైన చిరునవ్వుతో సంతోషంగా ఉంటాడు. దానికి కారణం "జమాల్" లాంటి వాళ్ళకు లక్ష్యం చాలా స్పష్టంగా కనిపించడం. ఎలాంటి సంపద లేని వాడికి ఉన్నది కోల్పోతున్నానన్న భయం ఉండదు. సంపద ఉన్నవాడికి లేనిదేదో కోల్పోతున్నానన్న భయం ఉంటుంది. బీదరికమూ, ఆకలి చావులూ, జాతుల మధ్య వైరాలూ, అనారోగ్య వాతావారణం, అప్రజాస్వామ్య పాలనా వైరాగ్యాలతో మగ్గే ఈ సమాజంలో జమాల్‌కి ఉన్న

లక్ష్యం అమెరికా లాంటి దేశం వచ్చి స్వేచ్ఛగా జీవించాలనుకోవడం. అతని లక్ష్యం నెరవేరింది కాబట్టి గంటకు ఏ పది డాలర్లో సంపాదించి చాలా సంతోషంగా ఉంటున్నాడు. కాని ఈ కథకుడు సంపాదనలో గంటకు రెండొందల డాలర్లకు పైగా సంపాదించినా అతను జమాల్ అంత సంతోషంగాను జీవించలేకపోతున్నాడు. అతని నవ్వులోని స్వచ్ఛతా, మనసులోని సంతృప్తి ఎంత ధనాన్నీ వెచ్చించినా తనకు రావని ఆ కథకుడు తను అంతరాత్మలో అనుకుంటాడు. ఉద్యోగంలో ఉన్న ఒడుదుడుకులు మాత్రం కొంతకాలమే ఉంటాయి కానీ అవి జీవితాంతం కాదని అనుకుంటాడు. "తనుభార్యతోను, కొడుకుతోను గడిపే సంతోషకరమైన క్షణాలు అమూల్యమైనవిగా భావిస్తాడు. ఆ అనుభూతులు ఆనందం ఒకసారి చేజారితే మళ్ళీరావు, జీవితంలోని ప్రతిక్షణం మధురమైనది. ఆ మాధుర్యాన్ని చవిచూడడంలో ఉన్న ఆనందం ఎందులోను ఉండదని కథకుడి ద్వారా ఈ కథలో తెలియజెప్పారు.

అమెరికా చేరినా ఆనందమనేది మాత్రం మనిషి మానసిక స్థితిని, అది వారి ఆలోచన విధానాన్ని, ప్రవర్తనను బట్టి ఉంటుందని సూర్య, జమాల్ పాత్రద్వారా రచయిత తెలిపారు.

3.1.12.16. అధమంలో ప్రధమం:

మనుషులలోని మానసిక దౌర్భల్యాలు ఎత్తుచూపుతూ ఈ కథను విశ్వసాహితి రాశారు. స్త్రీ జీవితం హాయిగా సాగిపోతున్నప్పుడు అనుకోకుండా ఊహించని రీతుల్లో విషమయ పరిస్థితులు ఎదురైనప్పుడు తన ఆశలను, ఆశయాలను వదులుకోకుండా ఏ విధంగా దృఢ సంకల్పంతో జీవించగలిగిందో విశ్వసాహితి ఈ కథలో తెలిపారు.

రవి ఆఫీసు పనిమీద హైదరాబాదు నుంచి చెన్నైకి వెళ్ళినప్పుడు తన ఆంటివాళ్ళ ఇంట్లో ఉంటాడు. రవి చిన్నతనం నుంచి బాగా చదివి జీవితంలో స్థిరపడ్డవాడు. రవి కాబోయే తన జీవిత భాగస్వామిని గురించి ఆలోచిస్తూ ఉంటాడు. ఆ ఇంట్లో ఆంటి తప్ప ఇంకెవ్వరు లేరని అప్పటికి అనుకుంటుండగా కాలి అందెల రవళీతో ఆకుపచ్చ చీరలో అందమైన ప్రతిబింబం అతని కంటబడుతుంది. అంతే అతని ఆలోచనలకు పదునుపెడుతూ తన ఊహలకు గుర్రాల పరుగు తోడైనట్టవుతుంది. ఆమెను చూడగానే మనసులో ఏదో తెలియని ఆహ్లాదం. అందానికి అర్థం తెలియని ఈ అమ్మాయిని చూస్తే చాలు ఏ విధమైన వివరాలు అక్కర్లేదనిపిస్తుంది. అంతలో ఆంటి మరచిపోయానంటూ ఆమె అంకుల్‌గారి ఫ్రెండ్ కూతురు పేరు ప్రధమ అని పరిచయం చేస్తుంది. ఆ తర్వాత రవి ఒక నిర్ణయానికి వస్తాడు. ఈమెను తన జీవిత భాగస్వామిగా చేసుకోవాలని బలంగా నిర్ణయించుకుంటాడు. ఆ విషయాన్ని ఎలా చెప్పాలా అని తికమక పడతాడు. అనుకోకుండా

ఒకరోజు ఈ మెయిల్ ద్వారా చెప్పేస్తాడు. అది చూసి ఆమె మెసేజ్ పెడుతుంది. అందులో ఊహించని విధంగా రవి ఊహలు ఒక్కసారిగా కూలిపోతాయి. రవి ఆ విషయాన్ని ఊహించుకోలేకపోతాడు. రవి బ్యాంకు ఉద్యోగినని, ఆస్తుపాస్తులు కూడా ఉన్నాయని ప్రధమను జీవిత భాగస్వామిగా అంగీకరించి అమ్మ కోరికను కూడా తీర్చాలనుకుంటాడు. అనుకున్న ఆశలన్నీ తెగి నడిసముద్రాణ పడినట్లు అనిపిస్తుంది. ప్రధమకు ఇది వరకే పెళ్లయ్యిందని, భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అవుతుందని, తన భర్త ఉత్తమగుణ సంపన్నుడని, తాను జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, స్థిరపడి ఆమెను పెళ్లి చేసుకొని నాలుగు సంవత్సరాలు అవుతుందని, ఆయన ప్రత్యక్షంగా లేకపోయినా, భౌతికంగా కనుమరుగై తను నా జీవితంలో ఒక భాగస్వామై నన్ను నడిపిస్తున్నాడని, అతనే నా "భార్గవ్" అని చెపుతుంది.

భార్గవ్ ఆమెకు తన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్ళే మనోధైర్యాన్నిచ్చాడు. ఆ మనోధైర్యంతో "నీ జీవితాన్ని నీ కోసం ప్రేమించు కాని ఇతరుల కోసం జీవించు ఈ అక్షర సత్యమే నేను భార్గవ్ దగ్గర నేర్చుకున్నాను"[30] అంటుంది. నేను జీవితంలో ఒంటరి దాన్నికాదు, భార్గవ్ ఆశయమే నాకు అండని చెప్పిన ప్రధమ అభిమతాన్ని తెలుసుకుంటాడు. "మేరు పర్వతమంత ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని పైకి కనబడని తన హృదయలోతుల్ని తెలుసుకునే దొడ్డమనసు నాకులేదు"[31] అని తన జీవితంలో ఒక ఉన్నతమైన మనసున్న స్త్రీని చూసినందుకు గర్వపడుతూ ప్రధమా నీ ముందు చాలా మంది వ్యక్తులు అధములు వారిలో ప్రధముడినీ నేనని రవి మనస్ఫూర్తిగా అంగీకరించడంతో కథ ముగుస్తుంది.

ఉత్తమమైన గుణవంతురాలిగా, స్వచ్ఛమైన ప్రేమికురాలుగా, ఉన్నతమైన ఆశయాలు గల స్త్రీగా ప్రధమ ఈ కథలో కనిపిస్తుంది. సాధారణంగా మనుషులు భౌతికంగా మాత్రమే మనిషిని అంచనా వేయగలరు. జీవితమంటే మంచిగా స్థిరపడటం, ఉద్యోగం సంపాదించడం, ఆస్తిపాస్తులు సంపాదించడమే కాదు. అందమైన జీవితం కోసం, అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకోవడమే అన్నట్టుగా చాలా మంది ఈ సమాజంలో ఆలోచిస్తున్నారు. కాని సంఘసేవ, సేవాభావం ఆశయాల వెంబడి జీవితాన్ని సాగించలేకపోతున్నారు. మనిషి మనసును అంతర్ముఖంగా తెలుసుకోలేక పోతున్నారని ఈ కథలో ద్వారా తెలిపారు.

3.1.13. మానవత్వం కథలు:

మనిషి నిర్వర్తించాల్సిన విధులు సక్రమంగా నిర్వర్తించడమే మానవత్వం. ఎదుటి వ్యక్తిపై జాలిచూపడం, సానుభూతి పంచడమే మానవత్వం కాదు. విశ్వవ్యాప్తమైన నైతిక విలువలు పాటించటమే మానవత్వం. సృష్టిలో మానవత్వాన్ని మించినది లేదు. మానవత్వం లేని మనిషిలా కాక, నిజజీవితంలో మానవత్వాన్ని నిలుపుకుని

ముందుకు సాగాలి. అది ఎలా అంటే బాధితులను చూసి కనికరం చూపించడం, కులమతాలకు అతీతంగా మనుషులందరినీ ప్రేమించగలగడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోగలగడం. అంతేకాక అందరిని అహింస మార్గంలో నడపగలిగిన రోజున, మనిషి మానవ విలువలను నిలబెట్టిన రోజున మానవత్వం పదికాలాల పాటు దేదిప్యమానంగా వెలుగొందుతుంది. మనిషి సాంప్రదాయక మత సిద్ధాంతాలను అనుసరించి జీవించగలగాలి. అవరోధాల్ని అధిగమించి మానవ విలువల్ని మానవత్వాన్ని నిలపాలని అమెరికా తెలుగు కథల ద్వారా కొందరు కథా రచయితలు తెలిపారు.

జీవిత గమనంలో బతుకంతా మారిపోతున్న నేటి తరుణంలో మానవత్వాన్ని కాగాడపెట్టి వెతికినా దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితి రోజురోజుకు మారిపోతుంది. నడిరోడ్డుపై ప్రమాదానికి గురైనప్పుడు కనీసం సహాయంచేయలేక పోతున్నాం. మానవత్వమా....ఏది నీ చిరునామా? అని వెతుక్కోవలసి వస్తుంది. తరాల అంతరాలు ఒకవైపు, మరోవైపు సాటిమనిషిపై కాస్తాయినా ఆలోచించలేకపోవడంతో మానవత్వం గల్లంతై పోతుంది. మనుషులే మానవ యంత్రాలుగా మారిపోతున్నారు. మనసులు ఇరుకైన చోట మనుగడ కష్టతరంగా మారిపోతుంది. మొదటి తరంనుంచి తర్వాత తరంవారు ముందుగా తల్లి ఒడిలో నేర్చుకోవలసిన పాఠం మానవత్వమే. అది నేర్చుకున్న రోజున పిల్లల్లో మానవత్వం నిలబడుతుంది. అందుకే మనిషి అంటే మానవత్వానికి మరోపేరని నిరూపిస్తూ అమెరికా తెలుగు కథల ద్వారా అమెరికా కథా రచయితలు వివరించారు.

3.1.13.1. మంచు కురిసిన రాత్రి:

అమెరికాలో రాంగ్ రూట్ లో డ్రైవ్ చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఎదురౌతాయో తెలియజేస్తూ సుందరశ్రీ దువ్వూరి రాసిన కథ ఇది. మంచు కురిసిన అర్ధరాత్రిలో, ఆకస్మికంగా ప్రమాదానికి గురై ఆదుకొనే నాథుడు లేక చావుకు దగ్గరైన యువకునికి ఆవేదనాభరితమైన దుస్థితిని చిత్రించిన కథ ఇది.

అమెరికాకు కొత్తగా వచ్చిన భార్యాభర్తలు హరి, సాధనలు. వీరుంటున్న నగరంలో చలి ఎక్కువగా ఉండటం చేత వేరే ప్రదేశంలో ఉద్యోగానికై ప్రయత్నిస్తూ అందుకుగాను హరి జావాకోర్సును నేర్చుకుంటుంటాడు. హరి ఆ రోజురాత్రి తన కోర్సు ఎసైన్‌మెంట్ కాలేజిలో ఇచ్చేయడానికి దట్టమైన మంచువానలో కాలేజికి బయలుదేరతాడు. హరి కాలేజికి వెళ్ళి ఎసైన్‌మెంట్‌ను ప్రొఫెసర్ రూమ్ ముందున్న డబ్బాలో పడేసి ఇంటికి బయలుదేరతాడు. రోడ్డుపై పడుతున్న దట్టమైన మంచువల్ల ట్రాఫిక్‌జామ్ అవడంతో హరి వేరే మార్గం లోంచి ఇంటికి వెళ్ళడానికి ప్రయత్నిస్తాడు. కొంతదూరం ప్రయాణించిన హరి తాను దారి తప్పినట్లు గ్రహిస్తాడు. ఇంతలో మంచులో కారు టైర్లు దిగబడిపోవడంతో కారును ఎలా ముందుకు నడిపించాలో అర్థంకాక హరి

అవస్థ పడుతున్న స్థితిలో అతని కాలు జారి రిమోట్ కీ కారు కిందకి వెళ్ళిపోవడం, అతని కాలు సైడ్ వాక్ – చక్రానికి మధ్య చిక్కుకుపోవడం రెండు ఒకేసారి జరుగుతాయి, ఎముకలు కొరికే చలిలో వణికిపోతూ, సాయం చేసే వారు కనిపించక, తనకు తానే ధైర్యం చెప్పుకోలేక నరకయాతన పడుతుంటాడు. ఆ బాధలోనే అతనికి గతించిన జ్ఞాపకం గుర్తుకొస్తుంది.

అమెరికా వచ్చిన కొత్తలో రోడ్డు ప్రమాదానికి గురైనట్టుగా నటించిన వ్యక్తికి సహాయం చేయబోయి అతని చేతిలో మోసపోవడం. అలాంటి ప్రమాదానికి గురైన వ్యక్తికి తాను సహాయం చేయకపోవడం, అదే వ్యక్తి నిజంగానే ప్రమాదానికి గురై మరణించాడని టి.వి లోని వార్తలను బట్టి తెలుసుకొని బాధపడడం ఇలాంటి సంఘటనలు హరికి జ్ఞప్తికి వస్తాయి. ఇంతలోనే గర్భంతో ఉన్న భార్య సాధన గుర్తుకొస్తుంది. రోడ్డుపై వెళ్తున్న కార్లను ఆపమని చేయ్యెత్తి పిలిచినా ఏ ఒక్కరు కూడా అతనికి సాయం చేయడానికి ముందుకు రాకుండా తమ తోవన వారు వెళ్ళిపోతుంటారు. ప్రాణాలపై ఆశలు వదులుకుని చావుకు సిద్ధమైన హరిముందు కారు ఆగుతుంది. ఆ కారులోని వ్యక్తి సాయం చేద్దామా! వద్దా! అని సంకోచిస్తూనే కారు దిగివచ్చి హరి కాలు బయటకు లాగి వెంటనే కారులోకి వచ్చి కూర్చుంటాడు. హరి కుంటుతూనే వారి వద్దకు వెళ్ళి కృతజ్ఞతలు తెలుపగా, ఆ వ్యక్తి గర్భంతోనున్న తన భార్య కేట్ బలవంతం వల్లే తాను సాయం చేసానని, కావున ఆ కృతజ్ఞతలు ఆమెకే చెందుతాయని చెప్తాడు. భర్త ప్రక్కనే కారులో కూర్చున్న కేట్ హరి కృతజ్ఞతలు స్వీకరించక తనకు పుట్టబోయే బాబు తండ్రికి కూడా ఒకవేళ ఇలాంటి కష్టమే ఎదురైతే ఎవరో ఒకరు రక్షిస్తారనే స్వార్థంతోనే ఈ పని చేయమన్నట్లు భర్తను చూస్తూ చెప్తుంది. హరి తన రెండు చేతులెత్తి వారికి నమస్కరించి వారి ఋణం తీర్చుకోలేనని ఇంగ్లీషులో చెప్పగా కారు ముందుకు సాగిపోతుంది.

పెసిమిజం సుడిగుండంలో చిక్కుకొని ముందుకు పోతున్న ఈ మానవ ప్రపంచంలో మానవత్వం ఇంకా మిగిలివుందని చెప్పడానికి ఈ కథలో హరికి సహాయం చేసిన అమెరికన్ జంట నిరూపించారు. ఈ కథలో సందర్భానుసారంగా చిత్రించబడిన అమెరికా వాతావరణం, అక్కడ జరిగే అసాంఘిక కార్యక్రమాలు గగుర్పాటుకు గురిచేస్తాయి. రాత్రి వేళల్లో అమెరికా రోడ్లపై ప్రయాణం ఎంత భయానకంగా ఉంటుందో ఈ కథలో హరి చేసిన ప్రయాణం చూస్తే అర్థమవుతుంది. మంచులో జరిగే యాక్సిడెంట్‌లు, దారిదోపిడీలు, పొరపాటున కష్టాల్లో చిక్కుకుంటే కనికరించిన హృదయాలు...ఇవన్నీ భయాన్ని కలిగిస్తాయి.

3.1.13.2. స్నోస్టార్మ్:

ఏదో గుండెల్నితాకే బలమైన సంఘటనలు జరిగితే తప్ప మనం ఎన్ని రకాలుగా అదృష్టవంతులమో, మనలోని దృక్పథాలు ఎంతటి సంకుచితమైనవో అర్థంకావని తెలియజేస్తూ డాక్టర్ వేద రాసిన కథ ఇది.

విస్సు, శ్రీ దంపతులు. వీరిద్దరు స్నేహితురాలు సరోజ ఇంట్లో జరిగిన శుభాకార్యానికి హాజరై ఇంటికి తిరిగి వెళ్తుంటారు. శ్రీ కారు డ్రైవ్ చేస్తున్న భర్త విస్సుతో నన్ను పార్టీలో సరోజ అవమానించే విధంగా మాట్లాడిందని చెబుతుంది. అందుకు విస్సు ఆ విషయం అంతగా పట్టించుకోవలసిన అవసరం లేదని శ్రీకి సర్ది చెబుతాడు. ఇంతలో రోడ్డుపై కురుస్తున్న మంచుకి విస్సు కారు అదుపు తప్పుతుంది. విస్సు శ్రీ ఒక్కసారిగా జరిగిన ఆ పరిణామానికి ఖంగుతింటారు. వారి పిల్లలు కూడా కారు కుదుపులకు ఉలిక్కిపడి నిద్ర లేస్తారు. విస్సు కారును అతి కష్టం మీద అదుపు చేస్తూ హైవే మీద వచ్చే ట్రక్కులు, కార్లు గుద్దకుండా నియంత్రిస్తుంటాడు. విస్సు భార్యపిల్లలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఆందోళన పడుతారు. ఇంతలో వారికి రెండు లైన్ల అవతల దూసుకుపోతున్న ట్రక్కు డ్రైవర్ వారి పరిస్థితిని గమనించి వేగాన్ని తగ్గించి ఆర్యూ ఆల్ ఓకే? అని అడిగి ఆపకుండానే వెళ్ళిపోతాడు. విస్సుకారు చివరకు రెయిలింగ్‌ను గుద్దుకోవడం వల్ల లోయలోకి పడకుండా ఆగిపోతుంది. పోలీసుకారు అక్కడికి రావడంతో వీరికి కొంతధైర్యం కలుగుతుంది. విస్సు, భార్యపిల్లలు సురక్షితంగా బయటపడతారు. విస్సు, శ్రీ, పిల్లలు తప్పిన ప్రమాదాన్ని తలుచుకొని ఎంతగానో సంతోషపడతారు. ఇంతలో సరోజ దంపతులు ఫోన్ ద్వారా ఈ విషయం తెలుసుకొని అక్కడకు వస్తారు. వెంటనే సరోజ దంపతులు వారిని కారులో విస్సు ఇంటి వద్ద దింపి వెళ్తారు. విస్సు, శ్రీ ఇంటికి వెళ్ళాక ఆ సంఘటన తలుచుకొని నిద్రపోకుండా మాట్లాడుకుంటారు. విస్సు, శ్రీ లు సంకుచితమైన ఆలోచనలతో సరోజ దంపతులను తప్పుగా అర్థం చేసుకున్నందుకు ఎంతగానో బాధపడతారు. విస్సు హైవే మీద తమకు ఎదురైన ట్రక్కు డ్రైవర్ వారి స్థితిని చూసి ఆపకుండా పోయినందుకు మనస్సులో అతడిని నిందిస్తాడు. కాని ఆ ట్రక్కు డ్రైవరే విస్సు పరిస్థితిని పోలీసులకు తెలియజేసి వారిని అక్కడకు పంపాడని తెలుసుకొని అతనిని అపార్థం చేసుకున్నందుకుగాను ఎంతగానో బాధపడతాడు.

పరాయి దేశంలో మన బంధువులు, స్నేహితులే సహాయం చేస్తారు. అంతేగాని వేరే ఎవ్వరు మనకు సహాయం చేయారని ఈ కథలో తెలిపారు.

3.1.13.3. నగరంలో నాలుగు పావుగంటలు:

బాగా అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్, చైనా, రష్యాల వంటి దేశాలలో వాడే టెక్నాలజీతో అక్కడరూల్స్, రెగ్యులేషన్స్, వీసా సమస్యలు, కొత్త కొత్త సాఫ్ట్‌వేర్‌ల ఆవిష్కరణలు, వాటి మీద హక్కులు, పేటెంట్స్‌ల వరకు రచయిత గోపీ/గోపాలరావు అనే పాత్ర ద్వారా చక్కగా వివరించారు. యమలోకమే నేటి అమెరికా వంటి దేశాలని అర్థం. ఇక్కడ అంతా స్పీడు యుగమే. కాలంతో పరుగులు తీయడం మాత్రమే జీవితం. మానవత్వపు విలువలకు ఆస్కారం చాలా తక్కువ అని ప్రతీకాత్మకంగా రచయిత తెలియపరిచాడు.

ఉదయాన నిద్రలేవకుండా కలలు కన్న గోపాలరావుకు కలలో యములవారు వచ్చి కొన్ని ప్రశ్నలు అడుగుతున్నట్టు కల వస్తుంది. ఇండియాలో తక్కువ మాట్లాడే మితభాషులు అమెరికా వెళ్ళి ఎక్కువగా మాట్లాడితఅక్కడ ఉద్యోగం లభిస్తుంది. కాని అది ఎప్పటికైన నరకకూపంలా ఉంటుందని ఈ కథ తెలుపుతుంది.

3.1.13.4. హీరోగారు:

సమాజాన్ని సినిమాలు ఎంతగా ప్రభావితం చేస్తాయో తెలుపుతూ, హీరో నిజంగా ఏదైనా కర్తవ్యం నెరవేర్చాలనుకున్నప్పుడు సినిమాలో చూపించిన మంచిపనులు, హీరో రియల్‌గా నిర్వహించగలిగితే మంచిదన్న ఆలోచనతో గరిమెళ్ళ నారాయణ రాసిన కథ ఇది.

ఇది సినిమా రంగానికి, సినిమాలో నటించే హీరోగారికి చురక పెట్టినకథ. ప్రేక్షకులు సినిమాలో నటించే హీరోలాగా క్రాఫ్ చేయించుకోవాలని, డ్రెస్ వేసుకోవాలని, దమ్ములాగాలని, మందు కొట్టాలని అనుకునే అభిమానులు ఎక్కువమంది ఉన్నారు. కళను కాక చక్కని సందేశాలు ఉన్న సినిమా వ్యవస్థను కళ్ళముందు నిల్పాడు రచయిత.

తెలుగు సినిమాలలో పేరు మోసిన హీరో సిద్దార్థ ఉన్నట్టుండి ఒక నిర్ణయం తీసుకుంటాడు. అందుకు పత్రికలు, T.V. ఛానల్స్‌లతో వెబ్‌సైట్‌లో కూడా పెట్టడంతో ప్రపంచమంతా వెల్లడైపోతుంది. ఆ రోజు ఆదివారమైనా ప్రత్యేకంగా ఒక పత్రికను విడుదల చేస్తారు. ఒక యువకుడు ప్రేమించలేదని ఒక అమ్మాయిని చంపేసాడని తెలుసుకున్న హీరో తన సినిమా జీవితానికి స్వస్తిచెప్పి ఒక నిర్ణయానికి వస్తాడు. హీరోగా సిద్దార్థ తన సినిమాల ద్వారా సమాజంలో ఎలాంటి దురాగతాలకు కారణమవుతున్నాడో తెలుసుకుంటాడు. అంతేకాక చిన్న పల్లెటూరిలో ఉన్న జనంలో ఎంతటి ప్రేమానుబంధాలు కలిగి ఉంటారో అర్థం చేసుకుంటాడు. ఒక గుడివద్ద ఉన్న 80 ఏళ్ళ ముసలావిడను చూడగా ఆమెలో దాగివున్న సహజ పరిస్థితి హీరోకు కనిపిస్తుంది.

"స్త్రీ" కి సమాజంలో ఎలాంటి అవరోధాలు, అవమానాలు ఎదురౌతున్నాయో, స్త్రీ పురుషుని చేతిలో ఎలా బలైపోతుందో ఈ కథ తెలియజేస్తుంది. పసిపిల్ల నుంచి పడుచువనిత వరకు ఈ సమాజంలో వారుపడుతున్న పాట్లు, దాని వెనుకున్న విషబీజాలు ఎలా పుడుతున్నాయో వివరంగా ఈ కథా రచయిత తెలిపారు. అందువల్ల నిజమైన హీరో బాధ్యత ఏ విధంగా ఉండాలో చెప్తూ దేవుళ్ళమ్మను పక్కన పెట్టుకొని హీరో సిద్దార్థ సత్యవాక్యాలను స్టేజిపై చెప్తాడు. అతను సినిమాలలో చూపించిన విధంగానే నిజజీవితంలో నిజమైన హీరో అనిపించుకుంటాడు.

3.1.13.5. అమ్మానాకు పెళ్ళి చెయ్యవూ..... :

ప్రతి వైకల్యానికి ఏదో ఒక కారణం ఉండే ఉంటుంది. అటువంటి వాటిలో ఒకటి మానసిక వైకల్యం,(మెంటల్ డిజార్డర్) లేట్ మేరేజేస్ అండ్ లేట్ డెలివరీస్ క్రియోటివ్ సో మెని ప్రోబ్లమ్స్ అని తెలుపుతూ సాయిలక్ష్మీ రాసిన కథ ఇది.

జోగుబాబు, బృంద భార్యాభర్తలు. వీళ్ళకు ఒక అమ్మాయి పుడుతుంది. బృందకు ఆరోగ్యం బాగోలేదని, తన కూతురు జయనికి పాలు ఇవ్వకూడదని జోగుబాబు తల్లికి దూరంగా ఉంచి ఆ పాపను పెంచుతాడు. ఆ పాప చిన్నప్పటి నుంచి అతిగా అల్లరి చేయడం, చదువులో వెనుక ఉండటం, అందరిని కొట్టడం చేస్తుంది. ఈమె లోకజ్ఞానం లేకుండా ఉంటుంది. దీనంతటికి కారణం మాతృప్రేమ దొరకక, తల్లిపాలు లభించక మతిస్థిమితం లేనిదానిగా తయారవుతుంది. ఆమెకు 22 ఏళ్ళు వచ్చాక అమ్మానాకు పెళ్లి చెయ్యవూ అని అడుగుతుంది. జోగుబాబు కూతురు జయని తన ఇంటిదగ్గర పనిచేసే శాంతమ్మ, బైద్యం కొడుకు ధర్మకు ఇచ్చి పెళ్లిచేస్తాడు. జోగుబాబు తన కూతురు జయకి గర్భధారణ లేకుండా చేయిస్తాడు. ఆమెకు పిల్లలను కనడానికి వీలులేకుండా పోతుంది. ఈ విషయం జయ తల్లిదండ్రులు ధర్మకు చెప్పకుండా పెళ్లిచేస్తారు. పైగా జోగుబాబు వీరిద్దరినే దూరంగా వెళ్ళిపొమ్మంటాడు. అలాగే ధర్మ, జయనిలు అమెరికా వెళ్ళిపోతారు. అయిదేళ్ళ తర్వాత బృంద, జోగుబాబులు అమెరికా వెళ్తారు. ధర్మ అమ్మాయి గ్రేస్, అబ్బాయి పీటర్‌ను పరిచయం చేస్తాడు. ఇంటికి వెళ్ళి అందరు భోజనం చేస్తారు. ధర్మ "జయని చక్కని పనిమంతురాలయింది" అంటాడు. జోగుబాబు అవునోయ్ ధర్మా! నువ్వు చక్కని శిక్షణ ఇచ్చావు అంటాడు. మీకు ఇంకో విషయం తెలుసా జయని ఓల్డ్ ఏజ్ హోంలో ఉద్యోగం చేస్తుంది అంటాడు. అంతేకాక ఈ పిల్లలు జయనికి తోడుగా ఉంటారని చెప్తాడు. ఈ మాటలు విన్న జోగుబాబు జయని రక్తంచూసి బెదిరిపోయి హంగామా చేస్తుంటే, విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతుంటే డాక్టరును సంప్రదించి దాని గర్భసంచిని తీయించాం మమ్మల్ని క్షమించమని అడిగి, ఇంకో పెళ్ళి చేసుకోమని సలహా ఇస్తాడు. అది విన్న ధర్మ"పాపపుణ్యాలు బేరిజు వద్దు ఒకోసారి పరిస్థితులే మన కర్మకు దారితీస్తాయి. జయనిలోని భగవంతుడు నన్ను సదా కాపాడుతుంటాడు. ఇంకో పెళ్లి చేసుకోని నేను జయని అన్యాయం చెయ్యలేను. నేను ఎల్లలు లేని ప్రేమతో ఈ కుటుంబ సేవ, రక్షణా చేస్తేచాలు"[32] అని చెప్తాడు. జోగుబాబు ఆనంద భాష్పాలు రాల్చి తోటి మనుష్యులలో దైవత్వం చూడగలిగిన మనిషి దేవుడుతో సమానం అంటాడు. బృంద తను అనుకున్నవే కాకుండా సేవ, రక్షణా కూడా అనుకుంటుంది. జయని పిల్లలతో కేరింత కొట్టడంతో కథ ముగుస్తుంది.

ఇది స్వార్థపూరితమైన ఒక తండ్రి మానసిక కథ. తను పెంచి పెద్దచేసిన తన కూతురు మానసిక వికలాంగురాలిని ఒక అమాయకుడికి ఇచ్చి పెళ్లి చేసిన సంఘటనతో రాసారు. తర్వాత నిజం చెప్పి ఇంకో పెళ్లి చేసుకోమన్నా అంగీకరించకుండా జయను మార్చుకొని ఆమెతోనే నివసించడమనేది గొప్పవిషయం. ఇలాంటి వారు దైవంతో సమానమని రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.13.6. గమ్యంలేని ప్రయాణం:

జీవిత ప్రయాణంలో ఎన్నో పాత్రలుగా మనిషి మారడంలో తప్పులేదని చెప్పుతూ నిర్మలాదిత్యం రాసిన కథ ఇది.

గోపాలరావు డాక్టర్, వాసుదేవశాస్త్రి పూజారి, వీరిద్దరూ స్నేహితులవుతారు. గోపాలరావు తర్వాత బాగా సంపాదించి ఒక ఊరిలో గుడికట్టించి అందులో వాసుదేవశాస్త్రిని పూజారిగా నియమిస్తాడు. అక్కడ జీతంతోపాటు అందరి ఆదరణ అతనికి బాగా లభిస్తుంది. డాక్టర్ గోపాలరావు, శాస్త్రికి మంచి సంబంధం చూసి లక్ష్మీనిచ్చి వివాహం చేస్తాడు. పూజారిగా కొంతకాలం గడిపి అన్ని సౌకర్యాలు ఉన్నా వెళ్ళిపోవడానికి నిశ్చయించుకొని గోపాల్‌తో చెప్తాడు, తనూ అంగీకరిస్తాడు. పూజారి తన భార్యను బాగా చదివించి ఉద్యోగం వేయిస్తాడు. పూజారితనం వదిలి విలాసవంతమైన జీవితాన్ని కోరుకొని వాసుదేవశాస్త్రి వెళ్ళిపోతాడు. తర్వాత డాక్టర్ గోపాలరావు కారులో తిరుగుతూ జీవితాన్ని సుఖంగా గడిపినగాని ఆ జీవితం సంతృప్తిగా అనిపించదు. తన భార్య పిల్లలను వదిలిపెట్టి తనకు ఉన్న సౌకర్యవంతమైన జీవితాన్ని కాదనుకొని, గిరిజన ప్రాంతానికి వెళ్ళిపోయి వారికి వైద్యసేవలు అందించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేయడంతో కథ ముగుస్తుంది.

అమెరికాలో నిత్య జీవితాన్ని సులభగ్రాహ్యం చేసిన రచనా విధానం ప్రశంసనీయం, సంఘర్షణ, సంతృప్తి, అవసరం, దురాశలను అవగాహనతో విశ్లేషించిన తీరు అపూర్వం, పాత్రచిత్రణ మనోవిశ్లేషణ–వాస్తవాల్ని ప్రతిబింబించే కథ.

3.1.14. మనస్తత్వానికి సంబంధించిన కథలు:

సమాజంలో పలురకాల వ్యక్తులు విభిన్నమైన మనస్తత్వం కలిగి ఉంటారు. వారివారి మనస్తత్వాల ప్రకారం వారి ప్రవర్తన ఆధారపడి ఉంటుంది. మనుషుల మధ్య అనేక అపోహలు, అవగాహనలు, అపార్థాలు, అనర్థాలు, బాధలు, సంతోషాలు, అసూయా ద్వేషాలు, ఇష్టాయిష్టాలు, ఆగ్రహానుగ్రహాలు ఇలాంటివి ఎన్నో అనునిత్యం మనం చూస్తుంటాం. ఒకరివల్ల ఇంకొకరు బాధపడటమో, సంతోషపడటమో, అశాంతికి లోనవటమో జరుగుతూ ఉంటుంది. అలాంటి వారు మానసికంగా కృంగి పోతుంటారు. దాని ద్వారా శారీరక అనారోగ్యాలు తెచ్చుకుంటూ

ఎన్నో నష్టాలు అనుభవిస్తుంటారు. ఇలా అనేక రకాల వ్యక్తులను సమాజంలో చూస్తుంటాం. సమాజంలో మనుషుల మధ్య ఎన్నో సంబంధాలుంటాయి. వారి ప్రవర్తనలు, మనస్తత్వాలు తెలుపుతూ, రకరకాల మనుషుల మనస్తత్వాల గురించి అమెరికా తెలుగు కథల్లో అక్కడి కథా రచయితలు పాత్రల ద్వారా మనస్తత్వ ప్రభావ, పరిణామాలను విశ్లేషించారు.

3.1.14.1. భయం:

ఉత్తర ధృవంలో ఏకాంతంగా గడపాలని బయలుదేరిన వ్యక్తి అక్కడ కొంత కాలం ఉంటాడు. అక్కడ కలిగిన అనుభూతులు, స్పందనలే ఈ భయం కథ. ఇది మనస్తత్వానికి సంబంధించినది. అలస్కాలో ఫెయిర్‌బేంక్స్‌కి ఉత్తరంగా – ఉత్తర ధృవ చక్రానికి ఒక్కరవ దక్షిణంగా–చుట్టుతా కనుచూపు మేర మంచుతో కప్పబడ్డ ప్రదేశంలో ఒక దొంగ ఇంట్లో జీవరాశికి దూరంగా ఒంటరిగా రెండు మూడు నెలలు గడిపిన వ్యక్తి– గతానుభవాలనూ, ఊహలనూ–మనసు చేసే చప్పుళ్ళను స్పష్టంగా వింటాడు. ఒక రోజు దొంగ ఇంటిని బయట్నించి గోకుతున్న శబ్దం విని ధృవ ప్రాంతాల్లో ఉండే ఎలుగొడ్డుగా ఊహించుకుని భీతావహుడౌతాడు. అప్పటి అతడి మానసిక స్థితే ఈ కథ.

సమాజాన్ని సంప్రదాయంలో నలుగురితోపాటు అనుసరించలేనప్పుడూ, సాటి మనిషిని మనిషిగా ప్రేమించలేనప్పుడు, మనిషి పదిమందిలో ఉన్నా ఒంటరి ఔతాడు. ఆ ఒంటరితనం భ్రమలకు లోనుచేస్తుందని, ఆ భ్రమల్లోంచి పుట్టేది భయమొక్కటేనని హెచ్చరించడానికి సంఘజీవియైన మనిషి కావాలని తన్నుతాను ఒంటరి చేసుకున్న విశేషాన్ని ఎన్నుకున్నాడు రచయిత. అది కల్పన కాకుండా స్వానుభవం కావడం ఈ కథ ప్రత్యేకత. ఆసక్తి కరమైన వైజ్ఞానిక విశేషాలతో పాటు అపూర్వమైన మానసిక విశ్లేషణను కథగా మలచడంలో రచయిత చూపిన ప్రతిభ ప్రశంసనీయం ముగింపులోని అస్పష్టత కథకు అందాన్నిచ్చింది విశిష్టమూ, విలక్షణమైన ప్రక్రియగా చెప్పుకోదగ్గది ఈ కథ.

3.1.15. వర్ణ వైషమ్యం కథలు:

వర్ణం అనే పదానికి రంగు అని అర్థం. రంగు విభేదాల కారణం చేతనే భారతదేశంలోనే కాక అమెరికాలో కూడా వర్ణవైషమ్యం కనిపిస్తుంది. ఈ వర్ణవిభేదాలే సాంఘిక విభేదాలకు కారణాలయ్యాయి. అమెరికాలో తెలుపు, నలుపు లాంటి భేదాలున్నాయి. తల్లిదండ్రులు అక్కడకు వెళ్ళి నివసిస్తున్నప్పటికి తెలుగువారు వేరే వర్ణం వాడిని పెళ్లి చేసుకోవడానికి ఇష్టపడరు. కాని ఇప్పటి యువతరం మాత్రం దానికి విలువ నివ్వక విభిన్న సంస్కృతులలో పెరిగిన కారణంగా కుల, మత, వర్గ, వేశ, భాష, రంగులను పాటించకుండా మనిషి మనిషికి

విలువనిచ్చే వాడిని వివాహం చేసుకుంటే తప్పులేదని, అదే సనాతన ధర్మమని కూడా తెలుపుతున్నారు. అమెరికా తెలుగు కథలు మాత్రం జాతి వివక్షతను తేటతెల్లం చేస్తున్నాయి. పెత్తందార్లుగా తెల్లవారు, వారికి సేవలు చేస్తూ నల్లవారు ఉండడం అనేది అక్కడి సమాజపు జాతివివక్షతకు నిదర్శనంగా కనిపిస్తుంది. అంతేకాక భారతదేశంలో అగ్రకులం వాడు తక్కువకులం వాడిని ఎంతో హీనంగా చూస్తాడు. అలాగే ఈ అగ్రకులాల వారే అమెరికాకు వెళ్ళి ఆ దేశం వారికి జాతివివక్ష వల్ల అంటరాని వారౌతున్నారు. భిన్నమైన సంస్కృతి దృక్పథాలతో ఉన్న అమెరికన్ సొసైటీలో పిల్లలను పెంచడంలో చాలామందికి సమస్యలు ఎదురౌతున్నాయి. అలాంటి జాత్యహంకారపు సమాజంలో పెరుగుతున్న అక్కడి పిల్లల వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో తల్లిదండ్రులు పోషించవలసిన ఆవశ్యకతను గురించి అమెరికా తెలుగు కథలు తెలుపుతున్నాయి. వర్ణవ్యవస్థలో పడి ఆడ, మగ, నలుపు, తెలుపులాంటి విషయాల్లో పడి అందరూ కొట్టుకుంటూ ఉన్నారని, వాటిని పాటించవద్దని చూచాయగా ఈ కథల్లో అమెరికా రచయితలు తెలియజేశారు.

3.1.15.1. వంచన:

"వంచన" కథలో ఇండియాలో డాక్టరు చదివిన చందన, విక్రమ్ ప్రేమించుకుంటారు. కాని డబ్బుకాశపడి విక్రమ్ అమెరికాలోని ఐశ్వర్యవంతులైన తెలుగు కుటుంబానికి చెందిన మరో యువతిని వివాహం చేసుకుంటాడు. దీనితో హతాశురాలైన చందన ఉద్యోగం కోసం తను కూడా కొంతకాలం తర్వాత అమెరికాకు వెళ్ళిపోతుంది. మొదట్లో అమెరికా అంటే ఏహ్యాభావం కలిగినా మంచివాడైన ఒక తెల్లడాక్టరుతో పరిచయమేర్పడుతుంది. వారిద్దరు ప్రేమించుకుంటారు. అది చివరకు పెళ్ళికి దారితీస్తుంది. అయితే ఇందులో భిన్న సంస్కృతులలో పెరిగిన వారి మధ్య ఎలాంటి సంబంధాలు ఏర్పడుతున్నాయో తెలుసుకోవచ్చు. భిన్నమైన విలువల మధ్య ఉండే వైరుధ్యాలు ఎలావుంటాయో కూడా మనకు తెలుస్తాయి. స్టీవ్ ప్రవర్తన, పర్సనాలిటీ, జీవితపు విలువలు ఆమె మనస్సులో చోటు చేసుకున్నాయి. చందన ఓ మధ్య తరగతి కుటుంబానికి చెందినదయినా భేదాభిప్రాయాలు చూపించకుండా, ఆమె కుటుంబాన్ని చులకనగా చూడకుండా ఆప్యాయంగా పలకరించే స్టీవ్‌ని, మనిషి మనిషికి విలువనిచ్చే వ్యక్తిని పెళ్ళిచేసుకోవడంలో తప్పులేదని అనుకుంటుంది. పైగా ఏదో మతంకాని మతం, తనదో దేశం, నాదోగడ్డ, భాషభేదం, రంగువేరు అని చందన స్టీవ్‌ని పెళ్ళిచేసుకోకుండా, నేను హిందూస్త్రీని నా భర్త కులగోత్రం నా కులగోత్రం ఒకటే వుండాలని గిరిగీసుకుంటే అది ఆత్మవంచనేనని ఆలోచించి తన మనస్సును పదేపదే హెచ్చరించుకుంటుంది. భార్యాభర్తలంటే ప్రేమ, అనురాగం మాత్రమే. అదే సనాతన హిందూధర్మమని తాతయ్య చెప్పింది గుర్తు తెచ్చుకుంటుంది. చివరకి స్టీవ్‌ని పెళ్ళి చేసుకుంటుంది.

ఈ కథ ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంతో కలిసిపోవడానికి వారికి ఉండాల్సిన అర్హతలు వారిద్దరి మధ్యనున్న ప్రేమానురాగాలు అవగాహనలే తప్ప, జాతి–కుల–మతాలు అడ్డుకావని తెలియజేస్తుంది. మనిషిని మనిషి వంచన చేసుకోవచ్చేమో గాని ఆత్మవంచన చేసుకోరాదు. అలాగే అమెరికాలోని జాతి వివక్షతను ఈ కథ తేటతెల్లం చేస్తుంది. చందన ఎయిర్ పోర్ట్ లోను, క్యాంటీన్లలోను ఎదురైన అనుభవాలే ఇందుకు నిదర్శనాలు. అక్కడి సమాజపు జాతివివక్షతకు నిదర్శనం ఈ కథ.

3.1.15.2. దంత వేదాతం:

కాకినాడలో చాంగ్ అనే డాక్టర్ విదేశాల నుంచి వచ్చి దంతవైద్యం చేస్తున్నాడు. అతనే మన తెలుగును పొగుడుతూ "దేశభాషలందు తెలుగులెస్సని" చెప్తున్నారు. ఒకరోజు రచయిత చిన్న చాంగ్ దగ్గరకు దంతవైద్యకోసం వెళాతాడు. అమెరికాలో చిన్న చాంగ్ రచయితకు పరిచయమవుతాడు. వారిద్దరు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకుంటారు. మన చైనా తెలుగువాడు మన సంస్కృతి కార్యక్రమాలకు ఎప్పుడూ ఎందుకు రాలేదని అనుకుంటాడు రచయిత. అలాగే రచయిత మన సంస్కృతి కార్యక్రమాలకు మన బేమర్లు, రెడ్లు, చౌదర్లు మిగిలిన వాళ్ళురావడం లేదని బాధను వ్యక్తీకరిస్తాడు. అంతేకాక చాంగులూ, మాత్యుసులు, మహామ్మదాలీలు ఎందుకొస్తారులేననే అనుకుంటాడు. వీరే రానప్పుడు ఈ దంతవైద్యులు మాత్రం ఎందుకొస్తారులేనని రచయిత అనుకోవడంతో కథ ముగుస్తుంది.

అమెరికాలో సాంస్కృతిక కార్యక్రమాలకు ఇప్పుడు కులాలకు సంబంధించి సంఘాలు ఏర్పడ్డాయి, మతానికి సంబంధించి సంఘాలు ఏర్పడ్డాయని వంగూరి అమెరికాలో ఉన్న విభజనల వల్ల కొంచెం బాధతో రాసినట్టు అనిపిస్తుంది. అంతేకాక అమెరికాలో సాంస్కృతిక కార్యక్రమాలకు రావడానికి కూడా మన తెలుగువారు చాలా ఇబ్బందులు పడుతున్నారని హెచ్చరిస్తూ ఈ కథను రాశారు.

3.1.15.3. తూర్పు - పడమర:

రాజు ఒక పెద్దవ్యక్తి, అతని కూతురు గీత. ఆమె అమెరికా అబ్బాయి జఫ్‌ను ప్రేమిస్తుంది. ఇదివిన్న కన్నతండ్రి రాజు అటు మన కులంకాదు, మతంకాదు, దేశంకాదు ఏదీకాకుండా ఆ తెల్లవాడిని ఎలా ప్రేమించిందని బాధపడతాడు. కానీ తెల్లజాతి అహంకారంతో జఫ్ తల్లిదండ్రులు ఈ పెళ్ళికి ఒప్పుకోరు. అంతేకాక రాజు కుటుంబాన్ని వారు అంటరానిదిగా చూస్తున్నారని తెలిసుకొని నిర్ఘాంతపోతాడు. వెంటనే రాజుకు భారతదేశంలో జరిగిన సంఘటన కళ్ళముందు నిలుస్తుంది. ఇండియాలో అగ్రకులానికి చెందిన రాజు అన్నయ్య గోపి ఒక మాలపిల్లను ప్రేమిస్తే గుడిసెకు నిప్పంటించి "ఏకేసు లేకుండా మునసుబూ, కరణమూ,

పోలీసులు అంటరానివాళ్ళు, అగ్రకులాలవాళ్ళలో వియ్యం పొందాలని ఆశపడితే మరిదేవుడు వూరుకుంటాడా” అని భూస్వాములు ఇలా మభ్యపెట్టి కేసుల్లేకుండా చేసేశారు. వారి అగ్రకుల అహంకారానికి దళిత యువతి బలైపోతుంది. అది గుర్తుకువచ్చి రాజు పశ్చాత్తాప పడతాడు. అమెరికాలో క్రూక్లక్స్ క్లాక్ అనే తెల్లజాతి దురహంకార సంస్థ ఆ దేశంలోని నల్లవారిని, తెల్లవారు ఎంతటి తక్కువగా చూస్తారో ఈ కథలో తెలుస్తుంది. అమెరికాలోనే కాక అంటరానితనమనేది మన ఇండియాలో కూడా బాగా వుంది. ఇందులో మార్పురావాలి. మన వర్ణవ్యవస్థ నశించాలని అగ్రకులాల దోపిడిరాజ్యం పోవాలని, అగ్రకులాలవారు దళితులపై ఉన్న ఆ అంటరానితనం తొలగించాలని రచయిత ఈ కథ ద్వారా మనకు తెలియజేశారు.

తూర్పు పడమరలో వర్ణవ్యవస్థ, మతాల ప్రాతిపదికగా సంఘంలో కట్టుబాట్ల ప్రసక్తి ఉంది. మనదేశంలో ఒక అగ్రకులం వాడు తక్కువకులం వారితో వియ్యమొందకూడదు. అలాంటి ఈ అగ్రకులాల వారే అమెరికాకు వెళ్ళి ఆ దేశం వారికి అంటరానివారౌతున్నారని ఈ కథ తెలుపుతుంది.

3.1.15.4. తుపాకి:

అమెరికాలో పిల్లలపై తుపాకి సంస్కృతుల ప్రభావం ఏ విధంగా ఉంటుందో ఈ కథలో తెలిపారు. అమెరికాలో వర్ణవైషమ్యాన్ని మన కళ్ళముందుంచారు రచయిత. ఫిఫ్త్‌గ్రేడ్ చదువుతున్న కిరణ్, తన తల్లిదండ్రులైన శంకర్ – రాజ్యలక్ష్మిలను తుపాకి కొనివ్వమని అడుగుతుంటాడు. తమ కొడుకు అడిగేది నిజమైన తుపాకీ అని తెలుసుకున్న తల్లిదండ్రులు నిర్ఘాంతపోతారు. తన స్నేహితులైన బ్రయన్, జిమ్మీ వాళ్ళింట్లో ఉన్నట్టుగానే తమ ఇంట్లో కూడా తుపాకీ ఉండాలనీ కిరణ్ కోరిక. ఆ తుపాకీతోనే తాను షూటింగ్ ప్రాక్టీస్ చేసి బ్రయన్ తండ్రిలాగా తానుకూడా గొప్ప వేటగానిగా పేరు పొందాలని కిరణ్ పసిహృదయం కోరుకుంటూ ఉంటుంది. కిరణ్ మనసులోని మాట తెలుసుకున్న శంకర్ దంపతులు ఆశ్చర్యపోతారు. బ్రయన్, జిమ్మీల స్నేహప్రభావం కిరణ్‌ను ప్రభావితం చేస్తుందని గ్రహించిన శంకర్ దంపతులు తమ కుమారుడి పసి హృదయానికి అర్థమయ్యేలా చెప్పడానికి ప్రయత్నిస్తుంటారు. తండ్రి చెప్పిన మాటల్లోని వాస్తవాన్ని గ్రహించిన కిరణ్, నల్లజాతీయుడైన మాథ్యూస్‌తో స్నేహం చేయడం ప్రారంభిస్తాడు. బ్రయన్, జిమ్మీలకు కిరణ్, నల్లవాడైనా మాథ్యూస్‌తో స్నేహం చేయడం ఏ మాత్రం నచ్చేది కాదు. మార్టిన్ లూథర్ కింగ్ దేని, పురస్కరించుకొని స్కూలువారు నిర్వహించే ఉత్సవంలో ఉన్న పిల్లలపై జిమ్మి తీసుకొచ్చిన తుపాకితో విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతాడు. ఆ కాల్పులలో అదృష్టవశాత్తు కిరణ్ తప్పించుకున్నప్పటికీ మాథ్యూ శరీరంలోకి మూడు తూటాలు దూరిపోతాయి. ఆ రోజు హాస్పటల్‌లో డ్యూటీలో ఉన్న శంకరమే మాథ్యూకి ఆపరేషన్ చేసి తూటాలు తీసివేస్తాడు. ఇంటివద్ద కిరణ్ పరిస్థితి ఎలా

ఉందో తెలియక కంగారు పడుతూ ఇంటికి వెళ్ళిన శంకరాన్ని హత్తుకొని భోరుమని ఏడుస్తూ కిరణ్ స్పృహతప్పి పడిపోతాడు. కిరణ్‌కు నిద్దుర పట్టడానికి ఇంజక్షన్ ఇచ్చిన శంకరంతో కిరణ్ మత్తులో నాన్నా నాకు తుపాకీ వద్దు అని అనడంతో కథ ముగుస్తుంది. తుపాకి కావాలి అని ఎత్తుకున్న అంశంతో కథ ప్రారంభించి, అదే అంశంతో తుపాకి వద్దు అని కథను ముగించడంతో పేరుకు తగ్గ సార్థక్యాన్ని పొందింది ఈ కథ.

భిన్నమైన సంస్కృతి దృక్పథాలతో ఉన్న అమెరికన్ సొసైటీలో పిల్లలను పెంచడంలో చాలామందికి సమస్యలు ఎదురౌతున్నాయి. భిన్న సంస్కృతుల పట్ల పిల్లలు ఎదుర్కొన్న సమస్య చాలా చక్కగా వివరించారు. జాత్యహంకారపు సమాజంలో పెరుగుతున్న అక్కడి పిల్లల వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో తల్లిదండ్రుల పోషించవలసిన పాత్రను కూడా నారాయణస్వామి ఈ కథలో తెలిపారు.

3.1.16. కల్చర్ షాక్ కథలు :

మొదటి తరం అమెరికా తెలుగు కథల్లో ముఖ్యంగా కనిపించేవి కల్చర్‌షాక్ కథలు. అలవాటైన విషయాలు కొత్తగా ఉండటంతోను, కొత్తవిషయాలు సరిగ్గా అర్థం కాకపోవడంతోను వచ్చే ఇబ్బందులు

ఈ కథల్లో కనిపిస్తాయి. వీటిలో చర్చలు సమర్థవంతంగానూ, తార్కికంగాను ఉన్నాయి. అయితే వీరు వాడిన mind freeze అన్న పదం చాలా గొప్పగా ఉంది. సంస్కృతి, సంప్రదాయాలను వేదిక మీదకు తెచ్చేవారిలో ఎక్కువమంది ఈ mind freeze కి గురౌతున్న వాళ్ళే. ఇలాంటి వారి సంఖ్య తెలుగునాటనే తక్కువేం కానప్పుడు ప్రవాసాంధ్రులు విదేశాంధ్రులు గురించి వేరే చెప్పక్కరలేదు.

అమెరికా తెలుగు వాళ్ళ అబ్బాయిలు, అమ్మాయిలు ఎవర్ని పెళ్ళి చేసుకుంటారో నన్న భయం మొదటి తరం తల్లిదండ్రులలో ఉంది. ఆ కల్చర్‌షాక్‌కి పెద్దవాళ్ళు ఎలా సన్నద్ధులవ్వాలని తెలుపుతూ అమెరికా తెలుగు కథలు వచ్చాయి.

3.1.16.1. సర్‌ప్రైజ్ పార్టీ:

విలువలు లేని అమెరికా సంస్కృతి పట్ల ఏహ్యాభావంతో ఉండే దశరథరామయ్య అనుభవాలను గురించి తెలుపుతూ నిర్మలాదిత్యగారు రాసిన కథ ఇది.

సాంబశివరావు దశరథరామయ్య మరణవార్త విని అదిరిపడతాడు. అమెరికా సంస్కృతిలో మమేకమవలేని దశరథ రామయ్యతో ఓ సర్‌ప్రైజ్ పార్టీలోని అనుభవాల గూర్చి గుర్తుచేసుకుంటాడు. అమెరికాలో బతుకుతున్న దశరథ రామయ్య లాంటివారు కొందరు కేవలం అక్కడికి బతుకు దెరువు కోసం మాత్రమే వెళతారు. కానీ ఆ

దేశ సంస్కృతిని ఎప్పుడూ చీదరించుకుంటూనే ఉంటుంటారు. అమెరికన్స్ ప్రవర్తన మీద ఉన్న హేళన, ఛీత్కార భావాలు నచ్చక కొన్ని ఖచ్చితమైన నిర్ణయాలతో భారతీయ విలువలకు కట్టుబడి ఉండడం చేస్తారు. ఇంకొందరు మాత్రం అలా కాదు. "చూసారాండి, ఎంత మార్పో. ఇలా మారిన వాళ్లని ఎంత మందిని చూసానో. ఇదో అంటురోగం అండి. ఏ మాత్రం మానసిక దౌర్బల్యం ఉన్నా, పుట్టినప్పటినుంచి నేర్చుకున్న విలువలన్నింటిని తారుమారు చేసేస్తుంది అని దశరథ రామయ్య మరోసారి వాపోతాడు. ఇక్కడ పుట్టిన ఎబిసిడిలనే నమ్మలేమనుకున్నా, చివరికి ఈ దేశంలో అడుగు పెట్టిన ఆరు నెలలకే ఇలా మారిపోయిన వారిని ఎలా నమ్మాలో తెలియడం లేదు"[33] అంటూ మారిన వాళ్ళను చూసి దశరథ రామయ్య లాంటివాడు ఆశ్చర్యానికి గురైయ్యాడని చెపుతూ, రోమ్‌లో రోమన్‌లానే ఉండాలనే సిద్ధాంతం సరైనదైనా మన విలువలను, మన సంస్కృతిని వదులుకోనవసరం లేదు. దశరథ రామయ్యలానే ఇండియా నుంచి వచ్చిన సంబంధాల్ని చేసుకునే నిర్ణయాలు కూడా తీసుకోవచ్చు. ఎందుకంటే మనవారి మనస్తత్వాలను అన్వేషిస్తే మన సంస్కృతి తియ్యటి ఫలాల్ని ఇస్తుందని తెలిపారు.

ఏదేమైనా ఒకే భాషగల వారిలో రెండు సంస్కృతుల పట్ల ఏర్పడిన వైరుధ్యం ఈ కథలో గమనించవచ్చు.

3.1.16.2. కలిసిరాని కాలం:

మనిషి ఉనికిని సవాలుచేసి చిన్నపిల్లల్నీ సైతం కిరాతకంగా చంపేసే మతోన్మాద ఉగ్రభూతాలను, వారి మారణకాండల ఫలితాన్ని తెలుపుతూ వేమూరి వేంకటేశ్వరరావు రాసిన కథ ఇది.

సుబ్బారావు మొదటిసారి ఇండియా వెళ్ళినప్పుడు పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల మధ్య యుద్ధం జరిగింది. రెండవసారి ఇండియా వెళ్ళినప్పుడు ఇండియాకు, పాకిస్థాన్‌కు మధ్య కార్గిల్ యుద్ధం జరిగింది. సుబ్బయ్య న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటితో సోషియాలజీ, ఏంత్రోపాలజి రంగాల్లో డాక్టరేట్ పట్టాకోసం ప్రయత్నం చేస్తాడు. ఆ ప్రయత్నంలో భాగంగా డాక్టర్ కార్పెంటర్ దినచర్య నమోదు చెయ్యడానికి, దగ్గర ఉన్న సమయంలో న్యూయార్క్ లైట్ హౌస్‌పై తాలిబన్ల విమానం దాడి జరుగుతుంది. ఆ తర్వాత అతను ఇండియాలో ఉన్నప్పుడు ముష్కరులు ముంబై తాజ్‌హోటల్‌పై దాడి చేసినప్పుడు ప్రత్యేకంగా చూస్తాడు. చివరికతడు టెర్రరిజంపై పి.హెచ్.డి చేసి తాజ్ హోటల్ ఎదురుగా ఉన్న టాటా ఇన్స్టిట్యూట్‌లోనే ఉగ్రవాదంపై ప్రసంగిస్తాడు. అయితే భారత్‌పై ఉగ్రవాద దాడుల ప్రయత్నాలు, చర్యలు వినివిని విసిగెత్తిన భారతీయులు టీ విరామంలో క్రికెట్‌మ్యాచ్ గురించి చర్చించుకున్నారు అనడంతో కథ ముగుస్తుంది.

ఉగ్రవాదం ప్రపంచాన్ని వణికించే పెనుసమస్య, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని భారతదేశం మీదకి ఉసిగొల్పడం, తదనంతర పరిణామాలు చిన్న పిల్లవాడికి కూడా పరమరొటిన్ విషయంగా మారిపోయింది. తమకేమి తెలియదనే

అమాయక ముఖం పెట్టి పాకిస్తాన్ వారు …….ఎరుగుదురు. ఇప్పుడు ఐసిస్ రూపంలో ప్రపంచాన్ని ఈ ఉగ్రవాదం వణికిస్తుంది. ఉగ్రవాదుల దుశ్చర్యల వల్ల రక్తమోడే అమాయక శరీరాలు, వారి రక్త సంబంధీకుల ఆర్తనాదాలు, ఈ రోజు ప్రపంచంలో ఏదో మూల నిత్యకృత్యంగా జరుగుతున్నాయి. మానవత్వాన్ని మతం నిర్ధాక్షణ్యంగా చంపేస్తుంది. ఈ కథలో వైట్ హౌస్‌పై దాడి జరిగినప్పటి విధ్వంసం ఆ తర్వాత జరిగిన పరిణామాలు రచయిత కళ్ళకు కట్టినట్టు వర్ణించారు.

3.1.17. సైన్సు ఫిక్షన్ కథలు:

సైన్సు కథలంటే సైన్సులో పరిచయం ఉన్నవాళ్ళు సైన్సును అవలీలగా చెప్పగలిగినవారు. వీరు అతితేలికగా సైన్సును చెప్పగలరు. సైన్సులో విస్తృతమైన పరిచయం కలిగి అవలీలగా లోతైన జ్ఞానం ఉండి కొంతకల్పన జోడించి కథలు రాయగలరు. రొబాటిక్స్ అనే ఇంజనీరింగ్ శాఖ పుట్టడానికి కారకుడు ఎసిమోవ్ లాంటి రచనలు చేయకపోయినా, సైన్సు జ్ఞానం కలిగిన రచయిత తెలుగులో వేమూరి వెంకటేశ్వరరావు. ఆయనకి పాటవం, తపన ఉన్నాయి.

అమెరికా తెలుగు కథల్లో శాస్త్రీయ విజ్ఞానం సరఫరా చేసే సదుద్దేశ్యంతో రాయబడినవైనా, మన రచయితలు కొన్ని కథలని మాత్రం సైన్సుఫిక్షన్ కేటగిరీలో చేర్చుకున్నారు. సైన్సుఫిక్షన్ కథలు రాయడం మన తెలుగు సాహిత్యంలో చాలా అరుదు. ఇతర భారతీయ భాషలలో కూడా అరుదేనని చెప్పాలి. కాని పాశ్చాత్య సాహిత్యంలో ఈ రచనలు ఎక్కువ. అది ఎంత వ్యాప్తమై ఎన్ని రకాల అవతారలెత్తిందంటే, ఇప్పుడు దాన్ని సూక్ష్మంగా నిర్వచించటానికి మహామహులైన సాహిత్య విమర్శకులే సందేహిస్తున్నారు. అలాంటి సైన్సు ఫిక్షన్ కథలను మన అమెరికా తెలుగు కథకులు అవలీలగా రాస్తున్నారు.

3.1.17.1. గుగ్గుళ్ళమ్మ గుడి:

ఇంటర్నెట్ గూగుల్ వెబ్ వల్ల ఎన్ని మేలులున్నాయో తెలియజేస్తూ అంతర్జాలంలోని శక్తిని విశదీకరిస్తూ మహేష్ శనగల రాసిన కథ ఇది.

ఫ్యాక్షనిజం నేపథ్యంలోని గ్రామం నుండి గీతమ్మ, గిరిబాబులు అమెరికాలో ఉన్న తన కొడుకు దగ్గరకెళతారు. అక్కడ గిరిజ, గీతమ్మకు గూగుల్‌ని పరిచయం చేస్తుంది. ఆకర్షితురాలైన గీతమ్మ ఇండియాలోని తన ఊళ్ళో కూడా గూగుల్‌తో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుంది. ఊళ్ళో గూగుల్‌కు గుగ్గుళ్ళమ్మ పేరుతో గుడి కట్టిస్తుంది.

అంతర్జాలంలోని శక్తి నేడు విశ్వవ్యాప్తంగా తెలుస్తుంది. పల్లెటూరులో కూడా ప్రతి ఒక్కరి మొబైల్‌లోనూ ఇప్పుడు గూగుల్ వాడకం పెరిగిపోయింది. విప్లవాత్మక మార్పులు తీసుకురావడమేగాక ఎలాంటి సమాచారాన్నైనా చిటికెలో తీసుకొస్తుంది. అంతేకాక "గ్రామంలో ఏ మూల ఏ మొగుడు తాగుడికి అలవాటు పడినా అది పెళ్ళాం బ్లాగులో రాస్తుంది. వెంటనే గ్రామస్తులందరికీ తెలుస్తుంది. గూగుల్ మీద గొల్లపల్లె –గాడిద కాం లో ఫోటోలు, వివరాలు పెట్టి ప్రపంచమంతటా చాటడం, ఈ – మెయిల్ లిస్టులో దండోరా వేయించడం ఈనాటి పద్ధతులు. ఇంతకు ముందు దేవుళ్ళకి దడవని వారు ఇప్పుడు గూగుల్‌కి జడుస్తున్నారు"[34] అని తెలుపుతూ గీతమ్మ తన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చడం నేటి గుజరాత్‌లో మనం నిజంగానే చూస్తున్నాం. అయితే ఇంటర్నెట్ వాడకం శృతిమించి, మితిమీరి నేడు సమయాన్ని దుర్వినియోగం చేసే వాటి బారిన పడడమే కాకుండా యువత గాడి తప్పుతున్నారు. కాబట్టి ఇంటర్నెట్ నుండి మంచిని అలాగే ఆదర్శంగా ఉండే వాటిని మాత్రమే తీసుకొని ముందుకెళ్తే ఖచ్చితంగా ప్రతి ఊళ్ళో గుగ్గుళ్ళమ్మ(గూగుల్) గుడి ఉంటుందని ఈ కథలో రాశారు.

3.1.17.2. దొరబాబు దూరదర్శని:

అమెరికా దేశంలో ప్రతి విషయానికి సంబంధించిన రకరకాల రోజులు పాటిస్తారు. ఇండియాలోనూ, అమెరికాలోనూ వినబడే, వేలంటేన్స్ డేలు, మదర్స్ డే, ఎర్త్ డే (Earth Day) లు, ఒమెన్స్ డేలు తప్ప మిగిలిన అనేకరోజులు ఎవరికీ పట్టవు, అలాగే మంచి అలవాట్లు పెంపొందించడం కోసం, కేవలం సరదాకోసం ఇలా రకరకాల రోజులుంటాయని తెలుసుకోరు. అలాంటి వారికి దూరదర్శన్ రహితవారం ఒకటి ఉంటుందని తెలపడానికి డాక్టర్ దారా సురేంద్ర రాసిన కథ ఇది. టి.వి చూడటం అనేది వ్యాపకంగా గాక వ్యసనంగా కలిగిన వ్యక్తి అకస్మాత్తుగా ఆ అలవాటును మానుకోవలసివస్తే, అతని అవస్థ ఎలా ఉంటుందో వ్యక్తీకరించే కథ ఇది. దొరబాబుకున్నది అబ్జర్వేషన్ పిచ్చి అంటే అన్నింటినీ తెలుసుకోవాలని రకరకాల దినాలను పాటించాలని అంటే మదర్స్ డే, ఫాదర్స్ డే, వేలంటైన్స్ డే లాంటి పాపులర్ రోజులతో పాటు రకరకాల దినోత్సవాలను, వారోత్సవాలను, మాసోత్సవాలను చేస్తుంటాడు. అలాచేస్తూ ఆ నెల పొడుగునా కాలానికి అనుగుణంగా త్రాగుతూ, తింటూ వాటి ప్రాశస్త్యాన్ని తెలుసుకుంటాడు. జూన్ నెలలో తాజా పండ్లూ, కూరగాయలు తినాలను కుంటాడు. జూలైలో ఐస్‌క్రీం మాసోత్సవం చేస్తాడు. ఇవ్వన్నీ రోజు చేసినవాడు దూరదర్శినీ రహితవారోత్సవాలు వచ్చినప్పుడు వారంరోజులు టి.వి చూడవద్దంటే విసుగుకుంటాడు. పైగా ఆ ప్రాపంచిక విషయాలు, వాతావరణం సూచనలూ, వగైరాలన్నీ తెలియకపోతే ఎలా అని వాపోతాడు. టి.వి. లో అపరాధ పరిశోధనకి సంబంధించిన షోలంటే యమఇష్టం. కథకుడు లేకపోయే సరికి దొరబాబు మాత్రం టి. వి. చూడకుండా ఉండలేక పిచ్చివాడిలా

తయారౌతాడు. సినిమాలను రాత్రులు మేలుకుని చూడడంవల్ల తన ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది, తోటకూర కాడలా వాలిపోయాడు అని రచయిత ఈ కథలో తెలిపారు.

టి.వి. కి అలవాటుపడి, నిద్రాహారాలు మాని ఆరోగ్యం చెడగొట్టుకున్న వ్యక్తి గురించి, దూరదర్శన్‌లో వచ్చే ప్రతి కార్యక్రమం చూసి తను చెడిపోయిన తీరును గురించి రచయిత ఈ కథలో తెలిపారు.

సహజంగా ప్రతి ఒక్కరికి ఏవో అలవాట్లు ఉంటాయి. అయితే ఆ అలవాట్లను ఒక్కసారిగా మానుకుంటే ఆ పరిణామాలు ఏ విధంగా ఉంటాయో హాస్యాన్ని జోడించి చెప్పిన కథ ఇది. అమెరికా సమాజంలోని దినోత్సవాల, వారోత్సవాల, మాసోత్సవాల ప్రత్యేకతలను ఈ కథ పాఠకుల ముందుంచింది.

3.1.17.3. మచ్చ:

ప్లాస్టిక్ సర్జరీ చేయించు కున్న మొహాలు చూసినప్పుడు కలిగిన ఆలోచనతో ఈ కథ రాశారు. సక్రమంగా సైన్సుని వాడుకుంటే అద్భుతాలు, సత్ఫలితాలు ఇస్తాయని కానీ అదే సైన్సుని అడ్డదారిలో వాడితే దాన్నుండి ఉద్భవించే ఫలితాలు తీవ్రంగా ఉంటాయని తెలుపుతూ కన్నెగంటి చంద్ర రాసిన కథ ఇది.

జీన్ మోడిఫికేషన్ అనే ప్రక్రియలో తల్లిదండ్రుల నుండి స్పెర్మ్‌ఎగ్ తీసుకుని అందమైన ముఖ కవళికలతో కొలతలతో చేయబడి, మేకప్ అవసరమే లేనంత అందంగా డిజైన్ చేయిస్తారు. అలా ఏర్పడిన ఒకపాప తనలాగే ఏర్పడిన, తనలాంటి ముఖాలే కలిగిన పాపల్ని చూసి తను ఐడెంటిటీ కోసం మచ్చ పెట్టుకుంటుంది. తర్వాత తను రెండవ మచ్చ పెట్టుకుంటుంది. డాక్టర్లు జీన్ మోడిఫికేషన్ ద్వారా జరుగుతున్న ఈ చర్య గమనించి పుడుతున్న పాపలకు ఆ ముఖంలో చిన్న లోటుని అంటే ముక్కు పొట్టిగా, లేక పొడుగ్గా, పెదాలు కొంచెం సన్నగా, కళ్ళుకొంచెం చిన్నగా చేయాలనుకున్న ఆ తల్లిదండ్రులు ఒప్పుకోవడంలేదు. అందరికీ కొంచెం తేడాగా ఉన్న బేబీని డిజైన్ చేస్తున్నప్పుడు మాకు ఫర్‌ఫెక్ట్‌గా ఉన్న బేబిని తయారు చెయ్యమని అడుగుతున్నారు. అంతేకాక ఎంత డబ్బయినా ఫర్వలేదంటూ అడగడుగుతున్నరనడంతో కథ ముగుస్తుంది.

సైన్సు మానవాళిని రక్షించడానికి, శాస్త్రీయ అవగాహన పెంచడానికి ఉపయోగపడుతుంది. కానీ అదే సైన్సు మనిషి తన స్వార్థం కోసం ఉపయోగించుకున్నప్పుడు అసలు సమస్య మొదలవుతుంది. ఆ చర్య వికృత రూపందాల్చి మానవాళిని సమూలంగా నాశనం చేయగల శక్తిగలది. జీన్స్ మోడిఫికేషన్ వల్ల అచ్చు ఒకేలా పుట్టిన పాప ఐడెంటిటీ క్రైసిస్‌ను ఎదుర్కొటుంది. అలాంటి వారు వాళ్ళ ముఖాల్ని శారీరక హింసకి గురిచేసి మార్చుకుంటున్నారు. ఇలాంటప్పుడే పిల్లల్లో మానసిక సమస్యలు మొదలవుతున్నాయి. సైన్సు హద్దుల్ని నిర్ణయిస్తూ రచయిత భావితరాలను దృష్టిలో పెట్టుకుని రాసిన కథ ఇది. మనం దేన్ని అందంగా పరిగణిస్తాం? అందానికి

నిర్వచనం కాలం, జాతీ, సంస్కృతులను బట్టి మారుతూ ఉంది. కానీ ఇప్పుడు రకరకాల మాధ్యమాల వల్ల సౌందర్యానికి ప్రమాణాలు సార్వజనీకరణమవుతున్నాయి. ఇప్పుడు మన ఇష్టాయిష్టాలతో పనిలేకుండా ఇప్పుడు అందమంటే కనీసం తెల్లగా, సన్నగా, పొడుగ్గా ఉండాలన్న విషయం అందరికీ తెలుసు. భవిష్యత్తులో మన మొహాలు ఎలా ఉంటే అందంగా ఉంటాయన్నది కూడా మనమీద రుద్దబడుతుందా? అసలు పరిపూర్ణమైన సౌందర్యమనేది ఉందా? జన్యుకణ పరిశోధనలు మనం కోరుకున్న రీతిలో పిల్లల్ని కనగలిగే సదుపాయం కలగజేస్తే ఏమవుతుంది?

ఒకవైపు సౌందర్యాన్ని సాధించడానికే పడే పాట్లలో ఆత్మహింస ఎక్కువవుతూ ఉంది. పైపై పూతలూ, మెరుగులూ వదిలేసినా రెండంగుళాల పొడవు కోసం అంత హానికరంగా పైకి కనపడని ఎత్తు మడమల చెప్పులనుంచి కాలి ఎముకలు కోసి నెలల తరబడి సాగదీసే ప్రక్రియ దాకా భరిస్తూనే ఉన్నారు. విఫలమైన శస్త్రచికిత్సల వికృతఫలితాలకు చెందిన వార్తలూ చూస్తూనే ఉన్నాం. మనం అందంగా కనపడాలని ఎందుకనుకుంటాం, అంత విపరీత కష్టనష్టాలకు ఓరుస్తూ కూడా అందానికి అంత విలువ ఎందుకిస్తున్నాం? పరిపూర్ణమైన సౌందర్యం సాధ్యపడితే, అది సిద్ధిస్తే సంతృప్తి కలుగుతుందా? దేన్నయినా మరొకరు చేశారంటే గుడ్డిగా దాన్ని అనుకరించడమూ, మళ్ళీ అందులో పోటీ పడటమూ మామూలే కదా. ఇదొక వైరుధ్యం – మనం అందరిలా ఉండాలనుకుంటాం, మళ్ళీ అందరిలా కాకుండా ప్రత్యేకంగా ఉండాలని తపన పడతాం. ఇక మిగతా వారందరూ ఆ ప్రత్యేకత కోసం ఎగబడటం. ఇదొక ఎడతెగని జాలిగొలిపే, బాధ కలిగించే వ్యవహారం. అందం అనేది ప్రత్యేకంగా గుర్తించబడటానికున్న దారుల్లో ఒకటేనా? ఏకైక వ్యక్తులమని ప్రదర్శించుకోవడానికి ఇంత కష్టపడవలసిన పనేమిటి? ముందే సృష్టిలో ప్రతీవ్యక్తీ ఏకైక వ్యక్తే కదా! ప్రశిస్తూ ఈ కథను వివరించారు.

3.1.17.4. అక్షరం పరమం పదం:

ఆధునిక యుగంలోని పురోగమనాన్ని విమర్శిస్తూ భారతీయ సంస్కృతిలోని స్థిరత్వాన్ని కోరుకుంటూ అక్షరాన్ని ఆధునికరించవద్దంటూ నిడదవోలు మాలతి రాసిన కథ ఇది.

ఓ తెలుగు నేర్చిన అమెరికన్, భారతీయ భాషల్లోని సాహిత్యాన్ని డిజిటలైజ్ చేసి, సర్వాంగ సుందరంగా ఫార్మాటింగ్ చేసి శాశ్వతంగా పదిలపరచాలనుకుంటాడు. అతని దగ్గర చేరిన మన రచయితలకు తలాతోకల్లేని వాక్యాలు, ముద్రారాక్షసాలు కలిగిన ఒక తెలుగు పుస్తకాన్నిచ్చి టైపు చేయమంటాడు. అచ్చుతప్పులున్నాయన్నందుకు నీ పని నువ్వుచెయ్యి, తప్పులు పట్టవద్దని హెచ్చరిస్తాడు. అప్పుడు రచయితకు కూరగాయలమ్మే సంద్రాలు

చెప్పిన భగవద్గీతలోని వాక్యాలు గుర్తుకొస్తాయి. "మన డ్యూటీ మనం చేసుకుంటూ పోవాలని ఆపైన దేవుడు చూసుకుంటాడని" రోజు రోజుకి మారుతున్న కొత్తకొత్త గాడ్జెట్లు, ఫాంట్‌ల పట్ల రచయిత్రి విముఖత కనబరుస్తారు.

పురోగమనం పేరుతో మనిషి చేసే కొన్ని చర్యలు మానవాళికి ఏ మాత్రం ఉపయోగపడవు, కొత్త ఫీచర్స్ అంటూ మార్కెట్లో దిగిన సెల్ ఫోన్‌లను వేలం వెర్రిగా వాడుతున్నారు. కానీ యువత సంపదను నిర్వీర్యం చేస్తున్నారుకాని ఇంకో ఉపయోగం లేదు. న్యూ అండ్ ఇంప్రూవుడ్ పేరుతో రోజుకోరకం టెక్నాలజీ పుట్టుకొస్తుంది. యువతలో ఉండే మానసిక బలహీనతయైన కొత్తదనం ఆధారంగా చేసుకొనే ఈ వ్యాపార ధోరణి సాగుతుంది. అసలు అక్షరాలు పల్లెల్లో పదిలంగా ఉన్నాయి. ఫాంటుల పేరుతో వెబ్‌జాలంలో వంకర టింకరలు చేస్తున్నారని, అచ్చు తప్పుల్ని ప్రచురిస్తున్నారంటూ ధర్మాగ్రహంలో సాగిన కథ ఇది.

అక్షరం పరమం పదం ఈనాటి సాంకేతికాభివృద్ధి అత్యద్భుతం. దీని బలాన్ని ఎవరూ కాదనలేరు. ఈసాంకేతికాభివృద్ధిని, దానిద్వారా వచ్చే లాభాన్ని అందరు పొందుతూనే ఉన్నారు. కానీ దినదినాభివృద్ధి పొందుతున్న ఈ సాంకేతికాభివృద్ధిలో కొన్ని బాధలు కూడా ఉన్నాయి. అది మన సాహిత్యం డిజిటలైజ చేసి శాశ్వతంగా ఉంచుకోగలం అనుకోడం కూడా ఒక అపోహ అని. ఆ కోణాన్ని ఆవిష్కరించడానికి ఈ కథలో ప్రయత్నించారు. మరొక కోణం మనదేశంలో జరిగిపోయే పనిని కాదని, తెలుగు అనువాదాలను అమెరికాలో రెట్టింపు ఖర్చు పెట్టి చేయించుకుంటున్నారు. అదే మనదేశం వారిచేతే ఈ అనువాదాలు చేయిస్తే, ఇండియాలో వాడుతున్న భాష అమెరికాలో తెలుగు వారికి తెలుస్తుంది. కనుక మంచి అనువాదాలు వస్తాయి కదా! అన్న ఆలోచనతో రచయిత నిడదవోలు మాలతి ఈ కథను రాశారు.

సాంకేతిక పరిజ్ఞానం – ఈనాడు కంప్యూటర్లు మరో ఝంఝూమారుతం. ఈ సుడిగాలిలో చిక్కుకు కొట్టుకుపోని వారి సంఖ్య కూడా బాగానే పెరుగుతుంది. పూర్వం ప్రచారంలో ఉన్న మౌఖిక సాహిత్యం శాశ్వతంగా పదిలం చేయాలనీ, చాలామందికి అందుబాటులో పెట్టాలనీ ఆశించి అచ్చుయంత్రాలు వాడకంలోకి తెచ్చారు. అలా శాశ్వతంగా పదిలం చేయడానికి పుస్తకాల కంటే కంప్యూటర్లు మెరుగని నేడు డిజిటలైజ్ చేస్తున్నారు. అయితే, ఈ డిజిటలైజ్ చెయ్యడంలో కూడా కొన్ని సాధకబాధకాలు ఉన్నాయని అక్షరం మరమం పదం కథ ఈ విచిత్రమైన చిక్కును ఎత్తి చూపుతుంది.

3.1.17.5. క్రీ.శ 2092 కథ:

భవిష్యత్తులో టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో ఊహిస్తూ విజయ శ్రీ రాసిన కథ ఇది. మారుతున్న కాలాన్ని అనుసరించి రాబోయే కాలంలో 2092 నాటికి ఎంతవేగంగా ప్రపంచం కదులుతుందో, టెక్నాలజీతో ఎలా ముందుకు దూసుకుపోతుందో ఊహాత్మకంగా చిత్రించిన కథ ఇది.

గోపాలంగారికి తెల్లవారుజామునే మెలకువవస్తుంది. కిటికీలో నుండి ఆకాశంలోకి దగ్గరగా చూస్తాడు. ఊరి చివర కొండపై ప్రత్యేకంగా ఇల్లు కట్టిస్తాడు. విజయమాధవ్‌రావు గోపాలంగారి కొడుకు. విజయమాధవ్ భార్య నటాలియా ఈమె ఇంటర్నేషనల్ కో ఆపరేటివ్‌లో చీఫ్ కో ఆర్డినేటర్‌గా పనిచేస్తుంది. . విజయమాధవ్‌రావు స్పేస్ సిస్టమ్స్‌తో ఉపయోగించే ట్రాన్స్‌పరెంట్ మెటీరియల్స్ కొని ఫార్ములా తయారు చేసే విధానం కనిపెడతాడు. ఇంతేకాకుండా ఇరవై ఆరేళ్ళ శశి గోపాలరావు మనవరాలు. ఆమె అంగారకుడిపై అడుగుపెట్టడానికి మార్స్ నేలమీద మొట్టమొదటి మనిషి అడుగు మా శశిదేనని గోపాలం ఎంతో గర్వంగా చెప్పుకుంటాడు. గోపాలరావు భార్యకు అనేక భాషలు వచ్చు. కాని విజయ్‌కు బాగా ఇంగ్లీషు మాత్రమేవచ్చు. సాహిత్య సంపద తెలుగు రచనల్లో మార్గదర్శకత్వంగా స్వర్ణలతాదేవి నిలుస్తుంది. స్వర్ణలతాదేవి జీవిత విశేషాలు తాతగార్ని అడిగి వీడియో ఫోనులో ఈ వేళ పొద్దున్న శశి తెలుసుకుంటానంటుంది. మార్స్‌మిషన్‌కి సన్నాహాలు ఇరవయ్యో శతాబ్దంలోనే ప్రారంభమై, ప్రపంచంలో రాజకీయ పరిస్థితుల వల్ల అనుకూలపడలేదు. అమెరికాలో మూన్‌మీద కొన్ని ఇండస్ట్రీస్ బాగా అభివృద్ధి చెందాయి. ప్లానెటరీ ఎక్స్‌ప్లోరేషన్ ప్రారంభమయ్యే సరికి ఎనిమిది దశాబ్దాలు గడిచిపోతాయి. 2070 నుండి రోబోట్ స్పేస్ ప్రోబ్స్‌తో మార్స్‌కివెళ్ళి ఎక్స్ ప్లోరేషన్ ప్రారంభిస్తారు.

క్రీ.శ 2086 జనవరిలో నాసా ఏస్ట్రొనాట్‌లని సెలక్టు చెయ్యటానికి ప్లానులు ప్రకటిస్తుంది. అందులో పెళ్ళి చేసుకున్నవారికే రిక్రూట్ చేస్తామంటారు. వెంటనే శశి, జానులు పెళ్లిచేసుకోని అప్లికేషన్ పెడతారు. ఇద్దరు సెలక్టయ్యి ట్రయినింగ్‌కు వెళ్ళిపోతారు. నటాలియ రష్యాలో పుట్టి జర్మనీలో పెరిగి అమెరికా వచ్చిన తర్వాత తెలుగు జపనీస్, భాషలు నేర్చుకుంటుంది. చదువుకొనే రోజుల్లోనే విజయ్‌ని కలుసుకుంటుంది. గోపాలరావు మనవడు జపాన్ ట్రిప్పు వేస్తాడు. గోపాలరావు శేఖర్ తిరిగి వచ్చేదెప్పుడని కోడలిని అడుగుతాడు. దేశాంతరాలు తిరిగినా హైదరాబాదు వచ్చి అందరిని కలసి పలకరిస్తాడు. అతని పక్కన ఓ అందమైన యువతి కూర్చుని ఉంటుంది. గోపాలరావు, విజయ్, నటాలియాలు చిరునవ్వులతో ఒకరి ముఖం మరొకరు చూసుకుంటారు. అనేక రకాల ప్రశ్నలు, జవాబులు అమెరికా నుండి ఇండియా వరకు ఇండియానుండి అమెరికాకు ప్రసారమవుతాయి. "నాసానుండి సిగ్నల్ వచ్చి ఫోన్ కాన్వర్జేషన్ ఆపుచేసింది. దిస్ ఈస్ ట్రాన్స్‌మిషన్ ఫ్రమ్ మార్స్ మిషన్ కంట్రోల్...."[35] అనగానే నీలిమ పరుగెత్తుకుంటూ వచ్చి గోపాలంగారి ఒళ్ళో వాలి చతికిలబడడంతో కథ ముగుస్తుంది.

3.1.17.6. తిమ్మన ఎవరు:

తిమ్మన్న కథ కథ కాదు ఇది పొడుపు కథ. అంతా చదివిన తరువాత తిమ్మన్న ఎవరో ఊహిస్తే అది పాతకాలం సెల్‌ఫోన్ అని తెలుపుతూ ఈ కథను పూడిపెద్ది శేషశర్మ రాశారు. అంతేకాక మారుతున్న కాలంలో

పిల్లల స్నేహాలు భిన్నంగా మారుతున్నాయంటూ, టెక్నాలజీకి హత్తుకుపోయో ఒక పిల్లగాడిని చూపిస్తూ ఒక పొడుపు కథతో గుప్తంగా సాగిన కథ తిమ్మన ఎవరు.

నా కోసం అవసరానికి అండగా ఉంటాడని తిమ్మన్నను అమ్మ తీసుకొస్తుంది. తిమ్మన్న ఎంత మంచివాడైనా నా హద్దుల్లో నన్ను ఉండమని అమ్మ చెప్పింది. తిమ్మన్నకి స్వతాహాగా నోరు వాయి లేదు, మంచిగొంతు మాత్రం ఉంది శ్రావ్యంగా పాడగలడు. తిమ్మన్న వారిమాటలు వీరికి, వీరి మాటలు వారికి చెప్పడం సరదాగా ఫీలవుతాడు. తిమ్మన్న ఎదుటి వారికి కబుర్లు చెప్పాలంటే ఎన్నడూ లేని ఉత్సాహం వస్తుంది. ఒకరోజు అతను స్విమ్మింగ్ చేయడానికి వెళ్ళినప్పుడు తిమ్మన్న కనిపించకుండాపోయాడు. అంతే ఇంకా తిమ్మన్న మాటవినబడలేదు. తిమ్మన్నను ఆఖరి సారిగా చూడడం కూడా అదే. ఆ తర్వాత మళ్ళీ తిమ్మన్న మాటకోసం ఎంత ఎదురు చూసినా వాడి మాట వినిపించలేదు. చివరకు తిమ్మన్న ఎవరో చెప్పుకోండి చూద్దాం అనడంతో కథ ముగుస్తుంది.

సెల్‌ఫోన్‌లోని లక్షణాలను తిమ్మన్నగా పోల్చి చెప్పారు రచయిత్రి. అంతేగాక తిమ్మన్న ఒక పాత మోడల్ T -mobile సెల్‌ఫోన్. ఆ పాతఫోన్‌కి చిన్న antenna ఉంటుంది. పిలక అంటే అదే. పొడుపు కథకు పొంతన కుదిరెలా రచయిత్రి ఈ కథ రాశారు.

3.1.18. మధుర స్మృతులు:

మధురస్మృతులు అనగానే నాస్టాల్జియా అని అర్థం. మధురస్మృతులు అనగానే గత నాస్టాల్జియాలు అందరికీ ఉంటాయి. మంచి వాతావరణం..స్నేహం...కనిపించగానే రింగులు రింగులుగా అందరు గతంలోకి వెళ్ళిపోతారు. కొందరు దాన్ని కాలం మారిపోయిందంటూ నిట్టూరుస్తారు, మరికొందరు ఆ జ్ఞాపకాలను తలచుకుంటారు. అలాంటి అందమైన మధుర స్మృతులకు దూరమైన వారికి గతం తాలుకు బాధలు వెంటాడుతున్నాయి. ప్రస్తుత అయోమయానికి మధ్య వారధిగా కట్టిన కథలే అమెరికా తెలుగు కథలు. గతం తాలుకు జ్ఞాపకాలను మన ప్రవాసాంధ్రులు నెమరువేసుకుంటూ తమదైన పంథాలో రచన సాగిస్తున్నారు. భారతదేశ గొప్పదనాన్ని సాటిచెప్పుతున్నారని చెప్పవచ్చు.

3.1.18.1. పువ్వు - కాగితం పువ్వు:

ఆరాధ్యదైవం లాంటి స్త్రీ, అమెరికాలో ఉన్న నవనాగరిక స్త్రీలా మారిపోయి పల్లెటూరి అమ్మాయిలో ఉన్న అమాయకత్వం, సహజత్వం పోతుందని చెపుతూ వెల్చేరు నారాయణ రాసిన కథ ఇది. శ్రీపతి పట్టణంవాడు,అతను ఓ రోజు పల్లెటూరు వెళతాడు. అక్కడ ముసలాయన ఆదరించి అన్ని వివరాలు, కనుక్కొని యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటాడు. ముసలామే శ్రీపతికి తన అమ్మమ్మలా కనిపిస్తుంది. అక్కడ రేణుక అనే అమ్మాయి ఉంటుంది.

ఆమెను చూసి, ఆమె జడగంటలు చూసి పల్లెటూరి అమ్మాయి ఎంత లక్షణంగా ఉందోనని వివాహం చేసుకుంటాడు. ఉదయబాల శ్రీపతి మరదలు, ఆమెను చేసుకోకుండా రేణుకను చేసుకున్నాక శ్రీపతి మరదలు ఉదయబాల, ఆమెను పల్లెటూరి అమ్మాయి, పైగా ఇంగ్లీషురాదని ఎగతాళి చేస్తుంది. రేణుక అక్కడ రేడియో, టి.వి., టేప్ రికార్డర్లు చూసి ఆశ్చర్యపోతుంది. అలాంటి ఆమె శ్రీపతి నుంచి ఇంగ్లీషు నేర్చుకుంటుంది. శ్రీపతి ఆమె అమాయకత్వాన్ని చూసి వివాహం చేసుకున్నాడు. కాని ఇప్పుడు అతను ఆశించిన లక్షణాలు ఏమి ఆమెలో కన్పించడం లేదని అనుకుంటాడు. కాని అది ఆమె తప్పుకాదు. ఎందుకంటే మారుతున్న సమాజంలో ఆమె ఎదుర్కొన్న పరిస్థితుల కనుగుణంగా మార్పును కోరుకొని అభివృద్ధి సాధించిందని చివరకు ఈ కథలో రచయిత తెలిపారు.

3.1.18.2. కటిక చీకటిలో కాంతివర్షం:

యాత్రచరిత్రకు సంబంధించిన కథ ఇది. కొలరాడోనది చూసి దానికి స్పందించి మూర్తి, లత, కళ్యాణిలు ముగ్గురు ఎత్తైన కొండలమధ్య ప్రయాణం సాగించి పువ్వులు పరచినట్లు నక్షత్రాలు చాలా కాంతివంతంగా మెరుస్తున్నాయని, పర్వత సానువుల మధ్య ప్రవహిస్తున్న కొలరాడో నది ఆకారాన్ని వర్ణిస్తూ గత అనుభవాలను నెమరు వేసుకుంటూ ఈ కథ రాసారు.

3.1.18.3. మహాస్వప్నం:

అల్లసాని పెద్దన జీవితాన్ని కొత్తపాత్రలతో సృష్టించకుండా అందులో చెప్పదలచుకున్న అంశాలన్నీ చెప్పి విద్యలలో ఒకటి ఆ జ్ఞాపకశక్తి. అది ఈనాటి కవులకి ఆ జ్ఞాపకశక్తి అక్కర్లేదేమో! అంటే అబ్బే అలా అనకండి మనిషి జ్ఞాపకశక్తి కోల్పోయాడంటే ఇంకెందుకుపనికిరాడు సృజనాత్మక శక్తియేపోతుంది. కనుక జ్ఞాపకశక్తి ముఖ్యం. ఎంత కంప్యూటరు వాడిన ఏమిచేసినగాని నాటి రచనలు కూడా చదవాలని రచయిత చెప్పారు.

3.1.18.4. సిరిచుక్క:

అమెరికా ప్రవాసంలో ఉన్న భారతీయురాలు ఆమె మధుర స్మృతులను తలచుకుంటూ, అప్పటి కష్ట సుఖాలతో పోల్చి చూస్తూ, ఇప్పుడు మారుతున్న విద్యావిధానాలను, పిల్లల నడవడికను తెలుపుతూ శ్యామలదేవి దశిక రాసిన కథ ఇది.

గతాన్ని మధురస్మృతిగా మార్చి మననం చేసుకోవటం ప్రతిఒక్కరిలోనూ ఉంటుంది. మరీ ముఖ్యంగా ప్రవాసాంధ్రులలో తలెత్తే పరిస్థితులు అలాగే వారి పిల్లల చదువుల విషయంలో వారు ప్రతిదానికి టీచర్లను

తప్పుపట్టడం చేస్తారు. కాని ఆ రోజుల్లో (1966) ఆ కాలం మాస్టార్లను ఎదిరించడం కాని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయుడుని మీద పిర్యాదు చేయడంకాని ఉండేదికాదు. ఈ రోజుల్లో దానికి భిన్నంగా ఉంది. ఒకప్పటి చదువులకు, ఇప్పటి పిల్లలు కొంచెం బడిలో కష్టమనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు పిర్యాదు చేస్తారని రచయిత ఈ కథను ముగించారు.

3.1.18.5. లిటిల్ సైంటిస్ట్:

చదువుకునే రోజుల్లో టీచర్లు చెప్పిన సైన్సు పాఠాలు విని పిల్లలు చేసే ప్రయోగాలను గూర్చి హాస్యంగాచెప్పిన కథ ఇది.

ఇది చిన్ననాటి సామాన్య శాస్త్ర ప్రయోగాలతో కూడిన హాస్యగల్పిక. మధ్య తరగతి కుటుంబాలలో కొత్త పాఠ్య పుస్తకాలు కొనడానికే ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారు. అలాంటిది ఇక ప్రయోగాలు, ప్రాజెక్టులు అంటే వారికి కష్టమైపోతుంది. అందుకే ఉన్నంతలో సర్దుదామని ప్రయత్నిస్తారు. కానీ అమెరికాలో అలాకాదు, ఇక్కడ ఇష్టం వున్నా లేకపోయినా, స్కూలులో చెప్పినవన్నీ కొని తీరాలి, ప్రాజెక్టులు చేసి తీరాలి. రచయిత ఈ కథలో ఇప్పటి పిల్లల సౌకర్యాలకీ, ఆనాటి అసౌకర్యాలకీ సాక్షిగా నిలచిన రచయిత తన అనుభవాలను హాస్యం, వ్యంగ్యం కలిపి మనకు అందించారు.

3.1.18.6. యాది:

యాది కథలో రచయిత తనకి ప్రాచీన సాహిత్యంతో గల పరిచయాన్ని గొప్పగా ఉపయోగించుకుంటూనే ఒక అతిముఖ్యమైన, సాంస్కృతికమైన విషయాన్ని పాఠకుల ముందుంచారు. యాస కాదు ముఖ్యం యాది ముఖ్యం. వేలూరి యాది పోయినప్పుడు మనసాహిత్యం సోదిలోకి కూడా రాదంటారు. ఈ కథ దేశంలో వెనకటితరం జీవితాన్ని చిత్రించినది.

కొన్ని చిన్న భాష విషయాలకు మనం విడిపోయే సంబంధాలను తెలుపుతూ రాశారు. మాండలికానికి, మాండలికానికి మధ్య తేడాను బట్టి ఈ భావాన్ని వివరించారు. ఈ క్రమంలో అసలు విషయాన్ని మర్చిపోతుంటాం, అలా మర్చిపోవద్దని తెలిపారు. యాది అంటే అర్థం జ్ఞాపకం చేసుకోవడం. సాహిత్యంలో భాష ప్రాధాన్యత కంటే భావ ప్రాధాన్యత ఉండాలని, యాసపై అతివాదానికి తెరలేపరాదనే ఉద్దేశ్యంతో ఉత్తమ సాహిత్యాన్ని వికాస లక్ష్యాన్ని తెలుపుతూ వేలూరి వేంకటేశ్వరరావు రాసిన కథ ఇది.

ఒకానొకప్పుడు బ్రహ్మదేవుడు విశ్వసృష్టిలో మునిగిపోతాడు. ఆయన భార్య సరస్వతి దేవికి ఏమితోచక విసుగెత్తి కొడుకుంటే బాగుండుననిపించింది. భూమ్మీద కొచ్చి పశ్చిమ కనుమల నుండి తూర్పు కనుమల

దాకా కృష్ణా, గోదావరి నదుల మధ్యనున్న దేశం బాగా నచ్చింది. గోదావరి దక్షిణ తీరానికొచ్చి ఘోరతపస్సు చెయ్యగా బ్రహ్మదేవుడు మెచ్చి వరమిస్తాడు. పుట్టిన కొడుక్కి కావ్యపురుషుడని పేరు పెడుతుంది. అతిరమ్యమైన ఆంధ్రభాషలో భారతకథను చెప్పించమని కుమారున్ని ఆదేశించింది. కావ్యపురుషుడు నన్నయగారిని ఆవహించి మహాభారత కథ రాజరాజుకీ చెప్తాడు. తెలంగాణాలో పాలకుర్తి వచ్చి పాల్కురికి సోమనాధుని ద్విపద బంధం మెచ్చి తెలంగాణ వాక్య విన్యాసం ఆ రీతినిచ్చి బసవ పురాణం పూర్తి చెయ్యమని ఆదేశించాడు. సరస్వతీదేవి పోతనను భాగవతం కథను చక్కెర తెలుగులో చెప్పమని ఆదేశిస్తుంది. కావ్యపురుషుడి ఆశ విశ్వనాధుడిలో ఆవహించి రామాయణ కల్పవృక్షం, కడపకొచ్చి నారాయణాచార్యులను ఆవహించి శివతాండవం, చిత్తూరుకొచ్చి నాయని చేత సినబ్బ కథలు, విశాఖకొచ్చి శ్రీశ్రీ చేత మహాప్రస్థానం, రావిశాస్త్రిచేత సాహిత్యం, పూసపాటి చేత సాహిత్యం చెప్పించి సాహిత్య విద్యతో గాంధర్వ వివాహం చేసుకుని సరస్వతీ, పార్వతుల దగ్గరికెళ్ళి కావ్యపురుషుడు మళ్ళీ తిరిగిరాలేదు ఆ తర్వాత ఆంధ్ర, తెలంగాణ, కళింగ ప్రాంతాల్లో మాయాస గొప్పదంటే మాయాస గొప్పదని సాహిత్యకారులలో గొడవలు మొదలయ్యాయని తెలుపుతూ ఈ కథ రాశారు.

యాది అంటే జ్ఞాపకం, నేటి వర్తమాన సాహిత్యాన్ని మనం గమనిస్తే ఉత్తర, దక్షిణ, కోస్తా, కళింగ, యాసల్లో తమ యాసే గొప్పదనే వాదనలు బలంగా బయలుదేరాయి. యాసపై ఉన్న ప్రేమ, ఉనికిపై కొందరు ఆడేడ్రామా అతివాదానికి తెరలేపింది. సాహిత్యంపై ప్రేమ అడుగంటి స్వార్థ ప్రయోజనాలకై సాహిత్యకారులు అర్రులు చాస్తున్నారు. అతివాదులు బయలుదేరి సాహిత్య ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారు. ఎంతోమంది సాహిత్యకారులు వివరిస్తున్నా ప్రయోజనం లేకుండాపోతుంది. అన్ని యాసలు మధురమైనవే, గొప్పవే కాని యాసకాదు ముఖ్యం. అది పోయిన రోజు సాహిత్యం మన సోదిలోకి రాదనే భావనతో, బాధతో రాసిన కథ ఇది. ఉద్ధండులైన కవి పండితుల సాహితీ సృజనతో నాడు వైభవోపేతమైన ఖ్యాతిని ఆర్జించిన తెలుగు సాహితీ సరస్వతి నేడు కళావిహీనమైనదనే ఆవేదనను యాది అనే కథ వ్యక్తం చేస్తుంది. ప్రస్తుతం తెలుగుభాషకు యాస కాదు ముఖ్యం యాది అని చక్కని సందేశాన్నిస్తుంది.

3.1.18.7. వేపచెట్టు:

ఏ దేశంలోనున్నా, అక్కడ ఏ స్థాయిలోనున్నా, భారతీయులు తమ మాతృదేశపు జ్ఞాపకాలను గుండెల్లో పదిలంగా భద్రపరుచుకొని ఉంటారని తెలియజేసిన కథ ఇది. అమెరికాలో స్థిరపడిన ఓ వ్యక్తి తాను చిన్నప్పుడు మాతృదేశంలో తన ఇంటి పెరటిలో నాటిన చెట్టుతో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకోవడం ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం.

శ్రీధర్ తన చిన్నప్పుడు ఒక వేపచెట్టును తెచ్చి ఇంటిపెరటిలో నాటుతాడు. ఆ చెట్టునాటే సమయంలో శ్రీధర్ తల్లి నువ్వు పెద్దయిన తర్వాత ఎప్పుడు ఇంటికి వచ్చినా, మేమున్నా లేకున్నా ఆ వేపచెట్టు నీ కోసం ఎదురుచూస్తూ ఉంటుందని చెబుతుంది. ఆ మాటలు శ్రీధర్ మనస్సులో నాటుకుపోతాయి. శ్రీధర్‌తో పాటు ఆ వేపచెట్టు కూడా పెరిగి పెద్దదవుతుంది. శ్రీధర్ జీవన గమనంలో అనేక మధుర స్మృతులు ఆ చెట్టుతో ముడిపడి ఉంటాయి. అమెరికాలో ఉన్న శ్రీధర్ ఒక ఉగాదికి తన సొంత ఊరికి వస్తాడు. శ్రీధర్ తల్లిదండ్రులు భౌతికంగా లేకపోయినా, వారి ఆత్మీయత ఆ వేపచెట్టులో దర్శనమిస్తుంది. ఒక్కరోజైనా భార్యపిల్లలతో తాను పుట్టి పెరిగిన ఆ వాతావరణంలో ఉండాలనే కోరిక ఇన్నాళ్ళకు తీరినందుకు శ్రీధర్ ఎంతో ఆనందపడతాడు

3.1.19. మాతృదేశాభిమానానికి సంబంధించిన కథలు:

భారతీయులు ఇతర దేశాలకు వెళ్ళి స్థిరపడి ఉన్నత ఉద్యోగాలను, ఉత్తమ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. “జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ” అనే సూక్తిని మన ప్రవాస భారతీయులు మరవకుండా మాతృదేశంపై మమకారం లేదనుట నిజంకాదని ఈ కథల్లో నిరూపించారు. ప్రవాస భారతీయులు మాతృదేశాభిమానాన్ని చాలా సందర్భాలలో అమెరికాలో స్థిరపడినా మరచిపోకుండా ప్రకటించుకుంటున్నారు. ప్రవాసాంధ్రులుగా వారు అమెరికాలో ఉన్నప్పటికీ, వారి మనసు మాత్రం మాతృదేశంలోనే ఉందని అమెరికా తెలుగు కథల్లో నిరూపించారు. మాతృదేశ జ్ఞాపకాలను వెల్లడిస్తూనే, మధుర అనుభూతులను ఎల్లప్పుడూ స్మరించుకుంటున్నారు. మాతృదేశంపై ప్రేమను, జాతీయ అభిమానాన్ని పెంపొందించుటలో మన భారతీయులకంటే వీరు ఏ మాత్రం తీసిపోని రీతిలో ఉన్నారు. మాతృదేశంపై మమకారాన్ని తెలుపుతూ అమెరికా తెలుగు రచయితలు వారి అభిమానాన్ని అమెరికా తెలుగు కథల్లో వ్యక్తపరిచారు.

3.1.19.1. అమ్మమ్మ చెప్పిన కథలు:

అమెరికాలోని చికాగోలో నివసిస్తున్న అబ్బాయి అమ్మమ్మ చెప్పిన మాటలకు ముగ్ధుడౌతాడు. ఇండియా గొప్పతనం గురించి తెలుసుకోవాలనుకుంటాడు. అక్కడ ఉన్న ప్రేమలు, ఆప్యాయతల గురించి, తన అమ్మమ్మ చెప్పిన మాటలు ఎంతవరకు నిజమో తెలుసుకోవాలని ఇండియాలో ఉన్న అత్తయ్య, మామయ్యల దగ్గరకు వెళతాడు. మామయ్యగారి దగ్గరనుంచి చిన్ని అన్నయ్యా ప్రియను చూసి అక్కడనుంచి చీరాల, జాండ్రపేట, వేటపాలెం, పందిళ్ళపల్లిదాటి కడవకుదురుకు వెళ్ళి అమ్మమ్మ చెప్పినట్టు అందరిని చూసి పాండురంగవిఠలగారి దగ్గరకు వెళ్ళతాడు. విఠల్ “ఇంకా లేవ లేదా బాబూ! అయ్యా మీ మీద ఎండపడుతోంది లేచి ముఖం కడుక్కొని కాపీ త్రాగండి” అంటూ ఆ పెద్దాయన లేపుతాడు. తర్వాత ఘాలి కుటుంబాన్ని చూసి కరణం శ్యామ్ గారింటికి

వెళ్తాడు, అంజయ్య పర్సనాలిటీ అమ్మమ్మ చెప్పినట్టు ఉంటుంది. ప్రకాశం ఇంటికి వెళ్తాడు. ప్రకాశం హరిజనుడు అతని వ్యక్తిత్వం మాత్రం చాలా గొప్పది. కాని అతను చనిపోయి కొన్ని సంవత్సరాలవుతుంది. అక్కడ నుంచి చలపతిరావుని, అతని భార్య ఆదిలక్ష్మిని చూసి గోవిందపురం చేరుకొని జనార్దన స్వామిగుడి దర్శించి రాయసంవారి ఇల్లు చేరతాడు

"అమ్మమ్మ కోరిన ఊళ్ళు వెళ్ళి ఆయా మనుష్యులను చూసి రావటం, వాళ్ళకు చిన్నచిన్న బహుమతులివ్వడం చేస్తాడు. (వాళ్ళ అనురాగం ముందు ఆ గిఫ్టుల విలువేం లేదని అమ్మమ్మ చెప్పింది నిజమనిపిస్తుంది) అమ్మమ్మ అతని భార్యకు డైమండ్ సెట్ అందచేయమని చెప్తుంది. అమ్మమ్మకు డాక్టరులన్నా! వారి మానవసేవన్నా మహా ఇష్టమట అందుకే పట్టుదలగా, మా నాన్నను వారి అల్లుడుగా తెచ్చుకున్నారట ఇండియాలో ప్రేమలు బాగుంటాయని చెప్పి, అతనికి తన ఆదీ మామయ్య కూతురిని పైగా డాక్టర్ని చెయ్యాలనుకొని అమ్మకు చెప్పి పెళ్ళి సంబంధాలు అడగాలనుకుంటారు కథ ముగుస్తుంది.

3.1.19.2. మనసొక చోట మనుగడ మరో చోట:

భవానీ శంకర్ ఉన్నత విద్యకోసం అమెరికాకు ప్రయాణమవుతాడు. అతని పక్కింటి సుందరమ్మ అతను వెళ్ళబోతున్న నగరంలోనే వున్న తన అన్నయ్య సోమసుందరానికి ఇవ్వమని కొయ్య చెగోడిలు ఇస్తుంది. అమెరికాకు వెళ్ళి అక్కడ యూనివర్సిటీలో పనిచేసి పదవీ విరమణ చేసిన సోమసుందరాన్ని గూర్చి తన స్నేహితులను అడుగుతాడు. స్నేహితులు చెప్పగా విన్న భవానీ శంకరానికీ సోమసుందరం దంపతులు చక్కగా ఆహ్వానిస్తారు.

శంకరం యోగక్షేమాలను, చదువు సంధ్యలను గూర్చి విచారించిన సోమసుందరం తను పుట్టి పెరిగిన విశాఖపట్టణం గూర్చి ఆ పట్టణంలోని ముఖ్య ప్రదేశాలు ప్రస్తుతం ఉన్న తీరుతెన్నులను గూర్చి, ఎంతో ఉత్సాహంగా శంకరాన్ని అడుగుతూ, అతడు చెబుతున్న సమాధానాలను ఆసక్తిగా వింటూ ఉంటాడు. విశాఖపట్టణం అంటే సోమసుందరానికి ఎంత ఇష్టమో మిత్రుడు చెప్పగా విన్న శంకరానికి అదెంత వాస్తవమో అతనితో మాట్లాడుతుంటే అర్థమవుతుంది.

ఆ తర్వాత శంకరం భవిష్యత్ ప్రణాళికను గూర్చి చర్చిస్తున్న సమయంలో అకస్మాత్తుగా శంకరం నోరుజారి ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని తులనాడతాడు. దీంతో సుందరానికి ఒక్కసారిగా ఆగ్రహం కట్టలు తెంచుతుంది. శంకరాన్ని నోటికొచ్చినట్లుగా తిట్టిపోస్తాడు సుందరం. సుందరానికి అత్యంత ప్రీతిపాత్రమైన విశాఖపట్నంలోని విశ్వవిద్యాలయాన్ని అవమానిస్తూ మాట్లాడితే ఆయనకు కలిగిన కోపాన్ని ప్రత్యక్షంగా చూసిన శంకరానికి రానున్న రోజుల్లో తన పరిస్థితి కూడా మనసొకచోట మనుగడ మరోచోటగా మారుతుందేమోనని అనుకుంటూ సుందరం ఇంటినుండి బయటపడతాడు.

ఉన్నతవిద్య నిమిత్తం భారతదేశంనుండి అమెరికాకు రావడానికి జరిగే ప్రహసనాన్ని గూర్చి ఈ కథ కళ్ళకు కట్టినట్టుగా చిత్రించింది. అనివార్య కారణాల వల్ల అమెరికాలో స్థిరపడినప్పటికీ మనస్సులో మాతృదేశపు స్మృతులను స్మరించుకుంటూ గడిపేవారు చాలమందే ఉన్నారని తెలుస్తుంది.

3.1.19.3. పన్నెండు పంపుల కథ:

ఈ కథను వేలూరి వేంకటేశ్వరరావు రాశారు. ఈయన ఏలూరు నివాసి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. ప్రతి సంవత్సరం ఒకసారి తన సొంత ఊరికి వచ్చి వెళ్లేవాడు. ఒకప్పుడు తన ఊరిలో ఉన్న పరిస్థితులకి, ప్రస్తుత పరిస్థితులకి పోలిక చేస్తూ ఈ కథ రాశాడు. మారుతున్న కాలంతోపాటు ఏలూరులో వచ్చిన మార్పుల గురించి, నీటికోసం పడుతున్నపాట్ల గురించి తన ఆవేదన ఈ కథ ద్వారా రచయిత వ్యక్తపరిచాడు.

తన చిన్నతనంలో ఊరిలో ఒక వీధిలో పన్నెండు నీటి పంపులు ఉండేవట. ఆ పంపుల ద్వారా నీరు ధారాళంగా వచ్చేదట. ప్రొద్దున్నే ఆ వీధిలోని స్త్రీలు బిందెలతో పంపుల దగ్గరకు వచ్చేవారు. ఊళ్ళోని విషయాన్నీ అక్కడ వాళ్ళు చర్చించుకునేవారు. వారిమధ్య పరస్పరం ఆదరాభిమానాలు ఉండేవి. రచయిత తన ఈ అనుభవాన్ని ఇలా వ్యక్తపరిచాడు. "ఏ పచ్చడి ఎలా చెయ్యాలో, ఏ కూరలో ఏ తాలింపు బాగుంటుందో, ఎవరికి మనవరాలు పుట్టిందో, ఎవరబ్బాయి రంగం పారిపోయి అక్కడ పిల్లని పెళ్ళిచేసుకుంటానని బెదిరించాడో–ఒకటేమిటి, అందరి సమస్యలూ అందరూ చర్చించుకోవడం ఆనవాయితీ. ఏ రోజన్నా ఎవళ్ళన్నా మంచి నీళ్ళకి రాకపోతే అందరికీ ఆదుర్దాగా ఉండేది" ఈ మాటల్ని బట్టి నాడు ప్రజల మధ్య సత్సంబంధాలు, ఆప్యాయతలు ఉండేవని తెలుస్తుంది. కారణం నీరు సమృద్ధిగా దొరకడం, పంపుల దగ్గర నీరు ధారగా రావడం వల్ల అందరికీ నీరు సరిపోయేది. వంతుల కోసం ఎవరూ దెబ్బలాడేవారుకాదు. ప్రస్తుతం ఆ ఊళ్ళో ఈ పరిస్థితి మారిపోయిందని రచయిత ఈ కథలో తెలియజేశాడు. వీధిలో పన్నెండు నీటి పంపులు మాయమైపోయాయి. ఇంటికొక కుళాయి వచ్చింది. కానీ నీళ్ళు రావు డబ్బుపెట్టి నీటి డబ్బాలు కొనుక్కోవాలి.

ఒకవేళ ఎక్కడైనా పంపు ఉంటే నీటికోసం ఆడవాళ్ళు పోటీ పడటం, గొడవలు ప్రస్తుతం తన గ్రామంలో కనిపిస్తున్నాయట. చెరువుల్ని భూస్వాములు సొంతం చేసుకొని అపార్ట్‌మెంట్స్ కట్టిస్తున్నారు. ప్రస్తుతం ఏలూరులో నీటికోసం పడేపాట్లను రచయిత ఇలా తెలిపారు. "మా పక్క లాయరు గారింట్లో రెండు పంపులున్నాయి. ఎండాకాలంలో గొట్టాలోకి నీరెక్కదు, ఎవడికీ చెప్పచెయ్యకుండా దొంగతనంగా మోటరెడితే కానీ వానాకాలంలో రోడ్డుమీద సప్లై పంపు గొట్టాల్లోకి మురిక్కాలవల మురుగు ఎక్కేసి, పంపుల్లో వచ్చే దోసిలి నీళ్ళు దొడ్డోకెళ్ళి కాళ్ళు కడుక్కోటానికి కూడా పనికిరావు" అని ఈ కథా రచయిత తన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఒకప్పుడు

తమ వీధి పన్నెండు పంపులతో అందరికీ నీరు అందించేది. ప్రస్తుతం అదే నీటిని అంగళ్ళలో కొనాల్సివస్తుందని రచయిత తన స్వగతాన్ని ఈ కథలో చిత్రించారు.

పన్నెండు పంపుల కథలో మన సంస్కృతీ సంప్రదాయాలకి సంబంధించిన విషయాలు ఉన్నాయి. యాభై సంవత్సరాల క్రితం ఉన్న పన్నెండు పంపుల వీధి గురించి తెలుపుతూ ఏలూరులో ఒక వీధి చరిత్రను తెలుపుతుంది ఇది. ఏలూరుకు ఆ పేరు ఎలా వచ్చిందో తెలిపారు. ఏరులూరు అన్న పేరు ఏళ్ళూరు అయి ఏలూరు అయిందని, దానిని పండితులెవరో హేలాపురి అని సంస్కృతీకరించారని ఇలాంటివి తెలియని వారికి తెలియజేసారు. రచయిత నిజానికి ఈ కథలో తక్కువ వర్ణనలతో వాస్తవ సంఘటనలతో రాశారు. ఈ కథ చదవడానికి ఆసక్తికరంగా ఉంటూ తెలుగుదనం ఉట్టిపడుతుంది. ముఖ్యంగా ఇది నీటి ప్రాధాన్యతను తెలుపుతుంది. మంచినీరు ఎంత ఎక్కువగా దొరుకుతుందో పశ్చిమ గోదావరి జిల్లాలో అంత ఎక్కువ నీరు వృధాచేసి నీటిమీద ఆధారపడుతున్నారని తెలుపుతూ రాశారు.

3.1.19.4. ఎగిరొచ్చిన పక్షి:

అమెరికా పట్ల అతిప్రేమ ఇండియాపట్ల విముఖత మనుషుల ప్రవర్తనలో భిన్నమైన మార్పులకు కారణమవుతున్నాయన్న అంశాన్ని తెలుపుతూ కవితా శేఖర్ రాసిన కథ ఇది.

సమన్విత విజయవాడలో ట్రైను ఎక్కుతుంది. ఆ రైలులో తాతగారు, బామ్మగారు చూపే అప్యాయతలు, కాఫీ, టీ, సమోసా అమ్మేవారి అరుపులు ఇవన్నీ చికాకు వచ్చేట్టు అనిపిస్తాయి. ఆ తర్వాత ఆమెకు అమెరికా చికాగో యూనివర్సిటీలో సీటు రావడం అక్కడే తన సీనియర్ అభికర్‌తో పరిచయమై ప్రణయంగా మారి అక్కడే ఉండిపోతుంది. అభికర్‌కు సెలవు దొరకని కారణంగా ఐదు సంవత్సరాల తర్వాత సమన్విత తన అయిదు నెలల కూతురు "హాసిని" ని ఎత్తుకుని విమాన మెక్కుతుంది. విమానమంతా ఫుల్ అవడంతో సీటు బదులు చంటి పిల్లలకు విమానంలో ఇచ్చే బాసినెట్టు(సీటు బదులు చంటి పిల్లలకు ఫ్లైట్లలో ఇచ్చేది) ఇవ్వక పోవడంతో పిల్లని ఒళ్ళో కూర్చోబెట్టుకుంటుంది. కాళ్ళు చాపుకోవడానికి ఖాళీ లేక చంటిబిడ్డతో నరకం అనుభవిస్తుంది. హైదరాబాదు నుంచి విశాఖ ఎక్స్‌ప్రెస్ ఎక్కిన సమన్వితకు బోగీలో ఉన్న ప్రయాణికులు ఆమెకి సాయం చేస్తారు. సామానులను వారే సర్దేసి కిటికీ పక్కసీటు ఆఫర్ చేస్తారు. పిల్లల్ని పలకరిస్తూ, ఆడిస్తూ ఎంతో కలుపుగోలుగా ఉంటారు. గోదావరి బ్రిడ్జి మీదకు చల్లటి గాలితాకిన సమన్వితకు మొదటి సారి ఆమె జీవితంలో ఇండియాను కోల్పోయిన ఫీలింగ్ వస్తుంది. కాఫీ, టీ, సమోసా, జాంకాయిలమ్మ, సింలాయాపిల్..మీల్స్ అని అరుపులు వినబడగానే ఎన్నాళ్లయింది ఇంత సందడి చూసి......చెవిలో అమృతచుక్కలు వేసినట్టనిపించిందని అనుకుంటుంది. అమెరికా నుంచి ఎగిరొచ్చిన ఆ పక్షికి అంటూ కథ ముగించారు రచయిత.

ఏదైనా అందంగా కనబడడమనేది అక్కడున్న పరిస్థితులపై ఆధారపడి ఉంటుందనేది సైకాలజిస్టుల అభిప్రాయం. ఎందుకంటే ఉదయం స్కూల్‌బెల్ పిల్లలను ఉత్సాహరహితంగా చేస్తే, సాయంత్రం స్కూల్‌బెల్ పిల్లలకి కొండంత ఉత్సాహాన్ని ఇస్తుంది. సమన్విత విషయంలో జరిగిందదే అమెరికాను ఎక్కువగా, ఇండియాను తక్కువగా ఊహించుకున్నప్పుడు భారతదేశంలో జరిగే ప్రతిదీ ఆమెకు తోచింది. కానీ అమెరికాలో పరిస్థితుల వల్ల విసిగిపోయిన ఆమెకు ఇండియాలో రైలు ప్రయాణికుల ఆదరణ అపురూపంగా తోచి ఆనందపరిచింది. రైల్వేస్టేషన్‌లోని కాకిగోల చెవిలో శంఖం ఊదినట్టుగా ఉన్నా, గోల సందడిగా మారి వినసొంపైందని, ఇండియాను మిస్సయ్యానని ఈ కథలో బాధపడుతుంది.

3.1.19.5. గోవిందా గోవిందా:

తిరుపతి వెంకటేశ్వర స్వామిపై ప్రజలకుండే భక్తి నమ్మకం ఎంతగట్టివో తెలియజేస్తూ ఈ కథను వెంపటి హేమ రాశారు.

ఈ కథలో తిరుపతి అనుభవం అంతా కళ్ళకు కట్టినట్టు రాశారు. “గోవిందా – గోవిందా” లో రకరకాలైన భక్తుల్ని పరిచయం చేశారు. జానకి కొడుకు జబ్బుపడితే తిరుపతి వెళ్ళాలని మొక్కుకుంటుంది, మొక్కు ఫలించింది. జానకి పనిమనిషి రత్తాలు కొడుకు పుట్టాలని మొక్కుకుంటుంది. వీరంతా పరమ భక్తులు. సీతాపతికి దేవునిమీద కంటే లడ్డూ మీద ఆసక్తి ఎక్కువ అనిపిస్తుంది. తిరుపతికి ఇంటర్వ్యూకి వెలుతున్న కుర్రాడు తన తల్లి మొక్కు తీరకపోవడంతో దేవునిమీద నమ్మకం పోగొట్టుకుంటాడు. ఆడపడుచు మొగుడు హేతువాది. కనుక దేవుణ్ణి నమ్మడు. ఇకపోతే దేవుని సొమ్ము తమదిగా చేసుకున్న దొంగలు వీరందరికీ అతీతులు. ఇన్ని తగువులాటలమధ్య మన పెద్దవాళ్ళు చెప్పినట్లు నరునిలోనే నారాయణుని చూస్తూ, దరిద్రనారాయణులకు దైవం పేరుమీద మనం ఇవ్వదలచింది ఇచ్చి సద్వినియోగం చేయడం ఉభయతారకం. కాని ఆ ఆలోచన సీతాపతికి ఆలస్యంగా వచ్చి నిష్ప్రయోజనమయ్యింది. మానవసేవే మాధవసేవగా భావించి తరించాలన్నది రచయిత మనసులో మాట. కథలోని సీతాపతిలా “చేతులు కాలాక ఆకులు పట్టు” కున్నట్లుగా కాకుండా తగినవారు తగిన సమయంలో తగు విధంగా స్పందించి పరులకు మేలుచేసి తరించాలన్నది రచయిత ఆశకావచ్చు. ఈ విషయాన్నే కొంచెం హాస్యధోరణిలో చెప్పడానికి ప్రయత్నించారు రచయిత.

3.1.19.6. వెనుదిరిగితే...?:

ఈ కథ మనదేశం విడిచిపెట్టి వెళ్ళి పరాయి దేశంలో బ్రతుకుతున్న వారి గురించి తెలుపుతుంది. పరదేశంలో ఎన్నో కష్టనష్టాలు, ఎత్తుపల్లాలను చవిచూసిన అయిదారేళ్ళ తర్వాత జీవితమంతా గాడిలో పడుతుంది.

అంతలోనే జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరియసీ....అనే పాట ఇన్స్ఫిరేషన్‌తో తిరిగి ఇండియాకి వచ్చి దేశాభిమానాన్ని చాటుతూ ఇండస్ట్రియల్స్ రంగంలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్న నిజమైన భారతీయుడి కథ ఇది.

శ్రీరాం చదువుకునే వయస్సులోనే అమెరికాకు వచ్చి అక్కడే భార్య, పిల్లలతో చక్కగా స్థిరపడ్డాడు. ఆ విదేశీగడ్డపై ఎన్నో విజయాలు సాధించి, సుఖమయజీవితాన్ని గడుపుతుంటాడు. తన విజయాలకు తోడు, నీడగా నిలిచిన భార్య అంటే శ్రీరాంకి ఎంతో గౌరవం. సంవత్సరాలు గడిచేకొద్దీ శ్రీరాం జీవితంలో ఒక అసంతృప్తి చోటు చేసుకుంటుంది. జీవితపోరాటంలో తాను ఎన్ని సుఖాలు కోల్పోయాడో, ఎన్ని సంతోషాలకు దూరమయ్యాడో ఆలోచించుకొని శ్రీరాం బాధపడుతుంటాడు. అతని ఆలోచనలన్నీ స్వదేశం చుట్టూ తిరుగుతుంటాయి.

అమెరికాను వదిలి స్వదేశానికి వెళ్ళాలని శ్రీరాం బలంగా నిర్ణయించుకుంటాడు. ఇక మీదట తన తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు స్వదేశానికే వినియోగించాలని నిశ్చయించుకుంటాడు. శ్రీరాం నిర్ణయానికి మొదట అతని భార్య ఆశ్చర్యపోయినా, ఆ పిమ్మట అతని మనసెరిగి అందుకు సమ్మతిస్తుంది. స్వదేశానికి వెళ్ళిన శ్రీరాం అచిర కాలంలో ఉత్తమ పారిశ్రామికవేత్తగా ఖ్యాతి పొంది ప్రముఖుల ప్రశంసలు అందుకుంటాడు. అలా తన దేశపు ఋణం తీర్చుకున్నందుకు శ్రీరాం అసలైన సంతృప్తిని పొందుతాడు. జీవితంలో అత్యధిక భాగం విదేశీగడ్డపై గడిపిన ఒక భారతీయుడు, జీవితపు చివరి దశలో స్వదేశానికి వచ్చి తన దేశాభిమానాన్ని ఎలా చాటుకున్నాడో ఈ కథ తెలియజేస్తుంది.

3.1.19.7. ప్రతి స్పందన:

అమ్మతత్వంలోని అమృతత్వాన్ని తెలిపే కథాంశాన్ని తీసుకొని రాసిన కథ ఇది. భారతదేశం అభివృద్ధి చెందుతూ ఉన్నది. ఇందులో పేదలు, ధనికులని వర్గాలున్నాయి. పేదలని ఆదుకోవాలంటే ప్రభుత్వాలతోపాటు స్వచ్ఛందంగా ఆదుకునే వ్యక్తులు కూడా ఉండాలని చైతన్య రాసిన కథ ఇది.

ఖమ్మం ప్రైవేటు కాలేజీ సమావేశానికి రచయిత, ఇద్దరు స్నేహితులు విజయవాడ నుండి కారులో బయలుదేరుతారు. పల్లెటూరులో వెలుతున్న వారి మనసులు మట్టివాసనకు పులకరిస్తాయి. వర్షానికి ఊపిరి పోసుకుంటున్న చెట్లు ఆహ్లాద పరుస్తున్నాయి. ఖమ్మం 20 కిలో మీటర్ల దూరం ఉందనగా రైలు గేటు పడటంతో కారు ఆగుతుంది. కొద్దిదూరం నుండి ఓ ముసలమ్మ మెల్లగా నడుచుకుంటూ కారు వైపుకు వచ్చి భిక్షమడుగుతుంది. సన్నగా వంగిపోయి ఉండి, చేతికర్ర సాయంతో నడుస్తున్న ఆమెకు చిల్లర ఇచ్చి ఆమె గతం తెలుసుకుంటాడు.

ఆమె ఇద్దరు కొడుకుల్ని పెంచి పెళ్లిళ్లు చేసిన తర్వాత, గయ్యాలి కోడళ్ళు వచ్చాక కోడళ్ళకు బరువు అవ్వకూడదని ఇలా భిక్షమడుగుతున్నానని చెబుతుంది.

ఆ మాతృమూర్తి జీవితాంతం కుటుంబం కోసం నిరంతర పరిశ్రమను, వృద్ధాప్యంలో అవస్థను చూచి అతడు జేబులో ఉన్న డబ్బంతా ఆమె చేతికి ఇచ్చేస్తాడు. ఆమె వెళ్ళిపోయి మళ్ళీ తిరిగి వచ్చి నీ దగ్గరున్న డబ్బంతా నాకిచ్చేసావు, నీకు ఇంటికెళ్ళేదాకా ఎలాగయ్యా అని అడుగుతుంది. ఆ ముసలితల్లిలో ఆమెస్థితిని మరచి ఆర్ద్రతగా రెప్పపాటులో నాగురించి ఆలోచించిన ఓ మాతృమూర్తి హృదయస్పందనను స్మృతిపథంలో నిలుపుకోవడంతో కథ ముగుస్తుంది.

అమ్మ కడుపు మాడినా తన కుటుంబం బాగుండాలని, కుటుంబంలోని అందరి కడుపునిండాలని కోరుకునే మాతృమూర్తి అమ్మ. ఈ స్థితి ప్రతి కుటుంబంలో అనుభవైకమైనదే. అయితే పెళ్లిళ్ళయ్యాక అదే కొడుకులకు అమ్మ గుదిబండగా మారుతుంది. కోడళ్ళ వేధింపులకు బలవుతుంది. కానీ ఆ చర్యలకు ఆమెలోని అమ్మతనం చచ్చిపోదు. లోకంలో ఏడ్చే ప్రతిబిడ్డను చూసి అమ్మకి కడుపుకోత ఉంటుంది. అమ్మను మించిన దైవం ఉండదు. అలాంటి అమ్మల్ని అనాదరణకు గురి చేసే కొడుకులకు, రాక్షసత్వాన్ని ప్రదర్శించే కోడళ్ళకు బుద్ధిచెప్పిన కథ ఇది. ఆ తల్లి బిచ్చగత్తె అయినా కోల్పోని అమ్మతత్వాన్ని కూడా అద్భుతంగా ఈ కథలో ఆవిష్కరించారు.

3.1.20. ఆర్థిక సంబంధాలు:

ప్రస్తుతకాలం అన్నింటికి డబ్బే ప్రధానంగా మారిపోయింది. ఆర్థిక పరిస్థితుల వల్ల వస్తున్న మార్పులు, అవి మనుష్యుల భావాలను, అభిప్రాయాలను ఏ విధంగా దెబ్బతీస్తున్నాయో అమెరికా తెలుగు కథల్లో రచయితలు చర్చించారు. ముఖ్యంగా విదేశాలకు వెళ్ళినవారు డాలర్ల పంట చేతికొచ్చేసరికి రక్త సంబంధాలు, స్నేహ సంబంధాలు లాంటివి పూర్తిగా ఆర్థికస్థితికి అతీతంగా మారిపోతున్నాయి. డబ్బు మూలంగా కుటుంబ సంబంధాలు మంటగలిసిపోతున్నాయి, వాటివల్ల పేచీలు, అపార్థాలు రాజుకుంటున్నాయి. అందువల్ల మనుషుల్లో మార్పు రావాలని డబ్బుకంటే ప్రేమనురాగాలు ముఖ్యమని అమెరికా తెలుగు కథల్లో వివరించారు. ఉన్నంతలో పేదవారికి సహాయం చెయ్యాలని కొందరు కథలు రాశారు.

3.1.20.1. జాలి కథ:

ఎంతోమంది మనదేశంలో పేదరికంతో బాధపడుతున్నారు. ఎక్కడ చూసిన దుర్మార్గాలు, ఎక్కడ చూసిన కడుపు నింపుకోవడం కోసం ఆరాటాలు, ఇలా రోజుకాలం గడపడం కంటే చచ్చిపోతేనే పై లోకంలో వారు సుఖంగా ఉంటారని తెలుపుతూ సీ. యస్సీ మురళి ఈ కథను రాశారు.

అచ్యుతరామయ్య పేదవారిని చూసి ఎంతో జాలిపడతాడు. రోజంతా తిరిగి తిరిగి పేదరికంతో బాధపడ్డవారిని చూసి కన్నీరు కారుస్తాడు. అతను ఎక్కడ చూసినా ఆకలి బాధలు, అతను రెండు రూపాయల మందులకోసం అప్పుకు తిరుగుతాడు, కాని తనకు ఎవరు డబ్బులివ్వరు. అచ్యుతరామయ్య కూతురిని బ్రతికించుకోవడానికి బయలుదేరి వెళ్ళి ఏమీ తేకుండా ఇంటికి తిరిగి వస్తాడు. తన భార్య లక్ష్మీ మన బిడ్డ కలరాతో చనిపోయిందని చెప్పిన మాటవిని సొమ్మసిల్లి పడిపోతాడు కథ ముగుస్తుంది.

మన తరం వారికి చిరపరచితమైన భారతదేశపు బీదరికం వీరి కథా వస్తువు. ఎంతమంది ఈ పేదరికపు క్రూరహస్తాల నుంచి దేశాన్ని సంరక్షించాలని ప్రయత్నించలేదు? ఎంతమంది దీన్నిచూసి చూడనట్లుగా ప్రవర్తించటం లేదు? ఈ వ్యవస్థలో అచ్యుతరామయ్య అనుభవించిన నిరాశ, జాలి, నిట్టూర్పు ఆవేదన మనలను కదల్చలేకపోతే మనలో ఏదోలోపం ఉండితీరాలనే విషయాన్ని ఈ కథ తెలియజేస్తుంది. పేదరికంతో మ్రగ్గిపోయే కంటే చనిపోవడం మంచిదని రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.20.2. అలవాటు:

అమెరికా వాతావరణాన్ని అక్కడ లిటిగేషన్ల మీద బ్రతికేవారిని పరిచయం చేస్తుంది ఈ కథ. లింగధారి,లింగధారి భార్య కూడా డబ్బు ఎదుటవారి నుంచి తీసుకుంటారు. వారి కొడుకు కూడా ఎక్సిడెంటు అవ్వకుండా ఎక్సిడెంటు చేసారని దాబులు, హంగామాలు చేసి అవతలి వాడినుంచి డబ్బు కొట్టేస్తాడు. చివరికి లింగధారి కుటుంబంమంతా అంతే. ఈ సమాజంలో ఇలాంటి వారు ఎక్కువగా మనకు తారసపడతారు. అంతేకాక ఎదుటి వారిపై తిరగబడతారనే వస్తువుతో ఈ కథ రాశారు.

మాటల గారడీతో జనాన్ని మభ్యపెట్టి లేనిపోనివి సృష్టించి జరగకుండా జరిగినట్టు, అడగకుండానే అడిగినట్టు అన్ని వారే కల్పించి చెప్తారు, పైగా మెడకు వేస్తే కాలికి, కాలికి వేస్తే మెడకి లింకులు పెట్టి డబ్బు గుంజుడు కార్యక్రమంలో కొందరు మనకు తారసపడతారని అలాంటి వారిని గమనించి జాగ్రతగా ఉండాలని రచయిత ఈ కథలో తెలిపారు.

3.1.20.3. హల్లో శంకర్:

అమెరికా వెళ్ళి స్థిరపడ్డవారి నుంచి వాళ్ళ బంధువులు ఎప్పుడు డబ్బుకోసం ఫోన్‌లు చేయడం తప్ప, అమెరికాలో ఉన్న వారి పట్ల ప్రేమ, అభిమానం, గౌరవాలు లేవని తెలుపుతూ కె.వి. గిరిధరరావు రాసిన కథ ఇది.

అమెరికాలో ఉన్న శంకరానికి ఒకనాడు తన తండ్రి వద్ద నుండి ఫోన్ వస్తుంది. బావగారి ఉద్యోగం నిమిత్తమై డబ్బు పంపమని ఆ ఫోన్ సారాంశం. ఆ డబ్బులిచ్చే శక్తి తన తండ్రికి ఉన్నప్పటికీ తన మీదే ఆధారపడటం శంకరానికి బాధ కలుగుతుంది. తమ కుటుంబ సభ్యులు ప్రతిచిన్న, పెద్ద ఆర్థిక సమస్యలకు తన మీద ఆధారపడటం శంకరానికి బాధ కలుగుతుంది. అధిక వ్యయభారంతో కూడిన బ్రతుకులు ఈడ్వలేక దేశం కాని దేశంలో వారు బాధ పడుతుంటే, ఇండియాలో తమవారు మాత్రం తాను పంపే డబ్బుతో చిన్న చిన్న శుభకార్యాలు సైతం భారీ ఎత్తున నిర్వహించడం శంకరానికి విసుగును కలిగిస్తుంది. ఆర్థిక సమస్యలు వచ్చినప్పుడు గుర్తుకొచ్చే మేము వాళ్ళ శుభకార్యాలు జరిగేటప్పుడు మాత్రం వారికి గుర్తుకు రావడం లేదని శంకరం బాధపడతాడు.

భారతదేశంలో ఉన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అమెరికాలో ఉన్న తమ వారిని నిండుకుండలుగా భావిస్తున్నారే తప్ప, వారికి కష్టనష్టాలుంటాయని, జీవన విధానంలో ఒడిదుడుకులుంటాయని ఏ మాత్రం ఆలోచించలేకపోతున్నారని తెలిపే కథ ఇది. అమెరికాలో ఉన్నంత మాత్రాన వారు డాలర్లలో మునిగి తేలుతున్నారని, సుఖభోగాలతో ఓలలాడుతున్నారని ఇక్కడున్న వారంతా భావిస్తూ, సమస్యలు పరిష్కరించుకోగలిగే శక్తి వారికున్నప్పటికీ, ప్రతి దానికి తమపై ఆధారపడి సహాయాన్ని అర్థించడం తమకు భరించరాని భారమవుతుందనే భావన అమెరికాంధ్రులలో ఉందని ఈ కథ తెలుపుతుంది. అంతేకాక వారికి కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రమే మేం గుర్తుకొస్తాం, సుఖాలలో మాత్రం వారికి జ్ఞాపకానికి రావడం లేదనే భావనను ఈ కథ వ్యక్తంచేస్తుంది.

3.1.20.4. మనవాళ్ళలో మరీమనవాడు:

మనవాళ్ళు అనుకున్నవారే పదవులకోసం, పేరుకోసం, డబ్బుకోసం, వ్యక్తుల మనస్తత్వాల గురించి మనచుట్టు పక్కల ఉన్న సమాజంలోని మార్పులకోసం చెబుతూ, పరిస్థితులు మారినా, అమెరికా వచ్చినా కొన్ని విలువలు మారలేదు. వారు పాతకాలం చింతపండులా, పాతకాలం విలువలను పట్టుకుని కలిసి మెలిసి కష్టసుఖాలు పంచుకోవలసిన అవసరాన్ని అవతలికి తోసేసి కూపస్థ మండూకాలుగా మారిపోతున్న మన భారతీయులను గురించి వంగూరి చిట్టెన్ రాజు రాసిన కథ ఇది.

తెలుగువాళ్ళలో కొంతమంది ఈనాడు పరిస్థితులు మారినా, అమెరికా వెళ్ళినా ఇలాగే ఆ వెర్రి విలువలను పాటిస్తున్నారు. అంతేకాక మనచుట్టు ప్రక్కలవున్న సమాజాన్ని, వ్యక్తుల మనస్తత్వాలను ఎత్తిచూపే ప్రయత్నంతో ఈ కథ రాశారు.

3.1.20.5. షేరు గీత:

నేను అనే పాత్ర చికాగోలో ఉద్యోగం వదిలేసి కాలిఫోర్నియాలోని ఒక స్టార్టప్ కంపెనీలో చేరతాడు. అక్కడ రెండు చేతుల జీతం వస్తుంటుంది. హాయిగా వీకెండ్‌లో 10 గంటలకు లేచేవాడు. ఆ కంపెనీ ఐ.పి. ఓ. కి వెళ్ళగానే రెండు వందల డాలర్లు కోట్ అయ్యేది. ఇండియాలో అయితే "ఒరేయ్ ఇక్కడ టాటాలు, బిర్లాలు నీ ముందు ఎంతరా! అనేవారు నిజమే మరి, మిలియన్లని 50 తో, గుణిస్తే కోట్ల రూపాయల విలువ"[36] ఏడాది తిరగకుండా ఆ కంపెనీ మూతపడుతుంది. ఎటువైపు చూసిన అదే పరిస్థితి, గతిలేక ఇల్లుకారు అమ్మేసి మళ్ళీ చికాగో చేరతాడు. చిన్న బెడ్‌రూమ్ అపార్ట్‌మెంటులో మళ్ళీ జీవితం మొదలుపెట్టి చిన్న ఉద్యోగంలో చేరతాడు. అతని భార్య శ్రీమతి బేబి సిట్టింగ్! ఆవిడ గోల్డ్ ఆర్నమెంట్స్‌లో ఇన్వెస్టు చేసివుంటే ఈ పరిస్థితి రాకుండా ఉంటుందని గట్టినమ్మకం. కాని ఇంతలో ఎక్కడనుంచో ఓం తత్ సత్ అని వినబడుతుంది అటు తిరిగి చూస్తాడు."కాసాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్షలు, చేతిలో కమండలం, అప్పుడే హిమాలయాలు నుంచి దిగివచ్చినట్లు ఉంది వాలకం. స్వామిజీల మీద అతనికి నమ్మకం లేకపోయినా నమస్కరిస్తాడు. ఇంతలో అతని భార్య కూడా అక్కడకి వస్తుంది. తమరెవరు స్వామి ఇండియా నుండి వచ్చారా"[37] అని వ్యంగ్యంగా పలకరిస్తుంది.

"ఓం! తత్! సత్! నా పేరు అర్థ జ్ఞానానంద స్వామి" అన్నాడాయన అంటే తమరికి సగమే జ్ఞానోదయం అయ్యిందా స్వామి"– మళ్ళీ ఆమె వ్యంగ్యంగా మాట్లాడుతుంది. స్వామిజీ చిదానందంతో అదికాదు బాలా! అర్థం అంటే డబ్బు, నాదగ్గరున్న డబ్బంతా పోయి కేవలం జ్ఞానం మాత్రమే మిగిలే సరికి నా పేరుని అర్థ జ్ఞానానందస్వామిగా మార్చుకున్నాను అని శలవిస్తాడు. ఇంతకీ మీ ప్రోబ్లమ్స్ ఏమిటి నాయనా!అని అడుగుతాడు. అతను జవాబు చెప్పేలోగానే మా ఆవిడ ఆ మీరు ఆర్చేవారా తీర్చేవారా ఇవ్వన్నీ స్టాక్‌మార్కెట్ ప్రాబ్లమ్స్ లెండి"[38] అంటుంది. దానికి స్వామిజి నా దగ్గర ఉన్న డబ్బు ఆ స్టాక్ మార్కెట్‌లోనే నాయనా! పోయింది. నాకు జ్ఞానోదయం అయింది కూడా ఆ స్టాక్‌మార్కెట్ లోనే అని జ్ఞానందస్వామి చెప్తాడు. అతని భార్య ఇద్దరు ఒకే కేటగిరీ వారు అనుకుంటుంది. స్వామిజీ అర్థమైంది నాయనా అమెరికా వచ్చి ఎంతో మందిలాగే మీరు కూడా స్టాక్‌మార్కెట్ ప్రలోభానికి లోనయ్యారన్నమాట! అని బాధపడి మీ లాంటి వాళ్ళకి జ్ఞానబోధ చేస్తున్నానని చెప్పి దానికి సంబంధించిన రెండు శ్లోకాలను వినిపిస్తాడు.

స్టాక్‌మార్కెట్ మాయజాలానికి బలయ్యే వారికోసం, అమెరికా ఆర్థికవ్యవస్థకు బలయ్యే వారికోసం, అమెరికాలో నడుపుతున్న స్టాకుమార్కెట్ చాలా బలంగా ఉంది. అందులో పెట్టుబడిపెట్టి కూడబెట్టిన డబ్బు అంతా షేర్‌మార్కెట్‌లో వేసి చివరకు అప్పుల పాలవుతున్న కుటుంబాలకు ఈ కథ ఓ హెచ్చరికలాంటిది. దాని

మాయాజాలంలో పడిపోవద్దని చెప్తూ రాసింది ఈ కథ. ఉన్న ఉద్యోగాన్ని మాని ఎక్కువ డబ్బు సంపాదించాలని రెట్టింపు డబ్బు వచ్చే కంపెనీలో చేరి టాటాలు, బిర్లాలు అయిపోవడానికి ప్రయత్నిస్తారు. కాని అవి కొన్నాళ్ళు మాత్రమే నిలుస్తాయి. తర్వాత మూతపడిపోతాయి బహుజాగ్రత్త అంటూ జ్ఞానోదయం కలిగించే కథ ఇది.

అమెరికాకు కొత్తగా వెళ్ళిన మన భారతీయులు అత్యాశకు పోయి కూడాబెట్టిన డబ్బును షేర్ మార్కెట్‌లో పెట్టి పోగొట్టుకోవద్దంటూ ఈ కథలో సందేశమిచ్చారు.

3.1.20.6. దొంగాట:

అభిషేక్ చేస్తున్న మోసపూరితమైన వ్యాపారాన్ని గమనించి శంకర్ ఎలాగైనా వాడి ఆట కట్టించాలని ఈ మెయిల్ ద్వారా ఎఫ్. బి. ఐ ఏజెంటునని చెప్తాడు. దీనంతటికి కారణం గత కొంతకాలంగా మీరు చేస్తున్న ఫ్రాడ్‌ని నేను గమనిస్తున్నాను. ఐతే ఈ స్కీమ్‌లో ముఖ్యుడు హీమెన్ అని నాకు తెలుసు... నా పేరు పీటర్‌జాన్సన్ అని మెయిల్ పంపి వెళ్ళి పడుకున్నాడు శంకర్. అభిషేక్ రెండేళ్ళుగా ఆ ఆఫీసుని లీజ్‌కి తీసుకుంటాడు. ఆ ఆఫీసులో అతను ఒక్కడే ఇంటర్నెట్ మీద వార్తలు స్టాక్‌మార్కెట్ వివరాలు ఓ గంటన్నర చూసి లంచ్‌కి వెళ్తాడు. అరుణ ఏడింటికి వస్తుంది వర్క్ నుంచి ఇద్దరూ కలిసి తాపీగా భోంచేసి టి.వి. చూస్తూ కాలం గడుపుతారు.

ఈ మెయిల్ ద్వారా ఎలాంటి ఫ్రాడ్ జరుగుతుందో దానికి ముఖ్యకారణం ఎవరో తెలుసుకొని శంకర్‌రెడ్డి ఈ–మెయిల్ పంపిస్తే దానికి అరుణ తెలివిగా స్పందించి అభిషేక్ దగ్గర ఉన్న డబ్బు నంతటిని, అతన్ని బెదిరించి మోసంచేసి తన సంపదనంతా దోచుకుని చివరికి అతన్ని పది సంవత్సరాలు జైలు పాలు చేస్తుంది. అభిషేక్ ఆ డబ్బు పట్టుకుని ఇండియా వెళ్ళిపోవాలని ప్రయత్నిస్తాడు, కాని ఆమె వెళ్ళనివ్వకుండా చేస్తుంది. అభిషేక్ ఫ్రాడ్ వ్యాపారం చేస్తున్నాడని తెలిసి శంకర్‌రెడ్డి అతని మోసాన్ని బయట పెట్టాలనుకుంటాడు. కాని అరుణ, అతని ఈ – మెయిల్‌కి సమాధానాలు పంపి తెలివిగా వ్యవహరించి, అతనికి కూడా తెలియకుండా అభిషేక్ క్రెడిట్ కార్డులు ఉపయోగించి వస్తువులు కొనేస్తూ క్రెడిట్ కార్డుల మీద బోలెడంత ఛార్జ్ చేస్తూ "ఓ పది క్రెడిట్ కార్డులున్నాయని ఒక్కొక్కదానిమీద వాడు పాతికవేలు అప్పు తీసుకోవచ్చని అనుకుంటే, మొత్తం రెండొందల యాభై వేలు ఆ క్రెడిట్ కార్డుల మీద కేవలం ఏ నెలకానెల మినిమమ్ కడుతూవుంటే ఆ కార్డుల వాళ్ళు ఆనందంగావుంటారు"[39] చివరకి ఆ డబ్బంతా తీసుకొని ఇండియా వెళ్ళిపోవచ్చు అనుకొనేవాడికి అరుణ ఎలా బుద్ధి చెప్పిందో తెలుస్తుంది. అతని ప్లేనులకు చెక్ పెట్టి డబ్బు తీసుకొని అతనికి జైలుశిక్ష వేయిస్తుంది. అంతేకాక అతను అందులో నిమిత్త మాత్రుడే కాని అతనే నేరగాడు అవుతాడు అసలు నేరగాళ్లందరు తప్పించుకుంటారు.

అందువల్ల అమెరికాలో ఈ మెయిల్‌ను నమ్మవద్దని అమెరికాలో ఇలాంటివి సర్వసాధారణంగా జరుగుతాయని చెప్పబడిన కథ ఇది. “ఈ మధ్య ఇండియా నుంచి వస్తున్న వాళ్ళకి ఏ మాత్రం భయంగాని ఇక్కడి చట్టాల మీద నమ్మకంగాని వున్నట్టు కనబడటం లేదు”[40] అని రచయిత కె.వి. ఎస్. రామారావు ఇండియా నుంచి అమెరికాకు వెళ్ళే వారికి హెచ్చరికగా, ముందు జాగ్రత్తగా చెప్పారు రచయిత.

3.1.20.7. డాలరుకో గుప్పెడు నూకలు:

అమెరికాలో డాలర్లు సంపాదిస్తూ అక్కడ విలాస జీవితానికై డాలర్లను విచ్చలవిడిగా ఖర్చుపెట్టేవారు స్వదేశానికి వస్తే రూపాయి జారనివ్వరని ఈ కథ తెలియజేస్తుంది. అమెరికాలో వస్తువులపై ఉన్న నిర్ణీత ధరను నోరు మెదపకుండా కొనుగోలు చేసే వ్యక్తులు, స్వదేశానికి వస్తే మాత్రం గీసి గీసి బేరాలాడతారని ఈ కథలో చెప్పబడింది.

చిన్న పిల్లల మనసు అర్థం చేసుకోడానికి చాలా పెద్దమనసు ఉండితీరాలి. అమెరికాకు వెళ్ళాక కొంతమంది ప్రతిదాన్ని డబ్బుతో ముడిపెట్టి చూడటం, తమకు ఎంతలాభం వస్తుందని చూడ్డం చేస్తున్నారని ఈ కథలో ఉంది. చిన్న పిల్లలకు ఏదైనా ఇచ్చినప్పుడు దాన్ని వెంటనే అమెరికన్లు ఆ రుణం తీరుస్తారు. మనవాళ్ళ మాత్రం తమకెంత లాభం వస్తుందని చూస్తారని ఈ కథలో ద్వారా తెలిపారు.

చాలాకాలంగా విదేశాల్లో స్థిరపడిపోయిన మన తెలుగువాళ్ళు మనదేశం వస్తే మనవాళ్ళనే కొత్తరంగు కళ్ళద్దాల లోంచిచూస్తారు. వీరు మనని దోచేస్తున్నారని అభిప్రాయం వారికి ఏర్పడుతుంది. మనదేశంలో డాలర్ల సంపాదన గురించి అనేక అపోహలున్నాయి. ఈ కథ రాసేసరికి డాలరుకి 30 రూపాయలు. ఆ లెక్కనఅబ్బో ఎంత ఆదాయం వస్తుందో అనుకుంటారందరు కాని ఖర్చులు కూడా దానికి తగినట్టు ఉంటాయని గ్రహించరు. తమాషా ఏమిటంటే అమెరికాలో ఉన్న తెలుగువారికి కూడా ఈ ఆదాయ వ్యయాల స్పృహ అలాగే ఉంటుంది. విద్యావిధానాలు అలాగే చంద్రుడికి నోటిలెక్క అయితే సీమబాబుకి ఆర్గనైజరుతో పని ఉంటుందని తెలుపుతుంది ఈ కథ.

ఇరవై ఆరు సంవత్సరాల తర్వాత అమెరికా వెళ్ళి ఇండియా తిరిగి వస్తున్నారు. ఎన్నారై ఇండియాకు రావడంలో బంధువర్గాలలో సంతోషం పెరిగింది. బామ్మగారు ఏదోలా తిండి కానిచ్చి అమెరికాలో “సూ” అని ఇండియాలో సుసీ లేదు, మసి లేదు నేను మాత్రం చక్కగా సుశీలమ్మ అని పిలుచుకుంటాను. యూ యస్సమ్మ కూతురు అయాం నో అమ్మా అంటుంది. అక్కడివారు బ్రెక్‌ఫాస్ట్ అయిన తర్వాత ఆశ్చర్యంగా ఎన్నారయ్యను చూస్తారు. చంద్రుడు వాళ్ళని ఎన్నారయ్య వీధిలోకి లాక్కెల్తాడు మాస్కులు చూపిద్దాం నాన్నా అంటూ ఎన్నారయ్య

తమ్ముడికొడుకు సరే పదండని వెళ్తారు. "నాలుగ్గోడల మధ్య ఓ తాటాకుల తడక రెండు క్లాసులున్నట్టు సూచిస్తూ ఓ నల్లబల్ల అవసరాన్ని బట్టి గదులు మారుతూ సీమ టపాకాయ చుట్టూ చూసి వేరిస్ ది స్కూల్ అన్నాడు. వే రార్ ది టాయ్స్? యూయసమ్మ అస్పష్టంగా చిన్న సౌంజ్ఞచేసింది. అటు చూడమన్నట్టు పిల్లలు చెట్టు మీద కోతికొమ్మచ్చి, చెట్టు కింద కబాడి ఆడుకుంటు కనిపించారు. నింటెండోలూ వర్చువల్ రియాలిటీలతో పెరిగిన పిల్లలకి అర్థంకానిది. ఆ స్కూలుచూసి అక్కడ విద్యావిధానం ఎలా వుందో మనకు తెలుస్తుంది. మర్నాడు పట్నం ప్రయాణం వేసుకున్నారు.[41] ఇండియా షాపులవాళ్ళని అమెరికన్ జనాలు ఎంతగా మోసం చెస్తారో విని తల వాచిపోయింది.

250 డాలర్లు ఖర్చుపెట్టి ఇక్కడ ఓవర్ హెడ్సు ఇండియాలో అద్దెలూ, జీతాల్తోపాటు, మామూళ్ళు, లంచాలూ, మనవాడేలే అంటూ దోచుకుపోయో చుట్టాలూ, స్నేహితులూ వీటన్నింటి పేరున తుడిచిపెట్టుకుపోయే డబ్బుకీ, అమ్మేవాడు అడిగేధరకీ, కొనేవాడు ఇవ్వడానికి సిద్ధపడే ధరకీ వాళ్ళ మనస్తత్వానికి వెనకవున్న నీతి ఒకటే తమ లాభమని అంటూ మీరు తెలివిగా 180 రూపాయలు ఇవ్వలేదు. వాటిలో ఆ షాపువాడు మేడకట్టేవాడా నాలుగు డాలర్లతో ఓ సినిమా అయినా చూడగలిగేవాడా? అంటూ దానిలోని అంతర్థం ఆ పిల్లకు అర్థమయ్యిందంటూ కథ ముగుస్తుంది.

3.1.20.8. పేపాల్

ప్రవాస భారతీయులకు డబ్బుమీద వ్యామోహం ఎక్కువ అందువల్ల ఆ డబ్బు సంపాదించాలనే నెపంతో సాధ్యాసాధ్యాలుగాని, మంచి చెడులుగాని, వాస్తవ అవాస్తవాలను గాని ఆలోచించడం లేదని తెలుపుతూ కె.వి. గిరిధరరావు రాసిన కథ ఇది.

ఆన్‌లైన్ కంపెనీల విషయాల్లో జరిగే మోసాల గురించి ఇందులో తెలిపారు. సుజాత, సురేష్ అమెరికాలో ఉంటారు. సురేష్ పనిచేసే కంపెనీ సంస్థ ఉద్యోగాల్ని తీసేస్తానంటుంది. దానితోపాటు సైడు బిజినెస్‌లా పేపాల్ అనే ఆన్‌లైన్ కంపెనీలో చేరి డిపాజిట్లు సేకరిస్తాడు. అయితే ఆ కంపెనీకి కట్టిన క్రెడిట్ కార్డు డబ్బుని బ్యాంకులు ఇవ్వడానికి నిరాకరిస్తాయి. ఎందుకంటే అవి దొంగిలింపబడిన క్రెడిట్‌కార్డులు. దానితో సురేష్ ఇచ్చిన కమీషన్‌ను పేపాల్ సంస్థ వెనక్కి ఇచ్చేయమంటుంది.

అమెరికా ఉద్యోగాల్లో ఉండే అభద్రతా భావం ఇందులో చర్చించబడింది. ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందోనని బిక్కుబిక్కుమంటూ ఇతర దేశాలవారు ఉద్యోగాలతో బతుకు వెళ్ళదీస్తుంటారు. అమెరికా ఉద్యోగాలను కూడా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రేట్లు అందనంత స్థాయికి వెళ్ళాయనడం అతిశయోక్తి కాదు.

సంపాదన మోజులో పడి అమెరికాలో సంపాదించి ఇండియా వచ్చేయ్యాలనుకునే వారి మనస్తత్వం ఇందులో కనబడుతుంది. ఇదంతా నీ వల్లే జరిగింది నువ్వసలు ఇండియా వెళ్దాం అనబట్టే కదా నేను తొందర తొందరగా డబ్బు సంపాదిండానికి ట్రై చేసిందనడంతో కథ ముగుస్తుంది.

ఆన్‌లైన్ మోసాలు ప్రతిదేశ సంస్కృతికి వ్యాపించిన విషవృక్షాలు. ఆన్‌లైన్ కంపెనీలు యువతకి, నిరుద్యోగులకి వలవేసి ధనాన్ని సేకరిస్తున్నాయి. ఈ మధ్య బయటపడిన కొన్ని నిజాల్ని పరిశీలిస్తే ఉగ్రవాద సంస్థలు ఇలాంటి కార్యకలాపాల్ని చాలా తేలికగా చేస్తుండడం బయటపడింది. అమెరికా ఉద్యోగాల మోజులో అక్కడికెళ్ళినవారు అక్కడి అభద్రతా భావంతో ఇండియా వైపుకు పరిగెత్తుకుని వస్తారు అక్కడి డబ్బుతో ఇక్కడ సుఖవంతమైన జీవితం గడపాలనుకునేవారు కొందరు చిక్కుల్లో పడుతున్నారు.

3.1.20.9. రాళ్ళు:

మానవుల్లో ఆర్థిక సంబంధాల గురించి మానసిక దౌర్భల్యాల గురించి జీవంలేని రాళ్ళు చర్చించుకుంటున్న విధానాన్ని డాక్టర్ ఏల్చూరి విజయరాఘవరావు రాసిన కథ ఇది.

వర్షాన్ని వర్ణిస్తున్న సందర్భంలో మాట్లాడుకుంటున్న రెండు ఇటుక రాళ్ళను కథా వస్తువుగా తీసుకొని, తహశీల్దారు ఇంటిగోడలో ఉండి అక్కడ పరిస్థితులను గమనిస్తూ మనిషి ఎంతగా మారిపోతున్నాడో సంభాషించుకుంటున్న రాళ్ళను చూపించడం జరిగింది. ఈ రోజుల్లో మనిషి నడవడిక ఏ విధంగా ఉంటుందో ఈ కథలో రాళ్ళద్వారా తెలిపారు రచయిత. మనిషిలో మాయమైపోతున్న మానవత్వాన్ని అంతకంతకు పెరిగిపోతున్న మూర్ఖత్వాన్ని రాళ్ళతో చెప్పించి సమకాలీన పరిస్థితులను కళ్ళముందు చూపించారు.

సంగీతానికి రాళ్ళు కరుగుతాయి, స్పందిస్తాయి కాని మనిషి కరగడని, కటికరాయిలా ఉంటున్నాడని రాళ్ళే మాట్లాడుకుంటాయి. పైగా రాళ్ళు మూర్ఖత్వానికి మారుపేరుగా అందరు అంటారు. కాని ఈ రాళ్ళ కంటే కఠినంగా మనిషి ఉంటున్నాడని రాళ్ళు మాట్లాడుకుంటూ, మనిషి కంటే మేమే నయం అనుకొని మనిషిని చూసి సిగ్గుపడుతున్నట్టు, మనిషిని అసహ్యించుకుంటున్నట్టు రచయిత ఈ కథలో తెలిపాడు. అంతేకాక మనిషి ఎంతగా మానవత్వపు విలువలను దిగజార్చుతున్నాడో ఈ కథలో చూచాయగా రాళ్ళను ప్రతీకగా తీసుకొని కథను నడిపించిన తీరు చక్కగా ఉంది. రాళ్ళు మళ్ళీ జన్మంటూ ఉంటే మనిషిని మనిషిగా గుర్తించే మానవుల ఇంట్లోని కాపురం చేద్దామనుకుంటాయి. ఈ కథాంశం మన మనసును నదిలోతుల్లోకి తీసుకుపోతుంది.

3.1.20.10. తారుమారు:

అధిక సంపదకు మార్గం విదేశీయానమే మంచిదని ఎక్కువమంది భావిస్తుంటారు. కాని అక్కడ ఎప్పుడు ఉద్యోగంలో నుంచి తీసేస్తారో తెలియక సతమతమవుతుంటారని గ్రహించేవారు చాలా తక్కువగా ఉన్నారని తెలుపుతూ అక్కినపల్లి సుబ్బారావు రాసిన కథ ఇది.

చక్రపాణి "మనిషి నిజం మీద అప్పుడప్పుడూ బోల్తాపడినా లేచి దులుపుకొని దాని సంగతి పట్టించుకోకుండా యథాప్రకారం ముందుకు సాగిపోతాడు" అనే మర్ఫీసూక్తి చూసి మన తెలుగువారు గమనించి, కూర్చిన తుర్పీసూక్తులు నిజాలని బయటపెడతాయని పేపరు పేజీలు తిప్పుతూ ఆలోచనలోకి మారిపోతాడు. కాళింది చక్రపాణిలు కాకినాడకు చెందినవారు, వాళ్ళకు రమేష్, రాజేష్ ఇద్దరు కుమారులు. పెద్దవాడు రైల్వే ఉద్యోగంలో స్థిరపడితే, చిన్నవాడు అమెరికాలో ఉద్యోగంలో ఉండి బాగా సంపాదిస్తాడని అమ్మ కాళింది అనుకుంటుంది, వాడిని సమర్థిస్తుంటుంది. ఒక సందర్భం లో అగ్ని ప్రమాదంవస్తే తన కొడుకు ఎంత ప్రమాదంలో ఉన్నాడో అని భర్త చక్రపాణిని కంగారు పెడుతుంది. అక్కడ వేలడాలర్లు ఖరీదు చేసిన ఇల్లు ఖరీదు తగ్గి, ఉద్యోగంపోయి చివరకు అవి అన్ని అమ్మి ఇండియాకు వచ్చిన చిన్నకొడుకు తల్లిదండ్రులను ఆదరించకుండా, పూణెలో ఉన్న మామగారి ఇంటిని వెతుకుంటూ వెళ్ళిపోవడంతో కథ ముగుస్తుంది.

ఈ కథలో అమెరికాలో ఉన్న కొడుకు ఉద్యోగం పోగొట్టుకొని తిరిగి ఇండియాకు రావడం చివరకు తల్లి కాళింది ఆలోచనలు తలక్రిందులైన విధానం కనిపిస్తుంది. ఇండియాలోనే ఉన్నదానితో సుఖంగా బతకవచ్చనే ఉద్దేశంతో రచయిత ఈ కథ రాశారు.

అమెరికాలోని ఆర్థికమాంద్యం కారణంగా భారతీయులు కోల్పోయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల నేపథ్యంలో వచ్చిన కథ ఇది. ఆర్థిక స్థితుగతులు మనుష్యుల అభిప్రాయాలను ఏవిధంగా మారుస్తాయో ఈ కథ చక్కగా వివరిస్తుంది. అత్యంత సమకాలీన వస్తువుని తీసుకొని ఈనాటి సామాజిక సమస్యకు దర్పణం పట్టేలా రచయిత ఈ కథను ముందుకు నడిపించారు. ఆంధ్రప్రదేశ్ కుటుంబ సభ్యుల సంఘటనలతో కలిపి అమెరికా ఆర్థికసంక్షోభాన్ని చక్కగా రూపొందించారు.

3.1.20.11. జీవనది:

ఈ కథ సినిమా వ్యవస్థలోని మోసాన్ని తెలియజేస్తుంది. అందులో ముఖ్యంగా సినిమాలకు కథలు రాసే రచయితల స్వార్థాన్ని తెలుపుతుంది. బాగా పేరొందిన సినిమా కథారచయిత తన దగ్గర యువకులైనటువంటి కొందరి కథా రచయితలను కాంట్రాక్ట్ ప్రాతి పదికన తీసుకొని వారు రాసే కథలను, పాటలను అతని పేరు

మీదుగా లోకానికి ప్రచారం చేస్తారు. అవకాశాలురాక జీవనం కోసం యువ కథారచయితలు రాసిన కథలు, పాటలు తక్కువ డబ్బుకు అమ్ముకొని జీవిస్తుంటారు. ఆ వ్యవస్థలోని లోపాన్ని రచయిత ఈ కథ ద్వారా వివరించారు.

ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న మిత్రునికి చక్కగా జీవితాన్ని ప్రసాదించానని సంతృప్తి పడిన ఓ డాక్టర్, ఆ తర్వాత ఆ మిత్రునికి అంతర్జాతీయ ఖ్యాతి రాకపోవడానికి తానే కారకుడైనానని తెలుసుకొని, ఎంతగా కృంగిపోయాడో జీవనది అనే కథ తెలియజేస్తుంది. ప్రస్తుతం సినీ పరిశ్రమలో జరుగుతున్న సాహితీ చౌర్యాన్ని గూర్చి ఈ కథ వివరిస్తుంది. ప్రఖ్యాత సినీ రచయితలకు పేరు ప్రతిష్ఠలు రావడానికి ప్రధాన కారణం ఘోస్ట్ రచయిత లేనని, కానీ వీరు ఎలాంటి గౌరవానికి నోచుకోకుండా బ్రతుకీడుస్తున్న విధానాన్ని రచయిత పాఠకుల ముందుంచారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ తమ రచనలను ఇతరులకు అమ్ముకుంటున్న సరస్వతీ పుత్రుల విషాద జీవితానికి దర్పణం ఈ కథ.

3.1.20.12. స్వర్గంలో ఓ సాయంత్రం:

పతనమవుతున్న నైతిక విలువలను, పెరిగిపోతున్న ఆర్థిక స్థితుగతులను, స్వార్థ ప్రయోజనాలను, మానవ స్వభావాన్ని దిగజారుస్తూ, మానవత్వపు విలువల్ని నశింపజేస్తూ, ప్రపంచాన్ని అరాచక స్థితిలోకి నెడుతున్నాయనే బాధతో జయశంకర్ రాసిన కథ ఇది.

దేవలోకమంతా ఓ క్రూజ్ షిప్‌లో విహారయాత్రకు వెళ్తారు. మెయిన్ ఫ్లోర్‌లో దేవదూతలు, ఆ పైన టెంట్‌హౌస్‌లో త్రిమూర్తులు ఉన్నారు. దేవదూతలంతా సురాపానం చేస్తూ రంభ, ఊర్వశి, మేనకల నృత్యం చూస్తూ మ్యూజిక్ సిస్టం పెద్దసౌండ్ పెట్టడంతో త్రిమూర్తులు కోపంగా కిందకి దూకి దిగొస్తారు. దేవతలు భయంతో తలలు దించుకుంటారు. శ్రీమహావిష్ణువు దేవతలు చేస్తున్న న్యూసెన్స్‌పై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తాడు. అప్పుడొక దేవదూత మా బాధలు, ఒత్తిడులు పట్టించుకున్న వారేలేరని తన మనసులో అనుకునే మాటను విష్ణువు గ్రహిస్తాడు. అప్పుడా దేవదూత ధైర్యం చేసి స్వర్గానికి వచ్చిన మనుషుల్లో స్వార్థం, ద్వేషం, అసూయ కనిపిస్తున్నాయని, వారు కుళ్ళు కుతంత్రాలతో స్వర్గలోక వాతావరణం కలుషితం చేస్తున్నారంటాడు. విష్ణుమూర్తి అందరికి ధనాన్నివ్వకపోవడం వల్లే భూలోకంలో అరాచకం పెరుగుతుందంటాడు. అప్పుడు లక్ష్మీదేవి ధనం పుష్కలంగా ఉన్న వ్యక్తులే అవినీతికి పాల్పడుతున్నారంటుంది. బ్రహ్మ అందరికి విద్యనిమ్మంటాడు, అప్పుడు సరస్వతి విద్యాధికులైన అధములను గుర్తించమని చెబుతుంది. ఈ భూమ్మీద అరాచకం ఆపే సమస్యకు పరిష్కారం ఆలోచిస్తూ త్రిమూర్తులు ఇరానీ ఛాయ్ తాగుతూ ఆలోచిస్తుంటారనడంతో కథ ముగుస్తుంది.

ధనవంతుల్లో డబ్బుపై ఆశ విపరీతంగా పెరిగిపోతుంది. రాజకీయాల్లో డబ్బు కీలకపాత్ర వహించి దేశాన్ని అల్లకల్లోలం చేస్తుంది. కోట్లరూపాయలు కూడబెట్టినా పారిశ్రామికవేత్తల్లో, రాజకీయ నాయకుల్లో

అధికారుల్లో, ధనంపట్ల ఆశ చావట్లేదు. అలాగే చదువుకున్న మేధావులు ఏదో ఒక సిద్ధాంతం పట్ల ఆకర్షితులై సూడో మేధావులవుతున్నారు. తమ స్వార్థం కోసం జ్ఞానాన్ని ఉపయోగించి ప్రపంచ వినాశనానికి దారి తీస్తున్నారు. మనిషిలో రోజురోజుకి నైతిక విలువలు దిగజారి బలవంతుడు బలహీనుడ్ని దోచుకుంటున్నాడు. అందరికీ అన్ని సమానంగా ఉండాలనే మార్క్సిస్టు దృక్పథం కనుమరుగైందని ఈ కథ ద్వారా తెలుస్తుంది.

3.1.20.13. గ్రక్కున విడువంగ వలయు:

అమెరికా లాంటి అగ్రరాజ్యాల బానిసత్వపు వ్యవస్థలో ఇమడలేక ఇండియా కొచ్చి శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసి ఓ ఉద్యోగి తన జీవితాన్ని మార్చుకున్న విధానాన్ని తెలియజేస్తూ ఆర్. శర్మ దంతుర్తి రాసిన కథ ఇది. ఒక ఐ.ఐ.టి. కుర్రవాడు చదువు అయ్యేక వాళ్ళ నాన్న తిడుతున్నా వినిపించుకోకుండా వ్యవసాయం మొదలుపెట్టి చెంగల్‌పట్టులో లాభసాటి సాగు చేసాడని తెలుపుతూ ఈ కథ రాశారు.

అమెరికాలో ఉద్యోగం వదిలేసి ఇండియా కొచ్చిన నారాయణ పొలంలో డ్రిల్ ఇరిగేషన్‌తో వ్యవసాయం చేసుకుంటూ ఉంటాడు. శంకరం అతన్ని ఎందుకు అమెరికా జీవితం వదిలేసి ఇండియా కొచ్చి వ్యవసాయం చేస్తున్నావని అడుగుతాడు. నారాయణ "సుమతి శతకం" లో నుండి ఓ పద్యాన్ని ఉదహరిస్తూ తన అమెరికా జీవితం గురించి చెప్పడం మొదలుపెడతాడు. నారాయణ మామయ్య నారాయణతో అమెరికాలో అంటీముట్టనట్టు వ్యవహరిస్తాడు. నారాయణ ఇంట్లో నుండి బయటకొచ్చి ఉద్యోగంలో చేరి గ్రీన్‌కార్డుకు అప్లై చేస్తాడు. గ్రీన్‌కార్డ్ వచ్చే సమాయానికి కంపెనీ యజమాని కంపెనీని అమ్మేస్తాడు. ఆ తర్వాత నారాయణ నలుగురు మిత్రులతో కలిసి ఇంటర్‌నెట్ కంపెనీని మొదలు పెడతాడు. అది కూడా పెద్ద కంపెనీల దాటికి ఆగిపోతుంది. హెచ్‌వన్ వీసా గడువు తీరడంతో అమెరికా నుండి వచ్చేసి ఇజ్రాయెల్ వెళ్ళి శాస్త్రీయ వ్యవసాయ పద్ధతి నేర్చుకొని అబ్దుల్‌కలాం చేత ప్రశంసింపబడతాడు.

అమెరికాలోని భారతీయ జీవితపు తీరుతెన్నులను కళ్ళకు కడుతుంది ఈ కథ. అమెరికాలో ఉన్న ఇండియన్లు మనవాళ్ళే కానీ మనలో ఇమడలేరు. మనల్ని వాళ్ళలో ఇమడ్చుకోలేకపోతున్నారు. అక్కడ ప్రభుత్వం గ్రీన్‌కార్డులు జారీ చేయడానికి చేసే కంపెనీల పోకడలన్ని కమర్షియల్‌గా ఉంటాయి. పెద్దపెద్ద కంపెనీల మనుగడను ప్రశ్నార్థకం చేస్తాయి. అలాంటి వ్యవస్థలో బతకడం చాలామంది ఉద్యోగులు ఇష్టపడరు. వారు తమ కాళ్ళమీద తాము నిలబడే ఆత్మగౌరవాన్ని పెంపొందించుకొని తమ దేశానికే వెళ్ళి స్వశక్తిపై ఆధారపడుతున్నారని ఈ కథలో తెలిపారు. దూరపు కొండలు నునుపు అనే సామెత ఊరికే పుట్టుకు రాలేదు. చాలామంది అగ్రదేశాలలోనే

స్థిరపడితే జీవితం బాగుంటుందని ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని, కోట్లు కూడబెట్టవచ్చుననే భ్రమలో ఉంటున్నారు. విదేశంలో అడుగుపెట్టిన తర్వాతగాని వాళ్ళకి తెలిసిరావడం లేదు. జీవితంలో సుఖసంతోషాలు కావాలంటే విదేశాలు వెళ్ళనవసరం లేదు. సుఖంగా జీవించడానికి ఇండియా చాలు. జీవితంలో సంతృప్తిని అన్వేషించే వారికి వేదాంత గ్రంథాలు అవసరం లేదు. సుమతీ శతకం చాలు. ఈ సందేశం పాఠకులకి అందించడానికి రచయిత సుమతీ శతకంలో రెండు పద్యాలు ఉపయోగించారు. వాటితో కథ ఇమిడ్చిన తీరు బాగుంది.

3.1.21. డయాస్పోరా ఇతరాలు:

పైన తెలిపిన అంశాలే కాకుండా చారిత్రక, రాజకీయ, పునర్వివాహం, వైద్యం, భక్తితత్పరతలనే కాక తదితర అంశాలతో కొన్ని కథలు కూడా ఉన్నాయి.

3.1.21.1. స్వర్గారోహణం:

కొంచెం మోరటుగా మాట్లాడేవాడిని మూర్ఖుడనే ముద్రవేస్తారు. కాని ఆ మూర్ఖుడేమి తక్కువకాదని తెలియజేస్తూనే, అలాగే స్వామిజీని కూడా తక్కువగా భావించవద్దు అని తెలుపుతూ వేలూరి వేంకటేశ్వరరావు రాసిన కథ ఇది.

మూర్ఖుడు, స్వామీజి భ్రమరానందస్వామి వెళ్ళేదారికి అడ్డంగా ఉంటాడు. పరివారం అది చూసి స్వామిజీతో చెప్తారు. స్వామిజీని, మూర్ఖుడు వెళ్ళనివ్వకుండా అడ్డుకుంటాడు. అంతేకాక స్వామిజీతో మూర్ఖుడు నేను స్వర్గానికి వెళ్ళేమార్గం చెప్పుమని అడుగుతాడు. దానితో స్వామీజి రోడ్డు మధ్య కాకుండా ఆ రోడ్డు ప్రక్క ఒంటికాలితో తపస్సు చెయ్యి అలాచేస్తే స్వర్గానికి చేరుకుంటావని చెప్పి వెళ్ళిపోతాడు. 12 సంవత్సరాలు గడిచిన తర్వాత ఆ స్వామీజి అదే మార్గంలో వస్తూ ప్రక్కకు చూస్తాడు జోడించిన రెండు చేతులు నాలుగు వైపుల పుట్టల పొదలున్నాయి. స్వామిజీ వెళ్ళి మూర్ఖుడుని చూస్తాడు. ఆ మూర్ఖుడు ఆకాశంలోకి పైకి వెళ్ళిపోతుంటాడు ఇదే మార్గమనుకొని మూర్ఖుడి కాళ్ళు పట్టుకొని స్వామిజీ స్వర్గారోహణం చేస్తాడు. పరివారం ఆశ్చర్యచకితులౌతారు కథ ముగుస్తుంది.

ఆస్తుపాస్తులున్నవారు గొప్పవారు అనుకుంటారు. గొప్పగా బ్రతికేవాడికి సకల సౌకర్యాలు కల్పిస్తారు. అలాంటి గొప్పవాడికే మార్గం చూపింది మూర్ఖుడని ఈ కథలో తెలిపారు. అంతేకాక నిజమైన భక్తితో దేవుడిని పూజిస్తే కచ్చితంగా స్వర్గానికి చేరవచ్చని ఈ కథ తెలుపుతుంది

3.1.21.2. ఆవగింజ ఆంతర్యం:

పనికిరాని వస్తువులా కనిపించే ప్రతిదానికి విలువ ఉంటుందని తెలుపుతూ పుచ్చా వసంతలక్ష్మీ రాసిన కథ ఇది.

ప్రతి ఒక్కరికీ విలువ ఉంటుంది. నేను ఎక్కువ, నేను తక్కువనే భావం ఉండకూడదని చెప్తుంది ఈ కథ. మెంతిగింజను, జీలక్ర, ఆఖరికి మిరిపకాయ గింజ కూడా అవమానిస్తాయి. ఆవగింజతో పోల్చి అందులో వ్యక్తుల మనస్తత్వాలను ముడిపెట్టి చెప్పారు. ఈ కథలో ఎంతటి పనికిరాని వస్తువైన కూడా పనికొస్తుందని పార్వతిదేవితో చెప్పించిన కథ ఇది. ఎవరిని చిన్నచూపు చూడరాదని ఈ కథలో రచయిత తెలిపారు.

3.1.21.3. గణపతి బప్పామౌరియా:

కులం, మతం, రాజకీయాలు కలగాపులగంగా కలసిపోయిన జీవితాలను ఒక మరలో ఇరికించి నడుపిస్తున్న మనసంఘం గురించి గణపతి బొప్పామౌరియా చదువుతున్నంత సేపు మనల్ని చూసి వేళాకోళం చేస్తున్నట్టు అనిపిస్తుంది. క్లుప్తంగా తూచి తూచి వాడిన మాటలతో ఈ కథ రాణించింది. మంచి పొలిటిక్ సెటైర్ కథ ఇది.

గణపతి డబ్బు కూడబెట్టి ఎంతో శ్రమపడి సంపాదించుకున్న స్థలాన్ని ఒక రాజకీయవేత్త ఆక్రమించుకుని దానికి నాలుగు వైపుల గోడలు కట్టిస్తాడు. అది చూసి గణపతి ఇన్స్‌పెక్టేర్ గోవిందరాజుతో మొరపెట్టుకుంటాడు. కాని ఏమి ప్రయోజనం ఉండదు. మునిసిపాలిటీ కార్యాలయంలో కంప్లైంటు రాసివ్వమంటారు. గోవిందరాజు అలాగే ఇస్తాడు కాని ప్రయోజనం ఉండదు. ఒకరోజు ఆ కాలనీలో మీటింగు జరుగుతుంది దానితో గణపతికి మంచి ఆలోచన వస్తుంది. కులాన్ని, మతాన్ని, గుడిస్థలాన్ని ఉపయోగించి ఎలాగైనా ఆ స్థలాన్ని పొందాలను కుంటాడు. ఆ గోడలు కట్టించింది గోన బలరాంరెడ్డి అని తెలుసుకొంటాడు. పాత వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తాడు. ఈ కథలో గోన బలరాంరెడ్డి రాజకీయవేత్త గణపతి స్థలాన్ని పలుకుబడితో ఆక్రమించుకుంటాడు. గణపతి మంచి ఉపాయంతో ఆ స్థలంలో ఇరవై రోజుల్లో వినాయక చవితి రాబోతుందని ఆ కాలనీలో సరైన సదుపాయాలు లేవని అవన్ని పెట్టించాలని అలాగే ఒక గుడి కూడా కట్టించాలని వారితో అంటాడు. దానికి స్థలం కావాలి ఎలా అని ఆ కాలనీవారు ఆలోచిస్తారు. ఆ మరసటి రోజురాత్రి గణపతి కొన్న స్థలంలో విగ్రహాన్ని పెట్టి ఇంటికి చేరుకుంటాడు. తన భార్య వందన ఏమండి మన స్థలంలో వినాయకుడు వెలిసాడు సుబ్బయ్యగారు చెప్పారు, గణపతి నవ్వుకుంటాడు. రాజకీయవేత్త ఏమి చేయలేక ఊరుకుంటాడు ప్రభుత్వ కంపెనీవారు గణపతికి చెక్కు ఇస్తారు తీసుకోవడంతో కథ ముగుస్తుంది.

3.1.21.4. దొంగ - దొర:

గోపాలం దొంగతనం చేసి చేసి చివరికి కళ్ళులేని బిచ్చగాడిగా నటిస్తూ, ఆడుకుంటున్న రాములు డబ్బాలో రెండు నాణేలూ వేసి ఆ డబ్బాలో వున్న రూపాయలనోట్లు దొంగిలిస్తాడు. రాములు అది చూసి వెంటనే అతని వేషం మార్చి కర్రతో వెనుక నుంచి ఒకటి వేస్తాడు. గోపాలం తలదిమ్మెక్కి అయోమయంగా అరుస్తాడు. రాములు దొంగ అని కేకలు వేస్తాడు. గోపాలాన్ని అందరు తన్ని చివరికి పోలీసులకు అప్పజెప్తారు.

రాములు గుడ్డివాడిలా నటిస్తూ దొంగతనంగా అడుక్కుంటూ జీవిస్తాడు. గోపాలం పొట్టకుటికోసం నిజంగా దొంగతనం చేస్తుంటాడు. ఒక రోజు రాములకు పట్టుబడిపోతాడు. గోపాలాన్ని చివరకు రాములు పోలీసులకు అప్పచెప్పి దొరలా ప్రవర్తిస్తాడు. ఈ రోజులను బట్టి చూస్తే దొంగలు దొరలవుతున్నారు, దొరలు దొంగలవుతున్నారు. కాలం మారే కొలది కుంటిసాకులు చెప్పి లేనివాటిని ఉన్నవిగా, ఉన్న వాటిని లేనివిగా చేసి చూపించి నటించే ప్రబుద్ధులు ఈ సమాజంలో ఉన్నారు. అంతేకాక దొంగతనం చేయడం నేరం అని చెప్పిన కథ ఇది.

3.1.21.5. జన్మదిన రాహిత్యం:

తమకు ఇష్టంలేని పనిని ఎదుటివారి సంతోషం కోసం కూడా చేయరాదనే నీతిని బోధించిన కథ ఈ జన్మదిన రాహిత్యం. అమెరికాలో ఉంటూ అమెరికన్ సంప్రదాయంలో సర్వ సాధారణమైన జన్మదినోత్సవ వేడుకలను ఏవగించుకోలేని ఓ తెలుగువాడి కథే ఇది.

ఈ కథలో రచయితకు పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలంటే ఒళ్ళుమంట. అవి సంవత్సరాలు లెక్క పెట్టుకోవడానికి తప్ప దేనికి పనికిరావని అతని ప్రగాఢ విశ్వాసం. అమెరికాకు వచ్చిన కొత్తలో రచయిత కూడాఈ పార్టీలకు ఉత్సాహంగానే వెళ్తుండేవాడు. అయితే పోను పోనూ రచయితకు ఈ పార్టీల పట్ల విముఖత కలిగింది. నలుగురిలో గొప్పకోసం పార్టీలు ఏర్పాటు చేయడం, పిలిచిన వారు ఏమనుకుంటారోననే భావంతో బహుమతులు తీసుకురావడం, పార్టీల పేర్లతో చిన్న పిల్లలను ఇబ్బంది పెట్టడం ఇలాంటి అంశాలన్నీ ప్రత్యక్షంగా గమనించిన రచయిత పార్టీలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటాడు.

ఒకరోజు రచయిత తన స్నేహితుడైన మురళిది జన్మదినమని తెలిసి, తన పిల్లల బలవంతం మీద తనకు ఇలాంటివి ఇష్టం కాబట్టి బహుమతిని కొని సకుటుంబ సమేతంగా మిత్రుడి ఇంటికి వెళ్ళి అతనికి బహుకరిస్తాడు. దీనికి మురళి ఎంతగానో సంతోషిస్తాడు. కొన్ని రోజులకు మురళి కూడా గిఫ్ట్‌బాక్స్‌తో కుటుంబ సమేతంగా రచయిత ఇంటికి విచ్చేసి అతనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తాడు. ఇది నచ్చని రచయిత తనకు

జన్మదిన వేడుకలంటే ఇష్టంలేదని తెలిసి కూడా ఏమిటిదని? సూటిగా ప్రశ్నిస్తాడు. తన జన్మదినానికి గిఫ్టిలిచ్చి తనను సంతోషపరిచిన విధంగానే తాను కూడా రచయితను సంతోషపరచదలచి ఇలా చేసానని మురళి చెప్తాడు. జన్మదినోత్సవాల పట్ల తమకు గల విముఖతను వ్యక్తపరుస్తూ రచయిత వారు తెచ్చిన గిఫ్టలను సున్నితంగా తిరస్కరిస్తాడు. రచయిత, మురళి పనిని అర్థంచేసుకున్నాడని తెలిసి ఎంతగానో సంతోషిస్తాడు కథ ముగుస్తుంది.

వయోభేదం లేకుండా అమెరికాలోని అన్ని వయస్సుల వారు జరుపుకొనే జన్మదిన వేడుకల ఆర్భాటాలను ఈ కథ స్పృశించింది. ప్రతి సంవత్సరం విధిగా వచ్చే జన్మదినాన్ని జరుపుకునే కంటే ఆ సంవత్సరంలో వారు సాధించిన విజయాలకు పార్టీలు జరుపుకోవడం సమంజసమని ఈ కథ తెలుపుతుంది.

3.1.21.6. గుర్రాలు - గుగ్గిళ్ళు:

ఈ కథ రాజకీయంపై వ్యంగ్యంగా రాయబడింది. రాజకీయ వేత్తలు తమ ఏలుబడిలో తమ అవసరాలని తీర్చుకుంటూనే, వారి తాత్కాలిక ప్రయోజనాలు ముఖ్యమని భావిస్తూనే ఉంటారు. కాని రాజకీయ నాయకులు శాశ్వత ప్రయోజనాలను చేకూర్చే పనులను మాత్రం చేయరని ఈ కథ తెలుపుతుంది.

ఎందుకు పనికిరాని వాళ్ళు రాజులు కావాలని వారి అమాయకత్వంతో రాజ్యాలేలాలని, వారు అనుకున్నట్టు పరిపాలన జరగాలనుకుంటారు. ప్రజలను బలవంతంగా ఒప్పించి వారిపై పెత్తనం చెలాయిస్తుంటారు. భూషయ్యగారి కొడుకు చిన్న భూషయ్యగాను, అదే మూడోతరంలో భూషయ్య అని, నాలుగోతరంలో 3వ భూషయ్య అని తరాలను తెలియజేశారు. చిన్నభూషయ్య చదువుకోవడానికి వెళ్ళే రోజుల్లో జాగ్రఫీ మాస్టారు భూమి గుండ్రంగా ఉంటుందని చెప్పినప్పుడు మాస్టార్‌పై కసుబుసులాడటం, భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ కూడా తిరుగుతుందనప్పుడు చిన భూషయ్యకు వల్లు మండిపోతుంది. ఎప్పటికైనా అవి నాచుట్టూ తిరిగేలా చేసుకుంటాననడంలో ఆ రోజుల్లో అమాయకత్వం కనబడుతుంది. గుర్రాలంటే ఇష్టమని ఎన్నో రకాల గుర్రాలు అక్కడ ఉన్నట్టు తెలిపారు. అయితే అక్కడ గుర్రాలు మేతకోసం పడేపాట్లు పక్క రాజ్యలపట్ల సంబంధాలు, ఏ విధంగా సాధించాలో తెలిపారు. ప్రజల ఆకాంక్ష రాజుల అవివేకం, అమాయకత్వం ఈ కథలో మనకు కనిపిస్తాయి.

నేటి జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై ముఖ్యంగా అగ్రరాజ్యం మీద వ్యంగ్యాస్త్రాలు సంధించిన కథలు, ప్రపంచాన్ని శాసించాలనుకునే అమెరికా దురహంకార ధోరణిని గూర్చి, అరబ్ దేశాలపై అకారణంగా

అమెరికా కొనసాగిస్తున్న దాడులను గూర్చి, ఆ దాడులను సమర్థించుకునే తీరును గూర్చి, ఆయుధాలను ఇతర దేశాలకు అమ్ముతూ ప్రపంచశాంతిని భంగం కలిగిస్తున్న తీరును గూర్చి ఈ కథలో రచయిత తూర్పారపట్టారు.

3.1.21.7. విలేకరులూ! వికటకవులూ! :

పత్రికారంగంలోని విలేకరుల వ్యవహారశైలిని నేపథ్యంగా తీసుకొని వంగూరి చిట్టెన్ రాజుగారు ఈ కథ రాశారు. నేటి పత్రికా విలేకరుల పరిస్థితిని తెలుపుతుంది ఈ కథ. అమెరికాలోని ఎన్నారైలు తమ పిల్లలు కూచిపూడి నృత్య ప్రదర్శనను ఆంధ్రాలో ఏర్పాటు చేస్తారు. ఆ ఫంక్షన్ నిర్వహణకు విలేకరులకు పదివేలు లంచం, తిండి ఏర్పాట్లకు ఖర్చు అవుతుందని చెబుతాడు గురూజీ. వెకిలి వేషాలేస్తూ సాగిన విలేకరుల మీటింగు ముగుస్తుంది. తర్వాత రోజు పేపరులో రాసిన న్యూస్‌వల్ల జనం వచ్చారంటే తమవల్ల జనం వచ్చారని విలేకర్లందరూ ఎన్నారైకు చెబుతారు.

భారతదేశంలోని ఫోర్త్ ఎస్టేటుల్లో ఒకటి పత్రికారంగం. నిజాన్ని నిర్భరంగా, నిజాయితీతో అందించి ప్రజల వైపున పోరాడేది. కానీ రానురాను పత్రికా వ్యవస్థపై నమ్మకం కోల్పోయారు ప్రజలు. ఏదో ఒక పార్టీకి కొమ్ముకాసి, జనాల్ని భయపెట్టి డబ్బు గుంజడం వారి నిత్యకృత్యంగా మారింది. పైగా వారికున్న పరిజ్ఞానం కూడా అంతంత మాత్రమే. "మనకేం కావాలో మనం విలేకరులకి రాసి ఇవ్వకపోతే వాళ్ళకి తోచినది వాళ్ళే రాసేసి కొంప ముంచేస్తారు. మన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులే కాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ, మొదలైన వారంతా ఈ రకంగానే వాళ్ళకి కావలసిన విషయాలు ఫోటోలతో సహా పంచి పెట్టేసి జాగ్రత్త పడతారు"[42.] రాతల్లో ప్రాసలు కోసం వెంపర్లాడుతున్నారు. విలువల్లేని విషయాలతో పత్రికల్ని నింపేస్తున్నారు. కనీస స్థాయి చదువులేని వాళ్ళు విలేకర్లుగా చెలామణి అవుతున్నారు. వ్యాపారస్తుల్ని, కన్ స్ట్రక్టర్లను, అవినీతి జరిగిన చోట్ల అవినీతిని మాఫీ చేయడానికి అవినీతి పరులను బెదిరిస్తూ నీచస్థాయికి దిగజారి ఫోర్త్ ఎస్టేటుని కూల్చేస్తున్నారు. మనీమైండ్ లేని నిస్వార్థపూరిత విలేకర్లు రావాలని మనస్ఫూర్తిగా కోరడం మినహా మనమేమి చేయలేమని రచయిత ఆవేదన వ్యక్తం చేశారు.

3.1.21.8. ఇలా ఔతుందనుకోలేదు:

స్కిజోఫ్రెనియా లాంటి మానసిక వ్యాధి అమెరికాలో స్థిరపడిన ఓ జంటలోని అనిల్‌కి ఏర్పడితే నా అనే వారులేని అతని భార్య మానసికస్థితిని చిత్రిస్తూ ఉమ ఇయ్యుణ్ణి రాసిన కథ ఇది.

అమెరికాలో గడిపిన జీవితకాలంలో ఎన్నో రకాల అనుభవాలు. క్రొత్తగా అంటే వీళ్ళ తరువాత వచ్చిన కొన్ని జంటలకు అమెరికా దేశంలో "నా" అనే వారు లేక, చెప్పుకోవడానికి "పరువు తక్కువగా" భావించి, తమ

కష్టాలను మనసు విప్పి ఎవరితోనూ చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్న కొంతమందిని చూస్తే, మానసిక రుగ్మత కూడా ఒక వ్యాధి సుమా అని సమాజానికి తెలియజేయాలన్న సంకల్పంతో ఉమ ఇయ్యుణ్ణి రాసిన కథ ఇది.

అమెరికాలో స్థిరపడి "నా" అనే వారు ఎవరులేని అనిల్ ఇండియాకి వస్తాడు. అతని పెద్దమ్మ కూతురు పద్మ స్నేహితురాలు రజినిని పరిచయం చేసిన సునీతని చూసి ఇంప్రెసై సునీతకి కూడా ఎవరు లేకపోవడంతో పెళ్ళి చేసుకుని అమెరికా తీసుకెళతాడు. అక్కడ వారికి బాబు పుడతాడు. ముచ్చటగా సాగుతున్న వారి దాంపత్యంలో అనిల్ రిజర్వుడ్ మనస్తత్వం కలవాడు. అనిల్ ఇంట్లో నుండి వెళ్ళిపోతుంటాడు, తనలో తానే గొనుక్కుంటాడు. పిచ్చి చూపులు చూడడంతో సునీత కంగారు పడుతుంది. అమెరికాలో స్థిరపడిన మహారాష్ట్రీయులు అనూప్, నేహ సునీతని ఓదార్చి ఉద్యోగానికి అప్లయ్ చేయిస్తారు. ఒకరోజు అనూప్ మీద ఆఫీసులో కోప్పడిన అనిల్ సైక్రియాటిస్ట్ దగ్గరకు వెళతాడు. వారు అతనిని హాస్టల్‌లో ఉంచి స్కిజోఫ్రెనియా కాని, బైపోలార్ డిసీస్ కాని అయి వుండవచ్చని నిర్ధారిస్తారు. ఇన్సురెన్స్ మెంటల్ హెల్త్ కవర్ చెయ్యదటని తెలుసుకొని ప్రతినెల పేమెంట్ ప్లాన్ కింద కడతానని బయటకొచ్చి సునీల్‌ని పట్టుకొని అంతులేని ఆవేదనతో నిళ్ళింకిపోయిన కళ్ళతో చీకట్లో వెలుగురేఖ కోసం వెతుకుతుంది సునీత. అంతేకాక "ఇలా అవుతుందని ఎప్పుడూ అనుకోలేదురా కన్నా అని తనలో తాను గొణుక్కునే సునీత లెంతమంది ఈ ఆధునిక సమాజంలో వారి జీవితానికి ఆలంబనలేవీ ఈ నవ్య నాగరికతల్లో" అని ప్రశ్నిస్తూ ముగించారు రచయిత.

మానసిక వ్యాధులు కుటుంబాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయి. సాఫీగా సాగుతున్న జీవన గమనాన్ని గాడి తప్పిస్తున్నాయి. కుటుంబ సభ్యుల్లో తీవ్రమైన వేదనని నింపుతున్నాయి. అనిల్ స్కిజోఫ్రెనియా బారిన పడిన తర్వాత సునీత మానసికంగానూ, ఆర్థికంగానూ జీవితంలో అనుకోని దెబ్బతిన్నప్పుడు లేదా నిద్రాణమై ఉన్న వ్యాధులు జన్యుపరమైన ఇబ్బందులతో సంసార జీవితంలో కుటుంబ సభ్యుల్లో చీకటి నింపేస్తాయనే సానుభూతితో రచయిత స్వయంగా వైద్యులవడం వల్ల మానసిక వ్యాధిగ్రస్తులుగా బాధపడుతున్న కుటుంబాలకు కన్నీళ్ళ నీరాజనంగా ఈ కథను మలిచారు. మానసిక వ్యాధులతో బాధపడుతున్న కుటుంబాలకు కొంత సాంత్వన కలిగించడానికి అమెరికాలో మొదలుపెట్టిన కార్యక్రమాన్ని, ప్రస్తుతం సామాజిక స్పృహ కలిగించడమే వీరి ముఖ్య ఉద్దేశ్యంగా భావించి రాసిన కథ ఇది.

3.1.21.9. గాదిలి కోడలు:

మనిషిని ఆర్థికకోణంలో నుంచి మాత్రమే చూసే నేటిజనులు విజ్ఞానానికి తిలోదకాలిస్తున్నారంటూ, సరస్వతిని అవమానిస్తూరని తెలుపుతూ కొమరవోలు సరోజ రాసిన కథ.

అమెరికా, కెనడా పర్యటన కెళ్ళొచ్చిన తర్వాత సరస్వతి బ్రహ్మలోకంలో ముభావంగా ఉంటుంది. నిద్రమాత్రలు, డిప్రెషన్ మాత్రలు వేసుకుంటూ ఉంటుంది. ఇవి గమనించిన బ్రహ్మ సరస్వతిదేవి పర్యటనలో తోడు వెళ్ళిన పార్వతికి బ్రహ్మ సరస్వతి స్థితి గురించి ఫోన్ చేసి అడుగుతాడు. ఆ పర్యటనలో ఎంత మంది ఉన్నా, తమ కెంత శక్తి ఉన్నా, ఎన్ని అలంకారాలతో ఉన్నా సరస్వతి ప్రతిభ చెప్పుకోదగ్గదని ప్రశ్నిస్తుంది. చివరికి బ్రహ్మ సరస్వతిని అడుగుతాడు, సరస్వతీదేవి దుఖిఃస్తూ టోరంటో పర్యటనలో అందరూ హిందూదేవుళ్ళ విగ్రహాలున్నా తనవి లేవంటూ, ఓ రచయిత్రి అయితే తన చిత్రపటాన్ని హనుమంతుడి రూపంతో వేసిందంటూ విలపిస్తుంది. అప్పుడు బ్రహ్మ ఎవరికి ఏ కళను ప్రసాదించాలో కాస్త ఆలోచించి ఇమ్మని సరస్వతికి సూచించి ఓదారుస్తాడు.

విడివిడి జ్ఞానం మానవులందరికి సొంతం, నేటి సమాజంలో డబ్బున్నవాడు జ్ఞానిగా చెలామణి అవుతున్నాడు. ద్రవ్య ప్రాతిపదికగా మనిషిని ప్రపంచం గుర్తిస్తుంది. ప్రతిభకు పట్టంకట్టే స్థితి సమాజంలో కరువయ్యింది. మనుషులు ఈ అరకొర జ్ఞానంతో సమాజానికి చేటు చేస్తున్నారు. సూడో మేధావులైన వాళ్ళకు మేధావులుగా చెలామణి అవుతున్నారు. అందుకే బ్రహ్మ సరస్వతిని అర్హులకి మాత్రమే విద్యా సుగంధాన్ని ఇవ్వమని చెబుతారు.

3.1.21.10. తోడు- నీడ:

మధ్యవయసు ఒంటరితనానికి పరిష్కారం చూపుతూ ప్రమీల సూర్యదేవర రాసిన కథ ఇది. కలిసి బతకడానికైనా, పోట్లాడు కోవాడానికైనా ఒక స్త్రీ, పురుషునికి లేదా భార్యాభర్తలకు ఒకతోడు నీడ ఉండాలి కదా!. అంటూ ఒంటరితనానికి పునర్వివాహమే పరిష్కారమని చాలామంది కథకులు అభిప్రాయపడ్డారు. కానీ పునర్వివాహం కూడా విఫలమైతే పరిస్థితి ఏమిటని ఆలోచింప జేస్తూ దీనిని రాశారు. శకు, నిరంజన్‌ను వివాహమాడుతుంది. వివాహమైన పిమ్మట శకుకు భర్త నిజస్వరూపం తెలుస్తుంది. స్త్రీ లోలుడైన భర్తతో నరకాన్ని అనుభవించిన శకు, అతనితో తెగతెంపులు చేసుకొని పిల్లలతో స్వదేశానికి తిరిగొస్తుంది. అక్కడే పిల్లలను చక్కగా చదివించుకొని ప్రయోజకులను చేస్తుంది. శకు పిల్లలు అమెరికాలో స్థిరపడతారు. కొన్నాళ్ళకు శకు కూడా అమెరికాకు వెళ్తుంది. అమెరికాలో శకుకు ఛార్లీ పరిచయమవుతాడు. ఛార్లీ భార్య కాన్సర్‌తో చనిపోతుంది. అతనికి ఇద్దరు కుమారులు. శకు తన కూతురు శైలజ బలవంతం మేరకు ఛార్లీని వివాహమాడుతుంది. ఛార్లీ తన సంపాదనలో అత్యధిక భాగం తన కొడుకులకు ఖర్చు చేయడం శకుకు నచ్చదు. ఈ విషయమై వారిద్దరి మధ్య తరచు వాదనలు జరుగుతుంటాయి. క్రమేణా ఈ వాదనలు చిలికి చిలికి గాలివానగా మారి వారి

సంసారంలో సమస్యలు తలెత్తుతాయి. ఈ వివాహం ఎందుకు చేసుకున్నానని శకు బాధ పడుతుంది. ఈ బాధంతా శకు రచయిత్రికి చెప్పుకుంటుంది. ఛార్లీతో మాట్లాడి సమస్యకు పరిష్కారం ఆలోచిద్దామని రచయిత్రి శకుకు ధైర్యం చెబుతుంది. ఈ సమయంలో శకు రచయిత్రిని కూడా పునర్వివాహం చేసుకోమని సలహా ఇస్తుంది. అప్పుడు రచయిత్రి నువ్వు పునర్వివాహం చేసుకొని అనుభవిస్తుంది చాలదా? అని ప్రశ్నిస్తుంది.

3.1.21.11. స్మోకీమౌంటెన్స్:

బాల్య వితంతువుల పునర్వివాహం నేపథ్యంగా పట్టిసపు రాధా మహాలక్ష్మిగారు రాసిన కథ ఇది.

శివమూర్తీ, రాగిణీలు తమ పాప శాలినిని చూసుకోవడం కోసం మీనాక్షిని అమెరికాకు తీసుకెళతారు. శాలినిని బాగా చూసుకుంటూ వీరితో పాటు ప్రతి ప్రదేశానికి తీసుకెళుతుంటారు. అంతేకాక మీనాక్షికి పెళ్ళి కూడా చేస్తారు. తల్లిదండ్రులు చనిపోయిన మీనాక్షి ఎన్నో పరిస్థితులు అనుభవించింది, ఎంతో కష్టపడింది. చివరికి భర్తను కూడా పోగొట్టుకుంటుంది. కాని ఎటువంటి ఒడుదుడుకులకు లోనూ కాకుండా బాబాయి, పిన్నిల దగ్గర బ్రతుకుతూ ఇంటిని 40 వేల రూపాయలకు వారికి ఇప్పించి బి. ఎ. చదువుకొని అమెరికాకు వెళ్ళిపోతుంది. శివమూర్తి, రాగిణీవాళ్ళ పాపను పెంచడానికి అమెరికాకు తీసుకుపోతారు. దీనితో ఆమె కష్టాలు తీరి సుఖంగా జీవిస్తుంది. నరహరి అనే వ్యక్తి వచ్చి ఆమెను వివాహం చేసుకుంటానని చెప్తాడు, మీనాక్షి ఒప్పుకుంటుంది. ఇంతలో మీనాక్షి పిన్నికి, శివమూర్తి ఆ పెళ్ళివిషయం తెలిపితే ఆ పెళ్ళి జరగడానికి వీలులేదు, మేము కోర్టుకు వెళ్తాం ఆమెసుఖం చూసుకొని మమ్మల్ని వదిలేస్తే ఎలా అని కఠినంగా మాట్లాడుతుంది. శివమూర్తి ఆమె పిన్నికి నీ ఇష్టం వచ్చినట్లు చేసుకోమని చెప్పి వస్తాడు. జరిగిన విషయం శివమూర్తి ఇండియా నుండి అమెరికాకు తిరిగి వచ్చి మీనాక్షితో చెప్తాడు. అది విన్న మీనాక్షి ఇక తన జోలికి ఎవరూ రావద్దనీ, తన గురించి తనే చూసుకోగలననీ అనవసరంగా వాళ్ళేదైనా జోక్యం కల్పించుకుంటే మాటమర్యాద దక్కదని నన్ను హింసిస్తే వాళ్ళ మీద కోర్టుకెక్కాల్సి వస్తుందనీ పిన్నికి ఉత్తరం రాస్తుంది. శివమూర్తిని, రాగిణీలను అభినందిస్తూ, ఆశీర్వదించడంతో కథ ముగుస్తుంది.

భారతీయ సంస్కృతిలో పెరిగి అమెరికా వెళ్ళిపోయిన వారికి ఇక్కడి సంప్రదాయాలు, వృత్తులు మొదలైనవి హీనంగా కనబడతాయి. తల్లిదండ్రులు పిల్లల దృష్టిని విశాలం చెయ్యాలని పెద్ద చదువులు చదివిస్తారు. అలానే పిల్లలకు అమెరికా పట్ల మోజు కలిగిస్తారు. ఆ మోజులోనే భారతదేశం అంటే యావగింపు కలిగిస్తారు. దీనితో అక్కడకి చేరిన వారికి ఇక్కడివారు అనాగరికులుగా కనిపిస్తారని రచయిత ఈ కథలో తెలిపారు.

3.21.12. స్వర్గలో స్ట్రిప్ టీజ్:

బాహ్య సౌందర్యం కన్న, అంతర్ సౌందర్యమే మిన్న అనే సందేశాన్నిస్తుంది స్వర్గంలో స్ట్రిప్ టీజ్ అనే కథ. వ్యంగ్య ధోరణిలో సాగి, తాత్విక ధోరణిలో ముగిసిన కథ ఇది. సౌందర్యమనే పదానికి అసలు అర్థం చెబుతుంది ఈ కథ. అంత అందగత్తె రంభలోనూ ఉండేది ఈ రక్తమాంసాలేనా అంటూ గాంధీగారు స్వర్గంలో అమాయకంగా అడిగిన తీరును, గాంధీ తత్వాన్ని ఉన్నతీకరిస్తూనే, అందం శాశ్వతం కాదనే జీవన సత్యాన్ని వ్యంగ్య ధోరణిలో బలంగా చెప్పడం వేలూరిగారికే సాధ్యమయింది.

పాద సూచికలు

1. సామాజిక మానవశాస్త్రం – ప్రాథమిక భావనలు – పుట,24
2. సమాజశాస్త్రం పరిచయం – సూత్రాలు, తెలుగు అకాడమి, పుట – 39
3. సామాజిక మానవశాస్త్రం – ప్రాథమిక భావనలు – పుట – 24
4. సమాజశాస్త్రం పరిచయం – సూత్రాలు, తెలుగు అకాడమి, పుట – 42
5. వెంకటేశ్వరరెడ్డి, అన్నపురెడ్డి – పుట –1
6. అమెరికా తెలుగు కథానిక – 1వ సం, పుట 76
7. అమెరికా తెలుగు కథానిక – 7వ. సం, పుట–157
8. అమెరికా తెలుగు కథానిక – 8వ సం, పుట – 37
9. అమెరికా తెలుగు కథానిక – 8వ, సం, పుట –144
10. అమెరికా తెలుగు కథానిక – 8వ సం, పుట – 117
11. అమెరికా తెలుగు కథానిక – 7వ, సం, పుట – 45
12. అమెరికా తెలుగు కథానిక – 1వ ,సం, పుట –117
13. అమెరికా తెలుగు కథానిక – 1వ, సం, పుట –117
14. అమెరికా తెలుగు కథానిక – 11వ, సం, పుట – 289
15. అమెరికా తెలుగు కథానిక – 11వ, సం, పుట – 289
16. అమెరికా తెలుగు కథానిక – 11వ, సం, పుట – 295
17. అమెరికా తెలుగు కథానిక – 11వ, సం, పుట – 295
18. అమెరికా తెలుగు కథానిక – 11వ, సం, పుట – 295
19. అమెరికా తెలుగు కథానిక – 10వ, సం, పుట – 85
20. అమెరికా తెలుగు కథానిక – 8వ, సం, పుట –190
21. అమెరికా తెలుగు కథానిక – 1వ, సం, పుట –105
22. అమెరికా తెలుగు కథానిక – 1వ, సం. పుట – 105
23. అమెరికా తెలుగు కథానిక – 1వ, సం, పుట –106
24. అమెరికా తెలుగు కథానిక – 1వ సం, పుట –122
25. అమెరికా తెలుగు కథానిక – 1వ సం, పుట –145

26. అమెరికా తెలుగు కథానిక – 8వ సం, పుట –150

27. అమెరికా తెలుగు కథానిక – 8వ సం, పుట –165

28. అమెరికా తెలుగు కథానిక – 8వ సం, పుట – 167

29. అమెరికా తెలుగు కథానిక – 8వ సం, పుట – 204

30. అమెరికా తెలుగు కథానిక – 11వ సం, పుట – 276

31. అమెరికా తెలుగు కథానిక – 11వ సం, పుట – 277

32. అమెరికా తెలుగు కథానిక – 10వ, సం, పుట – 197

33. అమెరికా తెలుగు కథానిక – 9వ సం, పుట –157

34. అమెరికా తెలుగు కథానిక – 9వ సం, పుట –115

35. అమెరికా తెలుగు కథానిక – 10వ, సం, పుట – 234

36. అమెరికా తెలుగు కథానిక – 8వ, సం, పుట – 52

37. అమెరికా తెలుగు కథానిక – 8వ, సం, పుట – 53

38. అమెరికా తెలుగు కథానిక – 8వ, సం, పుట – 53

39. అమెరికా తెలుగు కథలు – 8వ,సం, పుట – 61

40. అమెరికా తెలుగు కథలు – 8వ, సం, పుట – 57

41. అమెరికా తెలుగు కథలు – 8వ,సం, పుట –120

42. అమెరికా తెలుగు కథలు –10వ సం పుట – 224

4. అమెరికా తెలుగు కథలు - సాంస్కృతికాంశాలు

సంస్కృతి అనే విషయాన్ని విస్తృతంగా ప్రతిబింబించి వివరించిన వారిలో మానవ శాస్త్రజ్ఞులు(Anthropologists) ముఖ్యులు. ప్రాచీన మానవుల ఆచార వ్యవహారాలు, అలవాట్లు, నమ్మకాల ద్వారా వారివారి సంస్కృతిని పసిగట్టడానికి వీరు ప్రయత్నం చేశారు. వీరితో పాటు దాదాపుగా అదే విధంగా ప్రజల సంస్కృతిని తెలుసుకోవాలని పరిశోధనలు చేసిన వారిలో సాంఘిక శాస్త్రజ్ఞులు కూడా ఉన్నారు. సంస్కృతి అంటే అలవర్చుకొనేదని దీనినే తెగలలో కనిపించె నడవడి, అలవాట్లని ఒకరి వద్ద నుంచి ఇంకొక ప్రదేశానికి వ్యాపించేదిగా సంస్కృతిని నిర్వచించారు.

వీరి దృష్టిలో సంస్కృతి అంటే సమీప వ్యవస్థ నుండి సంతరించుకొన్న ఆచార వ్యవహారాలని చెప్పవచ్చు. "ఇది మానవ జ్ఞానం లేక మానవుని అంతర్గత మేథస్సు అన్నారు (మైక్లేవర్). సంస్కృతి పూర్తిగా జీవిత విధానమని అన్నారు మలినోస్కి. కళాఖండాలు, సాంఘిక నమూనాలు, సంకేతికాలు, సంకేతికాల ప్రపంచమే సంస్కృతియని అంటారు రెడ్ ఫీల్డ్. సంస్కృతి ఒక వ్యవస్థ, అందులో పనులు, వస్తువులు, ఆలోచనలు, నమ్మకాలు, విలువలు మొదలగునవి సంకేతానుసారంగా ఉండి కాలక్రమాన మార్పు చెందుతూ ఉండేదే సాంస్కృతిక లక్షణాలు అని అన్నారు లెస్వివిటె్. నేర్చుకొన్న అలవాట్ల సముదాయం సంస్కృతి అన్నారు లిన్టన్"[1].

సంస్కృతి అనేది సామాజిక వస్తువుల ఉత్పత్తి చేసే వారిలో అది కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. సంస్కృతి లేని మానవులు ప్రపంచంలో చాలా తక్కువగా ఉంటారు. అంటే ప్రపంచం పట్ల ఏ విధమైన అభిప్రాయం లేనివాళ్ళు ఎక్కువమంది ఉండరు. వారెవరైనా సరే పండితులేగాని, పామరులేగాని, సన్యాసులేగాని, సంసారులేగాని, త్యాగ శీలులుగాని, స్వార్థపరులుగాని, భక్తుడేగాని, పాపియేగాని, ప్రతి ఒక్కరికి ప్రపంచాన్ని గురించి, జీవితాన్ని గురించి ఏదో ఒక భావం లేకుండా ఉండరు. అలాంటప్పుడు సంస్కృతి గలవాడన్నప్పుడు సాధారణంగా మంచి భావాలు గలవాడనే ఉద్దేశంతోనే వాడుతుంటారు. అనగా దృక్పథం అందరికీ ఉండవచ్చుగాని ఆ దృక్పథంలోని శ్రేష్టతను బట్టి సంస్కృతి గలవారు ఎవరా అని నిర్ణయించవలసి వస్తుంది. మనిషిలోని శ్రేష్టతకు ప్రతీకగా ఉండే దృక్పథాన్ని మంచి సంస్కృతి అనవచ్చు. మానవ ఔన్నత్యాన్ని ప్రతిబింబించే దృక్పథాన్ని ఉదారమైనదనవచ్చు. ఈ సంస్కృతిని అదే భావంలో వాడుతున్నాం.

సంస్కృతి అనగా ప్రాపంచిక దృక్పథం కాదు, ప్రపంచ శ్రేష్టతను, ఔన్నత్యాన్ని మూర్తీ భవించే దృక్పథం. ఇది జీవన విధానం కాదు, జీవిత దృక్పథమని చెప్పవచ్చు. సంస్కృతి అంటే సంస్కారమని కూడ అంటారు. అతిశ్రేష్టమైన మానవ జీవితాన్ని ఆనందించడానికి, ఆనందింప జేయడానికి మనిషి చేసే కృషే సంస్కృతి. అది మానవ జీవిత ఔన్నత్యానికి పరిణామానికి మూలం, అది మానవ బాధ్యతను ప్రతిబింబిస్తుంది.

సంస్కృతి అనే పదం సామాజిక పదం, అది ప్రజాపరమైన శ్రేష్టతకు ప్రతీక. సంస్కారం గల వ్యక్తి తన మట్టుకే, తనకొరకే బతకదు ఎలాంటి జీవితం మనిషికి ఆనందాన్ని కలుగజేస్తుందో, ఎలాంటి కార్యక్రమాలు మనిషికి సంతృప్తినిస్తాయో, ఎలాంటి వస్తువులను ఉత్పత్తి చేయడంలో మనిషి తనశక్తి గుర్తించగలడో అలాంటి వాటన్నింటిని సాధించడంలో సంస్కృతి వ్యక్తమవుతుంది. ప్రస్తుతం సంస్కృతి అంటే నృత్యాలు, నాటకాలు, సంగీతం మొదలైనవి అన్నట్టుగానే ఎక్కువమంది భావిస్తున్నారు.

సంస్కృతి అనే పదం ఈనాడు బహుళవ్యాప్తంగా ప్రతినోటా వినబడుతుంది. ఈ పదానికి సమానార్థకంగా "కల్చర్" అనే ఇంగ్లీషు పదాన్ని పర్యాయంగా ఉపయోగిస్తున్నారు. అయినా అది మనం అనుకున్నంత తేలిక పదంకాదు. ఎంత లోతుగా ఆలోచిస్తే అన్ని రంగులను ప్రదర్శిస్తూ చిక్కుపెట్టే బహుళార్థసాధనమైన పదం ఇది. అందుకే నిఘంటుకారులు ఎక్కువ అర్థాలు ఇవ్వవలసి వచ్చింది. అవసరాన్నీ, సమయ సందర్భాలనూ, ప్రకరణ శుద్ధినీ పురస్కరించుకొని ఎప్పటికేది అతుకుతుందో ఆ అర్థాన్ని గ్రహించవలసి ఉంది. "సంస్కృతి అంటే సంపూర్ణమైన సర్వతోముఖాభివృద్ధి అన్నారు. ఇలా కల్చర్ అనే పదాన్ని పురస్కరించుకొని "1. The acquired ability of an individual or a people to recognise And Apriciate generally accepted easthetic and intellectual excellence, 2. The easthetic and intellectual achievement of civilization. 3. The total of human beheviour patterns and Technology communicated from generation to generation అంటూ రెండు మూడు నిర్వచనాలను ఇచ్చారు నిఘంటుకారులు"[2].

సంస్కృతి అనే పదాన్ని చూస్తే ప్రయత్నం, నిశ్చయం, సిద్ధం చేయుట, ఒకదానితో ఒకటి కలుపుట, తీర్చుట, మెరుగులు దిద్దుట, నిర్మించుట, పరిపూర్ణం చేయుట అనే అర్థాలు కనిపిస్తాయి. అందుకే ఇన్ని చిక్కులతో ఉన్న అర్థాన్ని కాకుండా, సామాన్య జనానీకానికి అందుబాటులో ఉంటూ, ముంజేతి కంకణంలా తన స్వరూపాన్ని వెంటనే ప్రకటించే సర్వసాధారణమైన అర్థాన్ని అంటే ప్రస్తుత అర్థాన్ని చెప్పితే మంచిది. అయితే సంస్కృతి జన్మసిద్ధమైనదిగాకానీ, వారసత్వంగాకానీ లభించేదికాదు. ఇది ప్రయత్నసిద్ధం అందుకే సంపాద్యం అనవచ్చు. సంపాద్యం అన్నంతమాత్రం చేత డబ్బుతోకానీ, వేరే వస్తువులతోకానీ కొనేది కాదు ఈ సంస్కృతి. ఇది వ్యక్తులకు, సంఘాలకు అనేక తరాలుగా కూడబెట్టిన అనుభవం వల్ల ఈ తరంలో సాధించిన నేర్పుకు దక్కేఫలం. అందుకే "స్వేస్వే కర్మణ్యభిరతః సంసిద్దంలభతేనరః" అంటూ పూర్తిగా నమ్మి ఆచరణలో ఉంచింది మనహైందవ సంఘం. ఈ సంఘజీవితానికి పట్టుకొమ్మ గృహస్థు" యథావాయుం సమాశ్రిత్వం వర్తంతే సర్వజంతవః, తథాగృహస్థ మాశ్రిత్యవర్తంతే సర్వఆచారా"[3] అన్నారు. అంటే ఏ విధంగా వాయువును ఆశ్రయించి సకల జీవకోటి జీవిస్తుందో అలాగే కుటుంబాన్ని ఆశ్రయించి ఆచారాలు ప్రబలుతాయి, సంప్రదాయం జీవిస్తుంది.

సంప్రదాయం అంటే మనలో చాలా మందికి మూఢాచారం, గుడ్డినమ్మకం, ప్రగతి నిరోధకమార్గం అనే విపరీతభావమే ద్యోతకమవుతుంది. నిజానికి సంప్రదాయం అనే పదానికి విశిష్టమైన అర్థం ఉంది. "సమ్యక్ ప్రదీయత ఇతి సంప్రదాయం" అన్నారు. అంటే సుష్ఠుగా ఒకతరం నుండి మరో తరానికి అందించే ఆచారవ్యవస్థ, ఇది కనిపించని మానదండం. రాజశాసనం కన్నా కూడా కఠినంగా, సున్నితంగా, బహుచమత్కారంగా తన ఆజ్ఞలను అనుసరింపజేస్తుంది. అందుకే సంప్రదాయానికి సార్వభౌమత్వాన్ని కల్పించారు. ఒక సంఘంలో ఈ ఆచార వ్యవస్థ పారంపరమై ఆచార్యుల నుంచి శిష్యులకు, తాతల నుంచి తండ్రులకు, వారినుంచి వారి సంతతకీ సంక్రమిస్తూ, ఆయా వ్యక్తులు చూపే ఆదరణవల్ల మసకబారుతూ, కొన్ని మార్పులనూ చేర్పులను చేర్చుకుంటూ సాగివస్తుందేకానీ, ఆ తంతు మాత్రం సమూలంగా తెగిపోదు. అలా వచ్చినదానిని పొందు పరచడం కూడా నాగరిక లక్షణం కాదు. ఆ కారణం వల్లనే సంప్రదాయమనేది భూతవర్తమానాలకు ఒక వారధిగా ఉంటూనే, మన భవష్యత్తును భద్రంగా ఉంచే ఒక లక్షణరేఖ అనికూడా చెప్పవచ్చు.

సాధారణంగా సంస్కృతి, సంప్రదాయాలు రెండూ జంటగా కలసి, సంస్కృతీ నాగరికతలవలె ఈనాటి సభ్య ప్రసంగాల్లో పేర్కొనబడకపోయినా ఈ రెంటికీ అవినాభావ సంబంధం ఉంది. ఒక వ్యక్తి జీవనరీతిని అతని కర్మాచరణం నిర్ణయిస్తుంది. తిరిగి ఆ వ్యక్తి ధ్యేయం ఆచారచక్రాన్ని సృష్టిస్తుంది. అందుకే మహాభారత అనుశాసనిక పర్వంలో భీష్ముడు

'ద్రుమములు దళ కుసుమఫలో

ద్గమముల క్రియ గర్మముల నొదవు దత్ఫలముల్

దమతమ తరగర్తకు భో

గ్యములై నియతిని శుభా శుభకారములన్" అంటూ చెట్లకు పుట్టిన ఆకూ, పూవూ, రెమ్మా, పిందే, పళ్ళవలె వ్యక్తి చేసిన కర్మఫలాలన్నీ వ్యక్తికి శుభాశుభరూపంలో అనుభవింపక తప్పదు"[4] అన్నాడు

ఈ విధంగా కర్మప్రధానమైన భావనలో పరిపుష్టమైన భారతీయ సంఘంలో రూపుదిద్దుకున్న సంస్కృతిలో సకల శాస్త్రాలు, సమస్త విద్యలు, కళలు, మతాలు, ఆచార వ్యవహారాలన్నీ ఐహిక ఆముష్మికాలకు, ఏక సూత్రతను పాటించడానికే పూనుకున్నాయి. అందుకే సంస్కృతి అంటే మన సంపూర్ణ జీవన విధానం. అందులో మంచీ చెడూ రెండూ ఉంటాయి. మంచిని మాత్రమే సంస్కృతిగా ముద్రవేసి, మనదృష్టితో కొలిచే ఆ ప్రమాణాలకు అందనిది సంస్కృతి కాదు అనలేం. సంస్కృతి ఎక్కడనుండో మిన్నులు పడ్డతావు నుండి రాదు. వ్యక్తిని విడిచి సంస్కృతి ఉండదు. మానవుడు జన్మించినది మొదలు చివర ఊపిరి పీల్చే వరకు జరిగే క్రియాకలాపమే కాకుండా,

మృతుడైన తర్వాత పరలోకకాంక్షతో జరిగే సంస్కారం అంతా సంస్కృతిలోకే చేరుతుంది. తిరిగి ఇది ఆ సంఘానికి సంప్రదాయంగా మారుతుంది. అందుకే సంస్కృతిలో ఆచార వ్యవహారాలు, విధులు, నిషేధాలు, విందులు, వేడుకలు, పూజలు, పురస్కారాలు, ఆచార వ్యవహారాలూ, వ్రతాలు, నోములు, పండుగలు, పబ్బాలు, కళలు, అలంకరణలు, చదువులు సంధ్యలు, పెళ్ళిళ్ళు, పేరంటాలు, యంత్రాలు, జాతరలు, శిక్షలు, ఆంక్షలు అన్ని చేరుతూ పరిపూర్ణమైన సంఘజీవితాన్ని ప్రదర్శిస్తూ ఉంటాయి. చరిత్ర హీనులైన పురుషుడిలాగే సంప్రదాయం లేని జాతి ఉన్నతాదర్శాలపై ఒక్క చరిత్రను సృష్టించడం కష్టం. మంచి సంప్రదాయం జాతి వృక్ష మూలాలకు ఆప్యాయమైన సత్వాన్ని సమకూర్చుతూ పదికాలాలపాటు పచ్చగా ఉంచుతుంది. ఏది ఏమైనా సంప్రదాయంలేని జాతిగానీ, మతంగానీ, దేశంగానీ, సంఘంగానీ లేదు అంటే ఆశ్చర్యపడక్కరలేదు. ఇలాంటి సంస్కృతి సంప్రదాయాలను గూర్చి ఆలోచించవలసి ఉంది.

"సంస్కృతి అంటే కేవలం ఆట, పాట, సంగీతం, సాహిత్యం మాత్రమే కావు, ప్రజల యొక్క జీవన విధానం సంస్కృతి. సమస్త మానవ సంబంధాలసారం సంస్కృతి. ప్రజల హృదయాలలో కదలి, భావాలలో మెదలి దైనందిన చర్యలతో ప్రదర్శితమయ్యే జీవితాచరణే సంస్కృతి. మనం నాగరికత ఏ పొదల మీద జీవిస్తున్నామో తెలియపరచే కొలబద్ధ సంస్కృతి"[5].

సంస్కృతికీ, భాషకీ, సాహిత్యానికి అవినాభావసంబంధం ఉంటుంది. సంస్కృతిలో వచ్చే మార్పులు సాహిత్యంలోను, భాషలోను ప్రతిబింబిస్తాయి. ఒక భాష మాట్లాడుతూ ఒకరకమైన సంస్కృతిలో పెరిగే వ్యక్తికి ఒక రకమైన ప్రాపంచిక దృక్పథం అలవడుతుంది. ఒక వ్యక్తి ఒక భాష మాట్లాడగలుగుతున్నాడు, లేదా రాయగలగుతున్నాడు అంటే ఆ భాషకి సంబంధించిన ప్రాపంచిక దృక్పథం అతనికి అలవాటైందని అర్థం. కథరాసేంత తెలుగు వచ్చిన రచయితలు అంటే ఒక వయస్సు వరకూ తెలుగుదేశంలో పెరిగినవాళ్ళు అనుకోవాలి. ఆ సంస్కృతినుంచి వచ్చి దానిని చాలా భిన్నమైన మరో సంస్కృతిలో జీవించే నిర్ణయం తీసుకున్నవారు కొత్త సంస్కృతికి ఏ విధంగా స్పందించారో ఈ అమెరికా తెలుగు కథల ద్వారా తెలుస్తుంది.

4.1. సంస్కృతి - సంప్రదాయాలు:

సమాజంలో నివసించే ప్రజల ఆచారాలు, నమ్మకాలు, ఆహారపు అలవాట్లు, ధరించే వస్త్రాలు, ఆభరణాలు, కట్టుబాట్లు, పండుగలు, వేషభాషలు, పెళ్ళిళ్ళు-పేరంటాలు, ముద్దుముచ్చట్లు, విందులు వినోదాలు మొదలైనవన్నీ సంస్కృతిలో భాగంగానే ఉన్నాయి. అనేక కుటుంబాల జీవన విధానం ఒక జాతి సంస్కృతిని తెలుపుతుంది. సంస్కృతి అనేది చాలా విశాలమైంది. ఎంత విశాలమైనదైనా సంస్కృతి మొట్టమొదటిగా ప్రారంభమైంది కుటుంబం

నుంచే. కుటుంబాల సమూహంలో ఉండే సంస్కృతికీ, ఏక కుటుంబంలో ఉండే సంస్కృతికీ మధ్య చాలా తేడాలున్నాయి. ఒక దేశ సంస్కృతికీ, వేరే దేశ సంస్కృతికీ తేడాలుంటాయి. అందువల్లనే భారతీయ సంస్కృతి, బ్రిటిష్ సంస్కృతి, అమెరికా సంస్కృతి, ఫారిష్ సంస్కృతి మొదలైన విభిన్న సంస్కృతులను అమెరికా తెలుగు కథల్లో చూడవచ్చు.

4.1.1. పొరిగింటి పుల్లకూర:

లేఖా కథనంలో సాగే ఈ కథ "దూరపు కొండలు నునుపు అనే సామెతలా సంతృప్తి లేని మనుష్యుల జీవితాల్ని, వారి ఆశల్ని నేపథ్యంగా తీసుకొని నోరి రాధికగారు రాశారు ఈ కథ.

అమెరికాలో ఉంటున్న సత్య తన పుట్టినిల్లు సీతాపురంలోని పల్లె వాతావరణపు జ్ఞాపకాలతో గడిపేస్తూ కృత్రిమ జీవితానికి విరక్తి చెంది. అసంతృప్తితో కాలం గడుపుతూ తనకేదన్న అయితే నీవే దిక్కని సీతాపురంలోని నిత్యకు లేఖరాస్తుంది. సీతాపురంలో ఉన్న నిత్య ఇక్కడి పల్లెటూరి వాతావరణంలోని సహజత్వం, ఎదుగూ బొదుగులేని సంపాదన, సమస్యల సుడిగుండాల్లో చిక్కుపడిన జీవితాలని అస్యహించుకుని అమెరికాలోని భోగ విలాసాల పట్ల ఆకర్షితురాలై తన పిల్లల్ని పల్లెటూరి బురదలోంచి బయటకు ఎలాగైనా నువ్వే లాగాలని సత్యకు లేఖ రాస్తుంది.

పల్లెటూరి సంస్కృతిలో బతుకుతున్నవారు పట్టణ సంస్కృతిలో బతుకుతున్నవారు పల్లెటూరి సంస్కృతిని గొప్పగా భావించడం నేడు సర్వసాధారణ విషయంలా మారిపోయింది. ఎవరి జీవితాల పట్ల వారికి గల అసంతృప్తియే దీనికి కారణం.

"ఈ కారులు, మేడల, ఎయిరు కండీషనులు, యీ వైభావాల జిలుగులతో నా కళ్ళు, మనసు, మెదడు అన్ని కప్పేయాలనుకున్నారు. కానీ వీటన్నీటిలోని కృత్రిమత్వం నన్ను ఆకట్టుకోలేదు సరికదా, ఈ జీవితం మీద నా కెంతో అసహ్యాన్ని కలగజేసాయి"[6]. అంటూ జీవితంలో సహజత్వాన్ని కోరుతున్న సత్యవైపు నుంచి స్పందన కనిపిస్తుంది.

"మీ దేశంలో అందరికీ కార్లు ఉంటాయట కదా! బట్టలు వుతకడం, అంట్లుతోమడంలాంటి పనులు మనుషులు కాకుండా మెషీన్లు చేస్తాయట కదా! ఇళ్ళలోనూ, కార్లలోనూ, ఎయిర్ కండీషనర్లూ, హీటర్లూ వుంటాయట కదూ! మీ ఇళ్ళలో గదికొక టి.వి, ఇంటి నిండా కార్పెట్లు వుంటాయట నిజమేనా! జీవితమన్నా అదృష్టమన్నా నీదే! లేకపోతే ఈ పల్లెటూరిలో ఏముంది? పనిపాటలేని అమ్మలక్కల కబుర్లు, ఇరుగుపొరుగుల చాడీలు, ఇంట్లో, పొలంలో చాకిరీ, చదువు– సంధ్యలేని పిల్లలు, ఎదుగు బొదుగులేని సంపాదన, సమస్యల

సుడిగుండాల్లో చిక్కుపడిన జీవితాలు తప్ప ఏం సుఖం మిగిలింది ఇక్కడ?"[7] అంటూ జీవితంలో కృత్రిమత్వాన్ని, భోగాలను కోరుతున్న నిత్యవైపు స్పందన ఇది. మనిషికి అసంతృప్తితో కూడిన జీవన విధానాన్ని, రెండు మానసిక కోణాల్లో, రెండు సంస్కృతుల తాలూకు ఘర్షణగా ఆవిష్కరించిన పొరిగింటి పుల్లకూరే మనకు రుచి చూపించారు రచయిత ఈ కథలో.

4.1.2. ఫోర్ ఏంగిల్స్ ఆఫ్ ఎ ట్రయాంగిల్

సత్యం ఎన్ని మతాలున్న భారతీయ సంస్కృతి ఒక్కటే. భారతదేశంలో చర్చిలో జరిగే ప్రార్థనలకు అమెరికాలో జరిగే ప్రార్థనలకు చాలా వ్యత్యాసం ఉంది. ఇండియా చర్చిలో భారతీయత కనిపిస్తుందని జఫ్‌కు జ్ఞానబోధ చేస్తాడు. దానికి వర్గీస్ కూడా అతను ఉన్నమాట చెప్పాడు ఒప్పుకోక తప్పదంటాడు. అమెరికా సంస్కృతి కంటే భారతీయ సంస్కృతి గొప్పది. మతాలెన్నున్న, కులాలెన్నున్న మానవత్వం ఒక్కటేనని రచయిత ఈ కథలో తెలిపారు.

"మన ముగ్గుర్నీ ఒకళ్లతో ఒకళ్లని పోల్చుకుందాం. నువ్వు తెల్లవాడివి. నేను వర్గీస్ బ్రౌన్‌గా వున్నాం. నీ ఇంగ్లీష్ అమెరికన్ ఏక్సెంటుతో వుంటుంది. వర్గీస్, నేనూ ఎంత ప్రయత్నించినా మా ఇండియన్ ఏక్సెంటును వదల్లేక పోతున్నాం. నువ్వు ఈ భోజనం తినడానికి ఇబ్బంది పడుతున్నావ్. నేను వర్గీస్, దాదాపు తినడం పూర్తిచేసి, మళ్లీ ఆర్డర్ చేయటానికి సిద్ధంగా వున్నాం. ఇండియా డే ఫంక్షన్‌కి మా అమ్మాయి పాటపాడుతూంటే, వర్గీస్ కీబోర్డ్ వాయించాడు. ఆ రోజు కల్చరల్ ప్రోగ్రాం మేం ఇద్దరం కలిసే నిర్వహించాం. మా ఇద్దరి మధ్య వున్నంత సామరస్యం, పోలిక, జీవిత సరళి, మీ ఇద్దరి మధ్యలేవు ఎందుకని? మా ఇద్దరిదీ ఒకటే సంస్కృతి. భారతీయ సంస్కృతి. మాకు అమెరికన్ సంస్కృతి మీదా, నీకు భారతీయ సంస్కృతి మీదా సద్భావం, ఉత్సాహం వుండచ్చు. కానీ ఈ సంస్కృతులను జీర్ణం చేసుకొనటానికి చాల సమయం పడుతుంది. ఇక్కడ మత ప్రమేయంలేదు. మా దేశంలో దీపావళికి, అన్ని మతాలవాళ్లు టపాకాయలు కాలుస్తారు. అది సంస్కృతిలో ఒక భాగం అయిపోయింది. అలాగే మేము క్రిష్టమస్‌చెట్టు ఇంట్లో అలంకరించడం, పండగ చేసుకోవటం, అమెరికన్ సంస్కృతి పరంగానే కాని, మత ప్రమేయంతోకాదు. మతం, దేశ సంస్కృతిలో ఒకభాగం మాత్రమే – మనుష్యుల్ని దగ్గరకు చేసేది– సంస్కృతి –ఇంకా పై పరిధుల్లోకి వెలితే మానవత్వం"[8]. మన సంస్కృతి గొప్పతనాన్ని వివరిస్తూనే, ప్రజలను దగ్గరకు చేర్చేది మన సంస్కృతి. ఇంకా చెబితే మానవత్వమని తెలిపారు. సంస్కృతిలో భాగంగా కులాలు వేరైన అందరు సమానమే ఎవరిభక్తి వారిది, ఎవరిమతం వారిది, ఎవరిని బలవంతంగా మార్చడానికి ప్రయత్నించరాదని తెలిపారు రచయిత ఈ కథ ద్వారా. మనుషులను ఒకటిగా చేసేది కులాలు, మతాలు కాదని కేవలం సంస్కృతికి మాత్రమే ఆ శక్తి ఉంటుందని తెలిపిన కథ ఇది.

4.1.3. పెళ్ళి:

పెళ్ళి చూడాలనే ఆలోచనల్లోంచి వచ్చినదే దీనిలోని స్త్రీ పాత్రకి ఉన్న వ్యసనం లాంటి కోరిక. తిరిగి స్వంతదేశం వెళ్ళి అక్కడ ఉండగలిగే విధానం లేక, వెళ్ళలేని అశక్తతతో, ఏ పని చేస్తే ఆ కోరిక కొంత తీరుతుందో అనేది ఎవరికైనా వారివారి ఆలోచన అభిప్రాయాల మీద ఆధారపడి ఉంటుంది. ఆలోచనతో శ్రీదేవి పాత్రతో పూర్తి సాంప్రదాయక పద్ధతిలో తెలుగుదేశంలో పెళ్ళి చూడాలన్న కోరికతో పరాయి దేశంలో ఉండే కొన్ని పాత పద్ధతులను అలవాట్లను మార్చుకోలేక వాటికోసం వెంపర్లాడే పరిస్థితి నుండీ బయట పడలేకపోతున్న వారి గురించి, పరాయి దేశంలో ఒక స్త్రీ తన ఆత్మాభిమానాన్ని ఏ విధంగా నిలుపుకోగలదోనన్న సంగతి వివరించడమే ముఖ్యం. ఆ విధానంలో శ్రీదేవి భర్త మామకూతురు కేన్సర్ వ్యాధితో చనిపోతే అరవై ఏళ్ళునిండినా రెండోపెళ్ళి చేసుకోవడానికి నిశ్చయించుకున్నాడు. శ్రీదేవి కోపంతో ఎదిరించింది. కాని ఆమె కోరిక పెళ్ళిచూడాలనుకోవడం అందుకే భారతదేశ సంస్కృతీ – సంప్రదాయాలతో మళ్ళీ పెళ్లి చేసుకోవడానికి అంగీకరిస్తుంది. కాని మనచట్టం ప్రకారం రెండో పెళ్ళి నేరమని కూడా రచయిత ఆలోచించకుండా రాసారు ఈ కథ.

పెళ్ళి కథలో శ్రీదేవి తన పెళ్ళి తనే సరిగ్గా పట్టించుకోలేదు. ఇతర పెళ్లిళ్లు చూసే అవకాశం రాలేదు. ఆ తర్వాత అమెరికా వచ్చింది. మన పెళ్లిళ్లు చూసే అవకాశం రాలేదు. చాలా ఏళ్ళ తర్వాత భర్త మరో పెళ్లికి సిద్ధపడితే, మన ఊరులో పెళ్లి చేసుకోండి కనీసం ఒక్క పెళ్ళిచూసే అదృష్టం కలుగుతుంది నాకు అంటుంది. అల్పాక్షరాలతో అనల్పార్థాలు పలికించిన ఈ కథలోని సందేశాలను పోగు చేసుకోవడం పాఠకుని సమర్ధతను బట్టి ఉంటుంది.

4.1.4. ఆశాకిరణం

అమెరికాలో స్థిరపడిపోయిన ప్రవాసాంధ్రులు వారి కుంటుంబ పరిస్థితులు, వాళ్ళ సాంఘిక, సాంస్కృతిక మత, ఆచార వ్యవహారలలో మార్పులు ఎక్కువగా వస్తున్నాయి. ఈ సందర్భంలో హరీష్ కుటుంబమంతా అమెరికా అలవాట్లకు లొంగిపోతున్న తరుణంలో కావలివారి కుటుంబంలోని షాన్ కుమారుడు హరి అనే పిల్లవాడు తెలుగు నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తాడు. అమెరికా దేశంలో మన సంస్కృతి ఏమైపోతుందని బాధపడుతున్న హరీష్‌కి ఆ పిల్లవాడు ఆశాకిరణంలా కన్పిస్తాడు. ఆ పిల్లవాడి కోరిక కాదనలేక తను ఇండియా ప్రయాణం మార్చుకొని ఆనంద్‌కి చెప్పి, షాన్, హరితో కారెక్కుతాడు హరీష్.

ప్రవాసాంధ్రులు భౌతికంగా దూరమై, మానసికంగా మరచిపోతున్న మన సంప్రదాయాలను, సంస్కృతిని నిలబెట్టు కోవడానికి చేసే ప్రయత్నం ఈ ఆశాకిరణం. ఈ కథలో మన సంస్కృతి సాంప్రదాయాలు, అలవాట్లు, ఆచారాలు, కుటుంబ పరిస్థితులు, సాంఘిక పరిస్థతులు మర్చిపోకుండా కాపాడకోవలసిన బాధ్యత అమెరికా ప్రవాసాంధ్రుల మీద ఉందని తెలుపుతూ రాబోయే తరంవారు తెలుగును నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని తెలిపే విధంగా రచయిత ఈ కథని మలిచారు.

4.1. 5. ఇంద్రప్రస్థంలో సీమంతం:

ఈ కథను రాసినది విజయ శ్రీ గారు. మహాభారతంలో చిన్న కథను తీసుకొని దాన్ని కల్పనతో పెంచి ఇలా ఒక పెద్ద కథగా రచయిత తీర్చిదిద్దారు. ఇంద్రప్రస్థ నగరంలో జరిగిన సుభద్ర సీమంతాన్ని రచయిత ఇందులో కళ్ళకు కట్టినట్టు వివరించాడు.

ద్వారకనుండి బలరామకృష్ణులు రావడం, వాళ్ళు చీరసారెలు తీసుకురావడం, దేవతలంతా సీమంతాన్ని చూడటానికి ఆకాశంలో కొలువుదీరడం చాలా ఆకర్షణీయమైన శైలిలో రచయిత వివరించారు. తెలుగువారి సంస్కృతీ –సంప్రదాయాలు ఈ కథలో సహజంగా ప్రతిఫలిస్తున్నాయి. సవతులైన ద్రౌపదీ సుభద్రల అన్యోన్యత మెచ్చుకోదగింది. అత్తకోడళ్ళ అనురాగాలు, భార్యాభర్తల అభిమానాలు, అన్నాచెల్లెళ్ల ప్రేమాభిమానాలు ఈ కథలో చిత్రించబడ్డాయి.

విజయవిలాసం లోని కొన్ని పద్యాలు ఈ కథలో ఉన్నాయి. సుభద్రార్జునులు ప్రేమాతిశయంతో తలపిస్తున్న గీతాలు ఇవి. తనకు మనుమడు పుట్టబోతున్నందుకు కుంతీదేవి ఎంతో సంతోషిస్తుంది. ధర్మరాజు సీమంతోత్సవం ఘనంగా చేయమని తమ్ములకు, ప్రజలకు తెలియజేస్తాడు. ధౌమ్యుని ఆధ్వర్యంలో నిత్యాగ్నిహోత్రాలు, జపతపాలు చేయిస్తాడు. రంభా ఊర్వశి మొదలైన అప్సరసలు తమ సంగీత నృత్యాలతో సభ్యులకి ఆనందాన్ని కలిగిస్తారు.

సూర్యోదయమైన తర్వాత కుంతీదేవి, దేవకి, శచీ, రేవతి, ద్రౌపది, రుక్మిణి, సత్యభామ మొదలైనవారు సుభద్రను అలంకరిస్తారు. సభలోని పెద్దలందరూ సుభద్రను దీవిస్తారు. ధౌమ్యుడుకి తన దగ్గర ఉన్న వెండి పాత్రలోంచి మూడు ఉడుంబరకాయలు, బంగారు గొలుసుకి కట్టినవి తీసి అందరికీ చూపిస్తాడు అర్జునుడు. ఆ కాయలను సుభద్ర మెడలో కడతాడు. బహుశా ఇది గర్భస్థ శిశువు రక్షణకోసం మన పూర్వులు ఏర్పాటు చేసిన పద్ధతని తెలుస్తుంది.

సీమంతం తర్వాత అప్పగింతలు జరిగాయి. తెలుగువారి సంప్రదాయాలు ఈ కథలో చాలా చక్కగా చిత్రించబడ్డాయి. గర్భవతి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శ్రీ కృష్ణుడు జాంబవతికి తెలియజేస్తాడు.

ఈ విధంగా ఈ కథలో ఎన్నో సామాజిక సాంస్కృతిక అంశాలు దాగివున్నాయి. తెలుగువారి ఆచారాలకు ఈ కథ ప్రతిబింబం వంటిది. చక్కని శైలితో, అద్భుతమైన కల్పనతో విజయ శ్రీ గారు ఈ కథను ఉత్తమంగా తీర్చిదిద్దారు.

4.1.6. చేతులు కాలాక ఆకులు:

మితిమీరిన స్వేచ్ఛజీవితాన్ని అపాయంలోకి నెడుతుందని తెలుపుతూ ఉమ దేశబొట్లగారు రాసిన కథ ఇది. స్వేచ్ఛనివ్వడం తప్పుకాదు. కాని స్వేచ్ఛకు, విశృంఖలతకు వెంట్రుక వాసి తేడా ఉంటుంది. విశృంఖలత మనిషి జీవితాన్ని అయోమయానికి గురిచేసి అపాయంలోకి నెడుతుంది. చివరకి జీవితాన్ని బలి తీసుకుంటుంది. క్రిష్ణ తన సంతానానికి పూర్తి స్వేచ్ఛనిస్తాడు. అది విశృంఖలతకు దారి తీస్తుందో లేదో మాత్రం పరిశీలించడు. “మొట్టమొదటి సారిగా పిల్లలకు మితిమీరిన స్వాతంత్ర్యం ఇచ్చానా! అని ఆలోచించడం మొదలెట్టాడు. వాళ్ళ చెప్పింది నిజమే! తప్పు తనదే! తను వారిని ఏనాడు శాసించలేదు, వారించలేదు మన జీవన విధానం గురించి చెప్పనూ లేదు. పదేళ్ల వయసులో కొడుకు తనకి ఎదురు సమాధానం చెప్పినప్పుడు మురిసిపోయాడే తప్ప, పెద్దవాళ్లతో మాట్లాడే పద్ధతి ఇదికాదు అని మందలించలేకపోయాడు. కూతురి 21వ పుట్టినరోజుకి తనే షాంపేన్ ఓపెన్ చేసి, స్వయంగా కూతురికి అందించాడు. వీటన్నిటివల్లా పిల్లలు తనని గౌరవిస్తారని, ఫ్రెండ్‌లా ట్రీట్ చేసి తన అభిప్రాయాలకు విలువనిస్తారని భావించాడు. కానీ మితిమీరిన స్వేచ్ఛనివ్వడం వల్ల ఇటువంటి పరిస్థితి ఎదురౌతుందని కలలో కూడా ఊహించలేదు”[9]. అంటూనే హిందూ సంస్కృతిలో జీవన విధానాన్ని పిల్లలకు అలవాటు చెయ్యాలన్న సంధ్య మాటని పెడచెవిన పెట్టి తన జీవిత చరమాంకంలో తన తప్పు తెలుసుకుంటాడు. “క్రిష్ట” హిందూ సంస్కృతి క్రమశిక్షణకి మరో పేరు. స్వేచ్ఛని మాత్రమే ఇస్తుంది. అమెరికన్ సంస్కృతిలో అవి విశృంఖలత్వానికి దారి తీస్తాయని తెలియజేసారు ఈ కథలో.

4.1.7. జానకి:

మన సంప్రదాయాలను, కట్టుబాట్లను పిల్లలపై బలవంతంగా రుద్దాల్సిన పనిలేదు. మార్పుకి తగ్గట్టు మనం మారాలి. పిల్లలు పెద్దలను గౌరవించడం వేరు. మాట మన్నించడం వేరు.. పిల్లలు రోజూ బయట ఎన్నో అవమానాలను, విమర్శలను, ఛాలెంజ్‌లను ఎదుర్కొంటారు. పైగా వెలివేసినట్టు ప్రత్యేకంగా ఉండే ఆంధ్రా అమెరికన్లను, అక్కడి స్థానిక అమెరికన్లు ఎంతో ఒత్తిడికి గురి చేస్తారు. పెద్దలు వాళ్ళ వైపునుంచి ఆలోచించాలి. “పిల్లలతో కనీస సంబంధబాంధవ్యాలు నిలబెట్టుకోవాలంటే వాళ్ళననుసరించి పోతూ, వాళ్ళ ఇష్టమే తనఇష్టంగా భావించటం తప్ప వేరేమార్గం లేదన్న నిజాన్ని ఎవరూ చెప్పకుండా తనంతట తనే”[10].

తెలుసుకోవాలంటూ నికోల్ పట్టుచీర, నుదుట కళ్యాణ తిలకంతో, పువ్వుల జడతో, నగలతో తెలుగుదనానికి ప్రతీకగా ఉన్న జానకి ఫోటో చూసి డిఫరెంట్ అనుకుంటాడు. రెండు విభిన్న సంస్కృతుల్లో మనం ఎప్పుడూ నూతనమే కదా! అని తెలుపుతూ రాశారు ఈ కథ.

4.1.8. విలువలు:

విలువలు కోల్పోతున్న మానవ సంబంధాలను తెలుపుతూ నోరి రాధిక రాసిన కథ ఇది. అమెరికా వెళ్ళి బతుకుతున్నంత మాత్రాన ఆంధ్రులు అమెరికన్‌లా మారిపోవాలా? మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ బతికితే తప్పేముంది? అనే ప్రశ్నలు మనసులో మెదిల్చే మానవీయ విలువల కోణంలో ఈ కథ చర్చించబడింది. అమెరికా సంస్కృతిలో పెళ్ళి కానివారి మధ్య ముద్దులు తప్పుకాకపోవచ్చు, కాని భారతీయ సంస్కృతిలో అది ముమ్మాటికి తప్పే, ఆ తప్పే చేశాడు నవీన్. "మనం ఇండియన్స్ కాబట్టి ఇక్కడి వాళ్ళలాగా అస్సలు ఉండవద్దని కానీ, ఇక్కడి పద్ధతులు ఏ మాత్రమూ అవలంబించవద్దు అని కానీ, ఇక్కడి సుఖాలు, సరదాలు అనుభవించవద్దని కానీ, బయట స్నేహితుల దగ్గర Alienated గా వుంటూ నిన్ను చిన్నచూపు చూడడానికి అందరికీ అవకాశం ఇవ్వమని కాని మేము ఎప్పుడు చెప్పలేదు. అలాగే స్నేహితులతో చిన్నప్పుడు Sleepovers కానీ, పెద్దయిన తర్వాత పార్టీలు, Picnics కి కానీ వెళ్ళొద్దని కూడా మేమెప్పుడూ ఆంక్ష పెట్టలేదు. కానీ ఎక్కడ ఉన్నా ఎవరితో ఉన్నా, ఏం చేస్తున్నా మన పద్ధతి, ఆచారాలని మర్చిపోవద్దని మాత్రమే చెప్పాను. ఎందుకంటే ఎవరికైనా సరే సంస్కృతి, సంప్రదాయాలన్నవి ఒక ధార వంటివి"[11]. అని చెప్తూ పిల్లలు తప్పు చేసినప్పుడు పెద్దలు దాన్ని ఏదో విధంగా సవరించడం బాధ్యత. పిల్లలు ఒప్పు చేస్తే గర్వపడి, తప్పుచేస్తే సరైన దారిలో పెట్టడానికి ప్రయత్నించాలి. ఆ ప్రయత్నంలో సఫలమైతే సంతోషించి, భంగపడితే బాధపడతారు తల్లిదండ్రులు. కాని పిల్లల్ని ప్రేమించడం మాత్రం తల్లిదండ్రులు ఎప్పుడూ మానివేయరు మన విలువలు విలువలే. ఏపర సంస్కృతి, సంప్రదాయాల్లోనూ మన విలువలు వదులుకోరాదని తెలుపుతూ రాసారు ఈ కథ.

4.1.9. ఆనాడు- ఈనాడు

తరాలు మారినా విలువలు మారకుండా చెయ్యవచ్చని తెలుపుతూ మాధవ్ దుర్భాగారు రాసిన కథ ఇది. ఒక్కోరకంగా ఆలోచిస్తుంటే ఒక్కో జనరేషన్‌కి ఎంత తేడా వస్తోందో అనిపిస్తుంది. గిన్నె రొట్టెలు పోయి, మినపరొట్టెలు, ఇప్పుడు వాటి ప్లేస్లోకి పేన్‌కేక్స్ వచ్చేసాయి. ఇది వరకు శాస్త్రోక్తంగా వినాయక వ్రత కల్పం చదివితే ఇప్పుడు ఇంటర్నెట్లో ఇవన్నీ చూస్తున్నాం. వన్ డే క్రికెట్‌ల మ్యాచ్‌ల స్థానంలో 20-20 మ్యాచ్‌లు, రేడియోలు పోయి టి.వి లు ఇలా కాలం గడిచేకొద్దీ కొత్త వ్యవహారాలు పద్ధతులూ వస్తున్నాయి. "ఇప్పుడు లైఫ్

చాలా బిజీగా అయిపోయిన మాట నిజమే! కానీ బాలవిహార్ అనో, మనబడి అనో ఏదో ఒక పేరుతో వారానికొక్కసారైన మన పురాణాలు, మన సంస్కృతినీ గుర్తుచేసుకుంటున్నాం. అలాగే నెలకోసారి సాహితీ సదస్సనో లేక మరో పండగనో, మరోకటనో తెలుగు అసోసియేషన్ కార్యక్రమాలుంటూనే ఉన్నాయి. అలాగే క్రమం తప్పకుండా ప్రతీ పండక్కీ ఇంట్లో చేసుకున్నా లేకపోయినా గుడికెళ్ళి నలుగురితోనూ కలిసిచేసుకోడం జరుగుతోంది. సత్య మిగతా ఆడవాళ్ళు కొంతమందితో కలిసి వారం వారం విష్ణుసహస్రనామం చదువుకోవడమూ, శ్రావణ మాసం వచ్చిందని నోములూ వ్రతాలు చేసుకోవడమూ చేస్తూన్నే ఉంది. వేగం పెరిగిన కాలానికి బ్రేకులెయ్యలేమేమోగానీ మనకి వీలున్నంతలో ఈ దేశంలో కూడా వినియోగించుకుంటే మన సంస్కృతీ – సాంప్రదాయాల్ని గుర్తుచేసుకుంటూ ఉండే అవకాశం లేకపోలేదు. వ్యవహారాలు, పద్ధతులూ మారినా కొన్ని కొన్ని విలువలు ఒక తరం నుంచి మరో తరానికి మారవేమో"[12] అని పలుకుతూ ఇప్పటి తరంవాళ్ళు సంస్కృతి–సంప్రదాయాలకు విలువనివ్వడమే కాకుండా వాటిని బ్రతికిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పుడొస్తున్న ఆధ్యాత్మిక విషయాలను గమనిస్తే ఖచ్చితంగా ఒప్పుకొని తీరాలి.

4.1.10. అంటు అత్తగారు:

బ్రహ్మణ కుటుంబాలలో ఉండే ఒకానొక పద్ధతిని గురించి తెలియజేస్తూ, పురాణేతిహాసాలు విశ్లేషణలో ఆధునికతను గురించి వేలూరి వెంకటేశ్వరరావుగారు రాసిన కథ ఇది. భారత దేశంలో వర్ణవ్యవస్థను కుల వ్యవస్థగా ఎలా మార్చుకున్నామో మనకు తెలుసు. అలాగే శుచి శుభ్రత కోసం పాటించే మడిని కూడా అతిగా ఉండే స్థాయికి మార్చుకున్నాం.

భారతదేశంలో మడిపాటించే సాంప్రదాయం కలిగి ఆవిడ అమెరికాలో తన కూతురింట నాలుగు రోజులుంటుంది. అక్కడ తన కుటుంబంలో కూడా మడి పాటించాలని మొత్తుకుంటుంది. ఆవిడ కోరిన ప్రకారం పాటిస్తారు. కానీ భారతీయ పురాణేతి హాసాల్లో శబరి–రాముడు, శివుడు–తిన్నడు ఇలాంటి ఘటనల ద్వారా ఈ మడి అనే అతి పాటించనవసరం లేదని వారి అల్లుడు పరిశోధనలో తెలుసుకుంటాడు. ఈలోగానే అత్తగారు కన్నుమూస్తుంది.

ఉరుకుల పరుగుల అమెరికా జీవితంలో అంటు – మడిలాంటి ఆచారాలని పాటించడం ఎంత కష్టమో అంటు–అత్తగారు అనే కథ తెలియజేస్తుంది. ఒక ప్రత్యేకమైన పురాతనమైన కథ ఇది. ఇప్పటికి బ్రహ్మణకుటుంబాలలో ఇలాంటి ఆచారాలున్నాయి. అంటూ అత్తగారు మారుతున్న ఆచారాలమీద, అక్కడి సంగతులూ, ఇక్కడి సంగతులూ ఓచోట చేర్చి చమత్కరించిన హాస్యకథ. మడిఎందుకో సూచనప్రాయంగా చెప్పినా, పాఠకులని నవ్వించడమే ప్రధానంగా కనిపిస్తుంది. హాస్యం స్పష్టంగా కనిపిస్తుంది ఈ కథలో.

"మడి, మైల, ఎంగిలి ఇవన్నీ మన సంప్రదాయాలలో కొరగాని వేమికాదు.అవి అన్నీ అవసరమైనవే. అయితే మనవాళ్ళు, మన పాత సంప్రదాయాల్లో అసలు విశేషం మర్చిపోయి, అన్నింటా అతి చేస్తారు. అతి సర్వత్రవర్జయేత్ అని కదూ అంట"[13].

ఇది వరకటి ఆచార, వ్యవహారాలు ఇప్పుడు మృగ్యమే. ప్రపంచమంతా కుగ్రామంగా మారుతున్నప్పుడు మరీ మూఢంగా ఉండే కొన్ని సంప్రదాయాలను మన సంస్కృతి నుండి తొలగించడం సబబే. అలానే ఎవరి సంస్కృతి నుండైనా అలాంటివి ఉన్నా మనం స్వీకరించనక్కర్లేదు. అయితే మడిలో ఉన్న శాస్త్రీయత మడి కట్టుకుని పాటించకపోయినా శుభ్రంగా, బాక్టీరియా, వైరస్‌ల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవాలి. మడిలో ఉన్న అంతరార్థం అదే. మడి–శుభ్రత, మైల–అపరిశుభ్రత అని రచయిత తెలియజేశారు.

4.1.11. ఒయ్యారం:

రెండు నాగరికతల మధ్య ఘర్షణలను వివరిస్తూ సాయిలక్ష్మీగారు రాసిన కథ ఇది. రెండు భిన్న భాషలు లేదా భిన్న సంస్కృతుల వారు దాంపత్య జీవితంలో చాలా సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. ఎందుకంటే వస్త్రధారణ, భాష, ఆహారం పట్ల వేరువేరు అభిరుచులు కలిగి ఉండడమే. ఇంగువ, ఇడ్లీ, శనగ పప్పు లాంటివి ఇండియన్ వంటకాలు కెరోలిన్‌కు నచ్చవు. ఇన్‌స్టంట్ ఫుడ్ మైక్రో ఓవెన్‌లో వేడి చేసుకుని తింటుంది. కానీ ఏ దేశంలోనైనా బేసిక్ హ్యూమన్ నేచర్ ఒకటే. కానీ సామాజిక ఇండియాలో నమస్తే అని అవతలి వ్యక్తిని పలకరిస్తే అమెరికన్లు కరచాలనం చేస్తారు. చైనాను, జపనీసు వంగివంగి సలాములు చేస్తారు. ఇంకో దేశంవారు కౌగిలించుకుంటారు. ఏ పద్ధతిలో పాటించినా అవతలి వ్యక్తిని గౌరవించడమే. "తన బాధకు కారణం రెండు మనసుల సంఘర్షణ...కాదు కాదు రెండు నాగరికతల సంఘర్షణ రెండు నాగరికతలు నాగుల్లా బుసకొడుతున్నాయి...ఒకటే భాష మాట్లాడం. ఒకటే భోజనం చేస్తాం కదా....ఇరువురి స్వభావాలను అర్థం చేసుకున్నప్పుడు ఇంక ఏమికావాలి వివాహానికి?..అనిపించింది. కాని వివాహం అయిన దగ్గర్నుండి రెండు నాగరికతలు రెండు నాగుల్లా వచ్చి ముందు నిలుస్తున్నాయి"[14]. అంటూనే కెథరిన్ తన భర్తకు ఒయ్యారంగా కనిపించడం కోసం చాలా కష్టపడుతుంది. పెళ్ళి తర్వాత తను భాగస్వామికి నచ్చే సంస్కృతిలో ఉండాలనుకోవడం వల్ల వచ్చిన ముప్పు ఇది. కాని సర్దుకుపోతే సంస్కృతుల వెనుకున్న అంతరార్థాలు గమనిస్తే అంతా ఒకటేనని రచయిత వివరించారు.

4.1.12. వంచన:

చందనను అమెరికా ఇచ్చే గ్రీన్ కార్డు కోసం వదులుకున్న విక్రమ్ స్వభావం, నేటి భారతీయ సంస్కృతిలో అబ్బాయిలు అమెరికా వైపు పరిగెట్టడానికి వదులుకున్న విలువల్ని గుర్తుకుతెస్తుంది. అమెరికా ఎయిర్ పోర్టులో

దిగిన చందన అక్కడి లగేజ్ కార్డ్ తోసేవాళ్ళు ఫ్లోర్ క్లీన్ చేసేవాళ్ళు, కాంటెన్‌లో కప్పులు కడిగేవాళ్ళు, వంట చేసి వడ్డించేవాళ్ళు, లాండ్రిల్లో పనిచేసేది అంతా నల్లవాళ్ళే అని చూసి ఆశ్చర్యపోతుంది. పెత్తనం చెలాయించేది మాత్రం తెల్లవాళ్ళు కులాల వలె అమెరికాలో అగ్రవర్ణ జాత్యహంకారపు సంస్కృతి నేటికి ఎలా నడుస్తుందో తెలుసుకోవచ్చు. శ్రీ శ్రీ అన్నట్టు ఏ జాతి చరిత్ర చూసినా ఏ మున్నది గర్వకారణం నరజాతి చరిత్ర మొత్తం పరపీడన పరాయణత్వం అనట్టు అమెరికన్ యువత డ్రగ్స్ వైపు, విడాకుల సమస్యలతో అక్కడి దంపతుల మానసిక సమస్యల వైపు పయనిస్తున్నారని చందన గుర్తించి ఆ సంస్కృతిని అసహ్యించుకుంటుంది. అమెరికన్ యుద్ధోన్మాయానికి కలవరపడడం అక్కడి యువత విముఖతను తెలియజేస్తుంది. "ఏదో మతం కాని మతం, తనదో దేశం నాదో గడ్డ. భాష బేధం, రంగు వేరు అని నేను స్టీవ్ ని పెళ్ళి చేసుకోకుండా నేను హిందూ స్త్రీని, నా భర్త కులగోత్రం నాదే శాఖ వుండాలని గిరిగీసుకుంటే అది ఆత్మ వంచనేనని నా మనసు పదే పదే హెచ్చరించింది. భార్యాభర్తలంటే ప్రేమ అనురాగం మాత్రమే అదే సనాతన హందూ ధర్మమని తాతయ్య చెప్పినట్లు గుర్తు"[15] అని చందన చెప్తుంది .

అమెరికన్లను అసహ్యించుకున్న చందన, స్టీవ్ మంచితనం పట్ల ముగ్ధురాలై సంస్కృతి పేరుతో ఏ జాతి వాడినైనా, మంచి మనిషిని వదులుకోవడం ఆత్మవంచనేనని స్టీవ్‌తో పెళ్ళికి సిద్ధపడడం స్వాగతించవలసిన అంశమని రచయిత ఈ కథలో తెలిపారు.

4.2. మూఢ నమ్మకాలు:

భయం వల్ల మూఢనమ్మకాలు ఏర్పడ్డాయి. తరతరాలుగా మన సమాజం మూఢనమ్మకాలను ఆచార వ్యవహారాలుగా అనుసరిస్తుంది. మూఢనమ్మకాలకు కారణాలు అవసరం లేదు. వీటి వల్ల ఎన్నో అనర్థాలు మానవుల జీవితాల్లో ప్రతిఫలిస్తాయి. అవి మానవ భవిష్యత్తును అధోగతి పాలుచేస్తాయి. ఇలాంటి నమ్మకాలను విశ్వాసాలను కూకటి వేళ్ళతో పెకిలించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి అమెరికా తెలుగు కథా రచయితలు ప్రయత్నించారు. ఈ బాధ్యతను గుర్తెరిగి అమెరికా తెలుగు కథా రచయితలు ఎంతో మంది మూఢనమ్మకాల పేరుతో జరగుతున్న అన్యాయాలను, మానసిక రోగంతో బాధ పడుతున్న వారిని భూతవైద్యుడికి చూపించి పెద్దతప్పు చేస్తున్నారని నిలదీసే విధంగా అమెరికా తెలుగు కథా రచయితలు కథలను చిత్రించారు.

4.2.1. పుత్రకామేష్టి:

భారతీయ సంస్కృతి అంతా పురాణేతి హాసాలపై ఆధారపడి ఉంది. ఈ ఆధునిక జీవనంలోనూ అందులో చెప్పిన కొన్ని అశాస్త్రీయ విషయాలను పాటిస్తున్నారు. బిడ్డలు పుట్టడం కోసం నాగ ప్రతిమల్ని పూజించడం,

వర్షాలు కురవాలని కప్పలకు పెళ్ళిళ్ళు చేయడం వగైరాలు నమ్మకాల నుండి పుట్టిన మూఢ నమ్మకాలు. యాజులు డాక్టరేమైనా దేవుడా ప్రాణం పోయడానికి అని జ్వరంతో ఉన్న సోమిదేవికి విభూతి, గంగాజలం ఇవ్వడం భారతీయుల్లో పేరుకుపోయిన మూఢనమ్మకాల తాలూకు పరాకాష్ట స్థితిని తెలియజేస్తుంది. సోమిదేవి మాత్రం ఛాందసవాది కాదు. సనాతన కుటుంబం నుంచి వచ్చినది. భర్తకు ఎదురు చెప్పే మనస్తత్వం లేదు. భర్త తప్పుచేస్తున్న ప్రతిఘటించకపోవడమనే భారతీయ మహిళల సహనానికి ప్రతీకగా నిలుస్తుంది ఈ కథ.

తడి బట్టలతో యిలా దోసిలిచాపి బోర్లా పడుకోవాలి. భర్త పారవశ్యంతో శివ పార్వతులను ధ్యానించాలి. కొంచెం సేపటికి నిద్రలాగా మైకం కమ్ముతుంది. అప్పుడు శివపార్వతులు కలలో కనబడి ఆశీర్వదిస్తారు. దోసిలిలో అరటిపళ్ళు ప్రసాదంగా యిస్తారు. ఆ అరటిపళ్ళు భుజిస్తే పిల్లలు కలుగుతారు"[16]. అని తెలిపి తీర్థయాత్రలకు వెళ్ళిపోతాడు. అలా వెళ్ళొచ్చిన భర్తకు రామాయణంలోని పుత్రకామేష్టి యాగం చదివిన తనకు గర్భం కలిగిందంటూ బుద్ధి చెప్పిన సోమిదేవి భారతీయ మహిళల్లోని తెలివితేటలకు చమత్కార నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. మూఢనమ్మకాలు ఏ సంస్కృతిలోనూ మంచివికావు. శాస్త్రీయ కోణంలో విషయ పరిశీలన జరగాలని రచయిత ఈ కథలో తెలిపారు.

4.2.2. దయ్యం పట్టింది:

దయ్యాలు, భూతాలు ఇంకా ఉన్నాయని నమ్ముతున్నారు. నిజమైన వ్యక్తి ముందుకు వచ్చి నిలబడినా కూడా గమనించకుండా దయ్యం, దయ్యం అంటూ అరిచేస్తున్నారని తెలుపుతూ రాసారు ఈ కథ.

రంగమ్మ కొడుకు సైన్యంలో చేరతాడు. అనుకోకుండా ఒక టెలిగ్రామ్ వస్తుంది. నేను అనే వ్యక్తి ఆ టెలిగ్రామ్ చదివి చెప్తాడు. ఆ టెలిగ్రామ్ లో రంగడు కొడుకు రాజు కనిపించడం లేదని చెప్తాడు. ఆ తర్వాత ఇంకో ఉత్తరం వస్తుంది. దానిలో రాజు నాలుగు రోజుల్లో ఇంటికి వస్తానని రాసి వుంటుంది. అయితే ఆ టెలిగ్రామ్‌కు ఉత్తరానికి తేడాలేదా నాలుగు రోజుల క్రితం తన కొడుకు ఈ ఉత్తరం రాసాడు. రాజు చనిపోయాడనే వార్త రచయిత తెలియజేయాలనుకొని ఇంకో టెలిగ్రామ్ పంపిస్తాడు. అది చూసి రంగమ్మ చనిపోయాడనే నమ్ముతుంది. "ఇవన్నీ జరిగిన ఒక పదిరోజులకు మంచి ఒడ్డూ, పొడుగూ గడ్డం, మీసం ఉన్న యువకుడు తెల్లవారు జామునే వచ్చి రంగమ్మ ఇంటి తలుపు తడతాడు. ఆమె తలుపు తీసి చూసి కెవ్వుమందీ, ఎందుకమ్మ అలా అరుస్తావు? అని యువకుడు అడుగుతాడు దయ్యం! దయ్యం! అని రంగమ్మ కేకలు పెట్టడం మొదలుపెడుతుంది. నీకేమయినా మతిపోయిందా? నేను గాయపడ్డప్పుడు తప్పిపోయాననీ? అందుకనే ఇంటికి

రావడం ఆలస్యమవుతుందనీ నీకు కబురందలేదు! తంతి పంపించానే?”[17] అని చెప్పే సరికి, ఎవడు ఆ తంతి పంపిన వాడు? వాడి అంతు చూస్తానని ఆ యువకుడు ఊరి మీద పడేసరికి నేను అప్పటినుంచీ ఆ దయ్యాన్ని వదిలించు కోవడానికి ఊర్లు తిరుగుతున్నానని కథను ముగించారు రచయిత్రి.

సైన్యంలో ఉన్న కొడుకు మరణించాడనీ భావించి బాధతో బ్రతుకుతున్న ఒక తల్లికి, అనుకోకుండా ఒకరోజు ఆ కుమారుడు ఆమె ముందుకొచ్చి నిలిస్తే ఆ పరిణామాలు ఎలా ఉంటాయో “దయ్యం పట్టింది” అనే కథ తెలియజేస్తుంది. సైన్యంలో ఉన్న కొడుకు ఉన్నాడో, మరణించాడో తెలియక సందిగ్ధావస్థలో ఉన్న ఒక తల్లికి పరిష్కారం చూపుదామని ఈ కథలో రచయిత్రి చేసిన ప్రయత్నం ఎన్ని తంటాలు తెచ్చి పెట్టిందో ఈ కథ చదివితే అర్థమవుతుంది

4.2.3. భూతవైద్యం:

పల్లెటూళ్ళలోని మూఢనమ్మకాలు ఏ విధంగా ఉంటాయో తెలుపుతూ వేమూరి వేంకటేశ్వరరావు ఈ కథ రాశారు. శాస్త్రీయ దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని అతిజాగ్రత్తగా విషయవిశ్లేషణ జరుపుతూ, తెలుగువారి జీవితాల్లో సాధారణమైన ఘట్టం ఒకటి కథా వస్తువుగా తీసుకొని అల్లిన కథ భూతవైద్యం. మానసిక మాంద్యత జబ్బుతో బాధపడుతున్న ఒక స్త్రీని మనవాళ్ళు దయ్యం పట్టిందని, భూతవైద్యుడి దగ్గర, వేరేవారిదగ్గర చూపిస్తారు. కాని సైకియాట్రిస్టుకి మాత్రం చూపించరు. సైకియాట్రిస్టుకి చూపాలని తెలుపుతూ రాసారు ఈ కథ.

రామేశంగారికి పిఠాపురం బదీలి అయ్యింది. రామశాస్త్రిగారింటికి వెళ్ళినప్పుడు ఆయన కోడలు పార్వతి దెయ్యం పట్టినట్టు వింతగా ప్రవర్తిస్తుంది. రామేశంగారు మంచి హోమియో డాక్టరు కావడం మూలాన ఇంగ్లీషు డాక్టరు కృష్ణమాచార్యులని కలిసి అది దెయ్యం పట్టడంకాదు “మేనిక్ డిప్రిసివ్ ఇల్‌నెస్” అని తెలుసుకుంటారు.

“భూతవైద్యం” కథలో అచ్చ తెలుగు వాతావరణం, పాత్రలు కనబడతాయి. మానసిక రోగికి దెయ్యం పట్టిందని నిరూపించే ప్రయత్నం చేసారు. ఈ కథలో కథకంటే సమాచారం ఎక్కువగా ఉంది. రచయిత చమత్కారం చెప్పుకోతగ్గది. మంత్రగాడు, భైరవుడు, వీరభద్రుడు మొదలైన ప్రచండ దేవతలను ఆరాధించి, భైరవ కాపాలిక తంత్రాలు నేర్చుకున్న భూతవైద్యుడినని చెబుతాడు. ఈ ఉపసిద్ధాంతి పిఠాపురంలో ప్రాక్టీసు పెట్టిన తర్వాత దయ్యాలు, కామినీలు ప్రజలకు కనిపించడం ఎక్కువైన మాట మాత్రం వాస్తవం అంటారు. ఇంకా, ప్రాణంలేని శరీరం ప్రేతం. శరీరం లేని ఆత్మ దయ్యం పరబ్రహ్మ స్వరూపమా? దేవుడే అనండి, దెయ్యమే అనండి. అదంతా మన మనసులో ఉంది. నాకెప్పుడూ దేవుడూ కనిపించలేదు, దెయ్యమూ కనిపించలేదు.

కనిపించకపోయినా నమ్మకం నమ్మకమేనండి దయ్యం పట్టడానికీ పరకాయ ప్రవేశానికీ పెద్ద తేడాలేదు. దయ్యం బ్రతికిఉన్న వాళ్ళ శరీరాల్లో ప్రవేశిస్తుంది, పరకాయ ప్రవేశంలో ఆత్మ చచ్చిపోయిన దేహంలో ప్రవేశిస్తుంది వంటివి ఆలోచించదగ్గ మాటలు.

భారతీయ సంస్కృతిలో దేవుడినెంత ఆరాధిస్తారో, దెయ్యాలకు అంత భయపడతారు. ఇది ఈ సంస్కృతిలోనే కాక దైవ నమ్మకమున్న ప్రతి దేశాల్లోను ఉంది. మానసిక నరాల బలహీనతలను దెయ్యాలుగా బాధించడం పల్లెటూరులో సర్వసాధారణం. ఈ తంతు చదువుకున్న వారిలో కూడా ఉండడం బాధాకరం. "మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ నిజజీవితంలో చాల అరుదు. మీరు చెప్పే రోగ లక్షణాలని మేమైతే ఏ కారణంగా కాని ఆ క్షోభని బయటకి వెళ్ళగక్కలేక లోపల అణచి పెట్టుకోవడం వల్లకాని ఇటువంటి రోగ లక్షణాలు పొడచూపుతాయి"[18]. దెయ్యాలను వదల గొట్టడానికి గ్రీకులు హైపెరికమ్ 200 మందును వినియోగించేవారని కథలో చర్చించడం వల్ల మానసిక సమస్యలు ఎప్పట్నుంచి దెయ్యాల పేరిట వేధిస్తున్నాయో తెలుసుకోవచ్చు. ఆ మెడిసిన్ మానసిక మాంద్యత (మెంటల్ డిప్రెషన్) అదుపులో పెట్టడానికి వాడేది. అన్ని దేశాలలోనూ మానసిక మాంద్యతను దెయ్యమే అనుకుంటున్నారు. మానసిక మాంద్యతతో బాధపడేవారి కుటుంబ సభ్యులు తమవారికి పిచ్చివాడనే అపవాదు వస్తుందని మానసిక వైద్యుడి దగ్గరకు మాత్రం తీసుకెళ్ళరు. కాని దెయ్యం వంకతో భూతవైద్యుడి దగ్గరకు తీసుకెళతారు.

సంఘభీతితో ముడిపడిన సమస్య ఇది. వైజ్ఞానికంగా మందులకు కానీ (లేదా) మానసిక రోగి కోరికలను తీర్చడంవల్ల కానీ, వారికి స్వస్థత చేకూర్చవచ్చని సైకియాట్రిస్టు సూచించడం ఈ కథలో మంచి అంశం.

4.2.4. దిష్టిబొమ్మ:

చాలామందికి మూఢనమ్మకాలు ఇంకా పోలేదు. ఇప్పుడు ఒకప్పుడు కూడా ఇంటిముందు పెరట్లోను, దొడ్లోను దిష్టిబొమ్మను, చీపురు, ప్లాస్టిక్ సంచులు ఇలా అనేకమైనవి. బాగున్న వాటి పక్కన పెడతారు. ఇవన్నీ అపనమ్మకాలని తెలుపుతూ రాసిన కథ ఇది. మూఢనమ్మకాలతో పెళ్ళిళ్ళ విషయంలోను పెళ్ళి కూతురు ఉప్పు, మిరపకాయలతో దిష్టితీయడం, దిష్టిబొమ్మను ప్రక్కన ఉంచడం చేస్తారు. అది నిజానికి ఏమికాదు. అటువంటి నమ్మకాలు మానాలని తెలిపే ఉద్దేశంతో రాయబడింది కథ.

"ఉప్పుతో దిష్టి తీయడం మనుషులకే అనుకున్నాను. బిల్డింగ్స్‌కి, పొలాలకి, యార్డ్స్‌కీ కూడా దిష్టితీసే పద్ధతులు ఉన్నయ్యన్నమాట మనకు"[19] అంటూ దిష్టి తీయడం గురించి చెప్పారు ఇందులో. అంతేకాక "అందంగా తయారవుతున్న కట్టడమో, బాగా పెరుగుతున్న చెట్లో కనిపిస్తే ఎవరయినా సరే అది చాలా బాగుందిఅనో

ఎంతపెద్దకాయలు కాస్తున్నయ్యో అనో అనుకుంటారు కదా. ఆ రకంగా అనుకునే వారిలో కొంతమంది చూపు మంచిది కాకపోవచ్చు అనే నమ్మకం మనవాళ్లకి చాలామందికి ఉంటుంది. అందుకని అటువంటివాళ్ళకి ఆ రకమైన ఆలోచనలు వచ్చేలోపల మంచివాటి ప్రక్కనే ఒకబావుండని వస్తువో, ఒక వింత వస్తువో, ఏదో ఒకటి వాటికి వ్యతిరేకమయినవి కనిపిస్తే అందరి చూపులు, అటెన్షన్ ముందు దానిమీదకు వెళ్తాయి కదా"[20] అందుకే దిష్టిబొమ్మ పెడతారు అని వివరించారు రచయిత.

ఈ కథలో మూఢనమ్మకాలు భారతదేశంలోనే కాక, అమెరికాలో కూడా పాటిస్తున్నారు. ఇలాంటి మూఢనమ్మకాలు వదలాలని ఈ కథ ద్వారా తెలుపారు రచయిత.

4.2.5. కర్మయోగం:

ఫలితం భగవంతుడిస్తాడని, నీ కర్తవ్యం నువ్వు చెయ్యాలనే కర్మయోగంలో శ్రీనివాస ఫణికుమార్ డొక్కా రాసిన కథ ఇది. జ్యోతిష్యం భారతీయ సంస్కృతిలో భాగం. మన జ్యోతిష్యులు ఇండియా వరల్డ్ కప్ కొడుతుందనో, ఫుట్ బాల్ కప్ కొడుతుందనో, ఈ రాశివారి జాతకం ఇలా ఉందనో చెబుతారు. అలా జరిగితే అది వారి ప్రతిభ. జరగకపోతే ఏదో ఒక గ్రహంపైకి నెపం నెడతారు. కాని గీతా సారమైన ఫలితం భగవంతుడి నిర్ణయమని, కర్తవ్యమే మనిషి ఆచరించాలని చాలా చక్కగా చెప్పారు రచయిత. వీరిగాడు ఇందులో అలాంటి కర్మయోగి.

అసలు విషయం ఏమిటంటే ఈగ్రహణం పట్టిన సమయంలోనే పెద్ద భూకంపం రాబోతోందనీ, అదే కలియుగాంతమనీ, పెద్ద పెద్ద జ్యోతిష్యులు, పండితులూ లెక్కలు గట్రాకట్టి, గుణించి, భాగించి, కలిపి, తీసేసి చివరికి చల్లగా చెప్పడం ఉంది చూశారూ..అది అందరి భయానికి కారణమై కూర్చుంది.

"ఒరేయ్ యీరిగా యీవాళ కలియుగానికి చివరి రోజు రేపట్నుంచి నువ్వూ, నీ పంటా, నేను ఎవ్వరం ఉండం. యింకెందుకు చాకిరీ?– కరణం గారి గొంతు. ఆయిసయాం మీకు నాకూ తెలిత్తాది కాని, పిచ్చికల కెట్టి తెలుత్తాదండి? గెహణవైపోగానే వచ్చి పంట పాడిసేసేత్తాయిండి. నాకు తెలిసినది నేను నమ్ముకున్నది యిదోకటే పనండి. అదినేను సెత్తే తప్పేటండి?"[21] అని అడుగుతాడు. అయితే ఈ భూకంప పుకారు చాలామందిలో భక్తి, వైరాగ్యాన్ని, నీతి నిజాయితిల్ని నింపింది. ఈ మృత్యు భయం ఎంతో మంది పనిదొంగల నడ్డిమీద కొరడా చరిచింది! ఇంకెంత మందో నిజస్వరూపాలు బయటపెట్టింది. జ్యోతిష్యులు మళ్ళీ మళ్ళీ ఇలాంటి ఎనౌన్స్ మెంట్లు చేసి, మనకందరికీ పరోక్షంగా ఉపకారం చెయ్యాలనే భావన ఏ మాత్రం అతిశయోక్తి కాదని వివరించారు ఈ కథలో.

పండితులు, జ్యోతిష్కులు, లేని భూకంపం వస్తుందని ప్రచారం చేసి జనంలో లేనిపోని భయాందోళనలు పెంచి చివరకు రాకపోయేసరికి ఇది పూజఫలమని సర్దుకుంటారు. ఇలాంటి పుకారులు నమ్మరాదని తెలిపారు.

4.2.6. దయ్యాను భూతి:

దెయ్యాలపట్ల ప్రజల్లో ఉన్న భయాన్ని తెలుపుతూ చింతపల్లి గిరిజా శంకర్‌గారు రాసిన కథ ఇది. భయమే దెయ్యం. మూఢ విశ్వాసాల శృంఖలాల్ని, బంధాల్ని తెంపుకుని హేతువాదం జీర్ణం చేసుకుని, మూఢ నమ్మకాలు మానవ పురోగమనానికి అత్యంత నిరోధకాలని ప్రతి ఒక్కరూ గాఢంగా నమ్మాలి. వరకట్నం తీసుకోకపోవడం, శారీరక అందానికి సీతాపతి విలువనివ్వకపోవడం పరిపూర్ణ సంఘం సంస్కర్తగా అతనిని నిలబెట్టాయి. "దేముడనే వాడు పై అంతస్తులో నాలుగు గోడల మధ్య ఉండడు. మన పురాణాల్లో చెప్పినట్టు సకల జీవరాసుల్ని సృష్టించడానికి దేముడు తాపీ మేస్త్రీ, దర్జీ, శిల్పకారుడు కూడా వేదాలు, ఖురాన్, బైబిల్ వీటిల్లో చెప్పబడ్డ నా దేముని సందేశం అంటే దేముడి జ్ఞానం చాలా పరిమితమన్న మాట. దేముడు దయ్యమనే భావనలని ప్రజలకి నిజాలనీ బ్రాడ్‌కాస్ట్ చేసి, ప్రజలు భయభ్రాంతులవుతూ వుంటే, మరికొందరు స్వాములు, సన్యాసులు priests దానిమీద వ్యాపారం చేస్తున్నారు. నిజంగా దేముడనే వాడుంటే మనం వాడికి భయపడకూడదు. ఆనందదాయకం, ప్రేమ స్వరూపమై వుండాలి...."[22] అని తెలిపారు.

తాడుని చూసి పాము అని భయపడినట్లు, నీడల్ని, కొన్ని శబ్దాల్ని చూస్తే రాత్రివేళల్లో ఎంత నిర్భయంత్వంతో ఉన్నవాడికైనా గుండెలు ఆగకమానవు. దెయ్యాలు లేవని వాదించేవారు కూడా ఆ స్థితిలో గుండె నిబ్బరాన్ని కోల్పోతారు. ఇలాంటి స్థితిని అందరూ అధిగమించాలని తెలియజేశారు రచయిత.

4.2.7. అమ్మవారికి ఆరాధన:

మూగజీవులపై మనిషి భగవంతుడి పేరు చెప్పి హింసిస్తున్న విధానాన్ని తెలుపుతూ పోడూరి ఎస్. రావు రాసిన కథ ఇది.

ఆటలమ్మ వచ్చిన రఘుకు తగ్గడానికి గోపి అమ్మమ్మ కోడిపిల్లలను వెంకి ఇంటికి వెళ్ళి తీసుకురమ్మంటుంది. మార్గమధ్యలో గోపి వెళ్తూ ఊహలతో ఆ కోడిపిల్లలను అమ్మవారికి బలిస్తారు అనుకుంటాడు. కాని గోపి అమ్మమ్మ కోడిపిల్లలతో పాటు నైవేద్యం పెట్టి పూజముగించి వెంకి ఇంటికి కోడిపిల్లను పంపిస్తుంది. గోపి ముఖం ఆనందంతో వెలిగిపోతుంది. తర్వాత గోపికి మలేరియా జ్వరం వస్తుంది. "జ్వరం, చలి, నొప్పులతోటి మూలుగుతుంటే కాళ్ళు పిసుకుతూ అంది అమ్మమ్మ" నీ బాధంతా భగవంతుడు నాకియ్యకూడదని. అప్పుడు

గోపినెమ్మదిగా అంటాడు. కోడి పిల్లలతోటి పూజచేస్తే నా జ్వరం తగ్గిపోతుందేమోనని అంటాడు. అన్నింటికీ అలా చెయ్యరని నెమ్మదిగా నవ్వుతుంది పక్కనున్న లలితక్క కథ ముగుస్తుంది.

హిందూ సంస్కృతిలో బలి అనేది ఆచారం. కాని హిందూ వాఙ్మయంలో కుప్పలు, తెప్పలుగా ఏర్పడ్డ ప్రక్షిప్తాలే దీనికి ఆధారం. మహాభారతంలో అనుశాసనిక పర్వంలో అంపశయ్యపై భీష్ముడు ధర్మరాజుకు అహింసో పరమ ధర్మః అని బోధిస్తాడు. మాంసం తినకపోవడం "అశ్వమేధయాగం" తో సమానమని చెబుతాడు. ఈ హింసను ప్రతిఘటిస్తూనే బుద్ధుడు అహింసా మార్గాన్ని బోధించాడు. మహాత్మగాంధీ, మార్టిన్ లూథర్‌కింగ్‌లు ఈయన్ని అనుసరించే వారే. కానీ జిహ్వా చాపల్యంగల కొందరు కుహనా మేధావుల సహకారంతో ప్రక్షిప్తాలు ఏర్పరచి హిందూసంస్కృతి హింసకు ఒప్పుకుందని భగవంతుడి పేర హింసను ఆమోదిస్తారు. ఈ కథలోని అమ్మమ్మ పాత్ర ఎంతో ఉదారమైనది. ఇంట్లో పిల్ల పిల్లలకు పాలు పోయించడం, పుట్టలోని పాములకు సుబ్రహ్మణ్య షష్ఠినాడు పాలుపోయించి పిల్లల్ని ఆమ్లెట్‌కు కూడా దూరంగా ఉంచి అహింసా మార్గంలో పెంచుతుంది.

"మనుష్యులకి, జంతువులకి గాని ఏమైనా అపకారం చేస్తే, జన్మ జన్మలకి కర్మ తీరేవరకు కసాయి వాళ్ళు అయి పుడతారని ఆయన ఎన్నోసార్లు క్లాసులో చెప్పారు"[23] అనడంతో మనకు రచయిత ఎంత అహింసాపరుడో తెలుస్తుంది.

భగవద్గీతలో ప్రాణులన్నింటిలోనూ భగవంతుణి? చూసేవాడు, హింసించని వాడుగా ఉండాలని శ్రీకృష్ణ ప్రబోధం. ఈ విషయం ఎంతమంది భగవద్గీత పారాయణులకి, భారతీయులకి చెవికెక్కిందో చూడాలి మరి. జిహ్వా చాపల్యం కోసం మూగజీవుల పట్ల మత గ్రంథాల్ని వ్యక్తీకరించి పబ్బం గడుపుకునే మూర్ఖులున్నంత వరకు ఈ సమస్యకి పరిష్కారం దొరుకుతుందా? మానవత్వపు కోణంలో మనిషి ఆలోచనా పరిధి ఆచరణగా మారాలని తెలుపుతూ రాశారు ఈ కథ.

4.2.8. మామిడి పండు:

కృష్ణారావు భార్య గర్భవతి, ఆమెకు తనతాత గుండెపోటుతో చనిపోయి, మళ్ళీ పిల్లవాడిలా పుట్టాడని చెప్పడం ఈ కథలో ఉంది.

"నేనుపోతే ఎవ్వరూ నా కోసం ఏడవకూడదు. నేను బతికినట్టు ఇంకెవరికీ కుదరక పోవచ్చు కాబట్టి నన్ను తలచుకొని మీకు తెలిసిన వారందరికీ మామిడి పళ్ళు పంచి పెట్టండి"[24] అన్న మీసాల తాతయ్య మాటలు నెరవేరుస్తాడు కృష్ణారావు.

మనదేశంలో పురాతన కాలంనుంచి కొన్ని ఆనవాయితిగా వస్తున్న ఆచారాలు అలాగే ఉన్నాయి. అవి మనల్ని వీడిపోలేదు. అలాగే మీసాల తాత చనిపోయి పుట్టబోయే బిడ్డకు ప్రాణం పోసాడని అనుకోవడం, అలాగే చనిపోయిన వ్యక్తి మామిడిపళ్ళు పంచమన్న కోరిక తీర్చడం ఈ కథలో ఉంది. దీనివల్ల మన ఆచార వ్యవహారాలు న్యూజెర్సీలో ఉన్న, ఎక్కడ ఉన్న మన తెలుగువారు పాటిస్తున్నారని తెలుపారు. అంతేకాక పెద్దవారు ప్రాణం పోతున్నప్పుడు వారి కుటుంబంలో స్త్రీ ఎవరైన గర్భవతి అయితే వారి గర్భంలో ఆ చనిపోయిన వ్యక్తి చిన్నపిల్లవాడుగా పుడతాడని, అలాగే కృష్ణారావుకు పుట్టేబోయే కుమారుడికి వాళ్ళ మీసాల తాతయ్య చనిపోయి వాడికి ప్రాణంపోసాడని చెప్పడం ఈ కథలోని ఆంతర్యం.

4.3. వేష -భాషలు:

భారత దేశం అన్ని రంగాలలోను తమ వ్యక్తిత్వం కోల్పోవడమే కాక పాశ్చాత్య ప్రభావానికిలోనై వాళ్ళ నాగరికత ప్రభావానికి కూడా లోనై దేశీయ నాగరికతపై మోజు తగ్గింది. పాశ్చాత్యభావాలు, ఆశయాలు రావడంతో మన నాగరికత పునాదులు పూర్తిగా మారిపోయాయి.

మనదేశ కట్టుబాట్లను బట్టి మనకు తగిన పంచ, చొక్క, కండువాలు వదిలేసి పూర్తిగా వేషధారణను మార్చుకోవడం, ఆహార పానీయాలలో మార్పురావడం, పాశ్చాత్యులను అనుకరించి సిగరెట్లను కాల్చడం, మందు తాగడంలాంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. ఇవి మన స్థితిగతులకు అవసరం లేదని చెప్పినప్పుడు ఇందులో మంచి ఉంది, చెడువుంది అని ప్రజలు గమనించాలి. అయితే మగవారి విషయంలో వేషధారణలో ఎక్కువ మార్పులు కనిపించవు. స్త్రీ లలో వేషధారణ బాగా మారుతుంది.

మన మాతృభాషలో మనకున్న పరిచయాన్ని పోగొట్టుకోకుండా, మన ఆలోచనలను, మన సమస్యలను, మన అనుభవాలని ఆ భాషలో పదిల పరచడానకి ప్రయత్నం చేస్తున్నారు అమెరికా తెలుగు రచయితలు. ఈ రచయితల్లో అందరూ తెలుగు భాషా పండితులు కాదు. కాని వీరు తమ భావాలని తాము వాడుకునే, వాడగలిగే భాషలో రాయగలుగుతున్నారు. ఈ రచనల్లో గ్రాంధిక భాష ఉంది. వ్యవహారిక భాష ఉంది. తెలుగుతో పరిచయం సన్నగిల్లడం వల్ల అలవాటయిన పరభాషా సమన్వితమైన భాష కూడా ఉంది.

భాష విషయంలో కూడా మార్పు బాగా వచ్చింది. చాలామంది ఇంగ్లీషు నేర్చుకొని అమెరికా వెళ్ళి ఉద్యోగాలు చేస్తూ, అక్కడి నాగరికతకు అలవాటు పడి ఇంగ్లీషు మాట్లాడటం మన సంస్కృతిలో భాగంగా భావించి కొన్ని ఇంగ్లీషు పదాలను మనభాషలో కలిపేసుకుంటూ మాట్లాడం మొదలుపెట్టారు. అంతేకాక ఇంగ్లీషును, తెలుగును కలిపి కథలలో మిలితం చేసి, ఇంగ్లీషును తెలుగులా రాసి సమపాళ్ళ అమెరికా తెలుగు

కథలను ముద్రించారు. అమెరికా జీవనంలో కలిసిపోయినా గాని కొందరు మనభాషను మన వేషధారణ మరచిపోకుండా కాపాడుతూ వస్తున్నా అమెరికా తెలుగు కథా రచయితలు కొందరున్నారు. వ్యతిరేకించేవారు కొందరున్నారు. ఏది ఏమైనప్పటికి మన సంస్కృతి గొప్పదిగా కొన్ని కథలలో చిత్రించారు. అదే సంస్కృతిని అమెరికాలో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల పిల్లలకు తెలియకుండా పోతుందని ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులున్నారు. అమెరికా జీవనంలో వాళ్ళ పిల్లలు ఏ విధంగా మమేకమవుతున్నారో తెలుపుతూ ఈ కథలను చిత్రించారు.

4.3.1. ఉభయ భాషా ప్రవీణ:

అమెరికాలోని వివిధ దేశస్థుల పిల్లలు తమదికాని ఇంగ్లీషు భాష నేర్చుకునే క్రమంలో పడేపాట్లను తెలుపుతూ నిడదవోలు మాలతి గారు రాసిన కథ ఇది. అమెరికా వెళ్ళిన ప్రతివాడికి ఇంగ్లీషు వచ్చి తీరాలి. కాని వారు మాత్రం ఏ భాష పట్ల పెద్దగా ఆదరణ చూపరు. మిగిలిన అధమస్థాయి దేశాలు పుంజీడు పుస్తకాలు కంఠస్తం చేసి, అవే వల్లె వేసుకుంటూ అజ్ఞాన తిమిరంలో ఉన్నారని వారికి తెలుస్తుంది. అంతేకాక "ఫీల్‌కి ఇంగ్లీషు నేర్పడం ఆవిడకొక పరీక్షగా తయారైంది. అందులో ఫెయిలైతే ఆవిడకి మహా అవమానం. అటువంటి పరాజయం ఆమెగారు భరించలేరు. ఆ కుర్రాడిని స్కూలయిపోయిం తర్వాత కూర్చోబెట్టి రకరకాల పద్ధతులలో భాష నేర్పడానికి ప్రయత్నించింది. అలా ఆవిడ తనకొక ప్రత్యేకత ఇవ్వడం అతనికి బాగానే ఉంది. ఆవిడతో కాలక్షేపం చేయడానికి ఆ పిల్లాడికి అభ్యంతరం లేదు. కాని నోట మరో భాష పలకడం మాత్రం మహాసంకటంగా ఉంది రోజురోజుకి. ఏ రోజు చూసినా ఫీల్ కళ్లలో బాధ కొట్టొచ్చినట్లు కనిపిస్తూ నన్ను కలవరపెడుతోంది"[25].

అక్కడి తల్లిదండ్రులు, ఇంగ్లీషు నేర్చుకోవడంవల్ల కలిగే లాభాలు, నేర్చుకోకపోతే వచ్చే కష్టాలు, నష్టాలు వివరిస్తారక్కడి పిల్లలకు. ఆ దేశ సంస్కృతి, ఆచారాలు, పండుగలు, దేవతలు, పిండివంటల్ని, అక్కడి జాతీయ నాయకుల్ని వాళ్ళ మెదళ్ళలోకి ఎక్కిస్తారు. వారి స్వేచ్ఛను హరిస్తూ ఇళ్ళలోను ఇంగ్లీషు మాట్లాడాలని ఆంక్ష పెడితే వారి గతేంకాను? ఎక్కడో అమెరికాలోనే కాదు ఇండియాలోను బడిలో, ఇంటిలో ఇది నిత్యకృత్యం అయిపోయింది. ఇక్కడి వాళ్లు తెలుగు పలికితే చీవాట్లు తినాలి. స్కూల్‌లో ఫైన్లు కట్టాలి. అమెరికా భాష, వేషధారణ యువతలో ఇక్కడ ఫ్యాషన్‌గా మారిపోయిందని అవన్ని మారాలని రచయిత ఈ కథ ద్వారా తెలిపారు.

4.3.2. చిరుదీపం:

"గంటి రామారావు 45 సంవత్సరాల క్రితం పాతికేళ్ళ వయసులో ఈ దేశం వచ్చాడు. భార్య వసంత నిజంగా అతని జీవితంలో వసంతం తీసుకొచ్చింది. నలభీమ పాకంతో పాటూ, సంగీతం, సాహిత్యం, తెలుగు సంస్కృతీ అన్నీ అతని జీవితంలో నింపింది. ఉదయాన తనకు నచ్చినట్టుగా జీడిపప్పు ఉప్మా, ఇడ్లీ, సాంబారు,

దోసెలు చేస్తూ ఉండేది. రోజు ఎందుకంత కష్టపడతావు?" అని తాను ఎంత వారించినా, కారం కారంగా, పుల్ల పుల్లగా ఉంటే తనకు నచ్చుతాయని ఉదయాన్నే వంట చేసి లంచ్ పేక్ చేసి ఇచ్చేది. రామారావుకి లేవగానే ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మిదో, బాలమురళిదో సంగీతం, సాయంత్రం ఘంటసాల, సుశీల సినిమా పాటల, శని ఆదివారాల్లో తెలుగు సినిమాలు, కచేరిలు, సాహితీ సదస్సులతో రామారావు జీవితం గడిచిపోయేది. కొడుకు ఆనంద్‌ని, కూతురు అరుణని కూడా చాలా పద్ధతిగా సంప్రదాయంతో పెంచేరు రామారావు, భార్య. పిల్లలిద్దరూ తల్లిదండ్రుల ఇష్టాలకు భిన్నంగా కాకుండా లక్షణంగా తల్లిదండ్రులు ఒప్పుకున్న ఆంధ్రాపిల్లల్నే పెళ్ళి చేసుకున్నారు. మంచి మంచి ఉద్యోగాల్లో సెటిలయ్యారు"[26]. అలాంటి రామారావు భార్య చనిపోతే ఆరోగ్యం చెడిపోయి నర్సింగ్ హోంలో నానా కష్టాలు పడుతున్న వృద్ధుడు జీవితంలోకి మనవడు చిరుదీపంలా వచ్చి, తాతయ్య ఈ రోజు మీ పుట్టిన రోజు కదా. అందుకని మీ కిష్టమైన పులిహోర, పెరుగు గారెలు లక్ష్మి ఆంటీచేత చేయించి పట్టు కొచ్చాను. తినండి తాతయ్య తరువాత మిమ్మల్ని గణేష్ టెంపుల్‌కి తీసుకెళ్తా వస్తారు కదా! అంటూ చేతిలోని కెరియర్ తెరిచి రామారావు ముందు ఉంచారు. తప్పకుండా వస్తా కిరణ్ అంటూ రుచికరమైన తిండితిని ఎన్నాళ్ళయిందో ఏమో తిండి ముఖం ఎరుగని వాడిలా ఆవురావురుమని తిన్నాడు రామారావు తాతయ్య నేను రెగ్యులర్‌గా మీ దగ్గరకు వస్తుంటే నాకు తెలుగు నేర్పిస్తారా? అని అడుగుతాడు మనవడు కిరణ్. అంత కంటే సంతోషమేముందని ఆనంద పడతాడు రామారావు.

4.3.3. అమ్మమ్మ చెప్పిన కథలు:

"నేను పుట్టి పెరిగింది అమెరికాలోనే అయినా గతంలో నేను ఇండియా విజిట్‌కి వచ్చింది మొత్తం నాలుగు సార్లకంటే ఎక్కువ లేకపోయినా.....మా అమ్మ పట్టుదలగా నాకు నేర్పిన తెలుగు, హిందీ, తమిళం నాకు బాగానే వంటబట్టాయి. అమ్మనేర్పిన భరత నాట్యపు అడుగులూ, కూచిపూడి అభినయం నాన్న నేర్పిన సంగీతం నా కెంతో ఆనందాన్నిచ్చాయి. ఇవ్వన్నీ వున్నాయని నేనేదో ఆడపిల్లలా వుంటానను కోకండి అందమైన ఆరడగుల అబ్బాయిని"[27]. అమెరికాలో పుట్టిపెరిగిన పిల్లలకు తల్లిదండ్రులు మన సంస్కృతికి సంబంధించిన, భాషను, భరతనాట్యం, సంగీతం...మొదలైనవి నిర్మిస్తూ వారికి ఆటపాటల విషయంలోను శ్రద్ధ తీసుకుంటున్నారు. మాతృభూమిపై మమకారం కలిగిస్తున్నారని పై దానిని బట్టి మనకు తెలుస్తుంది.

4.3.4. వీడిన నీడలు:

దాంపత్య జీవితంలో ఇద్దరు వేరు వేరు సంస్కృతులకు అలవాటుపడ్డవారు. వివాహం జరిగాక ఒకరిని ఒకరు అర్థం చేసుకోవాలి, అపార్థం చేసుకోరాదని తల్లి కూతురికి చెప్పిన మాటల ద్వారా మారిన స్త్రీ ని గురించి తెలుపుతుంది ఈ కథ.

"తన ప్రవర్తనకు పశ్చాత్తాపంతో సిగ్గుతో కుమిలిపోయాడు "ఎంత అమానుషంగా అవివేకంగా ప్రవర్తించాడు? తన చదువు, విజ్ఞానం ఏ మారుమూలలకు పోయి దాక్కున్నాయి? అమెరికాలో పెరిగిన పిల్ల తన అభిరుచులకు, అభిప్రాయాలకు భిన్నంగా ఉంటుందనే విషయం తెలిసే తనీ పెళ్ళి చేసుకుని ఇప్పుడీ అనుమానాలేమిటీ? దేశ కాల పరిస్థితులను బట్టి మనుష్యుల వేషభాషలు మారితే తప్పేముంది? అయినా తన ఇష్టాలు సామరస్యంగా సాధించుకోవాలి గాని వందన అన్నట్లు దౌర్జన్యంగానా?"[28] తను మారతారు. అలాగే తన భార్య కూడా అతని ఇష్టానికి అనుగుణంగా వేషధారణ కూడా మార్చుకుంటుంది. "లేత గులాబీరంగు చీర మీద నీలం రంగు జాకెట్టు, చందమామలా వెలిగే ముఖం మీద దోసగింజ ఆకారంలో ఎర్రటి బొట్టూ రెండు చేతులకూ గాజులు, మెళ్ళో ముత్యాల దండ! ఆమెను చూస్తూనే అతనిలోని అనురాగం పెల్లుబికింది"[29] అంటూ భర్తకు తగినవిధంగా. మన కట్టుబొట్టును ఇష్టపడిన భర్తకు మన సంప్రదాయంలో కట్టుబొట్టు విషయం అతనికి సంతృప్తిని కలుగజేస్తుంది. అలాగే అమెరికా వెళ్ళి అక్కడ స్థిరపడినవారు. మన కట్టుబొట్టును విడిచిపెట్టి అక్కడ దుస్తులు ధరించడం కొంతమంది మనుషులకు నచ్చకపోవడం వల్ల మన సంస్కృతిని కాపాడాలనే ప్రయత్నం జరుగుతుంది. అందుకే కొందరు మన సంస్కృతి పట్ల ఆసక్తిని చూపిస్తున్నారు. వేషధారణ మారితే తప్పులేదు అని కూడా ఈ కథలో తెలిపారు.

4.3.5. వేపచెట్టు:

"ఏమండోయ్ ఎంతసేపు చూడాలండీ మీ వేపపూత? అన్న నిర్మల గొంతువిని ఈ లోకంలోకి వచ్చాడు. పెళ్లి రోజు పట్టుచీర కట్టి తన తల్లి నగలు అన్నీ ధరించి పదహారణాల తెలుగు తనంలా కొట్టొచ్చినట్టు కనబడుతోంది నిర్మల. అమెరికాలో ఇంత భారీ అలంకరణతో నిర్మలని ఎప్పుడూ చూడలేదు శ్రీధర్. అంతెందుకు పెళ్లి అయిన తర్వాత ఇదే ప్రథమం. తన తల్లి నగలను శ్రీధర్ ఎన్నిసార్లు బతిమాలాడినా కూడా పెట్టుకోలేదు నిర్మల. అటువంటిది ఈ రోజు చెప్పకుండానే అలకరించుకున్నది"[30] అని శ్రీధర్ తన భార్య ధరించిన నగలను గురించి నిర్మల పూజ చేసిన విధానాన్ని గురించి, స్వయంగా తన అమ్మ నగలు ధరించి శ్రీధర్ అమ్మలాగానే వేపపచ్చడి చేసిన విధానాన్ని వివరించారు ఈ కథలో. పై విధంగా వేపపువ్వుతో ఉగాది పచ్చడి చేసుకొని ఆనందంగా ఉన్నారు. మన భారతీయులు తమ ఆచారాలనుగాని, సంప్రదాయాలనుగాని మరిచిపోకుండా అమెరికాలో జీవిస్తున్నారని తెలిపారు. అంతేకాక అలంకరణలోను, వేషభాషలోను, మన తెలుగుదనాన్ని మరచిపోకుండా కాపాడుతున్నారని నిరూపించడానికి రాసిన కథగా చెప్పవచ్చు.

4.4. కులం:

కులం అనే పదానికి రంగు అని అర్థం. రంగు, విభేదాల కారణం చేతనే భారతదేశంలోనే కాక అభివృద్ధి చెందిన అమెరికాలో కూడా కులవ్యవస్థ ఉంది. ఈ కులవిభేదాలే సాంఘిక విభేదాలకు కారణాలయ్యాయి. వృత్తుల ఆధారంగా పూర్వకాలంలో కులాలు ఏర్పడ్డాయి. కులం అనగా వివాహం లేదా వంశానుక్రమంతో అనుసంధానం పొందిన సమూహం. కులమనేది తరతరాలుగా వస్తున్న భావన. నిమ్నకులాల వారి కన్నా అధికులమనే ఉన్నత కులాల వారి భావనలు కుల వివక్షతకు, కులతత్వానికి ప్రతీకలు, అణచివేత సంస్కృతికి కులవ్యవస్థ ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రస్తుత కాలంలో సమాజంలో బ్రతకడానికి అన్ని కులాలవారు, అన్ని రకాల వృత్తులు చేస్తున్నారు. దీనివల్ల కుల ప్రాధాన్యత రోజు రోజుకు పెరుగుపోతుంది. మానవులంతా సమానం అనే భావన ఏ దేశం వెళ్ళినా, ఏ రాష్ట్రం వెళ్ళినా ఈ కులమనే జాఢ్యం మాసిపోవడం లేదు. ఈ కులవ్యవస్థను ఎవ్వరూ రూపుమాపడం లేదు. భారతదేశంలోనే కాక విదేశాలలో నివసిస్తున్న మన భారతీయులు కూడా కుల సంఘాలు పెడుతున్నారు. ఆ సంఘాలవారే విడివిడిగా పండుగలు జరపుకుంటున్నారు. ఇలాంటి కలవ్యవస్థ మారాలని కథలు రాశారు. అంతేకాక మన కులంవాడినే వివాహం చేసుకోవాలనే పాతతరం తల్లిదండ్రులకు గుణపాఠంగా వేరే కులస్థులను వివాహం చేసుకోమని అమెరికా తెలుగు కథల్లో మన ప్రవాసాంధ్ర రచయితలు తెలియజేశారు.

4.4.1. తెమినచా - నమీతెచా:

భారతీయుల రక్తంలో కులమనే కుళ్ళు ఎప్పుడూ కలిసి ఉంటుంది. దేశం కాని దేశం వెళ్ళినా, స్వర్గమే వెళ్ళినా, నరకమే వెళ్ళినా, వారు ఈ కుళ్ళును కడుక్కోరు. సరికదా! అక్కడ కూడా కుల సంఘాలు పెట్టి కలుషితం చేస్తారు. ఈ విషయాన్నీ ప్రతీకాత్మక ధోరణిలో తెమీనచా – తెలుపుమీద నలుపు చారల గాడిదని, నమీతెచా – నలుపుమీద తెలుపు చారల గాడిదని చెప్పారు రచయిత. అమెరికాలోని తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాల మాటున కుల సంఘాల్ని ఎలా పెట్టుకున్నారో, పండుగల్నీ ఆ సంఘాల వారే విడివిడిగా ఎలా చేసుకుంటారో రచయిత వ్యంగ్యంగా చెప్పినా, ఆ వ్యంగ్యం వెనుక ఎంత బాధ ఇమిడి వుందో అర్థం చేసుకోవచ్చు. “మనం ఏ అడవిలో ఉన్నా మన భావాలు ఒకటే. మనలో తరతరాలుగా జీర్ణించుకుపోయిన భావాలు మారవు. మారకూడదు”[31] కానీ అక్కడ పెరుగుతున్న ఆంధ్రాయువత మాత్రం ఇవన్నీ పురాతన భావాలని కొట్టి పారేసి అందరూ కలిసిపోయి తిరుగుతుండడం నవీన భావాలు తెచ్చిపెట్టిన పుణ్యమే ఈ జ్ఞానం అనుకోవాలి. సంస్కృతి అంటే సాధించిన ప్రగతికి సంకేతంగా ఉండాలి కాని, పతనం దిశగా సాగకూడదు. ఐకమత్యాలు కులంతోనో,

మతంతోనో రావు. మానవత్వపు పరిమళాలు అనుగ్రహించినప్పుడే నిజమైన ఐకమత్యం వర్ధిల్లి నిజమైన సాంస్కృతిక వారసులుగా మిగులుతామని రచయిత ఈ కథలో తెలిపారు.

4.4.2. సంఘర్షణ:

తల్లిదండ్రులు తమపిల్లలు ఎలాంటి వాడ్ని ప్రేమించినా అంగీకరించడానికి సిద్ధపడరు. ఎందుకంటే ఆంధ్రాఅమ్మాయి మన పద్ధతులన్ని వదిలేసి ఏ అమెరికా అబ్బాయిని పెళ్ళి చేసుకుంటుందోనని భయపడతారు. ఒకవేళ ఆ అమ్మాయి హిందువుని మనకు నచ్చిన మనశాస్త్రాన్ని పాటించే వాడ్ని చేసుకుంటున్న కులమతాలు, వయస్సు ఎంతోనని భయపడతారు. కానీ ఇలాంటి సంశయాలను జయించి క్రిష్టియన్‌ను పెళ్ళి చేసుకోవాలనుకుంటుంది. అలాగే గీత రెండో పెళ్ళివాడైన తనకంటే 14 ఏళ్ళ వయసులో పెద్దవాడైన క్రిష్టిన్‌ను పెళ్ళిచేసుకుంటుంది. ఈ పెళ్ళికి వారిద్దరి మనస్తత్వం ఒకటే అయినా ఆలోచనా విధానాలు ప్రాతిపదికగా ఉన్నాయి. "గీత క్రిష్టిన్‌ల పెళ్ళి జరిగిపోయింది. పెళ్ళికి వచ్చిన చాలామందికి ఆ పెళ్ళిలో చాలా వెలితి కనిపించింది. పెద్ద అందం, డబ్బు, పలుకుబడి లేవు...రెండోపెళ్ళివాడు....వయసులో పెద్దవాడు. ఎంత తెలివి తక్కువ పని చేస్తుందీ ఈ పిల్ల అనుకున్నారు చాలామంది. కాని అతన్ని చూడగానే, గీత అతనంటే ఎందుకు ఇష్టపడిందో అర్థమైంది. శ్రీలక్ష్మికి అర్థమవుతుంది. వారి మనస్తత్వాలు, ఆలోచనా విధానాలు ఒకటి. దాంపత్య జీవితం సాఫీగా సాగిపోవాలంటే కావలసిన పరికరాలు వాళ్ళిద్దరి దగ్గరా ఉన్నాయి"[32]. అందువల్లనే జాతి, కుల, మత భేదాలకంటే మనసులు కలవటం, ఆలోచనా విధానాలు ఒకటవడం ముఖ్యమని చక్కగా చర్చించింది ఈ కథ.

4.4.3. ద్వైతం:

రెండు భిన్న మనస్తత్వాల మధ్య కులాంతరాల గురించి తెలుపుతూ భావనగారు రాసిన కథ ఇది.

హిందూ సమాజంలోని రామకృష్ణ మఠంలోని సేవాభావమే మోహన్ జీవితానికి ఆదర్శం. కులాలు ఒక జంటను ఏ విధంగా విడదీయగలవో ఇందులో మనం గమనించవచ్చు. అలాగే నేటి యువతలో భారతదేశం పట్ల ఉన్న ఆగ్రహం, అమెరికా వైపు దారి చూపుతున్న అవకాశాలు రవి పాత్ర ద్వారా విశదమవుతుంది. అమెరికాలో చదువు, సంస్కారాలకు విలువనిస్తారు. భారతదేశంలో ప్రతిభ, శ్రమలకు గుర్తింపులేదు. కాని కొంతమంది యువత భావాలు వేరేలా ఉన్నాయి. "ఈ దేశం మనది. ఈనాడు మన సంఘం ఇంత దుస్థితిలో ఉండడానికి కారణం మనమందరమూనూ. ఈ పరిస్థితిని చక్కదిద్దే బాధ్యత ఏ ఒక్కరిదో కాదు, మనందరిదీ. ఒక మహాత్మాగాంధీ తన సత్యాగ్రహంతో ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాలేదు. ఆయన ఎన్నుకున్న బాటలోని ఔన్నత్యాన్ని గ్రహించి, కోట్లాదిమంది ఆయన వెంట నడిచారు కాబట్టే, మనమీనాడు స్వేచ్ఛావాయువులు

పిలుస్తున్నాం. మార్పు అనేది ఏ ఒక్క రోజో ఏ ఒక్క వ్యక్తి వలనో రాదు రవి, మన దేశంలో కోట్లాది మంది తినడానికి గంజికూడా లేక అలమటిస్తుంటే, మనకి చీమకుట్టినట్లైనా బాధ ఉందా? నువ్వు ఎన్నుకున్న మార్గం ఈ ప్రశ్నల నుండి పారిపోవడమే. ఈ పని నేను చేయలేను"[33] అని తెలుపుతూనే భారతదేశం నుండి వెళ్ళిపోవడమే సమస్యలకు సమాధానం అనుకునే రవిలాంటి యువత ఈ రోజు భారతదేశం నిండా ఉన్నారు. వారి ఆగ్రహం కూడా ధర్మాగ్రహమే. కాని వారి చర్యలు తప్పు. కుల, మత దురహంకారాలు పెరిగిపోతున్నాయే కాని తగ్గడం లేదు. కాని మార్పు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తే యువతలో దేశభక్తి మెండుగా ఉండాలని మోహన్ పాత్ర ద్వారా నిరూపించారు ఈ కథలో రచయిత.

4.4.4. కిష్కిందలో రజతోత్సవం:

"అవసరమైన చర్చలలో పడి, ఒక జాతిపై మరొకజాతి వాళ్ళు చెడుమాటలు పలుకుతూ మనలో ఉన్న ఐకమత్యానికి ద్రోహం చేసుకుంటున్నాం. జాతి విభేదాలు మనం తెచ్చిపెట్టుకున్నవి. ఆ అభిప్రాయాలన్ని మన మనస్సుల్లో పెరిగి ధృఢంగా నాటుకోనివ్వడం మనతప్పు. మనలో ఎవరూ ఎవరికీ తీసిపోరు. సంబరాలు చేసుకుంటూ ముచ్చటలు అనుభవిస్తూ రజతోత్సవం జరుపుకోవలసిన వాళ్ళం ఇలా అంతఃకలహాలతో మునిగిపోవటం మంచిది కాదు"[34]. జాతివిభేదాలు కొని తెచ్చుకొని మనలో మనం వెనుకబడుతున్నాం, కనుక మనం మారాలి. ఒకరిపై ఒకరు నిందలు వేసుకొని స్వార్థ బుద్ధితో మసులుతున్నాం. ఈ పద్ధతి మంచిదికాదు. కులాల వారిగా, మతాల వారిగా, సంఘాలుగా ఏర్పడి జాతిపరంగా మన మనస్సుల్లో లేనిపోనివి పెంచుకొని విడిపోతున్నాం. అలాంటి పనులుమాని ఐకమత్యంతో మెలగాలని తెలిపారు రచయిత.

4.4.5. సంధ్యావందనం:

"హిందూ ఇజమ్, క్రిస్టియానిటీ, ఇస్లామ్ అనేవి మానవులు ఏర్పరచిన సరిహద్దులు, మనుష్యులంతా ఒకటే, అన్ని మతాలు బోధించేది ఒకటే అని వాదిస్తున్నది. కాదని నేను అనలేదు అయినా జీవితం గాలిపటం లాంటిది. దాన్ని తాడు లేకుండా విసిరేస్తే ఎక్కడికో వెళ్ళి, ఏ కొండల మీదనో, చెట్లమీదనో ఇరుక్కుంటుంది. అందుకని తాడుకడితే ఆకాశంలో ఎగిరినప్పుడు చూసి ఆనందించవచ్చు. మరలా నెమ్మదిగా నేల మీదకు తీసుకురావచ్చు. అది ఎగిరే విధానాన్ని ఒక క్రమ శిక్షణలో పెట్టచ్చు. అందుకని కులమతాలు మనుష్యుల్ని ఒక మార్గంలో వుంచటానికి కానీ, ఒకళ్ళనొకళ్ళు ద్వేషించుకోవడానికి కాదని"[35] తన బాధను వెలుబుచ్చారు రచయిత. మతాలు, కులాలు మనం ఏర్పర్చుకున్నాం, వాటి గురించి మనం కుమ్ముకుంటూ మండిపోతున్నాం, సరిహద్దులు ఏర్పర్చుకుంటున్నాం, మతాలన్ని బోధించేవి మనష్యులంతా ఒక్కటేనని. మంచి నడవడికతో, మంచి మార్గంలో

నడవాలని చెబుతున్నాయి. కాని మనం మాత్రం మార్పు చెందకుండా అలాగే మతం మత్తులో ఒకరినొకరు ద్వేషించుకుంటున్నాం. అలా కాకుండా ప్రతి ఒక్కరిలోను మార్పురావాలని కులాంతర వివాహాలు జరగాలని తండ్రికి కూతురు ఈ కథ ద్వారా తెలియజెప్పింది.

4.5. మతం:

మతం అనే పదానికి అభిప్రాయం అని అర్థం. సామాన్యార్థంలో మతం అంటే దైవంతో ముడిపెట్టబడిన సిద్ధాంతం అని అర్థం. దీన్ని పూర్వకాలంలో ధర్మమని వ్యవహరించేవారు. అప్పటి మత గ్రంథాలలో చోటుచేసుకున్న ఆచారాలు, సంప్రదాయాలు ఆనాటికి ఒకరకంగా సహేతుకమైనవే. భారతదేశంలోనే ఒక మతానికి చెందిన రెండు విభిన్నశక్తుల మధ్య సంఘర్షణలు. మానవుడు సాంఘిక వ్యవస్థకు మొట్టమొదటగా అడ్డుకట్ట వేసింది మతమే. మానవుడు అజ్ఞానదశలో ఉన్నంతకాలం మతం అతడికి సిద్ధాంతాల్ని ఏర్పరుస్తుంది. సంఘం మారినకొద్ది మతం మతనియమాలు కూడా మారుతూనే ఉంటాయి. అందుచేత సమాజం – సంఘం నాగరికత ఏ విధంగా ఉన్నదో కొలబద్ధగా నిరూపించేదే మతం. మతం అంటే దేవుడని సహజంగా భావించవచ్చు. ప్రపంచంలో ఉన్న అన్ని మతాలకు మూలం దేవుడే.

మతమన్నది జ్ఞాన సంబంధం. భగవజ్ఞాన సంబంధం. మానవుని విశ్వాసంపై ఏర్పడేది మతం. అందులో ఆరాధన, విగ్రహారాధన, యజ్ఞం, ధ్యానం, అనుగ్రహం, పాపపుణ్యాలు, స్వర్గం, సృష్టినరకాలు మొదలగునవి ఉన్నాయి. ఈ మతం ఒకోదేశంలో ఒకోరీతిలో ఉంటుంది. మతానికి మానవుల నడతకు కర్తవ్యానికి సన్నిహిత సంబంధం కలదు. ధర్మం నీతి శాస్త్రాదులను పఠించవలసి ఉంటుంది. మత మనగానే ఇష్టమైనవని కూడా చెప్పవచ్చు. న్యాయం, పుణ్యకర్మ శిష్టాచారం అనేవి ధర్మానికి అర్థాలు. భక్తి ద్వారా మతం సిద్ధిస్తుంది. ఈ మతం అనాదికాలం నుండి నేటివరకు అధిక ప్రాధాన్యం పొందుతూవచ్చింది. ప్రతి విషయంలోను మతం అత్యధిక ప్రాధాన్యం పొందడం గమనార్హం.

4.5.1. తూర్పు పడమర:

"తనూ కూడా ఆ అగ్రజాతివాడే అవటంవల్ల, ఆ పెద్దలు చెప్పినదాంట్లో తప్పేమీ కనబడలేదు, ఆ కులాభిమానాన్ని అమెరికాకు వచ్చాక కూడా, చాల జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నా భారతదేశంలో అగ్రజాతికి చెందిన తను ఈ అమెరికా దేశంలో ఈ తెల్లజాతి అహంకారుల దృష్టిలో అంటరాని వాడయ్యాడు. తనూ, తన భార్య, తన కూతురూ ముగ్గురూ అంటరానివాళ్ళే. రాజు తల తిరిగిపోయింది. అగ్రకులాహంకారానికి తలవంచిన తన అన్న గోపి, తల్లిదండ్రులనెదిరించి తన జాతికి చెందని గీతను పెళ్ళిచేసుకుంటున్న జఫ్. వర్ణవ్యవస్థకు

ఆహుతి అయిపోయిన మాలపిల్ల, తన వ్యక్తిత్వాన్ని చూపిస్తూ జీవితంలో తను కోరుకుంటున్న వ్యక్తిని పొందబోతున్న తన కూతురు గీత"[36]. ఏమిటి అమెరికాలో – మనలో వుండి, తెల్లవాళ్ళల్లో లేని ఈ అంటరానితనం. ఇండియాలో– మనలోలేని, హరిజనులలో వున్న ఆ అంటరానితనం అని ప్రశ్నించారు రచయిత ఈ కథలో. మతాల ప్రాతిపదికంగా మన సంఘంలో కట్టుబాట్ల ప్రసక్తి చాలా ఎక్కువగా ఉంది. మనదేశంలో ఒక అగ్రకులంవాడు, తక్కువ కులం వారితో వియ్యం పొందడు. అలాంటి అగ్రకులంవారే అమెరికా వెళ్ళితే ఆదేశంలో వారికి వీరు అంటరాని వారౌతారు. చిన్నచేప పెద్దచేపకు లోకువ అనే సామెత సరిగ్గా సరిపోతుంది ఈ కథకు.

4.5.2. గీతానుభవం:

అమెరికాలోని వృద్ధాశ్రమాల్లో పెనవేసుకున్న అనుబంధాలను తెలుపుతూ గవరసాని సత్యనారాయణ రాసిన కథ ఇది. అనుబంధాలు భారతదేశంలో జనం మధ్య ఉన్నట్టు మరే దేశంలోను ఉండవు. చావు శరీరానికే గానీ, ఆత్మకు ఉండవని మహా భారతంలోని భగవద్గీత సందేశాన్ని ఇందులో నొక్కి చెప్పడమే కాదు, అందుకు దృష్టాంతంగా రామాయణంలోని వశిష్ఠుడు, రాముడికి బోధించిన జ్ఞానం వాసిష్ఠంలోని లీలోపాఖ్యానం ద్వారా చెప్పబడింది. ఆత్మ నిత్యం అనేది అమెరికా వంటి దేశాల్లో వారి మత గ్రంథాలను బట్టి, వారి విశ్వాసాలను బట్టి వారు తిరస్కరిస్తారు. కాని భారతదేశం కర్మభూమి, వేదభూమి, నీలవేణి భావాలు హిందూ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రాముఖ్యతనిస్తూనే ఆధునిక భావాలు కలవిగా కనబడతాయి.

"నీలవేణి తను ప్రతి మంగళవారం వృద్ధులను చూడడం, కొందరికి రామాయణం డి.వి.డి లు ఆన్ చేసి చూపించడం, మరొకరికి మహాభారతం, ఇంకో ఆవిడకి హింది సినిమా, తరువాత ఒక తెలుగామెకు "నిన్ను నీవు తెలుసుకో" అనే కరుణ మహర్షి భాష్యం చదివి వివరించింది. ఆ రోజున ఆమె చివరగా చూడవలసిన వ్యక్తి ఒక అరవ తెలుగావిడ ఆమెకు అంతకు క్రిందటి వారం దేవరాగం అనే అరవ సినిమా లైబ్రరి నుండి తెచ్చి చూపించింది"[37]. వేర్వేరు దేశాల్లో కొన్ని ప్రత్యేక విషయాలు ఎలా ప్రతిబంధకంగా మారతాయో చెప్పే చక్కని కథ ఇది.

4.5.3. ఊర్మిళ రేఖ:

బంధాలకి విలువనిచ్చినవారు ఒక్కోసారి తెరమరుగవుతారని తెలుపుతూ సాయి బ్రహ్మానందం రాసిన కథ ఇది.

రామాయణం భారతీయుల పవిత్ర గ్రంథం. అందులో చర్చించని అంశాలు నిజజీవితంలో లేవనేది యథార్థం. అన్ని కోణాలనుండి మానవజీవితాన్ని అధ్యయనం చేసి వాల్మీకి మహర్షి రాసారా అన్నట్టుంటుంది.

తండ్రిమాట జవదాటక రాముడు అడవికి సాగడం పితృస్వామ్య విధానంలోని విలువలను తెలుపుతుంది. అలాగే అన్నా, వదినలకు రక్షణగా ఉండాలని లక్ష్మణుడు వెళ్ళడం, భారతీయ బంధాల్లో సోదర ప్రేమ ద్వారా నిరూపితమవుతుంది. మరి ఊర్మిళ మాటేమిటి? "ఊర్మిళ నువ్వు అరణ్యవాసానికి నాలో నా పనికి ఆటంకమే! ఎందువలన అంటావా–భర్తగా నేను నీ రక్షణ భారం నిర్వహించాలి. నీ అవసరాలను కనిపెడుతూ నీతో సమయం వెచ్చించాలి. అలా చేస్తే నేను మా అన్నగారిని విడిచి గడపాలి. నాకున్న సమయమంతా మా అన్నగారి సేవకే వినియోగించాలన్నదే నా లక్ష్యం, నువ్వు వస్తే నా కర్తవ్యాన్ని నిర్వహించలేను"[38] అని అంటాడు.

నిజానికి ఊర్మిళకే కాదు సీత కూడా పాతివ్రత్యం నిరూపించుకోవడానికి అగ్నిపరీక్షకు గురి అయ్యింది. జీవితమంతా కష్టాలతోనే గడిపింది. స్త్రీలకు జరుగుతున్న ఇలాంటి అవమానాలు కోకొల్లలు. కానీ వారికి వచ్చే గుర్తింపు రేఖమాత్రమైనా ఉండదు. ఈ విషయాన్ని వర్తమాన అంశమైనా నిర్మలపాత్రలో మనం చూడొచ్చు. అప్పుడైనా, ఇప్పుడైనా భార్యలకు ఇచ్చే స్థానం అధమమేనని నిర్మళ పాత్ర ద్వారా నిరూపితమైంది.

4.6. పండుగలు:

ఒక జాతీయతకు పండుగలు ప్రతీకలు. అందుకే ఏ పండుగ, పబ్బంలేని దేశంగాని, రాష్ట్రంగాని, జాతిగాని, మతంగాని లేదంటే అతిశయోక్తికాదు. పండుగ శబ్దంనుండి పండుగు. దానినుంచి పండగశబ్దం ఉత్పత్తియై ఉంటుందని పండితాభిప్రాయం. దీని అర్థం ఫలించుట అంటే కోరికలు ఫలించిన వేళ, శుభవేళ, ఉత్సవవేళ అని చెప్పుకోవచ్చు. ఆనాడు జరుపుకొనే విందు వేడుకలకు, పబ్బం అనేవారు. ఈ దృష్టితో తొలి మానవుడు చీకటి నుండి వెలుతురులో కాలుపెట్టిన శుభవేళ అతనికి పండుగవేళ. ఒక్కొక్క సందర్భంలో ఆయా సంఘ జీవులకు విజయం చేకూరినప్పుడో, భయాందోళనలు తొలగినప్పుడో, ప్రగతిపదం కనిపించినప్పుడో పరవశించి ఆనందంగా వేసినగెంతులనుండి వేడుకలు, ఉత్సవాలు ఉద్భవించాయి.

పండుగలు మతాన్నిబట్టే ఉంటాయి. మన ఆచార వ్యవహారాల్లో పండుగలకు అధిక ప్రాధాన్యత ఉంది. కొన్ని పండుగలు అన్ని మతాలవారు జరుపుకుంటారు. అయితే అమెరికా తెలుగు కథల్లో అక్కడక్కడ పండగల కోసం ప్రస్తావించారు. అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రులు పండుగలను జరపుకునే విధానం, అలాగే జరుపుకోలేని పరిస్థితులు కూడా మనకు ఈ కథల్లో కనిపిస్తాయి. హిందువులు వినాయక చవితి, సంక్రాంతి, ఉగాది, శ్రీరామనవమి, దసరా, దీపావళి మొదలైన పండుగలు జరుపుకుంటారు. క్రిష్టియన్లు క్రిస్‌మస్, గుడ్‌ఫ్రైడే పండుగలు జరుపుకుంటారు. ఇలా ప్రాంతాలను బట్టి, మతాన్నిబట్టి, కులాన్నిబట్టి కూడా పండుగలు జరుపుకుంటారు.

4.6.1. పండగ:

అమెరికాలో జరుగుతున్న హిందూ పండుగలను గురించి తెలుపుతూ నోరి రాధిక రాసిన కథ ఇది. ఆంధ్రుల్లో ఎప్పుడూ సమిష్ఠితత్వం, ఐకమత్యం మృగ్యం. కాని గుజరాతిలో ఐకమత్యం, సంస్కృతి పట్ల ప్రేమ ఎక్కువ. పైగా మన తెలుగుజాతివారు వేసే అడ్డు పుల్లల గూర్చి వేరే చెప్పాలా? ఈ అంశాలన్నీ ఇందులో స్పృశించారు.

"గుజరాతీ పిల్లలు ఎక్కువగా మన ఇండియన్ ఫంక్షన్స్‌కి రాననకుండా రావడానికీ, మన ఇండియన్ డ్రెస్సులు వేసుకుని మన నగలు పెట్టుకుని మన ఫంక్షన్స్‌లో పాల్గొనడానికి, ఆసక్తి చూపించడానికి ఇదే కారణం అంటుంది ఆదిదేవి. దసరాలలో వాళ్ళ గర్బాడెన్స్‌లు, హెూళీ, దీపావళి లాంటి పండుగలకి వాళ్ళు చేసే ప్రత్యేక వినోద కార్యక్రమాలు పిల్లల్ని బాగా ఆకర్షించి వాటిల్లో వాళ్ళని పాల్గొనటానికి బాగా మోటివేట్ చేస్తాయి. ఈ కారణాల వలన వాళ్ళ కమ్యూనిటీ జనంతో తరుచుగా కలుస్తూ ఉండటం వలన గుజరాతీ వాళ్ళు మన కల్చర్‌ని మర్చిపోయే అవకాశం చాలా తక్కువని, భవిష్యత్తులో ఇంకొంచెం ముందుకెళ్ళి కొంచెం ఎక్కువ ముందు చూపుతో ఆలోచిస్తే వారి పిల్లలు మన ఇండియన్ పరిధిని దాటి అమెరికన్స్‌తో పెళ్ళిలాంటి విషయాలు ఆలోచించే అవకాశాలు చాలా తక్కువని ఆదిదేవి గాఢంగా నమ్ముతుంది"[39]. అమెరికా వెళ్ళిన తెలుగు వారు పండుగల విషయంలో పడే తపన గూర్చి సరే కాని ఇండియాలో పండుగల్ని ఒక సెలవు దినంగా భావించడం మాత్రం చేదువార్త ఏదైనా దూరమైతేనే విలువ తెలుస్తుందని, పండుగలు జాతి సంస్కృతిని ప్రతిబింబిస్తాయని, జీవన విధానానికి అవే ఆధార హేతువులవుతాయని ఈ కథలో చర్చించారు.

4.6.2. సిరిచుక్క:

"వినాయక చవితి పండగ వచ్చినప్పుడు, దసరా టైములో ఇంకా ఎవరికైనా అక్షరాభ్యాసం జరిగినా బోలెడంత ఆనందంగా ఉండేది. వినాయక చవితి ముందు రోజే పలకలన్నీ మా పంతులుగారి దగ్గర వదలేసి, మర్నాడు వాయన ఇచ్చి ఆయన అందంగా పద్యాలతో అలంకరించిన పలకలు తెచ్చుకొని శ్రద్ధగా పూజచేసుకునేవాళ్ళం. పల్లెటూరు అవడం వల్ల దసరా వచ్చిందంటే అందరిళ్ళకు వెళ్ళేవాళ్ళం. ఇంటింటికి వెళ్ళి పద్యాలు సరిగ్గా చెప్తేగాని పప్పుబెల్లాలు రావు కనుక ఈ దసరా పద్యాలు క్షుణ్ణంగా అందరికి రావడంకోసం అసలు పద్యాల్ని కొన్ని రోజులు పక్కన పెట్టించేవారు. ఎవరైనా అక్షరాభ్యాసం కోసం మా పంతులుగార్ని పిలిస్తే పిల్లందర్నీ వెంట తీసుకెళ్ళేవారు. ముందురోజే ఎనౌన్స్ చేసేవారు. రేపు మనకి పార్టీవుంది. అందరు మంచి బట్టలు వేసుకురండని అక్కడ వాళ్ళిచ్చే కొత్తబలపం చూసుకొని బోలేడంత మురిసిపోయేవాళ్ళం. దేముడిని

ఉత్సవాలు జరుగుతున్న టైములో ఒకరోజు అందర్ని దేవాలయాలకు తీసుకెళ్లేవారు. ప్రతిరోజు సాయంకాలం బడివదిలేసి ముందు ఒక కథ చెప్పేవారు"[40]. పండుగ వాతావరణాన్ని పల్లెటూరి జీవనాన్ని ఇక్కడ విద్యాభ్యాసాన్ని కళ్ళకు కట్టినట్లు చెప్పారు ఈ కథలో.

4.6.3. జీవన వాహిని:

"ఈ దేశంలో పండగలా జరిపే హాలిడేస్‌లో థేంక్స్‌గివింగ్ హాలిడే ఒకటి. ఈ సెలవు దినాలలో ప్రజలు స్నేహితులు, బంధువులతో కలిసి గడుపుతారు సంతోషంగా ఈ హాలిడే తర్వాత షాపులన్నింటిలో సేల్స్ ఉంటాయి. దగ్గరలో రాబోయే క్రిస్‌మస్ సందర్భంగా బహుమతులు కొనడంకోసం చాల గంటలు ఈ షాపింగ్‌లోనే గడుపుతారు క్రిస్‌మస్ అలంకరణతో, దీపాలతో చాలా బాగుంటుంది. ప్రతి ఏడూ ఈ క్రిస్‌మస్ దీపాల అందాలను చూసి ఆనందిండం కోసమే ప్రత్యేకంగా ఒకరాత్రి రైడ్‌కని వెళ్ళి చూసి వచ్చేవాళ్ళం"[41]. అమెరికాలో క్రిస్‌మస్ పార్టీ ఎంత బాగా జరుగుతుందో అక్కడ దీపాల అందాలను, క్రిస్‌మస్ పండుగ విశేషాలను,అలంకరణను గురించి ఈ కథలో వివరించారు.

4.6.4. పసి వయసులు - పసిడి మనసులు:

"వేపచెట్టు గాలి ఆరోగ్యకరం అంటూ చాలామంది వేసేవారు. ఏడాది కొకసారి వచ్చే ఉగాది ముందు రోజు ఆ చెట్లకు ఎంత గిరాకీయో! ఎంతోమంది పిల్లలు వేపపూవ్వుకోసం వచ్చేవారు, ఆ పూత సీజన్లో చెట్టుకింద శుభ్రం చేసి, పాత దుప్పట్లను పరచి వేపపూతను సేకరించి జాగ్రత్తగా ఎండబెట్టి దాచేది మా అమ్మమ్మ"[42] అంటూ చిన్నతనంలో వేపపువ్వును ఎలా ఉపయోగించుకొనేవారో తెలుపుతూనే, వేపచెట్టు ఉపయోగం కోసం తెలిపి, చిన్ననాటి జ్ఞాపకాలను మనకు తెలియజేసారు ఈ కథలో.

4.6.5. వినాయక వ్రతకల్పము:

"షికాగోలో డెవాన్ స్ట్రీట్‌లో అందరం మన రకం బట్టలు కొనుక్కొని వేసుకొని పూజచేసుకొన్నాం. పొద్దున్నే లేచి ప్రసాదం కూడా ముగ్గురూ కలిసి చేసుకున్నామండి వేస్ అయితే పంచ కూడా కట్టుకున్నాడు. ఏదో మీరు నా చిన్నతనంలో చేయించినంత బాగా కాదనుకోండి గాని ఓ మాదిరిగా మేమూ ఇక్కడ వినాయక చవితి పండుగ బాగానే చేసుకుంటాం మళ్ళీ అప్పుడు అక్షింతలు వేసుకొని చంద్రున్ని చూస్తాం"[43]. దూరమయ్యాకే దేని విలువైనా తెలుస్తుంది. దగ్గరగావున్నప్పుడు దేని విలువయినా గుర్తించరు. కాని అమెరికాలో మన తెలుగువారు తమ పిల్లలకి హరిదాసు శ్రీరామకృష్ణుల వేశాలు వేయించి పండుగలు బాగా జరుపుకుంటున్నారు. అమెరికాలో

ఉన్న ఇండియా వాళ్ళు ఆనందంతో పండగలు చేసుకుంటున్నారు. కానీ మన భారతీయులు మాత్రం పండగ వాతావరణాన్ని రానురాను నిరాదరణకు గిరిచేస్తున్నారని తెలియజేస్తుంది ఈ కథ.

4.6.6. ఏ తిరుగనను:

"ఉగాది పచ్చడి చేయడానికి ఉపక్రమించింది. ఇక షడ్రుచుల సమ్మేళనం తీపి–కారం–ఉప్పు–పులుపు–వగరు–చేదు–మిగతారుచులు అన్నీ ఇక్కడ సంపాదించ గల్గినా మరి వేపపూప్వు అందుకే ప్రత్యేకించి ఉగాది అవసరార్థం ఇండియా నుండి వచ్చేటప్పుడే వేపపూలు ఎండబెట్టి తెచ్చుకుంది తనతో. అదే ఇండియాలో అయితే ఈ ఖర్మ ఉండేదికాదు కదా! ఆ ఆలోచన రాగానే మనసు కృంగిపోయింది కవితకి"[44]. ఉగాది పచ్చడి గురించి, అందులో రుచుల గురించి తెలుపుతూనే ఇండియాలోలా అమెరికాలో వేపపువ్వు దొరకక ఉగాది పచ్చడి చెయ్యడానికి మన ప్రవాసాంధ్రులు పడుతున్న అవస్థలను తెలుపుతూ ఈ కథ రాశారు.

4.6.7. భోగి పిడక:

"సంక్రాంతి హడావుడి ఊరులో బాగా కనపడుతోంది. పండగకి అందరూ కొత్త బట్టలు కొనుక్కోవడం, ఇళ్ళని ముత్యంలా కడుక్కోవడం, ముంగిళ్ళలో ముగ్గులు, ఇళ్ళలో చుట్టాలు పెళ్ళి వాతావరణం తలపిస్తోంది. మహాసందడిగా ఉంది ఊళ్ళో అందరూ అప్పుడే భోగి దండలు కూడా తయారు చేసేసుకున్నారు. ఇక మేము కూడా త్వరపడాలని నిర్ణయించుకున్నాం. ఆవుపేడ వెతికి పట్టుకుని, పిడకల తయారీకి నడుం కట్టాం. పేడని ముట్టుకోవడం, దాని వాసన కొంచెం చికాకుగా అనిపించినా, భోగి మంట సరదా ముందు అవిపెద్దలెక్కలోకి రాలేదు"[45] అంటూ సంక్రాంతి పండగ వాతావరణాన్ని ఈ రచయిత మన కళ్ళముందు చూపించారు. పల్లెటూరులో ఉన్న ఆవుపెడతో భోగి పిడకలు వేయడం గురించి, భోగి మంటలో వేసే వాసాల గురించి తెలుపుతూనే, రకరకాల పిడకలను గురించి తెలిపారు. అంతేకాక సంక్రాంతి రోజు తలస్నానం చేసి, కొత్తబట్టలు కట్టుకొని వాకిలిని, ఇళ్ళను ఎంత బాగా అలంకరించుకుంటారో ఈ కథ ద్వారా తెలిపారు.

4.7. కళలు:

కళలు మానవ జీవితంలో అంత్యంత ప్రధానమైనవి. ఇవి మానవ హృదయానికి ఆహ్లాదం కలిగించి, వారికి మానసికమైన ఆనందం కలిగించి మనసును స్వచ్ఛంగా అద్దంవలె నిలుపుతుంటాయి. అంతేకాక మనిషిలోని సృజనాత్మకతను వెలుగులోకి తెస్తాయి. మనిషి మానసిక వికాసానికి ఈ కళలు ఎంతోగానో తోడ్పడతాయి. లలిత కళలల్లో సాహిత్యం, సంగీతం, శిల్పం, చిత్రలేఖనం, నాట్యం అనే కళలు ఉన్నాయి. అమెరికా తెలుగు కథల్లో అమెరికా రచయితలు కొన్ని కళలను ప్రస్తావించారు.

4.7.1. దాంపత్యానికి అనుబంధం:

ఎన్నాళ్ళు పడుతుంది, పెన్సిలుతో గీస్తారా, రంగు పెన్సిళ్లు వాడతారా, లేకపోతే బ్రష్‌తో వేస్తారా రంగులు కలిపి ...అనేక రకాల ప్రశ్నలు కురిపించేసింది చిన్నపిల్లలా. ఆనకట్టలు దాటి పొరళి ప్రవహించే వరదల గోదావరిలా సాగిపోయే ఆ ఉత్సాహాన్ని ఆపి నిలబెట్టి, నా పెయింటింగు పద్ధతి తెలియజెప్పటానికి కొంతసేపు పట్టింది. నేను ఏదో సరదాగా నా సంతృప్తి కోసం పెయింట్ చేసుకునే మాములు మనిషిని గర్వంగా నేను చిత్రకారుణ్నే అని చెప్పుకోగలిగినంత ఆర్టిష్టునికాను. నీ శేఖర్ ప్రోత్సాహం వల్లగాని నేనసలు ఎక్జిబిషన్‌లో పెట్ట గలిగినట్టే చిత్రాలేమి పెయింట్ చెయ్యలేదు. లెట్మి ఎక్స్ ప్లెయిన్ టు యూ హౌ ఐ దు ఎ పెయింటింగ్. నేను పెయింట్ చెయ్యదలుచుకున్న వస్తువుని ముందు కలర్‌స్లయిడ్స్‌లో ఫొటోగ్రాఫ్‌చేస్తాను. ఆ స్లయిడ్స్ నేను తీరికగా కూర్చుని ముందు స్టడీ చేస్తాను. నాకు నచ్చిన యాంగిల్సులోని కొన్ని సెలక్టు చేసుకున్నాక, అవి ప్రొజెక్ట్ కేన్వాస్ మీద అవుట్‌లైన్ గీసి దాని పైన రంగులు వేయటం ప్రారంభిస్తాను. ప్రోర్ట్రెయిట్లు కూడా అలాగే పెయింట్ చేస్తాను. అని వివరంగా నా పెయింటింగ్ పద్ధతి ఆమెకి ఎక్స్ ప్లెయిన్ చేశాను”[46] అని కళాసమితిలో పని చేస్తున్న వ్యక్తితో సుహాసిని పెయింటింగ్ గురించి పూర్తిగా అడిగి తెలుసుకుంటుంది. ఆమె చిత్రకారుడు వేసిన బొమ్మలను ఇష్టపడిన విధానం కనిపిస్తుంది. కళలు ఏ దేశంలోనైనా ప్రముఖస్థానం కలిగి ఉన్నాయి. రంగురంగుల పెయింటింగ్‌లు వేసి తన కళలను బయటపెట్టిన విధానం ఈ కథలో ఉంది.

4.7.2. యాదృచ్ఛికం:

ఊహలతో గీసిన చిత్రం, ఒక మనిషి రూపంలో కనిపిస్తే ఏమి జరిగింది అనేది ఈ కథలో తెలిపారు. రెండు దేశాలకు సంబంధించి రాసిన కథ ఇది. రఘు ఇండియాలో పుట్టి పెరిగిన సంపూర్ణను అనుకోకుండా పెళ్ళిలో చూచి ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకొని. తర్వాత అమెరికా తీసుకువెళ్ళిపోతాడు రఘు. ఇద్దరు అమెరికాలో చిత్రలేఖన ప్రదర్శనకు వెళ్తారు. ఇద్దరు అక్కడ చూచిన చిత్రలేఖనం, రఘు భార్య ఒకేలా ఉండడం వల్ల అక్కడ అందరు ఆశ్చర్యానికి గురవుతారు. రఘుభార్య సంపూర్ణఫోటోలు అక్కడ చూసినవారందరు తీసుకుంటారు. అది చూసి రఘు, అతని భార్య సంపూర్ణ వెళ్ళి ఆ చిత్రలేఖనాన్ని చూస్తారు. దానితో రఘుకు, సంపూర్ణకు ఆశ్చర్యం కలుగుతుంది. ఆ తర్వాత చిత్రపటం గీచిన రాబర్ట్ అక్కడకు వెళతాడు. కాని వారికి సంపూర్ణ కనిపించదు. విల్సన్ దగ్గర కొందరు ఆ విషయం తెలియజేస్తారు. చివరకు విల్సన్, ఆమె ఉండే ప్రదేశం తెలుసుకొని వాళ్ళ ఇంటికి వెళ్ళి, ఆమెను చూసి ఆశ్చర్యానికిలోనై ఆ చిత్రపటాన్ని వారికిస్తాడు. ఇచ్చి అసంభవాలను సంభవం చేయడం ఒక రచయిత చేతిలోనే వుందనుకున్నాను, నేచర్ చేతిలో కూడ ఉందని ఇప్పుడు తెలిసివచ్చిందని

అనుకుంటాడు. తను ఆరాధించి, ప్రేమించిన ఆ అందాన్ని ఆదమరిచి, సభ్యతా సంస్కారాలన్ని దూరంగా నెట్టి తపనగా చూస్తాడు రాబర్ట్. చివరకు, అసంతృప్తిగా ఆమెవంక చూచి బయటకు వెళ్ళిపోతాడు. రాబర్ట్ తన మనసులోని భావాలకు శాశ్వతంగా తలుపులు మూస్తూ! తన మనసులాగానే పొగలు గమ్మి ఆకాశం వంక చూచి బలంగా నిట్టూర్చుతాడు కథ ముగుస్తుంది.

ఎన్ని దేశాలు దాటివెళ్ళినా మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారని చెప్తారు. అలాగే ఈ కథలో అనుకోని సందర్భంలో యాదృచ్ఛికంగా జరిగిన దృశ్యం మనకు కళ్ళకు కట్టినట్టు చూపించారు రచయిత.

4.7.3. వెలుతురు:

"మా సంస్కృతిలో ముఖ్యమైన భాగాలు శాస్త్రీయ సంగీతం, మా నృత్యం ఇవి మా పిల్లలు నేర్చుకోవాలని మా పట్టుదల. మా ఇంటికి దగ్గరే ఒక వయొలిన్ నేర్పించే అతనున్నాడు. అతని దగ్గర నేర్చుకున్నాడు కిరణ్. ఇక డాన్స్ అంటారా, దేవాలయం దగ్గరే డాన్స్ క్లాసులు మొదలుపెట్టాం. మీకు చెప్పానో లేదో, మా అమ్మాయి, శిల్ప, కిరణ్ కంటే రెండేళ్ళు చిన్నది. ఇప్పుడు సెలవులకి ఇండియా వెళ్ళింది. శిల్ప దేవాలయంలోనే డాన్స్ నేర్చుకోవడం మొదలుపెట్టింది. ఇప్పుడు ఒక టీచర్ దగ్గర ప్రైవేటుగా నేర్చుకుంటుంది"[47]. అమెరికాలో నివసిస్తున్న పిల్లల తల్లిదండ్రులు, వాళ్ళ పిల్లలకు సంగీతం, నృత్యం, డాన్స్ మొదలైన క్లాసులు చెప్పించి, మన సంస్కృతి అమెరికాలో కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాక తల్లిదండ్రులు సెలవులకు ఇండియా పంపి మన కళలను నేర్పించాలని అమెరికా నుంచి భారతదేశానికి వాళ్ళ పిల్లలను పంపిస్తున్నారని తెలిపారు రచయిత.

4.7.4. నగరంలో నాలుగు పావు గంటలు:

"సన్నాయి మేళం, దేవ దుంధుభులు వంటి తియ్యని వాయిద్యాలు వినిపించసాగాయి. కనులు విచ్చుకున్నాయి. చూపులు కూడా కనిపిస్తున్నాయి. దూరంగా ఒక ఊరేగింపులా జనం కలిసి వస్తున్నారు. ఎటుచూసిన అందం ఉంది. ముందుగా ఆ గుంపులో వాద్యగాళ్ళు వారి వెనుక మహిష వాహనం మీద సుందరాకారకంతో తేజో మానంగా వెలిగిపోతున్న ఒక మహానుభావుడు వస్తున్నారు"[48]. పైన తెలిపిన దానిని బట్టి వాయిద్యాలు, దేవ దుంధుభులను గురించి, దాని మాధుర్యాన్ని గురించి చక్కగా వివరించారు రచయిత ఈ కథలో.

4.7.5. జీవస్వరాలు:

"నా ఈ మతాన్ని జీవన విధానాన్ని వదలి వేయవలసి వచ్చినా వదలవలసిందేనా బాబా" అవును నాయనా! అది నీ ధర్మం. ఆధర్మాన్ని మించిన మతం మరేమిలేదు. ఫకీర్ మహ్మద్ గౌజ్ మదన్ పాండేను తీసుకొని,

గ్వాలియర్ తిరిగి వెళ్ళాడు. మదన్ పాండే ఇప్పుడు మహమ్మదీయుడు. అక్బర్ ఆస్థానంలో సంగీత విద్వాంసుడు నవరత్నాలలో ఒకడుగా భాసిల్లుతున్నాడు-అక్కడే అతను తాన్‌సేన్‌గా మారాడు. గాయక్ శిఖామణి! మీరు సృజించిన రాగరాణుల స్వరావళులు చిరకాలం నిలిచిపోతాయి అని మెచ్చుకునేవారు. పాదుషా కొంతకాలం తరువాత తాన్‌సేన్‌కు తిరిగి శివపురి వెళ్ళాలనిపించింది. శివపురిలో రాగిణి ఇంకా అలాగే విరహిణియైన రాధగా, శ్యామసుందరుని కోసం గానం చేస్తోంది. గోధూళి వేళాయే, గోపాలురింకనూ రాడాయనే ఆమె గొంతులో కోటి వేల తుమ్మెదల మధుర ఝంకారాలు వినిపిస్తున్నాయి"[49]. కళను నమ్ముకున్న వారు దానినే ఆరాధిస్తూ మరొక కళాకారుల్ని బతికించడం కోసం తానే ఆత్మత్యాగం చేసుకున్న సంగీత విద్వాంసురాలి కథ ఇది. నాదమే జీవంగా, రాగమే ప్రాణంగా భావించేవారున్నారని తెలియజేస్తుంది ఈ కథ.

4.7.6. మేలిముసుగు:

"ఒక ఇసుక దిబ్బపై కొన్ని తెల్లటి రాళ్ళు వెన్నెల్లో మసకమసగ్గా కనబడగానే అటువేపు నడిచాను. దగ్గరకు వెళ్ళి చూడగానే పాలరాతితో మలిచిన చక్కటి శిల్పాలు కనబడ్డాయి. యుగాల తరబడి అక్కడ పారవేసి ఉన్నట్లు కొన్ని పూర్తిగా శిథిలమై పోయాయి మరికొన్ని ఇసుకలో కూరుకొని కొంత భాగాలు మాత్రమే బయటకు కనబడుతున్నాయ్. కాని వాటి అందం, లావణ్యం ఏ మాత్రం చెదిరిపోలేదు. అవన్నీ ఒకే స్త్రీ మూర్తి శిల్పాలని సులభంగా తెలిసిపోతుంది. కాని ముఖసౌందర్యం తెలియకుండా ఆ స్త్రీ మేలిముసుగు ధరించినట్లు చెక్కడం శిల్పం ప్రతి వంపులో, ప్రతి రేఖలో ముగ్ధమనోహర సౌందర్య దీపికలు వెల్లివిరుస్తున్నాయి. అంతటి సౌందర్యవతి వుంటుందా అనిపించింది. ఇంత చక్కటి శిల్పాల్ని చెక్కిన శిల్పి ఎవరు? ఇవి ఊహా శిల్పాలా? లేకపోతే నిజంగా ఇంత అందమైన స్త్రీ ఏ కాలంలోనైనా ఉందా? చక్కటి ఈ మూర్తుల్ని ఎందుకు ఇలా పడవేసి ఉంచారు? అని అనేక సందేహాలు కలిగాయి"[50]. శిల్పాలు ఇసుకలో కూరుకుపోయి ఎలా శిథిలమైపోయాయో తెలిపారు. ఎలాంటి శిల్పాలైన కళదగ్గిపోకుండా అలానే ఉంటాయని, ఆ శిల్పాలను చెక్కిన శిల్పకారుని గొప్పతనాన్ని వివరించారు.

4.8. ఆహారపు అలవాట్లు:

మనం తింటున్న తిండి, మనం ధరిస్తున్న వస్త్రాలు, వేషధారణ ఇవన్ని సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయి. కాలానుగుణంగా మారిపోతున్న ప్రవాసాంధ్రుల జీవనవిధానంలో మన సంస్కృతి, సంప్రదాయాలలో భాగమైన విదేశీ ఆహారపు అలవాట్లుకు అలవాటు పడినప్పటికి, మన ఆహార పదార్థాలపై మోజు తగ్గలేదు. ముఖ్యంగా మన ఆహారం, అలవాట్లు సంస్కృతిలో భాగంగానే మన దేశంలోని ఆహార పదార్థాలు, అలవాట్లలో మార్పులు వస్తున్నప్పటికి అమెరికా దేశంలో నివసిస్తున్న మన తెలుగువారు మన ఆహారాన్ని పదే పదే గుర్తించుకుంటున్న

విధానం మనకు కనిపిస్తుంది. మన పిండి వంటలు, గోంగూర పచ్చడి, కొబ్బరి పచ్చడి, ఆవకాయ పచ్చడి, బీన్స్‌కూర, సాంబారు, చేపలకూర, కార్జంకూర, చికెన్, ఉలవచారు, జిలేబి, మజ్జిగ, చేగోడీలు, వేపుడు వడియాలు, పప్పు, గుమ్మడికాయ కూర, గుత్తివంకాయ కూరను తలచుకుంటున్నప్పుడు అవి వారి చేతికి దొరికితే ఎంత ఆనందం పొందుతారో ఈ కథల ద్వారా తెలుస్తుంది. వాటి స్థానంలో వస్తున్న ఫాస్ట్‌ఫుడ్‌లు, నూడిల్స్, గోబి మంచురీయాలు, పిజ్జా, చాకోబార్, కేకులు, మెక్‌డొనాల్డ్స్, పిజ్జాహట్స్, డోమినోస్ పిజ్జా, వాంపీస్ లాంటివి దొరికే ప్రదేశంలో అడుగుపెట్టి మొత్తం మన ఆహారపు అలవాట్లు మారిపోయాయి. అటువంటి పరిస్థితులలో మన ఆహార పదార్థాలు దొరికితే కలిగే ఆనందం వేరని తెలుపుతూ అమెరికా తెలుగు కథా రచయితలు వివరించారు.

4.8.1. మెటామార్ఫసిస్:

"అమెరికా వెళ్ళిన రంగనాథంలో ఎన్ని మార్పులు వచ్చిన చివరికి రెండు విషయాల్లో రంగనాథం మారలేదు అని చెప్తూ, బజార్లో ఏం చెత్తొచ్చినా, రాత్రికి ఇంటికి రాంగానే ఇంత ఆవకాయ అన్నమో, గోంగూర అన్నెమో దబదబ తినేస్తాడు. ఎవళ్ళో చూస్తారేమో నన్నట్లు రెండోది ఇంకా ఇంగ్లీషు తెలుగులానే మాట్లాడుతాడు పుస్తకంలో పేరా గ్రాపుల్లా"[51] అంటూ అమెరికా వెళ్ళినా మన ప్రవాసాంధ్రులు మన దేశపు ఆహారం దొరకగానే చాలా ఇష్టంగాతింటారు. అంతేకాక ఎంత మార్పు అతనిలో వచ్చిన మన భాషగాని, మన ప్రాంతీయయాసగాని, మాటతీరుగాని మారవని తెలిపారు ఈ కథలో.

4.8.2. నిర్ణయం:

"నిజమే నేను ఇంట్లో అనుసరించే పద్ధతులన్నీ తెలుగు పద్ధతులే నేను కనీసం కోడిగుడ్డయినా తినలేను. సాంబారు, పులిహోర, ఆవకాయ, ఇడ్లీలు, దోశలు నా కిష్టమైన తిళ్ళు. బాల మురళి, ఘంటశాల, ఎస్. పి. సుశీల, లతామంగేష్కర్ నా కిష్టమైన గాయకులు. పాత తెలుగు సినిమాలంటే నా కెంత ఇష్టమో! ఒక ముక్కలో చెప్పాలంటే నేనా పదహారణాల తెలుగుపిల్లను కాను. కాని, పధ్నాలుగణాల తెలుగు తనమైనా ఉంది నాలో"[52] అమెరికాలో జీవిస్తూన్నా స్త్రీకి ఇక్కడ ఆహార పదార్థాలమీద, పాటలమీద, సినిమాలమీద ఎంత ఇష్టమో తెలిపారు. అంతేకాక అమెరికాలో ఉన్న తెలుగువారు మన ఆహార పదార్థాలను తలచుకున్న వైనం ఈ కథలో కనిపిస్తుంది.

4.8.3. సోషల్ సెక్యూరిటీ -సేక్రెడ్ కౌ:

"సంక్రాంతి పండగ ఆ రోజు, ఏం పిండి వంటలు చెయ్యమంటావ్? అల్లుడిని అడిగింది. శేఖర్ నోటినుండి ఇంకా ఏ మాటా రాకుండానే వనజా అందుకుంది. బొబ్బట్లు మీ అల్లుడికి ఇష్టం అమ్మా ఆ చేత్తోనే పెరుగు

గారెలు, పులిహోర, కూరలు, పులుసు చేసెయ్యి. ఈ మధ్య ఎవరినీ డిన్నరుకి పిలవలేదు. ఓ పది ఫామిలీస్ ఉంటాయి. ఫోన్ చేస్తాను"[53]. ఎంతో మంది మనదేశం విడిచి అమెరికా వెళ్ళి స్థిరపడినవారున్నారు. వారు వాళ్ళ తల్లిదండ్రులను పిలిపించుకొని, వారితో ఆంధ్రా వంటకాలను చేయించుకొని తింటున్నారు. కాని కనీసం వారికి కొంచెం కూడా వంటలో సహాయం చేయడం లేదు. పైగా ఇరుగు పొరుగువారిని పిలిచి వాళ్ళ గొప్పకోసం సొంత తల్లిదండ్రులని కూడా ఆలోచించకుండా వంటలు చేయించుకొని అందరికి పెడుతున్నారని రచయిత ఈ కథ ద్వారా తెలిపారు.

4.8.4. వెకేషన్:

"కాసేపట్లోనే సాంబారు, కొబ్బరి పచ్చడి, బీన్సుకూర ముగించి స్నానం కోసం దారితీసింది కాదంబరి. డైనింగ్ టేబుల్ దగ్గర సుధాకర్ కూర్చుని మళ్ళీ దొరకదేమో అన్నంత ఆత్రంతో సాంబారు అన్నం తింటున్నాడు. కాదంబరి కళ్లు నీటితో నిండాయి. ఏనాడో చదివిన ఓ చిన్న కథ జ్ఞప్తికి వచ్చింది"[54]. సుధాకర్ అన్న, వదిన వెకేషన్‌కు వాళ్ళతమ్ముడు ఇంటికి వెళితే వాళ్ళకు ఎదురుదెబ్బ తగులుతుంది. సుధాకర్ ఇండియా వ్యక్తిలా కాక అమెరికా వ్యక్తిలా ఉండాలని ప్రయత్నిస్తాడు. కాని చివరికి వంటింట్లో తన వదిన వండిన సాంబారు అన్నానికి ఆశపడతాడు. మన దేశ ఆహారపు అలవాట్లుగాని, మనదేశ వేషభాషలుగాని ఎంత నటించిన ఎప్పటికి మారవని తెలిపారు. ఎంత నటించిన చివరికి వేషభాషల విషయంలో దొరికిపోక తప్పదని తెలిపారు రచయిత ఈ కథలో.

4.8.5. ఉయ్యాల:

6.50 నిమిషాలకి రోట్లో మసాలా రుబ్బుతున్న చప్పుడు, వెల్లుల్లి పాయలు నూనెలో తాలింపు వేస్తున్న వాసన, ఏడు గంటలకి వార్తలు, ఏడూ పదిహేను నిముషాలకి దర్గాలోంచి అల్లా హెూ...అక్ బరల్లాహెూ అక్ బర్ ఏడున్నరకి భోజనాలు, అన్నాల్లోకి కార్జంకూర, చేపలకూర, చికెనోలేకపోతే ఏదో ఒక మాంసం ఆదివారం వండుతుంది. శనివారంనాడు తప్ప. ఉలవచారు రోజూ ఎలాగూ విదాయకమే. ఒక్కోరోజు ఎదురూగ స్వీట్స్ దుకాణం మీద రూపాయివి వేడివేడి జిలేబీ కట్టిస్తుంది. ఏడూ నలపై ఎనిమిదికి దబ్బాకు, కరేపాకు, పచ్చిమిర్చివేసిన మజ్జిగ తాగుతాడు. వెంటనే తునికవటాకులు,ఉప్పుచెక్కలు, సున్నంవేసి తాంబోలం ఇస్తుంది"[55]. అమెరికా వెళ్ళిన మన ఆంధ్రులు వారి అలవాట్లుగాని, అభిరుచులుగాని మరచి పోవడం లేదు. ప్రతి తినుబండారాన్ని గుర్తుకు చేసుకుంటున్నారు. అంతేకాకుండా తెలుగు భోజనాన్ని, తాంబోలాన్ని కూడా మర్చిపోకుండా తెలుగు వంటకాల గురించి తెలియజేశారు. సంపంగి పువ్వులు, పనసతొనలు, కొబ్బరి కాయలను గురించి కూడా ప్రస్తావించారు. పంచాంగాన్ని తెలిపే కేలండర్ ఉపయోగాన్ని కూడా మనకు తెలిపారు ఈ కథ ద్వారా రచయిత.

4.8.6. మనసొకచోట మనుగడ మరోచోట:

"మా ఆవిడ సుజీ, కాఫీ చాలా బాగా చేస్తుంది చూడు ఆ స్పెషల్ రుచి అని చిలిపిగా ఆమె కళ్ళలోకి చూసాక పక్క ఉన్న పళ్లెం మీదకి దృష్టి మరలించారు. అప్పుడు చేగోడిలని చూసి, సోమసుందరంగారు, ఓ హెూహెూ! చేగోడిలు! బాబూ నువ్వు తీసుకొచ్చేవా నా కోసం" అని అడిగి కాఫీ ఆ పక్కనపెట్టి ఒక చేగోడీని చేతితో పట్టుకున్నారు"[56] అమెరికా వెళ్ళి జీవితకాలమంతా అక్కడే స్థిరపడిపోయిన వృద్ధదంపతులు మనదేశ, ఆహార, విహారాలను, మధుర స్మృతులను గుర్తించుకుంటూ గడుపుతున్న వారికి ఇండియా నుంచి వచ్చినవారు చేగోడిలను అందిస్తే ఆ వృద్ధుడు ఎంత సంతోష పడ్డాడో ఈ కథలో తెలిపారు.

4.8.7. బుఫే భోజనాలు:

"గోంగూర పప్పేది, గుమ్మడికాయ కూరేది, పెరుగు పచ్చడేమైంది. పద్మా? ఈ ఎండిన రొట్టెముక్కలూ, దాల్ ముఖీనీలు, పాలక్ పన్నీర్లు వచ్చేసేయేంటీ? మనం wrong డయినింగ్ హాల్లో ఉన్నట్లున్నాం అంటున్న మా వారిని మోచేత్తో పొడిచి కాస్త మాట్లాడడం కట్టిపెట్టి తోచింది తీసుకు నడవండి"[57] అని పలికి "మహాప్రభో ఇంటికెళ్ళాక గుత్తివంకాయ కూర, మామిడికాయ పప్పు, పెరుగు పచ్చడిచేసి పెడతాగాని ఇంక గొడవపెట్టకండి"[58]. అంటూ భార్య భర్తను మందలిస్తుంది. మన ఇండియాలో ఎంతో ఖర్చుపెట్టి పెళ్ళిళ్ళలో భోజనాలు పెడతారు. కాని సంతృప్తిగా భోజనం చేయడం ఎవరికి కుదరదు. అలాగే మన భారతదేశంలో నివసిస్తున్నవారు అమెరికా సంప్రదాయాలకు అలవాటుపడి పాటిస్తున్నారు. ఆంధ్రమాత గోంగూర పచ్చడిని, గుమ్మడికాయ కూరను పెట్టడం మానేసి పాలక్ పన్నీర్లు, రొట్టేముక్కలూ పెడుతున్నారు. పైగా అమెరికా లాగే ఇండియాలో నిలబడి భోజనం చేయవలసి వస్తుంది. బుఫే భోజనాల పేరుచెప్పి భిక్షగాడిగా నిలబడి ఒక్కొక్క దాన్ని అడిగి వేయించుకొని తినవలసివస్తుంది. మన భారతీయ సంప్రదాయ భోజనాలైన గుత్తివంకాయ కూర, మామిడికాయ పప్పు, పెరుగు పచ్చడి ఎక్కడ కనిపించడం లేదని అమెరికానుంచి పెళ్ళికి వచ్చిన భార్యాభర్తలు ఇండియాలో వచ్చిన మార్పులకు ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారని తెలుస్తుంది ఈ కథ ద్వారా.

4.8.8. ఆనాడు -ఏనాడూ:

"ఒకరకంగా ఆలోచిస్తుంటే ఒక్కో జెనరేషన్‌కీ ఎంత తేడా వస్తోందా అనిపిస్తోంది. గిన్నెరొట్టెలు పోయి, మినప రొట్టెలు, ఇప్పుడు వాటి ప్లేస్‌లో పేస్ కేక్స్ వచ్చేశాయి. చిన్నప్పుడు నాన్నగారు కూర్చుని శ్రావ్యంగా శాస్త్రోక్తంగా వినాయక వ్రతకల్పం చదివితే, ఇప్పుడు ఈ వ్రతం (అదేనండీ ఇంటర్నెట్ వ్రతం)తో పని జరిపించేస్తున్నాం. టెస్ట్ మాచ్‌ల ప్లేస్‌లో వన్ డే ఇంటర్నేషనల్సూ, ఇప్పుడు వన్ డే ల ప్లేస్‌లో 20-20 మాచ్‌లు

వచ్చేశాయ్. కలరాలు పోయి, పోలియోలూ, వాటి బదులు ఐ పాడ్‌లూ ఇలా కాలం గడిచే కొద్దీ కొత్త వ్యవహారాలు, పద్ధతులు, శంకరాభరణం సినిమాలో దాసు చెప్పినట్లు ఇప్పుడంతా స్పీడ్ –రాకెట్లూ, జాకెట్లు, జెట్లేకాదు. ఆ లిస్టులో ఇంటర్నెట్లు కూడా చేర్చాలి. అసలింత స్పీడుగా ప్రపంచం మారిపోతుంటే ఇక మన పద్ధతులూ, సాంప్రదాయాలు, ఏం మిగులాయి? అనీ మీరడగవచ్చు'[59] కాని మన పద్ధతులు రాబోయే తరంవారు, ఈ తరంవారు కూడా చక్కగా పట్టు పరికిణి, జాకెట్టు, దువ్వినతల, తలలో పువ్వులు, కాళ్ళకి కాటుకా, నుదుటన బొట్టూ, ఒంటి మీద నగల్తో చక్కగా, పదహారేమిటీ, ఇరవై అణాల తెలుగు పిల్లలా నిలబడి ఉంది. రవి తన కూతురు సంజన వినాయక చవితికి బయలు దేరిన విధానాన్ని బట్టి ఇతర దేశంలో ఉండి మన సంస్కృతి, సాంప్రదాయాలు, కాపాడడానికి వారి పిల్లలు భవిష్యత్తులో ముందుకు వస్తారని తెలుపుతూ రాశారు ఈ కథ.

వేగం పెరుగుతున్న కాలానికి బ్రేకువెయ్యలేమేగానీ, మనకి వీలున్నంతలో అమరికా దేశంలో కూడా మన సంస్కృతి, సంప్రదాయాల్ని గుర్తుచేసుకుంటు, వినియోగించుకుంటు ఉండాలి. అలా ఉండే అవకాశం లేకపోలేదు. మన వ్యవహారాలు, పద్ధతులు మారినా కొన్ని కొన్ని విలువలు ఒక తరంనుంచి, మరోతరానికి మారవేమో అనుకుంటున్న సమయంలో పట్టు పరికిణి, జాకెట్టు, దువ్వినతల, తలలో పువ్వులు, కాళ్ళకి కాటుకా, నుదుటన బొట్టూ, ఒంటి మీద నగల్తో చక్కగా, పదహారేమిటీ, ఇరవై అణాల తెలుగు పిల్లలా నిలబడింది సంజన అనడంతో తరాలు మారినగాని, రాబోయోతరం ఖచ్చితంగా మన తెలుగు తనాన్ని, మన అలవాట్లను అనుసరిస్తారని తెలుపుతూ రాశారు ఈ కథ.

4.8.9. గోవింద! గోవింద! గోగూరా! గోహూవిందా!:

భిన్న దేశాల మధ్య, భిన్న ఆహారపు అలవాట్లను తెలియజేస్తూ చెరుకూరి రమాదేవి రాసిన కథ ఇది. గార్డెన్‌లో పెంచిన గోంగూరను మార్వానా (ఇది చాలా విలువలగల కాయగూరలు) అని భావించి ఆరడుగుల అమెరికన్ Investigation కు వచ్చి పరీక్షించి గోంగూరని తేల్చిన సందర్భంలో రాజు, అతని భార్య, నిర్మల ఊపిరిపీల్చుకుంటారు. అప్పటికి గార్డెన్ లో ఉన్న గోంగూరంతా పీకేసిన తర్వాత తెలుస్తుంది. ఎఫ్. డి. సి వాళ్ళు గోంగూర చూడటానికి మార్వానా లాగుంది కాని రెండు వేరు వేరని తేలుస్తారని రాయబడింది ఈ కథ.

అమెరికాలో ఆంధ్రమాతను పెంచిన పాపానికి అవమానాలు పాలైన ఒక కుటుంబ గాథే ఇది. అమెరికాకు వచ్చిన రాజు, నిర్మలలు తమ ఇంటి పెరటిలో రకరకాల కూరగాయ మొక్కలను పెంచుతుంటారు. పువ్వుల, పండ్ల చెట్లతో పాటుగానే గోంగూరను కూడ పెంచుతున్నారు. అనుకోకుండా ఒకనాడు ఎఫ్.డి.సి వారికి రాజు గారింట్లో అత్యంత ఖరీదైన మార్వానా అనే మొక్కలను పెంచుతున్నట్లుగా ఫిర్యాదు రావడంతో పరిశీలించడానికి

వారింటికి వస్తారు. రాజు గారింట్లోని చెట్లను పరిశీలించి వారికి అనుమానం వచ్చిన కొన్ని చెట్ల ఆకులను ఒక సంచిలో పెట్టుకొని పరిశోధనల నిమిత్తం ల్యాబ్‌కు తీసుకొని వెళ్తారు.

ఎఫ్.డి. సి వారు అంతగా అనుమానించి తీసుకెళ్ళింది గోంగూర ఆకులని, గోంగూర ఆకులు చూడటానికి మార్వానా లా ఉన్నాయనిపించడంతో ఈ అనుమానం వారిలో మొదలవుతుంది. ఎఫ్.డి. సి వారు తమ ఇంటికి వచ్చారనే సంగతి అక్కడి తెలుగు వారందరికీ తెలిస్తే తమ పరువు పోతుందనే ఆలోచనలు నిర్మలను స్థిమితంగా ఉండనీయవు. గోంగూరకు, మార్వానాకు తేడా ల్యాబ్ పరీక్షల్లో తేలిపోతుందనే నమ్మకం రాజు దంపతులకు ఉన్నప్పటికీ ఆ విత్తనాలు ఎక్కడ నుండి వచ్చాయి? లాంటి ప్రశ్నలు తలఎత్తుతాయేమోనని ఆందోళన చెందుతుంటారు. ఈ సంగతి తెలిసిన మరో తెలుగింటి గృహిణి ఈ బాధలు మనకెందుకని తన పెరట్లోని గోంగూరనంతా కోసేసి పచ్చడి చేసేస్తుంది. చివరకు రాజు దంపతులు నిర్ధోషులని పరీక్షల్లో తేలినప్పటికీ అనుమతి లేకుండా వేరే దేశం నుండి తెచ్చిన విత్తనాలతో మొలకెత్తాయి కావున ఆ మొక్కలను పీకేయాలని ఆజ్ఞను జారీ చేస్తారు. దీంతో లేనిపోని బాధలెందుకని పెరట్లో గోంగూర చెట్లన్నింటిని గోవింద చెప్పుకుంటూ పీకేసి గుట్టగా వేయగా నిర్మల అందులోని లేత ఆకులను పచ్చడి చేయడానికి తీసుకెళ్ళడంతో కథ ముగుస్తుంది.

భారతదేశంలోని కూరగాయలు మొక్కలను అమెరికాంధ్రులు తమ పెరట్లో పెంచుకోవడానికి ఎంతటి ఆసక్తిని కనబరుస్తున్నారో ఆ కథ తెలిపారు. ఖండాలు దాటిన తెలుగువారికి గోంగూర మీద జిహ్వా చాపల్యం చావడం లేదని ఈ కథ ద్వారా తెలుస్తుంది. అనుమతి లభించని విత్తనాలు నాటడాన్ని అమెరికా ప్రభుత్వం ఎంత పెద్ద తప్పుగా పరిగణిస్తుందో ఈ కథ చదివితే అర్థమవుతుంది.

4.9. విద్యా విధానం:

అమెరికాలో వైవిధ్యభరితంగా చదువు ఉంటుంది. ఇదొక చక్కటి విధానంగా కనిపిస్తుంది. చదువుపై వాళ్ళు తీసుకునే శ్రద్ధ శ్లాఘనియమని చెప్పవచ్చు. ఎలిమెంటరీ స్కూల్ అడ్మిషన్ మన పాతకాలం గవర్నమెంటు స్కూల్ పద్ధతిలో పిల్లలకు ఐదు సంవత్సరాలు నిండాక మాత్రమే జరగుతుంది. అక్కడ ఏ తరగతి వరకైన ప్రభుత్వ పాఠశాలలే ఉంటాయి. అంతా ఫ్రీ ఎడ్యుకేషన్. వీరికి ఈ చదువుల విషయంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు ఉండదు. అడ్మిషన్ స్కూల్లో జరగకుండా ప్రభుత్వ అధికారి దగ్గరకు వెళ్ళి వీరి వివరాలన్నీ ఇస్తే ఫలానా స్కూల్లో, ఫలానా సెక్షన్‌లో, ఫలానా డేట్‌కు వెళ్ళి చేరమని చెబుతారు. అమెరికాలో మన దేశంలోలా కాస్ట్లీ కార్పొరేట్ స్కూల్స్ ఉండవు. పిల్లలకు అమెరికాలో ఇచ్చినంత స్వేచ్ఛ మనదేశంలో మనం ఇవ్వడం లేదు. ప్రేమలు చూపడం వేరు. ప్రాముఖ్యం ఇవ్వడం వేరు. మనం చూపేది ప్రాముఖ్యం లేని ప్రేమ. కాని ప్రతిభను

పెంచే ప్రముఖ్యతే మేలుచేస్తుంది. ఒక విద్యార్థి చదువులో రాణించకపోతే, అమెరికాలో సెలవుల్లో వాళ్ళకి ఆ క్లాసు టీచర్ ప్రత్యేకంగా క్లాసులు చెప్పి ఆ పిల్లలను అందరి లెవెల్‌కు తీర్చిదిద్దుతారు. అంతేకాని వారిని పరీక్షలో తప్పించరు. అక్కడ చదివిన పిల్లలు ఇండియా స్కూల్స్‌లో చేర్చిన ససేమీరా చదవలేరు. ఏ విధంగా చూసినా అక్కడ విద్యావిధానం మన పూర్వకాలపు గురుకుల పాఠశాలల విద్యాభ్యాసం కనిపిస్తుంది. చిన్న పిల్లల చదువులను అమ్మడంకాని, కొనడంకాని ఉండదు. అందుకే అమెరికా పిల్లలకు విద్య స్వర్గధామం లాంటిది. కాని డిగ్రీలు, ఆ పై చదువులు చదవాలంటే నరకప్రాయమే అని చెప్పవచ్చు. ఇండియాలోలా పోటీపరీక్షలు ఉండవు. మనకు ఉన్నంత కాంఫిటేషన్ అక్కడ ఉండదు. ఇండియాలో చదవడం చాలా కష్టం. ఇక్కడ తెలివి తేటలలోను, శక్తి సామర్థ్యాలలోను పుష్కలంగా ఉండాలి. మనదేశంలో ఉద్యోగాల కోసం ఎంతో పడుగాపులు పడవలసి వస్తుంది. అంతేకాక పిల్లలను బట్టిపట్టించి చదివిస్తే ప్రయోజనం ఉండదు. వారికి పూర్తి స్వేచ్ఛలేకుండా తల్లిదండ్రులు చేస్తున్నారు. ఎక్కాలు, గుణింతాలు బట్టీ పట్టిస్తున్నారు. కాని అంకెకి, అంకెకి మధ్య సంబంధం తెలపడం లేదు. కనుక పిల్లలకు కనీస అవగాహన లేకుండా పోతుంది. ఈ కాలంలో రాను రాను విద్యావిధానం మారిపోతుంది. ఇలాంటి విద్యావిధానంలో మార్పులు రావాలని అమెరికా తెలుగు రచయితలు ఈ కథల ద్వారా తెలిపారు. అమెరికాలో విద్యావిధానానికి భారతదేశంలో విద్యావిధానానికి ఎంత తేడా ఉందో అమెరికా తెలుగు కథల్లో కింద కథల్లో చూడవచ్చు.

4.9.1. కాగల కార్యం గంధర్వులే తీర్చారు:

"ఒరేయ్! ఇండియాలో చదువులంటే నువ్వేం అనుకుంటున్నావో నాకు తెలీదు. అక్కడ స్టాండర్డ్ గురించి, కాంపిటీషన్ గురించి నీకేమీ తెలిసినట్లు లేదు. ఈ దేశంలో కాబట్టి నువ్వు చదివిన చదువుకి ఈ మాత్రం అన్నా ఉద్యోగం వచ్చింది. ఇండియాలో అయితే అతీ, గతీ కూడా వుండేది కాదు. అక్కడ చదువులు ఎంతకష్టమో, అక్కడి స్టూడెంట్స్ ఎంత బ్రిల్లియంట్‌గా వుంటారో, రాత్రింబవళ్ళు ఎంత కష్టపడి చదువుతారో నీకు కొంచెం కూడా ఐడియా వున్నట్టు లేదు. తెలివి తేటలు, శక్తి సామర్థ్యాలు వుండి కూడా అక్కడ ఎంతమంది యూనివర్సిటీలలో సీట్లకోసం, ఆ తర్వాత సరైన ఉద్యోగాల కోసం ఎలా పడిగాపులు పడుతున్నారో, అక్కడ కాంపిటీషన్ ఎంత తీవ్రంగా ఉంటుందో కూడా నీకు ఏ మాత్రం అంచనా వున్నట్లు లేదు. నిన్ను ఇండియాకి పంపి మా డబ్బుతో నీకు అడ్మిషన్ కొనగలమేమో కానీ డిగ్రీని కొనగలమా"[60] అంటూ ఇండియాలో ఎంత చదివిన ఉద్యోగం రావడం కష్టమని అమెరికాలో అతి సులభంగా ఉన్న విద్యావిధానం ఇండియాలో ఉండదని, ఇక్కడ ఉన్న కాపీటేషన్ అమెరికాలో ఉండదని, ఇండియా చదువులలో డిగ్రీ సంపాదించడం కష్టమని తెలిపారు.

4.9.2. జీవితచక్రం:

"ఏమి చదువులో ప్రొద్దున లేచింది మొదలు, చదువు తప్ప మరేమి లేదు. ముందు స్కూలు తరువాత ట్యుటోరియల్ క్లాసులు, తరువాత ఇంటికి వచ్చి home work, అటు తరువాత రెండేళ్ళలో రాబోయే entrance పరీక్షకి చదువు, శని, ఆదివారాల్లో Special Coaching ఇలా చదువు తప్ప బయట ప్రపంచం, లోకజ్ఞానం తెలియదు కాదా!" అంటూ పిల్లలపై జాలి పడుతుంది పద్మావతి. అలాగే అమెరికా విద్యావిధానం గురించి కూడా చెప్పబడింది. అన్నింటి కంటే ఆవిడిని ఆశ్చర్య పరిచిన విషయం మనవల దినచర్య, ఆ చలిలో ప్రొద్దున్నే బస్సుకి School కి పోవడం. ఆ తరువాత మధ్యాహ్నం మూడు నుంచి రాత్రి ఏడుదాక Tennis బాలో, కరాటే! అదేదో లెక్కల క్లాసు అంటూ రాత్రి ఏడు వరకు ఎక్కడికో అక్కడికి పరుగులు, ఉరుకులు. శని, ఆదివారాల్లో ఖాళీ ఉంటే, కర్నాటక సంగీతం, శాస్త్రీయ నృత్యం, తెలుగు పాటలతో సరిపోతుంది. వచ్చిన నెల్లాల్లో పది నిమిషాల పాటు మనవలతో గడిపినట్టే లేదు. ఆమె ముందే మతుందా అంది కూడా! దానికి జ్యోతి నీకు తెలియదమ్మా! ఇక్కడ ఇండియాలోలా కాదు! చదువు ఒక్కటే చాలదు. అన్నిటిలోను వుండాలి. ఈ మధ్య "మను" లెక్కల్లో వెనకబడుతున్నాడు. SAT లో మంచి Score రాకపోతే వాడికి future లేదు. అసలు మాది Cutting edge society అంది. మరి ఆ శని ఆదివారాల...వాటికి SAT కి సంబంధం లేదుగా! అంది పద్మావతి. భలే దానివమ్మా! కాస్త మన సంస్కృతి తెలియక పోతే ఎలా! అంది జ్యోతి"[61]. ఈ కాలంలో పిల్లలకు స్వేచ్ఛ లేకుండా పోతుంది. ఎప్పుడు చూసిన ఆ పరిక్షలు, ఈ పరిక్షలంటూ పిల్లలను అటు అమెరికాలోను. ఇటు ఇండియాలోను సుఖంగా ఉండనివ్వడం లేదు. ఈ కాలంలో రాను రాను విద్యావిధానం మారిపోతుంది. అమెరికాలోను భారతదేశంలోను మన భారతీయ కుటుంబాలలో పెరిగే పిల్లలు విద్యావిధానంలో తల్లిదండ్రులు బలవంతపెడుతున్న విషయాన్ని కళ్ళకు కట్టినట్టు తెలిపారు.

4.9.3. పెట్టెబయట:

"మీరు మాటలకి స్పెలింగులు నేర్పించారుగాని, ఆ మాటలకి అర్థాలేమిటో మీ అబ్బాయికి నేర్పించలేదు. అర్థాలు తెలీని పదాలు నేర్చుకొని ఏమిటి ప్రయోజనం? అలాగే ఎక్కాలు బట్టీ పట్టించారుగానీ, గుణింతంలో ఒక అంకెకీ రెండో అంకెకీ పరస్పర సంబంధ మేమిటో మీరు నేర్పించలేదు. కాబట్టి మీ అబ్బాయి ఎక్కాలు వల్లించగలదే తప్ప గుణింతం గురించి అవగాహనేం లేదు"[62] అని టీచరు అనూప్ తల్లిదండ్రులకు వివరిస్తుంది. అయినా ఆ పిల్లవాడి తండ్రి వినకుండా అవి అన్ని ఇంట్లో నేర్చుకోవచ్చునని ఎదురు సమాధానం చెప్తాడు అనూప్ తండ్రి. దానితో ఆమెకు కోపమొచ్చి "మిస్టర్ రవీ! మీ అబ్బాయి చేత మీరు ఎక్కాలూ, స్పెల్లింగులూ

వల్లెవేయించినా, అతని మానసిక పెరుగుదల మాత్రం అయిదేళ్ళ కుర్రాడిదిలాగే ఉంది. కాబట్టి తన వయసు పిల్లలతో కలిసి మెలిసి చదువుకోవడమే అతని భవిష్యత్తుకూ, మానసిక వికాసానికీ మంచిది. కిండర్ గార్డెన్‌లోనే చేర్పించండి"[63] అని మీటింగుని ముగిస్తుంది టీచర్. పిల్లలకు వాళ్ళ తల్లిదండ్రులు నర్సరీ రైమ్స్ బట్టీ పట్టించడం, ఎక్కాలు వల్లే వేయించడం వల్ల లాభం లేదు. స్పెల్లింగులూ, వల్లె వేయించినా స్పెల్లింగులకు అర్థాలు తెలియకుండా పోతున్నారు. ఎక్కాలు బట్టీ పట్టింటారుగానీ గుణింతాలకు ఒక అంకెకు మరో అంకెకు పరస్పర సంబంధమేమిటో నేర్పించడం లేదని ఈ కథ ద్వారా తెలిపారు.

పాద సూచికలు

1. సంస్కృతి అంటే ఏమిటి – డాక్టర్ కె. విల్సన్ డాక్టర్ కె. పద్మావతి, 1992, పుట –5,
2. సంస్కృతి– సంప్రదాయాలు, వ్యాసం – ఆంధ్రప్రదేశ్ పత్రిక – యశోదారెడ్డి, 1994, పుట 29
3. సంస్కృతి – సంప్రదాయాలు వ్యాసం – ఆంధ్రప్రదేశ్ పత్రిక – యశోదారెడ్డి, 1994, పుట 29
4. సంస్కృతి – సంప్రదాయాలు, వ్యాసం – ఆంధ్రప్రదేశ్ పత్రిక – యశోదారెడ్డి. పి, 1994, పుట 30
5. మాతృభాష సంస్కృతి – జనసాహితీ ప్రచురణ, 1999, పుట – 8
6. అమెరికా తెలుగు కథానిక – 1వ సం, పుట – 26
7. అమెరికా తెలుగు కథానిక – 1వ సం, పుట – 26,
8. అమెరికా తెలుగు కథానిక – 3వ సం, పుట – 77
9. అమెరికా తెలుగు కథానిక – 9వ, సం, పుట –162
10. అమెరికా తెలుగు కథానిక – 10వ సం, పుట – 118
11. అమెరికా తెలుగు కథానిక – 7వ సం, పుట – 20
12. అమెరికా తెలుగు కథానిక – 11వ సం, పుట – 83
13. అమెరికా తెలుగు కథానిక – 9వ సం, పుట – 95
14. అమెరికా తెలుగు కథానిక – 7వ సం, పుట –180
15. అమెరికా తెలుగు కథానిక – 1వ, సం, పుట – 23
16. అమెరికా తెలుగు కథానిక – 1వ, సం, పుట – 48,
17. అమెరికా తెలుగు కథానిక – 1వ, సం, పుట – 82
18. అమెరికా తెలుగు కథానిక – 4వ, సం, పుట – 39
19. అమెరికా తెలుగు కథానిక – 5వ, సం, పుట – 45
20. అమెరికా తెలుగు కథానిక – 5వ, సం, పుట – 45
21. అమెరికా తెలుగు కథానిక – 7వ, సం, పుట – 39
22. అమెరికా తెలుగు కథానిక– 10వ, సం, పుట – 238
23. అమెరికా తెలుగు కథానిక– 7వ, సం, పుట – 35
24. అమెరికా తెలుగు కథానిక – 4వ సం, పుట – 51
25. అమెరికా తెలుగు కథానిక – 9వ సం, పుట – 84

26. అమెరికా తెలుగు కథానిక – 6వ సం, పుట – 95

27. అమెరికా తెలుగు కథానిక – 7వ, సం, పుట – 27

28. అమెరికా తెలుగు కథానిక – 2వ ,సం, పుట – 33

29. అమెరికా తెలుగు కథానిక – 2వ, సం, పుట – 33

30. అమెరికా తెలుగు కథానిక – 10వ, సం, పుట – 322

31. అమెరికా తెలుగు కథానిక – 4వ, సం, పుట – 14

32. అమెరికా తెలుగు కథానిక – 4వ, సం, పుట – 95

33. అమెరికా తెలుగు కథానిక – 4వ, సం, పుట –113

34. అమెరికా తెలుగు కథానిక – 7వ, సం, పుట – 74

35. అమెరికా తెలుగు కథానిక – 7వ,సం, పుట – 74

36. అమెరికా తెలుగు కథానిక – 5వ సం, పుట – 94

37. అమెరికా తెలుగు కథానిక – 9వ సం, పుట – 50

38. అమెరికా తెలుగు కథానిక – 9వ సం, పుట – 23

39. అమెరికా తెలుగు కథానిక – 9వ సం, పుట –130

40. అమెరికా తెలుగు కథానిక – 3వ సం, పుట – 99

41. అమెరికా తెలుగు కథానిక – 4వ, సం, పుట – 58

42. అమెరికా తెలుగు కథానిక – 10వ, సం, పుట – 29

43. అమెరికా తెలుగు కథానిక – 10వ సం, పుట – 122

44. అమెరికా తెలుగు కథానిక – 10వ సం, పుట – 123

45. అమెరికా తెలుగు కథానిక – 11వ సం, పుట – 324

46. అమెరికా తెలుగు కథానిక – 1వ సం, పుట – 31

47. అమెరికా తెలుగు కథానిక – 8వ, సం, పుట –127

48. అమెరికా తెలుగు కథానిక – 10వ సం, పుట –18

49. అమెరికా తెలుగు కథానిక – 10వ సం, పుట –45

50. అమెరికా తెలుగు కథానిక – 10వ సం, పుట –181

51. అమెరికా తెలుగు కథానిక – 2వ సం, పుట – 7

52. అమెరికా తెలుగు కథానిక - 2వ సం, పుట -18

53. అమెరికా తెలుగు కథానిక - 3వ సం, పుట - 55

54. అమెరికా తెలుగు కథానిక - 3వ సం, పుట - 74

55. అమెరికా తెలుగు కథానిక - 3వ సం, పుట-101

56. అమెరికా తెలుగు కథానిక - 6వ సం, పుట-107

57. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట-201

58. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట-201

59. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట-83

60. అమెరికా తెలుగు కథానిక - 8వ సం, పుట-77

61. అమెరికా తెలుగు కథానిక - 6వ సం, పుట-28

62. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట-60

63. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట-61

5. అమెరికా తెలుగు కథలు -శిల్ప వివేచన

"కథ్" అనే ధాతువు నుంచి కథా కథనం, కథకుడు అనే శబ్దాలున్నాయి. "కథ్" అంటే చెప్పుట అని అర్థం. చెప్పబడింది కథ అయితే చెప్పటం అన్నది కథనం అయింది. కథని రాసిన వారిని, చెప్పిన వారిని కథకుడని అనటం పరిపాటి. అయితే ఇవి రెండూ సమానార్థకాలేనా? అంటే మౌలికార్థమైతే చెప్పినవారిని కథకుడు అనవలసి వచ్చింది. హరికథకుడు అంటే రచయిత అనే అర్థం వ్యాప్తిలో ఉంది. కథకుడు ఒక కథ సృష్టిస్తే అందులోని పాత్రలు సంభాషణ రూపంలోనూ, సంవాదం రూపంలోనూ స్వగతం రూపంలోనూ కథ నడుస్తుంది. అయితే ఆ సంభాషణకూ, ఆ సంవాదానికీ, ఆ స్వగతానికీ పరిమితంగా ఆలోచిస్తే ఆ పాత్ర కథనంగా భావించి ఆ పాత్రకే కథక శబ్దాన్ని అన్వయించవలసి వస్తుంది. కాని నిజానికి ఆ కథనమంతా కథా రచయితదేనని భావించడం మంచిది.

"హెచ్. ఇ. బేట్స్ కథారచన అనేది అగ్గిపుల్ల మేడకట్టడం లాంటిది. ఒక దశ చేరుకొనే సరికి ఒక్క పుల్ల ఎక్కువైనా మొత్తం కూలిపోతుంది. కథారచన క్లిష్టమైనది అంటాడు. సోమర్ సెట్ మామ్ కూడా దాదాపు ఇదే వ్యక్తం చేసాడు".[1]

కథనం ఏ పాత్ర నోటిమీద ఎంత వరకూ జరిగితే బాగుంటుందో కథకుడే నిర్ణయించుకుంటాడు. రచయిత తాను చెప్పదలచుకున్న విషయాన్ని స్వయంగా తానే చెప్పడానికి పూనుకోకుండా పాత్రలు ముఖతః దాన్ని చెప్పించడానికి ప్రయత్నిస్తాడు. పాత్ర చేసేది నటన కాగా చెప్పేది సంవాదమై తాను అనుకునేది స్వగతంగా భాషిస్తుంది. ఇవన్నీ కథాంగాలైనప్పటికీ ఇదంతా రచయిత కథనంలోకి ప్రవేశిస్తుంది. రచయిత కథనం రెండు రకాలుగా ఉంటుంది.

1. ప్రత్యక్ష కథనం

2. పరోక్ష కథనం

"ఇందులో ప్రత్యక్ష కథనంలో రచయితే కథకుడి స్థానంలో ఉండి చెప్తాడు. ఇక పరోక్ష కథనంతో కథాగతమైన పాత్ర సన్నివేశం మొదలైన వాటి ద్వారా జరిగే కథనం ఉంటుంది. ఈ పరోక్ష కథనం అన్న విభాగం వల్ల పాత్రల ముఖతః వచ్చిన కథను కూడా కథకుడే అన్నది స్పష్టం"[2].

ఈ సంకలనాలలో కథలన్నీ భాష, శైలి పరంగా ఎంతో బాగున్నాయి. ఇతివృత్తంలో వైవిధ్యం ఉంది. తక్కువ కథలు అమెరికా వాతావరణాన్ని ప్రతిబింబించినా సార్వజనీనత ఎక్కడా లోపించలేదు.

5.1. వస్తువు:

వస్తువు అనే పదాన్ని వ్యాకరణంలో వుకారాంత నపుంసకలింగంగా చెప్పబడ్డా, నిఘంటుకారులు వస్తువు శబ్దానికి ఇచ్చిన అర్థాలు తరబడి, తరము, దినుసు, రకము, సరుకు, ద్రవ్యం, వస్తువు, పదార్థం, సత్ పదార్థం, ఆత్మ అనే అర్థాలున్నాయి. ఆంగ్లంలో వస్తువును content గా సాహిత్యంలో వ్యవహరిస్తారు. "1. Something is contained. 2. The subject or topics coverd in a book, something that is to the expressed through some mething that is to the expressed through some medium, as speech writing or any of various arts, 3. The on ount contained"[3]. ఇలా రకరకాల అర్థాలు ఆంగ్ల నిఘంటుకారులిచ్చారు. ఒక్కొక్క విధంగా వస్తువు కంటెంట్ వ్యక్త మవుతాయి.

1. సాహత్యంలో వ్యక్తమయ్యే ప్రధాన భావాన్ని వస్తువు అంటారు. 2. రచయిత సాహిత్యంలో రచనలో వివరించిన అంశాన్ని వస్తువు అంటారు. 3. ఒక రచన ఏం చెబుతుందీ అనేదీ ఆ రచనా వస్తువు. 4. రచనలో వుండే ప్రధాన కథ స్వభావం వస్తువు ఇలా వస్తు పదాన్ని నిర్వచించిన వారంతా పదాల తేడాతో ఒకే భావాన్ని వ్యక్తీకరించారు.

కథారచన క్రమంలో వస్తువు కీలకమైన పాత్ర పోషిస్తుంది. ప్రతి రచనకు వస్తువే ప్రాథమికం, ప్రాముఖ్యం. కాబట్టి శిల్పం ఎప్పుడూ ద్వితీయాంశమే. కేవలం వస్తు విశ్లేషణ ద్వారా మాత్రమే ఒక రచన లేక కళారూపం ఏ వర్గ దృక్పథాన్ని అనుసరిస్తుందో అర్థమవుతుంది. ఆ రచన ఏ విలువల్ని నేర్పిస్తుందో అవగతమవుతుంది. వస్తువెప్పుడూ సామాజిక వాస్తవికతను నిండుగా ప్రదర్శిస్తుంది. ఏ రచనా రూపంలోనైననిర్ణయాత్మక పాత్ర వస్తువుదే. అందుకే వస్తువు ఎంపికలో జాగ్రత్తగా మెలుకువతో ఉండాలి.

చారిత్రకంగా ఆయా కాలాలలో ఆయా వర్గాల ప్రయోజనం మేరకు వస్తువును అనేక రకాలుగా ఉనికిలోనికి తెచ్చారు. రాచరిక వ్యవస్థలో పురాణాలు, కావ్యాలు, ఫ్యూడల్ వ్యవస్థలో శృంగార కావ్యాలు పుంఖాను పుంఖాలుగా వచ్చాయి. పెట్టుబడిదారీ వ్యవస్థశాస్త్ర విజ్ఞానం వస్తువులో మౌలికమైన మార్పును తీసుకొచ్చింది. గ్రాంధికం వచనమై ప్రవహించి ఆధునిక సాహిత్యం ఆరంభం కావడంలో మనిషికి సంబంధించిన అనేకాంశాలు కథావస్తువులయ్యాయి. వాటిని వర్గీకరించి వివిధ విభాగాలుగా విభజించి వివరణాత్మకంగా విశ్లేషించే ప్రయత్నం చేసి, వస్తువు, భాష, కథన నైపుణ్యం మాత్రమే ఆలోచనాత్మకంగా చెప్పగలిగిన వస్తువులే పాఠకులను కదిలించి, విదిలిస్తాయి. కథావస్తువుకు వస్తువు, ఇతివృత్తమనే పదాలు వాడుకలో ఉన్నాయి. ఇతివృత్తాన్ని కథానికా ప్రణాళిక అనీ, కథానికా పథకమని వ్యవహరిస్తున్నారు. వస్తువు, ఇతివృత్తం పర్యాయపదాలుకావని, కార్యకారణ సంబంధమున్న వేరు వేరు మాటలని విమర్శకుల అభిప్రాయం.

"రాబర్ట్ ఎడ్డెల్ సృజనాత్మకమైన కథని రాయడం సూప్ చెయ్యడం లాంటిది. వాస్తవాల్ని మరిగించి కథావస్తువు నెంచుకోవాలి"[4] అంటాడు.

"సారెమీద కుమ్మరి పెట్టిన మట్టిముద్ద కథావస్తువు. ఆ మట్టిముద్దనొక ముచ్చట గొలిపే పాత్రగా తీర్చిదిద్దడానికి ఆ కళకారుడి చేతిలో భాసించే కల్పనా శిల్పమే ఇతివృత్తం"[5]

"దేన్ని కథా వస్తువుగా గ్రహించాలి అన్న విచక్షణ కథకుడికి ఉండాలి. అందుకే ఈ సందర్భంలో రచయిత అయిన వాడికి కుక్కముక్క ఉండాలంటాడు విక్టర్ జోన్స్.అంటే ఆ వస్తువును పసిగట్టే జ్ఞానం కథకుడికి ఉండాలన్నమాట" కథాబీజాలు మనస్సులో నాటుకొని ఉన్నట్లయితే వెంటనే కథా రచనకు రచయిత పూనికోవచ్చు, ముగింపు నిర్ధిష్టంగా మనస్సులో లేకపోయినా పరవాలేదు. నీలో కదలాడుతున్న సృజనాత్మక శక్తులు, రచనలో నీదయిన ఒక నమునాను త్వరగానే రూపొందించడం దాదాపు ఖాయం అచేతనాత్మకమైన నీ సంకల్పమే కథావస్తువును అందిస్తుంది. సృజనాత్మక శక్తులన్నిటా అత్యంత అభిలషణీయమయిన అవయవికవికాసం కళ్ళకు కడుతుంది. ప్రవాహంలో మాటలు దొర్లుకుంటూ వచ్చినన్నే ఆశ్చర్యంలో ముంచెత్తుతాయి"[6]

వస్తువుని ఆంగ్లంలో "content" అంటారు. ఒకానొక ద్విగ్విషియంలో ప్రత్యేకంగా నియమబద్ధంగా ఉన్న మూలకాల క్రయవిధానాల మొత్తమే వస్తువు. మనిషి మానవ సంబంధాలు సామాజిక జీవితం దానిలోని సమస్త వైరుద్యాలు వీటన్నిటి యొక్క కళాత్మక ప్రతిఫలం సాహిత్యంలో వస్తువు అవుతుంది[7].

వస్తువుపై వచ్చిన నిర్వచనాలు చూశాం. వీటితో పాటు వస్తువు లక్షణాలను తెలుసుకోవడం కూడా ముఖ్యమే వస్తువు లక్షణాలను ఆచార్య శరత్ జ్యోత్స్నరాణి గారి స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత వస్తువు–రూపం–శిల్పంలో ఈక్రింది లక్షణాలను పేర్కొన్నారు. అవి

1. ఒక భావనను తీసుకోవటం ప్రధానం దీన్నే కొంతమంది ఇతి వృత్తం అంటారు
2. వస్తువు కళాత్మకత పొందడానికి ఆధారమవటం.
3. వస్తువు రూపంతో కలిసి ఉంటుంది. వీటి మధ్య వైవిధ్యం తక్షణమే పరస్పర విరుద్ధమైన రెండు విడదీయరానివిగా ఉంటాయి.
4. వస్తువుని రూపం, రూపాన్ని వస్తువు అధిగమించే స్థితి కవి అభివ్యక్తిని బట్టి కలుగుతుంది.
5. వస్తువు సరిగ్గా వ్యక్తం కావాలంటే సరైన రూపం ఉంటేనే సాధ్యమౌతుంది[8].

అమెరికా తెలుగుకథలన్ని అమెరికాలోని వివిధ ప్రాంతాలనుంచి పుట్టుకొచ్చినవి. ఆరాటాలనుంచి, బెంగలనుంచి మధుర జ్ఞాపకాల నుంచి స్పృశించిపోయే అనుభవాలనుంచి ఇవి పుట్టుకొచ్చాయి. సుమారు గత

పదిహేను సంవత్సరాలుగా అమెరికా తెలుగు కథలు పలువన్నెలు, చిన్నెలు అలవరుచుకుంటున్నాయి. ఈ కథలతో మనుషుల మనస్తత్వాలు ఎలా వున్నాయో మనకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తాయి. అంతేకాక మానసిక ఘర్షణలు వాళ్ళు అంతర్గతంగా ఎదుర్కొనే సమస్యలు కనిపిస్తాయి. అలాగే ఆదర్శాలను జీవన పరిణామాలను వెల్లడిస్తాయి. ఈ కథల వస్తువులు ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్న కథలకు భౌతికంగా, మానసికంగా భిన్నమైనవి.

అమెరికా తెలుగు కథలను పరిశీలిస్తే మనకు బాగా కనిపించేవి మాతృభూమి పట్ల మమకారం, బంధుమిత్రుల ప్రేమ, భార్యాభర్తల అనుబంధం, గృహహింస, పెళ్లిళ్ళ తంతులోని వైరుధ్యాలు, వృద్ధాప్య సమస్యలు, సాంస్కృతిక ఔన్నత్యాన్ని వెల్లడించే కథలు, అమెరికా రాజకీయాలను హేళనచేసే కథలు, మధ్య వయస్సు ఒంటరి తనానికి సంబంధించిన కథలు, పిల్లల పెంపకంలో ఎదురైన సమస్యలు, విడాకులు, వరకట్న సమస్యలకు సంబంధించిన కథలు...మొదలైన కథావస్తువులతో ఈ కథలు రాశారు.

“చీకటి వెలుగులు” కథలో అమెరికాలో యూనివర్సిటిలో చదివే ఒక తెలుగు అమ్మాయి అదే యూనివర్సిటీలో పాఠం చెప్పే తెలుగు వాడైన మేష్టారుకి తారసపడుతుంది. ఆమెభర్త తాగుబోతు, స్త్రీ లోలుడు కాని ఆ విషయం ఆ అమ్మాయి ఎవరికీ చెప్పదు. ఆ భర్త దౌర్జన్యాన్నించి ఆమెను రక్షించి ఆ మేష్టారు ఆమె పదిలంగా భారతదేశం తిరిగి వెళ్ళిడానికి సహాయం చేస్తాడు. విడాకులు తీసుకున్న తర్వాత ఆ మేష్టారు ఆమె అంగీకారంతో ఆమెను పెళ్లి చేసుకుంటాడు.

“అలవాట్లు పొరపాట్లు” కథలో అమెరికాలో పుట్టిపెరిగి, కొంతకాలం ఇక్కడ ఉండేటప్పటికే మన అలవాట్లలో మార్పు వస్తుంది. అలాగే మన సంస్కృతిలో వచ్చిన మార్పులు మనవాళ్ళు అవి ఇవి తెమ్మని ఉత్తరాలు రాస్తారు. “వాళ్ళు తెచ్చింది ఇంత బావుంది, అంతబావుందనో, లేక నువ్వు వాళ్ళకిచ్చిందే కావాలి నాకు అనో ఏమి తేలేదనో అందరు తలో విధంగా అంటారు. మన కలవాటయిపోయి మన జాగ్రత్తలో మనం ఉండాల్సి వస్తోంది. ఈ చిరాకులో ఒక్కొక్కసారి నిజమైన అభిమానాన్ని కూడా ఆ రంగులోని చూస్తాం”[9]అని చెప్తూ 11 సంవత్సరాల క్రిందట కథ రచయితకు జరిగిన అతిచిన్న సంఘటన ఆమెను ఆలోచింప చేస్తుంది. పుస్తకం తెమ్మని చెప్పిన టీచరుకు ఆ పుస్తకం తేలేకపోతుంది. ఈమె ఇండియా వచ్చేటప్పుడు తెలుసుకొని ఇంటికి వస్తుంది. టీచరుతో మీరు తెమ్మన్న పుస్తకం తెలేకపోయానని అంటుంది. “నిన్ను చూడాలని ఇంట్రస్టుతో వచ్చానమ్మా, పుస్తకంకోసం రాలేదు అంటుంది. ఆమెకు వెంటనే తట్టింది నిజమే కదా! ఈమె పుస్తకం కోసమే వచ్చినట్టుగా మాట్లాడుతున్నాను. అంతా స్వార్థపరులే అన్నట్టుగా అదే దృష్టిలోనే ఉన్నానా! స్వచ్ఛమైన అభిమానం కూడా ఉంటుందన్న విషయం మర్చిపోయానని బాధపడుతుంది. ఎప్పుడూ మనుషుల్లో మంచినే చూడాలి చెడును కాదు” అనే ఆలోచనతో గుర్తుచేసుకుంటుంది.

"తూర్పు పడమర" కథలో వర్ణవ్యవస్థ, మతాల ప్రాతిపదికగా సంఘంలో కట్టుబాట్ల ప్రసక్తి ఉంది. మనదేశంలో ఒక అగ్రకులం వాడు తక్కువ కులం వారితో వియ్యమొందకూడదు మరి ఈ అగ్రకులాల వారే అమెరికాకువెళ్ళి ఆ దేశం వారికి అంటరాని వారౌతారు. చిన్న చేప పెద్దచేపకు లోకువ అంతే! అని తెలిపే వస్తువుతో రాశారు.

"తుపాకి" కథలో చిన్న పిల్లల చేతుల్లో తుపాకీల వెనక వారి సంస్కృతి, జాతి వివక్షతలు ఉన్నాయి. మాథ్యూ, కిరణ్ మధ్య స్నేహన్ని వారి శరీర ఛాయ నిర్దేశించలేక పోవడానికి కారణం వారిలో తోటివారి పట్ల ఉండవలసిన సదావన పెంచి పోషించవలసినది. శంకర్ లాంటి మానవతావాది, అలాగే తుపాకి వలన ఎన్ని అనర్థాలున్నాయో తెలుసుకొని కిరణ్ తుపాకి వద్దని చెప్పడం కథా వస్తువు.

"సిరిచుక్క" కథలో గతాన్ని మధురస్మృతిగా మార్చి మననం చేసుకోవటం ప్రతిఒక్కరిలోనూ ఉంటుంది. మరీముఖ్యంగా ప్రవాసాంధ్రులలో తలెత్తే పరిస్థితులు. అలాగే వారి పిల్లలు చదువుల విషయంలో వారు ప్రతిదానికి టీచర్లను తప్పుపట్టడం చేస్తారు. కాని ఆ రోజుల్లో 1966 ఆ కాలం మాస్టార్లను ఎదిరించడం కాని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయుడు కోసం పిర్యాదు చేయడంకాని ఉండేదికాదు. ఈ రోజుల్లో దానికి భిన్నంగా ఉంది. ఒకప్పుడు చదువులకు ఇప్పటి చదువులకు చాలా తేడా కనిపిస్తుంది. పిల్లలుకొంచెం బడిలో కష్టమనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు పిర్యాదు చేస్తున్నారనే వస్తువుతో రాశారు.

"వీరిగాడి వలస" కథలో సంకుచిత్వాన్ని వీడని చిన్న తరాన్ని, దాన్ని తోసి రాగల మధ్యవయసు తల్లి దండ్రుల తరాన్ని మన ముందుచారు రచయిత. "సాయం సేయరా డింభకా" కథలో మనం పరస్పరం సాయం చేసుకోవడానికి మనవాళ్ళే కానక్కరలేదు. మనపర భేదంలేకుండా సహాయం చేయవచ్చునని తెలుపుతుంది. వేలూరి వేంకటేశ్వరరావు రాసిన "అంటూ అత్తగారూ" కథలో మారుతున్న ఆచారాలమీద అక్కడ సంగతులూ, ఇక్కడి సంగతులూ ఓ చోట చేర్చి చమత్కరించి రాసారు రచయిత."యాది" కథలో సాహిత్యంతో గల పరిచయాన్ని గొప్పగా ఉపయోగించుకుంటూ, అతి ముఖ్యమైన సాంస్కృతిక పరమైన విషయాన్ని పాఠకుల ముందుంచుతూ, మనిషికి కావల్సింది. యాస కాదు ముఖ్యం అని తెలపుతూ రాసారు. వంగూరి చిట్టెన్ రాజు రాసిన కథ "అమెరికాలో వాహనయోగం" హాస్యాన్ని జోడించి రాసారు. కారులేందే అమెరికాలో మనిషి మనిషికాడు కారున్నవాడు ఏదేశంలోనైనా మెకానిక్ మాయజాలంలో పడి పోవల్సిందేననే వస్తువుతో రాసారు. అలాగే "దంతవేదాంతం" కథలో అమెరికా దేశంలో అడుగుపెట్టిన మనవాళ్ళేకాదు ఎవరైన పళ్ళుపీకించి, కట్టించు కోవడానికి ఎవరైనా డబ్బులు దండుకుంటారనీ, నాణ్యతలో మాత్రం చైనావాళ్ళే దంతవైద్యులుగా

మేలని నిక్కార్సుగా చెప్పేసారు వంగూరి. “అతిధి భాగోతం” కథలో వంగూరి అమెరికా దేశవాళీ సభలకు వెళ్ళిన భారతీయ అతిధుల ప్రవర్తన మీద వదిలిన వ్యంగ్యాస్త్రం అతిధులుగా వెళ్ళకుండా కాసులకోసం, స్కాచ్, విస్కీల కోసం వెంపర్లాడే మనస్తత్వాలను బయటపెడుతూ కడుపుబ్బ నవ్వించే రీతిలో చెప్పారు.

అమెరికా తెలుగు రచయితలు “అమెరికా తెలుగు” కథల్లో కథా వస్తువులను పై విధంగా పాఠకులకు అర్ధమయ్యేరీతిలో సూచించారు.

5.2. శిల్పం:

అమెరికా తెలుగు కథాసాహిత్యంలో లబ్ధప్రతిష్టులైన అనేకమంది కథా రచయితలున్నారు. నేటి ఆధునిక కథారచయితలలో అమెరికా తెలుగు కథారచయితల శైలి విశిష్టమైంది. అమెరికా తెలుగు కథలలో వారు చూపిన శైలీ, విన్యాసం, కథా కథన పద్ధతులు సరికొత్త కోణాలతో విభిన్నంగా రాసి మన్ననలను పొందుతున్నారు. శిల్పంలో ప్రవాసాంధ్ర కథారచయితలు రాసిన కథలను శిల్పలక్షణాలు దృష్ట్యా సమన్వయం చేసి అధ్యయనంచేయాలి. శిల్పాన్ని బట్టి కథరాణిస్తుంది. అది కథా రచయితల ప్రతిభా విశేషాలపై ఆధారపడి ఉంటుంది. కథలలో వైవిధ్యం, వైచిత్రి అనేది కథాశిల్పం ద్వారానే రూపొందుతుంది.

కథా రచయిత తన పనిలో కౌశలాలను వినియోగించే రీతి, సామర్థ్యం ఒక నిర్ధిష్ట రంగంలో వినియోగించే ప్రత్యేక కృతి పద్ధతుల ప్రక్రియా విధానాల సమాహారమన్నది స్పష్టమవుతుంది. సంగ్రహంగా చెప్పాలంటే ఏ పనిలోనైనా కళానైపుణ్యాన్ని చూపే పద్ధతినే శిల్పమనవచ్చు.

కథకు వస్తువు చాలా ముఖ్యం. దానిని కథగా తీర్చిదిద్దే పనితనమే శిల్పం. శిల్పం లేని వస్తువు ప్రాణం లేని బొమ్మలాంటిది. కావున తప్పనిసరిగా కథకు శిల్పం ఉండితీరాలని అనేకమంది చెప్పారు.

శిల్పం అన్న పదానికి సామాన్యంగా లోహంతో చేసిన లేదా రాతిపై చెక్కిన బొమ్మ అనే అర్థం వాడుకలో ఉంది. అయితే అది వస్తు శిల్పానికి సంబంధించినది. సాహిత్య పరిభాషలో దీనిని ఆంగ్లంలోని “టెక్నిక్” అన్న పదానికి సమానార్థకంగా వాడుతున్నారు. శిల్పం కథాంశాల్లో ఒకదానికి సంబంధించినది కాదు. కథా కథనానికి ఎన్నుకున్న పద్ధతితో ప్రారంభమై సన్నివేశ కల్పనతోగాని, సంఘటనల ఘటనతోగాని, భాషాశైలిలో, శీర్షికలలో, ఎత్తుగడలో, ముగింపులో ప్రతిఫలించి, చిత్రవర్ణ రంజితంగా విరాజిల్లేదే శిల్పం.

“కథకు వస్తువే మూలమైనా దానిని తీర్చిదిద్దే పనితనమే శిల్పం. శిల్పంలేని వస్తువు జీవకళ చేకూరని కొయ్యబొమ్మ వంటిది. కాబట్టి కథకు శిల్పం ప్రాణం వంటిదని అంటారు”[10]

"కథలో ఏది ఎక్కువ స్ఫుటంగా చిత్రించాలో నిర్ణయించడమే కథాశిల్పంలో ముఖ్యమైనది, కష్టమైనది. కథానికలో ప్రతివాక్యం భావచిత్రం మెరుస్తుండాలి. వైచిత్రి కథానికకు ప్రాణం"[11].

వస్తువు ఏ రూపంలో అభివ్యక్తమవుతుందో ఆ రూపాన్ని శిల్పం అంటారు. ప్రక్రియ భావ ప్రతిమలు భాషా శిల్పంలో ముఖ్యమైన అంశాలు. ఈ మూడు అంశాలను కలిపి శిల్పం అంటారు[12].

కథా విలువ వస్తువును బట్టి కాక శిల్పాన్ని బట్టి ఉంటుంది. ఎత్తుగడలో, ముగింపులో సంభాషణలో శైలిలో, పాత్రచిత్రణలో, భాషా ప్రయోగంలో సన్నివేశ కల్పనాది వివిధ అంశాలలో రచయిత తనదైన ప్రత్యేకమైన నేర్పును ప్రదర్శిస్తాడు అదే శిల్పం. శిల్పం మూలంగా కథలోని అంశాలన్నీ పరిపక్వం చెందాలి[13].

కథలో ఏం చెప్పాలి? కథను ఎలా చెప్పాలి? అన్నదాన్నే వస్తువు, ఇతివృత్తం, లేక కథాంశం అంటాం. ఎలా చెప్పాలి? అన్న దాన్ని శిల్పం, కథాకథనం, సంవిధానం లేక అభివ్యక్తి అంటాం. కథకు వస్తువు ఎంత ముఖ్యమో శిల్పం కూడా అంతే ముఖ్యం. వస్తువు అస్థిపంజరమైతే శిల్పం అందంగా రూపుదాల్చిన శరీరం లాంటిది. వస్తువు కథకు శరీరమైతే, శిల్పం ఆ శరీరానికి చేసిన అలంకరణ. వస్తువు ముడి పదార్థమైతే శిల్పం ఆ ముడిపదార్థాన్ని కళాఖండంగా మారుస్తుంది.

"కథాకథన పద్ధతిని సుందరంగా ఆహా! అనిపించేలా తీర్చిదిద్దటం"[14]

కథను ఎలా మొదలెట్టాలి? దీన్నే ఎత్తుగడ అంటారు. ఎలా కొనసాగిస్తే బాగుంటుంది? ఎలా ముగించాలి? పాత్రల్ని ఎప్పుడు ఎక్కడ ప్రవేశపెట్టాలి? పాత్రల మధ్య సంభాషణల్ని ఎలా కొనసాగిస్తే బాగుంటుంది? మొదలైనవన్నీ శిల్పం లేక కథాకథనంతో ముడిపడినవే.

ఏ కళా రూపానికైనా శిల్పం వల్లే ప్రాణ ప్రతిష్ట కలుగుతుంది. శిల్పంతో ప్రాణం పోసుకున్న వస్తువు కథగా రూపొంది పఠన యోగ్యమై పెంపొందుతుంది. ఈ విధంగా కథను పూర్తిగా చదివించే విన్యాసాన్ని శిల్పమనవచ్చు కథరాయడానికి ముడిసరుకు సమకూర్చుకుని, పాత్రల స్వరూప స్వభావాలను ఆకళించుకొని కథలోజరిగే సన్నివేశాలకు నేపథ్యాన్ని, వాతావరణాన్నీ ప్రతీకాత్మకంగా చిత్రించుకుంటూ వాటికి అనుగుణంగా సంఘటనల్ని సమకూర్చుకుంటూపోయే పద్ధతిని శిల్పం అంటారు.

5.2.1. కథన శిల్పం:

"రచయిత కథ చెప్పేపద్ధతిని కథాకథనం" అంటారు[15].

"కథనం అంటే కథచెప్పే పద్ధతి"[16]

దృష్టికోణమే కథాకథనం[17].

పద్ధతులను అనుసరించి అమెరికా కథా రచయితల కథల్లో మూడు రకాల కథలున్నాయి. కథాకథనమంటే రచయిత కథను నడిపించేవిధానం. రచయిత ఎన్నుకున్న వస్తువు ఎదైతె ఉందో దానినిబట్టి కథాకథనం ఏర్పడివుంది. కథను ముందుకు సాగించేందుకు రచయిత వివిధ రకాల కథన పద్ధతుల్ని అనుసరిస్తూ వస్తున్నారు.

1. ఉత్తమ పురుష కథనం

2. ప్రథమ పురుష కథనం

3. ఫ్లాష్ బ్యాక్ కథనం

5.2.1.1. ఉత్తమ పురుష కథనం:

కథను నేను అంటూ చెప్పే పద్ధతిని ఉత్తమ పురుష దృష్టికోణం అంటారు. ఈ పద్ధతిని చాలామంది కథకులు అనుసరించారు. ఇది కథకులకు ఇష్టమైన పద్ధతి. ఇంగ్లీషులో చాలా కథలు రాసిమెప్పించిన సోమర్సెట్‌మామ్‌కు ఈ పద్ధతిలో కథ చెప్పడం చాలా ఇష్టమని చెప్పుకున్నారు. ఇలా రాయడం వల్ల సమకూరే ప్రయోజనాలు కోసం ఆయన "ఫస్ట్ పర్సన్ సింగ్యులర్" అనే పేరుతో ఒక పుస్తకం రాశారు. ఈ పద్ధతిలో రచయిత స్వయంగా కథలో పాత్రగా ప్రవేశించి తన చుట్టూ వున్న పాత్రల ప్రవృత్తులను ఎత్తిచూపుతూ ఉంటాడు. తాను చూసి అనుభవించినట్టు కథ చెబుతాడు. ఇందులో నేను అంటూ రచయిత కథ చెప్పుతూ ఉంటాడు. "కథలో పాత్ర అయినవాడు తన ఉనికి తెలిసేటట్లుగా చెప్పేకథనం ఉత్తమ పురుష కథనం దీంట్లో తరచుగా నేను/ మేము అనే ప్రస్తావన సాగుతుంది. ఆ పాత్ర భావాలు అతని మాటల్లోనే వెలువడుతూ ఉంటాయి"[18].

కథనంలో రచయిత తానే కథను చెప్తాడు. అంటే రచయిత కథకుడుకాడు రచయిత కథనం చెప్పడానికి ఒక కథకున్ని సృష్టించుకుంటాడు. అతడు సాధారణంగా ఆ కథలోనే ముఖ్యమైన పాత్రగా ఉంటాడు. కొన్ని సందర్భాల్లోని ఉత్తమపురుషలో కథ చెప్పే పాత్రలు అప్రధానమైనవిగా కూడా ఉంటాయి[19]

కథను ఒక పాత్ర ద్వారా చెప్పినప్పుడు ఆ పాత్ర ఆ కథలో ముఖ్యపాత్ర లేదా ఆముఖ్యపాత్ర అవటంగాని లేదా తన కథే అవడంగాని జరుగుతుంది. అప్పుడు ఆ పాత్ర, మేము, నేను, నాకు, నన్ను, నాలో,నా, అంటూ నేరుగా కథలోకి దిగుతుంది. అటువంటి కథలను ఉత్తమ పురుష కథలనవచ్చు నంటారు వావిలాలవారు[20].

అమెరికా తెలుగు కథల్లో ఉత్తమ పురుషలో చెప్పబడినవి కొన్ని ఉదాహరణకు హల్లో...శంకరం, మనసొక చోట మనుగడ మరోచోట, మనవాళ్ళలో మరీ మనవాడు, షేరుగీత, ఎక్కడనుంచి..?, పన్నెండు పంపుల కథ,

జన్మదిన రాహిత్యం, ఫిష్ దట్ గాట్ అవే, సర్ ఫ్రెజ్ పార్టీ, సంకట్ కాల్ మే బాహర్ జానేకామార్గ్, జీవనది, ఇద్దరు దుర్మార్గులు, వెనుదిరిగితే...?, మేలిముసుగు, ప్రతి స్పందన, మొదలగునవి.

5.2.1.2. ప్రథమ పురుష కథనం:

సాధారణంగా కొన్ని కథలు ఈ కోవలోకే వస్తాయి. రచయిత కథలో ప్రత్యక్ష సంబంధం ఉండదు. పాత్రలే తమ సంభాషణల ద్వారా సమయాను కూలంగా ప్రవర్తిస్తాయి. రచయిత కథారంగంలోకి పోకుండా కథలోని సంఘటనలను, సంభాషణలను, పాత్రలను, సమయాను కూలంగా నడిపించడానికి వాళ్ళమాటల్లో చేతల్లో తన దృక్పథాన్ని ధ్వనింప జేయడానికి కథకునికి ఈ పద్ధతిలో ఎక్కువ అవకాశం ఉంటుంది.

కథలో ప్రత్యక్ష ప్రమేయం లేకుండా కేవలం సాక్షి భూతుడుగా నిల్చి కథకుడు చెప్పేది ప్రథమ పురుష కథనం. కథకుడు ప్రత్యక్షంగా కథలో పాల్గోడు. పాత్ర ద్వారా కథను నడిపిస్తూ ఉంటే ఆ కథనే ప్రథమ పురుష కథనం అంటారు. కథరాసే రచయిత కథలో పాత్రలను పేర్లతో కాకుండా ఆమె, అతడు, వారు, వీరు అనే సర్వనామాలతో కథను ముందుకు నడిపిస్తాడు. ఇలా నడిచే కథలన్నిటిని ప్రథమ పురుషకథనమంటారు.

అమెరికా తెలుగు కథల్లో ప్రథమ పురుషలో చెప్పబడినవి కొన్ని ఉదాహరణకు తుపాకి, జీవితచక్రం, మేడిన్ అమెరికా, పిల్లలకోసం, అటా ఇటా?, ఆట, అంటుమొక్క, చైతన్యం, చిరుదీపం, కాగల కార్యం గంధర్వులే తీర్చారు, డాలరుకో గుప్పెడు నూకలు, పాస్ పోర్ట్, మరణ ముహూర్తం, మంచుకురిసినరాత్రి, ఉభయ భాషా ప్రవీణ, అంటు అత్తగారు, జానకి, దొరబాబు దూరదర్శన్, నగరంలో నాలుగు పావుగంటలు, గ్రక్కున విడువంగ వలయు, ఎగిరొచ్చిన పక్షి, గోవిందా! గోవిందా!, వేపచెట్టు, భోగి పిడక, మొదలైన కథలు.

5.2.1.3. ఫ్లాష్ బ్యాక్ కథనం:

వర్తమానంలో కథ ప్రారంభమై భూతకాలంలోకి నడిచి మళ్ళీ ప్రస్తుతానికి వస్తుంటాయి. దీనిని ఫ్లాష్ బ్యాక్(Flash Back) పద్ధతి అంటారు. అలాగే ఎప్పుడో జరిగిన సంఘటనను ఇప్పటి కాలానికి కథను నడిపిస్తూ మన కళ్ళముందు కనిపించెటట్టు కథను కొనసాగిస్తే అలాంటి కథనాన్ని ఫ్లాషబ్యాక్ కథనం అంటారు. దీనిలో ఏదైనా దృశ్యాన్ని చూసినప్పుడో, రెండు పాత్రలు ద్వారా వారి అనుభవవాలను పంచుకున్నప్పుడో చాలాకాలం క్రితం జరిగిపోయిన సంఘటనలు గుర్తుకు వస్తాయి.

కొన్ని కథలు వర్తమానంలో ప్రారంభమై భూత కాలంలోకి నడిచి మళ్ళీ ప్రస్తుతానికి వస్తూవుంటాయి. దీన్ని ఫ్లాష్‌బ్యాక్ పద్ధతి అంటారని విహారిగారు పేర్కొన్నారు[21].

కథలో ఫ్లాస్‌బ్యాక్ కథ లోపిస్తే అసలు కథ ఏమిటో పాఠకునికి అర్థం కాకుండా, ఈ కథనం సాగుతుంది. అంటే కథకు ఫ్లాష్‌బ్యాక్ ఉన్నటే ప్రస్తుత కథకు విడదీయరాని సంబంధం ఉంటుంది. ఆ విధంగా ఉంటేనే ఆ కథ ఉత్తమ కథ అనిపిస్తుంది. అమెరికా తెలుగు కథల్లో ఫ్లాష్ బ్యాక్ కథలున్నాయి.

అమెరికా తెలుగు కథల్లో ఫ్లాష్ బ్యాక్ కథనంలో కొన్ని ఉదాహరణకు టోపి, అంటు అత్తగారు, గుగ్గిళ్ళమ్మ గుడి, వెనుదిరిగితే, జానకి, గుర్రాళ్ళు గుగ్గిళ్ళు మొదలైన కథలు.

5.2.2. సంఘటన:

ఈ సమాజంలో ఎన్నో సంఘటనలు జరుగుతూ ఉంటాయి. ఏదో సంఘటనకు ఒక పత్రికా విలేకరి దానిని వార్తగా ప్రకటించవచ్చు. ఒక కవి స్పందించి కవితా రూపంలో దానిని తెలుపవచ్చు. ఒక కథకునికి ఆ సంఘటనలో కథకు కావలసిన ముడిసరుకు లభించి అది కథా వస్తువుగా ఉపయోగపడవచ్చు లేదా ఆ వస్తువు ఇతివృత్తంగా ప్రయోజనాన్ని సార్థకపరచవచ్చును లేదా కథాగమన వేగానికి సాధనంగా పనికిరావచ్చును.

కథలోని సంఘటనలు ఒకటి కావచ్చు లేదా అనేకం ఉండవచ్చు. అయితే అనేక సంఘటనల మధ్య వస్త్వైఖ్యాన్ని సాధించడం ఉత్తమ శిల్పం అనిపించుకుంటుంది. ఆ విధంగా కథలో ఆకర్షక కేంద్రాలుగా సంఘటనలు ఉంటాయి. మిగిలిన కాథాంశాలన్నీ దాన్ని అంటిపెట్టుకుని ఉంటూ దానిచుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. కథలోని కీలక స్థానాలతో సంఘటనలను ఘటించడం లేదా కూర్చడం అనేది. కథకుని రచనా కౌశీల్యం మీద ఆధారపడి ఉంటుంది. అనేక సంఘటనల కూర్పువల్ల కథ నిర్మితమౌతుంది. అనేక సంఘటనలు ఆ కథకి కొత్తప్రాణం పోసితీరతాయి. పాత్రలలో మార్పు బాగా కన్పిస్తుంది. కథను మలుపుతిప్పడానికి సంఘటనలు దోహదపడతాయి.

“రతయిత సంఘటనని చూసి, భావోద్రేకానికి లోనై, తన ఆలోచనా ధోరణిని కాయితం మీద ఉంచినప్పుడు పాఠకుడి స్పందన కూడా అదే దిశలో పయనించినప్పుడు ఆ రచన సార్థకతని పొందుతుందంటాడు రావిశాస్త్రి”[22].

“కథలో ఆకర్షక కేంద్రాలుగా భాసించేవి సంఘటనలు. వీటిని సహజంగా సమర్థంగా, రోచకంగాకూర్చడం, ప్రభావస్ఫోరకంగా నిర్వహించడం గొప్పశిల్పం”[23].

ప్రతిరాయి శిల్పానికి పనికిరానట్టే ప్రతి సంఘటన కథకి పనికిరాదు. శిల్పి ఉలిపెట్టి తట్టిచూసి పరీక్షచేసి తగినరాయిని శిల్పానికి ఎన్నుకున్నట్టే రచయిత కూడా అనువైన సంఘటనను ఎన్నుకోవాలి. సంఘటన అన్నివేళలా కథకి అతికినట్టు సరిపోదు జరిగిన ఒక సంఘటనకి కథకనుగుణంగా మార్పులు చేయవలసి

ఉంటాయి. ఒక్కోసారి జరిగిన సంఘటనను జరిగినట్టు ఊహించుకోవాల్సి ఉంటుంది. ఇందుకు కల్పనకావాలి. ఇది రచయిత ప్రతిభపై ఆధారపడి ఉంటుంది. సమర్థుడైన రచయిత ఆలోచనలెప్పుడూ, సహజంగా, వాస్తవికతకు దగ్గరగా ఉంటాయి[24].

సంఘటనలు అనుకోకుండా హఠాత్తుగా జరగవచ్చు. మన జీవితంలో జరిగిన సంఘటనలను కథలుగా మారుస్తారు కథారచయితలు. నిజానికి మానవుని జీవితం అనేక సంఘటనల సమాహారం. అయితే తన జీవితంలో జరిగే ప్రతి ఘట్టం మానవుడు గుర్తుపెట్టుకోలేకపోవచ్చు. కాని తన జీవితంలో తమకు అత్యంత సంతోషం, దుఃఖం, విజయం, అపజయం, ఆశ్చర్యం కలిగించిన సంఘటనలు గుర్తుండవచ్చు. నిజానికి కొన్ని కొన్ని సంఘటనల వల్ల ఉన్నతమైన స్థితికి ఎదగడమో లేదా అథఃపాతాళానికి దిగడమో అవుతుంది. ఎందుకంటే అంతతీవ్రంగా సంఘటనల ప్రభావం ఉంటుంది.

కథలో ఒక సంఘటన అనేక సంఘటనలకు దారితీస్తూ ఆ కథాభివృద్ధికి తోడ్పడుతూ పాఠకుడి మనసుపై చెరగని ముద్రపడాలి. అప్పుడే ఆ సంఘటనను రచయిత గొప్పగా చిత్రించిన కథకుడవుతాడు.

పై దృష్టితో పరిశీలిస్తే అమెరికా తెలుగు కథలు సహజంగా ఉండి భావ స్ఫోరకమైన కూర్పుతో కనిపిస్తాయి. రచయితల భాషాశైలి కూర్పుకు అనుగుణంగా ఉంటాయి. అవి ఈ అమెరికా తెలుగు కథల్లో అవగత మవుతాయి.

"జ్ఞానోదయం" కథలో సంఘటన ఈ విధంగా ఉంది. "అయ్యగారూ, ధైర్యంగా ఉండండి. మీ ప్రాణాలకు నా ప్రాణాలడ్డు చకచక లంగరుకు ఉన్న తాడుని కత్తితో కోశాడు రాములయ్య అతడు ఏం చేస్తున్నాడో అర్థం చేసుకొనే లోగానే తాడు ఒక కొసను ధనుజయం ఛాతీ చుట్టూకట్టి, రెండో కొసను తన నడుముకు కట్టుకున్నాడు. ఆలోచించే వ్యవధి లేదు. గబాగబా ధనుంజయాన్ని శరీరాన్ని తన చేత్తో ఒడుపుగా పట్టుకొని కుడివైపు చేత్తో, కాళ్ళతో, తెడ్డు వేస్తున్నట్టుగా బలంగా నీటి అలలవైపుగా ఈత కొడుతున్నాడు. ఎవర్ని రక్షిద్దామని తాడు కట్టాడో ఆ తాడు ఉరితాడయ్యింది. అసలే జ్వరపడి బలహీనంగా ఉన్న మీదట ధనుంజయం శరీరాన్ని ఎక్కువసేపు మోయలేక రాములయ్య శరీరం నీట మనిగి పోవడం, అన్న మాట ప్రకారం తన ప్రాణాలను అతని ప్రాణాలకు అడ్డువేసి మరీ తనను ఒడ్డు చేర్చేప్రయత్నం చేసాడు"[25]. రాములయ్య మరణించాడు. ధనుంజయుడు బ్రతికాడు అనే సంఘటనతో రాశారు ఈ కథ.

"అవధాని మామయ్య" కథలో సంఘటన ఈ విధంగా ఉంది. "శ్రీరాంతో అవధాని మామయ్య ఇలా అంటారు ఝరేయ్ నువ్వులక్ష చెప్పు, దేశాన్ని బట్టి మారాలిగానీ, పూర్తిగా మారిపోకూడదురా ఇక్కడికొచ్చిన అన్ని దేశాల వాళ్ళు ఇలానే వున్నారా! అంతెందుకు మనదేశం వాళ్ళె గుజరాతీలను చూడు పిల్లలకి విధిగా

వాళ్ళ మాతృభాష నేర్పుతారట. మొన్నో అరవపిల్ల టాంపా గుళ్ళో కూచిపూడి చేసిందిరా, చూడ్డానికి రెండు కళ్ళూ చాలవనుకో, అంత అద్భుతంగా చేసింది, హార్వర్డ్‌లో చదువుతోందట, తమిళం చక్కగా మాట్లాడుతుందని చెప్పుకున్నారు. ఎటోచ్చీ, మన వాళ్ళకే వచ్చిందిరా ...మనది – అన్నదాన్ని ఎంత తొందరగా వదులుకుంటే అంత మంచిది అనే విధంగా ప్రవర్తిస్తున్నారు ఆడా, మగా కూడా. ముందు అమ్మనీ, నాన్ననీ, దేశాన్నీ వొదిలొచ్చేశారు. ఇప్పుడు మెల్లిగా తెలుగుదనాన్ని తెలుగు భాషనీ కూడా వదిలేస్తున్నారు అని రచయిత వివరించారు[26].

"అయిదో గోడ" కథలో సంఘటన ఈ విధంగా ఉంది. "భర్తకి క్యాన్సర్ వ్యాధి. అతను చనిపోతాడని తెలిసి అతని కంటే ముందు చనిపోవాలని ఆస్పత్రిపై అంతస్తు నుండి దూకి కిందపడి చనిపోయింది "పుణ్యవతి" అనే ఆవిడ. అన్నీ పేపర్లు ఎంత బాగా రాశాయి ఆ వార్త గురించి. పేరుకు తగ్గట్టు ఆవిడ నిజంగా పుణ్యవతి అని ఎంత బాగా కీర్తించాయి. అమ్మ పెళ్లి అనుకోగానే "స్వాతి" సినిమా గుర్తొచ్చింది. అందులో పాపం శారద, సుహాసినిని పెంచి పెద్ద చేసినా తన జీవితం గురించి అసలు ఆలోచించుకోదు. సుహాసిని బలవంతంగా శారదను ఒప్పించి జగ్గయ్యతో పెళ్లి చేస్తుంది. సినిమాల సంగతి సరే. కాలేజీలో సంస్కృతం క్లాసులో విన్న జయదేవుడి కథలో మాత్రం ఏమైంది? రాజుగారితో కలిపి వేట కెళ్ళిన జయదేవుడు మరణించాడని చెలికత్తె చెపుతున్న మాట చెవులపడగానే ఆయన భార్య పద్మావతి కన్నుమూసిందట"[27].

"జోయాన్" కథలో సంఘటన ఈ విధంగా ఉంది. "అతన్ని చూశాక నాకు ప్రమాదంలో తగిలిన దెబ్బలకన్నా అతను నా శరీరం మీదా, మనసు మీదా కొట్టిన దెబ్బల నొప్పే ఎక్కువగా అనిపించింది....మొదటిసారిగా అతనికి అంతే జరగాలి అనిపించింది...అప్పుడే అతనితో అన్నాను. నీ తల సగం పగిలిపోయి వుంది ఈ ప్రమాదంలో. మిగతా సగం నేనే పగలగొట్టి, నువ్వీ ప్రమాదంలో చనిపోయావని చెబితే అందరూ నమ్ముతారు....నీ బెడద వదిలిపోతుంది....అన్నాను. అప్పుడు చూడాలి అతని ముఖకవళికలు...అతని కళ్ళల్లోని చావు భయం.అప్పుడే ఆ రోజు మనం మాట్లాడుకున్న విషయాలు గుర్తుకొచ్చాయి. నాకూ ఇప్పుడు ఒక ఛాయిస్ ఉంది. అతనితో అన్నాను. నీ కథని నేనిప్పుడు రెండు విధాలుగా ముగించవచ్చు. నీ తల పగలకొట్టి నీ వల్ల నాకూ, ఇంకెవరికీ కష్టాలు లేకుండా చేయటం. రెండవది నిన్ను బ్రతకనిచ్చి, ఈ ప్రమాదానికి నువ్వే కారకుడివని పోలీసులకి చెప్పటం. మానవత్వమున్న మనిషిగా నేను రెండవ ముగింపే చేస్తున్నాను....అని రోడ్డు మీదకి వచ్చి నుంచున్నాను. నన్ను చూసి ఎవరో కారు ఆపటం, పోలీసులని పిలవటం... కెవిన్‌ని ముందు హాస్పిటల్‌కీ తర్వాత పోలిస్ స్టేషన్‌కీ తీసుకువెళ్ళటం అన్నీ జరిగిపోయాయి. నాకు ప్రథమ చికిత్స చేసి వెళ్ళమన్నాను....అంది"[28]. హృదయాన్ని కదిలించే సంఘటనలు అమెరికా తెలుగు కథల్లో మనకు ఎక్కువగా కనిపిస్తాయి.

5.2.3. సన్నివేశం :

“కథలో జరిగే వాటికి అనుగుణమైన పరిసరాలను నేపథ్యాలను వాతావరణ పరిస్థితులను అత్యంత సహజంగా ప్రతీకాత్మకంగా చిత్రించడమన్నది, సన్నివేశ కల్పనాశిల్పం”[29] అని పోరంకి దక్షిణామూర్తిగారి అభిప్రాయం.

“By the setting of a story, we mean its time and space to be sure, the idea of setting includes the physical environment of a story. A house, a street, a city, a land-scape, a region (where a story takes place is sometimes called its local)”[30].

కథలో జరిగే సంఘటనలపై పరిసరాల ప్రభావం తప్పనిసరిగా ఉంటుంది. సాధ్యమైనంత క్లుప్తంగా కథానిక చెప్పాలి. ఈ పరిసరాల నేపథ్యం మొదలైనవి అనవసరంగా చిత్రించకూడదు. ప్రఖ్యాత కథకుడు ప్రకారం గోడకు వేలాడదీసిన తుపాకిని ప్రస్తావించినప్పుడు కథ ముగిసేలోగా ఆ తుపాకీ అవసరం రావాలి, లేనట్లయితే అది అనవసర చిత్రణే అవుతుందంటాడు.

కథకు జవం, జీవం సిద్ధింప చేయాలి. అన్ని సన్నివేశాలు కథకు సహజంగా ఉండాలి. కథోత్పత్తి సాధానాలలో సన్నివేశాల కల్పన ప్రధానంగా ఉండాలి. సన్నివేశ కల్పనలో రచయితకు ప్రజ్ఞ ఎక్కువగా ఉండాలి. సన్నివేశ, ఇతివృత్తం రెండింటిని, కలిపితేనే సన్నివేశ కల్పనకు సార్ధకత చేరుతుంది. ఎక్కువ సన్నివేశాలతో ఈ నాటి కథలు లేవు.

పరిసరాల నేపథ్యంతో వాతావరణ పరిస్థితులు సహజంగానే కాక ప్రతీకాత్మకంగా కూడా ఉండవచ్చు. ఈ ప్రతీకల వల్ల కథలోని వాతావరణం పాఠకునికి అర్ధమవుతుంది. విషాదకరమైన సంఘటనలను వర్ణించవలసి వస్తే ఆకాశం మేఘావృతమయిందని ప్రారంభించవచ్చు. అదే సంతోషకరమైన సన్నివేశాన్ని చిత్రించదలచుకుంటే వెన్నెల రాత్రిని ప్రతీకగా తీసుకొనవచ్చును. అయితే ఈ ప్రతీకకు కథలో రాబోయే సంఘటనలకు అంతర సంబంధమే ఉండాలి.

కథలో వచ్చే పాత్రల బాహ్య అంతర స్థితులకు, సంఘటనలకు, సంఘర్షణలకు పోషకమైనది ఈ సన్నివేశ కల్పనా శిల్పమే. అందువలన సన్నివేశ కల్పన చేస్తున్నప్పుడు పాత్రల మానసిక స్థితిగతులకు అనుగుణంగా చేయాలి. కాని ప్రతికూలంగా చేస్తే బాగుండకపోవచ్చు.

పట్టిసపు రాధామహాలక్ష్మి రాసిన “స్మోకి మౌంటెన్స్” కథలో “కొలంబస్ నించి ఆరు గంటలువేన్‌లో ప్రయాణం చేసి శివమూర్తీ, రాగిణీ వాళ్ళూ మెల్లగా “స్మోకీ పర్వతాల” ను చేరుకున్నారు. ఈ పర్వతాలు

టెన్నెస్స్‌లో గాట్లింగ్ అనే ప్రదేశంలో వున్నాయి. కొండలన్నీ అడవులతో, లోయలతో నిండి వుంటాయి. శివమూర్తి అద్దెకి తీసుకున్న "లాగ్ కేబిన్" వున్న పర్వతం చాల ఎత్తుగా ఉంది. కేబిన్ బాల్కనీలోంచి చూస్తుంటే, చుట్టూరా వున్న అందమైన ప్రదేశాలు, లోయలు, జలపాతాలు, లోయలలో అక్కడక్కడా తిరుగుతున్న ఎలుగుబంట్లు కనిపిస్తాయి. కేబిన్‌కి ఎదురుగా సముద్రమట్టానికి సుమారు 6640 అడుగులు ఎత్తులో ఒక స్మోకీ పర్వతం వుంది. దీనినే "క్లింగ్ మన్స్‌డోమ్" అంటారు. ఇది స్మోకీ పర్వతాలన్నిటిలోకీ ఎత్తైనది. మిసిసిపి నదికి తూర్పున వున్న ఎత్తైన పర్వతాల్లో మూడవదిట. శివమూర్తి దారిలో వేనును ఆపి అక్కడున్న బోర్డు చదివి చెప్పాడు"[31].

"విజయ శ్రీ" రాసిన "క్రీ.శ 2092" కథలో "ఆకాశంలో తూర్పున హెూరైజన్ కి కొంచెం పైకి కనిపిస్తున్నాయి నాలుగు గ్రహాలూ గుంపుగా.....మెర్కురీ, వీనస్, కొంచెం దూరంగా మార్స్, దాని పక్కని శాటర్న్. వీటన్నింటినీ పలకరించటానికి వచ్చినట్లు విదియ నాటి నెలవంక చంద్రుడు దగ్గరలోనే మెరుస్తున్నాడు. గోపాలంగారి దృష్టి మార్స్ మీద ఆనింది. ఎక్వేరియస్ లో ఉంది ప్రస్తుతం ఈ నెలాఖరుకి పైసీస్ లోకి వెడుతుంది. ఈ అంగారక గ్రహం మీద ఈయనకే కాదు మక్కువ"[32] అని గ్రహాలను గురించి తెలుపుతూ, అక్కడ వాతావరణాన్ని మనకు కళ్ళముందు చూపించారు.

అక్కినపల్లి సుబ్బారావు రాసిన "తారుమారు" కథలో "అరగంట క్రితం శారద ఫోన్ చేసి ఈ విషయం గురించి హెచ్చరించాక గుండె ఎంతో ఎక్కువగా కొట్టుకుపోతుంది. మూడున్నర కోట్ల విలువ ఉన్న ఇల్లు! అమ్మో దానికేమైనా అయితే భరించగలమా? ఫోన్ చేసి ఎలా ఉన్నాడో కనుక్కోకూడదూ?"[33] అంటూ గుండెల మీద చేతులుంచుకుంది కాళింది. ఇలాంటి విషాదకరమైన విషయాన్ని ఇండియాలో ఉన్న తల్లిదండ్రులకు తెలియక పోయేసరికి వారు పడిన ఆందోళన మనకు కన్పిస్తుంది.

సాయిలక్ష్మి రాసిన "జన్నతి" కథలో "ఒకమూల పొందికగా ఓ చిన్న స్టూలు మీద తన ఫోటో ఉంది. ఆ అని ఆశ్చర్యపోయారు. దగ్గర్కు వెళ్ళి చూశారు. దానిమీద "బాబు గారు – శ్రేయోభిలాషి" అని వ్రాసి ఉంది. "మీకు తెలియకుండా మీ ఫోటోను మీరు స్కూలుకు వచ్చినపుడు తీయించాను. అది ఒక రమణయ్యగారికే తెలుసు. ఆయనే తీయించి ఇచ్చారు. క్షమించండి" అన్నది జన్నతి."ఎవరైన తెలిసినవారు చూసి ఉంటే – ఒక్క క్షణం అనిపించి ఆయన ముఖంలో మార్పు వచ్చింది. కానీ దానిని సంబాళించుకొని, రమణయ్య అంటే మీ స్కూలు క్లర్క్ కదూ"[34].

"అమెరికా తెలుగు" కథల్లో అమెరికా తెలుగు రచయితలు వివిధ శిల్పనిర్మాణాలను పై విధంగా తెలియజేశారు.

5.2.4. భాషా శైలి:

"భాష్యతి ఇతి భాషా, భాష వ్యక్తాయాంవాచి" భాషించబడేది కాబట్టి దీనికి భాష అనే పేరు వచ్చింది"[35] ప్రజ్ఞావంతుడైన మానవుడు తన మనోగత భావాలను వ్యక్తీకరించడానికి అనుకూలంగా చేసుకున్న ధ్వని రూపమైన సంకేతమే భాష, ఒక వ్యక్తి తాను వ్యక్తీకరించిన భావాలను రెండో వ్యక్తి గ్రహించగలగడం ముఖ్యం. ఈ విధంగా ఒక వ్యక్తిచేత భావవ్యక్తీకరణం, అతని ఎదుటి వ్యక్తి చేత భావగ్రహణం జరగడానికి సమానంగా ఉపయుక్తమైనప్పుడు భాష అనే సంకేతానికి పరమార్థం దొరుకుతుంది.

'మాట్లాడేటప్పుడు కాని, వ్రాసేటప్పుడు కాని, భాషాభివ్యక్తితో కనబడే తీరును శైలి అంటాం. పదాలు, పదాంశాలు, పదబంధాలు, వాక్యనిర్మాణాలు, అర్థాలంకార ప్రయోగాల రకాలు, వాటి తరచుదనం శబ్దాలంకారాల్లో పొదగట్టే లయ తూగు పొందిన మొదలయిన వాటి ఎంపికలో శైలిద్యోదక మవుతుంది. సమయ సందర్భాలనుబట్టి, వ్యక్తిగతమైన అభిరుచులను బట్టి, అలవాట్లను బట్టి, సంస్కారాన్ని బట్టి రకరకాల శైలులు ఏర్పడుతూ ఉంటాయి"[36].

"కథకు ఎత్తుగడ, ముగింపుల తర్వాత కథని దృశ్యకావ్యంగా మలిచేది శైలి, సంగీతంలో తాళం ఎలాంటిదో సాహిత్యంలో శైలి అలాంటిది గమనాన్ని క్రమబద్ధం చేస్తుంది. రైతుకు పగ్గం, రచయితకు శైలి ఒకే విధంగా తోడ్పడుతాయి"[37].

ఈ భాషావ్యక్తీకరణ వాచ్యంగా కాకుండా రాతపూర్వకంగా ఉంటే ఆ వ్యక్తీకరణ విధానంలో ఉండే తీరును రచయిత శైలి అంటారు. దీనిని ఆంగ్లపదమైన Style కు సమానార్థకంగా తెలుగులో వాడుతున్నారు.

శైలి అనే పదం Style అనే ఆంగ్ల పదానికి సమానార్థంలో వాడబడుతుంది. శైలి అనే పదానికి భాషా సౌష్టవం, భాషా సరణి, లేఖన పద్ధతి, విధం, ధోరణి అనే అర్థాలున్నాయి. అంటే "శైలి శబ్దానికి రచనా కౌశలముగల భాషా సౌష్టవము" అని శబ్దరత్నకారుడు అర్థాన్నిచ్చాడు. Style శబ్దానికి బ్రౌన్ "Manner of writing with regard to language" అని అర్థాన్నిచ్చాడు. భారతీయాలంకారికుల పదజాలంలో శైలి అనుమాట కానరాదు. దీనికి సమానమైన "శయ్య" అనుపదం వాడుకలో వున్నది. "యా పదానాం పరా అన్యోన్యమైత్రీ శయ్యేతి కథ్యతే" అలంకారాలు శయ్య అని నిర్వచించుట గమనించవచ్చును[38].

పై నిర్వచనాల వల్ల సౌష్ఠవం గల భాషే శైలి అవుతుందని, ఆ సౌష్ఠవం సిద్ధించడానికి నేర్పుకావలెనని శబ్దారత్నాకరార్థంతో స్పష్టమవుతున్నవి. బ్రౌను పేర్కొన్న "ప్రత్యేక పద్ధతి" లో నైపుణ్యం ధ్వనిస్తుంది. పదాల అన్యోన్యమైత్రికి కూడా కావలసింది నేర్పే అన్నది స్పష్టమవుతుంది.

అమెరికా తెలుగు కథా రచయితల్లో తమదంటూ ప్రత్యేకశైలి ఉన్న రచయితలు అరుదుగానే ఉన్నారని చెప్పాలి. అటువంటి అమెరికా తెలుగు కథలు రాసినవారిలో అతితక్కువ మంది ఉన్నారు.

రచయితలు పుట్టి పెరిగిన ప్రాంతం, ఉన్న పరిసరాలు, కుటుంబం, సంస్కారం మొదలైన అంశాలు శైలి మీద ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే ఒక్కొక్క విధంగా ఉంటుంది. సహజమైన స్వాభావికమైన, శైలి కథకు ప్రాణం లాంటిది. రచయిత కంఠ స్వరంతో పాటు భాష, రచనా నైపుణ్యం ప్రతిబింబించేది శైలి ద్వారానే, చక్కని శైలిలో రాసిన రచనలను చదువుతున్న పాఠకుడు అలసిపోకుండా ఉంటాడు. శైలే జీవితం, శైలే ఆలోచనకు ప్రాణమని సుప్రసిద్ధ ఫ్రెంచ్ రచయిత "ఫ్లేబేర్" అభిప్రాయపడ్డారు.

అమెరికా తెలుగు కథలలో కనిపించే శైలిలో భాష ప్రత్యేకం అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రులు ఎక్కువమంది తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందినవారున్నారు. అమెరికాలో ఉన్న తెలుగు కథ రచయితలు ఎక్కువమంది పై ప్రాంతాలకు చెందినవారేకావడంతో అధికశాతం మంది ప్రామాణిక భాషలోనే రచనలు చేస్తున్నారు, చక్కని వ్యవహారికభాషను వాడుతున్నారు. మాండలిక భాషను అతితక్కువ మంది ఉపయోగిస్తున్నారు.

అమెరికా తెలుగు కథల విషయంలో ఆంగ్లపదాలు ఎక్కువగా వాడుతున్నారు. వారు వాడుక భాషగా మారిపోయినా ఆంగ్లపదాలతో కథలు రాస్తున్నారు. ముప్ఫై నలభయ్యేళ్ళ క్రితం వచ్చిఅమెరికాలో స్థిరపడి కథలు రాస్తున్న వారి భాషకీ, ఇప్పుడు పదేళ్ళ లోపున వచ్చి అమెరికాలో స్థిరపడి రాస్తున్నవారి భాషకీ చాలా వ్యత్యాసం కనిపిస్తుంది.

అమెరికాలోని సామాజిక వాతావరణాన్ని ప్రతిబింబించే ఉద్దేశంతో రచయిత అవసరమైన దానికన్నా ఆంగ్లపదాలు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఆంగ్లభాషపై అవగాహనలేనివారుగాని, సామాన్య పాఠకులుగాని ఈ కథలను అర్థం చేసుకోవడానికి కొంచెం కష్టపడవలసిందే. ఏదేమైనప్పటికి అమెరికా తెలుగు రచయితలు మన భాషకు చేస్తున్నకృషిని ప్రశంసించవలసిందే.

5.2.4.1. నుడికారం:

నుడికారం అనగా "పలుకు" "మాట" అని అర్థం. వాక్యం చమత్కారంగా రాయడానికి నుడికారంను ఉపయోగిస్తారు. ఏ భాష నుడికారాలైనా ఆ జాతి జీవన విధానాలతో ముడిపడి ఉంటాయి. మన తెలుగు నుడికారాలు అంతే. నుడికారాలు ఉపయోగించే రచయితలలో అమెరికా తెలుగు కథారచయితలు బహుతక్కువగా కనిపిస్తున్నారు. అంతేకాక అమెరికా తెలుగు రచయితలు తెలుగు నుడికారానికి కొంచెం దూరమ వుతున్నారు.

చక్కని తెలుగు వచనం, ఆ వచనంలో చక్కని నుడికారాన్ని రాసిన వారిలో కొందరు రచయితలు ముఖ్యంగా మనకు కనిపిస్తారు. అమెరికా తెలుగు కథల సంకలనాలల్లో నుడికారాలను ఈ విధంగా తెలపవచ్చు.

ఉదాహరణకు,

1. ముసి ముసి నవ్వుని (పుట- 2, 7వ సం)
2. ఎగుళ్ళు దిగుళ్ళు (పుట- 84,3వ సం)
3. రోగాలూ రొస్టులూ (పుట-3, 7వ సం)
4. కాళ్ళరిగేలా (పుట- 148, 7వ సం)
5. బిత్తర చూపులు (పుట-5, 8వ సం)
6. కుండ బద్దలు కొట్టినట్లు (పుట -37 8వ సం)
7. నక్క -కుక్క - చక్కటి చుక్క (పుట- 48, 8వ సం)
8. గడ్డి గాదం భోజనం చేస్తున్నా (పుట- 49,8వ సం)
9. మన ఓటు - మన భవిష్యత్తు (పుట-49, 8వ సం)
10. పక పకా నవ్వింది (పుట- 51, 8వ సం)
11. నడిమంత్రపు సిరి (పుట-52, 8వ సం)
12. ఆ! మీరు ఆర్చేవారా! తీర్చేవారా! (పుట-52, 8వ సం)
13. గూడు పురాణీ (పుట-57, 8వ సం)
14. ముసుగులో గుద్దులాట (పుట-59, 8వ సం)
15. వంటా గింటా, పిల్లా పీచూ, మాటా మంతీ, మొగుడూ గిగుడూ (పుట-84, 8వ సం)
16. దుడుకు కంటే దూకుడు వ్యవహారం (పుట-95, 8వ సం)
17 గణగణ మంటున్నాయి (పుట-96, 8వ సం)
18. ఆ ఏడుపేదో ఏడవకుండా ఏడవచ్చు కదా! (పుట-96,8వ సం)
19. చీకటి మబ్బులు కమ్మేసాయి (పుట- 133, 8వ సం)
20. కొట్టే చేయి, తిట్టే నోరు పూరకుండవు (పుట-17, 10వ సం)

21. అరంగుళం సంధిస్తే ఆమడ దూరం ఆక్రమించే గోపిగారికి ఎక్కడలేని ధైర్యం వచ్చింది (పుట–19, 10వ సం)

22. మని సన్నాక కాసింత కళాపోషనుండాలి (పుట–99, 10వ సం)

23. జీవితం ఓ విచిత్రమైన ప్రయాణం. దాని గమనం, గమ్యం, అర్థం, పరమార్థం, ఎంత మందికి నిజంగా తెలుసండి (పుట–103, 10వ సం)

24. ఆడబడుచు అర్ధమొగుడంటారు (పుట –22, 11వ సం)

25. కబుర్లతో కడుపు నిండదు (పుట–26, 11వ సం)

26. గుండెరాయి చేసుకోవడం (పుట–35, 11వ)

27. గుండె జలదరించించి (పుట– 54,11వ సం)

28. పట్టుమని పదారేళ్ళురా (పుట –81,11వ)

29. ఒళ్ళుమంట (పుట–349, 11వ)

30. కడుపు చల్లగా (పుట 349, 11వ)

అమెరికా తెలుగు రచయిత్రులు రాసిన అమెరికా తెలుగు కథల్లో తగనరీతిలో నుడికారాలను ఉపయోగించి కథలను రాశారు. అవి చదివినకొద్ది మనలను చదివింపజేస్తాయి.

5.2.4.1. జాతీయాలు:

భావ వినిమయానికి సాధనం భాష. భావ వ్యక్తీకరణ అనేది సందర్భానుసారంగా ఉంటుంది. భావగాఢత కోసం, శ్రోత మనస్సుకు హత్తుకునేలా చెప్పడానికి జాతీయాలు ఉపయోగపడతాయి. ఇవి భాషకు బలాన్ని చేకూరుస్తాయి. ప్రతి భాషలోనూ జాతీయాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఏ భాషావ్యవహర్త రచయితైన ఆ భాషలోని జాతీయాలను ఒంటబట్టించుకొని, సందర్భానుసారంగా ప్రయోగిస్తే ఆ కథ రాణిస్తుంది.

"Familiarity with a wide range of idiomatic expressions, and the ability to use them appropriately in context, are among the distinguishing marks of a native like command of English"[39]. ఆయా భాషావ్యవహర్తలకు మాత్రమే జాతీయాలు సొంతమై ఉంటాయి.

జాతీయానికి చమత్కారం, నుడికారం, నుడికట్టు, పలుకబడి, భాషీయం అనే పర్యాయపదాలున్నాయి. "An idiom is a combination of two or more words which function as unit of meaning

idiomatic expressions are units of meaning, non -- idiomatic expressions, conversely, are made up of district meaningful parts"[40] అని నిర్వచించారు భాషావేత్తలు.

ఏ భాషకైన తనదైన ప్రత్యేక నుడికారపు సొంపు ఉంటుంది. ఇది ఆ భాషకు పరంపరంగా సిద్ధించిన సాంస్కృతిక లక్షణం. జాతీయాలు భాషకు పుష్టిని, సొగసును ఇస్తాయి. భాషకు తమదైన ప్రత్యేకతను కలిగిస్తాయి."పదాలకున్న సహజార్థాన్ని మరుగుపరచి విలక్షణమైన అర్థంలో ప్రయోగించబడే పదాలు లేదా పదబంధాలనే జాతీయాలు'[41] అంటారని భాషా శాస్త్రవేత్తలు వివరించారు.

రచయితకు తమ కథల్లో చమత్కారంగా ఒక విషయాన్ని చెప్పడానికి లేదా మాటల్ని అందంగా తీర్చిదిద్దడానికి జాతీయాలను ప్రయోగిస్తుంటారు.

అమెరికా కథా రచయితలు పాత్రల మనస్తత్వ చిత్రీకరణకు సహజమైన సంభాషణలను మరింత వన్నె తెచ్చే విధంగా జాతీయాలను ఉపయోగించారు. జాతీయం అనేది ఒక ప్రత్యేక అర్థంలో, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రయోగించబడుతుంది. అమెరికా తెలుగు కథల్లో జాతీయాలు ఈ విధంగా ఉన్నాయి.

1. గంతకు తగ్గ బొంత (పుట- 27, 1వ)
2. వేడినీళ్లకు చల్లనీరు తోడుగా (పుట -84, 1వ)
3. ఏ పుట్టలో ఏ పాము ఉందో (పుట- 2, 5వ)
4. మనసుంటే మార్గం వుండకపోదు (పుట- 5, 7వ సం)
5. ఇంట గెలిచి రచ్చ గెలవడం (పుట-41, 7వ సం)
6. రెండు తెప్పలమీద కాలేస్తే నది దాటగలమా (పుట-52, 8వ సం)
7. ఇల్లు కట్టిచూడు, పెళ్లి చేసి చూడు (పుట-182, 8వ సం)
8. కప్పం కట్టి పడుకొండి (పుట - 195, 8వ సం)
9. వ్రతం చెడ్డా ఫలం దక్కినందుకు (పుట- 37, 9వ, సం)
10. చేసుకున్నవాళ్ళకి చేసుకున్నంత (పుట -38, 9వ సం)
11. అసలెకోతి, కల్లుతాగింది, నిప్పుతొక్కింది అన్నట్లు(పుట-89, 10వ సం)
12. రాముడు మంచి బాలుడు (పుట-107, 10వ సం)
13. నిమ్మకు నీరెత్తినట్లు (పుట -48,11వ సం)

14. బెల్లంకొట్టిన రాయిలా (పుట- 48, 11వ సం)

15. మూటాముల్లె సర్దుకుని (పుట- 52,11వ సం)

16 గుడ్లప్పగించి (పుట-59, 11వ సం)

17 ఉలుకు పలుకు (పుట -59, 11వ సం)

18 అరవిరసిన బొండెమల్లెలా ఉన్నది (పుట-138, 11వ సం)

19 అక్కరకు రాని చుట్టం (పుట - 297, 11వ సం)

20 పప్పులో కాలెస్సేవు (పుట-300,11వ సం)

అమెరికా తెలుగు రచయిత్రులు రాసిన అమెరికా తెలుగు కథల్లోని జాతీయాలు కొన్ని తెలియ పరిచడమైంది.

5.2.4.3. సామెతలు:

చెప్ప దలచుకున్న విషయాన్ని ఆకర్షణీయంగా, ప్రభోధాత్మకంగా, శక్తివంతంగా చెప్పడానికి సామెతలు వాడటం పరిపాటి. నిత్య వ్యవహారంలో కూడా ప్రజల సంభాషణలో నోటినుంచి సామెతలు జాలువారతూ ఉంటాయి. రచయితలు సామెతల్ని ప్రయోగించి తమ రచనల్ని మరింత పటుత్వాన్ని చేకూరుస్తారు. సందరానుసారంగా సామెతను ప్రయోగించటం చక్కని విందు భోజనం లాంటిది. సామెతలోని వస్తువు ప్రధాన లక్షణం. "Most of the commonly used proverbs are metaphors drawn from life or the observation of nature or are terse summaries of experience"[42]అంటాడు Archor Taylor.

సామెతకు నానుడి,లోకోక్తి, శాస్త్రం, జనశ్రుతి మొదలైన పర్యాయ పదాలు ఉన్నాయి. సామెతను పలువురు పలువిధాలుగా నిర్వచించారు. "Proverbs are short and witty traditional expressions that arise as a part of everyday discourse as well as in the more highly structured situation of education and judicial proceedings. Such Proverb is small statement of an approach to a recurrent problem, Proverbs take a personal circumstance and emboding it in impersonal and witty form, proverbs are nearly always stated in the form of a single sentence' అంటారు రోజర్ అబ్రహామ్స్ (Roger D. Abrahams)"[43]. (ముద్దంశెట్టి హనుమంతరావుగారి నవలలు - ఒక పరిశీలన, కుడిపూడి పరిపూర్ణ - పుట-364)

సామెతలు సంక్షిప్తంగా ఉండటం, వాక్యరూపంగా ఉండటం, అనుభవరూపంగా ఉండటం, ఉపదేశాత్మకంగా ఉండటం, వాఖ్యార్థం కంటే వ్యంగ్యార్థం ప్రాధానంగా ఉండటం అనే లక్షణాలు కలిగి ఉన్నాయి.

సామెతలు ఒకరు రచించినవి కావు. ఇవి సమాజ సమిష్ఠ జీవన మధనంలా పేరిన మీగడవంటివి. నుడికారపు సొంపు తెలిసిన ఏ రచయితయినా సామెతలను తన రచనల్లో పొదుగుకోకుండా ఉండలేదు. జన జీవనంలో కలిసిపోయిన సామెతలను సందర్భోచితంగా రచనల్లో వాడుకోవడం వల్ల సామెత వర్ణ్య వస్తువుకు సహాయకారిగా ఉండి ఆ రచన పాఠక హృదయానికి హత్తుకోవడమనే ప్రయోజనాన్ని నెరవేరుస్తుంది.

సజీవమైంది భాష. సామెతలు, జాతీయాలు ఆ భాష గొప్పతనాన్ని తెలుపుతాయి. సామెతలు మచ్చుతునకగా ఉంటాయి. ఇవిలేని భాషలు లేవంటే ఆశ్చర్యపోవక్కరలేదు. భాషకు తీయదనాన్ని చేకూరుస్తాయి.

ఏ భాషలోనైన వెలకట్టలేని ఆభరణాల్లా ఉంటాయి సామెతలు. మానవుని నిత్యజీవితంలో అనుభవాల్లోంచి సందర్భానుగుణంగా చెప్పబడి, తర్వాత కాలంలో ప్రముఖ ప్రాచుర్యాన్ని పొందేవిగా సామెతలు నిలుస్తాయి. అల్పాక్షరాలలోని అనల్పార్థాన్ని తెలియపరచి గత స్మృతులను గుర్తు చేస్తూ, ప్రజల భాషలోని లోకవ్యవహారంలో విరివిరిగా ప్రచారాన్ని పొందుతూ, జాతి సంస్కృతి, సాంప్రదాయాల్ని వెదజల్లుతూ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంఘిక, మత, సాహిత్య విషయాలను తెలియజేస్తూ వ్యవహర్త ద్వారా చెవులకు ఇంపును కలిగిస్తాయి సామెతలు. ఒక్కమాటలో చెప్పాలంటే సామెతలు సమాజాన్ని ప్రతిబింబించే నిలువుటద్దాలు.

తాను చెప్పదలచుకున్న భావాన్ని వ్యంగ్యంగానో, వక్రంగానో, రమ్యంగానో ఉపమాన సహితంగానో, పాఠకునికి అందివ్వాలని, రచయితలు చేసే ప్రయత్నాలకు సామెతలు సాధనాల్లా ఉంటాయి.

అమెరికా తెలుగు కథల్లో సామెతలు విస్తృతంగా కనిపిస్తాయి. ఒక సంగతిని శక్తివంతంగా చెప్పడానికి ఆయన సామెతను ఆశ్రయిస్తారు. వారు రచించిన కథల సంకలనాల్లో కొన్ని సామెతలున్నాయి.

1. మంత్రాలకు చింతకాయలు రాలవు (పుట- 47, 1వ సం)
2. ఎంత చెట్టుకంత గాలి (పుట-13, 3వ)
3. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టు (పుట- 75, 7వ సం)
4. స్వర్గానికి పోయినా సవితిపోరు తప్పదన్నట్టు (పుట- 106,7వ సం)
5. దేవుడు వరం ఇచ్చేడు కానీ పూజారి వరం ఇవ్వలేదన్నట్టు (పుట- 122,7వ సం)
6. ఏ ఎండకాగొడుగు పట్టాలమ్మా (పుట- 124,7వ సం)
7. అవ్వాకావాలి బువ్వాకావాలి కావాలన్నట్టుందీ వాదన (పుట-33, 8వ సం)

8. ఒకే ఒరలో రెండు కత్తులుంచి నట్టు(పుట-33, 8వ సం)

9. కత్తివాటుకి నెత్తురుచుక్క లేకుండా (పుట-51, 8వ సం)

10. పప్పులేం నా దగ్గర ఉడకవు (పుట-54, 8వ సం)

11. బుద్ధుడికి బోధిచెట్టు క్రింద జ్ఞానోదయం కలిగినట్టు (పుట-54, 8వ, సం)

12. తా పట్టిన కుందేలుకు మూడేకాళ్ళు అన్న వితండవాదం (పుట-67, 8వ సం)

13. సందు దొరికితే దుప్పట్లో దూరే రకమని (పుట-89, 8వ సం)

14. అడకత్తెరలో పోకచెక్క (పుట - 116,8వ సం)

15. చిర్నవ్వుకీ చింకి చేటకీ కూడా వెలకట్టే దేశం (పుట-122, 8వ సం)

16. చెరువుల్లో కప్పల్లా (పుట- 133, 8వ సం)

17. సాయిబు సంపాదన బాబు కుట్టుకూలికి చాలదనట్టు (పుట-137, 8వ సం)

18. పెళ్లికెళుతూ పిల్లిని చంకనెట్టుకు వెళ్ళినట్టు (పుట-177, 8వ సం)

19. దొంగలు పడిన ఆర్నెల్లకి కుక్క మొరిగిందట (పుట-27,11వ సం)

20. ఆలస్యం అమృతం విషం (పుట -41, 9వ, సం)

21. చాపకింద నీరులా (పుట-81,9వ సం)

22. కాలుకాలిన పిల్లిలా (పుట-149, 9వ సం)

23. నిప్పు తొక్కిన కోతిలా చిందులు వేయడం (పుట- 149,9వ, సం)

24. కొట్టే చేయి, తిట్టే నోరు వూరకుండలేవు (పుట- 17, 10వ సం)

25. అరంగుళం సంధిస్తే ఆమడదూరం ఆక్రమించినట్టు (పుట -19, 10వ సం)

26. నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుందంటారు (పుట- 295, 11వ సం)

27. మూడుపూవులు ఆరుకాయలు (పుట- 295, 11వ సం)

"అమెరికా తెలుగు" కథల్లో అమెరికా తెలుగు రచయితలు కొన్ని సామెతలువాడి కథలకు మంచి పటుత్వాన్ని చేకుర్చారు. పాఠకునిలో సృజనాత్మకత కలిగించే విధంగా ఈ సామెతలున్నాయి. పై విధంగా కొన్ని సామెతలను తెలియజేయడమైంది.

5.2.4.4. ఆంగ్ల పదాలు

అమెరికా తెలుగు కథల్లో ఎక్కువగా ఆంగ్లపదాలు ఉపయోగించారు. అందులో కొన్ని.

ఆంగ్లపదం		దానికి అనువాద ప్రాయమైన తెలుగుమాట		కథపేరు
Peodiatrics	-	పాదవైద్యశాస్త్రం	-	వంచన
Phisosophycal	-	తత్త్వశాస్త్రం	-	దాంపత్యానికి అనుబంధం
Psychologist	-	తత్త్వశాస్త్రం	-	దాంపత్యానికి అనుబంధం
Geology	-	భూగర్భశాస్త్రం	-	నిరుద్యోగ పర్వం
Disappoint	-	నిరాశ	-	అలవాట్లు పొరపాట్లు
React	-	స్పందించలేదు	-	అలవాట్లు పొరపాట్లు
Pressure	-	ఒత్తిడి	-	అలవాట్లు పొరపాట్లు
Sunset	-	సూర్యాస్తమయం	-	కటిక చీకట్లో కాంతి వర్షం
Planetorium	-	నక్షత్ర మండలం	-	కటిక చీకట్లో కాంతి వర్షం
Occurrence	-	సంభవించిన	-	కటిక చీకట్లో కాంతి వర్షం
Meteor shower	-	ఉల్కాపాతం	-	కటిక చీకట్లో కాంతి వర్షం
Luggage cart	-	సామాన్ల బండి	-	తప్పెవరిది
Mustard color	-	ఆవాలు రంగు	-	ఆవగింజ ఆంతర్యం
Spring cock ou	-	బయటకు నడిచిన వంటమనిషి	-	పాసింగ్ ఫేజ్
Annulment	-	కొట్టివేయుట, రద్దు చేయుట	-	నిర్ణయం
Contonmented	-	సైనికులు ఉండుస్థలం	-	వాలంటైన్స్ డే
Transfusion	-	ఒకరి నుండి మరి ఒకరికి ద్రవం మార్చుట	-	వాలంటైన్స్ డే
Multiple	-	గుణిజం	-	భూతవైద్యం
Psychiatryis	-	మానసిక వైద్యులు	-	భూతవైద్యం

Mental dipression	- మానసిక మాద్యత	- భూతవైద్యం
Surprise	- ఆశ్చర్యం (లేక) విస్మయం	- సర్ ప్రైజ్
Cutting edge society	- అత్యాధునికమైన సమాజం	- జీవిత చక్రం
Broad casting	- విస్తారంగా వ్యాపించిన	- మెడ్ ఇన్ అమెరికా
Dresser	- అలంకరించు కోవడం	- మెడ్ ఇన్ అమెరికా
Emigrant	- వలసపోయిన	- మెడ్ ఇన్ అమెరికా
Statistics	- సాంఖ్యకశాస్త్రం	- మెడ్ ఇన్ అమెరికా
Rudeness	- అనాగరికం	- ఆట
Vacation	- సెలవు	- ఆట
Unsafe region	- సురక్షితం ప్రాంతం	- ఆట
Marketability	- అమ్మకపు	- ఆట
Blood Pressure	- రక్తపోటు	- ఆట
Activities	- కార్యకలాపాలు	- విలువలు
Overseas trip	- విదేశీ యాత్ర	- విలువలు
Wellbeing	- శ్రేయస్సు	- విలువలు
Responsibility	- బాధ్యత	- విలువలు
Resume	- పునఃప్రారంభం	- విలువలు
Proficiency	- నైపుణ్యత	- విలువలు
Gangs	- ముఠాలు	- విలువలు
Concepet	- భావన	- విలువలు
Impressive	- ఆకట్టుకునే	- విలువలు
Financial support	- ఆర్థిక మద్దతు	- విలువలు
Convenien	- అనుకూలమైన	- విలువలు

Alienated	-	పరాధీనం	-	విలువలు
Principles	-	సూత్రాలు	-	విలువలు
Moral values	-	నైతికవిలువలు	-	విలువలు
Unconditionally	-	బేషరతుగా	-	విలువలు
Reminding me	-	నాకు గుర్తు	-	విలువలు
Sincere	-	నిజాయితీ	-	విలువలు
Regurgitate	-	ద్రవాలు వెళ్ళగక్కుతాయి	-	విలువలు
Investigation	-	విచారణ	-	గోవింద! గోవింద! గోంగూరా! గోహూవిందా
Kidding	-	తమాషా	-	గోవింద! గోవింద! గోంగూరా! గోహూవిందా
Uncomfortable	-	అసౌకర్యవంతమైన	-	గోవింద! గోవింద! గోంగూరా! గోహూవిందా
Smoky Mountains	-	స్మోకీ పర్వతాలు	-	స్మోకి మౌంటెన్స్
Hair shaft	-	జుట్టు షాఫ్ట్	-	రెండో జులపాల కథ
Permission	-	అనుమతి	-	తాడు తెగిన గాలిపటం
Compass rose	-	దిక్సూచి పెరిగింది	-	మార్పు
Intensive	-	తీవ్రమైన	-	మార్పు
Easthetics	-	రసజ్ఞానశాస్త్రం	-	వీరిగాడి వలస
Hypocrisy	-	కపటనాటకం	-	ఒయ్యారం
Extremes	-	మిక్కిలి అధికమైన	-	ఒయ్యారం
Artificical	-	కృత్రిమమైన, వాస్తవంకాని	-	ఒయ్యారం
Recreation	-	వినోదకాలక్షేపం	-	ఏ నైట్ ఆన్ ది సిక్త్ స్ట్రీట్
Immediately	-	వెంటనే	-	ప్రయాణం
Wander land	-	ఒకచోట నుంచి ఇంకో చోటకు సంచరించేవారు	-	ప్రయాణం

Snow storm	–	మంచు తుఫాను	–	స్నో స్టార్మ్
Dormitorees	–	నిద్రపోవుగది	–	కలయిదనీ నిజమిదని తెలియదులే
Microscope	–	సూక్ష్మదర్శిని	–	కలయిదనీ నిజమిదని తెలియదులే
Advanced	–	ఆధునిక	–	కలయిదనీ నిజమిదని తెలియదుల
Yenkees	–	అమెరికా దేశపువారు	–	కలయిదనీ నిజమిదని తెలియదులే
Sponsor	–	ఆదరించువాడు	–	కలయిదనీ నిజమిదని తెలియదులే
Neuroloiasist	–	నాడీమండల వైద్యుడు	–	ఫష్ దట్ గాట్ అవే
Paediatricstion	–	శిశువైద్యుడు	–	గుగ్గిళ్ళమ్మ గుడి
Believe	–	నమ్మకముంచు	–	స్టిలే ఏన్ ఇండియన్
Remember	–	జ్ఞాపకముంచుకొను	–	స్టిల్ ఏన్ ఇండియన్
Immature	–	పూర్తిగా పెరగని	–	స్టిల్ ఏన్ ఇండియన్
Under statement	–	సాధారణంగా తెల్పు	–	సర్‌ప్రైజ్ పార్టీ
Entertionment	–	ఆనందపరచుట	–	సర్‌ప్రైజ్ పార్టీ
Emergency exit	–	తక్షణమే వెలుపలకి పోవుదారి	–	సంకట్ కాల్ మే బాహర్ జానేగా
Basement	–	అడుగుమట్టం	–	క్రిస్‌మస్ పార్టీ
Crakars	–	పగలగల వస్తువు (టపాకాయ)	–	క్రిస్‌మస్ పార్టీ
Living room	–	నివసించే గది	–	క్రిస్‌మస్ పార్టీ
Comforter	–	ఓదార్చువాడు	–	క్రిస్‌మస్ పార్టీ
Jungle	–	చిట్ట అడవి	–	నగరంలో నాలుగు పావు గంటలు
Interview	–	నేరుగా మాట్లాడుట	–	నగరంలో నాలుగు పావు గంటలు
Technologies	–	సాంకేతికతలు	–	నగరంలో నాలుగు పావు గంటలు
Invisible camera	–	అదృశ్య కెమెరా	–	నగరంలో నాలుగు పావు గంటలు

Main frames	- ప్రధాన ఫ్రేములు	- నగరంలో నాలుగు పావు గంటలు
Citizenship	- పౌరసత్వం	- నగరంలో నాలుగు పావు గంటలు
Political asylums	- రాజకీయ శరణాలయాలు	- నగరంలో నాలుగు పావు గంటలు
Ware housing	- సామాను హౌసింగ్	- నగరంలో నాలుగు పావు గంటలు
Decisions	- నిర్ణయాలు	- నగరంలో నాలుగు పావు గంటలు
Permafrost	- ఘనీభవించిన మంచు	- భయం
Northern lights	- ఉత్తర జ్యోతులు	- భయం
Hibernation	- శీతనిద్ర	- భయం
Opportunity	- అవకాశం	- వెనుదిరిగితే
Soul satisfaction	- ఆత్మ సంతృప్తి	- వెనుదిరిగితే
Conscious	- చేతన	- వెనుదిరిగితే
Self-centered	- స్వీయ కేంద్రీకృత	- వెనుదిరిగితే
Stinks	- దుర్గంధంతో	- జానకి
Pretty	- అందంగా	- జానకి
Grow up	- ఎదుగు	- జానకి
Different	- వివిధ	- జానకి
Anthology	- సంపుటి	- స్వాన్ రివర్
Cafeteria	- ఫలహారశాల	- తోడు
Left over	- ఆవిర్భవించినవి	- తోడు
Strict vegetarian	- కఠినమైన శాఖాహారం	- తోడు
Emotional	- భావోద్వేగం	- తోడు
Inconvenient time	- అసౌకర్యం సమయం	- తోడు
Home sick	- ఇంటిపై బెంగ	- తోడు

Moral support	-	నైతిక విలువలు	-	తోడు
Obedien	-	ఆజ్ఞప్రకారం	-	తోడు
Guilty feeling	-	నేర భావన	-	తోడు
Procedure	-	విధానం	-	తోడు
Excitement	-	ఉత్సాహం	-	తోడు
Disaster	-	విపత్తు	-	తోడు
Worse	-	అధ్వాన్నం	-	తోడు
Prestigious	-	ప్రతిష్టాత్మక	-	తోడు
Biological	-	జీవశాస్త్రం	-	నిన్ను నిన్నుగా ప్రేమించు
Re-assignment	-	తిరిగి అప్పగించిన	-	నిన్ను నిన్నుగా ప్రేమించు
Replacement therapy	-	పునఃస్థాపన చికిత్స	-	నిన్ను నిన్నుగా ప్రేమించు
Discussion	-	చర్చ	-	అమ్మా! నాకు పెళ్ళి చెయ్యవూ
Social outcast	-	సామాజిక చండాలుడు	-	అమ్మా! నాకు పెళ్ళి చెయ్యవూ
Multiplication	-	గుణకారం	-	పెట్టెబయట
Productive	-	ఉత్పాదకత	-	పెట్టెబయట
Innovative	-	వినూత్నమైన	-	పెట్టెబయట
Creativity	-	సృజనాత్మకత	-	పెట్టెబయట
Riddle	-	పొడుపుకథ	-	పెట్టెబయట
Nuisance	-	విసుగుగా	-	పెట్టెబయట
Leaves	-	ఆకులు	-	పెట్టెబయట
Alive	-	సజీవంగా	-	పెట్టెబయట
Nonsense	-	అర్థంలేని	-	పెట్టెబయట
A glove	-	ఒక తొడుగు	-	పెట్టెబయట

Logic	–	తర్కం	–	పెట్టెబయట
Feminists	–	స్త్రీవాదులు	–	పెట్టెబయట
Out of the box	–	పెట్టె బయట	–	పెట్టెబయట
Fad	–	సంచలన	–	పెట్టెబయట
Alphabet	–	వర్ణమాల	–	పెట్టెబయట
Proven facts	–	నిరూపితమ్కెన నిజాలు	–	పెట్టెబయట
Satellite	–	ఉపగ్రహం	–	పెట్టెబయట
Major	–	ప్రధాన	–	లోకరీతి
Gym	–	వ్యాయామశాల	–	లోకరీతి
Peace	–	శాంతి	–	లోకరీతి
Good citizen	–	మంచి పౌరుడు	–	లోకరీతి
Anthropology	–	పురావస్తు	–	లోకరీతి
Religion	–	మతం	–	తికమక
Moderate	–	మోస్తరు	–	తికమక
Traditional	–	సంప్రదాయం	–	తికమక
Philosophy	–	తత్వశాస్త్రం	–	తికమక
Courtship	–	ప్రణయ	–	తికమక
Supervision	–	పర్యవేక్షణ	–	తికమక
Pressure	–	ఒత్తిడి	–	తికమక
Prestige issue	–	ప్రతిష్ట సమస్య	–	తికమక
Bad example	–	చెడ్డ ఉదాహరణ	–	తికమక
Plans	–	ప్రణాళికలు	–	తికమక
Western music	–	పాశ్చాత్య సంగీతం	–	తికమక

Manners	–	సభ్యత	–	తికమక
Advantage	–	ప్రయోజనం	–	తికమక
Extreme	–	తీవ్రమైన	–	తికమక
Pleasant surprise	–	ఆనందకరమైన ఆశ్చర్యం	–	తికమక
Unfaithful	–	ద్రోహం	–	తికమక
Motivation	–	ప్రేరణ	–	తికమక
Forever	–	ఎప్పటికీ	–	అధమంలో ప్రథమం
Activity	–	కార్యాచరణ	–	అనుకూల ప్రతికూలాలు
Distinction	–	వ్యత్యాసం	–	అనుకూల ప్రతికూలాలు

5.2.4.5. మాండలికాలు

ఏ రచయితకైనా తన రచనలపై ప్రాంతీయ ప్రభావం తప్పక ఉంటుంది. గ్రామాల్లో ఉండే మాండలికాలు అమెరికా తెలుగు కథల్లో కనిపిస్తాయి. అమెరికా తెలుగు రచయితలు తన కథా రచనలో ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాల మాండలికాలతో పాటు తెలంగాణ మాండలికం, రాయలసీమ మాండలికం కూడా ఉపయోగించారు. అమెరికా తెలుగు కథా సంకలనాల్లో మాండలికాలను ఈ విధంగా చూడవచ్చు. ఉదాహరణకి,

"మీ మాటలు చాలు బాబూ! ఆ డబ్బు నేనట్టుకెళ్తే నీ నిజాయితీకి ఇలవ కట్టుకొచ్చావా అని ఇంటిది కూడు కూడా పెట్టదు. నీకు తెలవదు, బాబూ. తక్కువకులంలో పుట్టినా, సాలా నిక్కచ్చయిన మడిసి బాబూ. అని కళ్ళు తుడుచుకుంటూ వెళిపోతున్నాడు రంగన్న"[44] అంటూ కోస్తా మాండలికం వాడుతూ కష్టపడి పనిచేస్తున్నవారి యాసతో కూడిన భాష ఇక్కడ కనిపిస్తుంది.

"ప్రతి స్పందన" కథలో తెలంగాణ మాండలికం భాష ఇలా కనిపిస్తుంది. "ఏం చెప్పను బిడ్డా, ఈ ఊర్లోనే పుట్టినా, ఇక్కడే పెరిగినా, రెక్కాడినన్నాళ్ళు పని జేసినా. ఇద్దరు కొడుకుల్ని సాకి పెళ్లిండ్లు జేసినా. నా పెనిమిటి చనిపోయిండు. నా కోడండ్లు వట్టి గయ్యాలోల్లు. నన్ను జూడరు. నా బిడ్డలు మంచోల్లేగాని వాళ్ళ తిప్పలు వాళ్ళు పడుతుండ్రు. నేనెందుకు వాళ్ళకు బరువు గావాలె అని ఇలా అడుక్కుని తింటుండా..."[45] అంటూ చక్కని మాండలికాన్ని వాడారు.

కడపజిల్లా మాండలిక భాష తెలియని వారికి "నత్వం శోచితు మర్హసి" అనే కథలో మనకు తెలియజేశారు రచయిత. అందులో మాండలికం ఈ విధంగా ఉంది. "ఊపిరి అందడంల్యా. యమకల్లో నొప్పి. కాలు వూడిరాకంటే ఊపిరి బిగిసి సస్తాననిస్తాంది. బాగన్నా యిరక్కపాయనే. నాకు మొగతాడు కుట్టకపోతేనేమి, సెప్పినమాట యినపోతినా నేను?! మా రామునికి మెలకవొచ్చి లేస్తే బాగుండు. నన్ను కట్టేసిన మామిడిచెట్టు పక్కనే ఆరుబయట పండుకోనుండాడు. నాకు మతిబోతాన్నిట్టుగా వుండాది. మగతగా మబ్బుగమ్మినట్టు...వొగేల నిజ్జంగానే నేను సస్తే మా రాముడు తట్టుకోగలుగుతాడా! సముదాయించేదానికి వాళ్ళమ్మా నాయనా గూడా ఊళ్ళో లేరే! నాకు మగదాడు కుట్టొద్దని మా రాముడు యంత ఆగం జేసినా పిల్లకాయవు, నీకు తెలీదు నోరుముయ్యరా! పొయ్యి పుస్తకం బట్టి సదూకోపో అని మూసేసిరి దబ్బణం తో నా ముక్కుకు బొక్కబెట్టి నూనె బూసిన నూలుతాడు ఆ బొక్కలో గుండా సఱ్రున లాగి కట్టేసిరి. శారెడు రగతం కారిపాయ. నాలుగు రోజులు అవస్థబడితి. వల్ల మానిపాయ"[46].

పైన తెలిపిన విధంగా కాక కొన్ని మాండలిక పదాలు మనకు కనిపిస్తాయి. అమెరికా తెలుగు కథల్లో మన ప్రాంతం నుంచి అమెరికా వెళ్ళి మాండలికం ఉపయోగించి మంచి కథలు రాశారు అమెరికా తెలుగు రచయితలు. అందులో ఉదాహరణకు కొన్ని పదాలు చూసినట్లైతే కింది విధం ఉన్నాయి. ముల్లుగఱ్ఱ –ఎద్దులకు చురుక తగిలించి వేగంగా నడిపించడానికి వాడే కఱ్ఱ దీనికి చిన్న ఇనుప ముల్లు ఉంటుంది.

తలుగు – పశువులను కట్టేయడానికి వాడే తాడు లేదా ఇనుప గొలుసు.

మోర – మెడ, మెడపైని తల భాగం

మొగతాడు – ముక్కుతాడు

దొక్కలు – డొక్కలు

కాడి – ఎద్దుల జత

నారు – జాతి

నట్టు –రోగం

ఇరసాలు – (ఇరు – రెండు, సాలు–దున్ను) నిలువుగా ఒకసారి మళ్ళీ అడ్డంగా ఒకసారి దున్నటం

ఆగం– అల్లరి లేదా నిరసన

దబ్బణం – సూదిలాంటిదే, కానీ సూదికంటే చాలా పెద్దది. దీనిని బస్తాలు కుట్టడానికి ఉపయోగిస్తారు.

చెంగనాలు – చిన్న దూడలు వేసే గంతులు

గంగడోలు – పశువులు గొంతు కింద వేలాడే చర్మ

నల్లకప్పేసింది – అనారోగ్యంతో ఉన్న పశువుల చర్మం నిగారింపు తగ్గుతుంది.

పైన ఉన్నపదాలను ఉపయోగించి రాయలసీమ మాండలికంతో చక్కని కథలు రాశారు అమెరికా తెలుగు రచయితలు.

5.2.5. వర్ణన:

వర్ణన ప్రధానమైన రచనని ఈ రోజుల్లో "స్కెచ్" అంటాం. వర్ణన అంటే వివరించడం. వర్ణన కథాకథనంలో అంతర్భాగంగా ఉంది. కథలోని పరిస్థితులకు లేదా మనోభావాలకు అనుగుణంగా రూపొంది కథను పరిపుష్టం చేస్తుంది. వర్ణన వల్ల ఆయా విషయాలు లేదా వస్తుగుణం అనేక కోణాల్లో ప్రకాశిస్తుంది. అందుకే "కథలోని వర్ణనలు వస్తువర్ణనకు రూపవర్ణనకు, భావవర్ణనకు సంబంధించి ఉంటాయని సామాన్యంగా ఈ మూడింటిని వర్ణనలనే వ్యవహరిస్తారని"[47] ఆచార్య పింగళి లక్ష్మీకాంతం అభిప్రాయపడ్డారు.

"కథానికకు కళా సౌందర్యాన్ని తాత్విక స్నిగ్ధతను చేకూర్చే అంశం వర్ణనలు, వాక్యాలు"[48]

"కథావస్తువు సహకారమే వర్ణనకు ప్రయోజనం"[49] అంటే కథ రూపకల్పనకు దోహదం చేయడంతో పాటు కథాగమనానికి అడ్డురాకుండా పాఠకుల ఊహకు సహాయపడాలి. కథల్లో వర్ణనలు ప్రకృతికి సంబంధించినవి మాత్రమేకాక, వాటితోపాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులకు సంబంధించి, వ్యక్తుల మనస్తత్వాలకు సంబంధించి, ఆరాటాలకు, బెంగలకు సంబంధించి, భిన్న సంస్కృతులకు సంబంధించి, మాతృప్రేమకు సంబంధించి, వృద్ధుల సమస్యలకు సంబంధించి, మాతృభూమికి సంబంధించి, అమెరికన్ సంస్కృతికి సంబంధించిన వర్ణనలను తెలిపేవిగా ఉంటాయి. ఇవి సాధారణంగా వాస్తవికంగా, అంతర్గతంగా, ఊహాత్మకంగా, కొత్త అనుభవాలతో సహజంగా ఉన్నాయి. ఈ కథాసాహిత్యంలో ఎక్కువమంది కథా రచయితలు సందర్భాను సారంగా వర్ణనలు చేస్తూనే ఉన్నారు.

ఆభరణాలు స్త్రీలకు ఎంత అందాన్ని చేకూర్చుతాయో కథకు వర్ణనలు అలాంటివే. వర్ణనలు రచయిత తన చుట్టూ ఉన్న సంఘంలో తను చూస్తూన్న కష్టనష్టాలను, దురాచారాలను, పోగొట్టడానికి, మనస్థితిని, అంతరంగ దృష్టిని కథలో ఉన్న మౌలిక తత్వాన్ని వెలువరిస్తాయి. రచయిత అభిరుచికి, శైలికి ప్రతీకలుగా కనిపిస్తాయి. వర్ణనలలో పరిస్థితులను గురించి పరిస్థితులలో కథలో మనుషులుకావచ్చు, వాళ్ళున్న ఇల్లుకావచ్చు,

ఊరుకావచ్చు వాళ్ళుచేస్తున్న ఉద్యోగం కావచ్చు, వాళ్ళ మధ్యగల సంబంధాలు కావచ్చు, వాళ్ళ మనస్తత్వాలు కావచ్చును. పరిస్థితులు ప్రధానంగా ఉన్న రచనలలో వర్ణన ఎక్కువగా ఉంటుంది. చక్కని భాషాశైలిలో వర్ణనలు మన తెలుగు సాహిత్యంలో అనేకం ఉన్నాయి. కథకి వర్ణన ద్వారా శిల్ప సౌందర్యం ఏర్పడే విధంగా వస్తువుకు మెరుగులద్దె వర్ణనలు జోడించాలి. అందుకనుగుణంగా వర్ణనలు సంక్షిప్తంగా, సహజంగా, సుందరంగా, మధురంగా ఆహ్లాదంగా ఉండాలి. అలాంటి వర్ణనలు ఎంతబాగుంటే అంతా ఉన్నతంగా కథ ఉంటుంది. అవసరం లేని వర్ణనలు కథావస్తువును కనిపించకుండా కథను అస్తవ్యస్తం చేస్తాయి. అనవసర వర్ణనలు ఎక్కువైతే అవి పనికిరానివిగా ఉంటాయి. కథల్లో వర్ణనలు సందర్భాన్ని అనుసరించి, సంక్షిప్తంగా, సహజంగా, భావస్ఫోరకంగా ఉంటూ, చెప్పే అంశం సూటిగా, బలంగా పాఠకులకు చేరేవిధంగా అమెరికా తెలుగు కథలున్నాయి.

5.2.5.1. వస్తువర్ణన

వస్తువుకు ఇతివృత్తానికి సంబంధించిన అంశాలను కథానుగతంగా వర్ణించడం వస్తువర్ణన. సందర్భాన్ని అనుసరించి చిత్రించిన ప్రాకృతిక దృశ్యాలు, స్థలాది వర్ణనలు వస్తువర్ణనలవుతాయి. ఔచిత్యాన్ని పోషించి రచయిత తనకితోచిన దృక్పథం తీసుకుని వస్తువర్ణన చేస్తాడు. అతిసాధారణమైన వస్తువును తీసుకొని వర్ణించిన కథలు కూడా పాఠకులను ఆకర్షిస్తాయి. సమాజ శ్రేయస్సును కోరుకునే కథలు సంఘ సంస్కారం ధ్యేయంగా వుండే కథలు అమెరికా తెలుగు కథల్లో ఉన్నాయి. అమెరికా తెలుగు కథలు పరిశీలించినట్టయితే వస్తువర్ణన కథలు ఎక్కువగా ఉన్నాయి.

"మరణ ముహూర్తం" కథలో వర్ణన "ఆవిడకు అంత ధైర్యమే వుంటే ఈ కథ ఇంత దాకా ఎందుకు వస్తుంది. అందుకనే తను ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. అలా చేసినందువల్ల తన బాధలు తప్పకుండా పోతాయి. కానీ అతను మళ్ళీ ఇంకా ఎంతో కట్నం తీసుకుని ఇంకో అమ్మాయిని పెళ్ళి చేసుకుని, ఆ అమ్మాయిని కూడా హింసించడని గ్యారంటీ ఏమిటి? అదీకాక తన ఇద్దరు పిల్లలు సంగతి ఏమిటి? అందుకని ముందు అతన్ని చంపి, పిల్లలని కూడా చంపి, తను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది"[50].

"అమెరికాలో అద్దె కొంప" కథలో వర్ణన ఈ విధంగా ఉంది. "అమెరికా ఇళ్లలో వంట చెయ్యటానికి వంటగది అన్ని పరికరాలతో నిండి ఉంటుంది. నాలుగు పొయ్యలు ఉన్న గేస్ రేంజ్, రొట్టెలు బేక్ చెయ్యటానికి ఆవెన్, వంట పాత్రలు కడుగుటకు స్టెయిన్ లెస్ సింక్, నిరంతర నీటి సరఫరా, అందులో వేడి నీళ్లు, చన్నీళ్లు కలసి తగురీతిలో వెచ్చగా ఉన్న నీళ్లు రావటానికి కుళాయి ఉన్నాయి. కుకింగ్ రేంజి ప్రక్కన ఫ్రిజ్ ఉంది. లివింగ్ రూముకి, బెడ్ రూముకి వాయిదాలపై చెల్లించే పద్ధతిలో ఫర్నిచర్ కొన్నాను. స్వయంపాకం మొదలుపెట్టాను"[51].

"గూగుళ్ళమ్మగుడి" కథలో వర్ణన ఈ విధంగా ఉంది. "గ్రామంలో ఏ మూల ఏ మొగుడు తాగుడుకి అలవాటు పడినా అది పెళ్ళాం బ్లాగులో రాస్తుంది, వెంటనే గ్రామమంతటికి తెలుస్తుంది. మొన్నటికి మొన్న, వెంకాయమ్మ తన మొగుడు పీరయ్య తప్పతాగి తనని కొట్టిన విషయం గురించి బ్లాగులో వ్రాయడం, గ్రామస్తులందరు పీరయ్యని పంచాయితీ పెట్టి నిలేయడం వెంటవెంటనే జరిగాయి. గాడిదమీద ఊరేగించడం పాత పద్ధతి. గూగుల్ మీద వచ్చేళ "గొల్లపల్లె – గాడిద. కాం" ఫొటోలు, వివరాలు పెట్టి ప్రపంచమంతటా చాటడం, ఈ –మెయిల్ లిస్టులో దండోరా వేయించడం ఈ నాటి పద్ధతులు. ఇంతకు ముందు దేవుడికి కూడా భయపడని వాళ్ళు ఇప్పుడు గూగుల్‌కి దడుస్తున్నారు. ఒక దినపత్రికలో అచ్చేయిస్తే ఒక ఊరిలోనో, ఒక రాష్ట్రంలోనో, ఒక దేశంలోనో తెలుస్తుంది. అదే సెర్చింజిన్లకు అందేలా వెబ్ మీద పెడితే ఉచితంగా ప్రపంచమంతాతెలుస్తుంది అన్న నిజం గ్రామస్తులకు ఒక ఆయుధంలా మారింది. హింసా రాజకీయాలు తగ్గాయి. సారా తాగే పెళ్ళాలు భూతద్దంతో వెదికినా కనిపించడం లేదు"[52].

"అతని నవ్వు" కథలో "ఖరీదైన రెస్టారెంటు, ఖరీదైన మనుషులు, ఖరీదైన వాతావరణం. దాంతో సాధారణ అన్నపానీయాలు కూడా ఆ పరిసరాలకు తగ్గట్టుగా ఖరీదును సంతరించుకున్నాయి. కొనసాగిన వ్యాపార సంభాషణలు, ఛలోక్తుల నడుమ భోజనాన్ని ముగించారు సూర్య, క్లయింట్ టీం వాళ్ళు. అందరిదగ్గరా శెలవు తీసుకుని ఎయిర్ ఫోర్టుకి బయలుదేరాడు సూర్య"[53].

"అక్షరం పరమ పదం" కథలో "అమెరికాలో దిగి ముప్పై ఏళ్ళు దాటుతోంది...గత ఇరవై యేళ్లలోనూ ఏడు కంప్యూటర్లు అయేయి. అయిదున్నర ఇంచీల ఫ్లాపీలనుంచి అరచేతిలో ఆమలకములవలె ఇమిడిపోయేయి. సీడీల దాకా సాంకేతిక ఇంద్రజాలంలో పడి కొట్టుకుపోతున్నాను ఏటివాలులో ఓటు పడవలా...ఏటా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న న్యూ అండ్ ఇంప్రువుడు గాడ్జెట్టుల అడుగులకి మడుగులొత్తుతూ, నాతిచరామి అనుకుంటూ నడవకపోతే నా రాతలు కాల దోషం పట్టిపోతాయేమోనని భయం. అయిదురకాల తెలుగు ఫాంటులు మార్చాను నిత్య నూతనంగా వచ్చిపడుతున్న సిస్టముల వత్తిడికి ఓ పక్క గిలగిల్లాడుతూనే"[54] పై విధంగా అమెరికా తెలుగు కథలు వర్ణన, వస్తువును, ఇతివృత్తాన్ని, ప్రకాశమానం చేస్తున్నాయి.

5.2.5.2. ప్రకృతి వర్ణన

ప్రకృతి వర్ణనంటే సూర్యోదయం, సూర్యస్తమయం, నది, కోనేరు, వన సౌందర్యం మొదలైన ప్రకృతి దృశ్యాలను వర్ణించడమే. అమెరికా తెలుగు కథల్లో ప్రకృతి వర్ణనలు అతిమనోహరంగా ఉన్నాయి. అవి కొన్ని చోట్ల కథా సూచన చేస్తున్నట్లుగా, పాత్రల ప్రవర్తనను తెలియచేసే విధంగా ఉన్నాయి.

సుందరశ్రీ దువ్వూరి రాసిన "మంచుకురిసిన రాత్రి" కథలో వర్ణన ఈ విధంగా ఉంది. "బయట అప్పటికే ఒక అడుగు మంచు పడ్డట్టుంది. కారు మీద, కారు చుట్టూ గుట్టలు గుట్టలుగా ఉంది స్నో. అప్పటికే రెండు గంటల నుండి కుండపోతగా పడుతోంది మరి. నెమ్మదిగా క్లీన్ చేసి, కారులో కూర్చుని హీట్ స్టార్ట్ చేసుకుని, ఇంజన్ ఆన్ చేసి పార్కింగ్ లాట్ నుండి బయట పడ్డాడు. అమెరికాలో ఈ చలి ప్రదేశంలో ఎనిమిదేళ్ల నుండి ఉంటున్నా ఈ చలికి పూర్తిగా అలవాటు పడ్డట్టనిపించడం లేదు. ప్రతి చలికాలంలో ఓ వైరాగ్యం లాంటిది వస్తుంది... ఇంక ఇక్కడ ఉండకూడదు. ఏ ట్రాపికల్ ప్రదేశానికి ఫ్లోరిడాయో, కాలిఫోర్నియానో వెళ్ళిపోవాలనిపిస్తుంది. మళ్ళీ చలి తగ్గగానే ఆ సంగతే గుర్తుకురాదు"[55].

సాయి బ్రహ్మానందం గొర్తి రాసిన "ఊర్మిళ రేఖ" కథలో "చిత్రకూట పర్వతం. అనేక ఫల వృక్షాలు పూల సౌరభాలతో నిండి ఉంది. దానిక్రిందుగా, మందాకినీ నది ప్రవహిస్తోంది. భరద్వాజ ముని ఆశ్రమంలో విడిది అయ్యాక భరతుడు, అతని వెనుకే కౌసల్యం, సుమిత్ర మరియు కైకేయి అందరూ చిత్రకూట పర్వతం దక్షిన దిశగా పయనించారు. వశిష్ట మహర్షి, మంత్రి సుమంతుడు, గుహుడు, భరతుని ఆధ్యాత్మిక సలహాలదారు ధ్రితి, భరతుని సైనికులు అతని వెంటే బయల్దేరారు"[56].

చల్లా సత్యవతి రాసిన "పసివయసులు – పసిడి మనసులు" కథలో ప్రకృతి వర్ణన ఈ విధంగా ఉంది. ఆనాడు భోగి పండుగ. పండుగ కళంతా మైథిలీ వాళ్ళింట్లోనే వున్నట్లుంది. పిల్లలిద్దరూ మామిడితోరణాలపై వ్రేలాడదీయటానికి బంతిపూల దండలు గుచ్చుతున్నారు. క్రిందటి వారమే గదులన్నీ రంగవల్లులతో తీర్చిదిద్దారు. మైథిలి సన్నని గులాబీరంగు జరీ చీరపై శాలువా కప్పుకుని ఇంటి ముందున్న పూలను చూడడానికి వెళ్ళింది. రెండువైపులా వరుసలో నున్న కుండీలలోని పసుపు, తెలుపు చామంతులు, ఎర్రగులాబీలు తలలూపుతు ఆమెను పలకరించాయి. వాట్లను మురిపంగా చూసుకుంటూ పెరట్లోకి దారితీసింది. మంచుతో తడిసిన ముద్దమందారాలు, సువర్ణగన్నేరు, నందివర్ణనాలతో పూలసజ్జ నింపుకున్నది. దూరంగానున్న రంగు రంగుల డిసెంబరు పూలు, కాగడా మల్లెలు కూడ కోసి మాలకట్టే ప్రయత్నంలో వుండగా ఔట్ హౌస్ నుండి పనిమనిషి కూతురు మల్లి పెద్ద ఏడుపు, అంతకన్నా పెద్ద గొంతుతో తల్లి తిట్లు వినబడ్డాయి"[57]. డా. దారా. కె. సురేంద్ర రాసిన "అతని నవ్వు" కథలో "చీకటిరాత్రి దీపాల కాంతిలో నగరం శోభాయమానంగా కనబడుతోంది పై అంతస్తులో ఉన్న హొటల్ రూములో నుండి. కాంతి కాలుష్యం పుణ్యాన నేలమీద ఉన్న నగరవాసులకి ఆకాశంలోని నక్షత్రాలు కనబడకపోయినా, ఆకాశ హర్మ్యాలలో ఉన్నవాళ్ళకి మాత్రం నగర దీపాలే నక్షత్రల్లా కనబడుతున్నాయి"[58]. పై విధంగా అమెరికా తెలుగు కథల్లో ప్రకృతి వర్ణనతో కథలను నడిపించిన తీరు అద్భుతంగా ఉంది.

5.2.5.3. రూపవర్ణన

కథలోని పాత్రల మనస్తత్వ చిత్రణతో పాటు రూపచిత్రణ కూడా సమగ్రంగా సహజంగా చేయడం వల్ల ఆ పాత్ర పాఠకుని మనస్సులో ముద్రించుకుపోయే అవకాశం ఉంది. రూపురేఖల కట్టూ బొట్టూను సవివరంగా వర్ణించడం వల్ల పాత్రరూపం పాఠకుని మనోనేత్రం ముందు ప్రత్యక్షమై కథలో మమేకం కావడానికి వీలవుతుంది. రూపవర్ణన రచయిత పరిశీలనా శక్తి పై ఆధారపడి ఉంటుంది.

"స్మోకి మౌంటెన్స్" కథలో "మీనాక్షి బాగా బొద్దుగా, అందంగా తయారవుతోంది. పేరుకు తగ్గట్టుగానే పెద్ద చేపలలాంటి కళ్ళూ, సంపంగి పువ్వు నాసిక, చిన్న నోరు, బాగా పాడగలది. ఆ ఇంటికి వచ్చీ పోయే వాళ్ళంతా మీనాక్షిని ఒక్కసారి ఆగి చూసి మరీ వెళ్ళేవారు"[59].

"సంధ్యావందనం" కథలో "అందంగా పచ్చని పసిమి కాకపోయినా తెల్లగా వున్నట్లే అనిపిస్తాడు. సంధ్య కన్నా నాలుగు అంగుళాల పొడుగు. సూది ముక్కు. నెత్తినిండా నల్లని వెంట్రుకలు. నాకు నచ్చాడు. శ్రీ లతని చూసాను. తనకూ నచ్చినట్లు కనులతోనే అంగీకారాన్ని తెలిపింది. సంధ్య యిలాంటి చక్కని అబ్బాయిని ఎన్నుకోగలిగినందుకు మనసులోనే గర్వపడ్డాను"[60].

"అమెరికాలో అద్దెకొంప" కథలో వర్ణన "సోఫాలో కూర్చున్నాడు. ఆరు అడుగుల పొడవు, స్థూలకాయం, తెల్లని చర్మం, మెరుస్తున్న కళ్లు, ఆర్థ్రైటిస్‌తో వంకర్లు తిరిగిన వేళ్లు. పొడవాటి గౌను వేసుకున్నాడు. కాఫ్లు, తన కథ చెప్పాడు. తాత నాన్నమ్మలు ఐర్ లాండ్ నుండి ఓడలో వచ్చారట. బెడ్‌ఫర్ట్‌లో స్థిరపడ్డారు. ఏపిల్ చెట్లు పెంచి, ఏపిల్స్ నుండి సైడల్(రసాన్ని) తీసి అమ్మేవారట. తండ్రి ఎలక్ట్రిషియన్‌గా పనిచేసేవాడు. తల్లి జర్మనీ దేశానికి చెందిన స్త్రీ అట"[61]

"అయిదో గోడ" కథలో రూప వర్ణన "వంగపండు రంగు గద్వాల చీర. చిన్న జరీ అంచు. చెవులకు ముత్యాల దుద్దులు. మెడలో సన్నటి గొలుసు. రెండు కళ్ల మధ్య చిన్న దోసగింజ ఆకారంలో ఎర్రటి బొట్టు బిళ్ళ, కళ్లకు కాటుక. తలంటి పోసుకుని వదులుగా అల్లుకున్న జడ. అక్కడక్కడా తెల్లటి వెంట్రుకలు. వెండితీగల్లా మెరుస్తూ. కళ్ల కింద మాత్రం కాస్త నల్లటి చారలు. అయినా ఆ మొహంలో ఆత్మవిశ్వాసం తాలూకు కాంతి ఏదోకన్పిస్తూ కొత్త అందాన్ని ఇస్తోంది"[62]

"తికమక" కథలో "ఇంతలో అందరికీ ప్రసాదం ఇస్తూ ఒకమ్మాయి వచ్చింది మా దగ్గరికి. పట్టు పరికిణీ, పట్టు వోణి, బిగించి వేసిన జడ, జడకుచ్చెలు, వంటినిండా నగలు ఈ అమ్మాయిని మాత్రం నేను ఎంతమందిలోనైనా సరే, అతి తేలికగా గుర్తు పట్టేస్తాడు. ఇంత Traditionalగా తయారయ్యే అమ్మాయి ఇంకెవరుంటారు? రామబంటుగారి అమ్మాయి సీతాలక్ష్మి కాకపోతే!"[63]

పై విధంగా "రూప వర్ణన" సహజ సుందరంగా ఉండి వాటి రూపురేఖలను అతిరమ్యంగా తీర్చిదిద్ది పాత్ర సౌందర్యాన్ని కళ్ళకు కట్టినట్లు పాఠకులకు వివరంగా తెలుపుతున్నాయి అమెరికా తెలుగు కథలు.

5.2.5.4. భావవర్ణన:

పాత్రల మనస్సులో చెలరేగే భావాలను అక్షరరూపం కల్పించడం భావవర్ణన అవుతుంది. అది ప్రతీకాత్మకంగా కూడా ఉండవచ్చును. పాత్రల భావోద్రేకాలు, ఆనందం, ఆవేదన, ఆశ్చర్యం, అసూయాద్వేషాలు, ప్రేమ, అనురాగం మొదలైన భావాలను ఈ వర్ణన ద్వారా చిత్రించవచ్చు.

"మంచుకురిసిన రాత్రి" కథలో భావ వర్ణన ఈ విధంగా ఉంది. "ఓ భగవంతుడా! ఎక్కడున్నావో! నన్ను రక్షించు. ఇలాంటి చావుని ప్రసాదించకు" వేగంగా పరిగెడుతున్న రైలుబండిలా అతని గుండె కొట్టుకుంటుంది. నేనేం పాపం చేసాను? సాధన, పుట్టబోయే పాపను తలుచుకోగానే అతని కంట కన్నీళ్ళు ధారాపాతంగా కురిసాయి. గడ్డకట్టుకుపోయే చలిలో అతని కన్నీళ్ళు కూడా గడ్డకట్టుకుపోయాయి. ఆగని హిమపాతం దయలేకుండా అన్నిటినీ కప్పేస్తోంది. అతని కారు రూఫ్, ఘూస్ మంచుతో కప్పబడ్డాయి. నిలబడే ఓపికలేక మెలికపడ్డ పాదం పెట్టే బాధ భరించలేక కోటు క్రిందకు లాక్కొని రోడ్డు మీద చతికిలబడ్డాడు. మంచుపీట మీద కూర్చోగానే శరీరబాధ ద్విగుణీకృతమయ్యింది. అమ్మా!అనుకున్నాడు బాధగా..."[64].

"ఊర్మిళ రేఖ" కథలో భావ వర్ణన ఈ విధంగా ఉంది. "చీకటి పడి చాలా సేపయ్యింది. దావానలంలాంటి వార్త రాజ ప్రసాదం దాటి నగరంలో ప్రవేశించింది. అయోధ్యా నగరాన్ని నిశ్శబ్దం ఆవరించింది. ఆనందంగా సంబరాలతో కళ కళలాడాల్సిన నగర వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ఆ నగరం ఆ నగరం ఆ దుర్వార్త జీర్ణించుకోలేక పోతోంది. ప్రజలంతా మౌనంగానే రోదిస్తున్నారు. విధి వైపరీత్యం అనేది కళ్ళారా చూస్తున్నారు ప్రజలంతా. నిస్సహాయులై ఏమి చెయ్యాలో తోచక తలుపులు బిగించి ఎవరి ఇళ్ళలో వాళ్ళే దుఃఖిస్తున్నారు. ఎంతో భాధ ఉన్నా పైకి వ్యక్తికరించలేని పరిస్థితి"[65] అంటూ వర్ణించారు.

"అయిదో గోడ" కథలో భావ వర్ణన ఈ విధంగా ఉంది. "ఆర్తి నీకెలా చెబితే అర్ధమవుతుంది నాకు కావాల్సింది డబ్బు, నగలు, చీరలు కారు లాంటి సౌకర్యాలు కాదు. ఓ మనిషి. నన్ను నన్నుగా అర్థం చేసుకునే మనిషి. నాకు నచ్చిన విధంగా నాతో స్నేహంగా ఆత్మీయంగా అభిమానంగా, ప్రేమగా వుండగలిగే మనిషి. అలాంటి మనిషి దొరకచ్చు, దొరక్కపోవచ్చు. దొరుకుతాడేమో నన్న ఆశ. అందుకే ఈ చిన్న ప్రయత్నం అన్నది శారద"[66].

"మార్పు ది ఛేంజ్" కథలో భావ వర్ణన ఈ విధంగా ఉంది "అమలకి రోషంతో పాటు, దుఃఖం పొంగుకొచ్చింది. నేనేమైనా దేవిరించి మీ వెంట పడ్డానా నన్ను చేసుకోమని? నచ్చేవంటూ ఉత్తరాలూ వ్రాసవెంటపడి పెళ్ళి చేసుకుని ఈ రోజు ఇలా అనడానికి సిగ్గుగా లేదూ? అసలు మీ మగజాతే ఇంత. పెళ్ళి అయ్యేదాకానే వస్తుంది? అని పెళ్లాం ఒక లైసెన్స్ కూలీ అనుకుంటారు. ఇంట్లో పనిమనిషిలా పనిచేయడానికీ, పక్కలో పడుకోవడానికి నీలాంటి వాళ్ళకి భార్య కావాలి. సొసైటీలో మీ ప్రక్కన నడవడానికి స్టేటస్ సింబల్‌గా తీసుకెళ్తున్నారు నన్ను ఎన్నాళ్ళుగానో అణచుకున్న తన బాధని వెళ్లగ్రక్కకుండా ఉండలేకపోయింది అమల"[67]

"యత్రనార్యస్తు పూజ్యంతే" కథలో "పక్కలో బాంబు పేలినట్లు అదిరిపడ్డాను. పెళ్ళా? నిజమేనా? – సరదాకి అంటున్నాడేమో అని అడిగాను. నిజమే మామ, పెళ్ళి విషయంలో వేలాకోలం ఏంటి? ఎదురు ప్రశ్నించాడు. మరి క్రిస్టి సంగతి? – అయోమయంగా అడిగాను. ఓహ్ కమాన్ మామ, క్రిస్టి ఇక్కడ కాలక్షేపం కోసం. కొన్ని రోజులు ఎంజాయ్ చేసాం, అంతే. అన్నట్లు, ఈ పెళ్ళి సంగతి క్రిస్టికి నువ్వు చెప్పకు, నేను వచ్చి చెపుతాలే, జై రా మామ ఫోన్ కట్ అయింది"[68]

అమెరికా తెలుగు రచయితలు అమెరికా తెలుగు కథల్లో వివిధ వర్ణనలను పై విధంగా చిత్రించారు.

5.2.6. శీర్షిక:

కథకు పేరుపెట్టడమనేది ఒక కళ. కథ రాయడం ఒక ఎత్తు, కథకు శీర్షికపెట్టడం ఒక ఎత్తు. శీర్షికను నిర్ణయించడంలో కూడ రచయిత విజ్ఞతబయట పెడుతుంది. కాబట్టి "శీర్షిక" రచయిత ప్రతిభకు మొదటిమెట్టు. ఒక భవనానికి ద్వారం ఎంత ముఖ్యమో కథకి "శీర్షిక" అంతప్రధానమైనది. శీర్షికలోనే సగం కథావస్తువు ఇమిడి ఉంటుంది. "శీర్షిక" కథను చదివే పాఠకుని దృష్టిలో తొలి అంశం. శీర్షికను చూడగానే పాఠకులలో ఒక అభిప్రాయం ఏర్పడుతుంది. అది పాఠకుడితో నేరుగా మాట్లాడుతుంది. కథను గూర్చి ఒక అవగాహన లేదా కనీస సూచన చేస్తుంది. దిద్దుబాటు, గాలివాన, నమ్ముకున్ననేల, పగడాలు, ఆకలి కథల శీర్షికలు ఆయా కథల వస్తు ప్రాధాన్యతను తెలియజేస్తాయి. శీర్షిక చూడగానే ఆ కథలోని ప్రధానవిషయం ఏమిటో అర్ధమవుతుంది.

"కథలకు పేర్లు పెట్టడంలోనే రచయిత శక్తి చిత్తవృత్తి సూచనగా తెలిసిపోతాయి. కథా శీర్షికలలో నవ్యత కొంత గురజాడవారితోనే ప్రారంభమవుతుంది. దాన్ని గుర్తించి కొనసాగించిన కథకులు చాలా తక్కువ. పేర్లుపెట్టడంలో కూడా విలక్షణతను స్ఫూటంగా ప్రదర్శించినవారు చలంగారు. శ్రీ పాదవారు కొన్ని రకాల శీర్షికలను చూసి కథ చదవకపోయినా రచయితను గుర్తించగలిగేట్లుంటాయి. కథార్థాన్ని సూచన చెయ్యటంగాని కథలోని ప్రముఖ విషయాన్ని ఎత్తి చూపడంగాని పూర్వపు శీర్షికలకు ప్రధాన లక్షణంగా ఉండేది. తర్వాత ఈ

లక్షణాల కన్నా ఆకర్షకత, పాఠకుని మనసుకుగాలం వేయుట ముఖ్యమైన గుణాలయినాయి"[69] ఇటువంటి గుణాలు అమెరికా తెలుగు కథల్లో చాలా ఉన్నాయి.

పేరులోనే ఉన్నది పెన్నిధి అన్నట్లు కొన్ని కథలపేర్లు ఎప్పటికి మర్చిపోలేనంత గొప్పగా ఉంటాయి. సుందరమైన విగ్రహానికి నొసటి తిలకంగా చక్కటి కథకి మరింత చక్కదనం చేకూర్చేది పేరు"[70]

కథాంగాలతోను, కథోద్దేశ్యంతోను సంబంధం లేని శీర్షిక అనౌచిత్యం పాలై కథా ప్రయోజనాన్ని దెబ్బతీస్తుంది. కథా శీర్షిక ప్రధాన పాత్ర లక్షణంకావచ్చు. కథలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించే వస్తువు, స్థలం,కాలం కావచ్చు. ప్రధాన సన్నివేశమో, సంఘటనో కావచ్చు.

శీర్షిక కథన శిల్పం ఇతివృత్తాలతో ముడిపడి ఉన్నదేకాని ప్రత్యేక అస్తిత్వంకలది కాదు. కథకు శీర్షిక అందమైన ముఖానికి తిలకం వంటిదని చెప్పవచ్చు.

అమెరికా తెలుగు కథా శీర్షికలు ధ్వనిమాత్రంగా ఉంటాయనడానికి, ఈ కింద ఉదాహరణలు చూపవచ్చు.

1. వస్తుగతమైన శీర్షిక.

2. పాత్రాగతమైన శీర్షిక.

3. భావగతమైన శీర్షిక.

4. సంఘటనాపరమైన శీర్షిక.

5 అన్యభాషా పదగతమైన శీర్షిక.

5.2.6.1. వస్తుగతమైన శీర్షిక:

ప్రాధాన్యత ఉన్న కథా వస్తువుకు శీర్షికలే వస్తుగతమైన శీర్షికలు. ఈ శీర్షికలను చూడగానే రచయిత ఆ కథలో దేనిని గూర్చి చెప్పబోతున్నాడో తెలుస్తుంది. శీర్షికలో చెప్పబడిన పదం/పదాలు కథలో ప్రయోగించబడతాయి.

మూడుబీర్లు తర్వాత, వంచన, పాస్‌పోర్ట్, పెళ్ళి చేసుకుంటే చూడు, బుల్లితెర భాగోతం, కాగల కార్యం గంధర్వులే తీర్చారు, డాలరుకో గుప్పెడు నూకలు, బొబ్బిలి –1876, ఎంగేజ్మెంట్, సాయము శాయరా డింభకా, గుర్రాలు – గుగ్గిళ్ళు, బుఫే భోజనాలు, రాళ్ళు, మచ్చ, అక్షరం పరమం పదం, యాది మొదలైన కథలు.

5.2.6.2. పాత్రగతమైన శీర్షికలు:

కథలోని పాత్ర పేరునే శీర్షికగా పెట్టడం అనేది సంప్రదాయంగా ఉంది. కథలోని ఒకపాత్ర పేరునే శీర్షికగా పెడితే వాటిని పాత్రగతమైన శీర్షికలనవచ్చు. శీర్షికను చూడగానే ఆ పాత్ర ప్రత్యేకత ఏమిటనే కుతూహలం పాఠకునిలో కలుగుతుంది. కథను చదివితే అతని కుతూహలానికి జవాబు దొరుకుతుంది.

ఆది నారాయణ, కుంతి కుమారి, అంటు – అత్తగారు, సంధ్యావందనం, జోయాన్, లిటిల్ సైన్‌టిస్ట్, నందిని, పి.పి. అమ్మ, జానకి, హీరోగారు, ఎమిలీ, జిగీష మొదలైన కథలు.

5.2.6.3. భావపరమైన శీర్షికలు:

కథ చదివిన తర్వాత కలిగే అనుభూతినో లేక భావాన్నోబట్టి, పెట్టే శీర్షికలను భావపరమైన శీర్షికలంటారు.

దొంగాట, ఎక్కడనుంచి, సత్యం, జీవనది, ఏకపత్నీవ్రతుడు, ఆమె ఎవరు, నత్వంశోచితుమర్హసి, అమ్మా నాకు పెళ్ళి చెయ్యవూ..., తోడు–నీడ, అయిదోగోడ, మార్పు – ది ఛేంజ్, తారుమారు, ఆనాడు – ఏనాడూ, లోకరీతి, అతనినవ్వు, గమ్యంలేని ప్రయాణాలు, యత్రనార్యస్తు పూజ్యంతే మొదలైన కథలు.

5.2.6.4. ముఖ్యసంఘటనా పరమైన శీర్షికలు:

కథలో జరిగిన ఒక సంఘటనను ఆధారంగా చేసుకొనిపెట్టిన శీర్షికలు. ఈ విభాగం కిందకి వస్తాయి. ఈ శీర్షికలు పాఠకుడిలో చదవాలనే ఆసక్తిని రేకిత్తిస్తాయి.

నిర్ణయం, తూర్పు – పడమర, అదృష్టవంతుడు, న్యాయం, తుపాకి, చిరుదీపం, అటా ఇటా, అవధాని మావయ్య, ఎమిలీ, మంచుకురిసిన రాత్రి, హల్లో...శంకర్. నందిని, జానకి, వేపపువ్వు మొదలైన కథలు.

5.2.6.5. అన్యభాషా పదాలు శీర్షికలు.

విభిన్నమైన శీర్షికలతో రచయిత/రచయిత్రుల కథలను రాయాలనుకుంటారు. కొంతమంది కథా రచయితలు విభిన్నంగా ఆలోచించి ప్రత్యేకతను చేకూర్చేవిధంగా, భాషపరంగా అన్యభాషాపదాలను వాడి తమదైన శైలిలో అతి సాధారణంగా, సహజంగా ఉండేలా, అందులోని వస్తువు తెలిపేవిగా ఉంటాయి.

గిరిశీం ఇన్ వైట్ హౌస్, మెటామార్ఫిసెస్, పాసింగ్ ఫేజ్, అమెరికా మజలీ – వాహనయోగం కథ, ఎమిలీ, సోషల్ సెక్యూరిటీ – సే క్రెడ్ కౌ, వాలంటైన్స్ డే, జిగీష, వెకేషన్, ఫోర్ ఏంగ్స్ ఆఫ్ ఎ ట్రయాంగిల్, సర్ ప్రైజ్, లుండెన్ క్లుంపె, మేడ్ ఇన్ అమెరికా, స్మోకీ మౌంటెన్స్, హెన్ పెక్ట్, స్వర్గంలో స్ట్రిప్ టీజ్, పాస్ పోర్ట్, షేరుగీత, ఎ నైట్ ఆన్ ద సిక్స్త్ స్ట్రీట్, టింకూ ఇన్ టెక్సాస్, స్నో స్టార్మ్, పే పాల్, ఫిష్ దట్ గాట్ అవే, స్టిల్ ఏన్

ఇండియన్, సర్ ప్రైజ్ పార్టీ, లిటిల్ సైంటిస్టు, సంకట్ కాల్ మే బాహర్ జానేకా మార్గ్, క్రిస్ మస్ పార్టీ, స్వాన్ రివర్, ఎంగేజ్మెంట్, బుఫే భోజనాలు, మార్పు– దిఛేంజ్, జోయాన్,

5.2.7. ఎత్తుగడ:

కథను ఎలా మొదలు పెట్టాలి అన్నదాన్నే ఎత్తుగడ అంటారు. పూర్వం కథలు అనగనగా ఒక రాజు రాజుకు ఏడుగురు కొడుకులనో, అనగనగా ఒక రాజ కుమార్తె అనో, అనగనగా ఒక రాజ కుమారుడనో ప్రారంభమయ్యేవి. కాని ఈ ఆధునిక కథలు ఎక్కడనుండైన ప్రారంభంకావచ్చు. ఎత్తుగడ ఎలాగైన ప్రారంభింపవచ్చు. మళ్ళీ కథను అక్కడికే రప్పించి ముగించవచ్చు. ఇలాంటి ఎత్తుగడతో ప్రారంభించి కథను ముగించాలని కొందరి కథకుల అభిప్రాయం. ఎక్కడ మొదలైనా కథ ప్రారంభమవగానే పాఠకుణ్ణే కథలో ప్రవేశింపచేసి పఠనోన్ముఖం చేసే శక్తి ఎత్తుగడలోనే ఉంటుంది. అప్పుడు కథ రక్తికడుతుంది. ఈ ఆధునిక కథకుల్లో కూడా ఈ పద్ధతిని అనుసరించి కథలు రాసేవాళ్ళు చాలామందే ఉన్నారు.

"సోమర్ సెట్ మామ్, మొపాసా, బుచ్చిబాబులు గుర్రప్పందాలలాగే కథకు ప్రారంభమూ, ముగింపు ఉండాలంటారు"[71]

"తెలుగు కథానికల్లో మూడు రకాల ఎత్తుగడలుంటాయని శ్రీ శౌంఠి కృష్ణమూర్తిగారు నిర్వచించారు.

1. క్రియాత్మక రూపంలోగాని సంఘటనల రూపంలోగాని కథను ప్రారంభిస్తే నెరేటివ్ హుడ్(Narrative hood) బాగా ఉంటుంది.
2. సంభాషణలతో కథను ప్రారంభిస్తే పాత్రల మనోభావాలను స్పష్టపరచవచ్చు. కథా గమనానికి కథాంశాన్ని తెలుపడానికి అవి తోడ్పడతాయి.
3. ప్రస్తావనతో ప్రారంభించడం, పాత్రచిత్రణకి వాతావరణానికి ఈ పద్ధతి వీలుగా ఉంటుందని పై మూడు రకాల ఎత్తుగడలను శ్రీ శౌంఠి కృష్ణమూర్తిగారు నిర్వచించారు"[72].

ఒక చమత్కార సన్నివేశంతోగాని ఒక హృదయావర్జకమైన ఘట్టంతోగాని ఒక అనుభూతి విషయాన్ని విష్కృతితోగాని అటత్తుగా మెరిసే ముగింపు కథకు శోభను చేకూరిస్తుంది"[73].

కథను ఎలా ప్రారంభించినా ఎత్తుగడ అందంగా, ఆకర్షణీయంగా ఉత్కంఠ భరితంగా పాఠకుని మనస్సును అత్తుకునే విధంగా ఉండాలి. అప్పుడు అది మంచి ఎత్తుగడ. లేకపోతే అదిమంచి ఎత్తుగడగా ఉండదు. పాఠకుడికి చదవాలనే ఆసక్తి ఉండదు. ఆ కథ నిర్వీర్యంగా ఉంటుంది. కాని అమెరికా తెలుగు కథలు మాత్రం పాఠకులను ఎత్తుగడతోనే చదివించే విధంగా ఉంటాయి. అమెరికా తెలుగు కథలు ఎత్తుగడతో పాటు,

కొనసాగింపును, పాత్రలను, సంభాషణల్ని, ముగింపును, శైలిని కొనసాగించి ప్రతి అంశాన్ని అమెరికా కథకులు సర్వసాక్షి భూతంగా మనముందుంచారు.

అమెరికా తెలుగు కథల్లో వర్ణనలు, పాత్రలు, సంభాషణలు, సంఘటనలు, సన్నివేశాలు, ప్రశ్నలు, ఉత్తరాలతో కూడిఉండి పాఠకులను చదివించే విధంగా ఉంటాయి. కథను ఎత్తుకున్న తర్వాత పాఠకుడు ఏకదాటిగా చదువుకుంటూ వెళ్ళిపోయి ముగింపులో పాఠకుణ్ణి ఆలోచింపజేసే గుణం అమెరికా తెలుగు కథల్లో కనిపిస్తుంది.

అమెరికా తెలుగు కథలన్ని ప్రస్తావనతోగాని లేదా వాతావరణ స్థలవర్ణనతోగాని ప్రారంభమవుతాయి.

5.2.7.1. వర్ణనాత్మక ఎత్తుగడ:

ప్రకృతిని వర్ణిస్తూ కథను ప్రారంభిస్తే అదే వర్ణనాత్మక ఎత్తుగడ. ఇందులో వర్ణించే రమ్యమైన దృశ్యం పాఠకుల కళ్ళముందు సాక్షిభూతంకావాలి. పాఠకుల మనస్సును ఆహ్లాదపరచి మెల్ల మెల్లగా కథను చదివించడానికి ఈ ఎత్తుగడను ఉపయోగిస్తారు. వర్ణనతో కూడిన ఎత్తుగడను వాడి పాఠకుల హృదయాన్ని రంజింపజేయడానికి కథలో ఎత్తుగడ ప్రధానంగా ఉంటుంది. ఏదో వ్యాసం రాస్తున్నట్టు కాక ఎత్తుగడలో తమదైన శైలిని ఉపయోగించిరాస్తే ఆ కథ బాగుంటుంది. కథను చదవడం మొదలుపెడితే చివరివరకు ఆగ కుండా చదివించేగుణం ఎత్తుగడకు ఉండాలి. అలాంటి కథలు చూసినట్టైతే "కుంతి కుమారి" కథలో ప్రకృతిని వర్ణించే ఎత్తుగడ ఉంది.

తాడికొండ శివకుమార శర్మ రాసిన "రహస్యం" కథలో "ఊరికి దూరంగా వున్న ప్రదేశంలో ఎత్తు పల్లాలతో, రాయి రప్పలతో ఎగుడు దిగుడుగా వుంది. అక్కడక్కడా పెద్ద పెద్ద కొండరాళ్ళు. రాత్రి ప్రదేశం అవడం వలన దూరదూరంగా అక్కడక్కడా మాత్రమే పెద్ద వృక్షాలు కనిపిస్తున్నాయి. చదునుగా చేసిన ప్రదేశంలో ఒక పర్ణశాల దానికి దగ్గరగా కొందరు రాజభటులు. వాళ్ళ దృష్టి మాత్రం పర్ణశాల వైపు కాక అక్కడికి కొద్ది దూరంలో నిలబడ్డ రాజకుమారుల మీద, వారి గురువు ద్రోణాచార్యుల మీద నిమగ్నమై ఉంది"[74].

చల్లా సత్యవతి రాసిన "పసివయసులు– పసిడిమనసులు" కథలో "ధనుర్మాసం ప్రారంభమైనది. కాకినాడ ఊరు వూరంతా పండుగ అందాలతో కళకళలాడుతోంది. అక్కడ పెద్ద పెద్ద పట్నాల పోకడలు అంతగా వ్యాపించలేదు. 1990 నాటికి అపార్టుమెంట్లు కూడా ఎక్కువగా లేవు. సుమారు వేయి గజాల స్థలాలలో పూర్వపు ఇళ్ళు కనిపిస్తూనే వుంటాయి. ఇళ్ళకు ముందు వైపు మందార, ఎర్రగన్నేరు. దేవకాంచనం వంటి పూల చెట్లు ఏపుగా పెరిగి వచ్చేపోయేవారికి ఆకర్షిస్తుంటాయి"[75].

మాలెంపాటి ఇందిరా ప్రియదర్శిని రాసిన "జీవస్వరాలు" కథలో "దూరంగా కొండచరియల్లోనుండి చీల్చుకొని, పిల్లగాలిలో తేలుపోతూ మధుర మంజుల మురళీరవం మనసు నూరిస్తూ వినిపిస్తోంది. వీనుల కింపైన సొంపుతో ఆ ప్రదేశాన్నంతా ఆక్రమిస్తున్న, ఆ మంజుల రావానికి అనుగుణంగా ప్రకృతి నర్తిస్తోంది. పవనకుమారునితో సయ్యాటలాడుతూ వచ్చే ఆ మధుర నాదానికి సమంగా గరిక కన్నెలు నర్తిస్తుంటే, చెటఆకుల తాళం వేయసాగాయి – అది బీహాటు గ్రామం. ఆ గ్రామం పొలిమేర చుట్టూ కొండలు. కొండల వంటి సన్నని బాట"[76]

వేమూరి వేంకటేశ్వరరావు రాసిన "భయం" కథలో "నిశిధి! నిర్మానుష్యం! నిశ్శబ్దం? అకస్మాత్తుగా ఆ నిశ్శబ్దాన్ని చీల్చుతూ ఆ దుంగ ఇంటి బయట గోడని ఏదో గీకుతూన్నట్లు చప్పుడయింది. ఆ చప్పుడుకి ఒళ్ళంతా ఒక్కసారి జలదరించింది. హృదయం స్పందన లయ తప్పినట్లయింది. చలితో బయట నుండి, భయంతో లోపల నుండి ఒణుకు పుట్టుకొచ్చింది"[77].

బొబ్బిలి–1876, మంచుకురిసిన రాత్రి, చాదస్తం, స్వాన్ రివర్, మేలి ముసుగు, బుఫే భోజనాలు, ఏ తిరుగనను.., క్రీ.శ 2092, మొదలైన కథలు పై ఎత్తుగడకు చెందినవే.

5.2.7.2. పాత్ర పరిచయాత్మక ఎత్తుగడ:

రచయిత పాత్రను వర్ణిస్తూ ప్రారంభిస్తే అదే పాత్ర పరిచయాత్మక ఎత్తుగడ. అలాంటి వర్ణన పాత్ర బాహ్యస్థితినిగాని, అంతఃస్థితినిగాని తెలుపుతుంది. అంటే స్వరూపానికి సంబంధించిందనిగాని లేదా మనస్తత్వానికి సంబంధించిందనిగాని చెప్పవచ్చు. దీనివల్ల ఆయా వర్ణనలో పాత్రలపట్ల పాఠకుడికి ఆసక్తి కలిగించి కథను చదివింపజేస్తాయి.

నిడదవోలు మాలతి రాసిన "డాలరుకో గుప్పెడు నూకలు" కథలో "ఎన్నారైయ్యొస్తున్నాడెన్నా రయ్యొస్తున్నాడంటూ ఒకటే హడవుడి. ఊరంతా గుప్పుమంది. కార్చిచ్చులా కమ్ముకొచ్చింది. ఇరుగు పొరుగుల ఏడామడల దూరం. ఎన్నారైయ్యొస్తున్నాడంట. ఇరవైయేళ్ళనాడు దేశం వెళ్ళిన కుర్రకుంక ఎంతో ఎత్తు ఎదిగిపోయి ఇరుచేతులా సంపాదించేసి ఘనకార్యాలు సాధించేసి ఈనాడు యూయస్సమ్మతో, కాఫీరంగు కూతురితో, సీమ టపాకాయలాటి కుమారుడితో చుట్టపు చూపుగా తల్లి దండ్రుల్నీ, తాతముత్తాత్తల్నీ, మేనమామల్నీ, బావమరుదుల్నీ, గోళీకాయ లాడుకున్న నేస్తాల్నీ, ఎరిగినవాళ్ళనీ, ఎరగనివాళ్ళనీ, పాత చుట్టరికాలు తిరగదీయడానికీ, కొత్త స్నేహాలు కలుపుకోడానికీ, ఎన్నారయ్య వొస్తున్నాడంట!"[78].

విజయ శ్రీ రాసిన "ఇంద్రప్రస్థంలో సీమంతం" "సుభద్రార్జునుల పరిణయం అతి వైభవంగా జరిగింది. వచ్చిన బంధువులు, అతిథులు వెళ్లిపోయారు. అయిదు నెలలు గడిచినా పెళ్లినాటి మహోత్సవాలను ఇంకా పురజనులు మరచిపోనేలేదు"[79].

శ్యామల దేవి దశిక రాసిన "జానకి" కథలో జానకి భర్తతో అమెరికా వచ్చి 40 ఏళ్ళ పైనే అయింది. ఎక్కడో పల్లెటూరిలో పుట్టి పెరిగి స్కూల్ ఫైనల్ వరకే చదువుకున్న జానకి పెళ్ళి తమాషాగా ఇట్టే జరిగిపోయింది. బంధువుల ఇంట్లో పెళ్ళికని తల్లిదండ్రులతో వెళ్ళిన జానకి పెళ్ళికూతురై తిరిగొచ్చింది. ఫ్రెండు పెళ్ళికని వచ్చిన రవిని, కుందనపు బొమ్మలా వున్న జానకి అందం, ఆమె అమాయకత్వం ఆకర్షించాయి. ఏ ప్రయత్నమూ చెయ్యకుండానే అంత మంచి సంబంధం రావడం చూసి జానకి అదృష్టానికి తల్లిదండ్రులు మహా సంబరపడిపోయారు. పిల్లవాడు బాగా చదువుకున్నాడు, టిప్ టాప్ గా దర్జాగ వున్నాడు. అన్నింటినీ మించి కానీ కట్నం లేకుండా చేసుకున్నాడు"[80]

డాక్టర్ దారా సురేంద్ర "దొరబాబు దూరదర్శిని" కథలో "వెర్రి వేయి విధాలని అంటారు. అలాంటి నానుడి మా దొరబాబు లాంటి వాళ్లను చూసే పుట్టి ఉంటుందన్న దానిలో అనుమానం లేదు. కొందరికి తిండిపిచ్చి. కొందరికి తాగుడు పిచ్చి, ఇలా ఎన్నో రకాలు మనుషులను చూసాను కానీ దొరబాబుకున్న వింత అలవాటున్న వాళ్ళని మాత్రం ఎక్కడా చూడలేదు. అలా అని మా వాడికి ఏదో దురలవాటుందనుకునేరు. వాడి కున్నది అబ్రేవ్రేషన్ పిచ్చి. అంటే అన్నింటినీ కూలంకుషంగా పరిశీలించిన వాటి గురించి తెలుసుకుని తరించే అలవాటని కాదు. అతనికున్న పిచ్చి రకరకాల దినాలను పాటించటం"[81].

రాధిక నోరి రాసిన "తోడు" చాలా సేపటి నుండి University student centre లో ఎవరి కోసమో ఎదురుచూస్తోంది స్నేహ. పక్కనున్న Cafeteria లో నుంచి రెండుసార్లు కాఫీ కూడా తెచ్చుకుని తాగింది. ఎప్పుడూ ఇంతే! ఒక్కసారి కూడా టైముకి రాడు అనుకుంటూ విసుక్కుంది. ఇంక వెళ్ళిపోదామని రెడీ అవుతూంటే పరుగు పరుగున వచ్చాడు మైత్రేయ. "సారీ స్నేహ! I am extremely sorry. Please ఏమి అనుకోకు" అన్నాడు ఆయాసపడుతూ"[82] .

పై విధంగా అమెరికా తెలుగు కథల్లో మనకు పాత్ర పరిచయాత్మక ఎత్తుగడలు కనిపిస్తాయి. పాత్రల స్వభాలు, వాటి గుణగణాలు, వాటి తీరులు విషదమౌతాయి.

5.2.7.3. కథనాత్మక ఎత్తుగడ:

రచయిత కథలోని ఒక పాత్రగురించి లేదా అదే కథలోని ఇంకో పాత్రతో వివరిస్తూ కథ నడిపించబడితే అదే కథనాత్మక ఎత్తుగడ అవుతుంది. ఇది కథ చెబుతున్నట్టుగా సాగుతుంది. దీని వల్ల పాఠకుడు పాత్ర పూర్వస్థితిని తెలుసుకొని ఆ పాత్ర ఏ స్థితిని పొందుతుందో అనే ఆసక్తితో కథను చదువుతాడు.

రంగ పంచాంగం రాసిన "టోపి" కథలో ఎత్తుగడ "ఈ రోజుతో పరీక్షలు అయిపోయాయి. డిగ్రీలో చేరటానికి ఇంకో నెల రోజులు టైము ఉంది. అప్పటివరకు ఇంక బలాదూర్ గా తిరగొచ్చు. మొదటగా ఏమి చేద్దామా అని ఆలోచిస్తూండగా గుర్తొచ్చింది. ప్రక్కనే ఉన్న కోటిపల్లిలో తిరునాళ్ళు జరుగుతున్నాయి అని. ఇంకేం, కావాల్సినంత కాలక్షేపం. అక్కడికి వెళ్ళాలని మిత్రబృందం అంతా తీర్మానించుకుని, సైకిళ్ళేసుకుని బయలుదేరాం"[83].

సాయి బ్రహ్మానందం గొర్తి "ఊర్మిళలేఖ" కథలో "రాత్రి పని ముగించుకొని వీధి గదిలోకి వచ్చింది నిర్మల. నిద్ర పట్టడంలేదు. పక్కగదిలో పిల్లలిద్దరికీ మావగారు కథ చెబుతున్నారు. రామాయణం వినిపిస్తోంది. ఆయన కొంతకొంతగా రోజు రాత్రి రామాయణాన్ని చెబుతున్నారు. మధ్య మధ్యలో పిల్లలు ప్రశ్నలడుగుతున్నారు. మావగారు – రాముడి వనవాసం గురించి చెబుతున్నారు. ఆయన చెప్పే కథ నిర్మల చెవుల్నీ తాకుతోంది. ఆ దృశ్యం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తోందామెకు.[84]

కొమరవోలు సరోజ రాసిన "గీతానుభవం" కథలో "అది జనవరి నెల మంగళవారం ఉదయం పది గంటల సమయం. అవుట్ సైడ్ టెంపరేచర్ మైనస్ వన్ వున్నది. గాలి గట్టిగా తన ప్రతాపాన్ని చూపించి నప్పుడల్లా మరింత చలి వేస్తోంది. పెదవులు ఫ్రీజవుతున్నాయి. గ్లౌజ్ వేసుకున్నా కూడా చేతులూ అదే పరిస్థితిలో వున్నాయి. బస్సు దిగి మెల్లిగా నడుస్తూ డాలీ గార్డెన్ స్ట్రీట్ లో కొద్దిగా లోపలికి వున్న నాలుగంతస్తులంటే కేవలం నాలుగంతస్థులు మాత్రమే వున్న అపార్ట్ మెంట్ బిల్డింగ్ లోపలికి వెళ్ళింది నీలవేణి. నీలవేణి పేరుకు తగినట్లుగానే నల్లని పెద్ద జడ వేసుకుంటుంది. ఆ కురులకు పోషణ చెయ్యటం విసుగ్గా అనిపించి ఆ మధ్య కొంత కత్తిరించి కేన్సర్ సొసైటీ వాళ్లకు డొనేట్ చేసింది"[85].

జయ సంగాసాని రాసిన "వెనుదిరిగితే" కథలోని ఈ ఎత్తుగడ కనిపిస్తుంది. "వేసుకున్న కోటు తీసి కుర్చీపైన వేస్తూ బయటకి చూశాను. దూరంగా సముద్రం కనబడుతోంది. నిండుగా కదిలీకదలకుండా నిశ్చలంగా ఆకాశంలో లీనమవుతున్నట్టుగా నీలి నింగితో ఊసులాడుతున్నట్టుగా ఎంతందంగా ఉంది. ప్రొద్దున్న పదిన్నర దాటినట్టుంది కింద రోడ్లపై వాహనాలు ఏ ఆటంకం లేకుండా దూసుకుపోతున్నాయి. నిజం చెప్పనా. ప్రతి రోజూ ఇదే గదికి వచ్చే నేను ఇంత తీరికగా పరికించి చూడలేదెప్పుడు. చాలా అందమైన వ్యూ ఉంది నా ఆఫీసు నుండి. మడిసన్నాక కాసింత కలపోసనుండాల.. ముత్యాలముగ్గు సినిమాలో రావు గోపాలరావుగారి డైలాగు గుర్తుకొచ్చింది"[86].

దొంగాట, పన్నెండు పంపుల కథ, గుగ్గిళ్ళమ్మగుడి, సంకట్ కాల్ మే బాహర్ జానేకా మార్గ్ మొదలైన కథలు కథనాత్మక ఎత్తుగడకు సంబంధించినవి.

5.2.7.4. సంభాషణాత్మక ఎత్తుగడ:

రెండు పాత్రలు మాట్లాడుతున్నట్లు కథను ప్రారంభిస్తే అదే సంభాషణాత్మక ఎత్తుగడ అవుతుంది. రచయిత పాత్రల బాహ్యాంతర స్థితుల గురించి వ్యాఖ్యానిస్తూ సంభాషణకు, సంభాషణకు మధ్య ఎత్తుగడ మొదలవుతుంది.

అమెరికా కథల్లో ఈ రకమైన ఎత్తుగడలు కూడా ఎక్కువగా ఉన్నాయి.

రాధిక నోరి రాసిన "కాగల కార్యం గంధర్వులే తీర్చారు" కథలో "అమ్మా! లారాని మీరేమన్నా అన్నారా? నాకు తెలీకుండా మీ మధ్య ఏమన్నా పోట్లాటలు జరిగాయా?" దూకుడుగా గదిలోకి వచ్చి అడిగాడు రాకేష్, త్వరలో కట్టవలసిన ఇన్ కమ్ టాక్స్ గురించి చర్చించుకుంటున్న వివేక్, నిశ్చల ఒక్కసారి తలెత్తి చూసారు. రాకేష్ ముఖం కోపంతో ఎర్రగా ఉంది. మనిషి కంగారుగా వున్నాడు"[87].

సత్యం మందపాటి రాసిన "మరణ ముహూర్తం" కథలో "ఆ రోజు రాత్రి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని భోజనం చేస్తున్నప్పుడు అడిగాను గిరిజని. ఎలా వుంది ఇవాళ మీ ఆఫీసులో! అని. గిరిజ మా ఊళ్ళోనే, స్టేట్ ప్రిజన్ సిస్టంలో కౌన్సిలింగ్ సైకాలజీస్ట్ గా పనిచేస్తున్నది. ఇవాళా? ఒక చిన్న విశేషం వుంది అని ఒక్క క్షణం ఆగింది. గుత్తివంకాయ కూర తింటూ ఆమె వేపు చూశాను. మన ఇండియాన్స్ లో కూడా ఇలాంటి వాళ్ళు వుంటారనుకోలేదు! అంది హఠాత్తుగా. నేను మాట్లాడలేదు, ఆమె ఆలోచనలకు అడ్డు రాకుండా వుండాలని. తనే చెప్పడం మొదలు పెట్టింది"[88].

డా: వేద రాసిన "స్నోస్టార్మ్" కథలో "ఏమిటో, కొందరినైతే ఎలా అర్థం చేసుకోవాలో తెలియదు", అంటోంది శ్రీ. "ఊఁఉ అంటూనే అద్దంలో వెనక్కి ఓమారు జాగ్రత్తగా చూసాడు విస్సూ, ముందు కాలప్రవాహంతో సంబంధం లేకుండా అతి నెమ్మదిగా కారు నడుపుతోన్న వృద్ధ దంపతుల మీద మనసులో విసుక్కుంటూ. ఏమిటర్థం చేసుకునేది నా మొహం! హాయిగా రిటైరయిపోయి మనమందరూ కట్టే పన్నులు పెట్టే తిండి తింటూ చీకూ చింతా లేకుండా బ్రతుకు లాగించేస్తున్న ముసలాళ్ళు కాస్త వేగం పెంచరెందుకో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే బదులు ఓ దండం పెట్టేసి తప్పుకు పోతే పోలా అని మనసులోనే శ్రీతో బాతాఖాని సాగించేస్తూండగా, "ఏమిటి వింటున్నావా?"అలవాటయిన విషయమే అయినా గదమాయించింది కొంచెం అనుమానంగా"[89].

తాడికొండ శివకుమార శర్మ "స్టిల్ ఏన్ ఇండియన్" కథలో "నాన్న ఫోటో ఎక్కడా కనిపించట్లేదు" "అమ్మ ఆరోగ్యం గూర్చి విని చూడడానికి వచ్చినవాడివి! అమ్మ రెండు కాళ్ల మీద నిలబడి కనిపించేసరికి నాన్నని గుర్తు చేసుకుంటున్నావన్నమాట" "నాన్నే ఉండుంటే నీ ఆరోగ్యం బాగాలేదన్న సంగతి నాకు, శాంతికీ రెండు వారాల తరువాత కాకుండా వెంటనే తెలిసేది కదా!"[90].

సాయి బ్రహ్మానందం గొర్తి రాసిన "జీవనది" కథలో "హైదరాబాద్ ప్రయాణం పడింది మళ్ళీ నాకు. ఇంటికి ఫోన్ చేసి నా భార్య హరితతో చెప్పాను. నా ప్రయాణానికి బట్టలు సిద్ధం చేయమని రాత్రి ఫ్లైట్ కి బయల్దేరాల్సి వస్తుంది. అదీ టిక్కటు కన్ ఫర్మ్ అయితేనే ఈ ప్రయాణం ఉంటుంది. నా కొలీగ్ డాక్టర్ రాజన్ వాళ్ళ అల్లుడు ఎయిర్ పోర్టు డ్యూటీ ఆఫీసరు. టిక్కెట్టు ఖచ్చితంగా దొరుకుతుందని రాజన్ హామీ ఇచ్చాడు. ఈ లోగా నాకు మెడినోవా హాస్పిటల్ నుండి వంద కాల్స్ వచ్చాయి, నేను బయల్దేరి వస్తున్నానా లేదా? అని"[91].

పెళ్ళి చేసుకుంటే చూడు, కాగల కార్యం గంధర్వులే తీర్చారు, స్వేచ్ఛ, వాయుగుండం, పి.పి.అమ్మ, నాన్నగారు కట్టిన ఇల్లు, స్నో స్టార్మ్, పేపాల్, చేతులు కాలాక ఆకులు, లిటిల్ సైంటిస్ట్, అనుబంధం, సాయము సేయరా డింభకా, నిన్ను నిన్నుగా ప్రేమించు, ఆరాధ్యదేవత మొదలైన కథలు సంభాషణాత్మక ఎత్తుగడకు సంబంధించినవి.

5.2.7.5. సన్నివేశాత్మక ఎత్తుగడ:

కథను చదువుతున్నప్పుడు సన్నివేశం పాఠకుడికి బాగా అర్థమై, ఆ సన్నివేశంలో పాఠకుడు కూడా అందులో భాగంగా భావించుకోడానికి వీలుగా రచయితలు సన్నివేశాల్ని విపులంగా వర్ణిస్తూ కథను ప్రారంభిస్తారు. వీటినే సన్నివేశాత్మక ఎత్తుగడ అంటారు.

"నందిని" కథలో ఈ ఎత్తుగడ ఉంది. "పండగ, సంబరం, ఆనందం. పట్టలేని విజయోత్సాహం. ఒకళ్ళనొకళ్ళు కౌగిలించు కుంటున్నారు, అభినందించుకుంటున్నారు. కోలాహలం కోల్పోయిన సాయంత్రాలూ, నిద్రలేని రాత్రులూ ఎన్నని? రెండున్నరేళ్ళ గొడ్డు చాకిరీకి గుర్తింపు, ప్రతిఫలం. తన ఆఫీసు గదిలో కుర్చీలో జారగిలబడి ఉంది నందిని. ఆమె చేతుల్లో అటూ ఇటూ మారుతూ ఎర్రటి మెత్తటి బంతి. బల్ల మీద కంప్యూటర్లు రెండూ పనిలేక సోమరుల్లా స్క్రీన్ సేవర్లని ఎగరేస్తున్నాయి. మారుతున్న బంతి మీద అందమైన కంపెనీ పేరు, లోగో! ఆ లోగో మరింత అందంగా కనపడింది నందినికి. చిరునవ్వు"[92].

"బుల్లితెర భాగోతం" కథలో ఎత్తుగడ ఇలా ఉంది. "ఇన్నాళ్ళూ అమెరికాలో తెలుగు కల్చరు ఏమయిపోతుందో అని బెంగపడి చచ్చేవాణ్ణి. గత నాలుగు వారాలుగా పరిస్థితి మారిపోయింది. ఇక్కడి తెలుగు వాళ్ళు అమెరికాలో టీవీ చూస్తూ వాళ్ళలో కాస్తో కూస్తో నేర్చుకున్న అమెరికా కల్చరు తెలుగు రంగులు పూసుకుని మళ్ళీ అమెరికాకి దిగుమతి అయిపోయి అంతటా ఆవహిస్తుందేమోనని అనుమానం వేస్తోంది. అనుమానం ఏమిటి, నా మొహం, అది గ్యారంటీయే! అతి త్వరలోనే పీటర్ జెన్నింగ్, డాన్ రేదర్ లాంటి వాళ్ళు తెలుగు ఇళ్ళలో దుకాణం కట్టేయాల్సిందే. అమెరికా తెలుగు వాళ్ళతో టీవీ లో మాట్లాడాలంతే! జార్జి బుష్

ప్రభువు మన చిరంజీవి, వెంకటేష్‌ల పర్మిషన్ తీసుకోవలసిందే! అందరూ ఫ్రెండ్స్, ఫ్రాక్టీసు లాంటి అమెరికన్ టీవీ షోల బదులు పవిత్రబంధం 398 ఎపిసోడ్ లేదా జానకి 516 ఎపిసోడ్ రోజు చూసి తీరాల్సిందే!”[93].

“జన్మదిన రాహిత్యం” కథలో ఎత్తుగడ “నాకు పుట్టినరోజులన్నా, పెళ్ళిరోజులన్నా, వళ్ళుమంట! సంవత్సరాలు లెక్క పెట్టుకోవడానికి తప్ప అవెందుకూ పనికిరావని నా ప్రగాఢ విశ్వాసం. ఈ రోజుల పేరిట జరుపుకునే సెలబ్రేషన్స్ నాకు చాలా ఇరిటేషన్ కలిగిస్తూ వుండేవి”[94].

“వేపపువ్వు” కథలో ఎత్తుగడ “మళ్ళీఫోన్ చేసింది శాంత. నాలుగుసార్లు రింగవగానే మెసేజీ వస్తోంది. ఆ రోజు ఆదివారం ఉదయాన్నే ఈ దేవి ఎక్కడికీ వెళ్ళిందబ్బా? నిన్న రాత్రి మాట్లాడినప్పుడు ఎక్కడీ వెడుతున్నట్టు చెప్పలేదే? అనుకుంటూ సామాన్లు తెచ్చుకోవడానికి కారెక్కి బయలుదేరింది శాంత. దేవి ఇంటి ముందు కారు ఆపింది. గరాజు తలుపు తీసే ఉంది. సత్యం కారు అక్కడ లేదు. దేవి కారు మాత్రం గరాజులోనే ఉంది”[95].

ఇవేకాక వినాయక వ్రతకల్పం, అమెరికాలో అద్దెకొంప, ముసిరి చీకట్లో మెరుపుకిరణం, సర్‌ప్రైజ్ పార్టీ, సత్యం, భయం, క్రిస్ మస్ పార్టీ, ఇద్దరు దుర్మార్గులు, వేపపువ్వు, స్వేచ్ఛ, తోడు–నీడ, కథలలో సన్నివేశాత్మక ఎత్తుగడ కళ్ళకు కట్టినట్టు చిత్రించారు అమెరికా రచయితలు.

5.2.7.6. ప్రశ్నతో కూడిన ఎత్తుగడ:

కథలో ఎత్తుగడను ప్రశ్నలతో ప్రారంభిస్తే, అదే ప్రశ్నలతో కూడిన ఎత్తుగడ అవుతుంది. ఈ ప్రశ్న ఒక పాత్ర వేరే పాత్రకు వేయవచ్చు లేదా తనకై తానే వేసుకోవచ్చు. ఆ ప్రశ్నలోనే సూచన ప్రాయంగా వస్తువు ఉండవచ్చు.

“ఎక్కడి నుంచి?” నమస్కారం. బాగున్నారా అన్న తరువాత, ఓ అపరిచిత వ్యక్తి దగ్గర నుండి వచ్చిన రెండో ప్రశ్న ఇది. వరుసగా బారులు దీరి ఉన్న కార్ల మధ్యన స్థలం కనపడితే, కారు పార్క్ చేసి తాళం చెవితోపాటు ఉన్న రిమోట్‌ని నొక్కి, ఆ కారును లాక్ చేసి, ఇటు తిరిగానో లేదో, ఈ ఆగంతకుడు ప్రశ్నలతో ప్రత్యేక్షం”[96].

“మీరెవరి తాలుకు” కథలో ఎత్తుగడ ఈ విధంగా ఉంది. “ఆవిడెవరూ? ఒక్కరే వచ్చినట్టున్నారు. ఎక్కడా చూసినట్టు లేదు? అన్నారొకావిడ వెనుకవరసలో కాస్త ఎడంగా కూర్చున్నావిడనుద్దేశించి. పది కళ్ళు అటు తిరిగేయి పొద్దుతిరుగుడు పువ్వుల్లా ఆవిడా? కౌశికిగారు. మీకు తెలీదూ? అదే మన పిచ్చికుంట్లగారు సుబ్బారామయ్య లేరూ ఆయన భార్య నాకూ తెలీదు అంబరీషుగారు చెప్పేవరకూ అంది అంబరీషుగారి భార్య.

అమెరికాలో అదొక మహానగరం. స్థలం ఒక ఆలయ ప్రాంగణం. అక్కడ చేరిన జనం తెలుగు జాతీయాలు. సందర్భం సంక్రాంతి సంబరాలు”[97]. పై రెండు కథలలో ప్రశ్నతో కూడిన ఎత్తుగడలు ప్రస్ఫూటంగా కనిపిస్తాయి.

5.2.7. 7. ప్రభాత సమయంతో కూడిన ఎత్తుగడ:

అమెరికా తెలుగు కథలు కొన్ని ప్రభాత సమయాన్ని తెలిపే వర్ణనలతో ప్రారంభమయ్యాయి. సాధారణంగా ఈ ఎత్తుగడతో ప్రారంభమయ్యే కథలు ఒకరోజు కాలవ్యవధిలో జరిగిన విశేష సంఘటనలను తెలిపేవిగా ఉంటాయి.

ఈ రకమైన ఎత్తుగడతో ప్రారంభమైన కథలు మనం చూడవచ్చు. ఆరి సీతారామయ్య రాసిన “వెలుతురు”కథలో ఎత్తుగడ ఇలా ఉంది. “వారం రోజులుగా పడుతున్న సన్నటి వాన ఆగిపోయినట్లయింది. ఉదయాన్నే వెచ్చటి వెలుతురు వస్తుంది కిటికీ దగ్గరకెళ్ళి చూసింది. ఆకాశంలో ఒక్క మబ్బు కూడా లేదు. వాటితో యుద్ధం చేసి తరిమేశాను అన్నట్లు నవ్వుతున్నాడు సూర్యుడు”[98].

కనక ప్రసాద్ రాసిన కథ “చెక్కావారి పెండ్లిపిలుపు”లో ఎత్తుగడ ఇలా ఉంది. “ఆదివారం పొద్దున్నే లేచి కారుఖానా పక్కన నుయ్యి చప్టా మీద నాగుల గావంచా కట్టుకుని గొంతుక్కూచుని పది చేదలు తోడి దభీ దభీ మని బుఱ్ఱ మీంచి స్నానం చేసేడు. గొంతుక్కూచుని లైఫ్ బోయ్ సబ్బు ఒంటికి, బుఱ్ఱకి రాసుకుని. వేరే తువ్వాల తెప్పించి ఒళ్ళల్లా ఒత్తుకుని కారుఖానా పాక ముందు ఎండలోన రాయి మీద కూర్చుని సూర్యుడికి దండాలు పెట్టేడు. లోపట్నుండి కోడలు ఇడ్లీలు, ముద్ద చట్నీ పంపించింది, మనవడి చేత. దవడలాడిస్తూ అవి తినుకుంటూ ఎఱ్ఱఫ్రేం కళ్ళద్దాలోంచి ఎండలోకి మొహం చిట్లించుకుంటూ అయిదు గల్లీలు కలిసే చాటా పంజాలోన ఒచ్చీ పోయే మనుషుల్నీ, చెత్తలారీని, తువ్వాళ్ళు మొహాల మీద వేసుకుని పడుక్కుని బేరాలకోసం ఎదురు చూస్తున్న రిక్షా వాళ్ళనీ చూస్తూ కూచున్నాడు. కోడలు ఇల్లూ గుమ్మాలు అలికేసి ముగ్గులు పెడుతున్నది. ఎండలో కూచుంటే ఒంటికి వెచ్చగా”[99] ఉంటుందని సాగించారు రచయిత.

5.2.7.8. పిలుపుతో కూడిన ఎత్తుగడ:

పిలుపుతో ప్రారంభమైన ఎత్తుగడను పిలుపుతో కూడిన ఎత్తుగడ అంటారు. అమెరికా తెలుగు కథల్లో ఈ ఎత్తుగడ కొన్ని కథల్లో మాత్రమే ఉంది. “టింకూ! బట్టలు సర్దుకున్నావా? మాస్టర్ బెడ్ రూమ్ లోంచి సుస్మిత గట్టిగా ఓ కేక లాంటిది వేసింది. ఏ గదిలో నుంచి సమాధానం రాలేదు. టింకూ, వినిపిస్తోందా? ఆర్ యూ గెటింగ్? అంది మరోసారి. ఉహూ. ఎక్కడా అలికిడి లేదు. అడిగితే సమాధానం చెప్పవేమిటి? ఎన్నిసార్లు

చెప్పాను. పిలవగానే పలకమని అంది సుస్మిత కంఠస్వరంలో అసహనం ప్రతిధ్వనిస్తుండగా"[100] అనే ఎత్తుగడ టింకూ ఇన్ టెక్సాస్ లో పిలుపుతో కూడిన ఎత్తుగడ కనిపిస్తుంది.

సాయి లక్ష్మి రాసిన "అమ్మా నాకు పెళ్ళి చెయ్యవూ"....కథలో ఎత్తుగడ. "అమ్మా నాకు పెళ్ళి చెయ్యవూ అన్నది ఇరవై రెండేళ్ళ జయని. ఆమె జాకెట్టు గుండీలు పెడుతున్న బృంద ఏమి మాట్లాడలేదు. ఆమె ఆలోచనలు అన్నీ అంతకు ముందు స్నానం చేస్తున్న జయని శరీరం మీదే ఉన్నాయి"[101] అంటూ పిలిచి సంభాషించడంతో పెళ్లి చెయ్యమని అడిగిన విధానం మనకు కనిపిస్తుంది.

5.2.8. పాత్రలు :

రచయిత కథను రాసేటప్పుడు కొన్ని పాత్రలను ప్రవేశపెట్టి, తనభావాన్ని పాఠకునికి అందిస్తాడు. ఆ పాత్రలకు కొన్ని పేర్లుపెట్టి, అర్థమయ్యే రీతిలో కథలను చిత్రించడం నైపుణ్యంగల రచయిత చేసేపని అమెరికాలో తెలుగు కథల్లో ఉపయోగించిన స్త్రీ పాత్రల పేర్లు పురుషపాత్రల పేర్లు అలాంటివే. వీటితో అన్యదేశ్యా పాత్రలు, మాతృదేశ పాత్రలున్నాయి.

పాత్ర చిత్రణ రెండు రకాలు ఒకటి ప్రత్యక్షం, రెండు పరోక్షం. పాఠకుడికి పాత్రకు మధ్య కథకుడే సాక్షిగా నిలిచి సర్వం నిర్వహించడం ప్రత్యక్ష చిత్రణ. ఇక్కడ పాఠకుడు ఊహంచవలసిందేమి ఉండదు. ఇంకపరోక్షపద్ధతి చిత్రణలో కథకుడు, పాత్రకు పరోక్షంగా ఉండిపోతాడు. పాత్రసంభాషణలో కథకుడు ప్రవేశించడు. పాత్రసహజంగా వర్ధిల్లుతుంది. దాన్నే నాటకీయ పద్ధతి పాత్రచిత్రణ అంటారు. ఇదే అత్యంత అనుసరణీయమని కథానికా లాక్షణికుల అభిప్రాయం.

నిజ జీవితంలో వ్యక్తులకైనా, సాహిత్య ప్రక్రియలలో పాత్రలకైనా, పేర్లు లేకపోతే గుర్తుపట్టడం కష్టం. కథలో తక్కువ పాత్రలున్నప్పుడు అతను – ఆమె అని సర్వనామాలతో కథనడుపుకు పోవచ్చు. కాని రెండు కంటే ఎక్కువ పాత్రలున్నప్పుడు పాత్రలకు పేర్లు పెట్టకపోతే కథాగమనమే కష్టమయిపోతుంది. పైగా పాత్రపేరులోనే కులశీలాలు, మతం, వ్యక్తి హెూదా మొదలైనవి, స్ఫూరించేటట్టు చేయవచ్చు ఇదంతా కథకుడికీ, పాఠకుడికీ ప్రయోజనమే.

చలం కథనరీతుల్ని ప్రస్తావిస్తూ ప్రతి పాత్రలోను రచయిత అభిప్రాయమే గోచరిస్తే ఆ పాత్ర సజీవమైంది కాదు. పాత్రల్లోని ద్వంద్వ ప్రవృత్తులూ, అంతరంగ సంఘర్షణలూ కథకుడు సమర్ధవంతంగా నిర్వహంచగలగాలి. కథలో ప్రతి అక్షరాన్నీ విడమర్చి చెప్పరాదు. పాఠకులూ కొంత విశ్లేషణ చెయ్యాలి, మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలి అని చెప్పారు"[102].

"ఒక్కొక్క రచయిత ఒక్కొక్క తీరులో పాత్రచిత్రణ చేస్తాడు కొందరు స్త్రీ పాత్రల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటే, మరికొందరు పురుషపాత్రల మీద ఎక్కువ ఆదారం చూపుతారు. కొందరు రెండిటినీ సమానముగా చిత్రిస్తారు. కొందరు తిరగబడే పాత్రల్ని చిత్రిస్తే, మరికొందరు అమాయక పాత్రల్ని చిత్రిస్తారు. కొందరు మధ్యతరగతి ప్రజల్ని తీసుకుని పాత్రలుగా మలిస్తే మరి కొందరు అట్టడుగునపడి నలిగిన బడుగువర్గాల వారిని పాత్రలుగా మలుస్తారు"[103].

అమెరికా తెలుగు కథా ప్రపంచంలో వృద్ధుల, వరకట్నం, గృహహింస, మధ్యవయసు ఒంటరితనం, రెండు సంస్కృతుల మధ్య పౌరసత్వం పుట్టిపెరిగిన మట్టీ మీద మమకారం, పరాయి సీమ మీద అభిమానం, భార్యాభర్తల సంబంధాలు, స్త్రీ పురుషుల మధ్య స్నేహాలు, ప్రేయసీ ప్రియులూ, మూఢనమ్మకాలను అనుసరించేవారు, రాబోయోతరాల మధ్య అంతరాలు ప్రతిబించేవాళ్ళు పాత్రలుగా కనిపిస్తారు.

అమెరికా వెళ్ళి స్థిరపడిన వాళ్ళంతా మాతృభాషను మరచి పోకుండా నిశిత చూపుతో కథలు రాస్తున్నారు. సమాజంలోని మానవసంబంధాలను, మానసిక సంఘర్షణలను, అక్కడి సంస్కృతిలో పూర్తిగా కలిసిపోకుండా "ఇండియన్ డయాస్పోరా" అనే కొత్త సంస్కృతికి రూపునిచ్చిన ఈ ప్రవాసాంధ్రులను మెచ్చుకోవాలి. సమాజంలో ఉన్న కొత్తదేశపు సాంస్కృతిక వాతావరణంలో ఎదురయ్యే పరిస్థితులనూ, అమెరికాలో పుట్టి పెరిగినవాళ్ళ పిల్లలకు మధ్య వచ్చే తరాల అంతరాన్నీ, వీళ్ళలో కొందరు వదులుకోలేని Prejudice నీ, విలువలనీ వదులుకోలేనివారిని ఈ కథల్లోని పాత్రల ద్వారా కరువైనా ఆవేదనను వ్యక్తపరుస్తారు.

పాత్రలు:

కథపేరు	**ప్రధానపాత్రలు**		**అప్రధాన పాత్రలు:**
దాంపత్యానికి అనుబంధం	సుదర్శనరావు, సుహాసిని	–	సావిత్రి,శేఖర్. సుదేవి,
పుట్టినరోజు కానుక	పోతురాజు	–	నాన్న అమ్మ.
దయ్యంపట్టింది	నేను	–	రంగమ్మ, రాజు.
నిజాయితీ నీడను ఆడది	రంగన్న, లక్ష్మీ	–	రావ్, సుజాత, కిషోర్
నిరుద్యోగ పర్వం	శివరాం, నేను	–	దొరసానులు.
కలనుండి ఇలకు	రవి, పద్మిని	–	పాప.
అలవాట్లు పొరపాట్లు	కథానాయిక నేను	–	భాగ్యం

కటిక చీకటిలో కాంతి వర్షం	స్వామి, కళ్యాణి	–	లత.
నిన్ను నీవు మరవకుము	అప్పారావు, పిశాచి	–	జవ్వని, వనిత
ఆవగింజ ఆంతర్యం	ఆవగింజ	–	పార్వతి పరమేశ్వరుడు
యాదృచ్ఛికం	రఘు, సంపూర్ణ	–	రాబర్ట్, విల్సన్
మెటమార్ఫసిస్	రంగనాథం,	–	విశ్వనాథం
నిర్ణయం	సుమిత్ర, సునీత, భాస్కర్	–	జాని, లిండా
వీడినమబ్బులు	గోపాల్, వందన	–	తండ్రి, తల్లి.
ధర్మ సంస్థాపనార్థం	భారతి, రవణ	–	ధర్మరాజు, ఫరూకుద్దీన్
ప్రేయసి	వెంకటేశం, రాణి	–	వాచ్ మెన్, సూపర్ వైజర్
మహాస్వప్నం	నేను	–	అల్లసానిపెద్దన.

అమెరికా తెలుగు కథల్లో పాత్రలు సమాజంలోని వివిధ పేర్లు పెట్టి విదేశి పాత్రలు, స్వదేశి పాత్రలు సృష్టించి కథలను కడు రమ్యంగా తీర్చిదిద్దిన తీరు బాగుంది. సంఘటనకు సందర్భంగా, సంభాషణకు సందర్భంగా పాత్రలను కల్పించి రూపొందించారు ఈ కథలు.

5.2.9. ముగింపు:

ఎత్తుగడ తర్వాత కథ స్వరూపానికి పూర్తి మెరుగులు దిద్దేది కథకు ముగింపు. శైలి మాధుర్యంతో, వర్ణనా చాతుర్యంతో, కల్పనా సౌందర్యంతో, రసౌచిత్యంతో నైతిక ధర్మం గలవాటితో, మలుపులుతో, పాత్రల మేళవింపుతో, విభిన్న మనస్తత్వాల విశ్లేషణ, విభ్రమ సన్నివేశాలతో కొనసాగిన కథకి ముగింపు ఒక పరిపూర్ణమైన రూపాన్ని కలిగిస్తుంది. ఇవి కథకు అయువుపట్టును, కొసమెరుపును అందిస్తాయి. ఎత్తుగడ లాగే ముగింపుకూడా కథకు కీలకాంశంగా ఉంటుంది. ముగింపును కొసమెరుపు(లేక) తుదిమెరుపని అంటారు.

“కథాసూత్రం నిలిచిపోయే స్థానమే ముగింపు”[104]. ముగింపులోనే కథ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ముగింపు పేలవంగా ఉంటే కథమొత్తం దెబ్బతింటుంది. కనుక కథ ముగింపు బాగుండాలి. కథకు ముగింపుతోనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

కథ ముగింపు గొప్పమలుపు అవసరమా? కొందరూ వర్ధమాన కథకులు కథ ముగింపులో గొప్ప మలుపుకోసం బాధపడుతూ అలాంటి మలుపు దొరికే దాకా ఆగి దొరకగానే గబగబా కథరాసి పత్రికలకు,

ప్రచురణకు పంపుతారు. గొప్పకథలు రాసిన రావిశాస్త్రి, బీనాదేవి, బుచ్చిబాబు, కొడవటిగంటి కుటుంబరావులాంటి ప్రసిద్ధ కథకులు ఎవరూ వాళ్ళకథల ముగింపులో వూహకందని మలుపుకోసం ఆరాటపడలేదు.

వస్తువు, శైలి, శిల్పం ఏ రచనకైనా ఇవి ప్రాణం. పాత్రల సృష్టి, సన్నివేశాల కల్పన విషయంలో కథ పూర్వార్ధంలో కథకుడు పూర్తి స్వతంత్రుడు అతని వూహాశక్తి, భావావేశాన్ననుసరించి శైలి ఉంటుంది. అతని సృజనాత్మకతకు గీటురాయిగా నిలుస్తుంది. కథ ఉత్తరార్ధంలో కథకుని స్వేచ్ఛ తగ్గుతుంది. అతను సృష్టించిన పాత్రల మనస్తత్వం ప్రథమార్ధంలో కల్పించుకున్న సన్నివేశాల ననుసరించి కథ నడుస్తుంది. కథ ముగింపుకి వచ్చేసరికి ఒక విధంగా కథకుడు పూర్తిగా నిస్సహాయుడై పోతాడు. నిజాయితీ గల కథకుడు కథ ముగింపులో గొప్ప మలుపు (పాఠకుల వూహకందని మలుపు) కోసం పాకులాడతాడు.

కథ ముగింపు కథకుడు చెప్పదలచుకున్న విషయం మీద ఆధారపడుతుంది. సుఖాంతమైతే బాగుంటుందా? దుఃఖాంతమైతే బాగుంటుందా?..అని బాగా ఆలోచింప చేసి చివరకు లాటరీ పద్ధతిలో కథను ముగించడం సమంజసం కాదు. తాను చెప్పదలచుకున్న విషయాన్ని, జీవిత సత్యాన్ని పూర్తిగా కథ ద్వారా కళాత్మకంగా ఆవిష్కరించగలిగిన తర్వాత, మరొక్కవాక్యం కూడా రాసే అర్హత కథకునికి లేదు (Economy of words) సాహిత్యంలో లేకపోవడం దేశభక్తి లోపించడం కన్నా పాపం అంటారు చలం"[105].

కథదాని ముగింపు అదే చూసుకుంటుందని నేనడంలేదు. కాని ముగింపు కోసం బుర్రపాడు చేసుకోవడం హాస్యాస్పదం. కథను ఎప్పుడు ఎలా ముగించాలో కథకుడి కన్నా తెలివైన పాఠకుడికే తెలుసు. పాఠకుడు కథ పూర్తిగా చదవకుండా ఎక్కడదాకా ఆసక్తిగా చదివి, తాపీగా కథను పక్కన పెట్టాడో, అక్కడే కథను ముగించాలని కథకుడు గుర్తించాలి. అందుకని కథను ప్రచురణకి పంపేముందు మంచి విమర్శకునికి చూపించడం ముదావహం.

కథకుడు సర్వజ్ఞుడు కాదు అలాగే పాఠకులు కూడా అన్ని తెలిసినవారు కాదు. కేవలం పాఠకులను ఆకర్షించడం కోసం తన విషయపరిజ్ఞానం వెదజల్లి ఆహా! యీ కథకుడికి ఎన్ని విషయాలు తెలుసు అనిపించుకునేటట్లు కథకుడు Encyclopedia లా మారకూడదు, కథకుడు వృత్తి రీత్యా ఇంజనీరుగాను, డాక్టరుగాని, లాయరుగాని అయినప్పుడు పాఠకుడి మెప్పుకోసం కథకు సంబంధంలేని తన వృత్తికి సంబంధించిన పరిజ్ఞానం గుప్పించకూడదు. కథపెడత్రోవపట్టి, సహజత్వంపోయి, స్వాధీనం తప్పి వికృతంగా ముగియకుండా కథకుడు జాగ్రత్తపడాలి.

కథ ముగింపుకి వచ్చేసరికి పాఠకుడి వూహకందని గొప్పమలుపు కన్పిస్తుంది. ప్రతి కథకుడూ తాను ఎంచుకున్న ఇతివృత్తానికి తగ్గశైలి, శిల్పం, సృష్టించుకోవాలి వస్తువు, శైలి నచ్చిన పాఠకుడు ముగింపులో మలుపుకోసం మరి బెంగపెట్టుకోడు.

అమెరికా తెలుగు కథలు శైలి చాలా సహజంగా ఉంటుంది. ఆయన కథల ముగింపు కూడా ఎంతో సహజంగా వుండడంతో పాఠకుడికి కథ చదవడం చాలా తేలిగ్గా హాయిగా ఉంటుంది. పాండిత్య ప్రకర్ష బరువైన వ్యాఖ్యానాలు, అస్పష్టభావాలు ఈ కథల్లో కనిపిస్తాయి. ఎలాంటి మలుపులు, బాణాసంచా పేలుళ్ళు, విన్యాసాలు లేకుండానే అమెరికా తెలుగు కథలు సాగుతాయి.

పెద్దగా కథావస్తువు లేకుండా చక్కని శిల్పంతో ఎలాంటి మలుపు లేకుండా సహజమైన ముగింపులో గొప్పకథలు రాశారు వీరు. కనుక ఇక్కడ కథ ఎలా వుంటే బాగుంటుంది? అన్న ప్రశ్నకు కథకుడు తాను చెప్పదలచుకున్న విషయంలో అస్పష్టత తికమక ఉన్నప్పుడు ఉదయిస్తుంది. అది కథకుని అపరిపక్వతకు నిదర్శనమే అవుతుంది. గొప్ప కథకునికి యింజనీర్లు, డాక్టర్లు, సైంటిస్టులని తయారు చేసుకున్నట్టు సమాజంలో సృష్టించుకోలేం గొప్పకథలు కాకతాళీయంగా రావు.

"ఏక సూత్రంగా సాగిన కథ నిలిచిపోయిన స్థానమే ముగింపు ఒక రకంగా కథ ముగింపుతోనే ప్రారంభమవుతుందని కొందరి అభిప్రాయం. ఈ ముగింపు రెండురకాలు 1. తరంగ పద్ధతిలో ముగింపు 2. నిశ్చల లేదా భావస్ఫోరక ముగింపు.

5.2.9.1. తరంగ పద్ధతిలో ముగింపు:

ముగింపు వాక్యం ఒకానొక మౌళికాంశాన్ని వెలుగులోకి తెస్తుంది. దానితో ఒక్కప్పుడు అంతకు ముందు జరిగిన కథంతా మారిపోతుంది. కథాంతంలో కళ్ళు మిరుమిట్లు గొలిపేసత్యం దృగ్గోచరమవుతుంది. అదే తరంగం.

"తుపాకి" కథలో తరంగ ముగింపు "శంకర్, రాజలక్ష్మి, కిరణ్ బుగ్గల్ని మృదువుగా ముద్దాడి బయటకి వచ్చి గది తలుపు వెయ్యబోతుంటే, "నాన్నా" అని పిలిచాడు. కిరణ్ తలుపు దగ్గర్నించి వెనక్కి చూశాడు శంకర్ మందు కప్పుతున్న మత్తుని ఎదిరిస్తూ కళ్ళు బలవంతంగా సగం తెరిచి కలలో మాట్లాడుతున్నట్టుగా అంటున్నాడు కిరణ్. నాన్నా నాకు తుపాకీ వొద్దు!".[106]

"సంధ్యావందనం" కథలో తరంగ ముగింపు "యిన్నాళ్ళూ నా కున్న ఒక్క అలవాటు –రోజూ సంధ్యావందనం చేయటం. ఈనాడు భగవంతుడు యిలా కలిపాడు. అమెరికాలో పుట్టి పెరిగిన సంధ్యకు ఇండియాలో పుట్టి పెరిగిన వందనం దొరకటం చాలా వింతగా వుంది. శ్రీలత వైపు చూసి మాట్లాడాలో తెలియక, కనులు ఒక్క క్షణం మూసుకొని వందనం వైపు చేయి జాపాను. నా సంధ్యావందనం పూర్తయింది"[107].

"ఏక పత్నివ్రతుడు" కథలో ముగింపు, "గంగాధరంగారు రెండు కుటుంబాలు ప్రక్కపక్కనే నడిపాడా? లేక అనివార్యమైన ఏకాంత సందర్భంలో కామ ప్రేరేపణలో ప్రదర్శించిన సురతమనే సంఘటనకు రూపొందిన ప్రతిబింబమా ఈ గంగ? అనే ప్రశ్నలకు సమాధానం గంగాధరానికి మాత్రమే తెలుసు. అయినా గంగాధరం మటుకు శవపేటికలో కాటుక పెట్టుకున్న శివుడిలా నిశ్చింతగా కళ్ళు మూసుకొని మౌనంగా ఉండిపోయాడు మహాలక్ష్మి ప్రశ్నలకి సమాధానమివ్వకుండా"[108].

"మరణ ముహూర్తం" కథలో ముగింపు "ఆత్మాహత్యా ప్రయత్నం. మరణ శిక్ష. మరణానికి ఎదురు చూపులు. మరో ఆత్మహత్యా ప్రయత్నం. ఆత్మహత్య నించీ రక్షణ. మరణ ముహూర్తం కోసం ఎదురు చూపులు. ఈ మనుష్యులు పెట్టని మరణ ముహూర్తం! ముహూర్తం లేకుండానే అప్పగింతలు. ఆమెకా? మానవత్వానికా?"[109] అని ప్రశ్నించి ఆమె చేసిన పనిని ప్రోత్సహించాలో లేక వ్యతిరేకించాలో రచయిత పాఠక జనానికి వదిలి వేసిన తీరు అద్భుతంగా ఉంది.

"జన్నతి" కథలో ముగింపు, "నిజంగా జన్నతి దైవోపహతురాలా? అందుకే.... ఆమె జన్మ? ఆమె దేవుని బొమ్మ. ఆనాడు కొందరికి తాత్కాలికంగా స్వర్గాన్ని చూపించే వారకాంత – వేశ్య. ఈనాడు తను నరకము అనుభవిస్తోంది. తను చేసిన బొమ్మను చూసి నిశ్శబ్దము అన్న రూపములో భగవంతుడు నవ్వాడేమో!"[110].

5.2.9.2. నిశ్చల లేదా భావస్ఫోరక ముగింపు:

ఈ పద్ధతిలో ముగింపు కొసమెరుపును ఆశ్రయించకుండా భావస్ఫోరకంగా ఉండి నిశ్చలత్వాన్ని ప్రదర్శిస్తుంది. అయితే పాఠకుల్ని ఆశ్చర్యంలో ముంచెత్తడం ప్రతికథకి సాధ్యమైనదికాదు. ముగింపు ఎలా ఉన్నా, ముగింపు వలనపాఠకున్ని కొంచెం సేపు కథ గురించి ఆలోచింప చేయగలగాలి అప్పుడు అదిమంచి ముగింపు అవుతుంది, అనిపించుకుంటుంది"[111].

సాధారణంగా కథకులు ఈ పద్ధతిలోనే ఎక్కువ కథలు ముగించారు. ఇందులో ఆలోచింపజేసే దానికంటే అనుభూతికే చాలా ప్రాధాన్యమిస్తారు. ఇవి పాఠకున్ని ఆశ్చర్యానికి లోనుచేయవుగాని కథకు సంబంధించినంత వరకు ఒక రకమైన అనుభూతిని కలిగించి భావస్ఫూర్తిని కలిగిస్తాయి.

అమెరికా తెలుగు కథలు ముగింపులో కథను ఒక ఉన్నత స్థితికి తీసుకుపోయి పాఠకుడు ఒకసారి వెనక్కి తిరిగి చూసుకొనే విధంగా ఆలోచింపచేస్తాయి. అందుకే ముగింపులో కథకు ఒక ఉన్నతస్థితిని ఇచ్చేనేర్పు అమెరికా తెలుగు కథలకు వున్నదనే అభిప్రాయం కల్గుతుంది.

అమెరికా తెలుగు కథల్లో ముగింపులు సరికొత్త రీతిలో ఆలోచింపజేసే విధంగా ఉంటాయి.

"విలువలు" కథలో ముగింపు "నాకు తెలుసమ్మ! నువ్వంతగా చెప్పక్కరలేదు. ఇప్పుడు నువ్వు విడమరచి విపులంగా చెప్పిందంతా చాలా జాగ్రత్తగా గుర్తుపెట్టుకుంటాను. Many thanks for reminding me అన్నాడు మనస్ఫూర్తిగా, sincere గా, నెమ్మదిగా. రేణుక ఒక్కసారి తేలికైన మనసుతో హాయిగా వూపిరి తీసుకుంది. తర్వాత నవీన్ ఏదో ఆలోచిస్తూ మౌనంగా తన గదిలోనికి వెళుతూంటే he needs time to regurgitate అనుకుంది"[112].

"దొరబాబు దూరదర్శనం" కథలో ముగింపు "ఇంకా ముఖ్యమైన విషయం ఆపై వారానికిగాని బయల్పడలేదు. అదేమిటంటే ముందువారంలో తను చూసే గంటల కొద్ది టీ.వీ ప్రోగ్రాములన్నీ రికార్డు చేసుకుని, మే మొదటి వారంలో మామూలు పోగ్రాములతో బాటు రికార్డు చేసిన వాటిని కూడా చూస్తూ రాత్రులు నిద్రకు మరింత దూరమై, పగలు అలసటకు మరింత దగ్గరై వడలిపోయిన తోటకూర కాడలా తయారయ్యాడు మా దొరబాబు పచ్చి కూరల మాసం అయిన మే నెలకి సింబల్ గా తయారయ్యాడూ"[113]అంటూ టి.వీ చూసిన వ్యక్తి ఎలా మారిపోయాడో చెప్పి కథ ముగించారు దారా సురేంద్ర.

"పసివయసులు – పసిడి మనసులు" కథలో ముగింపు "అప్పటి నుండి ప్రతి సంక్రాంతి నాడు తమ వాడలో వున్న పేద పిల్లలను పిలిచి బహుమతులు, మిఠాయిలు ఇచ్చేది. తాను కూడా ఆ రోజు చిన్నారి మైథిలిగా మారి వారితో, ఆడి, పాడి సంతోషంగా గడపడం అలవాటుగా మారింది. అంతేకాదు తన అవకాశం, మేరకు, పేదపిల్లల అభివృద్ధికి తోడ్పడే సంస్థలను ప్రోత్సహించడం తన కర్తవ్యంగా భావించేది. ఓం తత్సత్"[114] ఎదుటి వారికి సహాయం చేయడం వల్ల ఎంత ఆనందం కలుగుతుందో ఈ కథ ముగింపులో తెలుస్తుంది.

"జీవనది" కథలో ముగింపు "ఈ సినిమా చూస్తే మీ ఊళ్ళో మీ పక్కింటి తెలుగు మాస్టారి కథలా అనిపించింది నాకు ఈ సినిమాకి నేదునూరి రఘురాంకి అవార్డు ఇచ్చారు. మీ ఫ్రెండ్ ఆయన దగ్గర పనిచేస్తున్నాడని చెప్పారు కదా. బహుశా రాజుగారే ఈ కథ ఆయనకి అమ్మేసి ఉంటారు. అసలు ఈ అవార్డు మీ ఫ్రెండ్ రాజుకి దక్కాల్సింది. ఆత్మాభిమానం చంపుకొని ఆయన ఈ కథ ఇంకొకరి పేరు మీద ప్రపంచానికి అందేలా చేసి ఆయనలోని రచయితని చంపేసారు మీ ఫ్రెండ్ రీజు. ఈ పని చేసినందుకు ఆయన సిగ్గుపడాలి"హరితక తెలిసు. మా పక్కింటి తెలుగు మాస్టారి కథ. గతంలో నేనే చెప్పాను. మాటలు ముల్లుల్లా గుచ్చుకున్నాయి మనసుకి. రాజుకి రచయితని చంపింది నేనే హరితా! సిగ్గుపడాల్సింది వాడు కాదు, నేను! మనసు మౌనంగా రోదించింది"[115]. సినిమా కథరాసిన వ్యక్తికి అవార్డు దక్కకుండా, ఆ కథ కొనుక్కున్న వ్యక్తికి అవార్డు రావడమనేది ఇందులో కనిపిస్తుంది.

"చివరకు మిగిలేది" కథలో ముగింపు "నిజమే వివాహబంధం ఎంత విచిత్రమైంది. ఇద్దరు మనుషులు ఒకటై, భార్యాభర్తల్లాగా స్నేహితుల్లాగ, శ్రేయోభిలాషుల్లాగా ఒకే జీవితాన్ని గడుపుతూ ఒకరికొకరు ఇంకొకరు సమయాన్ని, శక్తిని వెచ్చిస్తూ బతుకుతారు. ఇంతకంటే బలమైన బంధం ఇంకొకటి లేదు. జీవితం కాలక్రమేణ ఎన్నో మార్పులు చెందుతుంది. ఎన్నో సుఖదుఃఖాలకు లోనౌతుంది. కాలం తన శక్తితో వాటన్నింటిని మరపింపజేస్తుంది. కాని మనిషికి ఆఖరి నిమిషం వరకు మెరుపు తగ్గకుండా నిలిచేది తనతో సాంగత్యం చేసిన మనిషి జ్ఞాపకాలే. మరి ఇంతకూ రామం మరణాన్ని నవ్వుతూ ఆహ్వానిస్తున్నట్టా? లేనట్టా? అన్న ఆలోచనలో పడ్డాను"[116]. భార్యాభర్తల అనుబంధంతో స్నేహితుల్లా మెలిగిన వారి జీవితంలో కేన్సర్ మహామ్మారి ప్రవేశించిన కూడా భార్య జ్ఞాపకాలతో బ్రతుకుతున్న వ్యక్తి గాధ మనకు కనిపిస్తుంది.

"ప్రతిస్పందన" కథలో ముగింపు "తల తిప్పి చూస్తుంటే ఉబికి వస్తున్న కన్నీరు పొరలుగా కప్పుకుంటున్న నా కళ్ళలో ఆ ముసలి అవ్వ ఆకారం మసకబారుతూ కనుమరుగవుతున్న దృశ్యం... ఆ ముసలితల్లిలో తన స్థితిని మరచి ఆర్ధ్రతగా, రెప్పపాటులోనే నా గురించి ఆలోచించిన ఓ మాతృమూర్తి హృదయస్పందన... "చల్లగుండయ్యా!" ఆ ముసలి అమ్మ దీవెన పదేపదే ప్రతిధ్వనిస్తూ....మానవతకూ, మాతృత్వానికీ ప్రతీకగా నా స్మృతిపథంలో చిరస్థాయిగా నిలిచిపోతూ..."[117] మానవత్వానికి మారుపేరుగా నిలిచింది ఈ కథ.

పాద సూచికలు

1. తెలుగు కథ నాడూ– నేడూ – రచనమాస పత్రిక, మే, 2005, పుట – 97
2. మల్లాది రామకృష్ణశాస్త్రి కథలు – సిద్ధాంత వ్యాసం, డా.గుమ్మాశంకరరావు, పుట –148.
3. సాహిత్య ప్రస్థానంలో లెనిన్ ధనిశెట్టి వ్యాసం – వస్తు పరామర్శ కొన్ని ఆలోచనలు – పుట – 24
4. తెలుగు కథ నాడూ– నేడూ – రచనమాస పత్రిక మే 2005, పుట – 97
5. కథానిక స్వరూప స్వభావాలు– దక్షణామూర్తి పోరంకి, పుట – 255
6. మల్లాది రామకృష్టశాస్రి కథలు – సిద్ధాంత వ్యాసం, డా.గుమ్మాశంకరరావు, పుట – 73
7. లక్ష్మీకాంతం. పింగళి –1985 – పుట – 39
8. శరత్ జ్యోత్స్నారాణి – 2003–పుట – 26
9. అమెరికా తెలుగు కథానిక – 1వ సం, పుట – 122
10. కథానిక నిర్మాణ శిల్పం మహతి, వీర్రాజు శీలా, 1972, పుట – 144
11. కథానిక స్వరూప స్వభావాలు – దక్షిణామూర్తి పోరంకి, 1988, పుట – 399
12. శివ శంకర్, పాపినేని –1996 పుట – 79
13. శ్రీ లక్ష్మి, తాళ్ళ –1996, పుట – 132
14. నవీన్ అపశయ్య వ్యాసం, విపుల – జూలై 2009, పుట – 4
15. నవలా విమర్శ– ఆనందరామం –1994, పుట –125
16. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి –1995, పుట – 53
17. లక్ష్మీ నారాయణ, ఉమ్మెత్తల –1989, పుట – 222
18. కథానిక స్వరూప స్వభావాలు – దక్షిణామూర్తి, పోరంకి, 1988 పుట – 370
19. కథాశిల్పం – వెంకట సుబ్బయ్య, వల్లంపాటి –1995, పుట – 41
20. సుబ్బారావు, వావిలాల –1993, పుట –116
21. తెలుగుకథ– శిల్పం – వ్యాసం, విహారి, అందాల తెలుగుకథ – వ్యాస సంపుటి
22. తెలుగు కథ నాడూ – నేడూ, రచనమాస పత్రిక, మే, 2005, పుట – 97
23. కథానిక స్వరూప స్వభావాలు – దక్షిణామూర్తి, పోరంకి పుట – 406
24. వీర్రాజు, శీలా – 1999, పుట – 51
25. అమెరికా తెలుగు కథానిక – 8సం, పుట –167
26. అమెరికా తెలుగు కథానిక – 8వ సం, పుట – 196

27. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట -11

28. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట -41

29. కథానిక స్వరూప స్వభావాలు - దక్షిణామూర్తి పోరంకి, పుట -359

30. అమెరికా తెలుగు కథా సాహిత్యం - సమగ్ర పరిశీలన - పుట -255

31. అమెరికా తెలుగు కథానిక - 7వ, సం పుట- 60

32. అమెరికా తెలుగు కథానిక -10వ, సం, పుట-229

33. అమెరికా తెలుగు కథానిక -11వ, సం, పుట-43

34. అమెరికా తెలుగు కథానిక -11వ, సం, పుట-139

35. భాష పుట్టు పూర్వోత్తరాలు - ఆర్. వి. శేషయ్య తెలుగు బోధనా పద్ధతులు - పుట - 1

36. కథానిక స్వరూప స్వభావాలు - దక్షిణామూర్తి, పోరంకి, పుట - 386

37. వీర్రాజు, శీలా పుట - 54,1999

38. శ్రీ మధురాంతకం రాజారాం కథలు, (సిద్ధాంతవ్యాసం)యన్. రాజవర్ధన్ - పుట - 60

39. oxford dictionary of current of idiomatic English. Vol.1. పుట - 6

40. ముద్దంశెట్టి హనుమంతరావుగారి నవలలు - ఒక పరిశీలన,కుడిపూడి పరిపూర్ణ, పుట - 361

41. భాషా చరిత్ర - జి.ఎన్. రెడ్డి 1995, పుట (421-430)

42. ముద్దంశెట్టి హనుమంతరావుగారి నవలలు - ఒక పరిశీలన, కుడిపూడి పరిపూర్ణ పుట - 364

43. ముద్దంశెట్టి హనుమంతరావుగారి నవలలు - ఒక పరిశీలన, కుడిపూడి పరిపూర్ణ - పుట - 364

44. అమెరికా తెలుగు కథానిక - 1వ, సం, పుట -106

45. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 307

46. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 240

47. ఆంధ్రసాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతం - పుట - 233

48. లక్ష్మినారాయణ ఉమ్మెత్తల, గోపిచంద్ కథానికలు వ్యాసాలు, 1989, పుట - 235

49. సుబ్బారావు, వావిలాల -1993, పుట 221

50. అమెరికా తెలుగు కథానిక - 9వ, సం, పుట - 11

51. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 54

52. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట -115

53. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 101

54. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 177
55. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 60
56. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 75
57. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 30
58. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 101
59. అమెరికా తెలుగు కథానిక - 7వ సం, పుట - 64
60. అమెరికా తెలుగు కథానిక - 7వ సం, పుట - 77
61. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 55
62. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 8
63. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 117
64. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 63, 64
65. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 70
66. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 13
67. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 28
68. అమెరికా తెలుగు కథానిక - 11వ సం, పుట - 186
69. చలంగారి కథానిక సాహిత్యము - అనుశీలనము - డా. వావిలాల సుబ్బారావు, పుట - 245
70. కథానిక స్వరూప స్వభావాలు - దక్షిణామూర్తి, పోరంకి, 1988, పుట - 416
71. తెలుగు కథ నాడూ - నేడూ - రచనమాస పత్రిక, మే, 2005, పుట - 97
72. కథలు రాయడమెలా? - శ్రీ శొంఠి కృష్ణమూర్తి - పుట - 9 -15
73. కథానిక స్వరూప స్వభావాలు - దక్షిణామూర్తి, పోరంకి, 1988, పుట-220
74. అమెరికా తెలుగు కథానిక - 8వ సం, పుట - 219
75. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 29
76. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 43
77. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 86
78. అమెరికా తెలుగు కథానిక - 8వ సం, పుట - 118
79. అమెరికా తెలుగు కథానిక - 8వ సం, పుట - 225
80. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట -142
81. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట -147

82. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 136
83. అమెరికా తెలుగు కథానిక - 8వ సం, పుట -146
84. అమెరికా తెలుగు కథానిక - 9వ సం,పుట - 70
85. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 46
86. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 99
87. అమెరికా తెలుగు కథానిక - 8వ సం, పుట - 74
88. అమెరికా తెలుగు కథానిక - 9వ సం, పుట - 9
89. అమెరికా తెలుగు కథానిక - 9వ సం,పుట - 23
90. అమెరికా తెలుగు కథానిక - 9వ సం,పుట -117
91. అమెరికా తెలుగు కథానిక - 10వ సం,పుట - 47
92. అమెరికా తెలుగు కథానిక - 8వ సం,పుట -11,12
93. అమెరికా తెలుగు కథానిక - 8వ సం,పుట - 47
94. అమెరికా తెలుగు కథానిక - 9వ సం,పుట - 33
95. అమెరికా తెలుగు కథానిక - 10వ సం, పుట - 94
96. అమెరికా తెలుగు కథానిక - 8వ సం,పుట - 64
97. అమెరికా తెలుగు కథానిక - 10వ సం,పుట- 108
98. అమెరికా తెలుగు కథానిక - 8వ సం,పుట -123
99. అమెరికా తెలుగు కథలు - 8వ సం,పుట-199
100. అమెరికా తెలుగు కథలు - 9వ సం, పుట- 17
101. అమెరికా తెలుగు కథలు - 10వ సం,పుట-192
102. తెలుగు కథ నాడూ - నేడూ రచనమాస పత్రిక, మే 2005, పుట - 97
103. మల్లాది రామకృష్ణశాస్త్రి కథలు - సిద్ధాంత వ్యాసం పుట - 111
104. కథానిక స్వరూప స్వభావాలు - పుట-313
105. చలం రచన మాస పత్రిక -ఆగష్టు 1998 పుట - 84
106. అమెరికా తెలుగు కథలు -6వ సం, పుట-26
107. అమెరికా తెలుగు కథలు -7వ సం, పుట- 78
108. అమెరికా తెలుగు కథలు -7వ సం, పుట-135

109. అమెరికా తెలుగు కథలు -9వ సం, పుట-16

110. అమెరికా తెలుగు కథలు -11వ సం, పుట-143

111. శ్రీ మధురాంతకం రాజరాం కథలు- సిద్ధాత వ్యాసం - పుట-75,

112. అమెరికా తెలుగు కథలు -7వ, పుట- 21

113. అమెరికా తెలుగు కథలు - 9వ సం, పుట-150

114. అమెరికా తెలుగు కథలు -10వ సం, పుట-32

115. అమెరికా తెలుగు కథలు -10వ సం, పుట-54

116. అమెరికా తెలుగు కథలు -11వ సం, పుట-290

117. అమెరికా తెలుగు కథలు -11వ సం, పుట-308

ముగింపు

అమెరికా తెలుగు సాహితీ ప్రపంచంలో నెలకొన్న విభిన్న ధోరణులను కళ్ళకుకట్టే అమెరికా తెలుగు కథలు వచ్చాయి. 20 వ శతాబ్దంలో అమెరికా తెలుగు కథలు విస్తృతంగా వెలువడ్డాయి. తెలుగు గడ్డను వీడి అమెరికాలో వివిధ రంగాల్లో స్థిరపడ్డవారే అయినా వీరెవ్వరు తెలుగు భాష తియ్యదనాన్ని ఏ కోశానా వదులుకోకుండా అద్భుత సంఘటనలతో అక్షరరూపంతో కథలకు అందం తెచ్చి, అనుభూతుల పరిమళాలను వెదజల్లుతున్నారు. మన మాతృభాషను కనీసం అమెరికాలో స్థిరపడిన మొదటితరం వారయినా మర్చిపోకుండా రెండవతరం వారికి మన తెలుగు సాహిత్యాన్ని అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలోతెలుగువారు అనేక ప్రక్రియలతో పాటు, అమెరికా తెలుగు కథలను కూడా భద్రపరుస్తున్నారు. అమెరికాలో వస్తున్న తెలుగు సాహిత్యాన్ని భారతదేశంలో సాహిత్యాభిమానులకు విదేశీ పరిస్థితులను తెలియజేయడానికి, అమెరికా తెలుగు రచయితలను ప్రోత్సహిస్తూ వారిలోని సృజనాత్మకతను వెలికితీయడానికి డాక్టర్ వంగూరి చిట్టెన్ రాజు స్థాపించిన "వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా" సంస్థవారు అమెరికా తెలుగు కథలను ముద్రిస్తున్నారు. దేశం వదలి వెళ్ళినా వారి చరిత్రను, వారి సంస్కృతిని మరిచిపోకుండా అమెరికా తెలుగు రచనల పేరుతో ముద్రిస్తున్నారు.

ఈ ప్రపంచంలో స్వదేశం వదలి వలసపోతున్నా అమెరికా లాంటి విదేశాలలో నివసిస్తున్నవారు అనేక మంది ఉన్నారు. అమెరికా దేశంలో వలసవెళ్ళిన ప్రవాసాంధ్రులు వారి సమస్యలను ఎలా ఎదుర్కొని పరిష్కరించుకుంటున్నారో అమెరికా తెలుగు కథల్లో చిత్రించారు. పుట్టి పెరిగిన మట్టిమీద మమకారం, రెండు సంస్కృతుల మధ్య పౌరసత్వం, సప్త సముద్రాలను దాటి దేశంకాని దేశంలో పరాయీకరణలో మనవాళ్ళ జీవితాలను, వారిలోని సంఘర్షణలను తెలుసుకోవడానికి, సాంస్కృతిక సంక్షోభాల్ని అర్థం చేసుకోవడానికి అమెరికా తెలుగు కథలు మన సొంతగడ్డ మీద వస్తున్న కథలకంటే విభిన్నంగా అమెరికా తెలుగు కథకులు రాస్తున్నారు.

తరతరాలుగా ఎందరో తెలుగువారు భారతదేశాన్ని వదలి, అమెరికా దేశానికి వెళ్ళి అన్ని ప్రాంతాలకీ విస్తరించిన వారి సమస్యలను, సుఖాలను, దుఃఖాలను అందుబాటులో ఉంచడానికి, ఆయా ప్రాంతాలలో స్థిరపడిన తెలుగువారి అనుభవాలను, అనుభూతులను, చరిత్రను సాహిత్యరూపంలో పదిలపరచడమే కాక, భవిష్యత్ తరాలవారికి అందిస్తున్నారు ఇక్కడి మేధావులు.

తెలుగువారు 1960 ప్రారంభంలో అమెరికా రావడం మొదలు పెట్టినప్పటికి, 1970 తర్వాతనే అమెరికాలో స్థిరపడడం మొదలుపెట్టారు. అమెరికాలో అన్ని నగరాలలోనూ తెలుగు రచయితలు వారి అనుభవాలతోపాటు, మాతృదేశ జ్ఞాపకాలను, భిన్న సంస్కృతుల మధ్య జీవనాన్ని, తమదైన భాష సంస్కృతులను, మతం పట్ల మమకారాన్ని తెలుపుతూ రచనలు సాగిస్తూ వచ్చారు. అమెరికా తెలుగు కథలన్నీ వారి జీవితాల్లోంచి పుట్టి, వారు ఎదుర్కొన్న పరిస్థితులను, వాటి పరిష్కారాలను కథలుగా మలచి మనకందిస్తున్నారు. అమెరికాలో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల జీవనవిధానం తెలుసుకోవడం ఈ అమెరికా తెలుగు కథల ద్వారానే తెలుస్తుంది. అమెరికాలో తెలుగు పరిణామాన్ని తెలుసుకోవడానికి, అమెరికాలో తెలుగు కథ పుట్టుపూర్వోత్తర వికాసాలను పరిశీలించినట్టయితే 1964 ప్రాంతపు తొలిదశలో అమెరికాలో కాలుమోపిన తెలుగువారు అమెరికాలో విపరీతమైన ఒత్తిళ్లకు లోనయ్యారు. ఆ తర్వాత 1970 ప్రాంతంలో రచనలు విరివిగా వెలువడ్డాయి. 1964లో ఆంధ్ర సచిత్రవారపత్రికలో “వాహిని” పేరుతో మొదటి కథను స్వర్గీయ పులిగండ్ల మల్లికార్జునరావు రాశారు. అప్పటినుంచి విడవకుండా ఈ రచయితలు భౌతికంగా, మానసికంగా అమెరికాలో ఉన్నా వారి మూలాల్ని మాత్రం మరచిపోకుండా రచనలు సాగిస్తున్నారు.

అమెరికాలోని తెలుగు రచయితల సృజనాత్మకతను వెలికి తీయడంలోను, ఔత్సాహిక కథకులను ప్రోత్సహించడంలోను “వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా” సంస్థ 1994లో ఏర్పడి, 1995లో అమెరికా తెలుగు కథల మొదటి సంకలనం వెలుపడింది. అప్పటినుంచి దిగ్విజయంగా ఇప్పటి వరకు 12 సంకలనాలను ప్రచురించారు. అమెరికా తెలుగువారి జీవన విధానాన్ని, భాషలోని మాధుర్యాన్ని, పటుత్వాన్ని, సరసాలను, చమత్కారాలను, గాంభీర్యాన్ని అంతేకాక కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నమవడం ఈ కథల్లో కనిపిస్తాయి. ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న వివాహ సమస్యలను, వారి పిల్లలకి వివాహ సంబంధాలను ఎలా తేవాలి, ఆడపిల్లలకు వివాహం ఎలా చెయ్యాలని సందిగ్ధంలో తల్లిదండ్రులు ఆందోళన పడుతున్నారు. అంతేకాక డేటింగ్‌లు, స్వలింగ వివాహాలు అధికంగా ఉన్న అమెరికా సమాజంలో వారి పిల్లలు ఎక్కడ అలవాటు పడతారోనని భారతీయ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లల అభిరుచుల కనుగుణంగా పెళ్లి సంబంధాలు తేలేక ఇబ్బందులు పడుతున్నారు. భార్యభర్తల మధ్య సత్సంబంధాలను పాటించాలని, నిత్యం ఉరుకుల, పరుగుల జీవనంలో సాగిపోయే అక్కడి జీవితంలో భార్యభర్తలిద్దరు సన్నిహిత సంబంధాలను కలిగి ఉండాలని, దేశంకాని దేశంలో భార్యభర్తల మధ్య ఉండాల్సిన ప్రేమానురాగాలని, సర్దుబాటు తత్వాన్ని అలవర్చుకోవాలని, దాంపత్య అనుబంధాన్ని నొక్కిచెప్తూ అమెరికా తెలుగు కథలొచ్చాయి.

వ్యక్తులమధ్య పెరుగుపోతున్న ఆర్థిక సంబంధాలు, ఉద్యోగాలలో నిలకడ లేకపోవడాలు, వృద్ధాప్యంలో పడుతున్న బాధలు వారి పాలిట శాపాలవుతున్నాయి. భారతీయులలో పూర్వకాలం నుండి పురుషాధిక్యత కొనసాగుతూనే వచ్చింది. "స్త్రీ" అణచివేతకు కారణమవుతూనే వచ్చింది. స్త్రీ పురుషుల మధ్య అంతరాలు పెరుగుతూనే వచ్చాయి. అంతేకాక మన ప్రవాసాంధ్రులు తెలుగు అమ్మాయిలను పెళ్లి చేసుకొని అమెరికా తీసుకువెళ్ళి అక్కడ కూడా భారతీయ "స్త్రీ" లు గృహహింసకు, వరకట్న వేధింపులకు బలైపోతున్నారు. ప్రవాసాంధ్రులు ఉన్నత విద్య, ఉద్యోగ, వివాహ నిమిత్తం, సరికొత్త వ్యవస్థలో అవస్థలు పడుతున్నారు. మన భారతీయ యువతి, యువకులు వివాహమాడి అమెరికా అనే సరికొత్త వ్యవస్థలోకి అడుగుపెట్టి అక్కడ ఇమడడానికి కొంతకాలం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తెలుగువారు నివసిస్తున్న అమెరికా సమాజంలో, భారదేశ పరిస్థితులు ఎంతగా ప్రభావితం చేస్తున్నాయో ఈ కథలు తెలుపుతున్నాయి. అవసరానికి ప్రేమగా నటించే బంధువర్గం కూడా ఉంటున్నారు, బంధుమిత్రుల ప్రేమలను, అమెరికా విద్యా విధానానికి, భారతదేశ విద్యా విధానానికి గల సంబంధాలను ఈ కథలు స్ఫూరింపజేస్తున్నాయి. భారతదేశం నుంచి ఇతరదేశాలకు వెళ్ళిన వ్యక్తులు స్వతహాగా అలవడిన అలవాట్లను వదులుకోలేక పోతున్నారు. అమెరికా భూతల స్వర్గంగా భావించి, సుఖాలకు, సంతోషాలకు నిలయమని భావించి వెళ్ళిన తెలుగింటివారు యాంత్రిక జీవనంలో మరమనుషుల్లా జీవించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖండాలు దాటిన తెలుగువారిని కులం కంపు వెంటాడుతుంది. జాత్యంతర వివాహాలు చర్చనీయాంశాలయ్యాయి. పిల్లల పెంపకంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రతివ్యక్తి ఎదుటవ్యక్తిని మోసగించే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని, నవ్వు ఆరోగ్యమని నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా గడపాలని, కాలాన్నిబట్టీ, దేశాన్నిబట్టీ, అవసరాన్ని బట్టీ మారితే తప్పులేదని తెలిపే కథలున్నాయి. అమెరికా జీవనంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండాలనే కథలున్నాయి. రాజకీయాలను వ్యంగ్య ధోరణిలో చిత్రిస్తూ కథలొచ్చాయి. ఆర్థిక మాంద్యం కథలు, ఆంతరంగిక సమస్యలను చిత్రించిన కథలు, అవినీతి, స్వార్థం లంచగొండితనంతో మానవత్వం కరువైపోతున్న విధానాన్ని, ప్రవాసాంధ్రులు వదలని మూఢ విశ్వాలను, ఆత్మీయ అనుబంధాల విలువలను, స్నేహ సంబంధాలను, స్త్రీ స్వేచ్ఛను, జీవితంలో విలువైన మధుర జ్ఞాపకాలను వివరిస్తూ అనేక అమెరికా తెలుగు కథలొచ్చాయి. సంస్కృతి సంప్రదాయాలను, మూఢనమ్మకాలను, వేష – భాషలను, మతాన్ని, కులాన్ని, పండుగలను, కళలను, ఆహారపు అలవాట్లను, విద్యా విధానానికి సంబంధించిన కథలను రాశారు.

అమెరికా తెలుగు కథలలో కథా శిల్పం తెలిసి, మంచి విషయాలపై కథలు రాసిన వారు తక్కువని చెప్పాలి. వస్తువు, శిల్పం, సంఘటన, సన్నివేశం, భాషా శైలి, వర్ణనలు, ఎత్తుగడ, పాత్రలు, ముగింపులకు సంబంధించిన అంశాలను తెలుసుకొని అమెరికా తెలుగు కథకులు కథలు రాయడంలో ఇంకొంత శ్రద్ధ చూపితే ఉత్తమ కథలుగా ఈ కథలు గుర్తించబడవచ్చు. సుదీర్ఘ సంభాషణలతో, ఉపన్యాసాలలా, వ్యాసాలలా, రెండు మూడు వస్తువులను ఉపయోగించి రాసిన కథలు మనకు ఎక్కువ కనిపిస్తున్నాయి. అమెరికా తెలుగు రచయితలు ఎక్కువ మందే ఉన్నప్పటికి, ఎక్కువ కథలు రాసిన వారు తక్కువమందే ఉన్నారు. ఈ మధ్య కాలంలో వస్తున్న కొన్నికథల్లో ముఖ్యంగా కొత్తగా రాస్తున్న కథకుల వస్తువులలోను – శిల్పంలోను వైరుధ్యం చూపాలన్న తపన స్పష్టంగా కన్పిస్తుంది. ఈ రచయితలు తమ రచనలపై చర్చలను, విమర్శలను ఆహ్వానిస్తున్నారు. మంచి రచయితలుగా ఎదిగినవారు కొన్ని సందర్భాలలో తామేది రాసినా చెల్లిపోతుందనే భావనతో ఏదో ఒకటి ఇష్టానుసారంగా రాస్తున్నారు. తీసుకొన్న వస్తువునే మళ్ళీ తీసుకొని వేరే రకంగా తిరగరాస్తున్నారు. మంచి కథా సాహిత్యం వెలువడితే మరింత పరిశోధనలు జరిగే అవకాశం ఉంటుంది. మంచి కథలు రాసే రచయితలు కూడా అమెరికా తెలుగు కథల్లో లేకపోలేదు. ఇందులో చాలా మంది అద్భుతమైన కథకులున్నారు.

అమెరికా తెలుగు కథ ఇప్పుడిప్పుడే పుంజుకుంటుంది. వస్తుపరంగా, శిల్పపరంగా, దీని స్థాయి పెరుగుతూ వస్తుంది. ప్రవాసాంధ్రులు అమెరికా తెలుగు సాహిత్యాన్ని దినదిన అభివృద్ధి చేస్తున్నారు. అమెరికా తెలుగు సాహిత్యంలో కథలపై కాక, నవల, కవిత్వం ఇతర ప్రక్రియలపై కూడా పరిశీలన జరగాల్సి ఉంది.

అమెరికా తెలుగు కథలపై ఇకముందు కూడా ఎంతో పరిశోధన జరగవలసిన అవసరం ఉంది. ఎందుకంటే నా పరిశోధనకు నేను అమెరికా తెలుగు కథానికలను – 11 సంకలనాలకే పరిమితం చేసుకున్నాను. స్థల, కాల పరిస్థితుల దృష్ట్యా నేను ఎంచుకున్న అంశం వరకు పూర్తి స్థాయిలో పరిశోధన కొనసాగించాను. ఒక్కొక్క అమెరికా తెలుగు కథకుల కథలను పరిశోధనాంశంగా ఎంచుకొని పరిశోధన చేస్తే భావి పరిశోధకులకు పరిశోధన మరింత మెరుగుగా జరగడానికి దోహద పడుతుంది.

ఆధార గ్రంథాలు

1. అనితమ్మ, డి –2010, ఒకటిన్నర దశాబ్ది (1966–80) కథానికలు – సామాజిక జీవితం – శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం– అనంతపురం.
2. అనూరాధ. డా. జె – 2011, రచయిత్రుల కథానికలు– స్త్రీల సమస్యల చిత్రణ (పి. హెచ్. డి సిద్ధాంత వ్యాసం) – శోధన ప్రచురణలు, హైదరాబాద్.
3. అశోక్ కుమార్. కె. పి –2008, కథావలోకనం (విమర్శ వ్యాసాలు) – పాలపిట్ట బుక్స్, హైదరాబాద్.
4. ఆనందరామం, సి –1987, సమాజ సాహిత్యాలు – యం శేషాచలం అండ్ కంపెనీ – సికింద్రాబాద్–
5. ఉమాభారతి, కోసూరి– 2013, విదేశికోడలు కథల సంపుటి – వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, అమెరికా.
6. కళ్యాణ్ కుమార్, తన్నీరు, చిట్టెన్ రాజు వంగూరి–2014, అమెరికా తెలుగు కథా సాహిత్యం –ఒక సమగ్ర పరిశీలన – వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, అమెరికా.
7. కుడిపూడి పరిపూర్ణ – ముద్దంశెట్టి హనుమంతరావుగారి నవలలు – ఒక పరిశీలన – ఆంధ్ర విశ్వవిద్యాలయం–2000
8. గుడిపాటి –2008, సంవిధానం(కథాసాహిత్యం వ్యాసాలు) –పాలపిట్ట బుక్స్, హైదరాబాద్.
9. గోపాల కృష్ణమూర్తి, ఆవుల –2014, నా అమెరికా పర్యటన – తెలుగు ప్రింట్ – హైదరాబాద్.
10. డాక్టర్ పద్మావతి. కె, డాక్టర్ విల్సన్. కె – 1990, సంస్కృతి అంటే ఏమిటి– నవభారత బుక్ హౌస్, విజయవాడ–2.
11. డాక్టర్ రాంబాబు, వేదగిరి – 2000, కథానిక లక్ష్యము–లక్షణాలు – పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
12. డాక్టర్ రాంబాబు, వేదగిరి – 2012, తెలుగు కథానిక – పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
13. డాక్టర్ రాములు, పిల్లలమర్రి – 2012, తెలుగులో భక్తి కవిత్వం – సామాజిక విశ్లేషణ, ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాద్.
14. డాక్టర్ స్వతంత్రబాబు, కోడూరు – 2013, శ్రీ లత కథలు – పరిశీలన(పి. హెచ్.డి) పాలపిట్ట బుక్స్, హైదరాబాద్.
15. తానా ప్రచురణ – తెలుగు సాహిత్యంలో స్త్రీ పాత్రల పరిణామం–2015 – (తెలుగు భాషావికాసంలో కథ, కవిత, నవల) వ్యాస సంకలనం–20వ తానా మహాసభల లిటరరీ కమీటీ ప్రచురణ, డెట్రాయిట్.

16. తులసి, పుట్టపర్తి -1985, తెలుగు సామెతలు – సాంఘిక జీవితం – రాజధాని ప్రింటర్స్ – హైదరాబాద్.
17. దక్షిణా మూర్తి, పోరంకి – 1988, కథానిక స్వరూప స్వభావాలు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
18. దక్షిణా మూర్తి, పోరంకి -2003, ఆధునిక దృక్పథం శ్రీ కళాంజలి గ్రాఫిక్స్ -హైదరాబాద్.
19. నరసింహమూర్తి, ఉమ్మెత్తుల – 2007, పోల్కంపల్లి శాంతాదేవి కథలు – ఒక పరిశీలన (ఎం.ఫిల్), సాహిత్య వేదిక, మహబూబ్‌నగర్.
20. నవీన్, వాసిరెడ్డి – 1991, తెలుగు కథ(1960–85) ఓం సాయి తేజ గ్రాఫిక్స్& ప్రోసెస్ – హైదరాబాద్.
21. నాగభూషణ శర్మ, మొదలి -1971, అమెరికా నవలా వికాసం – నాట్యకళాప్రెస్ – హైదరాబాద్.
22. నారాయణ, సింగమనేని -2004, తెలుగు కథకులు -కథన రీతులు(సంకలనం) – విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
23. ప్రభాకర్, ఎ. కె – 2013, సమకాలీనం (కథావిమర్శ) – స్పృహ సాహితీ సంస్థ, హైదరాబాద్.
24. ప్రభాకర్, జి -1994, తెలుగు కథానిక – సామాజిక జీవనం (1910 – 1935) శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం – అనంతపురం.
25. ప్రసాద్. జె.యు.బి.వి -2013, ఆ కుటుంబంతో ఒక రోజు(కథలు) – నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్.
26. ప్రసాద్. జె.యు.బి.వి -2013, పెళ్ళాల పులి (కథలూ, వ్యాసాలు) – నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్.
27. మురళీధరరావు -1997, మా అమెరికా యాత్ర – విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
28. మోహన్ రావు, మొయిలి – 2011, బి. ఎస్. రాములు “బతుకు పయనం” కథలు – పరిశీలన, విశాల సాహిత్య అకాడమీ, హైదరాబాద్.
29. రవి -2000, ఆమెరికాలంలో నీడలూ-జాడలు -జనసాహితీ -ఆంధ్రప్రదేశ్.
30. రవి కుమార్, దార్ల – 2000- అరవింద కథలు – పరిశీలన, హైదరాబాద్.
31. రాజవర్ధన్, ఎన్ – 1988, శ్రీ మధురాంతకం రాజరాం కథలు(సిద్దాంతవ్యాసం) -శారద ప్రింటర్స్ అండ్ బ్రెండర్స్ – కరీంనగర్.
32. రామయ్య, చుక్కా -2004, అమెరికా పాఠం – స్పృహ సాహితీ సంస్థ – నల్గొండజిల్లా.
33. రామారావు, కాళీపట్నం -1986, కాళీపట్నం రామారావు కథలు – నాగార్జున ప్రింటర్స్ – విజయవాడ.
34. లక్ష్మీనారాయణ, ఉమ్మెత్తల, గోపిచంద్ కథానికలు – వ్యాసాలు 1989 పుట 235
35. లక్ష్మీకాంతం, పింగళి – ఆంధ్రసాహిత్య చరిత్ర – పుట – 233, 1985
36. లక్ష్మీకాంతం, పింగళి -1985, సాహిత్య శిల్ప సమీక్ష (ప్రథమ ముద్రణ) – గంగాధర పబ్లికేషన్స్, విజయవాడ.
37. లక్ష్మీనారాయణ, కె – 2013, దళిత కథానిక – పరామర్శ – రమాపబ్లికేషన్స్, అనంతపురం.

38. వీర్రాజు, శీలా – కథానిక నిర్మాణ శిల్పం, యువభారతి, హైదరాబాద్.
39. వీర్రాజు, శీలా –1972, కాలానికి ఇటూ– ఇటూ (వ్యాస సంపుటి) శ్రీ బాలజి ఆర్ట్స్ ప్రింటర్స్, హైదరాబాద్.
40. వెంకట కృష్ణమూర్తి, మల్లాది–2008, అమెరికాలో మరోసారి యాత్రావిశేషాలు – లిపి పబ్లికేషన్స్– హైదరాబాద్.
41. వెంకట సుబ్బన్న, రాటాల – 2013, అమెరికా స్వర్గమా? నరకమా? విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
42. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి – 1995, (ప్రథమ ముద్రణ) కథాశిల్పం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
43. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి – 1995, సంస్కృతి విన్యాసం, తెలుగు అకాడమీ, హైదరాబాద్.
44. వేంకటేశ్వరరావు, దార్ల – 2012, బహుజన సాహిత్యం దృక్పథం– సొసైటి & ఎడ్యుకేషన్ ట్రస్టు – హైదరాబాద్.
45. వేంకటేశ్వరరావు, వేమూరి –2010, అమెరికా అనుభవాలు –ఎమెస్కో బుక్స్ – విజయవాడ.
46. వేంకటేశ్వరరావు, వేమూరి –2012, ఆ నేల, ఆ నీరు, ఆ గాలి కథలు – పొజిషన్స్.
47. వేణుగోపాలరావు, పెమ్మరాజు – 2009, 20వ శాతాబ్దంలో అమెరికాలో తెలుగు కథానిక మరియు అమెరికా తెలుగు సాహితీ వేత్తల పరిచయ గ్రంథం – వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, అమెరికా.
48. వేణుగోపాలరావు, పెమ్మరాజు –1995, అమెరికా తెలుగు కథానిక(1వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.
49. వేణుగోపాలరావు, పెమ్మరాజు –1995, అమెరికా తెలుగు కథానిక(2వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.
50. వేణుగోపాలరావు, పెమ్మరాజు –1996, అమెరికా తెలుగు కథానిక(3వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.
51. వేణుగోపాలరావు, పెమ్మరాజు –1997, అమెరికా తెలుగు కథానిక(4వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.
52. వేణుగోపాలరావు, పెమ్మరాజు –1998, అమెరికా తెలుగు కథానిక(5వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.
53. వేణుగోపాలరావు, పెమ్మరాజు –2000, అమెరికా తెలుగు కథానిక(6వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.

54. వేణుగోపాలరావు, పెమ్మరాజు –2002, అమెరికా తెలుగు కథానిక(7వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.

55. వేణుగోపాలరావు, పెమ్మరాజు – 2004, అమెరికా తెలుగు కథానిక(8వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.

56. వేణుగోపాలరావు, పెమ్మరాజు–2006, అమెరికా తెలుగు కథానిక(9వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.

57. వేణుగోపాలరావు, పెమ్మరాజు – 2008, అమెరికా తెలుగు కథానిక(10వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.

58. వేణుగోపాలరావు, పెమ్మరాజు – 2010, అమెరికా తెలుగు కథానిక(11వ, సం) వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, టెక్సాస్.

59. శంకరరావు, గుమ్మా –1987, మల్లాది రామకృష్ణ శాస్త్రి కథలు(సిద్ధాంత వ్యాసం)–నేషనల్ బుక్ ఎంటర్ ప్రైజెస్, హైదరాబాద్.

60. శరత్ జోత్స్నారాణి, ఎస్ – 2000 స్వాతంత్ర్యానంతరం, తెలుగు కవిత –వస్తువు రూపం, శిల్పం, జోత్స్నాకళాపీఠం ప్రచురణలు, హైదరాబాద్.

61. శరత్ జోత్స్నారాణి, ఎస్ – 2001, బతుకమ్మ పాటలు – సామాజికాంశాల పరిశీలన, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

62. శివశంకర్ పాపినేని –1996, సాహిత్య మౌళిక భావనలు – పాపినేని ప్రచురణలు, గుంటూరు.

63. శేషశర్మ, పూడిపెద్ది – 2006, ప్రవాసాంధ్రుల ఆశాకిరణం – వంగూరి పౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, అమెరికా.

64. శ్యామలాదేవి, దశిక – 2010, అమెరికా ఇల్లాలి ముచ్చట్లు – వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పబ్లిషింగ్, అమెరికా.

65. శ్రీ కృష్ణమూర్తి, శొంఠి – కథలు రాయడమెలా? పుట– 9–15

66. శ్రీదేవి, కిన్నెర – 2009, దశాబ్ది కథానికలు(1956–1965) సామాజిక విశ్లేషణ – విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.

67. శ్రీధర్, వెల్లడి – 2015, తెలుగు కథ – ప్రాంతీయ అస్తిత్వం – తెలుగు అధ్యయన శాఖ, కర్నూలు–2.

68. శ్రీనివాసరావు, కొమ్మినేని – 2000, ఆంధ్రా టు అమెరికా– మలినేని సాంబశివరావు – హైదరాబాద్.

69. సంజీవమ్మ, పి –1984, తెలుగు నవల –సామాజిక చైతన్యం – అభ్యుదయ రచయితల సంఘం– కడప.

70. సత్యం, మందపాటి – 2008, ఎన్నారై కబుర్లు–సాహిత్యం సౌరభం– గుంటూరు.

71. సత్యం, మందపాటి – 2015, సత్యం, శివం, సుందరం(అమెరికా కథలు) – తెలుగు సాహిత్య సౌరభం– గుంటూరు, హైదరాబాద్, ఆస్టిన్.

72. సదాశివ్, కర్రి – 2007, బి. ఎస్. రాములు కథలు – ఒక పరిశీలన – బి. ఎస్. రాములు, హైదరాబాద్.

73. సరోజ, కొమరవోలు – 2012, యుగంమారింది కథలు – పబ్లిషింగ్ హౌస్ – విజయవాడ.

74. సాంబశివరావు, చండిక – 2015, మానవ సంబంధాలు – నియా అండ్ నిహాల్ పబ్లికేషన్స్, గుంటూరు.

75. సాయి బ్రహ్మానందం, గొర్తి –2011, సరిహద్దు కథలు – భాషాంతర పబ్లికేషన్స్, హైదరాబాద్.

76. సుధామూర్తి(కన్నడమూలం), జగదీశ్వరి(అనువాదం) –2006, డాలర్ కోడలు – అలనంద ప్రచురణలు, విజయవాడ.

77. సుబ్బారావు, అక్కినపల్లి – 2011, మనిషి మరక కథలు– వాహిని బుక్‌ట్రెస్ట్– హైదరాబాద్.

78. సుబ్బారావు, అక్కినపల్లి –2013, తోడు నవల – వాహిని బుక్‌ట్రెస్ట్, హైదరాబాద్.

79. సుబ్బారావు, వావిలాల –1993, చలంగారి కథానిక సాహిత్యం అనుశీలన, సౌమ్య సుషమ ప్రచురణలు, అమరావతి.

సాహిత్య వ్యాసాలు:

1. అఫ్సర్ – 2008, తెలుగు డయాస్పోరా సాహిత్య, సంస్కృతి – అక్షరం, అంతర్జాల పత్రిక,

2. కవన శర్మ – 2006, నేటి కథ – రచన ఇంటింటి పత్రిక, పుట –12

3. కె.వి.ఎస్. రామారావు – 2013 ఈ నేలా..ఆ గాలీ..– ఈ మాట అంతర్జాల పత్రిక.

4. చౌదరి జంపాల – 2002, అమెరికాలో డయాస్పోరా తెలుగు కథ – ఈ మాట అంతర్జాల పత్రిక.

5. చౌదరి జంపాల – 2012, మూడో ముద్రణ– కన్నెగంటి చంద్ర కథలు – పుస్తకం. నెట్ –అంతర్జాల పత్రిక.

6. డాక్టర్ కళ్యాణ్ కుమార్ తన్నీరు – అమెరికాలో తెలుగు సాహిత్యం – వాఙ్మయి పత్రిక,

7. డాక్టర్ కళ్యాణ్ కుమార్ తన్నీరు – 2012, అమెరికాంధ్ర కథా రచయిత్రుల కథాసాహిత్యం– వాకిలి, అంతర్జాల పత్రిక,

8. డాక్టర్ కళ్యాణ్ కుమార్ తన్నీరు – 2012, అమెరికా తెలుగు కథాసాహిత్యం– సాహిత్య ప్రస్థానం పత్రిక

9. నారాయణ స్వామి. ఎస్ – 2013, అమెరికా తెలుగు డయాస్పోరా నేపథ్యంలో నా కథలు– ఆవలీ తీరం, అంతర్జాల పత్రిక,

10. పి.వి ఆర్ – 1998, అమెరికా కామెడీ కథలు – రచన ఇంటింటి పత్రిక, పుట –97.

11. పి.వి. ఆర్ – 2009, అమెరికా తెలుగు కథానిక (10వ సం. సమీక్ష) – రచన ఇంటింటి పత్రిక, పుట–

12. పి.వి.ఆర్ – 2005, అమెరికామెడీ నాటికలు – ఇంటింటి పత్రిక, పుట–94.

13. పి.వి.ఆర్ – 2005, తెలుగు కథ– నాడూ, నేడూ – ఇంటింటి పత్రిక, పుట–97.

14. రాజగోపాల్ వకుళాభరణం–2011, అమెరికా తెలుగు కథానికలో తెలుగువాళ్ళ జీవితం – రచనఇంటింటి పత్రిక, పుట –172.

15. రాధ కాశీనాధుని – పాతికేళ్ళ ప్రగతి – తెలుగు కళా సమితి రజతోత్సవ ప్రత్యేక సంచిక – తెలుగుజ్యోతి పత్రిక,

16. లక్ష్మీ గోపరాజు – 2010, తెలుగు డయాస్పోరా సాహిత్యానికి ఒక కానుక ఎస్. నారాయణ స్వామి కథా సంకలనం "రంగుటద్దాల కిటికీ" – ప్రాణహిత – అంతర్జాల పత్రిక.

17. వంగూరి చిట్టెన్ రాజు – "తెలుగు కథ శతవార్షికోత్సవాలు – 20వ శతాబ్దంలో అమెరికా తెలుగు కథానిక" తెలుగు కళా సమితి రజతోత్సవ ప్రత్యేక సంచిక – తెలుగుజ్యోతి, పత్రిక,

18. వసుంధర – 1999, అమెరికా తెలుగు కథానిక (4వ సం.) – రచన ఇంటింటి పత్రిక, పుట –196.

19. వసుంధర – 1999, కించిత్ భోగే భవిష్యతి (సమీక్ష) – రచన ఇంటింటి పత్రిక, పుట –200.

20. వసుంధర – 2001, అమెరికా తెలుగు కథానిక(సమీక్ష) – రచన ఇంటింటి పత్రిక, పుట –18

21. వసుంధర – 2005, అమెరికా తెలుగు కథానిక (8వ సం.) – రచన ఇంటింటి పత్రిక, పుట – 38

22. విజయలక్ష్మీ ఎస్–2004, కథాప్రహేళిక–135&136 ఫలితాలు – ఇంటింటి పత్రిక, పుట – 43.

23. వెంకట సుబ్బయ్య వల్లంపాటి – 1999, కుటుంబ సంబంధాల పరిధి – రచన ఇంటింటి పత్రిక, పుట – 198.

24. వేంకటేశ్వర రావు – 2002, నా భావనలో అమెరికా తెలుగు డయాస్పోరా – ఈ మాట అంతర్జాల పత్రిక.

25. వేంకటేశ్వర రావు వేలూరి – 2006, నా మాట – ఈ మాట – అంతర్జాల పత్రిక.

26. వేంకటేశ్వర రావు వేలూరి –2006, సాహితీ సదస్సులు – సంబరాలు, ఈ మాట అంతర్జాల పత్రిక.

27. వేంకటేశ్వర రావు వేలూరి – 2011, మన సంస్థలు – మన సంస్కృతి – ఈ మాట అంతర్జాల పత్రిక.

28. వేంకటేశ్వరరావు దార్ల – 2012, తెలుగు డయాస్పోరా సాహిత్యం – పరిచయం – బహుజన సాహిత్యం దృక్పథం – పుట–99.

29. శేషు శర్మ – 2013, ప్రవాస జీవితమే కథలు రాయించింది – వాకిలి – అంతర్జాల పత్రిక.

30. శ్రీ కాంత శర్మ ఇంద్రగంటి – 1996, అమెరికా బేతాల కథలు (సమీక్ష) – ఇంటింటి పత్రిక, పుట –59.

31. శ్రీ రామమూర్తి కోదూరి – 2003, పాతికేళ్ళ తెలుగు కథ–కొన్ని ఆలోచనలు – రచన ఇంటింటి పత్రిక, పుట – 24.

32. శ్రీనివాస్ – 2002, పరాయి సంస్కృతి, ప్రవాస సంక్షోభం – తెలుగు వన్ ఇండియా – అంతర్జాల పత్రిక.
33. సావిత్రి మాచిరాజు – 2002, తెలుగు డయాస్పోరా సాహిత్యం – ఈ మాట అంతర్జాల పత్రిక.
34. సుజ్ఞేయ శ్రీ – 1999, ఈ రాతలు అమెరికాలో తెలుగు కథానిక – ఈ మాట అంతర్జాల పత్రిక.
35. సుజ్ఞేయ శ్రీ – 2000, ఈ రాతలు 2 అమెరికాలో తెలుగు కథానిక – ఈ మాట అంతర్జాల పత్రిక.
36. సూర్య భాస్కరరావు – 2006, అమెరికా తెలుగు డయాస్పోరా జీవితానికి నిలువెత్తు హాస్య దర్పణాలు – ఎక్స్ ప్రస్, పుట– 3.

అంతర్జాల పత్రికలు - వెబ్ సైట్లు:

1. ఈ మాట.కామ్ – http://www.eemaata
2. కౌముది.నెట్ – htt://koumudi.net
3. తానా పత్రిక – http://www.tana.org
4. సుజనరంజని - www.sujanaranjani. Siliconandhra.org
5. తెలుగు నాడి – http://www.telugunaa363di.com
6. పొద్దు - http://poddu.net
7. ప్రాణహిత - www.pranahita.org
8. భూమిక – www.bhumika.org
9. ప్రజాకళ – http://www.prajakala.org
10. http://kottapalli.in
11. http://pustakam.net
12. http://www.thulika.net
13. http://maganti.org
14. http://www. kanneganti.com
15. http://www. Kodali.org
16. http://www.nemalikannu.blogspot.in
17. http://www.kalpanarentala.wordpress.com
18. http://www.navatharangam.com363